శ్రీరస్తు

కవిరాజశిఖామణి నన్నెచోడుని

కుమారసంభవము

పద్యకావ్యము

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచేఁ బ్రకటితము.

1953

All Rights Reserved.

6

PRINTED BY
V. VENKATESWARA SASTRULU
V. RAMASWAMY SASTRULU & SONS
AT THE VAVILLA PRESS
Madras.—1953.

1st Edition.—1949.
2nd Edition.—1953.

7 KLVA102B145

Publishers' Note

The first half of Sri Kaviraju Nannechoda's Telugu classic Kumarasambhavamu was first published in 1909, by Sri Manavalli Ramakrishna Kavi Garu, M. A., and the second half, in 1914. In 1915 or so, I do not exactly remember now, my esteemed friend, the late Professor: Gurzada Appa Rao Pantulu Garu, of Vizianagaram Maharajah's College, came to Madras to attend a meeting of the Senate and a meeting of the Telugu Board of Studies of the Madras University. He gave me a copy of this poem and asked me to compare the text with the MSS. copies of the Tanjore Sharfojee Library. In the meanwhile in 1914 after the Great War had begun, everything was in the melting pot till 1921. Owing to scarcity of paper, nothing could be done but I had sent my Pandit to Tanjore to compare the text with the Tanjore MSS. copy. I had with me an old MSS. copy of this classic of my father, and my pandit compared the text with the MSS. very carefully. I happened to meet at Vizagapatam Sri Sripada Lakshmipathi Sastri, Pandit of the Telugu Lexicon Office, and I gave him my copy for editing. He had completed this piece of business in two months. He returned to me my copy in 1934, when he had been appointed Telugu Lecturer of the Madras University. In the meanwhile, Sri Sripada Lakshmipathi Sastri had casually mentioned to me that the Madras University was contemplating to publish this book—Nannechoda's Kumarasambhavamu.

Since I was a member of the Telugu Board of Studies and a member of the Senate of the Madras University, I thought, it was improper to publish the very book which the University was contemplating to print and publish.

The Madras University under the *aegis* of Dr. A Lakshmanaswamy Mudaliar did not publish Kumarasambhavamu of Nannechoda till my last edition was published. Sri Sripada Lakshmipathi Sastri was subsequently editing my Vavilla Telugu Lexicon and he too had passed away without completing this publication. I have now brought out a second edition of Sri Nannechoda's Kumarasambhavamu with the help of Vidwan Vedam Lakshminarayana Sastri, but I cannot say the edition is perfect for manuscript copies of the publication are very few.

TONDIARPET
MADRAS
1953.

V. VENKATESWARA SASTRULU
OF
V. Ramaswamy Sastrulu & Sons.

పీఠిక

నన్నెచోడుఁడు కుమారసంభవమును శృంగారరసము ప్రధానముగాను, వీరరస మంగముగాను రచించి రసపోషణ చేసియున్నాఁడు. ఇందు నాయికానాయకులు శివశక్తులు. సతీశంకరులు పార్వతీపరమేశ్వరులు. వారి సంయోగశృంగారమును విప్రలంభశృంగారమును, మరల సంయోగశృంగారమును వర్ణించుట కనువగునట్లుగా కుమారసంభవకథను పూర్వాపరములయందు మార్చియున్నాఁడు. మొదట సంయోగము కొఱకు గజాననోత్పత్తి చెప్పఁబడినది. ఆవెనుక విప్రలంభము కొఱకు దక్షయజ్ఞము. ఆయజ్ఞమున సతీదేవి దేహత్యాగము వలన నాయికానాయకులకు విప్రలంభము కలిగినది. సతీదేవి జన్మాంతరమున మేనకగర్భమున ప్రవేశించినది. అంతియేకాక ఈశ్వరునే భర్తగాఁ బడయుటకు పతిశరీరార్ధభాగము నాక్రమించి శరీరభేదవిరహమునుకూడ లేకుండచేసికొనినది. అదియే ప్రేమమునకు పరమావధి. ఇఁక పరమేశ్వరుఁడు సతీదేవియందుగల యనురాగమును చూపుటకు హిమగిరికి వచ్చి తపస్సు ప్రారంభించెను. పార్వతి పరిచర్య చేసెను. దేవకార్యార్థము మన్మథుఁడు శివునికి మనోవికారము కల్పింప నెంచి దగ్ధమయ్యెను. అందుచే మరల నాతనికి విరహము ప్రాప్తమయ్యెను. పార్వతి పరమేశ్వరునే యారాధించుచుండుటచేత విరహము భరింపఁజాలక యాతని భర్తగాఁ గోరి ఘోరతప మాచరించెను. ఆతపోమహిమచేత• ఈశ్వరుఁడు ప్రత్యక్షమై యామెను బరిణయ

మయ్యెను. అప్పుడు విప్రలంభశృంగారము ముగిసెను. సతీదేవియే పార్వతియై జన్మించి మరల తనపతినే పొందుటచేత నిది విప్రలంభము. మరల సంయోగశృంగార మారంభ మగును. పార్వతీపరమేశ్వరుల వివాహమును తదుత్సవములును దంపతుల సంయోగమును శృంగారస్థాయిగా వర్ణింపఁబడినవి. ఆవెనుక కుమారోత్పత్తియు, పార్వతీపరమేశ్వరులు కుమారుని సేనాధిపతిగ నిర్మించుటయు జరిగినది. ఇటునుండి వీరరసము వికృతమైనది. తారకాసురునితో కుమారుఁడు చేసిన యుద్ధమును వీరరసోపస్కారముగ రచించెను. తారకవధానంతరము కుమారుఁడు శివపురంబునకు వెడలెను. శివశక్తు లత్యంతానురక్తులై నిరంతర సుఖంబుండిరి.

కవి వీరరసోల్బణమును తగ్గించుటకై కుమారునకు విద్యాబుద్ధులు చెప్పించుట మున్నగువిషయములు ప్రదర్శించి నాఁడు. కాళిదాసకావ్యమున పార్వతీజననాది, పార్వతీపరమేశ్వరసంయోగమువఱకుఁ గల కథాభాగ మితివృత్తము. నన్నెచోడుని కావ్యమున వారు సుఖలీల విహరించుట మొదలు అర్ధనారీశ్వరత్వము పొందువఱకుఁ గల కథాభాగ మితివృత్తము. రెండిటియందును శృంగారమే ప్రధానరసము. తెనుఁగుకావ్యమున వీరరసము నంగరసముగాను తక్కినరసములు సందర్భానుసారముగా హృదయంగమముగాను రచించియున్నాఁడు.

1. శృంగారము - ౯. ఆ. ౧౭౬, ౧౭౭.
2. వీరము - ౧౨. ఆ. ౧౨౮.
3. కరుణరసము - ౧౨. ఆ. ౧౬౧, ౪. ఆ. ౮౦.
4. అద్భుతము - ౧౨. ఆ. ౧౦౫.

5. హాస్యము - ౪. ఆ. ౬౯.
6. భయానకము - ౧౨. ఆ. ౧౦౪.
7. బీభత్సము - ౧౧. ఆ. ౧౭౯.
8. రౌద్రము - ౨. ఆ. ౫౩.
9. శాంతము - ౫. ఆ. ౧౬, ౬. ఆ. ౬౫.

ఈతని చతుష్షష్టికళానైపుణ్యము.

I. చిత్రకళ:—

1. కరువు - ౮-౪౪. 2. గండరువు - ౯-౧౧౬.
3. చిత్తరువు - ౫-౧౧౭, ౧౨౦.

II. లోకజ్ఞత:—

a. ఏనుఁగులు - ౧- ౧౦౦. b. చాతకము - ౬- ౪౪.
c. వైద్యకము - ౫-౧౩౫.

సాంఘికవిషయములు:—

1. "బ్రాహ్మణో న హంతవ్యః" ౧-౪౨. 2. రజస్వలి దాఁకినచో స్నానము చేయవలె. ౭-౭౪. 3. స్త్రీలు ఈఁత యీఁదుట. ౪-౭౩. వెలకిలఁ బరుండి యీఁదుట. ౪-౭౮. ఈఁతలో చాతుర్యము. ౪-౭౭. 4. సన్నబట్టలు. ౪-౪౩. 5. బాలికలు నేర్వఁదగినవిద్యలు. ౨-౭౩. 6. రాజు రాజ్యము. ౭-౪౧, ౧౭౭, ౧౦-౧౪౭-౧౪౩- ౧౪౬. 7. దుర్వివేకరాజ్యము. ౭-౪౭. 8. సేవకుల జీతములు. ౮-౪౨, ౧౧-౮౧. 9. భటుని ప్రత్యేకత. ౧౧-౮౮. 10. సంగీతము. ౪-౩౬. 11. అభినయము. ౪-౩౭. 12. సరసాహారము రోగహేతువు కాదు. ౧౨-౨౧౯. 13. ముక్తిసాధనము. ౬-౯౧, ౬-౯౩.

నన్నెచోడుఁడు - వీరశైవసంప్రదాయము

ద్వితీయాశ్వాసమున దక్షాధ్వరధ్వంసకథ వీరశైవసంప్రదాయకము. ఇది నన్నయ వ్రాసిన ధర్మరాజు రాజసూయయజ్ఞమునకు ప్రతిగా రచితమైనది.

నన్నయ.	నన్నెచోడుఁడు.
శ్రీకృష్ణునికి (హరికి) ప్రాధాన్యము.	హరునకు ప్రాధాన్యము.
శిశుపాలుఁడు హరినిందవలన శిక్షాపాత్రుఁడు.	దక్షుఁడు హరుని నిందవలన దండనీయుఁడు.
కృష్ణప్రాధాన్యతను త్రిమూర్తుల కాదిదేవుఁడని చెప్పుట	త్రిపురాసుర సంహారమును వర్ణించి బ్రహ్మ విష్ణువులకు శివుఁ డతీతుఁ డనుట.
కేవలము విష్ణువుయొక్క అవతారము.	స్థిరలింగరూపుఁడై వెలయుట.

1. దక్షాధ్వరధ్వంసమున వీరభద్రుని కృత్యములు మొదలగునవి శివపురాణమునందువలె తు చ తప్పక వర్ణితములైనవి. ఇట్లే పండితారాధ్యుల శివతత్త్వసారమున సోమనాథుఁడు పండితారాధ్యచరిత్రమున వీనిని వర్ణించియున్నాఁడు. పూర్వము దక్షునిపుత్రి యగు సతీదేవి దగ్ధయైన దను కాళిదాసువాక్యమును పురస్కరించుకొని నన్నెచోడుఁ డీ సంప్రదాయము నిలుపుటకు నీకథను నొకయాశ్వాసముగా రచించినాఁడు. ఈఘట్టమున కూడ సతీదేవికిఁ గల పతిభక్తి మిక్కుటముగా ద్యోతకమగుచున్నది. కావున దగ్ధయైనను రాఁబోవుజన్మమున శివుఁడే పతి కావలయు ననుభావమునకు నిది దోహద మిచ్చుచున్నది.

2. పంచమాశ్వాసమున పార్వతి విరహావస్థను వర్ణించుచు నన్నెచోడుఁ డిట్లు వ్రాసియున్నాఁడు.—

"అలిగి మరు నేర్చుహరుఁడు దా నట్టి సాహ
సాత్ము నొడఁగూర్చి యీ యంబుజాక్షి నింత
విరహవేదనఁ బెట్టెడు విధి కడంగి
మొసలి తా దండగుండము ముంచునట్లు."

ఇచట పాఠము సరిగా లేనందున నర్థము కాలేదు. ఇచట "మొసలిఁ దా దండగుండము ముంచునట్లు" అని యుండఁదగును. ఇది వీరశైవసంప్రదాయిక మగు కుమ్మరిగుండయ్యకథకు సంబంధించినది. గుండయ యను భక్తుఁ డొకఁడు తనయింటికి వచ్చుచుండఁగా మార్గములో నొకవేశ్య మేడపైనుండి యాతనిపై నెంగిలినీళ్లను చల్లెను. అవి యొకమనిషిపై పడె నని గ్రహించి క్రిందికి వచ్చి యాతనిని తోడ్కొనిపోయి స్నానముచేయించి మృష్టాన్నముచే తృప్తుఁ గావించి చందనతాంబూలాదికముల నొసఁగి పంపివేసెను. ఆతఁ డీలేపనములతో నింటికి రాఁగా భార్య యాతనిని వేశ్య యింటికి వెడలి వచ్చితివిగాన తన్ను ముట్టుకొనవల దని వారించెను. అట్లే వారిరువురు యౌవనప్రాయముతో నున్నవారు యెనుబదేండ్ల ముదుసలు లగువరకును కలియకనేయుండిరి. వారు ముసలివారు కాఁగానే ఈశ్వరుఁడు వారిభక్తి పరీక్షింపఁ దలఁచి యొకమహేశ్వరుఁడై యొకకప్పెర కొనివచ్చి దానిని దాచమనిచెప్పి వెడలిపోయెను. మఱికొంతసేపటికి తానే దాని నదృశ్యముచేసి తిరిగి యిం డని యాదంపతులను కోరెను. వారు తమ కేమియు తెలియ దని దానిని తాము పాఱవేయ లే దని యాతనికి విన్నవించిరి. ఆతఁ డందుల కంగీకరింపక యాదండ నున్నయొక గుండమునందు మునిఁగి ప్రమాణము

చేయుఁ డనెను. అంత వారిరువు రొకేసారిగ నందులో మునిగిరి. ఈశ్వరుఁడు వారిభక్తికి మెచ్చి ముసలితనమును పోఁగొట్టి యౌవనులుగా పైకివచ్చునట్లుచేసెను. పైపద్యమున మరుని సంహరించినట్టి హరుఁడు పార్వతీదేవి మన్మథునివలన కలుగు విరహతాపమును సంఘటించుట చూడఁగా మొదట విరహావస్థలేని ముసలిదంపతులకు తిరిగి యౌవనోదయమును కలుగఁజేసి విరహావస్థ నొందించి నట్లున్నది." అని భావము.

"దండగుండము ముంప" అను నీపదమున సోమనాథుఁడు బసవపురాణమున 4-వ ఆశ్వాసమున (121 పుట) తిరునీల కంఠుని కథయందు వాడియున్నాఁడు. మరియు దీనినే జక్కన విక్రమార్కచరిత్ర (5-169)లో "చామ చన్నులతోడు సరివత్తు మని కోకములు దండగుండాన మునిఁగెనేని" అని యీకథనే సూచించియున్నాఁడు. కావున 'ముసలి' యనుపాఠమే గ్రహింపఁదగినది. శివపారమ్యము వర్ణించుపట్ల రచితములైన త్రిపురాసుర దక్షాధ్వరధ్వంసవర్ణనలు మహిమస్తవాంధ్రీకరణములు మొదలగునవి వీరశైవసంప్రదాయానుగుణములే. ఈదృష్టితో నీగ్రంథము నింకను సూక్ష్మముగఁ బరిశీలింపఁదగినది.

మఱియు శివోత్కర్షను ప్రతిపాదించుటకు కాళిదాస కుమారసంభవకథలో మార్పులు చేర్పులు గావించి కావ్యము నందంతటను శివపారమ్యము వెల్లివిరియునట్లు చేసియున్నాఁడు.

1. పార్వతి క్రమపరివర్ధమానయగుచున్నప్పుడు చేసిన వర్ణనయందు నామె పరమేశుమనమును సాధించుట, హరునంక పీఠ మందుట యను భావివిషయములసూచన యామె సహజ శివభక్తిని దెలుపుచున్నది.

2. బాల్యక్రీడలలో నాటలలోఁగూడ 'నగజాత శివా ర్చన సేయు'నని చెప్పుట శివతత్పరత సూచించుచున్నది.

3. పార్వతి "ఈశ్వరార్చనా బలముచేత హరుఁడు గురుఁడు గాగ ఓం నమశ్శివాయ" యను షడక్షరీమంత్రముతో చదువు ప్రారంభించి శివపూజనేయుచు, సకలవిద్యలును నేర్చి శివారాధనవిధిచే సకలకళావిరాజిత యయ్యెను.

4. నారదుఁడు వచ్చినపుడాతఁడు హిమవంతునికి పార్వతి పూర్వప్రపంచంబు విశేషంబులు దెలిపి శివశక్తిభేదముల నెఱుక పఱచుట.

5. ఈశ్వరునితపస్సు వర్ణించునప్పుడు మూలమున నగ్నియు సమిధలు తపస్సాధనములుగా చెప్పఁబడినను నీఘట్ట మున శివాద్వైతి యగునన్నెచోడకవి నిరతిశయసమాధి నిష్ఠ యు, దాని పూర్వరూపమును శివయోగాచార ప్రకారము వర్ణించుట.

6. మూలమున నింద్రాదిదేవతలు బ్రహ్మస్తవము నొనరిం చుటయు సాంఖ్యాదిమతములరీతి నతని పారమ్యమును వివృత ములు; శివపారమ్యవాది యగు నన్నెచోడకవి 'నానావిధస్తుతి రవంబులతో'నావిషయము సంగ్రహించి స్తవమును విడిచినాఁడు.

7. రతీదేవి సమాశ్వాసమున 'అభ్రపంక్తిలో నిరమ్మ దాగ్నియు నమృతవృష్టియుఁ గలుగుటలేదా ? ఈశ్వరతత్త్వ మెఱుంగఁబోలునే' అని శివునకే ప్రాధాన్యము నొసఁగుట.

8. ఈశ్వరుఁడు వటురూపముతో వచ్చునపుడు 'శివాగమ ములు' చదువుచు వచ్చుట.

9. మూలమున పార్వతీపరమేశ్వరులు మధుపానగోష్ఠి

నుండి రని వర్ణింపఁబడఁగా తెనుఁగున నది పురస్త్రీ లామధుపాన గోష్ఠి యందుండి రని వర్ణించి శివోత్కర్షను నిలిపినాఁడు.

10. గ్రంథాంతమున నర్ధనారీశ్వరత్వమును, శివయోగజ్ఞానమును ఆత్మునాత్మైకదృష్టి సర్వాత్ముఁ బరమపరు శివుఁగాంచుట పరమపదవి యను పరమేశ్వరతత్త్వరహస్యముల నుపదేశించి, శివుని యష్టమూర్తులును, శివభక్తులకు, ధీర, గభీర, తేజో, బల, ప్రభావ, ప్రతాప, కాంతి, మహోదారత లనునెనిమిదిగుణముల నొసంగుఁగావుత మని మంగళాశాసనము గావించినాఁడు.

ఇట్లు శివపారమ్యమేగాక కుమారసంభవమున శైవమత భేదములలో కాలాముఖశైవసంప్రదాయములు వివరింపఁబడినవి. కాలాముఖ మనుపేరు గ్రంథమున కానరాదు. కాని తన్నామాంతరమగు 'మహావ్రతము' ఇం దుదాహృతమైనది. మఱియు రసవాదశైవము, నవనాథసిద్ధసంప్రదాయములు - కౌలాచారములు మున్నగు నవాంతరశైవమతభేదములకు సంబంధించిన పెక్కువిషయము లిందు ప్రపంచితములైనవి. వీనిని చక్కఁగా గ్రహించుటకు నాగమశాస్త్రపరిజ్ఞాన మావశ్యకము. నన్నెచోడకవి గురువు కృతిపతి మల్లికార్జునశివయోగి. కాలాముఖమతానుసారియగు బ్రహ్మచర్యాశ్రమవ్రతసంపన్నుఁ డని తెలియుచున్నది. మఱియు నిందు 'జంగమ' శబ్దము జాతివాచకముగాకాక శివభక్తులకును బ్రాహ్మణులకును వాడఁబడియున్నది. మల్లికార్జున పండితుఁ డారాధ్యశైవమును క్రీ. శ. 1160-70 ప్రాంతములలో నెలకొల్పినవెనుక, బ్రాహ్మణులారాధ్యులై ద్విజేతరులకు జంగమ శబ్దము ప్రయుక్తమైనది. కావున కుమారసంభవరచనము క్రీ. శ. 1170-వ ప్రాంతములకు ముందుగనే జరిగియుండు నను

మతసంప్రదాయములనుబట్టి నిరూపింపవచ్చును. కుమారసంభవ కృతిపతి మల్లికార్జునశివయోగియే పాశుపతశైవము నంగీకరించి తన్మయవ్యాపనకై బ్రహ్మచర్యమును వీడి గృహస్థాశ్రమమును ప్రవేశించి, సవైదికమగు నారాధ్యశైవసంప్రదాయమును నెలకొల్పి, మల్లికార్జునపండితుఁడై పండితత్రయములో తృతీయుఁడై విలసిల్లెను. నన్నెచోడఁ డీతనికి పూర్వాశ్రమమున కృతినొసంగుటచే పండితశబ్ద మీగ్రంథమున లేదు.

ఛందస్సు

	సీసములు.	కంద.	చం.	ఉ.	మ.	శా.	తే.	వచ.	ఇతరములు.	
ప్రథమా	9+	44+	14+	6+	7+	3+	11+	36+	4=	134
ద్వితీయా	7+	20+	10+	6+	5+	1+	14+	37+	10=	110
తృతీయా	15+	46+	8+	5+	4+	+	11+	23+	1=	113
చతుర్థా	14+	41+	18+	3+	7+	1+	10+	25+	4=	123
పంచమా	21+	32+	16+	13+	8+		16+	67+	5=	178
షష్ఠా	15+	44+	22+	8+	11+	3+	15+	49+	5=	172
సప్తమా	24+	36+	30+		10+	2+	7+	45+	6=	160
అష్టమా*	13+	54+	27+	8+	9+	+	30+	42+	6=	189
నవమ	21+	40+	19+	9+	4+	1+	17+	53+	2=	166
దశమ	12+	59+	16+	8+	21+	4+	10+	69+	7=	206
ఏకాదశ	21+	60+	33+	11+	12+	4+	15+	53+	5=	214
ద్వాదశ	14+	58+	25+	9+	12+	1+	19+	86+	6=	230
	180+	534+	238+	86+	110+	20+	175+	585+	61=	2005

పై పట్టికనుబట్టి నన్నెచోడనిరచనమున సగమునకుఁ బైగ వచనములును కందములును గలవు. కావ్యము స్కందునిఁగూర్చి కావున కందపద్యములు హెచ్చుగా వాడియున్నాడు.

స్రగ్ధర:—1-1, 2-80

మహాస్రగ్ధర:—1-68, 1-115, 2-50, 4-119, 121, 7-98, 8-3, 8-40, 46, 10-25, 10-111, 11-64, 11-83 11-197, 12-189

కవిరాజవిరాజితము:—11-210

మాలిని:—1-134, 2-110, 5-178

మానిని:—7-9, 12-224

తరువోజ:—2-6, 6-21, 9-135

తరువద:—5-61, 5-109, 6-71, 8-67, 10-22

తోటకము:—12-104

ఉత్సాహ:—2-60, 5-79, 6-120, 10-50, 51

లయగ్రాహి:—2-99, 100, 101, 12-170, 172

లయహారిణి:—2 102, 103

వనమయూరము:—3-113, 7-8, 7-160

మత్తకోకిల:—4-108, 5-75, 6-80, 11-150

వసంతతిలకము:—4-123, 8-199

లలితగతి:—6-172, 9-167

స్వాగత:—7-5

మందానిలము:—7-150

మణిగణనికరము:—8-92

క్రౌంచపదము:—10-30

భుజంగప్రయాతము:—10-206

మంగళమహశ్రీ:—12-231

ఈతఁడు వాడిన ఛందస్సులలో విశేషములు:—

1. సర్వప్రాససీసములు:—4-109, 9-152, 12-103.

2. సీసపద్యములలో నేపాదమున కాపాదము విడివడియుండుట సాధారణముగఁ గన్పట్టును.

3. క్రౌంచపదవృత్తమున ప్రథమదళమున యతి పాటింపక, కన్నడలక్షణము ననుసరించి ప్రాస పాటించెను. ద్వితీయ దళమున యతి పాటించినాఁడు.

"చంచులసాస్వాదించుచు లేదూండ్లకరువ్ప్రియులకు నలఁదుచుమై"
ఇచట యతి రెండుచోట్లఁ గలదు.
కాని లాక్షణికులందఱును-
భక్తిఁసీతుల్ యుక్తిసమేతుల్ భవభయ ..
అనురీతిని మూఁడుచోట్ల యతి గల క్రౌంచపదమునకే లక్షణము చెప్పిరి. దీనిని తిక్కనాదు లనుసరించిరి.

కుమారసంభవమునందలి పాఠభేదపరిష్కరణ మింకను పూర్తి కాలేదని చెప్పనగును. మొదటిపద్యములోనే "శ్రీవాణీంద్రామరేంద్రార్చిత"అను పాఠమును, "శ్రీవాణీంద్రామరేంద్రార్పిత"అను పాఠముగా మార్చిరి. కాని యీమార్పు చేసినపు డిది ప్రాచీనభాషాసంప్రదాయములకు నన్నెచోడుని ప్రయోగపద్ధతికి ననుగుణ్యముగా నున్నదా లేదా యను విచారణచేసినట్టు కన్పట్టదు. రేఫసంయుక్తాక్షరములో నారేఫ మీఁద నున్నప్పుడుగాని క్రిందనున్నప్పుడుగాని యాంకార మునకు కేవలము రకారముతో యతివేయు సంప్రదాయమే లేదు. అవఁగా,

(వ్వా) పర్వతము అనునప్పుడు యతి వలపలగిలక సంప్రదాయము ననుసరించి వకారముతోడనే యతి యుండును గాని ప్రాంజలియై యని కాని మఱియొక రేఫసంయుక్తములోని రకారముతోఁగాని యతి యతుకదు. రకారము తేలిపోవును గాన నచ్చట వ్యంజనముయొక్క యుచ్చారణకే ప్రాధాన్యము. నన్నయభట్టీనియమమును యతిప్రాసలలో చక్కఁగా పాటించియున్నాఁడు. (చూ. నా తెనుఁగుకవులచరిత్ర నన్నయ భట్టు పుట 133.) మఱియు నిది పాఠభేదనిర్ణయమునకుఁగూడ తోడ్పడును. నన్నెచోడఁడే 1-72-లో 'వాణీంద్రామరేంద్రార్చితా' అనునీ సమాసమునే వాడినాఁడు. అచట సంబోధనలో వాణీంద్రామరేంద్రార్పితా అనుచో నర్థ మెట్లు పొసఁగునో?

నన్నెచోడుఁడును తనగ్రంథమున నిట్టియతి నెచ్చటను వాడియుండలేదు. అన్నిచోట్లను వ్యంజనమునకేగాని రకారము నకు యతిలేదు. చూడుఁడు.—

1. గ, ర్జన	సద్రుచి	1- 7		8. ది, గ్వ్వ	ర్విన్	3- 30
2. పా, ర్వతి	వ్రత	1- 68		9. చమరీ	ర్జ	3-106
3. దు, ర్ధర	త్స్వర్య	1- 89		10. దో, ర్బల	బంచిన	3-107
4. దు, ర్వార	వర్ణ	1-130		11. ధర్మ	ర్త	4- 7
5. త్రిజగ	ర్తిన్	2- 23		12. తన	ర్ధ	4- 12
6. దో, ర్బల	పం	2- 80		13. దో, ర్బల	పా	4- 30
7. ని, ర్జర	శంకరు	2- 90		14. తో, ర్జిత	చేష్ట	55

15. ని, ర్గత	గానిడి	4- 57	35. దుర్ధర	తార	7-158
16. జ, ర్జరి	శర	95	36. దీర్ఘ్చన	చెలు	8- 17
17. జీ, వరు	సర్వజ్ఞ	119	37. వర్గ	ఖద్య	105
18. చాప	పర్జన్య	5- 47	38. యార్ణ	నందా	195
19. కోర్కుల	కూట	105	39. హరు	ర్యశ్రే	197
20. మూర్ఖల	సంత	”	40. మజ్జ	నిర్మలిన	9- 6
21. సర్వ	ద్వంద్వ	5-129	41. నిర్మ	మానిని	89
22. సర్వగు	వాసు	174	42. వర్గ	ఘుంబ	137
23. చర్మ	మాంస	6- 39	43. నిర్గ	గండ	10- 42
24. ధూర్జ	జంగ	47	44. దుర్బ	ర్భాగ్య	91
25. గీర్వా	వంద్య	48	45. నిర్భ	ప్రాప్త	92
26. మూర్జి	చెన్	54	46. దుస్త	దారి	93
27. తనర	ర్థ	72	47. దుర్జ	సౌఖ్య	94
28. తగిన	ర్తయు	”	48. నిర్గ	గాంబ	123
29. మూర్జి	శ్రేణి	94	49. దుర్భ	బాఉం	165
30. కర్పర	ఫాలా	96	50. మహ	ర్మము	171
31. నిర్దళి	ద్రవ్రా	112	51. దుర్న	నము	178
32. ధూర్జటి	జపు	7- 31	52. తార్జి	సేకు	198
33. దుర్భర	బాసి	60	53. నర్గళ	గర్భ	11- 17
34. దేవ	ర్తింప	69			

54. జర్జ	సర్వం	11-20	67. జర్జ	చంబు	12-88
55. దోర్భ	భంబు	21	68. దుర్మ	మంజీ	117
56. దోర్భ	పల్కె	38	69. దర్వి	భేది	129
57. పేర్చు	జ్యోన్న	42	70. ధూమ	ర్మంత్ర	165
58. జర్జ	చంప	49	71. ర్చున	శూరు	169
59. దుర్వా	వర్గు	102	72. ర్జరి	సామ	175
60. ర్గుణ	ఘోష	107	73. జిత	ర్జిత	189
61. ర్గణ	కాశా	139	74. ర్ణవ	నందా	224
62. ర్జరి	చంపె	157	75. త్రిజ	రిషుం ధిణ	226
63. ర్మల	మూరు	212	76. ర్యక	వర్య	228
64. పడ	ర్బల	12-27	77. ర్మక	మాన్య	„
65. దుర్వా	వద	39			
66. దుర్భ	పట్టు	57			

పైనిచూపిన 77 స్థలములలో నొకచోనైనను రకార సంయుక్తమైనప్పుడు తుల్యాక్షరముతో తప్ప యతి వేఱక్షరముతోఁ గన్పట్టదు. కాఁబట్టి ప్రథమపద్యమున 'శ్రీవాణీ...... ర్చిత' యని శ్రీ-ర్చిలకు యతియుండుట నన్నెచోడుని నియమమునకు విరుద్ధ మనియుం శ్రీవాణీంద్రామరేంద్రార్చిత 'శ్రీవాణింద్రామరేంద్రార్చిత' అనునదియే సరియగుపాఠమనియు గ్రహింపనగును.

ఇఁక ప్రాస శబ్దాలంకారపరముగాన నిచట తుల్యాక్షరము దక్క వేఱొకటి యుండుటకు వీల్లులేదు. కుమారసంభవమున నట్టిప్రాసలను జూపుచున్నాను.

1. మార్గ మార్గము దుర్మార్గ మార్గవులం 1-28
2. అర్మిలి ధర్మ ..కర్మ ధర్ము 124
3. ఉర్వర-పర్వత-పర్వి-ఔర్వ-పూర్వ-పూర్వ-వార్విభు-గర్వ
సర్వ-సర్వ-ఆర్వ-ఉర్వ-ధర్వ-పూర్వ-సర్వ-శర్వ } 2-100
4. ధర్మ నిర్మ కర్మ తెర్ము 106
5. భర్గుండు తర్గంగా నుగ్గాడఁ మ్రగ్గింతున్. 11-34

చివరి యుదాహరణమున నొకవిశేషము గలదు. వలపల గిలక వ్రాతసంప్రదాయముచే భర్గశబ్దము భగ్గుండు, తర్గంగా-తగ్గఁంగా మాఱి కేవలము ద్విత్వ 'గ'కారముతో గూడిన 'ఉగ్గాడు' 'మ్రగ్గించు' అనువానితో ప్రాసలో కుదిరినది. ఇట్టి ప్రాసలు [1]"శివకవిసంప్రదాయికములు". పండితారాధ్యపాల్కురికి సోమనాథులు దీనిని ప్రయోగించిరి. నన్నయ యిట్టిప్రాసము నుపయోగింపలేదు. కాని తదనుయాయులు తిక్కన, కేతన, నందిమల్లయ, ఘంటసింగయకవులు [2]దీనిని వాడియున్నారు.

1. నన్నెచోడమహాకవి శివకవియే. వీరశైవసాంప్రదాయికబీజము లీతని గ్రంథమునఁ గలవు. ముందు వానినిఁ దెలిపియున్నాము.
2. ద్యూతక్రీడ... నేతుఁ (నేర్తుఁ) భార. విరా. 1-171.
నేచినగతి...(నేర్చినగతి) మా. 1-315.
నేచియు (నేర్చియు) దశ. కు. 3-40.
నీచే దారత్యంతము నేచుకొనంగలరు. వరాహ. 12-77.
నీతల...గూల్చి.
నేతునే. } రంగ. రా. పుట. 344.

ఈ వలపలగిలక ప్రాస ప్రాచీనాంధ్రభాషాసంప్రదాయికమే. కన్నడమునఁ గల శాంతప్రాసమే కానక్కఱలేదు. తెనుఁగు లాక్షణికులు దీనిని పరిగణించియేయున్నారు.

నన్నెచోడని కావ్యమున యతి ప్రాసలను చక్కఁగాఁ బరిశీలించిన నేఁడు ముద్రితప్రతులలో నాతనినియమములకే కాక ప్రాచీనచ్ఛందోనియమములకు విరుద్ధముగ నున్నవి. చూడుఁడు. ప-వ-యతి. వైరవొాండెయ్యది...సమాప్తిం బొందు. 2-32.

ప్రభతో పూర్వాద్రిలో వెల్వడి. 10-111.

నన్నెచోడని సంయుక్తాక్షరప్రాసలఁ బరిశీలించిన నాతని నియమము తెలియఁగలదు. సంయుక్తములలో సాధారణముగ రెండుహల్లులకు నేదోయొకదానితో తుల్యాక్షరయతి పాటిం చును. వానిలోఁగాని, ప్రత్యేకముగ వకారమునకు స్పష్టముగా పక్కారముతోగాని యతి యున్నట్లు చూపఁదగిన దొక్కటియు లేదు.

1. స్ఫురిత-ఫుచ్ఛ 1-3. 2. శ్వము-వ్వాగ్వి 1-5. 3. ధ్వన-గ్ధి. 1-10. 4. ప్రేలిమి-విరలి. 4-45. 5. వలవ...వ్వాని. 6-7. ఇట్లెన్నేనియుదాహరణములు చూపవచ్చును.

పై నియమము ననుసరించి

"హరు నిర్మించిన వేదమార్గములు గాకాయాగముల్ సేయఁగా
తెరవాం డెయ్యది సద్విధిం గ్రతుసమాప్తిం బొందినన్. ..."

అను పాఠమే యుండవలెను. "వెరవు" అనఁగా నుపాయము. ఇచ్చట కావలసినది మార్గము - వెరవు. వేదమార్గముగాక మఱి

యొకమార్గ మేమున్నది? అని సతీదేవి ప్రశ్న. కావున నిచట వ-ఫ యతి లేదు. ఇట్లే రెండవచోట 'లో వెల్వడి' అనునది 'లోవె ల్వడి' అని యుండఁదగును. లో-లోపలనుండి, వెల్వడి - వెలుపడి-పైకి వచ్చి యని యర్థము. 1-119లో వెల్వడి...కులంబుల అని లకారమునకు యతి గలదు. ఇచ్చటకూడ వెల్వడి అనియే యుండును.

ఈ ప-వల యతి యప్పకవీయప్రభావమువలన ప్రాచీన కవులకు పట్టించినట్లున్నది. నన్నయ దీని నుపయోగించె నని "భూవల్లభ తక్షకాధము నెపంబున"ననుపాఠమును మఱికొన్నింటిని నప్పకవి యిచ్చియున్నాఁడు. అది సరియైన పాఠము కాదని యప్పకవీయ నూతనముద్రణమున చూపితిని. ఇంకను నన్నయలో నచ్చులో నొకటిరెండుచోట్ల నీ 'వ-ప' యతులుగల యపపాఠములు ముద్రితములైనవి. వానికి సరియగుపాఠములు లభించినవి. నన్నయలో నూతిలో వెలువడ (ఆది. 3) అని కలదు. పడుధాతువు కట్టు, కొట్టు, తిట్టు, మొదలగువానితో ననుప్రయుక్తమైనపుడు సంహితవలన వకారము వచ్చును. కావున తొలిరూపము 'ప' కారమేగదా!

ఇట్లే నవీనవ్యాకరణము ననుసరించి, యసాధు వని చెప్పఁదగిన 'చేతురు' మొదలగు ప్రయోగములు ప్రాచీనకాలమునందుఁ గవులు ప్రయోగించి రని కుమారసంభవమున 11-186లో

'కదనాగ్రంబున నేఁటితెచ్చి పొడవుల్ గాఁ జేతురో లీన్ పతుల్'

అని యొకప్రయోగము చూపఁబడినది. ముద్రితప్రతిలో 'గావింతురోలిన్' అని కలదు. కాని యిచటిపాఠము 'చేతురు'

కాఁజాలదు. అది 'చూతురు' అని యుండవలెను. దీని ననుస రించియే తిక్కన వ్రాసిన యీ క్రిందిపద్యపాఠముఁ జూడుఁడు- స్త్రీపర్వము, 2-22 లో

> "తునియలు పైకైకొనఁ బనివడిఁగూర్చి రూపులు గనుంగొని మూర్ఛ మునుఁగువారు"

యుద్ధరంగమున ఖండితములై చెల్లాచెదరుగాఁ బడియున్న వీరుల యవయవముల నొక్కొక్కటి చేర్చి, వారిభార్యలు వాని రూపములను (పోడవులను) గనుగొందురు (చూతురు). పై పద్య మున 'పనివడిఁగూర్చి' అను మాటలోనే రూపముగా నేర్పఱి చుట లేకచేయుట యనునర్థము లభించుచున్నది. నన్నెచోడని పద్యము పై యభిప్రాయమునే పోషించుచున్నది.

మ. అది నావల్లభు నుత్తమాంగ మిది నాయూత్మేశువక్షస్థలం
బిది నానాథుపదద్వయం బిది మదీయాధీశు బాహుద్వయం
బిది నాథేనికటిప్రదేశ మని తా రంతంత నొక్కొక్కటిన్
గదనాగ్రంబున నేఱితెచ్చి పోడవుల్ గాఁజూతురోలిన్ సతుల్.

ఇందు 'ఏఱితెచ్చి' అనుటలోనే రూపమును నేర్పఱించు (చేయు) నను నర్థ మిమిడియున్నది. అప్పుడు తిరిగి 'చేతు'రనుట పునరుక్తి యగును. కావున చూతురు సరియైనపాఠము.

ర - ఱ ప్రాసము.

ప్రాచీనకాలమున రేఫ ఱకారోచ్చారణము స్పష్టముగా

నుండెడిది. ప్రాససాంకర్యమును లేదు. కుమారసంభవము
6-41 లో • వర్తరు.....వనే
చరియలు...చె
చ్చెర......య
యెఱుఁగమి...అని ముద్రణలలో గలదు.

కాని యిచ్చట - 'కాదపూవులయ్యెరగనిడాయనోడు దు రహిం ప్రజశంకవిభీతచిత్తులై' యని పాఠము నుండఁదగును. చూడుఁడు నన్నయ - ఆది. 1-152 లో

చ. తిరుగుచు.........ని
స్ఫురతర.........వచ్చియు
య్యెరనొక దుందుభింబను సహింగని
హారిహారి.

అని యీపదము నుపయోగించినాఁడు. నన్నయ రేఫ అకార సాంకర్యముచేయనివాఁడు గదా? నన్నయగ్రంథానుసరణము లిందు పెక్కులు గలవు.

ము - బు యతి.

బురుజులుగా కంఠముల నమర్చి 1-98.

ఇచట ము - బు పోలిక యతిగాదు. విభక్తి ముకార యతియే - కంఠ'ము'లోని ముకారము 'బు'కారరూపమున నుండునుగదా! నన్నయయే యిట్టియతులఁ బ్రయోగించెను.

భువనంబులయందు సర్వములు బ్రిమ్మరుటన్.

కొన్ని యతివిశేషములు

1. మామకుత్సవమొనరంగ ముందటఁ బ-థశ్రమమార్చుచు. 1-126.
విద్యా। ధరఖేచరదివిజగణ ప-థశ్రమమార్చెన్. 8-38.
నందనవనముఁ జలస్థల ప-థస్థపణిక్రియ. బద్దెనీతి 9 పద్యము - రాజనీతి.

2. బోరన చనుదెంచె సారదమహాముని. 3-82.
ఇం దచ్చునకు యతి.

3 * మూర్తిమంతంబులై విహ
రించుచుండు దివ్యఋషులపల్లి. 6-56.

4. (8) ఋష్యసారంగమృగచమరీమృగములు. 3-89.
ఇందు హల్లునకు యతి.

* చూడుఁడు. సభా. 2 ఆ.

ఋత్విజుం డని విచారించి పూజించితే
ఇందు అచ్చునకు యతి.

పూర్ణబిందుప్రాసములు

1-4. వీంగు-వామాంగ - లోంగొని - వేదాంగు—ఇది వీఁగు, లోఁగొను శబ్దములో నరసున్న గలదని తెలియఁజేయును.

2-2. వీండె-వధ్యుండు-నింపుండు - బోయుండు—వీఁడు శబ్దములో నరసున్న నిర్ధారకము.

5-141. చందన - నాందగు-కెందలిరుల్-కంద—నాఁదగు శబ్దములో నరసున్న.

6-157. పోండిగ - మూండు-బ్రహ్మాండము-భాండము— పోఁడి, మూఁడుశబ్దములలో నరసున్న.

8-88 పోంక - సోంకిన - శంక - గ్రుంకు—పోఁక, సోఁకు అరసున్న.

10-155. వీండేమి-వాండుండగ-ఆఖండలుఁడు-వాండు—వాఁడు శబ్దము అరసున్న.

12-68. అంకగొనక - పొంకంబరి - వీంక-దాంక—వీఁక, దాఁకుశబ్దముల యరసున్న నిర్ధారకము.

'తీఁగ'లో అరసున్న లేదు-తీగ యని యుండఁదగును.

నిర్ధారక ప్రయోగము.

వేగమున సోలియాడులేఁదీగ యనఁగ. (8-179)

రాగిల్లు కవలమే దీగలఁ బులకంబు. (4-89)

నన్నెచోడుఁడు ప్రతిపాదించిన కవితాసంప్రదాయములు

1. ప్రబంధఫక్కి. పురాణములనుండి యితివృత్తమును గ్రహించి నవరసములతోడను, అష్టాదశవర్ణనలతోడను నలంకారబంధుర మగు నుత్తమకావ్యము రచించుట. కృతిని కాంతాసమ్మితముగా నొనరించుట.

2. కృత్యాది, షష్ఠ్యంతరచన మొదలిడుట.

3. మార్గదేశికవితాపద్ధతులను జానుతెనుఁగును కవితారచన కుపయోగపఱచుట.

ప్రబంధఫక్కి కితఁడే మార్గదర్శకుఁ డగుటవలన నీతని పద్ధతులను తరువాతివా రనుసరించిరి.

౧. షష్ఠ్యంతరచనను తిక్కనమొదలు ప్రబంధకవులందఱును నియతముగా ననుసరించినవారే. ౨. ఆశ్వాసాద్యంతములను విభక్త్యంతములుగా రచించుట. దీని ననుసరించినవారు:

1. భాస్కరుని ఆరణ్యకాండ-భాస్కరరామాయణము.

2. కేతన దశకుమారచరిత్ర.
3. తిక్కన నిర్వచనోత్తరరామాయణము.
4. మంచన కేయూరబాహుచరిత్ర.
5. కొలని గోపరాజు సింహాసనద్వాత్రింశిక.
6. విన్నకోట పెద్దన కావ్యాలంకారచూడామణి.
7. పింగళి సూరన ప్రభావతీప్రద్యుమ్నము.
8. పరవస్తు చిన్నయసూరి శబ్దలక్షణసంగ్రహము.

3. శ్రీకారముతో ప్రారంభించి మంగళ మహాశ్రీవృత్తముతో ముగించుట. పాల్కురికి సోమనాథుఁడు మంగళమహాశ్రీతో పండితారాధ్యచరిత్రమును, అనుభవసారమును ముగించి యున్నాఁడు. తరువాత—

1. జక్కన విక్రమార్కచరిత్ర.
2. తిమ్మన పారిజాతాపహరణము.
3. వెన్నెలకంటి సూరన విష్ణుపురాణము.
4. కాణాదం పెద్దనసోమయాజి అధ్యాత్మరామాయణము—వీనియందీ నియమము కలదు.

౪. అవతారికయందిష్టదేవతాస్తుతిలో మన్మథస్తుతి.

1. కేతన దశకుమారచరిత్ర.
2. చిమ్మపూడి అమరేశ్వరుని విక్రమసేనము.
3. నారనసూరన ఉదయనోదయము.

౫. ముద్రాలంకారము—వృత్తములపేరు కథామధ్యమున నాయావృత్తములలో నిముడ్చు సంప్రదాయమును తెలుఁగున తొలుత నెలకొల్పినవాఁడు నన్నెచోడుఁడు. ఈసంప్రదాయమునే జయదేవాదినవీనాలంకారికులు లోకయలంకారిక ముగా పరి

గణించియున్నారు. ఇది సంస్కృతమున ప్రాచీనకాలమునుండి చూపట్టుచున్నది.

శ్లో. పూర్వం పాటలిపుత్ర మధ్యనగరీ భేరీమయా తాడితా
పశ్చాన్మాళవసింధుఠక్కవిషయే కాంచీపురీవైదిశే
ప్రాప్తోఽహంకరహాటకం బహుభటం విద్యుత్కటం సంకటం
వాదార్థీవిరచామ్యహం నరపతే శార్దూలవిక్రీడితమ్.

ఇది క్రీ. శ. ౪౦౦ ప్రాంతమున సమంతభద్రుఁడను జైనసమయాచార్యుఁడు రచించినది. ప్రసిద్ధమహాకవి మయూరుఁడు రచించిన శృంగారాష్టకములోనిది (క్రీ. శ. 630 ప్రాంతము) యింకొకటికలదు.

శ్లో. ఏషాకానపయావసా శశిముఖీ కాంతాపథాగచ్ఛతి
నిద్రావ్యాకులితా విఘూర్ణనయనా సంపక్వబింబాధరా
కేశైర్వ్యాకులితా నఖైర్విదళితా దంతైశ్చ ఖండీకృతా
కేనేదం రతిరాక్షసేనరమితా శార్దూలవిక్రీడితా.

సంస్కృతకవులనుండి దీనిని కన్నడమున పంపమహాకవి గ్రహించియున్నాఁడు. పంపభారతములో—

మ. *బకకిమ్మీరజటాసురోద్ధత జరాసంధర్క్షకం సంధ కీ
చకరంనోర్వరుమం పడల్పడసిజేత్వచ్చండదోర్దండము
గ్రకురుత్మ్సాపమహీరుహా ప్రకరమం మత్తేభవిక్రీడిత
క్రకరంపాల్పెగపందు భీమరణదోళ్ నర్గాడదంపోకుమే. (9-25)

దీని ననుసరించిన తిక్కనరచనఁ జూడుఁడు—

మ. బక విధ్వంసి జటాసురాంతకు హిడింబప్రాణహారిణు కీ
చకనిర్మూలనకేళిలోలు సమరోత్సాహైకశీలప్రవ
ర్తకు నాగాయుత సామ్యకీర్తితబలోదగ్రుం బ్రతివ్యూహదా
హకు భీముం గొనివచ్చు ధర్మజుఁడు బాహాటోపముఙ్ జూపఁగన్.
(ఉద్యోగ. 2-172)

దీని ననుసరించి నన్నెచోడుఁడు మత్తేభవిక్రీడితము రచించి నాఁడు.

మ. హృదయాహ్లాదముతోడఁ బాయక సదా నైకప్రకారంబులన్
మదనాసక్తిఁ బెనంగుచున్న విలసన్మత్తేభవిక్రీడితం
బది ... ... (1-101)

కాని యిచ్చట నొకవిశేష మున్నది. పైపద్యము గజములు క్రీడించుసందర్భమున చెప్పఁబడినదగుటచే నెంతయు రసోచితమై యున్నది. ఇట్లే యాయా కథాసందర్భమున కనుకూలముగా నీరచన నిర్వహింపఁబడినది.

వసంతవర్ణనమున—

మత్తకోకిల. మత్తకోకిలరావమిం గడమాసరంబగునామసిన్. (4-108)

వటురూపముతో నున్న నీశ్వరునకు స్వాగతము—

స్వాగతవృత్తము. స్వాగతాభిమతవాక్యములన్. (7-5)

మానిని యగు పార్వతి వర్ణన—

మానిని. మానినిరూపచరిత్ర లుదారసమ్మంబగుచున్న విచిత్రగతిన్. (7-9)

నక్షత్రవర్ణనమున—

మణిగణనికరము. నిరుపమమణిగణనికరవిభాతిన్. (8-92)

సరస్సున క్రౌంచములవర్ణన—

క్రౌంచపదము. క్రౌంచగతుల్ వీక్షించుచు భాస్వజ్జ్వలచుఁడు శరవణసరసికి
వచ్చెన్. (10

కుమారోదయమున నుత్సాహము—

ఉత్సాహ. మహో । త్సాహమయ్యె నక్కుమారసంభవమునం దొగిన్. (10-50)

నన్నెచోడని యనుసరించినతరువాతివారు కేవల మలంకారము కొఱకే యుపయోగించిరి. కాని నన్నెచోడుఁడు సందర్భోచితముగ వీనిని రచించుటయే ప్రత్యేకవిశిష్టత. ఈ విషయమును తొలుత నేను గుర్తించి 'నన్నెచోడని కుమారసంభము-అందలి యపమానమైన కవితాచమత్కారములు' అను వ్యాసమున తే 11-10-1939 దిని యాంధ్రవారపత్రికలోఁ దెలిపితిని.

నన్నెచోడు ననుసరించి యీసంప్రదాయమును నీక్రింది కవులుపాటించిరి.

ఎఱ్ఱాప్రెగడ—

తరళ. తరళదీధితి పుంజ నిర్భరదారుణాయుధపాణులై. (ఆరణ్య. 5-217)

నందిమల్లయ ఘంటసింగయ్యలు - వరాహపురాణము—

తరళ. తరళమై వరియొల్లఁ జెల్లఁగ తక్షణంబున మేయఁగా. (10-38)

లయవిభాతి. విసరెఁ బెనుగాడుపులు మసలె జలదాగమము ...

... ... ప్రాణి
ప్రసరములు నొండొకటి మెసఁగఁ దొడఁగెఁ గఱవు
కసిమసఁగె విశ్వమున వెసలయవిభాతిన్. (10-28)

కూచిరాజు ఎఱ్ఱన-సకలనీతికథానిదానము—

మత్తకోకిల. మత్తకోకిల కీరనిస్వనమండితక్షితిజాళిసుం
నృత్తగీతకళా ... ... (1-52)

మాసిని. అనరశాయుతు మోహపుఁబుత్రి సితాంబుజలోచన చంద్రిక నా
మానిని మానసుగంధి సమంచిత మత్తకరిప్రతియాన...... (1-61)

నందన. నందనవిటునకు ననిచి ప్రియమునన్......
బొందుచు ... ... (3-303)

అద్దంకి గంగాధరకవి-తపతీసంవరణోపాఖ్యానము—

వనమయూరము. అమిషము జూచి యటకై వనమయూరం బామహిని వ్రాలు
టకు. (4-40)

బంధకవిత్వరచన

౬. వాఙ్మయమునఁ దొలుత బంధకవితను, గర్భకవితను, చిత్రకవితను ప్రవేశపెట్టినవాఁడు నన్నెచోడుఁడు. ఇచ్చటను సందర్భోచితిని పాటించినాఁడు. నాగాభరణు నాగబంధ మురజబంధములను, చక్రిశక్రాద్యమరచక్రంబు చక్రబంధము ననుస్తుతు లొనరించినట్లు చెప్పి యాసందర్భమున నివి రచించెను. ఇది బంధకవిత (10-84, 85. 12-200). చతుర్విధ జ్ఞానోపదేశముకొఱకు చతుర్విధకందమును (12-216) రచించెను. ఇది చిత్రకవిత - పరమేశ్వరుని నిరంతరము తలఁచు వారిశరీరమునం దాతఁడు గర్భస్థుఁడై యుండు నని తెలుపుటకు (12-218)లో కందగర్భవృత్తము గల చంపకమాలను రచించెను. కావ్యాలంకారచూడామణి, కావ్యాలంకారసంగ్రహము, అప్పకవీయము మొదలగు నాలంకారికలక్షణగ్రంథములయం దీ బంధకవితప్రస్తావన యున్నది. తరువాతి ప్రబంధకవులు దీనిని నభివృద్ధిచేసిరి. వారిలో గణపవరపు వేంకటకవి ప్రధానుఁడు. ఇతఁడు తనకృతి యగు ప్రబంధరాజ వేంకటేశ్వరవిజయవిలాసములో నొకసీసపద్యమున 56 బంధముల నిమిడ్చియున్నాఁడు

ప్రత్యేకముగా నీ చిత్రబంధకవిత్వమునుగూర్చి నడిమింటివేంకటపతి చిత్రకవిత్వదర్పణము. (అముద్రితము) క్రీ. శ॥ మండపాక పార్వతీశ్వరశాస్త్రులవారి "ప్రబంధ బంధ సంబంధ నిబంధన గ్రంథము" (ముద్రితము) అను గ్రంథములు కలవు. పలువురు ప్రబంధకవులు వీనిని తమప్రబంధములలో వాడియున్నారు. ఇట్టి రచనలు క్రీ. శ. 17-వ శతాబ్దివఱకు కవులు చేయకుండుటచే విమర్శకులు నన్నెచోడునిగ్రంథము వెలువడువఱకును నిట్టి రచనలే లేవనియు, నొకచో నున్నను నవి ప్రాచీనకాలమునకు సంబంధించియుండ వనియు వాదించుచు వచ్చిరి. కాని కన్నడమున నిట్టివి క్రీ. శ. 9-వ శతాబ్దినుండియు నున్నట్లు కవిరాజమార్గము వలనఁ దెలియవచ్చుచున్నది. తెనుఁగున ఆశు, మధుర, చిత్ర, విస్తరకవితలలో చిత్రకవితకూడ ప్రాచీనమే యని నన్నెచోడుని రచనము రుజువుచేయుచున్నది.

2. నన్నెచోడుని వర్ణనలు, భావములు, పలువురుకవు లనుసరించిరి. ఈతని యుద్ధవర్ణనము పూర్తిగ ననుసరించినవాఁడు తిక్కన. ఇఁక భావముల ననుసరించినవారు పెక్కురు. మూఁడు మాత్రము చూపుచున్నాను—

1. తే. చెనసి గుణమైనదోషంబు చేయనేర్చుఁ
గుకవికృతులందు దోషంబు గుణము సేయ
నేరఁ డదియట్లు దొంతులు సేరి నాయి
దోర్పనేర్చుఁగా కది యేమి సేర్పనేర్చు (1-29)

ఎల్లెడం....

త్రోవనకాక కుక్కలకు దొంతులు పేర్వఁగ నేర్పు గల్గునే
(సింహాసనద్వాత్రింశిక 1-16)

త్రోయ నేర్చు కుక్క దొంతులుపెట్టునా
విశ్వదాభిరామ వినరవేమ! ..
(13-3-19. ప్రాచ్యలిఖితభాండాగారప్రతి.)

2. ...అమరాద్రి వాయసము సంతతముక్ వసియించి కాని యే
కనకము చాయగాదు. (7-146)
కనకాద్రి యరయంగనే కాకిగణంబు. (బస. పు. 154 పుట)
మేరువు సోఁకినంగాదె తచ్ఛాయనం గాకివర్ణిల్లు. (224 పుట)

క. ... ... నిరం
తరమేరు సమీపస్థితి
హిరణ్యరుచిఁగాక మెసక మెసఁగినభంగిన్. (అనుశా. ప. 3-325)
మేరువం పొర్ద్దిదాకాగె పొన్నప్పవోల్. (కన్నడము)

3. బలిమిపిట్ట కలిగి పాశుపతము దొడుగనేటికి. (2 అ)
పక్షికిఁ గొడనేల పాశుపతంబు. (బసవపురా. 108 పుట)

౭ 'జాను తెనుఁగును' మొదట నుపయోగించినకవి నన్నె చోడుఁడు. దీనినే పాల్కురికి సోమనాథుఁడు వ్యాప్తిలోనికిఁ దీసికొనివచ్చి వీరశైవమతవ్యాపనకై వినియోగించెను. నన్నె చోడుని గ్రంథములందలి, పదములను, సమాసములను, భావ ములను తూచా తప్పకుండ గ్రహించినవాఁడు పాల్కురికి సోమ నాథుఁడు. ఆతనిపదపరికరసంపత్తి కుపజీవ్యము నన్నెచోడ మహాకవికావ్యము. సోమనాథుఁ డెట్లు నన్నెచోడు ననుసరించి నదియు నేను రచించిన 'తెనుఁగుకవులచరిత్ర సోమనాథకవి జీవి తము'నఁ జూడనగును. (పుటలు 322-350.)

౮. దేశిమార్గపద్ధతులను దేశీయములుగా నొనర్చి, మహాకావ్యలక్షణములను దెలిపి, యాంధ్రవాఙ్మయమున

ప్రత్యేకవిశిష్టతఁ బడసిన ప్రబంధవాఙ్మయమునకు శ్రీకారము చుట్టినకవి రాజశిఖామణి నన్నెచోడకవి.

ఈకావ్యమునందలి విశేషముల నెఱుంగుటకు బహుముఖములుగా పరిశ్రమ జరుగవలసియున్నది. అట్టి పరిశ్రమ జరుగుటకు ననుకూలమగునట్లీ కుమారసంభవమును సమీచీనముగ ముద్రించి యాంధ్రవిద్వల్లోకమున కందఁజేసిన భాషోద్ధారక శ్రీవావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులవారికి పరమేశ్వరుఁ డాయురారోగ్యభాగ్యములు ప్రసాదించుఁగాత!

నిడుదవోలు వేంకటరావు.

అనుబంధము

ప్రథమాశ్వాసము

పద్యము.

1. అవ్యక్తస్వరూపవర్ణన.

2. వ్యక్తస్వరూపవర్ణన.

8. కాచిల్లతాతరుః కశ్చిత్పీఠికాయాం సదద్భుతమ్
అపర్ణాపాసతుస్థాణుర్దదాతేకాంక్షితం ఫలమ్. దేవులపల్లికృష్ణసూరి.
ఇచట కుమారస్వామిస్కందుఁడు గాన కందముతో నాతని ప్రశంస చేయఁబడినది.

12. సద్యమిష్టఫలదు. అనునది సరియగుపాఠము. సద్యంబ సిద్ధరసంబులం బోలె అని 9-122 లోఁ గలదు. ఈశబ్దము సకారాంతమైనను తెనుఁగున నదంతముగా వాడఁబడినది. తిక్కన భారతము స్వర్గారోహణపర్వము 86-వ పద్యమున సద్యంబ బహ్మహత్యావద్యము మొదలైన అని దీనిని వాడియున్నాఁడు,

ద్వితీయాశ్వాసము

15. అమానమనంబున

మునుకొనివచ్చు విమానంబున......సలిలవిమానమువచ్చెన్.

విమానము సరియగుపాఠము.

పద్యము.

32. తెరవు - పాఠము. చూ. పీఠిక.

57. ఎలుకమీఁది కోపము - ఎలుక 'తోఁడి' కోపము - సరియగు పాఠము.

59. బలిమిఁ బట్టకలిగి - బలిమిఁ బిట్టకలిగి. సరియగు పాఠము. చూ. పీఠిక.

63. చీఁకటి - అరసున్న లేదు.

82. వీఁడె ఖలుండు-వీఁడె ఖలుఁడు-పూర్ణబిందుప్రాస-అని యుండఁదగును.

తృతీయాశ్వాసము

34. నమః శంకరశరణన మహాదేవ నీవ శరణనఁ జొచ్చెన్. అని యుండఁదగును.

శరణ - రక్షకవలె సంబోధనైకవచనము.

మొదటిది. శరణన - సంబోధన - తత్సమాకారసంధి.

రెండవది. శరణన - శరణం+అన. నీవశరణం అనఁగా నీవే రక్షకుఁడవు అని యర్థము.

మహాదేవశబ్దమునకు 'మహదేవ' అని వాడుట శివకవుల పరిపాటి.

పంచమాశ్వాసము

34. అలలితస్మితాస్య......దృష్టిరసప్రవాహము.

ఇందలి సమాసమున పదము లాలంకారికపరిభాషకు సంబంధించినవి.

79. పోరిచూచి సత్తకన్ను - పొత్తకన్ను - నింగి తాకారముల్ తెలుంగు దీవు సత్తకన్ను - సంతకన్ను - పొత్తకన్ను - పొంతకన్ను. సంతకన్ను = నిలుకడలేనిచూపు - పొంతకన్ను = పొందునట్టిచూపు. నిలుకడఁగలచూపు.

పద్యము.

79. చూడుఁడు - సంతలసివి = నిలుకడలేనిది - యెవ్వరికిఁ గానిది.

పొంత - పొందు ధాతువు కృదంతము - వందు - వంత, చెందు - చెంత. ఇట్లే.

121. మగుమాట లీరీతు లేరీతి నెచటఁ బడసె - అనియున్న మూలపాఠాను గుణము.

షష్ఠాశ్వాసము

47. పటికపుఁగోల - పటికపుఱ్ఱోల - చందనపు - ఱోలును నేనుఁగుఁ గొమ్ము రోఁకటన్.

... ... గొరుకొమ్ము. వాల్మీకిచరిత్ర 2-112.

170. గతమదమత్సరుండు. ఇదే మొదలు భార-ఆది. 3-36.

సప్తమాశ్వాసము

1. శ్రీ శ్రితవత్సుఁడు ము క్తిశ్రీ శ్రిత......చూడుఁడు. కవిజనాశ్రయము.

131. అద్రిజ నిన్నేమడుగఁగ - అద్రిజ నీనే మడుగఁగవచ్చితిమి అద్రిజనీన్. ఇచ్చుటకు - ఏము = మేము అడుగవచ్చితిమి.

అష్టమాశ్వాసము

3. హరివాణీంద్రామరేంద్రా - శ్రీవాణీంద్రామరేంద్రా. 1-1.

92. మణి గుణనికరము కాదు. మణిగణనికరము.

కావ్యాలంకారచూడామణి - కరి యలియని మణిగణనికర మగున్. 8-వ ఉల్లాసము 180 పుట.

పద్యము.

143. బలుకులతీపు తొర - షచ్చెము - ప్తార - క్షరవలె - ప్తచ్చెము-క్షచ్చెము.

159. చెలికునఁ బుచ్చకరిమ్మల - చెలికీన బుచ్చకరిమురి. అనునది మూలాను గుణము.

అష్టమాశ్వాసము - చివర తంజావూరి ప్రతిలో

శ్రీమద్రాజాధిరాజ రాజమహారాజ సహాజీరాజభూపాలక సార్వభౌమస్య యిష్టార్థాః భవానీశంకర కృపయా సఫలాః సంతు.

ఉమామహేశ్వరో రక్షతు శివాయనమః. అని కలదు

శహాజీమహారాజు క్రీ॥ శ॥ 1684-1712 వఱకుఁ బాలించిన వాఁడు.

ఈ గ్రంథ మాకాలమున నుల్లేఖింపఁబడినది.

నవమాశ్వాసము

కంటకశయనవ్రతము సలుపుట

49. రోమాంచకుచయుగళే శ్వాసగళితమంకుశం నిపథాశాత్త్వత్పాణిగ్రహణ తృష్ణయా కంటకశయనవ్రత లీలామివ దక్షిణం కరకమల మనుభావయతి - కాదంబరి.

దశమాశ్వాసము

155. రంభాది నిర్జరనారీకరచామరోద్భవమరుత్సంచారలోలాలకున్.

పద్యముతరువాత నీక్రిందివచనము పద్యముఁ జేర్చుకొనవలెను.

వ. అదియునుంగాక.

కుమార—D

పద్యము.

క. గురులను మునులను సుకవుల
నరిదూతలఁ బూతులను పరాంగనల మహీ,
సురులను మిత్త్రుల బాలుర
నిరతము సంపదగ డెంత సేరకయున్నన్.

159. బాలార్కసన్నిభుఁగాంతాకరచామరానిల చలన్నీలాలకుఁ బాలకున్.
భాస్కరవంశాగ్రణి యేగి కాంచె నచటన్ జంభారి.

భాస్కరరామాయణము-అరణ్య.

ఏ కా ద శా శ్వా స ము

ఘోరయుద్ధంబు సేయంగడంగినయను;

114. వచనమునకు తరువాత.

గీ. ఉభయబలభటకోపోజ్జ్వలోగ్రవహ్నిఁ
బొగలు మునుముట్టి మఱి మంటలెగయునట్లు
పాదఘట్టనమునఁ దూలి పర్విపొదల
నస్త్రఘట్టన మఱి లోహితాగ్ని లెసఁగె.

వ. ఇట్లతి భయంకరంబైన సంకులయుద్ధంబున - అనుపద్యవచనములఁ
జేర్చుకొనవలెను.

127. ఆయుధములు నాలుగువిధములు.

ముక్తా ముక్తాయుధములు - ముక్తా ముక్తాయుధౌఘములు - యంత్ర
ముక్తములు.

1. ముక్తము లనఁగా—చక్ర, వజ్ర, వలయ, శక్తి, తోమర, కుంత
పాషాణాదికములు.

పద్యము.

2. అముక్తము లనఁగా — అంకుశ, పాశ, ఛురికా, అసిగదాముసల దండాదికములు.

3. ముక్తాముక్తము లనఁగా — పాశవాగురారజ్జువలయాదికములు.

4. యంత్రముక్తములు — చాప, శతఘ్ని, శల్యక మంజూషార్క పర్ణాదికము.

అమరపీరకరయంత్రముక్తముక్తాద్యాయుధప్రతతి. మా. 12-8

167. రాటనము - గుండ్ర.

క. ఎగయుశిరంబులునభమున
కొగిఁ గ్రమ్మెడురక్తజలము లొలుకుచు భువిపై
మగుడఁ బడుఁ జూడఁ గడురం
గుగ నోలిన రాటనమున గుండ్రలపోలెన్.

శుక్రుందిసంవాదముగనుఁడు. కవికర్ణరసాయనము.

చ. అనుపమకాలచక్రఘటయంత్రవశంబున చంద్రమండలం
బనుపటికంపుగుండ్ర గలయుంబడ నొల్కుచు సాంద్రచంద్రికాం
బునిధి సముద్భ్రతామృతము మొంచి జగం బనుపేరి సస్యమున్
దినకర తీవ్రతాప నిహతిం గలవాఁడది దొంగలింపఁగన్. 4-134

గుండ్రపదము కుండ గాక గుండ్ర యనుటకు నాముక్తమాల్యదలో (4-152) లో రాటంపుగుండ్రలు నా...పారలి పాఱెన్ అని యలి స్థానరూపము నిర్ధారకము.

పద్యము.

190\. ... ... వడింగూలె స్వర్గాలోకన్

శతధారాపాతపత క్షతవిపులకు లక్ష్మాధరాపాతభాతిన్.

... ... దాఁటి రవివైరి గూలెన్

కుంభద్దంభోళిధారాచ్యుతవిపులకులక్షోణిభృత్పాతభాతిన్.

భాస్కరరామాయణము అరణ్యకాండము 1-32 పద్యము

పైగ్రంథములో 168-వ పుటలో పుటయడుగున

... ... మహేంద్ర క్రూర బాహాలిని

ర్గత వజ్రచ్యుత పతిత క్షతకులక్ష్మాధ్రంబు చందంబునన్ అని యీ భావము గల పాదము గలదు. మఱియు నిది మంత్రి భాస్కరకృతమగు భాస్కరరామాయణములోని దనుమాట మనము మఱువ రాదు.

నన్నెచోడుని కుమారసంభవము

పాఠభేదములు

☞ సూచన :— ఒప్పు లని యిందు సూచించినవి ముద్రిత పాఠములకన్న కవిహృదయసమ్మతము లని తోఁచునవి యని తలఁప నగును.

ప్రథమాశ్వాసము

పద్యము.	పాదము (పంక్తి)	తప్పు.	ఒప్పు.
1	1	ద్రార్చిత	ద్రార్పిత
	2	లసితా	లషితా
2	4	లీల	మాల
	6	భోగ	భోగి
4	4	దేల్చి	దేల్తు
5	4	చేసి	చేతు
7	1	యుంగంబచిరాంశులాత్మ	ముఖంబచిరాంశుతాత్మ
10	2	మును	మను
	3	శుభగ	సుభగ
26	3	కృత	కృతి
	4	కెఱఁగు	నెఱఁగు
36	4	మార్గంబుల	మార్గంబులు
41	2	నదరఁగ	నదరున
	3	యూఁపింపని	యూఁపును; బెఱ
	4	మలగిపట్టినది	మఱియుంబట్టినది
		యుంగరమే	యుగ్రశరమే

పద్యము.	పాదము (పంక్తి)	తప్పు.	ఒప్పు.
46	4	సల్పుదు	నిల్పుదు
48	2	సత్కవిత	తత్కరుణ
51	1	కల్పంబు	కల్పంబు వ
78	1	సారస సరసాబ్జ	సారసారావాబ్జ
98	4	మురజలు	బురుజలు
120	1	నీరెల్ల	నీరల్ల
	2	కబ్దతలి	కబ్ధితటి
123	2	ధర్మకర్మ	ధర్మాధర్మ

ద్వితీయాశ్వాసము

పద్యము.	పాదము (పంక్తి)	తప్పు.	ఒప్పు.
6	2	నాకిచ్చెనర్చన	నాకిచ్చిరర్చన
	3	పొంది	వాఁడె
19	4	గాఁడె	రాఁడె
28	2	కంటె	కట్టె
51	2	సూర్పులం	సుర్వులం
60	3	సెగువ	తెగువ
76	4	యారసము	కారిసము
78	4	డెచ్చోటనంచుఁ	డెచ్చోటిఁదంచుఁ
94	2	పొందరసి	కాదరసి
95	1	ఇంత	ఎంత
	2	నీవు దీని నవధరింపు	వీని నీవ యవధరింపు
	4	తప్పు	నిల్చు
93	4	నటనాదియగు	నటనాదిగురు
99	2	ద్రోత్రాల	దత్తాల
100	1	లెఱుఁగనఁగ	తెఱుఁగనఁగ
	2	దనరుచుళు	దనురుచులు

పద్యము.	పాదము (పం_క్తి)	తప్పు.	ఒప్పు.
		తృతీయాశ్వాసము	
1	3	నందిత	భీష్టద
5	1	నోరుల	నోరల
6	2	కనకాగ్ర	కనకాద్రి
	4	రుచిరోగ్ర	రుచిరోరు
7	1	సీత్కరించు	సేవరించు
14	4	వెలముదితల	వనదేవతల
18	4	ముక్తాహార	ముక్తాఫల
	5	ద్యానంబు	ద్యాసాళి
45	1	పదుటేలని	విడనగునని
52	1	ఉదరమనుచంద	ఉదరము పలుచద
53	1	బారిఁగొనుదల జవ్వనమక్	బారిదలముంగొను జవ్వన
62	4	తొప్ప	తోపు
67	1	హారము	సారము
72	4	కళలనంగ	హాళగలిని
74	2	సోఁకినఁ దావి	సోఁకినదాది
77	3	మస్నెరసె నొండొక	ముస్మెఱసి యొండొక
100	4	యిర్యోడ	యియ్యెండ
102	8	సంతసించి	సమ్మతించి
		చతుర్థాశ్వాసము	
3	2	సాధనముగ గౌరిఁగొని	సాధనమగు సాగౌరిఁ
26	4	కాంతాత్ముఁడై	కంజాసనా !

పద్యము.	పాదము (పం_క్తి)	తప్పు.	ఒప్పు.
38	1	ద్యప్సరసౌఘు	ద్యప్సరఓఘు
55	3	బెగ్గలించి	వెంగలించి
56	2	కలరావా	కలనాదా
64	3	చానిక్ టంచిన	చాననిపంచిన
68	1	నెఱింగించు	నెఱింగించితనుభంగించు
70	4	నబ్బాట	నొకపోటు
73	2	మృదుపువ్వు	నీపువ్వు
96	3	వీడెలు	విడియలు
97	3	గొనపరి	నొసపరి
104	3	దాని	దావి
108	1	చందనాద్రిసమీర ణుండు	క్రాలుదీవుసమీర ణుండ !
	2	వేఁగకుండఁగ	వేగకూడఁగ
111	4	కలకలంబు	కలరవంబు
113	4	మధుధారముఖరాఁగ ముదముఁదలఁక	వికసితాబ్జ మధువు వికసితముఁగ
117	1	గుళీత్రను శిరస్త్రాణంబు	గుళితలతను త్రాణంబు
121	3	నిర్భగ్న	నిష్పావు

పంచమాశ్వాసము

63	3	చరింతునే	జీవింతునే
70	1	శాలయు	ఉలియు
78	3	కట్టు	కల్వ

పద్యము.	పాదము (పంక్తి)	తప్పు.	ఒప్పు.
93	3	నొండెవ్వరాఁడు	నొండేల ? యాఁడు
109	1	వెలుఁపున గలుగు	వెలుఁవృన నగలు
		చందోయి యొలరార	వలిసన్ను లెలరార
	2	జాలు	బోలు
141	4	నేర్చి తలిర్చి	నర్చన లిచ్చి

షష్ఠాశ్వాసము

పద్యము.	పాదము (పంక్తి)	తప్పు.	ఒప్పు.
30	1	నలఁతికి మెడయిడ	నలఁతులఁ గనఁగోని
	3	చెయ్యమఱుఁగ నెట్లు	నేఁటికెడఁద నింత
43	7	సతులలోఁ వర్ణనీయమాంగ	సతులలోఁ శోయన దర్శనార్హ
48	2	గాణల	పీనుల
		గన్నెలు	వెలఁదులు
52	2	మేఖలలు లేకయుం	మేఖలములు
		వారి	లేకయుం
137	3	బట్టుచు	బట్టదు
163	2	విరహ	విరత

సప్తమాశ్వాసము

పద్యము.	పాదము (పంక్తి)	తప్పు.	ఒప్పు.
7	1	పొడువనెంతటి	తొడసిన యింత
		మెఱుంగడరి	మెర్గడరి
	6	వాలిక	వాడికె
20	2	నున్నాతఁడే	నంటాతఁడే
	4	బుట్టుంబుట్టులు	బుట్టంబట్టులు
25	4	భిక్షుకు	భిక్షువు

పద్యము.	పాదము (పంక్తి)	తప్పు.	ఒప్పు.
25	4	నేమిఁగతి	దేవగతి
		గోరితి	గల్పితి
36	7	నిలిపితి నీపని	నిలిపిత నీవనీ
37	3	బసిమియు	బసిపని
38	1	దొడవు లన్నింతియ	తొడునను నింతియ
	2	ఱొముకల	ఱొలుకుల
43	4	దోయిఁగను	బొమఱొగయుం
65	7	గౌరి కాశ్మీరు	గౌరి కాత్మేశు

అష్టమాశ్వాసము

పద్యము.	పాదము (పంక్తి)	తప్పు.	ఒప్పు.
135	5	నేలఁ దెన్నుండిచే	నెలనుదే మొండిచే
142	3	లేఁదుడుక్	లెద్దుండుక్
155	3	వారికెడయైన మట్టి	వానికెనయైన నట్టి
178	3	నెట్టవిరిసె	నిట్టులవిసె

నవమాశ్వాసము

పద్యము.	పాదము (పంక్తి)	తప్పు.	ఒప్పు.
95	4	గుమురులుగొని యారి కలు గడుమురువుగా	గుముఱులుగొని యారి కలు గడుఁదఱుచుగా

దశమాశ్వాసము

పద్యము.	పాదము (పంక్తి)	తప్పు.	ఒప్పు.
155	3	యేలిన	యేసిన
	4	నేయఁబరికర	నేయుపరశర
180	(3, 4 పాదములుగా 1,2 పాదములనే అర్థభేదము గలుగునట్లు విఱుపుతో చదువఁ దగును.)		

ఏకాదశాశ్వాసము

పద్యము.	పాదము (పంక్తి)	తప్పు.	ఒప్పు.
43	2	పాణిపద్మఁదును గాక	పాణియున్నయినఁగాని

పద్యము.	పాదము (పంక్తి)	తప్పు.	ఒప్పు.
47	3, 4	గష్టమర్థి వెండిన	గష్టమర్థి వేఁడిన ఫల మీయఁజాలరని డీకొని తాఁకిన నిల్వఁజాలరుగా.
114			

వచనము తరువాత "వ. ఇట్లతిభయంకరంబయిన సంకుల యుద్ధంబున,

గీ. ఉభయ బలభట కోపోజ్జ్వలోగ్ర వహ్నిఁ
బొగలు మునుముట్టి మఱి మంట లెగయునట్లు
పాదఘట్టనమున ధూళి వర్వి చదల
నస్త్రఘట్టన మఱిలోహి తాగ్ను లెగసె."

అని చేర్చి చదువదగును.

ద్వాదశాశ్వాసము

46	1	అరుదుగఁ గాండమ్ములం	అరుదుగ రెండమ్ములం
225	3	సదా నంతాంత	సదా నందాత్మ

వ్యా క ర ణ ము లు		ప్రతి 1-కి రూ.	అ.
ఆనందరంగరాట్ఛందము	...	1	8
ఆంధ్రభాషాభూషణము, పద్యకావ్యము	...	0	6
కవిజనసంజీవని	...	0	8
కవిసంశయవిచ్ఛేదము	...	0	12
సులక్షణసారము	...	1	8
లఘువ్యాకరణము	...	1	0
ప్రశ్నోత్తరాంధ్రవ్యాకరణము	...	1	0
పట్టాభిరామపండితీయము, (పద్యవ్యాకరణము)	...	0	8
శ్రీరావిపాటి గురుమూర్తిశాస్త్రిగారి తెనుగువ్యాకరణము(ప్రాచీనము)		1	8
ప్రౌఢవ్యాకరణము	...	1	8
„	...	3	0
వ్యాకరణసంగ్రహము	...	0	8
ఆంధ్రశబ్దచింతామణి, సటీక	...	0	12
ఆంధ్రశబ్దమంజరి బ|| సీతారామాచార్యులు	...	0	12
బాలచంద్రోదయము, అలఘుకౌముది „	...	0	8
బాలవ్యాకరణము, శ్రీచిన్నయసూరిగారిది	...	1	4
„ శ్రీదూశిరామమూర్తిగారి టీకతో	...	6	0
„ విద్వాన్ బులుసు వేంకటరమణయ్యగారి లఘుటీకతో		2	8
బాలసరస్వతీయము, సటీక	...	2	0
విభక్తిచంద్రిక	...	0	6
ఆంధ్రసంస్కృతవ్యాకరణము (ప్రథమ శిక్షాత్మకము) వేదము సూర్యనారాయణ శాస్త్రిగారిది	...	1	4
వెంకయ్యవ్యాకరణము	...	0	6
వావిళ్లనిఘంటువు 1-వ సంపుటము (అ మొదలు ఔ వఱకు)		10	0
„ 2-వ సంపుటము (క మొదలు ఞ వఱకు)		12	0
„ 3-వ సంపుటము (ట మొదలు న వఱకు)		10	0

శ్రీరస్తు

కుమారసంభవము

ప్రథమాశ్వాసము

వాణీంద్రామరేంద్రార్చితమకుటమణి
శ్రేణి[1]ధామ్నాంఘ్రిపద్మా కాంతి
జీవోద్యత్కేసరుండాశ్రితజనలసితా
శేషవస్తుప్రదుండా
దేవాధీశుండు నిత్యోదితుఁడజుఁడు మహా
దేవుఁడాద్యుండు విశ్వై
కావాసుం డెప్పుడున్ మాకభిమతములు
ప్రీతాత్ముఁడై యిచ్చుఁగాతన్. 1

సీ. రమణీయ శృంగార రజతపర్వతము నా
శోభిల్లు సిద్ధవిస్ఫూర్తిమూర్తి
ఆ పర్వతాగ్ర హేమైకశృంగంబు నా
సమరుజటామకుటాతిభాతి
ఆతుంగశృంగశిలాపూర్ణసరసి నాఁ
బొంగారు జాహ్నవిభూరివారి
ఆనిమ్నసరసివిహారమరాళికా
పఙ్క్తి నా నొప్పు కపాలశ్రీల

1. వామా; కామా.

ఆ. యామహామరాళికాబర్హణాంభోజ
పుష్పనిభసముత్థభోగభోగి
సమితిఁ [1]దాల్చి పొల్చు శంకరుం డంబికా
ధవుఁడు మాకభీష్టదాతగాత. 2

చ. హరివికచామలాంబుజసహస్రము పూన్చి మృగాంకు [2]కందు
వి,స్ఫురితమలాసితాబ్జ మని పుచ్చుఁగఁ జాఁచిన చేయిఁ
చూచి చం,దురుఁ డది రాహుసావి వెఱదుప్పలఁ దూఁగఁగ
జాఱుచున్న న,య్యిరువురఁ జూచి నవ్వు పరమేశ్వరుఁ డీవుత
మాకభీష్టముల్. 3

ఉ. వీఁగునపారసత్వగుణవిస్ఫురణం బరమేశ్వరోరు వా
మాంగమునందు మున్ను దయమై నియమస్థితిఁ గొల్పి తద్ద
యుం,[3]లోఁగిన పేర్మితో నఖిలలోకములుం దగ్వగాచుచున్న
వే,దాంగు ననంతువిష్ణుఁగమలాధిపు సంస్తుతిఁ దేల్చు సమ్మతిన్.

చ. అమితరజోగుణస్ఫురణ నావహమై పరమేశు దక్షిణాం
గమున జనించి భక్తిఁ జిరకాలము సద్విధిఁ గొల్చి తత్ప్రసా
దమున [4]నజాండలోకజనితత్వసువేదకళాగమాదివి [తిన్.
శ్వము సృజియించి పొల్చు నజు వాగ్విభు సంస్తుతిచేసి సన్మ

చ. అనుపమదివ్యమూర్తియనునంతియ కాదు భవాష్టమూర్తులం
దును వరమూర్తి దాన ప్రభతోడ జగజ్జనరాజికెల్ల నిం
దనయము దాన దృష్టియను నంతియ కాదు త్రిలోచనాదిలో
చనము[5]లు దానయైన రవి చారునిజప్రభ మాకు నీవుతన్. 6

---

1. దార్చి. 2. వ్రా. ప్ర. కండ్లు? 3. లాంగాని. 4. ముద్రితప్రతి పాదము—భాండ. 5. ను?

చ. తను వసితాంబుదంబు సితదంతయుగంబచిరాంశులాత్త
ర్జనమురుగర్జనంబుగ రసద్రుచిశక్రశరాసనంబునై
చన మదవారివృష్టిహితసస్యసమృద్ధిగ నభ్ర[1]వేళ నాఁ
జనుగణనాథుఁ [2]డిచ్చు ననిశంబు నభీష్ట[3]ఫలంబు మాకిలన్. 7

క. తన జనకుఁడురుస్థాణువు
జనని యపర్ణాఖ్య దా విశాఖుం డనఁగాఁ
దనరియు నభిమతఫలముల
జనులకు దయ నొసఁగుచుండు షణ్ముఖుఁ గొలుతున్. 8

క. హరుఁ డాదిగ సకలచరా
చరమయజీవాళినెల్ల సతతముఁ గామా
తురులుగ [4]వశగతిఁ జేసిన
మరుఁ డీవుత మఖిలవశ్యమతి మత్కృతికిన్. 9

చ. ముని మనుజాసురాహిసురముఖ్యులు, మున్నుగ సర్వజీవులం
దనవశవర్తిఁ జేసి మును దర్పకు నోర్చిన వీతరాగిఁ జి
ద్ఘనతను నీశునాత్మ శుభగస్థితిమై మెయినర్ధనారిఁ జే
సిన నగజాతమత్కృతిని జేకొని తత్సుభగత్వమీవుతన్. 10

క. వేదాగమరూపమున మ
హాదేవు నపారగుణమహాసంస్తుతి సం
పాదిత యగుభారతి నేఁ
డాదిగ మత్కృతికి నెలవు నదిగాక దయన్. 11

---

1. వేల. 2. ము. పా—గొల్తు. 3. వ్రాతప్రతిలో గ్రంథపాతము. ము. ప్ర. ప్రదాతగాన్. 4. వశగతి.

గీ. అన్యదైవవితతి నర్చించు[1] కొలుపుత్తా
డిడి ఫలంబుగొనుట పడయఁ గనెడి
[2]సద్వరిష్ఠఫలదు జంగమమల్లికా
ర్జునుని గొలుపు మొసరు మునుఁగఁ గొనుట. 12

వ. అని సద్భక్తియుక్తి నిశ్చయించి. 13

క. శ్రీపీఠంబున నిడుత[3]న
శ్రీపాదుకలందు [4]వ్రాలి సేవించెద నేఁ
బాపహతిఁ జేసి పుణ్యం
బాపాదింపంగ మల్లికార్జునదేవున్. 14

మ. అమలజ్ఞాన సుదీపవర్తిఁ గొని వృద్ధాచార్యుఁడై వేదశా
స్త్రములం దున్న సవర్థమెల్లఁ గొని విద్వత్ప్రీతి గావించు వా
ని మహాత్ముం డనఁ బొల్చు పుణ్యనిధి వాణీముఖ్యు సర్వజ్ఞు జం
గమలింగం బగుమల్లికార్జును సదా కల్యాణుఁ గీర్తించెదన్. 15

వ. అని యిష్టదేవతానమస్కారమ్ముచేసి సమస్తదేవతాస్వరూ
పం బైన మదీయగురుచరణారవిందంబు లభినందించి. 16

క. కవితామృతోదయాంబుధి
కవిసజ్జనజనకు వస్తుకావ్యాబ్జరవిఁ
గవితారంభంబుల స
త్కవు లభినందింతు రాదికవి వాల్మీకున్. 17

క. వేదాంతభారతపురా
ణాదులు సేయుఁ డొక పేర్మి యని చనఁ బొగడం.

---

1. చి. 2. సద్యఘిష్ట. 3. కొని. 4. చ్చలచ్చిక(?)

గా దెడ్డ నజుఁడు నోపని
వేదము లేర్పఱిచె [1]నన్నిన వేదవ్యాసున్. 18

క. భాసురమతి వాల్మీకి
వ్యాసాదులు చనిన జగతివరకవితాసిం
హాసన మెక్కి కవీంద్రుల
ద్దాసులఁగా నేలెఁ గాళిదాసుఁడు పేర్మిన్. 19

క. భారవియు వస్తుకవితను
భారవియును బరఁగి రుదయపర్వతశిఖరా
గ్రారోహణేంద్రకీలన
గారోహణవర్ణనలజనారాధితులై. 20

క. క్రమమున నుద్భటుఁడు గవి
త్వము మెఱయఁ గుమారసంభవమ్ము నలంకా
రము గూఢవస్తుమయకా
వ్యముగా హారులీల చెప్పి హరు మెచ్చించెన్. 21

క. కరములు దునుముడుఁ బరముని
వరదునిగాఁ గొలిచి కవితవలననె మగుడం
గరములు వడసి జగంబునఁ
బరఁగె మహాకవి యనంగ బాణుఁడు పేర్మిన్. 22

క. మును మార్గకవితలోకం
బున వెలయఁగ దేశికవితఁ బుట్టించి తెనుం
గున [2]నిలిపి కంధ్రవిషయం
బునఁ జనఁ జాళుక్యరాజు మొదలుగఁ బలువుర్. 23

1. ముద్రితప్రతి-నండ్రు. 2. ను (?)

చ. సురవరులం గ్రమంబున వచోమణిసంహతిఁ బూజచేసి మ
ద్గురుచరణారవిందములకుం దగ సమ్మతిఁజేసి క్రొల్చి వి
స్తరమతులం బురాణకవిసంఘము నుత్తమమార్గసత్కవీ
శ్వరులను దేశిసత్కవుల సంస్తుతిఁజేసి మనోముదంబునన్. 24

వ. మఱియు. 25

క. గుఱుతెఱిఁగి వస్తుచయమున
కొఱగెడు నాదీపవర్తియునుబోలె నిజ
మ్మెఱిఁగి [1]కృతవస్తుసమితికి
వఱలఁగ మది నెఱుఁగు విబుధవర్గము దలఁతున్! 26

వ. మఱియు దోషగ్రాహు లగుకుకవివరాకులం బరిహరించితి
నెట్లనిన. 27

క. మార్గకు మార్గయు దేశియ
మార్గము [2]వగవంగఁ దమకు మదివదలక దు
ర్మార్గపదవర్తు లనఁదగు
మార్గవులం దలఁప నలఁతి మహి సుకవులకున్. 28

గీ. చెనసి గుణమైనదోషంబు సేయ నేర్చుఁ
గుకవికృతులందు దోసంబు గుణముసేయ
నేరఁ డదియట్ల దొంతులు సేరినాయి
దోర్చ నేర్చుఁగా కది యేమి నేర్పనేర్చు. 29

గీ. నెఱయ రసవంత మగుకృతి కెఱఁగనేర
రల్పరసకృతి కెఱఁగుదు రలుపులెల్లఁ

1. దృత. 2. ముద్రితప్రతి-వదలంగ.

జెఱకువిడిచినరసమున కెఱఁగి రాక
పిప్పి కరిగెడు నీఁగల పెల్లువోలె. 30

వ. కావున. 31

గీ. తజ్జ్ఞునం దెఱుఁగ నగు కవితావిశేష
మజ్జ్ఞునం దేమి యెఱుఁగంగనగు సమస్త
కనకవర్ణోత్కర మ్మొరగంట నొరసి
చూచి కాకెఱుఁగవచ్చునె సుద్దరాత. 32

వ. అది యెట్లనిన. 33

గీ. [1]అన్యతారకవితతుల నాదరించి
వెల[2]య సత్కవిబుధగురుబలము వడసి
యొనర దైవజ్ఞు సట్ల శుభోదయమున
దివ్యసుకృతిఁ బ్రతిష్ఠింతుఁ దిరముగాఁగ. 34

చ. సరళముగాఁగ భావమ్ములు జానుఁదెనుంగువ నింపు పెంపుతోఁ
బిరిగొన వర్ణనల్ ఫణితి పేర్కొన నర్థము లొత్తగిల్ల బం
ధురముగఁ బ్రాణముల్ మధుమృదుత్వరసంబునఁ గందళింప న
క్షరములు సూక్తులార్యులకుఁ గర్ణరసాయనలీలఁ గ్రాలఁగాన్.

సీ. మృదురీతి సూక్తు లింపొదవింప మేలిల్లు
భావమ్ము నెలమి క్రీడావహముగ
మెఱుఁగులఁ గన్నులు మిఱుమిట్లు వోవంగఁ
గాంతి సుధాసూతి కాంతిఁ జెనయ
వర్ణన వెల్లచో వర్ణన కెక్కంగ
రసములు దళుకొత్తి రాలువాఱ

---

1. వ్రాతప్రతి-అన్యతాకవితతుల. 2. యు.

దేశిమార్గంబుల దేశీయములుగా న
లంకారములఁ దా నలంకరింప
ఆ. నాదరించి విని సదర్థాతిశయము[1]న
బుధులు నెమ్మనమున నిధులు నిలుప[2]
వలవదే సోమ స్తవ స్తుకవీశ్వర
నూత్నరుచిరకావ్యరత్నవీథి. 36

చ. పరఁగ సువర్ణబంధమృదుభావము గల్గియు లోను చూడఁగా
బొరపగుచిత్రరూపమునుబోలె నసత్కవికావ్య మిమ్మహిన్
బరఁగు సువర్ణబంధమృదుభావవిశేషము లొప్ప దెల్పులన్
సరియగు రత్నపుత్త్రికయు సత్కవికావ్యము నొక్కరూపమై.

ఉ. అక్కజమైన మహార్థనివహంబు ప్రసుకృతులు మెచ్చఁ జూచినన్
గ్రుక్కిదమైన సత్కృతి యగుర్వగుఁ గా కిలఁ జీకు లావుకం
ద్రొక్కినయట్లు నొక్కగొలఁదుల్ పురికొల్పఁగ నందులోన నొ
క్కొక్కఁడు సక్కనైనఁ గృతియుం గృతియందురె వాని
మెత్తురే. 38

క. చతురోక్తులనుతపడ బహు
గతుల నలంకారభావకాంతి రసార్థో
న్నతిఁ శ్రుతి నతిరసికులు వర
సతిగతి నెకిఁగింపవలదె సౌభాగ్యమునన్. 39

మ. పదబంధంబుల నగ్గలించి బుధశబ్దభ్రాజియై సద్గుణా
స్పదమై దుష్కవిహృత్సరోజవనముల్ భంజింపుచున్ భూరిస

---

1. ల. 2. వ్రాతప్రతి-ల. 3. ముద్రితప్రతి-రచింప వరకవీశ్వరునకు.

ష్మదలీలఁ విలసిల్లి సత్కృతి జగన్మాన్యప్రభావంబునన్
మదనాగంబునుబోలెఁ గ్రాలవలదా మాటెందు లేకున్నతిన్.

క. ముదమున సత్కవికావ్యము
నదరఁగ విలుకానిపట్టి నమ్మును బరహృ
ద్భిదిమై తలయూఁపింపని
యదికావ్యమె మలరిపట్టినవియుం గరమే. 41

క. ఓలినకడ చన నరువది
నాలుగువిద్యలను నేర్పునై సర్గికమై
వాలిన సుకవులకుం గా
కేలతరమె కృతులు చెప్ప నెవ్వరికైనన్. 42

వ. అది యెట్లనిన. 43

క. వనజలకేలీరవిశశి
తనయోదయమంత్ర[1]గతిరతక్షితిపరిణాం
బునిధి మధుఋతుపురోద్వా
హనగవిరహదూత్యవర్ణనాష్టాదశమున్. 44

వ. పరిపూర్ణంబై దశప్రాణంబుల సప్రాణంబై నవరసభావ
భరితంబై షట్త్రింశదలంకారాలంకృతంబై రమణీయంబైన
దివ్యకథారంభంబున కభిముఖుండనై. 45

ఉ. పూని మహాగ్రహారపురపుత్రసమున్నతిదేవతాలయో
ద్యానతటాకసత్కృతినిధానము లాశశితారకంబు సు
స్థానములై మహిం బరఁగు జంగమమల్లయపేగ సత్తసం

1. ముద్రి. ప్ర—కరి.

తానము లొప్ప సల్పుదు ముదంబునఁ దత్ప్రభు నాజ్ఞ పెం
పునన్. 46

వ. అందు నుత్కృష్టసంతానంబు కృతియ కా నిశ్చయించి. 47

ఉ. జంగమమల్లికార్జునుని సత్కవిస్తవనీయసూక్తియు
క్తిం గొనియాడి సత్కవితఁ గేనము లే కనురక్తయైనభా
షాంగనఁ దక్క నేలిన మహత్త్వములోకమునం బ్రసిద్ధిగా
భంగిగ విస్తరించెదఁ బ్రబంధము సద్రసబంధురంబుగాన్. 48

సీ. శరధినీరులు పయోధరములు కొనివచ్చి
కురిసి వారిధియందుఁ గూర్చినట్లు
చేనఁ బండినవిత్తుచేని[1]క ఫలకాంక్షఁ
జేర్చి క్రమ్మర వెదవెట్టునట్లు
రోహణాచలపతి [2]కూహించి వరరత్న
సంచయంబున విభూషించునట్లు
తీర్థాళికర్థిఁ దత్తీర్థోదకంబుల
నెసకంబుగా నర్ఘ్య మిచ్చినట్లు

ఆ. నింగిముట్టియున్న జంగమమల్లయ
వరమునందుఁ గనిన వస్తుకవిత
దగిలి వారియంద నెగడింతు రవికి దీ
పమున నర్చలిచ్చుపగిదివోలె. 49

చ. గురువున కిష్టదైవమునకుం బతికిం గృతిచెప్పి పుణ్యముం
వరమును దేజముం బడయవచ్చు జగంబుల నిశ్చయంబు మ
ద్గురువును నిష్టదైవమును గూర్చు నిజేశుఁడు దాన నాకుఁగా

---

1. క. 2. వ్రాతప్రతి-కొనిరా (?)

కొరునకు నిట్లు సేకుఱునె యొక్కట లాభము లెన్ని యన్ని
యున్. 50

వ. అని యిట్లు మహోత్సాహంబున దివ్యకల్పంబు కల్పించు
కవిముఖ్యుండు. 51

సీ. కుతలంబు నడుకొనఁ గొలకొండగా నిల్పి
శరనిధి ద్రొచ్చిరి సగరసుతులు
మిన్నులపైఁ బాఱుచున్న యేఱేలఁ దెచ్చి
వారాశి నించె భగీరథుండు
గోత్రాచలము లెత్తికొనివచ్చి కడచన్న
రత్నాకరము గట్టె రాఘవుండు
జలధి మహీపతి మొల్లనూలుగాఁ జుట్టి
పాలించెఁ గర్రిఁ గరికాలచోడు
ఆ. వరుస నిట్లు సూర్యవంశాధిపతు లంబు
నిధియ మేరగాఁగ నిఖిలజగము
నేలి చనినవారి కెనవచ్చు సుశ్లాఘ
ధనుఁడ నన్నెచోడ జనవిభుండ. 52

చ. అరినరపాలమౌళిదళితాంఘ్రియుగుం డయి మేటిపాకనా
డిరువదియొక్కవేయిటికధీశుఁడు నాఁ జను చోడబల్లికిం
జిరతరకీర్తికగ్రమహిషీతిలకం బన హైహయాన్వయాం
బరశశిరేఖయైన గుణభాసిని శ్రీసతికిం దనూజుఁడన్. 53

క. కల్లుపొన్న విరులఁ బెరుగం
గలు కోడిరవంబు దిశలఁ గలయఁగఁ జెలఁగన్

బొలుచు నొరయూరి కధిపతి
నలఘుపరాక్రముడఁ డెంకణాదిత్యుండన్. 54

క. పాత్రుఁడ నసదృశ కాశ్యప
గోత్రుఁడ సచ్చరిత నుభయకులశుద్ధుండన్
మిత్రాన్వయ శేఖరుఁడఁ బ
విత్రీకృతదేహుఁడను వివిధయజ్ఞములన్. 55

వ. ఇట్లు విశిష్టగుణగుణాలంకృతుండ నై నెగడు నస్మదీయా
నూనప్రతిభార్ణవోదీర్ణరుచిరవస్తువిస్తారితోత్తమ కావ్యరత్న
విభూషణం బమృతాంశుభూషణావతారం బై విలసిల్లు
జంగమమల్లికార్జునదేవు నిఖిలజనశిరోవిభూషణామల దివ్య
శ్రీపాదంబు లాకల్పాంతస్థాయిగా విభూషించు టశేష
జగజ్జేగీయమానంబు. 56

చ. కవికులశేఖరుండు కవిరాజశిఖామణి గావ్యకర్త స
త్కవి భువినన్నెచోడుఁడట కావ్యముదివ్యకథం గుమారసం
భవమట సత్కథాధిపతి భవ్యుఁడు జంగమ మల్లికార్జునుం
డవి చలితార్థయోగధరుఁ డట్టె వినం గొనియాడఁజాలదే.

వ. కావునం బరమశ్రీనగోత్తుంగమణిశ్రీసంగతమల్లికార్జునదేవతా
కంబై జంగంబులం బ్రత్యక్షంబై ప్రవర్తిల్లుట జంగమమల్లి
కార్జున దేవుండై, ప్రాణాయామాదిషడంగోపాంగసకల
యోగిజనారాధితుం డగుటం బరమయోగీంద్రుండై,
న్యాయవైశేషికాదిషట్తర్కకర్కశుం డగుటం బరవాది
భయంకరుండై, జన్మమరణాది దుఃఖార్ణవోత్తీర్ణస్తూయ
మానమానసుం డగుటనుం బరమానందహృదయుండై,

ఘోరసంసారపారావారోత్తరణకారణానూన వైరాగ్యనిర
తుం డగుట, సమ్యగ్జ్ఞానస్వరూపుండై వేదషడంగశాస్త్రపురా
ణేతిహాసాగమాదిసకలకళాస్వరూపాపారవాణీధవుం డగుట
నిఖిల విద్యాగురుండై సకల జనాభీష్టవిమలజ్ఞానానూనఫల
ప్రదాయకుం డగుటం బరమస్వరూపుండై సమస్తవిద్వజ్జన
మనోమానసకేళీలాలసుం డగుటం బరమహంసస్వరూ
పుండై, యత్యుత్తమ పురుషార్థప్రవర్తితుం డగుటం బురు
షోత్తముండై నిఖిలముముక్షుజనైకధ్యేయాత్మకుం డగుటం
బరమబ్రహ్మస్వరూపుండై, నిస్త్రయీగుణ్యపదార్థప్రవర్తితుం
డగుట గుణగణాతీతుండై, సద్భక్తజనాత్మాలోకనైకహేతు
భూతుం డగుట, మునిజనముఖమణిముకురుం డైన జంగమ
మల్లికార్జునదేవునకు. 58

క. శ్రీకంఠమూర్తి కమల
శ్లోకున కనఘునకు మితవచోనిధికి సుధీ
లోకస్తుతునకు విజ్ఞా
నాకారున కమితమతికి నచలాత్మునకున్. 59

క. సద్గురుఁ డనఁ జనునఖిలజ
గద్గురునకు సంతతోపకారికి మునివి
ద్వద్గురునకుఁ గవిబుధహిత
మద్గురున కపారధర్మమతికిఁ యతికిన్. 60

క. సంగాసంగవిదూరున
కంగజహరమూర్తి కభిజనాభరణునకున్
గంగాజలనిభకీర్తికి
జంగమ మల్లయకు విబుధసంస్తుత్యునకున్. 61

క. అక్షయమూర్తికి నాశ్రిత
రక్షణదక్షునకు ధర్మరతిమతికిం గళా
దక్షునకు నమితునకు శుభ
లక్షణలక్షితున కిహ లలాటేక్షునకున్. 62

క. కుందదరహాససురకరి
చందననీహారహారశరదంబుదపూ
ర్ణేందునిభకీర్తిపరున క
నిందితగుణనిధికి నధిక నిర్మలమతికిన్. 63

క. సత్త్వాదిగుణవిభూతికి
సత్త్వదయాళునకు నధికసంతుష్టునకున్
దత్త్వప్రకాశమతికిం
దత్త్వఫలప్రదున కాత్మతత్త్వజ్ఞునకున్. 64

క. శుంభద్గుణగణనిలయున
కంభోధిగభీరునకు మితాలాపునకున్
జంభారిభోగభాగికి
నంభోజాక్షునకు సజ్జనాభరణునకున్. 65

క. వినుతబ్రహ్మర్షికి న
త్యనుపమసంయమికి సజ్జనాభరణునకున్
మనుజాకారమహేశున
కనుపమచరితునకు మల్లికార్జునమునికిన్. 66

వ. పరమభక్తియుక్తినావర్జితహృదయుండనై సకలభువనభవ
నావతారకారణుం డైన పరమేశ్వరునవతారం బగుటయుం

దదంశావతారంబుగా వ్యావర్ణించి నా చెప్పం బూనిన దివ్య
కథాసూత్రం బెట్టి దనిన. 67

మ. స్రగ్ధర. సతిజన్మంబుః గణాధీశ్వరుజననముద
క్షక్రతుధ్వంసముం [బా
ర్వతిజన్మంబుః భవోగ్రవ్రతచరితయుదే
వద్విషత్ క్షోభముః శ్రీ
సుతసంహారమ్ము భూభృత్సుతతపము సుమా
సుందరోద్వాహముః ద
ద్రతిభోగంబుం గుమారోదయము నతఁ డనిం
దారకుం బోరఁ గెల్వన్. 68

వ. అనం బరఁగు సకలావయవములం బరిపూర్ణంబైన దివ్య
కావ్యాంగనాసృష్టికర్త యైనః 69

సీ. విధి నియమంబున విశ్వంబు సృజియింప
దక్షప్రజాపతి దలఁచి మఱియుఁ
బ్రకృతిస్వరూపమై పరఁగు మహామాయఁ
ద్రైలోక్యమాత నాధారశక్తి
భావించి సద్విధి నావహించుడు రూప
లావణ్యగుణహావభావకాంతి
సుందరాకారవిస్ఫురణతోఁ బ్రత్యక్ష
మై యేమి వలతు నీవడుగు మనిన

ఆ. నాకుఁ బుత్రివై పినాకికిఁ బత్నివై
మిథునచరితఁ దగిలి మీరు లోక

జననములకు బీజశక్తులై యుండంగ
వరము గరుణ నొసఁగవలయు దేవి. 70

వ. అని యమ్మహాదేవివలన లబ్ధవరప్రసాదుఁడై యనేకవిధజప ధ్యానసంస్తోత్రాదులం బరమేశ్వరుఁ బ్రత్యక్షంబుసేసి. 71

శా. దేశాధీశ! సమస్తముం బడయ నుద్దేశించి ముక్తి భక్తి నీ దేవిన్ సర్వపదార్థమూర్తి నిఖిలస్త్రీరత్నమున్ నీకు నే నావాహించితి మీరు సన్మిథునచర్యాసక్తి మైకొన్న నా కీవిశ్వోదయకార్యసిద్ధి యగు వాణీంద్రామరేంద్రార్చితా! 72

వ. అనినం బరమేశ్వరుండు సద్భక్తియుక్తికనురక్తుండై సతీరత్నంబగుసతిం బరిగ్రహించి తనకుం జతుర్విధభూతగ్రామసృష్టి కర్తగా వరం బిచ్చిన మహాప్రసాదం బని. 73

సీ. దక్షుండు దత్త్రి(?)యాదక్షత జగములఁ
ప్రకటింపఁ దలఁచి యేఁబండ్రసుతలఁ
బడసి వారలలోనఁ బదుమువ్వ రువిదల
గారవంబున నిచ్చెఁ గశ్యపునకు
జీవితేశ్వరునకు జీవితైశ్వర్యల
నాఁ బదుండ్రను బరిణయము సేసె
నెలమితో మఱియిర్వ దేడ్గురసుదతుల
సురుచిరంబుగ సుధాసూతి కిచ్చె

ఆ. వరుస నిట్లు దగినవరులకుఁ గూఁతుల
నిచ్చి సతియుఁ దాను నిచ్చ మెచ్చి
తన్నుఁ గన్నయావిధాతకంటెను దాన
శేషఁ గాంచె నఖిల సృష్టిలోన. 74

వ. అంతట నప్పరమేశ్వరుండు దాక్షాయణి మనోహరాకార
నవయౌవనభావహావవిలాసవిభ్రమసౌందర్యగుణంబుల కంత
కంత కనురక్తుండై. 75

క. మాటలఁ జెయ్వుల బేటం
బేటముగా నలవరించె నెసఁగఁగ సతి లా
లాటతటనయనుఁ డింపగు
కూటముల కపూర్వసురతగుణకోవిదుఁడై. 76

వ. ఇట్లయ్యిరువురు నన్యోన్యరాగాతిరేకంబునం గామకేళీలా
లసు లగుచు. 77

సీ. కలహంసకలరవాకలితనిర్ఝరముల
సారసనరసాబ్జషండములను
రోలంబరుతిలతాందోలంబులను శుక
మంజులస్వనపుష్పమండపములఁ
గలకంఠరణితమాకందవనములఁ బా
రావతధ్వనిమందిరస్థలములఁ
గేకికలధ్వానగిరికందరంబుల
లావుకనినదలీలాతటముల

తే. నప్పటప్పటి కనురాగ మగ్గలింపఁ
గామరస మంతకంతకుఁ గడలుకొనఁగ
నలి రమించిరి కైలాసనగముమీఁదఁ
బరమ సుఖలీల నాజగత్పతియు సతియు. 78

క. ఈవిధమున శివశక్తులు
భావజకేళీవిలోలభావంబుల నా

పోవక విహరించిరి నా
నావిధములఁ దగిలి రజతనగపార్శ్వములన్. 79

వ. తదనంతరంబున. 80

సీ. అనురక్తి గడికొమ్ముగొన మేయసల్లకీ
కబళనకాషాయగండములను
సల్లకీపల్లవసౌరభ్యమున కను
బలమైన మదగంధపరిమళంబు
మదగంధమునకుఁ దుమ్మెదపిండ్లు సూఁటిలీ
బలసి ఘూర్ణిల్లుపేరు ల్లివి పెల్లు
నలిగీతి సెవిపెట్టి యాలించి విని సోలి
పరవశులై యుండు భద్రకరులు

తే. భద్రకరులైన యూథాధిపతులుగాఁగ
గలసి సుఖలీల విహరించు కలభకరిణి
గజగణంబులఁ బోలుపొందు గజవనప్ర
భాతి గని మెచ్చుతా జగత్పతియు సతియు. 81

వ. తద్విశేషంబు లాలోకించుచున్నంత. 82

క. జంగమకుత్కీలంబుల
నంగ మహీతలఘనాఘనంబులొ నాను
త్తుంగతరనీలరుచి మా
తంగము లభిరామమయ్యెఁ దద్వనభూమిన్. 83

గీ. ఉగ్రభానుకరాహతికోడి పాటి
వచ్చి తరువనదుర్గంబు సొచ్చియున్న

తిమిరపటలంబునాఁ గాననమునఁ గలయ
నిండి ఘూర్ణిల్లుచుండె వేదండఘటలు. 84

వ. అంత మందమృగభద్రజాతి గిరిచరనదీచరోభయచర దేవాసురాంశకల్పితకరేణుధేను [1]వామనభిక్షుపోతికాది [2]వన్యగజయూథంబులందు. 85

శా. గండారణ్యమదసౌరభంబునకు, బింకంబెక్కఁ గ్రోథాగ్నికిం
గొండాటంబుగ దానసంపదకు, నాఘోషంబుగాఁ దీయ మా
చండాలిప్రజగీతరావముల కుత్సాహంబుతో నొక్క వే
దండస్వామి మదంబు సేసెఁ గరిణీధామంబు లజ్జాడఁగాన్. 86

వ. మఱియు నొక్కయెడ. 87

క. కరిమదగంధమునకు మధు
కరములు పిండుకొని ముసరికటితటముల భా
సురమయ్యె నగతటంబులఁ
బరువడి మొగు లెఱఁగి పేరఁబడినవిధమునన్. 88

మ. కరిణీబృందముఁ బాసి యొక్కమదనాగంబద్రిరత్నోరుకం
దరసంక్రాంతనిజప్రభాతిఁ బ్రతివేదండంబుగాఁ జూచి దు
ర్ధరరోషంబునఁ బోరుచుండె నతిమాత్సర్యంబునం దామహే
శ్వరు శైలేంద్రముతోడ నీలగిరి వెల్చంబోరునట్లున్నతిన్.

మ. కరపాదస్తనరోమకూపకటసత్కర్ణాక్షికోశాలి శీ
కరమేఘూతతసిక్తఘర్మజలకంగద్దానసంపూర్ణసా
గరసీథూన్మదసన్నుతాష్టమదముల్ గ్రమ్మం దదష్టాంగబం
ధురమై సింధురమొప్పుచుండె నలిగీతుల్ వించు సోలంబునన్.

---

1. ము. ప్రతి. వమన. 2. ముద్రితప్రతి.వన్య.

వ. తదవసరంబున ఘర్మాంశుక రాహతి కులికి తదీయాప్తబంధులైన యరవిందంబుల కలిగి దండింపం జొచ్చునట్లు వేదండంబులు కమలషండంబుల కరుగుదెంచె మహోత్సాహంబున. 91

గీ. కొలను వన్యేభములుచొచ్చి కలయఁ గలఁపఁ
బులువు లుండక వెలువడిపోయెఁ బోక
దగదె మాతంగదూషితం బగుసరోవ
రంబు సద్ద్విజవర్జనీయంబుగాదె. 92

వ. తదవసరంబున. 93

క. పుష్కరషండములోఁగల
పుష్కరమూలములుగ బలములఁ గొనుచుం స
త్పుష్కరతలముల మునుమిడి
పుష్కరములఁ బెఱికివైచుఁ బుష్కరమునకున్. 94

క. తననీడ నీరిలోపలఁ
గని యది ప్రతిగజము సావికడుకొని కోపం
బునఁ దాఁకి పోరఁజొచ్చెనొ
యన నొకకరి నీరిలో రయంబునఁ గ్రుంకెన్. 95

గీ. కరులదానంబులకు మధుకరము లెఱఁగి
కుంజరమ్ముల నీరిలోఁ గ్రుంకి యున్న
మీఁద సుడియుచు నుండెఁ దుమ్మెదలువ్రాయ
కుదధి కెఱఁగిన నీలనీరదము లనఁగ. 96

వ. తత్ప్రస్తవంబున. 97

సీ. కడివోవ నొడళులు గడిగి నవాశ్వత్థ
పల్లవలక్షములు వఱలఁ బూసి
ఖాతితో నతిమృదుధాతురాగంబులు
గోమరారఁ గుంభస్థలములఁ బూసి
సల్లలితాశోకపల్లవనివహంబు
కర్ణావతంసంబుగా రచించి
మ్లానితం బగు నవమాలికాస్తబకముల్
ముఁజలుగాఁ గంఠముల నమర్చి

ఆ. కరము వెరవు మెఱసి కరిణులఁ దారును
నభినవంబుగా మదాంధగంధ
సింధురములు మెఱయ శృంగారములుచేసి
కామకేళి సలుపఁ గాతరిల్లి. 98

వ. ఇట్లనేకప్రకారంబుల శృంగారంబునేసి కాలకేళీలాలసులై కరికరేణువు లత్యంతానురక్తి నొండొండ నడరం దోడంగె నంత నందు. 99

శా. బేటంబేటముగా నిభంబు కరిణిం బ్రేమంబుతోఁ జేరి లా
లాటం బొత్తు లలాటపట్టమునఁ గేలంగేలు వేష్టించుఁ గ్రీ
గోటఁ మేయొకయుఁ వరాంగములు సోఁకుం బుష్కరాగ్రం
బునం, దాటోపం బొనరించుఁ గూడఁ బ్రియఁ గామాసక్తి
నాసక్తమై. 100

మ. హృదయాహ్లాదముతోడఁ బాయక సదానేకప్రకారంబులన్
మదనాసక్తిఁ బెనంగుచున్న విలసన్మత్తేభవిక్రీడితం

బడి దాక్షాయణి సూచికౌతుకరతై కాలీనభావాభిలా
షదృగత్యుజ్జ్వలదీధితుల్ పఱపె నీశానాననాబ్జంబుపైన్.

వ. తదవసరంబునం బరమేశ్వరుండు నిజజీవితేశ్వరిక న్నెఱింగి దానికి సమ్మతించినం గని సంతోషించి. 102

క. సతి గరిణి యగుడుఁ ద్రిజగ
త్పతి గరియై కూడె సతులు భావించిన యా
కృతిఁ గూడ నేర్ప గాదే
యతిశయముగ నింగితజ్ఞులకు ఫల మెందున్. 103

గీ. ఆదిమూర్తులు శివశక్తు లచలమతులు
హరుఁడు సతియును సురతార్థులై విహీన
తరములగు మృగరూపముల్ దాల్చి రనినఁ
గాముమాయల నెవ్వారు నేమి గారు. 104

క. హరుఁడును సతి రతిఁ దనుపఁగ
భరమై గజకేళిఁ గూడి పడసెను సుఖ మిం
కొరు లెట్లు నేర్తు రొకమెయిఁ
గరణంబులు పెక్కు లేక కాంతలఁ దనుపన్. 105

వ. ఇట్లు పరమేశ్వరుండును సతీదేవియు సామజకేళీలాలసులై విహరించి నంత సద్యోగర్భంబున. 106

క. పురుషాకారముఁ బటుమద
కరివదనముఁ గుబ్జపాదకరములు లంబో
దరము హరినీలవర్ణముఁ
గర మొప్పఁగఁ దాల్చి విఘ్నకరుఁ డుదయించెన్. 107

వ. ఇట్లు దాక్షాయణికిని సకలభువనభవనాధీశ్వరుం డైనపరమేశ్వ
రునకును గణాధీశ్వరుం డుదయించిన మహోత్సాహంబున.

మ. సురవాద్యంబులు మ్రోసె దిగ్వదనముల్ శోభిల్లె గంధర్వ కి
న్నరగేయంబులుమించె దేవగణికల్ నర్తించి రింపారఁగాఁ
గురిసెం బువ్వులవాన దేవరవముల్ ఘూర్ణిల్లె నాదివ్యసిం
ధురయూథంబు మదంబునేసె గణనాథుం డుర్వి జన్మించినన్.

వ. తదవసరంబున హరి పరమేష్ఠిపురందరాద్యఖిలదేవర్షి రాజర్షి
ప్రముఖాఖిలజగజ్జనంబులు రజతాచలంబున కరుదెంచి,
మహోత్సవము సేయుచుండి రంతఁ దదీయప్రార్థితుండై పరమే
శ్వరుండు, గణనాథునకు శివగణసురగణాదిసమస్తగణాధిప
త్యాఖిలక్రియారంభాధిపత్యంబులతో, యువరాజపట్టంబు
గట్టి, పరమానందరసాబ్ధి నోలలాడుచుండి నంత, నక్కడ
దక్షప్రజాపతి సకలజగజ్జనంబుల నిర్మించి సంతోషితహృద
యుండై యొక్కనాఁడు. 110

క. జలజార్యంతకకశ్యప ప్రముఖ
కులభామినులై నెగడ్తకుం జని బహుపు
త్రులఁ బడసి పేరుకొను కూఁ
తులఁ జూడఁగ నరిగె నతికుతూహలబుద్ధిన్. 111

వ. చని నిజాగమనప్రయోజనంబు కశ్యపున కెఱింగించి పుచ్చిన.

మ. విని సంతోషముతోడ సంభ్రమముతో వేగంబునం బ్రీతితో
ముని సందోహముతోడ శిష్యతతితో మూర్తంబులై కొల్చు వే
దనినాదంబులతోడ సంతతమహోత్సాహంబుతో వచ్చె ము
న్గానితాత్పర్యముతోడఁ గశ్యపుఁడు దక్షుం గానసద్భక్తితోన్.

వ. ఇట్లు సకళత్రంబుగాఁ జనుదెంచి సర్వాంగీణప్రణాముండై
నిజమందిరమునకుఁ దోడ్కొని చని యర్ఘ్యపాద్యాదివిశేషా
ర్చన లర్చించి మణికనకాది వస్తునిచయంబునం బూజించిన
కశ్యపప్రజాపతి భక్తియుక్తికావర్జితహృదయుండై దక్షుం
డాతని వీడ్కొని ధర్మరాజావలోకనకుతూహలపరుండై చని
ముందట. 114

మహాస్రగ్ధర.—

ఘనబృందానేకదేశాగతపథికజనౌఘప్రపాపాంగు నుగ్రా
శనిభీతార్కొరుశైలాశ్రయు నిఖిలనదీస్వామిఁ జంద్రాప్తరశ్మి
జనకుం గల్లోలమాలాచలితనిజతటక్ష్మాజరాజీవిలాసుం
గనియెం దక్షుండు రత్నాకరు నిఖిలమహీకామినీమేఖలాభున్. 115

వ. కని యమ్మహాఋషి మహాపరుషవజ్రివజ్రపాతభీతాయాత
క్షోణీధరపక్షవిక్షేపక్షుభితానేక నక్ర చక్ర తిమి తిమింగిల
తద్గిల(కుంభీర)కుంభీనసాద్యనేక జలచరకులాకులితలులితాలో
లకల్లోలానూనఫేనాయమానశుక్తిముక్తాఫలాభిరామం బైన
యది యని మెచ్చి మఱియును విశేషించుచు. 116

క. శరనిధిరత్నంబులు దివి
కరిగెనొ యని తారకముల నతులోర్మి కరో
త్కరములు దెమల్చి తేల్చిన
పరుసున నవవిపులఫేనపఙ్క్తులు వెలుఁగున్. 117

క. వనధిఁ గలనగము లన్నియు
ననిమిషపతిమీఁద నడువ నని యెగసెనొకో

యన నాకాశముఁ దాకఁగ
దనరఁగ నత్యున్నతోర్మితతి విలసిల్లెన్. 118

చ. ఉడుగని నీరిలోనఁ బడియుండఁగ నోపక బాడబాగ్ని వె
ల్వడి వరతీరభూరుహకులంబులపై మొగిఁ గప్పునట్లు దం
దడి నరుణప్రవాళకలతల్ దరుసంహతిమీఁదఁ బర్వె చె
ల్వడరి తటాటవుల్ దనరు నబ్ధిబహిర్గతరత్నదీప్తులన్. 119

గీ. వనధి నీరెల్లఁ గొనిపోవఁ గని సహింప
కబ్ధతతి గిట్టపట్టిన నరుగనోప
కోలిదొంతులు గొని పడియున్న కారు
మొగుళు లనఁ జూచి తటభూమి మొగళు లమరె. 120

క. సురగిరి కర్ణికగా వి
స్తరితములగు మండలములు దళములుగా న
వ్విరిదమ్మిఁబోలి క్రాలుచు
శరనిధిలో నిఖలధరణి చక్రము వొలుచున్. 121

క. హరిఁ దనగర్భమునఁ జరా
చరమయవిశ్వంబు దాల్చి సనువాని సితే
తరమణివోలె ధరించిన
శరనిధి పెంపేరికైనఁ జనునే పొగడన్. 122

వ. అని యనేకవిధరత్నశీకరాకరం బైన రత్నాకరాశేషవిశేషం
బులు బహుప్రకారంబుల విశేషించుచు ధర్మకర్మఫలభోగా
స్పదంబైన ధర్మరాజపురంబున కరిగె నంత. 123

ఉ. అర్మిలితో నగస్త్యమునియాదిగ దివ్యమునీంద్రులుఁ మహా
ధర్మసమేతులై పితృపితామహావర్గముఁ బ్రేతయూథముం

గర్భములుం జరాయుజలుఁగాలము,లం దను గొల్చి పొల్చి రా
ధర్ముఁడువచ్చె లోకగురుదక్షుఁ గళాగ్రమదక్షుఁ గానఁగాన్.

వ. ఇట్లెదురువచ్చి భార్యాసమేతంబుగా వినయవినమితోత్త
మాంగుండై కశ్యపుకంటె విశేషార్చనలం బరితోషితుం
జేసిన ధర్మరాజు వీడ్కొని చంద్రమండలంబున కరిగిన. 125

చ. కువలయబాంధవుండు హిమగోనికరావృతుఁ జేసి మామ కు
త్సవమొనరంగ ముందటఁ బథశ్రమమార్చుచువచ్చెఁదారకా
నివహనిజౌషధీకుముదినీ పరివేష్టితుఁడై సుధాసము [త్తోన్.
ద్భవుఁడమలాంగుఁడెంతయు ముదంబున దక్షునిఁగాన నెమ్మి

వ. ఇట్లెదురువచ్చి కశ్యపధర్మజులకంటె విశేషార్చనలు గావిం
చినసుధాకరు వీడ్కొని సతీపరమేశ్వరావలోకనార్థియై
యనేక దివ్యఋషిపరివేష్టితుండై చనుదెంచి. 127

క. ధరణీధరుఁ బార్థివశే
ఖరసంయుతు రాజవంశకమలార్కు రథ
ద్విరదభటవాజిపరివృతు
నరపతిగతిఁ బోలుచు రజతనగపతిఁ గనియెన్. 128

వ. కని తదీయమాహాత్మ్యంబున కాశ్చర్యహృదయుం డగుచుం
దద్గిరిపాలకానుజ్ఞాతుండై పరమేశ్వరాస్థానంబున కరిగి. 129

ఉ. మారమదప్రహారు గుణమండనమండితు సుందరాంగు దు
ర్వారభవాబ్ధిపారగు సువర్ణసవర్ణశరీరు సజ్జనా
ధారుఁ గవీంద్రగాయకబుధస్తుతుఁగాశవికాసహాస ది
క్పూరితచారుకీర్తి మునిపుంగవు జంగమమల్లికార్జునున్. 130

క. భవమరణాంభఃపూరిత
భవసాగరతరణసేతుపద్ధతిఁ జేతో
భవనిశితకుసుమబాణో
ద్భవరాగవిముక్తుఁ గమలభవకులతిలకున్. 131

చ. గతమదమత్సరేంద్రియవికారమమత్వసమస్తసంగతా
గతవసులోభమోహభయకల్మషదుర్వ్యసనాదిదూషణా
త్రితయమనోజమార్గణుఁ బ్రదీపితునిర్మలినాంతరంగు నా
నతమునినాథమస్తు సుజనస్తుతు జంగమమల్లికార్జునున్. 132

క. అక్షయ నిఖిలకళాగమ
దక్షమహోదారుధీరుఁ దత్త్వజ్ఞులలా
టాక్షజనితోగ్రశిఖిముఖ
భక్షితపంచేషుదేహుఁ బరమోత్సాహున్. 133

మాలిని. విగతసకలరాగద్వేషు నిర్ముక్తదోషున్
త్రిగుణపదచరిత్రాతీతుఁ బ్రజ్ఞాసమేతున్
సగుణు నచలమోహాసక్తు సంసారముక్తున్
బొగడఁదగు దురాషాడ్భోగి నిర్వాణయోగిన్. 134

గద్య. ఇది శ్రీమజ్జంగమ మల్లికార్జున దేవదివ్య శ్రీపాద పంకజ భ్రమరాయమాణ కవిరాజశిఖామణి నన్నెచోడదేవప్రణీతంబైన కుమారసంభవం బను కథయందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు

కుమారసంభవము

ద్వితీయాశ్వాసము

శ్రీకంఠమూర్తిఁ బుణ్య
శ్లోకు మహాభాగు నిఖిలలోకారాధ్యున్
నాకేశభోగి సత్యగు
ణాకరు నచలాత్ము మల్లికార్జునదేవున్. 1

మ. అతి[1]నీలాభ్రవిలంబియై పొలుచు నీహారాద్రియుంబోలె స
త్సుతు సామోద్భవవక్త్రు నెత్తికొని సంతోషంబుతోఁ జూచు
చున్, సతి నవ్వించుచు నవ్వుచున్న పరమున్ సర్వేశు దక్ష
ప్రజాపతి గాంచెన్ సితహా[2]సభావిచలితబ్రహ్మాండభాండో
దరున్. 2

వ. [3]కని సర్వాంగాలింగితమహీతలపునఃపునఃప్రణామసంస్తోత్రాది
సత్కారంబులు సేయక దురభిమానంబున నహంకరించి
యున్న దక్షునిం గని విరూపాక్షుం డాక్షేపించి విముఖుండై
నం గని దక్షుండు దనయల్లురందఱు చేసినసత్కారంబులును
మొదలి యల్లుండైన పరమేశ్వరుండు సేయమికి మనఃక్షుభి
తుండై క్రమ్మఱ నిజనివాసంబున కరిగి తద్వృత్తాంతం బాత్మే

1. వ్రా. ప్ర. సితాద్రి. 2. వ్రాతప్రతి-ప్రభా. 3. వ్రా. ప్ర. వగకొని.

శ్వరి కెఱింగించి మనఃఖేదంబున నున్నదక్షప్రజాపతికిఁ దద్ధర్మపత్ని యిట్లనియె. 3

గీ. తల్లిదండ్రులఁ బూజించి తగ వెఱింగి
మన్నపాడవైననే యత్తమామ లనియె
ప్రియ మెఱుంగు[1]నం చిచ్చిన బిడ్డ మనకు
బాసె నని యుండుఁ డింక నాపలుకు లేల. 4

వ. అనిన వెండియు నవమానానలోద్దీపితమనస్తాపంబు సహింపనోపక తదపకారంబునకుం బ్రత్యపకారంబు సేయ నుద్యుక్తుండై యి ట్లనియె. 5

తరు. భువనంబు లన్నియుఁ బుట్టించు కర్త
పుఁడు వానిఁ గైకొని ప్రోచు చంద్రుండు
నవయవంబుల వాని నడఁచు ధర్ముండు
నతిభక్తి నాకిచ్చె నర్చన లర్థి
నివి వారిలోనఁ దానే పెద్దపొంది
యీశానుఁడేఁ దనయింటికిఁ జన్న
నపమాన్యుఁ జేసె నాయల్లురు నేను
నై తన్నుఁ జేయుదు నాగమబాహ్యు. 6

వ. అని విచారించి కృతనిశ్చయుండై మహాధ్వరప్రారంభాభిముఖుండై చతుర్దశభువనాంతరానేకజనంబుల రావించినం దదీయాజ్ఞాప్రేరితులై. 7

సీ. హరి పితామహపురందరలోకపాలార్క
వసురుద్రసురవైద్యవరమునీంద్ర

---

1. ము. ప్ర. నా డిచ్చిన.

చారణగరుడప్రజాపతికిన్నర
గంధర్వరాక్షసఖచరసిద్ధ
సాధ్యసురాహిపిశాచమరుద్గ్రహ
విద్యాధరాప్సరోవిప్రమనుజ
దిక్కులశైలనదీసాగరాగమ
ధర్మవేదపురాణతర్కశాస్త్ర

తే. నిచయ మాదిగాఁగ సచరాచరాత్మకం
బగు పదార్థమెల్ల నాక్షణంబ
తగు విభూతి మెఱసి దక్షప్రజాపతి
యజ్ఞమునకు వచ్చె నతిముదమున. 8

వ. తదనంతరంబ నిజకులపాలికాసమన్వితులై కశ్యపయమచంద్రులు దమతమ విభవంబులు మెఱసి మహోత్సాహంబునం జనుదెంచి రంత, నఖిలభువనాధీశ్వరాకీర్ణంబై కనకరౌప్యాది సమస్తవస్తుసంపూర్ణంబై యతిరమణీయం బగు నిజపురోత్సవంబు గని పరమానందహృదయుండై దక్షప్రజాపతి బృహస్పతి దత్తముహూర్తంబునం గ్రతుదీక్షితుండై పటుపటహపణవభంభతుత్తుంభమృదంగ శంఖకాహళకాంస్యవేణువీణాతతవిపంచికాఘనసుషిరాద్యాతోద్యధ్వానంబుల నధఃకరించి మంగళపాఠకపఠనానూనగానవేదాశీర్వాదాది నాదంబులు నిర్మథ్యమానసముద్రఘోషంబు నధఃకరించి మ్రోయు ఘనగర్జనరవంబులుంబోలె రోదసీవివరాపూరితంబులై మహాధ్వని సెలంగుచుండ. 9

క. బ్రహ్మరథ మెక్కి విష్ణు
బ్రహ్మాదిక సకలదేవపరివృతుఁడై యా

బ్రహ్మఋషిసుతుఁడు దక్ష
బ్రహ్మ లసద్యాగమంటపంబున కరిగెన్. 10

వ. ఇట్లధికతరవిభూతితో ధర్మపత్నీసమేతుండై యజ్ఞోపకరణ
ద్రవ్యాద్యనేకద్రవ్యపరిపూర్ణంబై, నానావిధాలంకారాలం
కృతంబై యతిరమణీయంబైన యజ్ఞశాల ప్రవేశించి యజ
మానస్థానంబు నలంకరించుచుండె, నంత విధివిహితవిధా
నంబుగ ఋత్విగ్గణంబులు త్రికుండంబుల జాతవేదాహ్వానంబు
నేసి యథాక్రమంబున హోమంబు సేయం దొడంగి రంత
నక్కడ. 11

క. తనవిభవము దక్షుఁడు ద్రిణ
యను దేవికిఁ జూపి మెఱయ నని ముందఱు వం
చిన వనితలు గైలాసం
బునకు నరిగి కనిరి సకలభువనాధీశున్. 12

వ. కని సర్వాంగీణప్రణాములై నిజగమనప్రయోజనం బెఱిం
గించి పరమేశ్వరానుజ్ఞాతులై సతీదేవిం దోడ్కొని దివ్య
విమానారూఢులై మనోజవంబునం జనుదెంచి రంత. 13

క. ఆతతమణి రుచిరనభము
ద్యోతింపఁగ నతులగతి రయోద్ధతరుచి ను
ర్వీతల మద్రువఁగ నుల్కా
పాతం బనుకడఁకఁ దత్సభాసదు లులుకన్. 14

క. జానఱె పశుపతి నుఱక వి
తానమహారంభుఁడైన దక్షుం డనున

జ్ఞానికి మునుకొనివచ్చు న
మానం బన నమరి సతివిమానమ్ము వచ్చెన్. 15

వ. వచ్చి ముఖమంటపోపకంఠంబున విమానావతరణంబు నేసిన దాక్షాయణికిం జంద్రరేఖానేకవిద్యుల్లేఖానికరంబునుంబోలె శివగణికాసహస్రంబు పరివేష్టించి. 16

సీ. కనదపాంగావలోకనదీప్తు లుత్ఫుల్ల
కమలపుష్పోపహారములు గాఁగ
నలసదోదూయమానామోదనిశ్శ్వాస
పవనంబు లగరుధూపములు గాఁగ
మహనీయజాజ్వల్యమానభూషామల
రత్నప్రభాతు లారతులు గాఁగ
మణిమయమంజీరఝణఝణత్కారాది
రుతము లింపారు సంస్తుతులు గాఁగ

ఆ. నభవమూర్తియైన యాగాధిపతి కర్చ
లిచ్చు కరణి వినుతు లెసక మెసఁగ
నెలమి జన్నసాల కేతెంచి రా సభా
సదులు కౌతుకమున సంభ్రమించి. 17

వ. ఇట్లు సనుదెంచు పరమేశ్వరు మహాదేవిం గని హరి పరమేష్ఠి పురందరాద్యఖిలసభాసదు లాలోకనమాత్రఁ బ్రస్తుతించుచు మస్తకన్యస్తకరకమలముకుళు లగుచుండ వచ్చి వినయంబున దక్షప్రదత్తమహాసనాసీనయై జగజ్జనకుం డైన నిజజనకు మహత్త్వవిభుత్వంబునకు మెచ్చుచు సురవరుల నెల్లను రా

వించి పరమేశ్వరు రావింప భయస్థుండై నిజపుత్రిస్నేహంబున
రావించె నని సంతోషించి సతీదేవి దక్షునకుఁ బ్రియసంభా
షణ భావంబున నిట్లనియె. 18

గీ. హరిపితామహాదివిబేశ్వరాదిదిగధి
పతుల సురమునిద్విజుల రాఁబనిచి వరదు
నభవుఁ బరమేశు రావింపవైతి నీవు
దలఁచి పిలిచిన భక్తవత్సలుఁడు గాఁడె. 19

వ. అనినం బరమేశ్వరుఁడనుపలుకు సహింపక దక్షుండాక్షేపించి.

శా. ఈలక్ష్మీశ్వరుఁ డీ జగజ్జనకుఁ డీ యింద్రాది దిక్పాలు లిం
దీ లేఖావళి యిమ్మునీశ్వరగణం బీ విప్రసంఘంబు వే
దాలంకారులు వీరిలోనికి విరుద్ధాచారకంకాలకా
పాలోగ్రాహి జటాజినాస్థిధరుఁ డా భస్మాంగి రానర్హుఁడే. 21

వ. అనిన విని నవఘనాఘనధ్వని వినిన కమలలక్ష్మియుం బోలె
నుదరి పడి లగ్గనోసి దాక్షాయణి దక్షున కిట్లనియె. [జ్యుఁడే

మ. త్రిజగన్నాథుఁ బవిత్రగాత్రుఁ గ్రతుమూర్తిం బుత్తు సత్పూ
యజినాభీలకపాలశల్యధరుఁ డీ యజ్ఞాదులం[1]చంటి వీ
ద్విజదేవాదులకుం గపాలకవచాస్థివ్రాతముల్ మేనులం
నిజమైయున్నవి రుద్రచిహ్నా లివె వీనిం బుచ్చి రానేర్చిరే.23

గీ. వీరికెల్లను దేవతావిభవ మొసఁగు
చున్నపరమేశు రావింప నొల్ల ననియె

1. ముద్రి. ప్ర-దండి యా.

దింక నీయజ్ఞఫలము నీ కిచ్చునట్టి
పెద్ద లెవ్వ రీ వచ్చిన పేళ్లయందు. 24

సీ. ధరణితలంబెల్ల నరదంబు చంద్రార్క-
బింబముల్ చక్రముల్ పృథుజవాశ్వ
ములు వేదములు పగ్గములుచతుస్స్వరములు
ప్రణవంబుగ సగోల బ్రహ్మసూతుఁ
డగపతివిల్లు పన్నగపతి గొనయంబు
హరి గోల గరి గరుఁ డనల మమ్ము
పవనంబు వేగంబు దివిజగణంబులు
నెరవులై యీశుండు పురము లేయఁ
తే. దలఁచినంతన భోరనఁ దమకుఁ దార
వచ్చి కెలసంబుసేసిన వారె కారె
వీరిఁబట్టి పరేశుని విడుతు ననఁగ
వలదు నీకీశుఁ డేలినవాఁడు కాఁడె. 25

క. నెఱయఁగ నీ కిది కాదని
యెఱుఁగమి నీదేవగణము నేలినవానిం
గొఱగాఁడని కైకొనకిం
దఱిఁ దెచ్చితి వీర లీశుదాసులు గారే. 26

వ. అని పరమేశ్వరు సమస్తసురాధీశ్వరుల కధీశ్వరుండుగాఁ బలి
కిన విని దక్షుండు సహింపక. 27

ఉ. అన్నినయట్ల యిమ్ముని సురాధిపులం జెడనాడుచున్న నీ
యున్నతికంటె నాకు మొగమోడి సహించిరి గాక వీరిలో

నెన్నిన నిన్ను రుద్రుని సహింతురె దేవత లన్న నల్కతోఁ
గన్నుల నిప్పులొల్కఁ బ్రహరకాదిలి దక్షునిఁ జూచియిట్లనున్.

సీ. నీకంటె హరి బుద్ధి లేకయె నిజనేత్ర
కమలంబు పూన్చి చక్రంబు వడసెఁ
బరమేష్ఠి నీకంటెఁ బరవిడియే శిర
మొప్పించి నిత్యుఁడై యున్నవాఁడు
మఘవుండు నీకంటె మరులయ్యె క్రతుతతి
నర్చించి దేవేంద్రుఁడై వెలింగె
నిఖిలదేవాలియు నీకంటె సవివేకు
లయిరయె సేవించి భోగాత్ము లైరి

గీ. వీర లిందరకంటెను వెరవు మిగుల
నెఱుక నీకిప్పు డెందుండి దొఱకిపడియె
నగణితైశ్వర్య శివుఁ బరమాత్ము నెఱిఁగి
యెఱిఁగి దూషింప నీకు నో రెట్టు లాఁడె. 29

క. వాదున నీహరి వేధ [1]యుఁ
గాదే యురులింగమూర్తి కడ గానక నేఁ
డాడిగ వెదకెద రట్టి మ
హాదేవుఁడ పూజ్యుఁ డనఁగ నగునే నీకున్. 30

చ. హరుఁ జెడనాడి వీరిఁ గొనియాడెదు పెద్దయు నీవు చూడఁగా
గరళము మ్రింగి త్రైభువనకంటకులైన గజాసురాదులం
బరువడి నోర్చి విశ్వము శుభస్థితి నిల్పినవాఁడు దొల్లి నీ
హరియె పితామహుండె దివిజాధిపుఁడే సురలే మునీంద్రులే.

---

1. వ్రాత. ప్ర—ల.

మ. హరు నిర్మించిన వేదమార్గములుగాఁ గా యాగముల్
సేయఁగా, వెరవొం దెయ్యది సద్విధిం గ్రతుసమాప్తిం బొం
దినన్ మిట్టినా, వరదుం డొక్కఁడు దక్కఁ దత్ఫలము
లెవ్వండీ సమర్థుండు నీ, సురసంఘంబులలోన నంచు సతి
దక్షుం దూలఁబోఁ బల్కుచున్. 32

వ. ఇట్లు పరమేశ్వరు వేదకర్తయు సకల కర్మ ఫలదాతయుఁ
గాఁ బల్కిన దక్షుండు దుర్మదంబున సహింపక వెండియు
ని ట్లనియె. 33

ఉ. ఎన్నఁడుఁ దోల్లి చర్మములు నెమ్ములు భూతియుఁదాల్చి తాప
సుల్, జన్నములందుఁ జొత్తురె విచారము లేక సురేశ్వరా
దులం, బన్నములాడి నీమగనిపక్షము వల్కెదుగాక
చేల నీ,కొన్నమరుల్ జగజ్జనులు గొందురె వ్రాత్యులఁ బూజ్య
లందురే. 34

వ. అనిన విని సతీదేవి కోపోద్దీపితచిత్తయై. 35

చ. అఱిమిఱి రుద్రు నెంత చెడనాడెదు సోమముద్రాగియున్కి మై
యెఱుఁగక బిత్తిదోకలయనిమ్మఖధూమము గప్పికొన్నఁ దు
త్తఱుగొని ప్రేలెదో, ముదిసి దుర్మతివై కడువిభ్రమించి మై
మఱచితొ కాలకాలు నజమస్తకసంహరు నిట్లు పల్కెదే. 36

మ. అమృతాంభోధి మథింప మందర మనంతాధీశుఁ డేఁ
బంచె శైలము దాల్పఁగ హరిఁ బంచె మీఁద నజు నిల్పం బం
చె వాసుక్యుఁ గవ్వము త్రాడై గిరి సుట్ట బంచె వడిఁ దివ్వం
బంచె దేవాసురౌఘము సర్వేశుఁడు రాజుగాఁడె యెఱుఁగం
గా రాదె నీ కెమ్మెయిన్. 37

సీ. విశ్వంబు గావింప విశ్వాత్మకుఁడై యష్ట
తనువులు సేకొని తనరువాని
సురలింగరూపమై హరివేధలకుఁ దన
కడ గానరాకున్న పాదవువాని
శరణార్థులకు దయావరము లీ నైశ్వర్య
మూర్తి నేకొనియున్న కీర్తివాని
వార కనేకావతారముల్ హరికురు
కల్పంబు లజునకుఁ గలుపువానిఁ
తే. దానచింత్యుఁ డనంతుఁ డనూనదాన
నిరతుఁ డక్షయుఁ డన నున్నపరముఁ బరమ
యోగి నిశ్చల నిర్మలయోగబుద్ధి
నెఱుఁగ గా కీశుమహిమ నీ కెఱుఁగరాదె. 38

వ. అనిన విని దక్షప్రజాపతి పశుపతి వేదబాహ్యుం డని తన
బట్టిన ప్రతినయపట్టి క్రాలుచు వెండియు ననేక ప్రకారంబుల
దూషించుచున్న విని సతీదేవి హరిపరమేష్ఠి పురందరబృం
దారకమునిబృందంబుల వేదంబుల ననలంబులం జూచి పరమే
శ్వరుండు మఖంబులం దపూజ్యుండే యనిన విని భయంబున
నడనడనడుంగుచు దక్షు నిరాకరించి సమస్తలోకాగమంబు
లకుం గర్తయుం గర్మఫలప్రదాతయు మఖప్రయోగాద్యఖిల
పూజాస్థానంబులయందు నీశ్వరుండు పూజ్యుండుగాఁ బ్రతి
ష్ఠించి బ్రహ్మ విష్ణువు లి ట్లనిరి. 39

క. ఏమాదిమూర్తి దక్షిణ
వామాంగమునందుఁ బుట్టి వారక జననో

ద్ధామపరిపాలనాదిమ
హోమహిమలు వొందఁ గంటి ఘూ శివుకరుణన్. 40

వ. అని యందఱుం బ్రత్యేకంబ యివ్విధంబునం బలికిన విని
దక్షుం డందఱ నాక్షేపించి మీరు భిక్షువలని భయంబున
దాక్షాయణి పక్షంబునం బలికినం గర్మబాహ్యుం డైన పాపం
డుండు పూజ్యుం డగునె యని యెవ్వరిం గైకొనక మీఁదు
లేక పలికిన సతీదేవి కోపోద్దీపితహృదయ యై దక్షు నాహుతి
గొన నెగయునట్లు నడరు మేనిలోఁ దనరు కోపాగ్నిధూమ
సమితి ముడివడి వదనరంధ్రంబుల వెడలె. 41

ఆ. అధిపుఁ బలుకఁ బలుక నడరి యాకాశంబు
దాఁకి సతిమనమున దరతరంబ
మాన కగ్నిలోన మలఁగ నే వోసిన
మాడ్కిఁ గోపవహ్ని మండి యెగసె. 42

క. తనపతిఁ జెట్టలు పలికిన
జనకుం గని కోపవహ్ని సతిదేహము భో
రన మండె భాను గని కెం
పునమండెడు సూర్యకాంతపుత్రిక వోలెన్. 43

ఆ. అధిపుఁ జెట్టలాడె నని దక్షుఁ గని సతి
కడరు కోపవహ్ని నొడలు గాలెఁ
వగవనట యెట్టివారికిఁ బ్రియనిరా
కరులఁ గాంచి యొడలు గాలకున్నె. 44

చ. పొలయు నశోకవల్లి విరిపువ్వుల గుత్తులమీఁదఁ గ్రాలు కెం
దలిరులో నాఁగ మై నడరి దందడి వహ్నిశిఖాకలాపముల్

గలఁగొనఁ బ్రేలి దూలిఁగొని కాలెరయంబున లక్కబొమ్మ న
గ్గలమగువహ్ని చుట్టుకొని కాలురయంబున నిస్తుషంబుగాన్.

వ. తదవసరంబున. 46

క. భూరస నుడుగక చెలఁగు త్ర
యీరవముల వెల్లుసెడి మహీసురమునిబృం
దారకతతి దేసురుహా
హారవములు సెలఁగె దన్మఖాగారములన్. 47

వ. అంతకమున్న కృతాంతకుండు తద్వృత్తాంతం బంతయు నా
రదువలన విని సకల భువనసంహారకారణాభీలకాలాగ్నిరుద్రో
ద్రేకంబున నభినయించువాడునుంబోలెఁ గోపానలోద్దీపితా
వేష్టితాతిభయంకరాకారంబు దాల్చిన. 48

మ. స్ర. వివిధాస్త్రానేకజాతావిరళబహుళసద్విస్ఫులింగాగ్నియుం
దత్ప్రవమానాహారవక్త్రప్రకటితవిషవిభ్రాజితోగ్రానలంబుల్
సవికారాత్మాతికోపోజ్జ్వలతరవిపులజ్వాలియుంగూడిపర్వెన్
భవభాలాభీల నేత్రోద్భవశిఖిశిఖలన్ బద్మజాండంబు దాఁకన్.

వ. తదవసరంబున. 50

చ. ఖురపదఘట్టనన్ ధరణి గ్రుంగ ఫణీంద్రుఁడు నుగ్గునుగ్గుగాఁ
బరువడి నూర్పులం దెరలి పాఱఁ బయోనిధులుం గులాద్రు
లుం, బోరిఁబోరిఁ ద్రుంగశృంగహతిఁ బొంద దివంబు నజాండ
ముల్ మహేశ్వరు వృషభంబు నాక్షణమ వచ్చెఁ ద్రిలోక
భయంకరాకృతిన్. 51

వ. అంత పుష్పదంతభృంగిరిటఘంటాకర్ణమహాకర్ణవిభోగవీర

శంకర వీరభద్ర రుద్రగణాధినాథులొం డొరులం గడవ
నుద్రేకించి. 52

మ. హరిమర్దింతుమొ బ్రహ్మఁబట్టుదుమొ యింద్రాద్యష్టదిక్పాలు
రం, బరిమార్పక వధియింతుమో త్రిదశులం భంజింతుమో
లోకసం,హారణం బిప్పుడ చేయ నెత్తుదుమొ విశ్వాధీశ్వరుం
డీశుఁ డె,వ్వరిపై నల్గెనో చూపుఁ డంచుఁ బ్రమథవ్రాతంబు
రౌద్రాకృతిన్. 53

వ. సంక్షోభించి విరూపాక్షుండు దక్షు నాక్షేపించు టెఱింగి
పొంగుచు నతిరభసంబునం బరమేశ్వరు ముందటికి వచ్చి
మహాబ్రహ్మప్రళయవ్యవసాయంబునకు నురుతరాఘాతసంప్ల
వోపక్రమంబునకు ననేకబ్రహ్మాండఖండవిఖండనవ్యాపారంబు
నకు నేమేమ చాలుదు మనుచున్న గణంబులందు గణ
ముఖ్యులు దలతల మని వెడలి విగుర్వించి. 54

చ. జలజభవాండ మంతయును జర్ఝరితం బగుచుండ వ్రచ్చి
ముక్కక, గులగిరు లుర్విమీఁద వడిఁ గూలఁగఁ ద్రోచి జగంబు
లబ్ధులం, గలిపి మహాబ్ధు లన్నియును గంజభవాండము మేర
కక్కడక, వెలువడఁ జల్లి రౌద్రగతి విశ్వము నిప్పుడ
సంహరించెదన్. 55

క. పంకజనాభాద్యమరుల
బొంకం బఱఁ బట్టితెత్తు భూరిబలమునం
గింక జగంబుల మ్రింగుచు
శంకర యేఁ గలుగ నీకుఁ జనునే యలుగన్. 56

గీ. ఎలుకమీఁది కోపమున నిల్లేర్చునట్లు
దక్షుపై నల్గి జగమెల్ల శిక్షణంబ
సంహరింపంగఁ దలఁచుట సన్నె వానిఁ
బట్టితెచ్చెద వడి నన్నుఁ బనుపు దేవ. 57

వ. అని యనేకప్రకారంబులం బ్రత్యేకంబ పలుకుచున్న గణాధిపతుల వారించి గణాధీశ్వరుండు పరమేశ్వరున కభిముఖుండై ప్రళయకాలనీలఘనాఘనంబునంబోలె మహాధ్వని గర్జిల్లుచు. 58

ఉత్సాహ. బలిమిఁ బట్టకలిగి పాశుపతము దోడుగ నేఁటి క
గ్గలికములుక కాయ కెత్తు గల్లు గొనఁగ నేల ము
న్నెలుకవేఁట కులుమతిండి యేల నీకు నలుగఁగాఁ
దలము గలదె నన్నుఁ బనుపు దక్షుఁ బట్టి తెచ్చెదన్.

వ. అస్మదీయజనసీపరాభవం బింతయుం గావున నవశ్యంబుగ నిప్పనినాకు దయసేయవలయు నని పన్నువడం బలుకుచున్న గణాధీశ్వరు నెగువ యెఱింగి దక్షాధ్వరధ్వంసంబుచేసి దక్షుం బట్టి తెమ్మని పరమేశ్వరుండు నియమించిన మహాప్రసాదం బని వీడుకొనియె నంత నాక్షణంబ. 60

ఉ. స్థూలసమున్నతాంగులు చతుర్భుజఫాలతటాక్షశూలకా
పాలకఠోరకార్ముకకృపాణధరుల్ ప్రమథాధినాథు లా
భీలపరాక్రముల్ నిఖిలభీకరమూర్తులు వచ్చి రోలిఁ గం
కాలసమేతులై భువనకంపముగా గణనాథుపాలికిన్. 61

వ. తదవసరంబున దేవగణాధీశ్వరి నిఖిలశాకినీఢాకినీకూశ్మాండ యోగినీగణపరివృతయై. 62

క. లోకాలోకములోఁ గల
చీఁకటియెల్ల నొకపొడవు సేకొనియెనొ నా
నాకాశ మడరివచ్చె మ
హాకాళి మహాభయంకరాకారముతోన్. 63

వ. ఇట్లఖిలగణపరివృతుండై గణాధీశ్వరుం డతిరయంబున దక్ష
ప్రజాపతిపైఁ బరిగొని దక్షాధ్వరావాసంబు గని కోపించి
నిజగణంబులకుం జేయివీచిన నాక్షణంబ. 64

సీ. క్రతురక్షకులఁ దాఁకి కనుకనిఁ బోఁదోలి
చూపఱ విదిశలు సొరఁగఁ దోలి
వడి జన్నసాల నివాసంబు గొని వేది
కలు గ్రొచ్చి గుండముల్ గవియఁ ద్రోఁచి
ఋత్విగ్గణంబులఁ జత్వాలమునఁ బాఁతి
బలిమి సదస్యుల నలియ మోఁది
యుపదర్శి మెడ నుల్చి యూపంబుతోఁ గట్టి
పరిచారకులఁ బట్టి బారి సమరి
ఆ. వహ్ని జిహ్వ రెండు వ్రయ్యలుగాఁ గోసి
పరిజనముల నేలపాలు చేసి
యాక్షణంబ ముట్టి దక్షాధ్వరం బశ్ర
మమునఁ జెఱిచి యార్చెఁ బ్రమథగణము. 65

ఉ. ఆయవనీసురాసురచయం బురుసత్త్వుల నుగ్రులన్ మహా
కాయులఁ దద్గణాధిపులఁగాంచుచు మీఁదికిమీఁదజీవముల్
వోయిరి కొందఱోడి చెడివోయిరి కొందఱు చుట్టుముట్టినం
గూయిడఁ జొచ్చి రుక్కడఁగి కొందఱలందఱిభీతచిత్తులై.

వ. ఇట్లతిభీషణశాసనులైన గణాధీశ్వరులకవిదల కప్పగింపక సురవరు లతిసంభ్రమంబునం బరిమొగంబు దప్పం గనుకనిం జను నవసరంబున. 67

ఆ. వాహనంబు నెక్కి వచ్చి భయంబున
వడఁకి నేలఁబడ్డ వనజగర్భుఁ
గమిచికొని మరాళకము వాఱెఁ జెందమ్మి
గఱచికొని రయమునఁ బఱచినట్లు. 68

ఆ. గరుడి నడుము మెడయుఁ గాలునుఁ గేలును
నిఱికికొనుచుఁ జక్రి వెఱచిపఱచె
ఘర్మజలము లొడలఁ గ్రమ్మంగ వర్షేంద్ర
చాపజలదభాతిఁ జదలఁ బొదల. 69

ఆ. వేఁటకాఱు ముట్టి వెనుకొనఁగా శ్వేత
నగము చఱికిఁ దారు నమిలివోలె
నభ్రగజముమీఁది కాసహస్రాక్షుండు
ప్రాఁకి పాఱెఁ బ్రమథరాజియార్వ. 70

ఆ. ఇక్కుముట్టి చక్కి నెక్కంగ మఱచి సం
భ్రమముఁబొంది పిఱుఁదఁ బ్రమథగణము
లార్వఁ బోతుమీఁద నడ్డంబుపడి యుప్పు
పిఱికివోలె వెఱచి పఱచె జముఁడు. 71

గీ. ఉరుతరాబ్ధీశుఁ డయ్యును నోడి పాఱె
వరుణుఁ డలుకుచు నోడిక వాఁగువోలెఁ
గలుము లెడలైన నేమియు నిలువ వనుట
దగభయాతురుఁడై నోరఁ దడియు లేక. 72

క. తనయెక్కిన మానిసిఁ దా
ననయము నెక్కంగ మఱచి యాఁకనిఁ దనమూఁ
పున నిడికొని పఱచె భయం
బున ధనపతి తన్నుఁ బిఱుదభూతము లార్వన్. 73

వ. తదవసరంబునం బ్రజాపతినికరంబు దక్షప్రజాపతిం బరిమో
గంబు దప్పించుకొని బ్రహ్మాండఖండంబున కరిగిన గణాధీశ్వరు
లెల్లకడలను శోధించి దక్షుం డున్నప ట్టెప్పట్లను గానక
కాందిశీకులై కనుకనిం జని సకలభువనాధీశ్వరుపైఁ బరిగొని.

క. వల విచ్చినట్లు జగములఁ
గలవిప్పను గలియ నొక్కకవిఁ జని కోలా
హలముగ సురాసురోరగ
కులముల నాగణము ముంచికొని వచ్చి వడిన్. 75

చ. మునిమనుజాసురాహిసురముఖ్యులవీఁపులతోళు లెత్తఁగా
మునుగుదిగట్టి మోఁదియును ముందలకట్టులుగట్టికొట్టియున్
జనఁ బెడకేలుగట్టియును జర్మపటంబులు డిగ్గ నొల్చియున్
జెనసి మసంగి యీరసము సేసిరి తత్ప్రమథాధినాయకుల్.

చ. ఖలుఁ డని వజ్రిచేయి విఱుగంగ వడింబడ మోఁది రెత్తి దో
ర్బలమునఁ దాఁకి యజ్ఞు తలపందలయెత్తిరి తద్గణాధిపుల్
కలుషముతోడ ముట్టిభగుకన్నొకఁడచ్చునపుచ్చి రుగ్రులై
బలువిడిఁ జుట్టి పూషునిపండులు డుల్లఁగ వ్రేసి రీసునన్.

స్రగ్ధర. కోపోద్రేకంబునం జేకొన కజహరితోఁ
గూడ బంధించె దేవా

శాపాలేంద్రాదులం దత్తక్షణము పరిభవా
 సక్తులం జేసి దక్షుం
బాపాచారుం వధాద్యాపదల కరుగ త
 ద్బ్రహ్మబంధుఁ దురాత్ముఁ
జూపుం డెచ్చోట నంచుఁ సురలను బ్రమథుల్
 చుట్టి దండించి రల్కన్. 78

వ. తదవసరంబున శివద్రోహుం డైనదక్షుం డనునిద్దురాత్మునకై మహోగ్రాక్షగణాగ్రణులచే నిగ్రహంబు వడు టేమిపని యని సురమునిజనంబు లొండొరులం గడవ. 79

క. కనుగిటిచూపువారును
గనుమఱిచెడిపట్టుఁ జూపఁ గడఁగెడువారుం
గని కడపిపుచ్చువారును
గనుమఱుపడువారుఁ బలుఁ గనుఁగొనువారున్. 80

వ. తదవసరంబున నతిభయభ్రాంతుండై కన్నవారలక మ్రొక్కుచు స్రుక్కుచు లోఁగుచు డాఁగుచు గోమేధికసదనంబులో బెదరి చూచుచున్న దక్షునిం గని గణముఖ్యు లెఱింగి పట్టుకొని. 81

ఉ. వీఁడె ఖలుండు దక్షుఁ డనువీఱిడిపాఱుఁడు వీఁడు సర్వవ
ధ్యుం డెడసేయకుండు శివదూషకు నాలుక గోసి యుప్పునిం
పుండు ద్రపుద్రవమ్మొడలఁ బూయుఁడు లోహము గాఁచి
నోరఁబో,యుండు దురాత్ముచర్మపట మొల్వుఁడు గన్నులు
మీఁటుఁ డుక్కఱన్. 82

వ. అని యనేకప్రకారంబులం బలుకుచు నారకోచితదండంబుల దండించి నిజాధీశ్వరుండైన గణాధీశ్వరున కొప్పించి తన్ని యోగంబున. 83

ఆ. ప్రమథగణము దక్షుఁ బడఁగొట్టి కట్టుచుఁ
గాలు చేయుబడియ గావడించి
మనుమృగంబు గట్టికొనివచ్చు బలువేఁట
కాలువోలె వచ్చి కనిరి శంభు. 84

వ. తదవసరంబున. 85

సీ. ఉరుశోకరసవార్ధి యుప్పొంగ నన మేన
ఘర్మాశ్రుజలములు గడలుకొనఁగఁ
గడిసన్నతమ్మిఁ బాఁ కడ రెనో యన దీన
వదనంబుపై నెఱుల్ సెదరి తూల
ముఖలక్ష్మిభీతిఁ దమోవీథిఁ జొచ్చెనా
జాలియ విరివేణి వ్రేలుచుండఁ
గవవాసి యలఁదురు కలహంసరుతము నా
నాక్రంద నారావ మతిశయిల్లఁ
ఆ. దొడరు నడుగులిడుచు దుఃఖాతిశయమున
దల్లడిల్లుచున్న దక్షు ధర్మ
పత్నివచ్చి పురుషభైక్షంబు వేఁడుచుఁ
జాల దవుల నభవుమ్రోలఁ బడియె. 86

వ. ఇట్లనాథవృత్తి ననన్యశరణ్యయై శరణు వేఁడు దక్షాంగనం గని కరుణాకరుండైన పరమేశ్వరుండు కారుణ్యదృష్టిం జూచిన కన్నెఱింగి. 87

చ. హరికమలాసనాదు లభయం బభయంబు భయాతురార్తి సం
హార కరుణాత్మ విశ్వభువనాధిప మా కని చక్కఁజాగి ని
ర్జరపతి మ్రొక్కియున్నఁ గని శంకరుఁ డంతన తద్దయారసా
భరితవిశాలనేత్ర శతపత్రదళంబులఁ గప్పె. నందఱన్. 88

వ. ఇట్లు పరమేశ్వరదయావలోకనామృతరసప్రవాహాపగతభ
యసంతాపహృదయులైన సురవరులం దఖిలసురజ్యేష్ఠుండైన
సురజ్యేష్ఠుండు కరకమలముకుళవిన్యస్తమస్తకుండై సమస్త
వేదస్తుతులం బ్రస్తుతించి చతుర్ముఖుండు పంచముఖున కభిము
ఖుండై. 89

చ. తనరఁ గ్రియాతిదక్షుఁ డగుదక్షుఁడు తత్క్రియవల్లభుండు స
న్మునితతి ఋత్విజుల్, సురసమూహిసదస్యులు తత్ఫలంబు లిం
దనిశము నిచ్చు నీవడఁచి తక్కటి మఖం బిది కర్త భర్తమైఁ
దనరని యజ్ఞమైనఁ దుదిఁ దా నభిచారము గాకపోవునే. 90

వ. అదియునుంగాక సకలభువనస్వామియైన నిన్నుం గులస్వామి
యనితలంపక సంబంధబంధుకృత్యంబున నితరజనసామాన్యుం
డని యెల్లిదించి. 91

క. బంధుఁ డని నిన్నుఁ దలఁచి స
బంధుండయి పడుట దనకుఁ బాడియె మఱి ని
ర్బంధుఁ డగు నిన్నుఁ గనియు స
బంధుండై దక్షుఁ డునికి పాడియె దేవా. 92

వ. అనిన చతురాననుచతుర్నోక్తులకుం బరమేశ్వరుండు ప్రహ్రా
ష్టమనస్కుండై దక్షు నీక్షించి దాక్షాయణిపై ప్రణయభా

వాకలితహృదయుండై యున్న గంగాధరునిం గతం బెఱింగి
పద్మయోని వెండియు నిట్లనియె. 93

క. ఆ నెపమున ద్రోహమునకు
వానినపాం ధరసి యతని వంశం బెల్లన్
గానుపునఁ బెట్టి యార్చిన
నేనియుఁ జాల దిది పెద్దయే దక్షునకున్. 94

ఆ. ఇంత ద్రోహుఁడయ్యు నితఁడు వధార్హుఁడే
యభవ నీవు దీని నవధరింపు
మవని బ్రాహ్మణో నహంతవ్య యను పలు
కీవు నిలుపకున్న నేల తప్పు. 95

వ. అని పరమేశ్వరు ననుమతంబునం బ్రజాపతి దక్షప్రజాపతి
బంధమోక్షంబు సేసి యమృతాత్మకు శ్రీపాదంబులపైఁ
బెట్టినదదీయస్పర్శంబున దక్షుండు తత్క్షణంబ సచేతనుండై
భక్త్యావేశంబునం బ్రణుతింప నభిముఖుండై. 96

లయగ్రాహి.—
ఫాలతల విస్ఫురితలోలతరభాసుర వి
శాల భయదాసుర కరాళ నయనాగ్ని
జ్వాలలొకొ పింగళజటాళియొకొ నా బెరసి
తూలి దివిభూషణచయాలులితదీర్ఘ
వ్యాళనికరంబొకొ కరాళియొకొ నాఁ దనరి
క్రాల వరనృత్య వరలోలుఁ డగు శ్రీకం
కాలధరు నుజ్జ్వలకపాలధరు సన్నిశిత
శూలధరు నీశ్వరు దయాళు నుతియింతున్. 97

లయగ్రాహి.—

ఉర్వర సలింపఁ గులపర్వతచయం బడర
బర్వి భువనంబు నిధులౌర్వశిఖియాడన్
బూర్వసురనాగసురపూర్వదిగధీశ యమ
వార్విభుధనేశ్వరుల గర్వము లడంగన్
సర్వగుణముఖ్యులును సర్వగుణభూతములు
నార్వ నహిభూషణము లోర్వదిశలం గం
ధర్వతతి వాడఁగ నపూర్వనటనాది యగు
సర్వగతు సర్వమయు శర్వు నుతియింతున్. 98

లయగ్రాహి.—

తాళరుతిగీతిరుతిమేలి తతవాద్యరుతి
సాలరసవంతమయి యోలినులియం బ్రో
త్తాలగతి మెట్టుచునుఁ గేలచరు లిచ్చుచును
జాలి యనురాగమున గ్రాలుచు సుఖాబ్ధిం
దేలుచును మేమఱచి వ్రాలుచును గెత్తుచును
లోలగతి నేత్రభుజచాలనలతోఁ బ్రే
తాలయమునందు సుఖలీల నెఱసంజనను
కూలగతినాడు శివు శూలి నుతియింతున్. 99

లయహారిణి.—

కఱగళము ఘనఘనము లెఱుఁ గనఁగ నుఱికలును
గఱడియలు ద్రిపుదలును గిఱిడియలు బెళ్లె
యుఱుములన వడిఁజెలఁగ గొఱనెలయు దనరుచులు
మెఱుఁగు లన దశదిశల మెఱవఁ దలమీఁదన్

వఱలు సురనది దొలఁకి నెఱిఁ జినుకులను గురియఁ
దఱిమికొని తొలుమొగులు తఱి యనఁగ నృత్యం
బొఱ నమరు లలితగతి మెఱయు శివుఁ డజుఁ డమరుఁ
డుఱుఫలము లొసఁగు నని యెఱిఁగి నుతియింతున్.

లయహారిణి.—

కరనికరమురువిటపవరములన గరతలము
లరుణరుచిఁ దలిరు లన గరజములు పుష్పో
త్కర మనఁగ వనరుహజ హరిదనుజ మునిమనుజ
సురగగనచరభుజగగరుడ గణయక్షే
శ్వరుల కతిదయ నొసఁగు వరఫలము లనిశము
భరితమయి మధుసమయ సురవరమహీజ
స్ఫురణ కెన యనఁ దనరు వరదు హితనటనరతుఁ
బరమపరుఁ బరమగురుఁ బరము నుతియింతున్. 101

క. సురపానలాంతకాసుర
వరుణానిలధనదరుద్రవందితచరణున్
ధరణీజలవహ్న్యమరుదం
బరరవిసోమాత్మమూర్తిఁ బరము నుతింతున్. 102

వ. అని యనేకప్రకారంబులం బరమభక్తియుక్తిం బ్రస్తుతింప దక్షునకుం ద్ర్యక్షుండు ప్రత్యక్షంబై తదీయాధ్వరఫలంబు సఫలంబుగాఁ బ్రసాదించి దక్షుం బ్రజాపతిని యోగంబు నంద నియోగించి. 103

ఉ. ధర్మచరిత్రతాకలితతత్త్వమయాధికదీప్తిదీపికా
నిర్మలినప్రభాపటల నిర్గళితాఖిలలోకపూరితో

త్కర్మతమిస్రుఁ డర్థిజనకల్పమహీరుహకల్పుఁ డూర్జితాం
తర్సుఖముఖ్యుఁ డత్యధిక దర్పక దర్పహరుండు సన్మతిన్. 104

క. ఇష్టానిష్టవిముక్తుఁ డ
భీష్టఫలప్రదుఁడు సన్మునీంద్రారాధ్యుం
డష్టతను పరమతను మయుఁ
డష్టార్థముఖాన్వయాబ్జహారి తేజమునన్. 105

చ. భవమరణాతురాంబునిధిపారుఁడు ఘోరమహోగ్రసత్వసం
భవగతసాగరోత్తరణబంధురభూచరసేతుభూతస
త్పవిమలితాత్మతత్త్వపదపారగుఁ డాదిమునీశ్వరుండు స
త్కవి గమకి ప్రశంసితుఁ డకారణమిత్రుఁడుపాత్రుఁ డిమ్మహిన్.

క. రమణీరమణీయసురూ
పమయాంగజశస్త్రవజ్రపంజరనిభ స
ద్విమల శివయోగ తత్పరుఁ
డమలచరిత్రుండు మల్లికార్జునుఁ డెలమిన్. 107

మాలిని. విశదయశుఁడు ముక్తోద్వేగుఁ డస్పృష్టరాగుం
డశుభగతి నివృత్తుండార్యుఁ డార్యౌఘవర్యుం
డశనిధరవిలాసాయత్తుఁ డధ్యాత్మచిత్తుం
డిశిరకమలినీపూర్ణేందుఁ డానందుఁ డెందున్. 108

గద్య. ఇది శ్రీమజ్జంగమ మల్లికార్జున దేవదివ్య శ్రీపాదపంకజ
భ్రమరాయమాణకవిరాజశిఖామణి నన్నెచోడదేవప్రణీతం
బైన కుమారసంభవం బనుకథయందు ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు

కుమారసంభవము

తృతీయాశ్వాసము

శ్రీకంధరపరతత్త్వా
లోకనతత్పరుఁడు నిశ్చలుం డఖిలసుధీ
లోకానందితకల్పా
నోకహముఁ డగుమల్లికార్జునుండు నెగడ్తన్. 1

వ. సకలభువనాధీశ్వరుం డైనపరమేశ్వరుండు హరిపరమేష్ఠి పురందరాద్యఖిలసురవరపరివృతుం డై నిఖిలకులాచలప్రభావ విజితరజతశిఖరిశిఖరమణిరమ్యహర్మ్యతలాలంకృతోత్తుంగ సింహాసనాసీనుం డై భృంగిరిటి పరిహాసపేశలాలాపహాస్యాలాప వ్యాకులితలలితహాస్యరసరసాయనపూరితాస్థానమందిరుం డై పరమానందంబున నుండె నంత నక్కడ. 2

సీ. రోహణాచల మనురూఢిగా కం దింత
మహనీయరత్నసామగ్రి గలదె
వింధ్యాద్రితో సురల్ విరస మెత్తిరి గాక
గ్రహచక్ర మది యింతఁ గడచి యున్నె
హాటకరుచియకా కమరేంద్రుగిరి కింత
పరమౌషధీప్రభాభాతి యెత్తె

హారుఁ డర్థపతిచెల్మి కందుండెఁ గా కింత
రమ్యమే వసియింప రజతశైల
తే. మఱఁడు దనవిద్య మెఱయఁ గులాద్రు లొండ్లు
వడసెఁ గా కుర్వి దాల్పంగ భరమె దీని
కనఁగ నగచక్రవర్తి మాహాత్మ్యవైభ
వాలయం బగుపేర్మి హిమాలయంబు. 3

చ. సురపరవాహినీధరుఁడు శుభ్రశరీరవిభాసి నీలకం
ధరపరిశోభితుండు గుణధాముఁడు దుంగతనుండు భూధరా
భరణుఁ డుమాసమన్వితుఁ డపారవిభూతిసమేతుఁడై మహే
శ్వరుఁడునుబోలె నొప్పు హిమవంతుఁడనంతమహత్త్వసంపదన్.

సీ. హేమాద్రివిస్తార మెంత సప్తాశ్వుండు
నిచ్చలు నోరెల వచ్చు నట్టె
తారాచలము ప్రేకఁదన మెంత వింశతి
బాహునిచే నెత్తువడియె నట్టె
పెరిఁగినవింధ్యాద్రి పెం పెంత కలశజుం
డెడగాల మెట్టిన నడఁగెనట్టె
నెగడుమందరగిరినిలు పెంత కఱభోగి
దీర్చినఁ జిట్టునఁ దిరిగె నట్టె
తే. యనఁగ విస్తారమున ప్రేకఁదనమునందుఁ
బెంపునందును నిలుపున బెఱనగముల
నుఱక తనలోన నవ్వుచు నున్నకరణి
వెలుఁగు శీతాద్రి ప్రాలేయవిమలరుచుల. 5

చ. సురపురిరమ్యహర్మ్యమణిశుభ్రతలాగ్రవిలాసహాసియై
యుఱుకనకాగ్రశృంగమున నొందినతారకపఙ్క్తి శీతభూ

ధరపతి చూడఁజూడ విదితం బగునిర్మలినాంగభాతితో
నురగఫణాగ్రరత్నరుచిరోగ్రకపర్దధరేశ్వరాకృతిన్. 6

తే. శీతగిరిమీఁద మదకరుల్ సీత్కరించు
నెలుఁగు నవఘనారవ మని యెసఁగియాడు
నెమ్మి పదుపులు గడునొప్పు నగవిభునకు
బలసి పట్టినపింఛాతపత్రభాతి. 7

తే. శిశిరభూమిధరోద్దామశిఖరమణులఁ
గదిసి తారాగణంబులు గలసియున్న
మణిగణాన్వేషణులు కీడుమణులు సావి
పాయఁ ద్రోతు రం దవి గనుపట్టకున్న. 8

తే. సన్నుతంబుగ నాహిమవన్నగంబు
గాంచనాద్రీంద్రు మెచ్చదు గంపులేని
కనకరుచి యేల యని చంపకప్రసూన
పరిమళాకీర్ణసౌవర్ణభాతి మిగిలి. 9

తే. విలసితోత్తుంగశశికాంతశిలలఁ గదిసి
యరుగుశశిఁ గని శిలలెల్లఁ గరఁగి పెరిఁగి
తెరలి పఱతెంచునట్టోడిఁ దేలిపాఱు
సుడుగణేశుండు వెండి పేరోడవోలె. 10

తే. సలలితం బగుశశికాంతశిలలరుచులు
నింద్రనీలోపలద్యుతు లెనసి వెడలఁ
బఱసు లెల్ల సితాసితపక్షయుగళ
సహితమై చూడ నొప్పు మాసములవోలె. 11

ఆ. నెగసి సుడిసి తావి మిగులుచుఁ దరులతా
కలితపుష్పరజము గాలిఁ దూలి

పొలుచు నగవిభునకుఁ బొంబట్టుచేల నా
కసము మేలుకట్టు గట్టినట్లు. 12

తే. పాయక గిరితటమునన మేయుచుండు
నున్నతద్వీరదేంద్రంబు లొప్పఁజూడఁ
బర్వతాధీశుఁ డగుట నప్పర్వతంబు
బలసి కులగిరుల్ గొలు వున్నభంగివోలె. 13

సీ. సవిలాసగతిఁ గ్రాలుజంగమలతలతో
నడపాడునురగకన్యకలచెలువు
వెలుఁగొందుమణిపుత్రికలగెడ విహరించు
వరనిదానాధిదేవతలచెన్ను
సానుసంగతమేఘసౌదామనులఁ గూడి
పొలపాడుఖచరాంగనలబెడంగు
మందారచందననందనసంగతి
నెలసిన వెలముదితలనయంబు

ఆ. మనసులురులుకొల్ప మండనాంగానేక
హాములఁ బొంది చూచునమరసిద్ధ
చారణాదివరకుమారాంగభూషణ
ద్యుతుల హిమనగేంద్ర మతిశయిల్లు. 14

చ. అరుదుగఁ జంద్రకాంతనిలయంబులలో విహరింతు రర్థిఁ దా
రరయఁగ నెల్లవారికి బయల్పడితోఁపఁగ నందకొంద ఱ
చ్చెరువుగ నింద్రనీలరుచి చీఁకటిలో రమియింతు రొప్పున
త్వరుతరలీలతో బయల నుండియు నెవ్వరుఁ గానకుండఁగన్.

మ. సరసచ్ఛత్రమహీరుహావళి నిజచ్ఛత్రాళిగా వచ్చు ఖే
చరరాజన్యులు బాలపల్లవలసచ్ఛత్రావళిం బొల్చునా

మరుఁ గ్రీడింతురు లీల జంగమలతామధ్యంబునం గ్రాలుత
ద్వారకాంతల్ వనలక్ష్మిచెన్ను అరు నావర్తింతు రం దిమ్ములన్.

మ. కలయం గిన్నరగీతిఁ గూడ మృదురేఖం బాడుమత్తాళి సం
కులముల్ గింపురుషాంగనాతతియెలుంగుల్ వించు భావించు
మా, తెలుఁగుల్ నింపుగ నిచ్చుకోవిలలు దేవేంద్రాంగనా
మంజుభా, షలతోడం దగుమాఁటుమాట లెలమిఁ సంధించుఁ
జిల్కల్ మొగిన్. 17

సీ. ఉరుతమ పటలంబునుక్కపట్టిది యని
నెఱి నిరుల్ గొనునింద్రనీలరుచులుఁ
బున్నమవెన్నెల ప్రోదిపట్టిది యని
కాంతంబు లగుశశికాంతరుచులు
వెలుఁగొందు రేయెండవీఁడుఁబట్టిది యని
రాజితం బగుపద్మరాగరుచులుఁ
గ్రొక్కారు మెఱుఁగులయిక్కపట్టిది యని
తారముక్తాహారతరలరుచులు

తే. ప్రచురమాధవోద్యానంబుపసిమి కెల్ల
నాటపట్టిది యని గరుడాండరుచులు
మెచ్చి చూచుచు వేమఱుఁ బిచ్చలింతు
రమరకన్యక లతులహిమాచలమున. 18

వ. అని వర్ణింపందగినవర్ణనలం గడచి సకలసుగుణమణిగణంబులు
నిజఘనమణిగణంబులతో బన్నసరంబులై వెలుంగునజాండ
కరండపూరితకర్పూరపాళీశలాకయుంబోలెఁ దేజరిల్లుప్రాలేయ
కుత్కీలచక్రవర్తి నిఖిలస్త్రీరత్నంబైనమేనక నిజాగ్రమహి

షంగాఁ బరమసుఖలీలఁ బ్రవర్తిల్లుచుండు నంతఁ బరమేష్ఠి వరప్రసాదంబున. 19

క. మేనకకు నాహిమాద్రికి
మైనాకనగంబు పుట్టె మణికనకమయా
ఖానూనభాసహాసిత
భానుద్యుతివిదితదివిజపతిగిరి పేర్మిన్. 20

వ. ఇట్లుదయించినమైనాకనగంబు కులిశకులిశపాతభీతిం బయోనిధినిమగ్నుం డైన నపగతపుత్రావలోకనసుఖతత్పరులై చింతించి. 21

క. వా రిరువురు సద్విధి శ
క్త్యారాధన సేసి రతిశయస్థిరభక్తిం
గోరిక వదలక తమకడు
పార సతీదేవి కూఁతురై జన్మింపన్. 22

వ. ఇట్లుపరమభక్తియుక్తి నారాధించినం గరుణించి నిజదేహవిదాహకరం బైన కోపానలంబునకుఁ బరమేశ్వరువియోగానలంబునకు శిశిరోపచారంబు సేయందలంచినదియునుంబోలె హిమవంతంబునకుం జనుదెంచి దాక్షాయణి ప్రత్యక్షం బై వారి కోరినవరంబు దయసేసి పరము దేహార్థంబు మెయిమెయిఁ గయికొనం దలంచి పరమపవిత్రక్షేత్రం బైనమేనకాదేవి గర్భంబునం దవతరించె నంత మేనకకుఁ గ్రమక్రమంబున. 23

ఉ. తోరము లయ్యెఁజన్నుఁగవతోన తొడల్ తమ కాంతితోన తెల్పారె విలోకనంబులుఁ గుచాగ్రతలంబులతోన యారు గప్పారెఁ గచంబుతోన వళు లల్లన దిగ్గఁబడందొడంగె శృంగారముతోన పొల్పడరె గర్భవిలాసము మందహాసమున్. 24

ఉ. అధవళాయతాక్షి విషమాక్షు సదాశివు నిచ్చ మెచ్చ నా
రాధన సేయఁగోరు నుడురాజశిఖామణిఁ జూడఁ దారభూ
మీధర మెక్కఁగోరు నెడ మేనక మానక భక్తియుక్తి గం
గాధరుఁగొల్వఁగోరు మది గౌరిమనంబునఁ గోర్కిఁగూడఁగాన్.

సీ. తళుకొత్తి మిన్నేటితరఁగల గ్రమ్ముక్రొ
న్నురువులఁ గురులపై విరులఁ బెనుప
మెఱుఁగులఁ గ్రిక్కొనుకొఱనెలఁ గేతకి
దలములతో వేణి నెలవుకొలుపఁ
జెలువొందుపులితోలుఁ జిత్రితాంబరవస్త్ర
కాంచిదామకముతోఁ గటి నమర్పఁ
దలతల వెలుఁగువేఁదలలరత్నము లొప్ప
నహీనాథుమణిహారయష్టితోడఁ

తే. గదియ నురమునం దొడఁగోరుగర్భపంజ
రమున వసియించియును నిజరమణుఁడైన
యీశునర్ధాంగ మెక్కటి యెక్కనెత్తు
నగజకోర్కులఁ బెనఁగి మేనకయు నెలమి. 26

క. తరుణవిధూదయమునకుం
బరిపూర్ణం బగుసుధాబ్ధిపరుసున నాసుం
దరికిఁ గ్రమంబున గర్భము
పరిపూర్ణంబయ్యె నిష్టఫలసంపదతోన్. 27

వ. తదవసరంబున శుభముహూర్తంబున. 28

సీ. వేరాక నమునందు విలసిల్లువిద్రుమ
వల్లిక యుదయించువడువుపోలెఁ

బూర్వదిక్సతి కతిస్ఫురణతో నుతసుధా
కరరేఖ యుదయించుకరణివోలెఁ
ద్రిదివంబునందు సమ్మద మొందఁ గల్పల
తాంకుర ముదయించునట్లువోలెఁ
దేవతానదికి శోభావహమ్ముగ హేమ
రాజీవ ముదయించురమణవోలె

ఆ. వరవిదూరభూమి వైడూర్య ముదయించు
తెఱఁగువోలె దిశలు తేజరిల్ల
మానినీలలామ మేనక కుదయించె
రాజవదన శైలరాజకన్య. 29

మ. వివిధామోదవిమిశ్రితానిల మొగిన్ వీచెన్ మరుద్దుందుభుల్
దివి రేఁగెన్ భోరనఁ బుష్పవృష్టి గురిసెన్ దేవాంగనాగాన ము
త్సవలీలన్ వినిచెన్ సమస్తభువనోత్సాహంబు సంధిల్లె ది
గ్వివరంబుల్వెలిఁగెన్ నిధుల్ దెఱచె నుర్విం గౌరి జన్మించినన్.

వ. అంత హిమవంతుం డంతఃపురసహితం బనంతసంతోషర
సాపూరితాంతరంగుం డగుచు నిజోత్సవంబుతోన పురోత్స
వంబు నొనర్చుచు దీనానాథవిద్వజ్జనంబుల నపారవసుధారా
సారంబులం దేల్చుచు నమందానందుం డగుచు నుండె నం
తం బార్వతి శరచ్చంద్రరేఖయుంబోలె సకలజననయనేందీవ
రానందకరంబై వెలుంగుచుం గ్రమక్రమంబున. 31

సీ. పరమేశుమన ముద్దపరి ముట్టి సాధింప
నెత్తినగతిఁ దలయెత్తఁ దొడఁగె
హరునూరుపీఠంబునం దుండు వెర విట్టి
దనుగతిఁ గూర్చుండ ననువు వడసెఁ

నొకధాత్రి తను దాల్ప నోప దర్ గతి ధాత్రి
పై నిజధాత్రి చేపట్టి నిలిచెఁ
గలహంసకులమందగమనంబునయ మిట్టి
దనిమాపుగతి నడపాడఁ దొడఁగె

ఆ. రాజకీరములకు రసవంతముగఁ బల్కు
మెలపు దెలుపుకరణిఁ బలుకఁ గఱచె
హిమనగేంద్రునింట నీడితైశ్వర్యంబు
పెరుఁగునట్టు లగజ పెరుఁగఁ దొడఁగె. 32

మ. స్ఫురదాలోకనదీప్తులంగణములంబొల్పొందఁగాఁజూచుచున్
దరహాసద్యుతు లాననాంబుజముపైఁదళ్కొత్తఁగానవ్వుచున్
జరణాంభోరుహరాగదీధితు లిలం సంధిల్లఁ దట్టాడున
గ్గిరిరాజాత్మజ తల్లిదండ్రులనురాగిల్లన్ మదిన్ దాదితోన్. 33

క. గిరిసుత దొలుపలుకుల సు
స్వర మొదవఁగ నోం నమశ్శివాయ సదాస్మ
ద్వరదాయ నమః శంకర
శరణు మహాదేవ నీవ శర ణనఁజొచ్చెన్. 34

వ. మఱియు శైశవక్రీడావినోదంబులయందు. 35

చ. తరుణులు చిల్కబొమ్మలును దంతపుబొమ్మలు మేలిగాజుబ
న్నరులును మ్రానిచొప్పికలు నల్గడ నోలిన పేర్చి లీల జో
కురబొమరిండ్లఁ జేయ నగుగూళ్ళును వండుచు బొమ్మపెండ్లిమా
సముగఁ జేసి యాడ నగజాత శివార్చనసేయు నయ్యెడన్.

వ. ఆసుకుమారి కౌమారంబునందు. 37

సీ. హరుమ్రోల సద్భక్తినాఁడుచోటన నాట్య
విషయమ్ము లన్నియు వెలయఁ గఱచె

లీల నీశ్వరునంకమాలిక ల్వాడుచో
గీతభేదంబులరీతు లెఱిఁగె
శివురూపు పల్మఱుఁ జిత్రించి చూచుచో
వినుతంబుగాఁ జిత్రవిద్య వడసె
శశిమౌళిఁ జిత్రపూజలు సేయుచోటఁ బ
త్రచ్ఛేదకుసుమబంధములు నేర్చె

ఆ. మఱియు నఖిలలోకమాన్యంబు లగువిద్య
లెల్ల నివ్విధమున నెసక మెసఁగ
నభ్యసించె నీశ్వరార్చనాబలమున
హరుఁడు గురుఁడు గాఁగ నగతనూజ. 38

వ. మఱియుం గౌమారానంతరంబున లేఁదీఁగెకు మవ్వం బెక్కు
నట్లు పువ్వునకు దావి వొందునట్లు చిత్రరూపంబునకు
మెఱుం గెక్కువిధంబున నిఖిలజనమనోభిరామం బగుచు. 39

చ. మలఁపఁగ నున్న కల్పలత మన్మథునారి నమర్ప నున్నకో
మలతరపుష్పబాణ మహిమద్యుతిఁ జూడఁగ నున్నపద్మకు
ట్మల మలరంగ నున్న మధుమంజరి నా మదజృంభితాంగదో
హలరుచి నొప్పెగౌరి నవయౌవనసంగమలీల డాయఁగాన్.

వ. ఇట్లభినవమధుసంగతిం దనరు ప్రద్యుమ్నునుద్యానవనంబునుం
బోని యౌవనమదాభ్యుదయంబున. 41

క. మెలుపును గెంపును సుస్థితిఁ
దలిరులయం దేని లేదు తమ కుమవలనన్
నిలుకడ యగు నని తత్పద
తలముల నెలసె ననఁ బాదతలములు వొల్చున్. 42

క. సరసప్రవాళములపై
సరసిజరాగమణు లోలి సంధిల్లెనో సుం
దరరాగలతాకందాం
కురములో నా నుంగుటములు కోమలి కమరున్. 43

క. అరుణాంబుజదళములలోఁ
బరఁగు తటిత్త్విషలు నించి పై నభ్రకముల్
పొర లెత్తి కదియమూసిన
కరణి నుమాదేవిపదనఖంబులు వెలుఁగున్. 44

క. తననీచయోని పడుటే
లని సకళత్రమును నుమపదారాధన కొం
దినవిష్ణుకమఠరూపమొ
యనఁ దగి మీఁగాళ్లు లగజ కందం బొందున్. 45

క. సిందూరపిండములో మరు
కందుకములో సత్ప్రవాళకఫలంబులో నా
నందములై రాగలతా
కందము లన మడమ లచలకన్యక కొప్పున్. 46

క. అతనుం డోఁపనిశివు వశ
గతుఁ జేసి భవాని మదనుకవదోన లోకో
న్నతి నాఁచికొనియెనో యను
గతిఁ జిఱుదొడ లమరు వ్రీహిగర్భాభములై. 47

క. స్మరమందిరమ్ము శోభా
కరముగ మెఱుఁగారుపసిఁడికంబము లనఁగాఁ
గర మొప్పు నగతనూజకుఁ
గరభోరులు పొలుచు మదనకరికరలీలన్. 48

క. గురుకుచవహనభరంబునఁ
బొరిఁబొరిఁ బేదకవు నఱిగిపోఁ బోయినఁ ద
ద్భరవహనమునకు భరపడు
కరణిం జఘనంబు సతికి ఘనమై యమరున్. 49

క. కనుఁగొని యీశ్వరుదృగ్రుచు
లను విపులవహిత్రముల నపాంగజనార్థిం
జనఁ దిగిచి ముంచుసుడి యది
యనఁ దగి యావర్తనాభి యద్రిజ కొప్పున్. 50

క. మారుమఖవేది మధ్యమొ
యారతియద్దంబు పిడియొ యన నెంతయుఁ బొ
ల్పారఁ గడు నలికమై సుకు
మారికి మధ్యంబు సింహమధ్యము వోలెన్. 51

క. ఉదరమనుచందనంబున
హృదయాంభోజాతనాళ మేర్పడి తనకొ
ప్పొదవి వెలిఁ దోఁచెనో యన
సుదతికి నూఁగారుఁదీఁగె సుందర మయ్యెన్. 52

క. పొరిఁగొనుదల జవ్వన మఱ
సిరి గుచముల కెక్క నడవఁ జేసిన కార్త
స్వరసోపానము లన ము
త్తరఁగలు దగు నంగజాబ్ధితరఁగలు వోలెన్. 53

క. ఆంధ్రీస్తనాపహాసులు
సంభృతమధుపాబ్జముకుళసదృశము లతినీ
రంధ్రములు గుచము లఖిలపు
రంధ్రీజనతిలక మచలరాజాత్మజకున్. 54

క. కేళివర్తము లన రతి
కేళిసదనంబు లనఁగఁ గింశుకకళికా
మూలము లనఁ గామలతా
మూలము లన గౌరిబాహుమూలము లమరున్. 55

క. శివునంగయష్టి నిరియఁగ
నవిరళముగఁ బట్టి ప్రాఁక నని కడునెమ్మిఁ
నిపుడునవకల్పలతికల
పవిదిని మృదుబాహులతలు పార్వతి కొప్పున్. 56

క. రుచిరాశోకదలద్యుతి
నచలజకరతలము లొప్పు నతిశయరాగో
పచితరతిరాజపల్లవ
రచితోభయమేఘడంబరంబులపోలెన్. 57

క. మరుచేతనుండి హరుఁగె
ల్వరు దుమచేనుండి గెల్వ నౌ నని సుమనః
శరములు గరముల నెలసిన
కరణిఁ గరాంగుళము లచలకన్యక కొప్పున్. 58

క. వరదము లగుకల్పలతాం
కురములొ విషమాస్త్రనిశితకోరకవిశిఖో
త్కరము లనఁ గరజములు సుం
దరి కగు నరుణోత్పలాగ్రదలములపోలెన్. 59

క. వినుతరుచిఁ బొల్చు నానన
మను నాదర్శంబుపిడియొ యతిమృదులీలం
జను బోఁకపోదెమో యన
ఘనరుచి నగసుతకుఁ గంబుకంధర మమరున్. 60

క. అమృతోద్భవులగు మీలో
నమరదు పగ యని సుధాకరాబ్జములకుఁ గూ
టము దనముఖమునఁ జేసెనొ
యుమ యన రదనాంశుగండయుగగతి వొల్చున్. 61

క. మానిత మగుగుడరసమున
నూనినతుండీరఫలమొ యొగి తేనెతల
న్నాని మృదువైనపవడమొ
నానద్రిజ తొప్పమోవి నయమై యొప్పున్. 62

క. కులిశద్యుతి కెన ముక్తా
ఫలతరలవిభాతితోడఁ బ్రతి యనఁ దుహినా
చలతనయకు గౌరికిఁ దలఁ
తల వెలుఁగుచు శిశిరరుచిరదశనము లొప్పున్. 63

క. వదనాంబుజమనువాణీ
సదనము మణిభిత్తియుగళసంకాశములై
మదనకరముకురయుగరుచి
ముదితకు మృదుతరకపోలములు నెలవొందున్. 64

క. మనసిజవారిధిఁ గట్టిన
కనకాచలసేతు వనఁగఁ గమలాననకాం
చనకర్ణిక నా నయనా
ననమధ్యమునందు గౌరినాసిక యొప్పున్. 65

క. తెలిమొగమునందు లోలా
తులపాలపం బమరునాచకోరము లతులా
మలశశిబింబములోఁ బడి
వెలలక చెలరేఁగుచుండువిధమున సతికిన్. 66

క. హారము లాశ్రితభాషా
సారము లాసకలవస్తుసంపూర్ణాలం
కారంబులు శ్రీవర్ణా
కారంబులు చెవులు సుకవికావ్యమువోలెన్. 67

క. ఆముఖలక్ష్మికిఁ బెట్టెడు
చామర లన దృజ్మరీచిజలనిధికి హరి
స్తోమ మనఁ బొలుచు నగజకుఁ
గాముధనుఃఖండభాతిఁ గఱివంకబొమల్. 63

క. కొఱనెల సుధారసంబునఁ
గఱవోవఁగ నొరసి కడిగి కౌముదితోఁ గ్రొ
మ్మెఱుఁగుల విదల్చికొని పై
మెఱుఁ గిడున ట్లొప్పు నగజమృదునిటలరుచుల్. 69

క. అప్పాలఁతి కురులుశివు మన
సొప్పరి తనుఁ దగులఁ బెట్టునురు లన నెరులై
కప్పారి కొదమతుమ్మెద
లుప్పయనముసేసి నట్టెయొఱపున నొప్పున్. 70

క. చమరీతతియుఁ గలాపులు
నుమకేశతమాలతరులతో గ్రాటవిలో
రమియింపఁగఁ దగు ననఁ దగి
సమ మగుహరినవ్యనీలచలదలిసమమై. 71

క. స్మరకలహంబునఁ బతిదెస
గిరిసుత బిరుఁదైన నత్కుకేళి మహేశుఁ
మరుఁడు దగిలించి గెలువఁగఁ
గర మమరినకళ లనంగ కచ మింపొప్పున్. 72

వ. అని యనేకప్రకారంబుల వర్ణింపం దగినవర్ణనల కమరి. 73

సీ. మధుసమాకలితమై మవ్వ మారినమారు
నవలత నా మేన నవక మెక్కెఁ
దరణిచే సోఁకినం దావి పొంపిరివోవు
తమ్మి నాఁ దగుసుగంధంబు సుడిసె
మది శరత్సంగతి మత్తిల్లి క్రాలురా
యంచ నా మదమందయాన మమరెఁ
దాలిమి రసనేవ సోలి ముద్దాడురా
చిలుక నా వెడఁదొక్కుఁబలుకు లొప్పె

తే. మరుఁడు శృంగారలక్ష్మిఁ జిత్తరువునెరయ
వ్రాసి తేమ్మెర లాయువువోసినట్లు
సుందరాకృతిఁ ద్రైలోక్యసుభగ యయ్యె
శైలనందన యౌవనసంగమమున. 74

క. మెఱుఁగుల కచిరత శశికిం
గఱయును మణికనకములకుఁ గాఠిన్యము లేఁ
బొఱకుం గాష్ఠము దక్కఁగ
మెఱుఁగెల్లను వచ్చి గిరిజమేనన నిల్చెన్. 75

చ. తలతలఁ బ్రజ్వరిల్లుసితధామకలంకముఁ బాచి వక్త్రమం
డలరుచి పర్వె దిక్కులఁ గడల్కొని చూపులు సంచలించె బి
ట్టులుకఁగ వాణి మన్నె రసనొండొకభంగి సురంగమయ్యెఁ జూ
పులు పొలపంబుగైకొనియె భ్రూలతలంతకుఁ జెన్నువింతగాన్.

వ. మఱియును. 77

సీ. శశిబింబమణిహేమసౌదామనీచయో
త్కరకాంతు లన్నియు నరసి తెచ్చి

నవలతాపుష్పపల్లవబిసకోమల
విభవంబు లన్నియు వెదకి తెచ్చి
కర్పూరచందనకాశ్మీరమృగమదా
మోదంబు లన్నియు మూఁచి తెచ్చి
పరివాదినీశుకపరపుష్టమధుకరా
రావంబు లన్నియు రాచి తెచ్చి
ఆ. హావభావరూపలావణ్యసారముల్
త్రిభువనముల నేర్చి తెచ్చి నేర్పు
సూపఁ దలఁచి యాఁడురూపుఁ జేసి యొనరించె
నని నుతింప నొప్పు నగతనూజ. 73

వ. మఱియు నఖిలలావణ్యపుణ్యాధిదేవతయు నశేషసౌభాగ్య
లక్ష్మియు నపారగుణ మణిగణభూషణానర్ఘనాయకమణియు
నిఖిలభర్తృదారికావిమలముక్తాఫలహారతరళసరసీరుహరాగర
త్నంబునుం బూర్ణయౌవనాలంకృతయు నై యొప్పుచున్న
పార్వతిం జూచి హిమవంతుఁ డనంతసంతోషరసాపూరి
తాంతరంగుండై. 79

క. వేద నిధానము గన్న
ట్లాదరితమునం దనూజ నగ్గించుచు నా
హ్లాదమున దగినవరుఁ డిం
ద్రాదిసురలలోన నెవ్వఁ డగునో యనుచున్. 80

వ. డోలాయమానమానసుం డగు చున్నయెడ. 81

చ. గొనకొని సామగానమునకుం మెఱుఁ గిచ్చుచతుస్స్వరంబులం
దెనకొని మ్రోయ వీణె మొరయించుచు రాగరసప్రవాహమో

యనఁగఁ బిశంగజూటరుచు లంబుదమార్గమునందుఁబర్వఁభో
రనఁ జనుదెంచె నారదమహాముని తద్గిరిపాలుపాలికిన్.

వ. ఇట్లు చనుదెంచునారదమహామునిం గని యతిసంభ్రమంబున
నెదురువచ్చి వినయ వినమితోత్తమాంగుండై యాసన
పాద్యార్ఘ్యశేషార్చనావిధి నభ్యర్చితుం జేసిన గిరిపతికి నమ్ముని
పతి గరుణించి హితోపదేశంబు సేయం దలంచి శివశక్తి
భేదంబులు దెలిపి పార్వతీపూర్వప్రపంచంబు విశేషించి
యెఱింగించి మఱియు నాతనికి మనోనిశ్చయంబు సేయ నభి
ముఖుండై. 83

క. ఈదేవి లోకజనని మ
హాదేవున కగ్రమహిషి యై పేర్మి సురేం
ద్రాదుల కర్చిత యగు నని
యాదేశము సేసి యమ్మహాముని సనియెన్. 84

క. హిమవంతుఁ డెలమిఁ ద్రైలో
క్యము నలవడ నేలినంతకంటె మనోరా
గమున నిజతనయఁ గులదై
వము గాఁ గొనియాడుచుండె వదలక నెమ్మిన్. 85

వ. తదవసరమ్మున. 86

గీ. సతివియోగాగ్ని మనములో సంతతంబుఁ
దగిలికొని రాల దానికిఁ దనువుసేయఁ
దలఁచియో కాదు నిక్కమ దపముసేయ
వలచియో హిమగిరికి నీశ్వరుఁడు వచ్చె. 87

వ. ఇట్లు చనుదెంచి తదుపకంఠప్రదేశంబున నవతరించి. 88

సీ. రసరసాయననిర్ఝరప్రవాహానూన
గంగాప్రవాహశీకరము లడరఁ
దనుపార నెలరారు ఘనసారసురదారు
మందారచంపకచందనముల
లలిన సర్వర్తుకఫలపుష్పపల్లవ
భరితలతాగుల్మతరువనముల
సురుచిరశశికాంతసూర్యకాంతానర్ఘ
మణిహేమమయకుట్టిమస్థలముల
తే. వంశరుద్రాక్షమాలూరకింశుకముల
హంసకీరమయూరవిహంగమముల
ఋష్యసారంగమృగచమరీమృగములఁ
బావనం బగుదివ్యతపోవనంబు. 89

వ. కని యంత సహకారకర్పూర నారికేళనమేరుదేవదారు మందారపారిజాతజంబూజంబీరాశోకానీకలతామందిరాంతరంబున హిమవంతునిరంతరోపార్జితానంత పుణ్యఫలంబునుంబోలె నవదాతశిశిరద్యోతితశశికాంతశిలాతలంబు సమాధిస్థానంబు స్వీకరించి నందిమహాకాళాదిగణముఖ్యుల నిజయోగంబు లంద నియమించి. 90

గీ. హిమనగంబుపైఁ బొలుపొందు హేమశిఖర
మనఁగఁ దనరారుకెంజెడ ల్పెనచికట్టి
యందుఁ బుట్టినదివిజాపగామలప్ర
వాహ మన నహిబంధంబు వఱల బిగిసి. 91

గీ. క్షీరవారాశి కెఱఁగినకారుమొగులు
కరణి శశికాంతవేదిపై గారుతోలు

పరచివిలసిల్లు నందుండి పరమపరుఁడు
వాలిచె నొగిమొగలుపైఁ దటిత్పుంజ మనఁగ. 92

సీ. పద్మాసనస్థుఁడై భావించి శోషణ
దాహనప్లావనతర్పణముల
దేహోదయాత్మప్రతిష్ఠలు విధియించి
యాగమరీతి బ్రహ్మాంగవర్ణ
విన్యాసములు దీర్చి విమలాత్మదీపంబు
ప్రణవసంపుటముగాఁ బ్రజ్వలించి
వడి బాహ్యవర్తన ల్విడిచి ప్రత్యాహార
గతి మన స్సంత ర్ముఖమ్ము సేసి
ఆ. తన్నుఁ దానె కాంచి తనయందుఁ జేతోల
యంబు చేసి నిశ్చలాత్మయోగ
మయసుఖామృతాబ్ధిమగ్నుఁడై వరదుండు
నిరతిశయసమాధినిష్ఠ నుండె. 93

క. ఆధ్యాత్మమూర్తి బ్రహ్మాహ
రిధ్యేయాత్మకుఁడు సురవరేణ్యుఁడు సకలా
రాధ్యుఁ డయి తనరుతాను స
మాధ్యవహితలీయమానమానసుఁ డయ్యెన్. 94

గీ. తనకుఁ బర మొండు లే దనఁ దనరి వెలుఁగు
చుండుపరమేశ్వరుండు దా నుగ్రతపము
చేసె భక్తులు దనుఁ బ్రీతిఁ జేరవచ్చు
తెరువుఁ దాఁ దీర్చి చూపెడు తెఱఁగువోలె. 95

ఉ. అంతకుమున్న సన్మతిఁ బురాంతకు రాకయు వచ్చియున్నవృ
త్తాంతము మేలుగా నెఱిఁగియాహిమవంతుఁడనంతసంభ్రమా

త్యంతమనోనురాగమున నప్పుడ వాజివరూథదంతి సా
మంతవిలాసినీ స్వజనమంత్రిపురోహితభృత్యయుక్తుఁడై. 96

వ. నిజాశేషకులకళత్రపుత్రీసమేతుండై చనుదెంచి పరమేశ్వరు
నిం గని ముహుర్ముహుర్నమితలాలంకృతసర్వాంగుం డై
నిజదేహాదిసమస్తరాజ్యవిభవంబులు నీశ్వరు శ్రీపాదంబులకు
నివేదించి. 97

క. వినుతించుచున్న గిరిపతిఁ
గని గిరిశుఁడు సన్మనమునఁ గారుణ్యాలో
కనవార్ధి సుధారసవా
రినిమగ్నునిఁ జేసి సురవరేణ్యునిఁ జేసెన్. 98

వ. ఇట్లచలాధీశ్వరుం డీశ్వరుకరుణామృతరసప్రవాహప్లావితుం
డగుచు నీశ్వరారాధనానంతసంతోషితాంతరంగుం డగుచు
నుండు నంతఁ గొంతకాలంబునకు రుద్రుండు గిరీంద్రున కనేక
వరంబు లొసంగి నిజపురంబున కరుగు మని నియోగించిన.

క. విని కాని యెన్నఁడును నినుఁ
గని యెఱుఁగరు హరిసరోజగర్భామరస
న్మును లిట్టి నీస్వరూపముఁ
గని యిమ్మెయిఁ బాసి పోవఁగా నోపుదునే. 100

వ. అని కరంబులు మొగిచి దీనాననుం డై యున్న వానిభక్తి
యుక్తికిం గరుణించి సకలలోకాభీష్టఫలవృద్ధి కేదారాత్మ
కుండ నగుటం గేదారేశ్వరుం డన నిప్పురంబున వసియించెద
నోడ కుండు మనిన దానికిం బ్రసాదం బని. 101

సీ. ఈబాల దన్నుఁ దా నెఱిఁగినకొలె న
నన్యశరణ్యయై యహరహంబు

నిన్ను గొల్చుచునుండు నీ విందు మాపుణ్య
మునఁజేసి వచ్చుట విని ముదమునఁ
జూడంగ వచ్చె నిం జూచినఁగోలె భ
క్త్యావేశమునఁజేసి జీవ మొడలఁ
బాసిన మీపొందు వాయనోపదు పాసి
తలరుఁ గావున నిచ్చఁ దగినవరువుఁ

ఆ. బనులు సేయుచుండుఁ బార్వతియునికికి
వరద యిచ్చగింపవలయు ననిన
నతనివిన్నపమున నంతకు భక్తవ
త్సలుఁడు నెమ్మనమున సంతసించి. 102

వ. అదత్తప్రతివచనుం డైన దానికి మహాప్రసాదం బని యనేక
మాణిక్యాకల్పలేపాంబరాలంకృతం బైనకన్యాంతఃపురంబు
లోన. 103

క. అక్షితిధరపతి శివుఁ బ్ర
త్యక్షముగాఁ గొలుచుచుండు మని తత్పరుఁడై
శిక్షించి గౌరి నందు సు
రక్షితముగ నునిచి నిజపురంబున కరిగెన్. 104

వ. అంతం బార్వతియు నీశ్వరారాధనాసక్తయు క్తయై భక్తి
యు ననురక్తియు నంత కంత కగ్గలించుచుండ. 105

సీ. చమరీజబర్హామార్జనులఁ బరీక్షించి
నయమున సమ్మార్జనంబు సేయుఁ
గర్పూరతైలార్ద్రకస్తూరికాకర్ద
మంబుల ననులేపనంబు సేయుఁ

గాశ్మీరమాంజిష్ఠగరుడాండహారినీల
ముక్తాఫలంబుల మ్రుగ్గువెట్టి
గుసుమపల్లవలతాకోరకంబులఁ జిత్ర
దామంబు లొనరించుఁ దావి మిగులఁ

తే. బుష్పమందిర మొనరించుఁ బుణ్యవారి
సౌరభము లించి మణికలశముల నించు
నచలపతిసుత మది నిట్టు లహరహంబు
శివున కనురక్తిఁ బరిచర్య సేయుచుండె. 106

చ. పొలుపుగఁ జంద్రశేఖరుతపోవన మంగజచక్రవర్తి దో
ర్బలమున ముట్టి చూఱగొనఁ బంచినదం డొకొనాఁగఁబొల్చికా
న్యలు దనుఁ గొల్చిరా నచలనందన సుందరలీల నిచ్చలుం
గొలుచుచు నుండె భక్తినహికుండలమండితగండమండలున్.

సీ. మొన లావులించి వాసన సల్లఁ బసిగొని
లేఁదేటిగము లెంగిలింపకుండ
నెడ సూఱఁగొని వేచి సుడియు తెమ్మెరలచే
బొడము పుప్పొడి వాలివోవకుండఁ
దగణికూటమున మే యెరలి పద్మిని మేన
మొలతెంచుమధుమద మొలుకకుండ
మేల్కని గోమిని మెలఁగి మై మురిసినఁ
బొదిగొన్నయకరువు సెదరకుండఁ

తే. దెలిసి జక్కవ లొండొంటిఁ గలయఁ దారు
కలకలంబున రేకులు గదలకుండ
మున్నకొనివచ్చి గణికాసమూహితోడ
గిరిజ పూజించెఁ బసిఁడితామరల నరదు. 108

ఉ. చారుతరావధానసుతశాశ్వతకీర్తిరసప్రవాహసం
పూరితరోదసీకుహరుఁ బుణ్యసనాతనమూర్తి సజ్జనా
ధారు సమస్తలోకజనతానుతపాద సరోజపీఠు శృం
గారభవారి నర్థిజనకల్పమహీజము మల్లికార్జునున్. 109

క. అనవరతదానరతుఁ బా
వనతరశుభమూర్తి భక్తవత్సలు జనతా
వినుతమతిక్రమభవసం
గనివృత్తు మునీంద్రవరశిఖామణి ననఘున్. 110

ఉ. సత్యవిలాసు నాదిమునిసచ్చరితుం గవిగాయకాదిసం
స్తుత్యు ననూనదాననిరతుం గరుణాకరు సజ్జనాంబుజా
దిత్యు వినిర్జితాంగభవుఁ దీర్ణభవార్ణవు శేముషీసురా
మాత్యు సదాత్మయోగిజనమండను జంగమమల్లికార్జునున్.

క. ధీమణి నాశ్రితజనర
క్షామణిఁ గవిగమకివాగ్మిగాయకనటచిం
తామణి సన్మునిగణచూ
డామణి నిహలోకవరనిటలతటనయనున్. 112

వనమయూరము. మేరునగధీరు నిరమిత్రు సుచరిత్రుఁ
వారిధిగభీరు నిరవద్యు జనవంద్యుఁ
జారుతరమూర్తి నతిశాంతు గుణవంతుఁ
మారహరు సర్వజనమాన్యు మునిమాన్యున్.

గద్యము. ఇది శ్రీమజ్జంగమమల్లికార్జునదేవదివ్య శ్రీపాదపంకజ భ్రమరాయమాణకవిరాజశిఖామణి నన్నెచోడదేవ ప్రణీతం బయిన కుమారసంభవం బను కథయందుఁ దృతీయాశ్వాసము.

శ్రీరస్తు

కుమారసంభవము

చతుర్థాశ్వాసము

శ్రీమదశేషమునీంద్ర
గ్రామణినుతచరితు విగతకల్మషు శివత
త్త్వామలమతిప్రకాశు ద
యామృతసరసీజు మల్లకార్జునదేవున్. 1

వ. ఇట్లు పార్వతి పరమభక్తియుక్తిం దగిలి నిరంతరశుశ్రూషా
తత్పర యగుచుండె నంత. 2

క. వినుతింపఁ గామసుఖసా
ధనముగ గౌరిఁ గొని జంద్రధరుఁడు తపస్సా
ధనముగఁ జరించె నుత్తము
లనయము విపరీతచరితు లైనను జనదే. 3

వ. ఇట్లు పరమేశ్వరుండు తపోవృత్తిం దగిలి జగద్వ్యాపారంబు
లారయ కునికిం జేసి తారకాసురుం డనుఘోరాసురుం డేచి
హరిపరమేష్ఠిపురందరాదుల కజేయుండై సకలజగజ్జనంబుల
కనేకోపద్రవంబులు సేయం దొడంగిన. 4

క. వానిపటువండముల కమ
రానీకము లప్పగింప కపగతరాజ్య

శ్రీనిలయులై పితామహుఁ
గాఁనఁగ జని రెండుఁ బొందుగానక భీతిన్. 5

వ. తదవసరంబున. 6

సీ. మొగిఁ దముఁ బడసిన మునులమూర్తుల మీఱి
ధర్మశాస్త్రములు మూర్తములు దనర
మణిదీధితుల పెంపు మాయించి సాలోక్య
ముక్తులు తనుతేజములు వెలుంగ
వాణివీణారుచి వారించి సామగా
నంబులు రుతులు దియ్యంబుఁ బెంప
మృగమదాదుల తావి మగిడించి సుడిసి ని
జాననాంబుజగంధ మతిశయిల్లఁ
తే. జామరగ్రాహిణీకరచారురత్న
రుచుల వెలుఁగఁజేయక పాశరుచులు వొలయఁ
గనకమయపద్మకర్ణికాగ్రమున విశ్వ
కర్తసుఖలీలఁ బేరోలగమున నుండె. 7

వ. ఇట్లు శతానందుండు సదానందకందళిత హృదయారవిందుం
డగుచున్నంత బృందారకబృందంబు గాందిశీకులై కంది తదీ
యాననారవిందమకరందంబుల కెఱఁగునలిసందోహంబునుం
బోలె నెఱఁగి నానావిధస్తుతిరవంబు లులియ నభయ మభయ
మనుచున్న దేవేంద్రాదిగణంబులం గని విరించి కరుణించి
యోడక లెండని. 8

క. మీ కింత వంది కంద భ
యాకులతం బొంది నిర్గతైశ్వర్యులరై

రాకకుఁ గారణ మేమి త్రి
లోకాహితదనుజతతికి లోఁబడెరుగదే. 9

వ. అని తమవచ్చినకార్యస్వరూపంబున కనురూపంబుగా నానతి యిచ్చినవాక్పతికి బృహస్పతి నిటలతటఘటితకరకమలముకుళ పుటవిలసితుండై తారకాసురుబారింబడి తమబ్రదికి వచ్చిన వృత్తాంతం బెల్ల నెఱింగించి వానిదోషవిశేషంబులు విజ్ఞా పింపం దలంచి యిట్లనియె. 10

సీ. వేళ్ళతోడుతఁ గల్పవృక్షముల్ వెఱకించి
కొనిపోయి తన కుపవనముఁ జేసెఁ
గనకాద్రి గొనిపోయి తన కెక్కియాడ ని
జారామభూమిఁ గ్రీడాద్రిఁ జేసె
నమరారి దనపేరియచ్చులు వెట్టించి
సురధేనుసమితిఁ గిలరము సేసె
గరుడోరగామరతరుణుల నందఱఁ
జేకొని తనవిలాసినులఁ జేసె
ఆ. వేదవిహితవృత్తి విప్రుల నుఱిచెఁ ద
త్సతులఁ బురుషభక్తిసలుపు డుడిచెఁ
బుణ్యకర్మ ముఱిచె భువి నిట్లు నిఖిలాప
కారకుండు బలిమిఁ దారకుండు. 11

మ. తనతేజం బహిమాంశువై తనమహత్త్వం బావసుస్తోమమై
తనకోపోన్నతి రుద్రులై తనమహోత్సాహంబు సిద్ధాదులై
తనచెన్నశ్వినులై వెలుంగఁ దనదోర్దర్పంబు దిక్పాలురై
చన గీర్వాణిని యోగముల్గొని నిజేచ్ఛం దాన పాలించెడున్.

క. అనిమిషపురముల నెల్లం
దనబలునాయకుల నిల్పఁ దలఁచినవాఁడై
దనుజేంద్రుఁడు గోల్కొన నీ
కనిశముఁ బోఁదోలుచుండు నమరగణంబున్. 13

క. ఇలఁ జిత్రము తారకకర
తలసంగత మైనఘోరతరవారి సార
న్నిలు పగుఁ దనుఁ జూర కడరిన
దలమునుక యగు న్విరోధితతి కబ్జభవా! 14

చ. పలుమఱుఁ దారకుండు సురపాలపురంబులు గాల్చుధూమప
ఙ్క్తులుపయిఁగప్పుచున్న బెనుధూపటమైపొగసోఁకికం దెఁడా
నలవఱ వానితోడివగ నబ్జుఁడుఁ గందఁగ నీయలంతివీ
రులె మొగపెట్ట కాసురవిరోధికి నోడినవార వోరులన్. 15

తే. పోరఁ దన కోడిపాఱునీహారరోచిఁ
బట్టుకొని పోయి దానవప్రభుఁడు బిఱికి
వారి కెల్లను నోగులవానిఁ గాఁగ
నురముపై జీడి నిట్టియ చ్చొత్తి విడిచె. 16

క. ఆలమున నసుర చిచ్చును
గాలియుఁ గొని కవియు ననుట గల దెదిరిరిపుల్
గాలుదు రె వీనిఁ గనుకనిఁ
తూలుదు రెందేని నర్కతూలమ వోలెన్. 17

క. సురగరుడోరగవిద్యా
ధరపురవరసతులతోడ దనుజేశ్వరుకిం
కరులు రమింతురు దోషా
చరులకు వెలి లోపు గలదె చతురాననుఁడా. 18

క. ఇప్పుడు నీ కే మిన్నియుఁ
జెప్పిన నందేమి దనుజుఁ జేకొని దయతో
నెప్పుడు వర మిచ్చితి నీ
వప్పుడ మది నీడవిడిచి తమరుల నెల్లన్. 19

క. కాలవశంబునఁ దనుజుఁడు
గాలునిఁ గీడ్పఱచె బలిమిఁ గాలుని నోర్చెన్
గాలునితేజ మడంచెన్
గాలుఁడ తా నయ్యె నెల్ల కడలును బేర్మిన్. 20

క. గోపాలక విను మిప్పుడు
గోపాలకు లాదిగాఁగఁ గుత్సితమతులై
గోపాలకు లెల్లను జెడి
గోపాలకు లైరి దారకున కతిభీతిన్. 21

క. విషధరుఁడు హరియుఁ దక్కఁగ
విషధరసురగరుడయక్షవిద్యాధరత
ద్విషధరపదచరు లాదిగ
విషధరులై రిప్పు డసురవీరునగళ్కన్. 22

సీ. మృదునద్దుఁ గొని గాడ్పుమృగము బండఁగఁ జేసి
రోలయించి నెలలోని యిఱ్ఱి నేయు
గౌరివాహనము దిగ్గజముల కుసికొల్పి
విడిచి సింహముఁ బట్టి వేఁటలాడు
హరిఁ ద్రోచికొని పోయి గరుడుండు డేగ గా
విడుచు భేరుండాదివిహగములకు
జముపోతుఁ దెచ్చి భాస్కరుతేరిమావుల
నెగిచి నుగ్గాడ ప్రేయించి చూచు

ఆ. చుండు రేయుఁబగలు నొండువినోదముల్
విడిచి సురలమీఁదివేఁటఁ దగిలి
తారకుండు రిపువిదారకుం డనివార్య
విక్రముండు దనుజచక్రవర్తి. 23

క. ఇనశశితేజంబుల జగ
మనిశము విధి నడపు నెంత యని వాని మహీ-
జననీక తారకప్రభ
జన నడపెడి మిమ్ము మిగిలి సామర్థ్యమునన్. 24

క. కోపించి సురల వెలువడ
ద్రోపించె సురారి బలిమి ధూర్జటి నీళ్ళన్
మోపించె విష్ణుఁ బసులం
గాపించెను మీకు నొరయుగడఁ బ్రాపించెన్. 25

మ. హరుఁ డాదైత్యుని కోడి చన్నసడి హాయంగాకమోహార్థమే
విరసం బైనతపంబు సేయఁదొడఁగెన్ విష్ణుండు తద్బాహుభీ
కరదండాహతి దీర్ఘనిద్ర సనియెం గా కింత కాలంబు సా
గరమధ్యంబున నిద్రసేయునె జగత్కల్యాణకాంక్షాత్ముఁడై.

క. మందారారామములు
మందారారామవనీజమయ మయ్యె సదా
నందనవనజావాసము
నందనవనజాకరాభినందిత మయ్యెన్. 27

సీ. అనిమిషపతి పుర మనిమిషాస్పద మయ్యె
ననలు ప్రోల్లెల్లను ననలమయము
ప్రేతాధిపతివీడు ప్రేతసంగతము ప
లాశను నెలవు పలాశయుతము

వనధీశునగరంబు వనచరాకీర్ణంబు
మారుతాలయము భీమ్మారుతంబు
కనకాధిపతివీడు కనకోద్గతంబు శి
వావాస మెల్ల శివాన్వితంబు

ఆ. సేసెఁ గానఁ దారకాసురుదెస విప
రీతవృత్తి లేక రిత్తదూఱు
లేఁటి కనిన నాసురేశ్వరామాత్యువ
క్రోక్తి విని సరోజయోని నగుచు. 28

వ. నిజవరప్రభావంబునఁ దారకుండు ప్రబలుం డగుటకు సంతో
షించియు నిఖిలజగదపకారుం డగుటకుం గోపించి తద్వధో
పాయంబు విచారించి కని. 29

చ. వెలయనుమామహేశ్వరులవీర్యమునం దుదయించునట్టిదో
ర్బలకలితుండు గాని సురపాలకవిద్విషుఁ దారకాసురుఁ
గెలువఁడు పోరిలో మకరకేతనుఁ బంపుఁడు వారికిం దప
శ్చలనము సేసి మైవడిఁ బ్రసంగము సేయు జగద్ధితంబుగాన్.

వ. అని తమకుం గరుణించి చతుర్ముఖుండు హితోపదేశంబు
సేసిన దానికి మహాప్రసాదం బని వీడుకొని. 31

క. తమ కప్పుడు త్రిభువనరా
జ్యము సేకుఱె నంతకంటె సంతోషముతో
నమరతతి గొల్చి చనుదే
నమరేంద్రుఁడు వచ్చెఁ బేర్మి నమరావతికిన్. 32

వ. ఇట్లు వచ్చి పచ్చవిల్తు రావింపం బుచ్చినం దదాజ్ఞాప్రేరితుండై
కుసుమాయుధుఁ డాక్షణంబు కదలి. 33

ఉ. పూవుల తేరు జక్కవలు పూన వసంతుఁడుఁ దాను నెక్కి కీ
రావళి గోకిలాళి మలయానిలముం దనుఁ గొల్చి పొల్చి రాఁ
గా వరమీనకేతనము గ్రాల నలిప్రజశంఖకాహళా
రావములుం జెలంగ నమరావతికిం జనుదెంచె నున్నతిన్. 34

వ. ఇట్లు శృంగారయోని శృంగారరసప్రవాహంబు మేరదప్పి కప్పిన ట్లప్పురంబు నొత్తించు నప్పు డతిసంభ్రమంబునఁ బుష్పాయుధుం గనుంగొని. 35

ఆ. పడఁతు లెల్లఁ గామపరవశులై రది
దగు మనోజుఁ జూచి మగలు గరము
ప్రీతి దగిలి గండభేటంబు గొని సుర
పురిజనంబు లెల్ల విరలిగొనిరి. 36

వ. ఇ ట్లఖిలజనసమ్మోహనాకారుం డగునమ్మోహనాయుధుండు వజ్రాయుధు నాస్థానరంగంబు దఱియం జొత్తెంచి. 37

శా. రంభాద్యప్సరసౌఘలాస్యరసపూరస్ఫారనేత్రామలో
జ్జృంభాంభోజసహస్రభోగఫలభాసిం దారకోన్మాలనా
రంభాయత్తసుచిత్తు నిర్జరధునీ రాజీవమాలాధరుఁ
జంభారాతిఁ బురందరుం గని మనోజాతుండు ప్రీతాత్ముఁడై.

తే. తన్నుఁ గని యనిమిషులైరొ మున్న యైరొ
నాఁగ ననిమిషదృష్టిని నాకిసమితి
దగిలి కనుఁగొని వారిచిత్తములు దనకు
నెఱఁగ నమరేశునకును రతీశుఁ డెఱఁగె. 39

వ. ఇట్లు సురరాజువలరాజు సుందరాకారంబు గని ముదిత హృదయుం డగుచు సముచితాసనతాంబూలదానసన్మానాదులం బ్రహృష్టమనస్కుం జేసిన సురపతికి రతిపతినిజభుజా

కలిత పుష్పకోదండకౌశలోన్నతి నెచ్చు మహోత్సాహంబున
ని ట్లనియె. 40

మ. అతినిష్ఠాపరులై సురేంద్రవిభవవ్యాసక్తి నుగ్రాధిక
వ్రతముల్ చేకొని ధీరులై నడతు మన్వా రెవ్వరైనన్ శుభ
స్థితి నెందేనియుఁ గల్గినం బనుపు నన్ శీఘ్రంబ పుష్పాస్త్రసం
హతి విచ్ఛిన్నమనస్కులన్ విషయమాయాగ్రస్తులం జేసెదన్.

క. పరమపతివ్రతలై సుర
పురములు సాధింప నున్న పుణ్యస్త్రీ లె
వ్వరు గలరు చూపు చూతాం
కురశరహతిఁ దిరులు మరులుగొలిపెద వారిన్. 42

చ. అనుపమరూపయౌవనమహాగుణవైభవలీల నెవ్వరిం
గనుగొని మెచ్చ కున్నవరకన్యకఁ గల్గిన దానిఁ జెప్పు నీ
పనిచినవాని వేఁగొని పైఁబడఁ జేసెద నీవు దన్నుఁ గ
ల్చిన నొరుఁ దానుగల్చి చనుచేడియఁ గల్గినఁ జూపు తెచ్చెదన్.

చ. వలయుజనాలి నెల్ల మును వశ్యులఁ జేసితిఁ బుష్పబాణకౌ
శలమున శూర్పకాదిరిపుసంహతి నోర్చితిఁ దీవ్రసాయకా
వలిఁ ద్రిజగంబులందు వశవర్తులు భీతులు గాని నాకు న
గ్గల మొరు లెందు లేరు వినుకౌశిక! నేర్పున విక్రమంబునన్.

సీ. జలశాయి ననుఁ గన్న జనకుండు హరి చక్రి
యైనను స్వామికార్యంబు గాఁగ
వేదజడుం డైన విధి పాశసంయుక్తుఁ
డైనను నాదుమహత్త్వ మమరఁ
బరమతపోనిధి పరమేశుఁ డుగ్రాక్షుఁ
డైన నపారశౌర్యంబు వెలయ

మఱియు నమర్త్యాహిమర్త్యాధిపతు లెంత
శుచులయ్యు నాయుధశూరులైన
ఆ. నీక్షణంబ సతుల కెఱఁగింతుఁ బుష్పాస్త్ర
కౌశలమున నవియుఁగాక పోర
నీసుదక్క నీకు నెఱఁగింతు నత్యుగ్ర
బాణశక్తిఁ దన్నుఁ బంపు దేవ. 45

క. వెరవున భుజశౌర్యంబున
సురవల్లభ పనుపు నీవ చూడఁగఁ బరమే
శ్వరునైన నోర్తు బెఱసుర
నరఫణిదివిజాధిపతులు నా కెదురుదురే. 46

వ. అని నెనరుముట్టం బూనినకుసుమాయుధుపూనికి వజ్రాయు
ధుండు ఘనంపఱచి తారు తారకాసురుచేతం బరాజితులై
పరమేష్ఠిమఱువుఁ జొచ్చినవిధంబును విధి తద్వ్యధ కుపాయం
బయ్యుమామహేశ్వరులవీర్యసంభవుం డైనకుమారుం డగు
నని హితోపదేశంబె సేయుటయు హరగిరిజలు నైష్ఠికాను
ష్ఠానులై హిమవంతంబున నున్నవారు వారికి సంగమంబు
నేసి జగద్ధితంబు సేయు మిది యనన్యవిషయంబు నీవలననకాని
యొరునకు సాధ్యంబు గాదు కావున నిన్నుం బ్రార్థించితి
మెట్లనిన. 47

మ. ధర నత్యుత్తము లైనధీరులమనస్తాపంబు వాప న్మహా
పురుషానీకము యోపుఁగాక మహి నల్పుం డోపునే యద్ధరా
ధరనైదాఘనితాంతదాహ ముడుపన్ ధారాధరానర్గళో
త్కరధారావళిఁగాక యార్ప నగునే గండూషతోయంబులన్.

వ. అని తన్ను నగ్గించుచున్నసురవల్లభుం జూచి రతివల్లభుండు విజృంభించి. 49

చ. పరముతపం బడంచి మఱి పార్వతియం దనురక్తుఁ జేయు మా యిరువురకుం గుమారుఁ డుదయించిన మాపగ దీరు నంచు న చ్చెరువుగ నన్నిదోంతులును జెప్పఁగ నేఁటికి వానిపై సురే శ్వర ననుఁ బంపు మీక్షణము చంపెద మీపగదీరఁదారకున్.

క. తారకునోర్వఁగ వేఱకు
మారకుఁ బడయంగ సంగమము సేయను ముక్తా
వారలపైఁ బంపనినాఁ
డారిపుపైఁ బంపు మాతఁ డధికుఁడె నాకున్. 51

వ. అనిన సురేంద్రుండు నీ కసాధ్యం బెందును లేదైనను బర మేష్ఠివచనం బలంఘనీయం బగుట నిదియ మనకుఁ గర్త వ్యంబు దీని కొడంబడవలయు నని ప్రార్థించిన నప్పని గైకొని నా కిది యేమిగహనం బని దర్పకుండు దర్పించి. 52

తే. శూలిసేకొన్నతప మెల్ల నాలి సేసి
యతనిదేహంబునందు సా మాలిఁ జేసి
కామకింకరుఁ జేసి నాకడిమి నెరపఁ
గంటి నీప్రస్తవము దీర్పఁగంటి నెలమి. 53

వ. నాకుం దగినకెలసంబు గంటి దీని కింతకు మైకొంటిఁదాంబూ లంబు దయసేయు మని వసంతసహితంబుగా వలరాజు సుర రాజుచేత నపారసత్కారంబులు గొని వీడుకొని చనుదెంచు నంత నిక్కడ. 54

చ. రతి మతిఁ దల్లడిల్లి పతిరాకయ వార్చుచు నంతకంత క ద్భుతములు దుర్నిమిత్తములు పుట్టుచు నోలి నిజాంగ సంగతో

ర్జితభయదాసురాద్యశుభచేష్టల కెంతయు బెగ్గలించి దుః
ఖిత యగుచున్నచో మకరకేతన మంబరవీధి గ్రాలఁగన్. 55

క. అలిగానము మదకోకిల
కలరావాతోద్యమును శుకస్వనఘనమం
గలపాఠరవము భోరనఁ
జెలఁగఁగ రతిఁ గానవచ్చెఁ జిత్తజుఁ డెలమిన్. 56

క. పతిఁ జూచి రతి నిజాంత
ర్గతఖేదం బెలమి మఱపుగా నొడి కాలో
చితవచనాంతరముల సుర
పతి గడువెస నిన్ను నేమిపని రాఁ బనిచెన్. 57

వ. అని తఱమి యడుగుచున్న రతిముఖవికారంబు గని మనసి
జుండు మనంబునం గుసురుకొనుచుఁ జిఱునవ్వు నవ్వుచు
ని ట్లనియె. 58

చ. బెదరుచు నంతరంగమున భీతికిఁ గండవడంబుపుట్టి ప్రత్యువ
ల్కెడు పొరపొచ్చెముల్ వెఱపుఁ గేనముఁ జెయ్వుల కోలినె
ట్టెడు వడి మోవియుం గరువటిల్లెడు నీమది నింతదల్లడం
బొదవు డిదేమికారణము యుగ్మలి! నా కెఱిఁగింపు మేర్పడన్.

వ. అనిన దివ్యాంతరిక్షభౌమాంగికాద్యనేక దుర్నిమిత్తంబులు
నిర్నిమిత్తంబ పుట్టు టెఱింగించి దీనానన యగుచు నీపోయి
వచ్చినకార్యం బెఱింగింపు మనినం బెద్దయు విశేషంబు
లే దయ్యుమామహేశ్వరులతపోభంగంబు సేయు మనిన
దానికి మెయికొని వచ్చితి ననిన విని రతి యదరిపడి యుల్లం
బునం దల్లడిల్లుచు. 60

సీ. మనకులదైవ మఁట మన్నన లేదేని
త్రిభువనారాధ్యుఁ డఁట తెంక లేక
పరమయోగాత్ముఁ డఁట భక్తి లేదేనియు
సర్వేశ్వరుం డనుశంక లేక
యజశిరోదళనుఁ డన్నదరు లేదేనియుఁ
గాలారి యనునోటికండ లేక
విషమాంబకుం డనువెఱపు లేదేనియుఁ
బ్రళయాగ్ని రుద్రుఁ డఁట భయము లేక
ఆ. పంచె నట్టియుగ్రుపై నిన్ను నదిమీఁదఁ
బోయి తనకు లగ్నఁ బోయి లగ్గ
వచ్చునే ప్రధానవైరాన మరణంబు
ధ్రువ మనంగ వినఁడె దివిజవిభుఁడు. 61

చ. ఇడపక పంచె నాతఁ డొకయేలినవాఁ డని పూన్కికాఁడవై
పోడువఁగఁ బోయె దీవు నొకపోటరిమాఁటవ నీకు నక్కడఁట
మృడుఁ డొకయెల్లిదుం డకట మెచ్చకసింగపువేఁటలాడఁగాఁ
గడఁగెద రిట్లయైనఁ దుది గాకెడ నింద్రుఁడు నీవు దక్కఁటే.

క. ఆనాకంబున గలయ
మ్మానిను లందఱును నీకు మన మిడి యున్నం
దాని సహింపక సురవిభుఁ
డీనెపమునఁ జంపఁ దలఁచి యీపనిఁ బంచెన్. 63

క. నినుఁ జూచినకన్నుల సుర
వనితలు దనుఁ జూడకున్న వాసవుఁ డలుకం
జని చానిఁట బంచినఁ జాఁ
జనునే యాతనిచలంబ సాధ్యము గాఁగన్. 64

చ. త్రిదశులు విల్చి పంపఁ డొక తేజముగాఁ గొని దేవదేవు నె
ల్లిదముగఁ జెప్పి యింతఁగొని లేవడలేచెదు ప్రాణగొడ్డ మా
డెదు మది నోటకండ నెడి డెప్పరికంబులు సేసె దిట్టికో [రే.
వ్విదములు దక్క మీపలుకు విష్ణుఁడు లక్ష్మియు విన్న మెత్తు

తే. హరుడు నెపమల్గి చూచుడు నాక్షణంబ
యఖిలజగములు సంహారమగు రయమున
నట్టియుగ్రుపై నలెవారోయె దకట లగ్గ
మేలుమే లెంతమీ లెంతమీలఁ ద్రాగు. 66

క. కనుకిట్టిన నిట్టిక నమ
లినవిధమున దేవతావలికిఁ బూనితి నే
నని రుద్రునుఁఅక పైఁ జని
చెనయుట శిఖిశిఖల మిడుత సెనయుటఁ గాదే. 67

వ. అని పరమేశ్వరు నెఱింగించుచున్నరతిం గనుంగొని. 68

ఉ. ఏ నలరమ్ము లొడ్డఁ బరమేశ్వరుచిత్తము గౌరిచిత్తముం
దాన కరంగి కూడ మఱి దానికి సందియ మేల వెండియుం
బూనెద మూఁడులోకములఁ బుట్టనిపూనికి వారిమేనుల
న్నానుగఁ గూర్తు నొక్కటిగ మార్గణకౌశలభావ మేర్పడన్.

తే. జగము లెల్లను నాయాజ్ఞ మిగుల కునికిఁ
గనియు వినియు నెఱుంగుదు వనజనేత్ర
యింతభయమునఁ బొంద నీ కేల మది భు
జంగభూషణు నబ్బాటగొంగఁ జేసి. 70

వ. అని మనసిజుండు మీఁదులేక పలికిన విని రతి పరమేశ్వరు
మాహాత్మ్యంబు దలంచి వెండియు నిట్లనియె. 71

చ. అతనిశరాసనంబు గనకాచల మిక్షుశరాసనంబు నీ
కతనికి నమ్ము పాశుపత మంటినఁ గందెడుపువ్వులమ్ము నీ
కతఁడు పురాపహారి విరహాతురపాంథజనాపహారి నీ
వతనికి నీకు హస్తిమశకాంతర మెమ్మెయి నెన్నిచూచినన్. 72

తే. ఈశుఁ దలఁచుమహాత్ములహృదయములును
గాఁడ నోపనిమృదుపుష్పకాండనికర
మతని భేదింపనోపునే యంగజన్మ!
తమ కసాధ్యుల సాధింపఁ దలఁపఁ దగునె. 73

తే. ఆఁడదాన నబల నైన నేయించుక
యలిగి చూచుదును భయమునఁ దలరు
దుగ్రునుగ్రలోచనోద్భూతవహ్నికి
నెదిరి నిలువ నీకు నెంతకొలఁది. 74

సీ. కొని బాలు రైనను దిని పిప్పి యుమిసెడు
చెఱకు విల్లని నమ్మి చేతఁ బట్టి
మెలఁతలతలవెండ్రుకలఁ బొంది కందెడు
నలరుపువ్వము లమ్ము లని తలంచి
తలిరాకులైన గదల్ప నోపని మంద
పవనుండు నొకపెనుప్రాపు గాఁగ
నబలలు సోఁకిన నాకాశమునఁ బాఱు
నలిశుకములు మూలబలము గాఁగ

తే. నెంతవేసవి ముట్టిన నెండఁ గమరు
ననువసంతుడు దగుసహాయంబు గాఁగ
గాకిపిల్లల కోడుపికములఁ బోటు
మగలుగా నుగ్రుపైఁ బోవఁదగున మదన! 75

చ. చిరముగ నొల్వువడ్డనరసింహునికంటెను బెద్దవే శిరం
బురలఁగ నాటువడ్డజలజోద్భవుకంటెను పెద్దవే పెనుం
గరిగొనఁ గాల్పువడ్డజముకంటెను బెద్దవె నీవు విశ్వసం
హరు నుఱ కెత్తిపోయి కలహంబున నోర్వఁగ నీయలంతియే.

మ. హరికంకాలము చేతిముద్ర దివిజేంద్రాస్థుల్ సుభూషావళుల్
గరళం బభ్యవహార మంతకతనుక్షారంబు మైపూఁత పం
కరుహాసీనశిరఃకపాల మురుభిక్షాపాత్రగా విశ్వసం
హరువర్తించుమహావ్రతోపహతిసేయంబూనసీప్రాప్తియే. 77

వ. అనిన విని బలపరాక్రమాతిధైర్యశౌర్యమంత్రతంత్రధ్యాన
ధారణైశ్వర్యాద్యశేష దివ్యశక్తు లెంతవిశేషంబు లయ్యును
జంద్రకాంతోపలంబులు చంద్రకిరణస్పర్శనంబునఁ గరంగు
నట్టులతికోమలంబైనకాముశక్తికి లోనై మృదుభావంబునం
బొందు నిది జగంబునం దనుభవసిద్ధం బది యె ట్లనిన. 78

తే. అదిమిపట్టినఁ గరుసైనఁ జదియు నట్టి
కడిఁదిబలు లగుమగ లొత్తి కౌఁగిలింపఁ
గుసుమకోమలు లగుసతు లొక్కసరుచునికి
గనియు నెఱుఁగవె విపరీతకామశక్తి. 79

వ. దానికిం గారణం బేమి యం దేని. 80

క. ఆరయఁగా స్త్రీపురుషా
కారములై చిత్తవృత్తి గలిగినఁ జాలున్
వా రెల్లఁ గామవశు లగు
వా రని నియమించి నాకు వర మజుఁ డిచ్చెన్. 81

వ. అని యాదిసృష్టికిని గారణంబైన కామతత్త్వమహత్త్వంబుఁ

దెలిపి రతి నోడం బఱచి రతీశ్వరుఁడు పరమేశ్వరుపైఁ బోవ
నుద్యుక్తుం డగుడు నాక్షణంబ. 82

సీ. పంకరుహంబులు బండికన్నులు చంప
కంబులు నొక లుత్పలంబు లిరుసు
గరవీరములు పలుఁగాడి జాదులు సనుఁ
గొయ్య లశోకముల్ గోడిపీంట
సింధువారంబులు సీలలు గేతకుల్
మెట్టులు మొల్లలు మెట్టుగుదెలు
పొగడలు పలుపులు పున్నాగములు పగ్గ
ములు సహకారముల్ పూనుగాఁడి

తే. కురవకానీకమూలఁ పుఁ గోల కైర
వములు మునుకోల కోకము ల్వాహనములు
గా వసంతుండు సూతుఁడై పూవుఁదేర
నెరయఁగుసుమాయుధంబులు నినిపి తెచ్చె. 83

వ. అంత రతిసమేతుండు పుష్పాయుధుండు పుష్పరథారూఢుం
డై నిజసామ్రాజ్యవిభవైశ్వర్యంబులతో నతిరయంబున
హిమవంతంబున కరిగి పరమేశ్వరు తపోవనంబు సొత్తెంచెఁ
దత్ క్షణంబ. 84

మ. వలరా జామనిఁ బిల్చి వేగమెయి నీవాసంతికానందదో
హల మీకాననలక్ష్మి కిమ్మనుడు నాహ్లాదంబుతో నెయ్య మ
గ్గలమైయుండ వసంతకుండు దమపైఁ గన్నిడ్డఁ గారాకుఁ గెం
దలిరాకయ్యెనొ నాఁదలిర్చెవడిఁగాంతారాంతరోర్వీజముల్.

క. తనసూ డగు ధనదదిశాం
గన నినుఁ డొడఁగూడఁ బోక గని యామ్యదిశాం

గన నొచ్చి వెచ్చనూర్చెనో
యన శిశిరవిముక్త దక్షిణానిల మెసఁగెన్. 86

చ. మలయసమీరణాభిహతి మ్రాఁకుల నాకులు డుల్లి డుల్లి క్రొ
మ్మొలకలు సాగి సాగి విరిమోసుల గెందలి రొత్తియొత్తి కు
ట్మలములు గ్రమ్మి క్రమ్మి కుసుమంబులు వాసన కెక్కియెక్కి గు
త్తులు గొని పండిపండి వినుతుల్ దగ నారము లొప్పె
నామనిన్. 87

క. భోరన నంకురపల్లవ
కోరకపుష్పఫలవితతిఁ గొమ రమరి మనో
హారములై సారములై
యారామము లొప్పె మధుసమాగమవేళన్. 88

సీ. వేదనవిరహులు సేదలునెడి సంధు
లెడలంగఁ బల్లాకులెడలెఁ దరుల
రాగిల్లుకవల మేఁదీగలఁ బులకంబు
లంకురింపఁగఁ దరు లంకురించె
సమ్మదంబునఁ గామిజనులచిత్తంబులు
చిగురొత్తఁ దరులందుఁ జిగురు లొత్తె
రతిదోహలముల దంపతులముఖాబ్జముల్
విలసిల్ల వికసిల్లె విరుల దరుల
ఆ. నెలమిఁ జిలుకపిండు దొలుమేనఁ జేసిన
తపము పండఁ బండె దరువనంబు
లువిద లింపుమిగుల నూయలపాటలు
వాడ మధుమదమునఁ బాడె నలులు. 89

క. మదనుతలిరెల్లులో యనఁ
బొదిగొని కెందలిరు లెసఁగు భూరుహములపై
నొదవెడు రాగాంబుధి బు
ద్బుదములునా నెసఁగె ముకుళములు తోరములై. 90

ఉ. పొన్నలు పూచెఁ బొన్న లొగిఁ బూవకముందఱఁ బూచె
గోగుఁ లా, పొన్నలుఁ గొండగోఁగులును బూవకముందఱఁ
బూచె బూరువుల్, పొన్నలుఁ గొండగోఁగులును బూరు
వులు న్నొగిఁ బూవకుండఁగా, మున్న వనంబునం గలయ
మోఁదుగు లొప్పుగఁ బూచె నామనిన్. 91

క. భావజవిభుఁ డలిశుకపిక
సేవకతతి కెడరు దీర జీతము సేయం
గా వెలిఁ బోసినపసిఁడుల
ప్రోవులు నాఁ దమ్మి లెలమిఁ బూచె బెడంగై. 92

క. నలి మొగ్గలు విరిపువ్వులు
సలలిత మయి చూడనొప్పెఁ జంపకమృత్యు
జ్జ్వలరుచిరేవగలూరక
వెలిఁగెడునుద్దీపదీపవృక్షమువోలెన్. 93

తే. పొలిచె మధువేళఁ గంకేళి పూచి భృంగ
పరివృతమ్మై మనోజుండు పాంథతతికి
నాభిచారంబు వేల్చుకుండాంతరమునఁ
దగిలి కామాగ్ని వొగలతో నెగయునట్లు. 94

క. విరహులహృదయంబులు జ
ర్జరితంబులు చేసి మరుఁడు శరశస్త్రములా

సురవృత్తిఁ జెఱికి పట్టిన
కరణిం గర మొప్పె నరుణకరవీరంబుల్. 95

క. నును పగునలిగానము విని
వనదేవత గరము మెచ్చి వానికి నొసఁగం
జనఁ బైఁడులవీడెలు పు
చ్చినవిధమునఁ బొన్న లెలమిఁ జెలువుగఁ బూచెన్. 96

క. సురపొన్నలపైఁ బ్రాఁకిన
గురువిందలు ననలఁ బెరిఁగి కొమ రమరె రతీ
శ్వరునకు వసంతుఁ డనుగొనఁ
బరి చేసినముత్తియములపందిరివోలెన్. 97

క. మారుజయలక్ష్మి మలయస
మీరునిపైఁ బూఁత మధు సమృద్ధికి సురుశృం
గారం బనఁదగు నన సహ
కారముఁ గురువకముఁ గర్ణికారముఁ బూచెన్. 98

చ. మొగడలు వజ్రముల్ విరులు ముత్తెము లింపగునున్పుఁ
గెంపు లేఁ, జిగురులు పద్మరాగములు చిల్కలు వైరిజరాజి
తుమ్మెదల్, నగరిపునీలజాలములు నాఁ దనరారె వసంతవల్ల
భుం, డగువలరాజుపంచమణిహర్మ్యములో యనఁ జూతభూ
జముల్. 99

క. చనను స్మదనమదనమో
హనసంతాపన వశీకరాస్త్రము లన హ్రా
జ్జనునకు నంకురపల్లవ
ఘనకోరకపుష్పఫలనికర మామ్రములన్. 100

సీ. పలఁ కెడు కారాకులలితాస్థిచయముగా
      సోలుకొమ్మలు పలుకేలు గాఁగ
బాలపల్లవములు వ్రేలుకెంజెడలుగాఁ
      బెనఁగుతీఁగలు దొడ్డఫణులు గాఁగఁ
గలకంఠనికరంబు గళమునకప్పు గాఁ
      బుప్పొడి మేనివిభూతి గాఁగ
ఫలములు వరదానఫలములు గా నలి
      మాలికల్ రుద్రాక్షమాలికలుగ

ఆ. శంభుమూర్తిఁ దాల్చి సహకారభూరుహ
చక్రవర్తి నవవసంతవేళ
నతిశయిల్లుచుండె నక్కడఁ గని మది
నుదరిపడి మనోజుఁ డోసరింప. 101

చ. అలరులమందహాసమున నన్నినషట్పదమంజుగీతి రా
చిలుకలముద్దుమాటలను జెందలిరాకులరాగలీలఁ గో
కిలనినదంబులన్ బరిహిం కేశభరంబున ముక్తపర్ణమే
ఖల నభిరామ యయ్యె సహకారలతాంగి మధుప్రసంగతిన్.

క. తలిరెల్లి పూవుటమ్ముల
బలసినపికకీరభృంగపరివారముతో
వలరాజుఁ బోలి మామిడి
సలలితగతి నుతవసంతసంగతి నొప్పెన్. 103

చ. మలయసమీర మర్థిసుకుమారలసత్సహకారనందనా
వలి వడిఁజొచ్చుఁ జుట్టుకొనివచ్చుఁ గుజాలికి మెచ్చు నీరిక
ల్వ్రేలు పొనరించుఁ గెందలిరు వెంచుననల్ విరియించుదాని న
ర్మిలిఁగబళించునాదట రమించుఁ దమిన్ విహరించు నామనిన్.

చ. అలు లోడఁగూడఁ బిండుగొని యాడు మృదుధ్వనిఁ బాడు
నోలి దొం,తులుగొని పాఱు జొంపములు దూఱు సుగం
ధము మీఱుఁ బువ్వుగు,త్తులపయి మూవుఁ బుప్పొళులఁ
ద్రావు వడిం దనివోవు మంజరుల్, వెలువడ తేఁగు దర్పమున
వీఁగుమదిక్ నలిరేఁగు నామనిన్. 105

చ. చెలఁగుచుఁ బాటియొక్కొకటిఁ జీటి వనంబులు తూటి
చిల్కపిం, డెలఁబొఱఁ ద్రొక్కి కెందలిరు లెక్కి కొలంకులు
నిక్కి చూచి కా, యలు గని మ్రానిపండ్లరస మాని ముదంబున
నూని పల్కుముక్, పొలు పడరంగ దంపతులు వాంగ
వియోగులు గ్రుంగ నామనిన్. 106

చ. గుమురులు గట్టి యీరికలు గుట్టి ప్రవాళము వట్టి కింకతో
నమలక మ్రింగి మొగ్గలఁ బెనంగి విరుల్ గలి వాంగి పూఁప లు
త్తమ మని చావి యుద్దవడిఁ ద్రావికొను న్నైలమావియందుఁ
గూరిమి పడఁజేయునామనిని రేయుపవల్ వడి కూయుఁ
గోవిలల్. 107

మత్త. మెత్తమెత్తన చందనాద్రిసమీరణుండు మనోభవుం
డెత్తకుండఁగ వేగకుండగ నెత్తు మెత్తక తక్కినక్
జత్తు సుమ్ము వసంతుచే నని చాటునట్లు చెలంగె నా
మత్తకోకిల లాఱమిం గడ మాసరం బగునామనిన్. 108

సీ. ఆరగ్వధార్కజంబీరకర్కోలమం
దారచందననారికేరసింధు
వారకంకేళిఖర్జూరశాల్మలిఘన
సారచంపకబీజపూరదేవ

దారుసల్లకికరవీరగుగ్గులుపీత
సారపున్నాగనమేరుకర్ణి.
కారధాత్రీత్వచిసారపటల సహా
కారభల్లాతకపారిజాత.

తే. భూరుహారూఢపిక రాజకీరమదమ
యూరమధుకరమృదుమధురారవములఁ
జారుతర మైనభూరికాంతారమహిమ
గారవించుచుఁ జనుదెంచె మారుతంబు. 109

క. మధుసంగమునఁ ద్రిలోకీ
వధు వనురాగమునఁ గామవశగతిఁ జేతో
విధురవిధి నడరె నట్టిద
మధుసంగతి జనులు రాగమయు లగు దరుదే. 110

సీ. నెలఁతలపరిమళనిశ్వాసపవనంబు
దలఁపించె దక్షిణానిలవిలాస
వింతులదరహాసకాంతి సంభావనఁ
గావించెఁ జంద్రప్రభావిభాతి
రమణులరక్తాధరభ్రాంతి నొదవించె
లాలితాశోకప్రవాళలీల
వనితలమంజులస్వనశంకఁ బుట్టించెఁ
గలకంఠమదకీరకలకలంబు

ఆ. గామినీవిలోలకర్ణాంతవిశ్రాంత
లోచనప్రశంసలోలబుద్ధిఁ
బడసె దళితపత్త్రపద్మవిభ్రమము వి
యోగులందు మధుసమాగమమున. 111

క. సోలుచు సమ్మదరసమునఁ
గ్రాలుచు వనపాలబాలికలు నవలతికాం
దోలములఁ వేడ్క సలుపుచు
నాలతు లొగిఁ జేసి పాడి రభినవలీలన్. 112

సీ. కరి యిచ్చె నరమేసి కరిణికి సల్లకీ
పల్లవ ముల్లంబు పల్లవింప
మృగ మర్థిఁ గబళించి మృగి కిచ్చె నంచుద
ర్భాంకురంబులు చిత్త మంకురింప
హంస పెక్కువ నిచ్చె హంసికి నోరోరఁ
నెలదూఁడు మొగముల నెలమి మిగుల
భృంగము ద్రావి తో భృంగికి దయ నిచ్చె
మధుధారముఖరాగమదము దలఁకఁ

ఆ. గిన్నరుండు గ్రోల్చెఁ గిన్నరివీనుల
రాగరసము మేన రాగ మెసఁగ
మధువిడంబనమున మగలును మగువలు
విరలిగొనిరి మదనపరవశమున. 113

క. ఆమనికి నెలమి విపులా
రామంబులపొల్పు సూచి రాగోత్కటమై
కాముఁడు రతిఁ గని తానును
గామాతురుఁడై మనోవికారము వొందన్. 114

సీ. లత్తుకరసమునఁ జొత్తిల్లఁ బదతల
ముల నరచేతుల మోవిఁ బూసి
నవకుసుమంబుల నానావిధంబుల
తొడవులు రచియించి తొడిపి వేడ్క

రాజీవపుష్పపరాగంబు గబళించి
విలసిల్లుసీమంతవీథిఁ బోసి
యరవిరి సురపొన్నయకరువు వరుసతో
నలకలఁ జిన్నిపువ్వులికి కలయ
తే. సలలితం బగుపుప్పొడి దులిచి వీఁగుఁ
జన్నుఁగవమీఁదఁ బోయుచుఁ జెన్నుమిగుల
సుదతిఁ గైసేసి ప్రీతితోఁ జూచుచుండె
భావజన్ముండు వచ్చినపనియు మఱచి. 115

వ. ఇట్లఖిలభువనభవనాపూరితంబై సకలజనానందకరంబై యతి రమణీయం బైనవసంతోత్సవంబునం దత్కాలోచితక్రీడాపరవశుండై కంతుండు బెదరి నిజగమన ప్రయోజనంబు దలంచి యాక్షణంబ. 116

మ. దళితాంభోజదళాంగుళీతనుశిరస్త్రాణంబులుం గోమలే
క్షులసచ్చాపము సజ్జసూత్రగుణముం జూతాంకురాశోకకు
ట్మలజాతిప్రసవాస్త్రపూర్ణశరధుల్ మంత్రించి వంశాక్షతా
దులసన్నాహముసేసిమారుఁడు జగత్క్షోభంబుసంధిల్లఁగాన్.

వ. ఇట్లసమశరుండు సమరసన్నద్ధుండై సకలజనంబులు నభినవ వసంతోత్సవంబున ననురాగరసపూరితహృదయులై పరవశులై యున్నం గని హరగిరిజల కంతకుం దమయంతన సంగమం బగు నా వచ్చినకెలసంబు వసంతువలనన తీరకున్నె యని పరమేశ్వరావాసంబునకనతిదూరంబుగాఁ జనిముందట.

మ. స్ర. హరహాసాకాశగంగాత్యమలజలమరాళాబ్జనీహారధాత్రీ
ధరకర్పూరేందుకాకోదరవరపతిదిగ్దంతిపక్షీరనీరా
కరముక్తాహారకుందోత్కరరజతశరత్కాముదీద్యోతకీర్తి

శ్వరు నాత్మారాము వాణీవరు వరగురు సర్వజ్ఞునజ్ఞానదూరున్.

క. దీపితవిమలజ్ఞానసు
దీపిత సుఖదళితమోహతిమిరాపహర
వ్యాపారు సర్వసుజనద
యాపరు నచలాత్ము మల్లికార్జునదేవున్. 120

మ. స్ర. శివధర్మార్థప్రవీణుఁ సితయశుఁ ద్రిజగత్సేవ్యు వేదాంత
వేద్యున్, భవభావాఘౌఘదూరున్ బ్రవిమలగుణు
నభ్రాంతచేతస్కు నంగోద్భవబాణాఘోరతాపాపహాతునచలు
నిర్భగ్ను నీశాంబు తోయోద్భవసద్భృంగాయమానోత్తమ
హృదయు మహోత్సాహు నానందదేహున్. 121

క. దురితఘనౌఘనమారుతు
నరిషడ్వర్గాటవీదవానలుఁ గర్మాం
బురుహసుధాకరు భవసా
గరకుంభజుదివ్యముని శిఖామణి ననఘున్. 122

వసంతతిలకము. సాహిత్యవేది గుణశక్తివివేకయుక్తున్
మోహాదిదోషపథముక్తు బుధానురక్తున్
మాహేశ్వరప్రకరమాన్యు సదావదాన్యున్
దేహేంద్రియౌఘజయధీరు సుమేరుహారున్.

గద్యము. ఇది శ్రీమజ్జంగమమల్లికార్జునదేవదివ్య శ్రీపాదపంకజ
భ్రమరాయమాణ కవిరాజశిఖామణి నన్నెచోడదేవప్రణీతంబైన కుమారసంభవం బనుకథయందుఁ జతుర్థాశ్వాసము.

శ్రీ ర స్తు

కుమారసంభవము

పంచమాశ్వాసము

శ్రీ భాషాశ్రితసన్నుత
బాభాసితవిమలవదన పంకరుహుఁ దపః
శ్రీభామావిభు గుణర
త్నాభరణాభరణు మల్లికార్జునదేవున్. 1

చ. అమరఁగ నింద్రియాళివిషయంబులతో విషయంబు లన్నియుం
గ్రమమునగాడ్పునందడఁచిగాడ్పులఁ గూర్చిమనంబునందుసం
యమమతిఁదన్మనంబొనరనాత్మునియందొడఁగూర్చియాత్మయో
గమునఁ జలింపకున్న శివుఁ గాంచె మనోజుఁడుదవ్వుదవ్వులన్.

క. హరుఁ గని ప్రాణము ఝల్లని
విరిసిన మెయిమఱచి పచ్చవిల్తుఁడు దగఁజి
త్తరువున వ్రాసిన కాముని
కరణి నచైతన్యవృత్తిఁ గదలక నిల్చెన్. 3

వ. ఇట్లు నిలిచి యాక్షణంబ రతిప్రబోధితుండై త్రిణయను
సమాధివైకల్యంబు సేయ నుపక్రమించి నిజమూలబలంబుల
నవలోకించిన. 4

మ. అలిఝుంకారముఁ గీచకస్వనముఁ గీరాలాపముల్ మత్తకో
కిలనాదంబులు శారికారవములుం గేకీనినాదంబులుం
గలయం భోరన మంజుగానములతో గంధర్వగీతంబుల
గ్గలమై భోరన మ్రోసెనీశ్వరులతాగారంబు ఘూర్ణిల్లఁగన్.

వ. ఇట్లు విపరీతమధుజృంభణంబు గని విస్మితుం డగుచు. 6

క. శంబుసమాధికి విఘ్నా
రంభములై యలియువనచరములకు జిహ్వా
స్తంభగతి స్తంభమనః
స్తంభములుగ నంది హస్తసంజ్ఞ నదల్చెన్. 7

వ. అంతం దదాజ్ఞాప్రభావంబున. 8

క. మెలఁగక మృగములు విహగము
లులియక లేఁబొఱలఁ జిగుళులొత్తక మలయా
నిలుఁడు సలింపక నెలవుల
నలవడి వన మమరెఁ జిత్రితాటవివోలెన్. 9

వ. అంత మనసిజుండు ద్రినయనాభిముఖుం డగుడును. 10

క. మృదువై ముంగలి సని తల
పడి మలయానిలుఁడు పోరుభరమై మసనుం
బడలువడఁ బఱచు క్రియఁ దడఁ
బడ ధూళియు గాడ్పు వీచెఁ బ్రతికూలంబై. 11

వ. ఇట్లు సద్యోమరణసూచకంబు లగునపశకునంబులు గని మనం
బునం గుసురు గొనుచుం జనిచని. 12

క. లోఁగుఁ దర మైనపాదరుల
నాఁగినశకునంబ తలఁచు నడుగడుగునకుఁ

డాఁగ గెల నరయుఁ బ్రాణము
లీఁగరలోడంగ మదనుఁ డెంతయు భీతిన్. 13

క. తరుగుల్మాదులమఱువునఁ
జరతరమ చలించి గడికిఁ దారుచుఁ బురసం
హరు నెయిదఁ జొచ్చెఁ గాముఁడు
గిరివైరికిఁ జొచ్చువేఁటకాఁడునుబోలెన్. 14

వ. ఇట్లెట్టకేనియుం బరమేశ్వరావాసంబు సొత్తెంచి దహనాంబకు దృష్టిఁ దప్పించి కెలనం దమాలలతావేష్టితాశోకసహకారంబు నోలంబుగొని త్రినయనుం గనుంగొని.

మ. స్ఫురదాధారసరోజపీఠహృదయాంభోజాతరంధ్రాశ్రిత
స్మరణాయత్తసముద్ధితోజ్వలతరాత్మజ్యోతిరుద్ధాంగరు
క్సరసస్ఫాటికహర్మ్యమధ్యకనకస్తంభంబొ నాఁ బర్వన
త్త్వ్యరుజూటాకృతినున్న శంభు దెసవోను ల్కెక్ మనోజుం డెదన్.

వ. ఇట్లున్న పరమేశ్వరుశాంతరూపంబుదనకుం గ్రూరరూపంబైనం గని వనంబు జొర నుల్కి యిభంబున కోజపిడి నడ్డంబుసేర్చి సొత్తెంచుహస్తిపకోత్తముండునుం బోలె మరుండు గౌరిరాకయవార్చుచు నుండె నంత నిజేశ్వరుకన్నెఱింగి రతి మతి నిట్లని తలంచు. 17

క. కామినులు లేక లోకులఁ
గాముని కెట్లగు మనోవికారులఁ జేయఁగ
గామవికారము లేకయుఁ
గామినులకు జనుల నెట్లు గనిపింపనగున్. 18

వ. అని కాముక కామినీజనంబు లితలేతరాశ్రయంబుల కా భావించుచుండె నంత. 19

సీ. కరవీరరచితనూపురములు చెలువొందఁ
గాంచనపుష్పమేఖలలు గట్టి
పున్నాగమయహారములు వెట్టి నవకర్ణి
కారశోభితకటకములు వెలుఁగఁ
గేసరరాజీవకేయూరములు దొడి
రాజీవకర్ణపూరము లమర్చి
తిలకాభినుతహేమతిలకంబు లుప్పొంగఁ
జంపకమాలికాసమితిఁ దాల్చి

ఆ. మధులతాంతమయవిమండనమండితు
లైనకన్యకాచయంబు నడుమఁ
బొలిచె నద్రితనయ పుష్పితజంగమ
లతలనడిమికల్పలతయుఁ బోలె. 20

వ. ఇట్లు కాలవసంతలతాంతాపచయకేళీలాలసలై ప్రాలేయ
కుత్కీలాత్మజ యాతఁణంబ. 21

క. అతిసంభ్రమమునఁ ద్రిజగ
త్పతి నర్చనసేయఁ దలఁచి పరిమళమంద
స్మితకుసుమమృదులపల్లవ
తతిలో మే లేఱికొని ముదం బొదవుమదిన్. 22

సీ. మెలపారునెలమావితలిరుల నొకకొన్ని
రమణీయ మగుచంపకములు వాదివి
లాలితాశోకపల్లవముల నొకకొన్ని
గమనీయ మగుగుర్వకములు వెట్టి
మానకంపుటరంటిమోసుల నొకకొన్ని
గొమకారుకర్ణికారములు నించి

తరుణాంబుజాతపత్త్రంబుల నొకకొన్ని
యమరినసరసోత్పలములు సుట్టి
ఆ. చెలువ లెల్ల నొండుచిగుళులుఁ బువ్వులుఁ
గలయఁ దాల్చి పొల్చి బలసి రాఁగ
శైలరాజతనయ సనుదెంచె నందన
వనముగాఁ బువచ్చు వడువవోలె. 23

ఉ. ఆలలితాంగి భూషితలతాంతవిభూషణజాలసంత్రహాం
సాలసమందయాన వికచామలకోమలనీరజాస్య బా
లాలికులాళినీలకుటిలాలక లోలవిశాలనేత్ర కు
ర్క్ఫలతనూజ వచ్చె మరుదీమముపోలెఁ బినాకిపాలికిన్. 24

వ. అంతం బరమేశ్వరుండు తుర్యావస్థితంబులైనమనఃప్రాణం
బులు జాగ్రదవస్థావ్యవస్థితంబులుచేసి సుప్రసన్నుం డైన
కన్నెఱంగి గౌరి నందిమహాకాలానుజ్ఞాతయై లతామందిరాం
తరంబున కరిగి హరచరణసరసీరుహంబులకుం బుష్పాంజలి
యిచ్చి కృతాంజలి యైన. 25

ఉ. ఆవనజాస్యహస్తతలజారుణదీప్తులఁ గూడివచ్చు పు
ష్పావలిమీఁద నీశుతనుజామలరోచులు గప్పి యొప్పె సం
ధ్యావిరళోద్గతప్రకటితారుణదీప్తులలోనఁ బొల్చుతా
రావళిమీఁదఁ బర్వినమృతాంశుకరప్రకరాభిరామమై. 26

వ. తదనంతరంబున. 27

చ. మరునభివృద్ధి పుష్పశరమండన మంగజరాజ్యలీల శం
బరరిపుశక్తి చిత్తభవుపట్టము మారుమదేభ మిందిరా
వరసుతునాజ్ఞ కాముకరవాలసమాయుధుదర్ప మారతీ
శ్వరజయలక్ష్మినాఁబొలిచి శైలజ నిల్చె మహేశుముందటన్.

వ. అంతం గంతుండు నిజవశ్యాధిదేవత ప్రసన్నం బైనంతియ సంతోషించి యద్దేవికిం గ్రామాధికారంబు నేసి పరమేశ్వరున కెఱింగించి పక్కు గొన నేయుదు నని తలంచి గౌరిహృదయంబు న్మదనాస్త్రంబున భేదించిన నాక్షణంబ. 29

మ. అలికాగ్రంబునఁ గ్రాలియాడి బొమ లాహ్లాదింపఁ గన్గోనలం దలఁకెన్ సమ్మదవారి మోవి యదరెన్ దన్వంగిమై నొత్తెము త్పులకల్ గంపము గూడ నూర్పు లెలమిన్ బొందెన్ మనం బాత్మలో, నొలసెన్ రాగము మోమునం బొలసె గండోల్లాసహాసప్రభల్. 30

వ. ఇట్లు మదనప్రేరితయై. 31

క. ప్రణుతాపాంగవిలోలే
క్షణదీప్తుల నగజ గలయఁ గప్పిన నసమే
క్షణుఁ డుత్పలదళములఁ బూ
రణసేసినకరణి నతివిరాజితుఁ డయ్యెన్. 32

వ. మఱియును. 33

ఉ. ఆలలితస్మితాస్య లలితామలకోమలచంచలాలసా
లోలవిశాలసంస్ఫురితలోచనదృష్టిరసప్రవాహమం [దికిం
దోలిన పర్వి వెల్లిగొని యొక్కటఁ గ్రక్కున ముంచి మీఁ
దేలఁగనెత్తెఁ జూట్టెహారుఁ ద్రిప్పులఁ బెట్టె మనోజుఁడుబ్బఁగాన్.

వ. ఇట్లు త్రినయనుం దననయనవాగురులకు లోపునేయుచు. 35

సీ. నగరాజతనయ పన్నగరాజధరుమ్రోల
నిలువుడు మదనుఁ డేటలవి నిలిచె

నెలనాగ గరిబొమల్ వాలయింప నెత్తుడుఁ
జిత్తజుఁ డించువిల్లెత్తుకొనియె
హరిణాక్షి లసదపాంగాలోకనము నూలు
కొలుపుడు నమ్మరిఁగొలిపె మరుఁడు
పతినెఱి నూరఁ బార్వతి సూచుచుఁజూడ్కు-
లాడుడు నలరమ్ము లాడె నీశుఁ

ఆ. గంతుఁ డేయఁదొడఁగె నంత నీశ్వరునకు
నచలవృత్తిఁ జలుపు నాత్మవిమల
యోగభావ మెడపి రాగోత్కటంబున
గౌరియందు నిలిపెఁ గన్ను మనము. 36

క. గిరిజలలితాంగములు వారిఁ
బొరిఁ గనుఁగొని సొగసి యిసుకబొమ్మలుజలముల్
దెరలఁగ విరిసినగతిఁ బొది
విరిసి మహేశ్వరుమనంబు వికలం బయ్యెన్. 37

గీ. వరదుముఖదీప్తివెడలి పార్వతిముఖంబు
ప్రీతి విలసిల్లె కలయఁ బేర్చిందు లెసఁగి
వెలఁదివెన్నెల దెలుపారి విరిసిమీఁద
మంచువేరినచెందొవమాడ్కి-వోలె. 33

క. మెఱుఁగు లగువాడిచూడ్కు-లు
నెఱకులు గాఁడఁగొన నగజనెరవిడిఁ జూడం
దెఱపిగొనుకతనఁ గాకెదఁ
బెఱినాఁ డమ్మరుశరంబు భేదించు హరున్. 39

వ. మఱియు నత్యాసక్తి ననురాగిల్లి. 40

సీ. ఎలరారుకనుఁగవ వాలయించుఁ గ్రేవల
నెఱిగొని మెఱుఁగులు దుఱఁగలింపఁ
గ్రొవ్విరిచిఱునవ్వు నవ్వు వాతెఱకాంతి
రంగిల్లి సితరుచుల్ దొంగలింపఁ
గుదుటఁ గ్రక్కడరిన గదియించు నుడువిల్లు
సుడిసి ముత్తరగలుఁ గడలుకొనఁగ
సోలంబు నెఱనూరుసోగియునుం జెమటపై
వదలి మేఁదీఁగ మవ్వంబుమిగుల

ఆ. నొత్తలించుఁ దఱమ నూకించుఁ డాలిమి
కగ్గలించు నెఱయ నప్పలించు
మదనశరవిభిన్నహృదయాబ్జయై మహా
దేవుఁ జూచి గౌరిదేవి తివుట. 41

వ. ఇట్లు మదనపరవశ యగుచున్న పార్వతిముఖాలంకారంబు
గనుంగొని సొగిసి యాక్షణంబ. 42

ఉ. ఆరుచిరాననాబ్జదరహాసవిలాసవికాసభాసి నీ
హారకరాతిభాతి నమలాంగశరీరతుషారదీప్తికాం
తారునగంబు సమ్మదరసోత్కటఘర్మజలంబు పర్వ పొ
ల్పారె హిమాచలంబు నమరాధిపవాహిని గట్టినట్టిదె. 43

వ. మఱియుం గనుబేటం బైనఁ దావగొనక. 44

సీ. పులకాంకురంబులు దల లెత్తి మేనుగం
పింపఁ గోమలిఁ గౌఁగలింపఁ దలఁచు
రాగోత్కటమున సైరణలేక మానినిఁ
గాయ్వునఁ బైపడి కవయఁ దలఁచు

లలితాంగియవయవములు సూచి మదిఁ దని
వోవక చూడ్కులఁ ద్రావఁ దలఁచు
నధరోష్ఠ మదరంగ నంతఃస్మితాంశులు
దలుకొత్త నేమేనిఁ బలుకఁ దలఁచుఁ
తే. దనమహత్త్వంబు దలఁపక తరుణిపొందు
వడయఁ గీడ్పడి తేఁకువ వాపఁ దలఁచు
భావజాస్త్రాభిహతి మహాదేవుఁ డొక్క
ప్రేలిమిడిఁ బెంపుసెడి కడు విరలిగొనియె. 45

వ. ఇట్లచలాత్ముండు చంచలాకులితహృదయుండై నిర్నిమిత్తంబ మనోవికారం బగుటకు నేమి కారణంబో యని నలుగడలుం బరికించి చూచునప్పు డసమాంబకుదృష్టిగోచరుండై. 46

తే. నవతమాలలతాతతినడుమఁ బుష్ప
చాపమండనహస్తుఁ డై శంబరారి
దనరె నీలాభ్రపటలమధ్యమున నింద్ర
చాపహస్తుఁడై వెలుఁగుపర్జన్యులీల. 47

వ. అంతకాంతకుండు కంతుం గనుంగొని కోపించి ప్రళయ కాలాగ్నిరౌద్రోద్రేకంబునం బెరిఁగి దహనాంబకంబు విచ్చి చూచిన. 48

చ. పొగయక రాఁజకొక్క మొగి భోరనమంటలువిస్ఫులింగముల్
నెగసి రయంబునం గలయ నిండి ఛటచ్ఛటభుగ్భుగద్ధగ
ద్ధగ యని మండి పంచశరు దగ్గము సేయుచ యాక్షణంబులో
మగిడి పురారినేత్రశిఖి మల్చె మహాశనిపాతభీమమై. 49

క. నిటలాక్షువహ్ని గడు ను
త్కటమై తరతరమ మీఁదఁ గప్పిన మదనుం

డిటయట మెదలఁగ నేరక
పటుతరశిఖశిఖలఁ గాలి భస్మం బయ్యెన్. 50

క. కని కోపించెనొ గానక
మును గోపించెనొ మహోగ్రముగ నుగ్రుఁడు సూ
చినఁ గాలెనొ చూడక యట
మును గాలెనొ నాఁగ నిమిషమున నఱఁగాలెన్. 51

క. గిరిసుతమైఁ గామాగ్నియు
హరుమై రోషాగ్నియుం దదంగజుమైను
ద్ధురకాలాగ్నియు రతిమై
నురుశోకాగ్నియునుఁ దగిలి యొక్కట నెగసెన్. 52

చ. అనలశిఖాలిఁ గాంచి యభయం బభయం బని దేవతల్ నభం
బునఁ జెలరేఁగి చీరుటకు మున్న మనోభవు నీఱు చేసి పో
యినఁ గనిదిక్పతుల్ సురలునింద్రుఁడు శోకభయార్తులై మరుం
బనవుచుఁ బాఱి రొండొరులపట్టులు గానక భీవికారులై. 53

వ. తదనంతరంబ. 54

క. తన కగసుతపై రాగము
మనసిజుపై ద్వేషముం గ్రమంబున నైనం
జనియెఁ దప ముడిగి శివుఁ డెడ
పనిరాగద్వేషమునఁ దపము సెడు దరుదే. 55

వ. ఇట్లు గిరిశుండు రజతగిరి కరిగిన గిరిజ హరవిరహతాపంబునం
బరవశయై పడియుండె నంత వృత్తాంతంబు హిమవంతుఁ
డెఱింగి రయంబునం జనుదెంచి యాక్షణంబున. 56

తే. కీలుబ్రదిలి తటిల్లత నేలఁబడినఁ
బరవసంబున శారదాభ్రంబు మగుడ

నెత్తికొనిపోవుగతి నుమ హిమనగేంద్రుఁ
డెత్తుకొని నిజపురమున కేఁగె నంత. 57

వ. ఇట్లు రతి పతి నగ్నిశిఖలు గప్పు భయరసావేశంబునం దల్లడిల్లి.

క. పరవశయై పడి రతి సె
చ్చెరఁ దెప్పిఱి లేచి చూచి శిఖిపాడవు నిజే
శ్వరుపాడవుఁ గాన కచ్చటఁ
బురుషాకృతి నున్నభస్మపుంజము గాంచెన్. 59

వ. కని కలవలించుచు. 60

తరువోజ. కాయజుఁ డాయగ్నిఁ గాలెనో నెఱయఁ
గాలంగ నెడ యెద్దిగ గడుభీతిఁ బాఱి
పోయెనో నను బెట్టి పోవునే కడచి
పోయిన నీభస్మపుంజ మెక్కడిది
మాయయో యిది యని మదియఱఁ బొదల
మ్రాఁకులచెట్టుల మఱువునఁ గలయ
నాయింతి భ్రమగొని యడ లతి సంశ
యాకులచిత్తయై యాత్మేశు రోసె. 61

వ. వెండియు నన్వేషించి ప్రలాపించుచు. 62

తే. నన్ను నొరయంగ వేఁడియే నాథ యిచటఁ
బొడవు సూపక డాఁగి తీపొదలలోన
నిన్నుఁ బాసి చరింతునే నిమిషమైనఁ
గామరహితంబుగా రతి గలదె యెందు. 63

క. రతిహితుఁడ వనఁగ నెప్పుడు
రతిసంగతి నుండు దీవు రతి నిప్పుడు దుః

ఖితఁ జేసిపోయి తక్కట
రతి వంచనచేసి పోక రసికులగుణమే. 64

తే. అబలఁ గడు నెడయెఱుఁగనియాఁడదాన
మెలఁత నవిభీత నన్ను నమ్మించి తెచ్చి
కాననంబులోఁ గన్నులుకట్టి గాడు
పఱచి నీ కిట్లు పోఁజన్నె భావజన్మ. 65

వ. అని ప్రలాపించుచు మగుడం జనుదెంచి పుష్పకోదండపల్లవ
ఛత్రమకరకేతనంబుల నచ్చుపడి యున్నమరుభస్మాకారంబుఁ
గని త్రినయనానలాహతుం డగుట నిశ్చయించి శోకపరవశ
యై పడి చేతరించుచు. 66

మ. ప్రణుతాంగోద్గతఘర్మకంకణములుఁ బాహుద్వయాకీర్ణకం
కణముల్ ఘోరన ధారుణిం దొరఁగ నాకంపించుచుఁ లేచి
భూషణరత్నప్రభతోన పర్వుచు సితాక్షుద్యోతు లందంద
దిగ్గణికాక్షుల్ మిఱుమిట్లువోవఁ బొలయంగాఁ జూచు
విభ్రాంతయై. 67

క. ఆయెడఁ బతిఁ బొడగానక
హా యని యెలుగెత్తి దిక్కు లద్రువఁగ నఱచుఁ
గూయిడు మొరయిడుఁ బలుమఱు
వా యుడుపక చీరు నేడ్చు వడి వాపోవున్. 68

వ. తదనంతరంబ. 69

సీ. పొలయు నిట్టూర్పులకలకలంబులతోన
యార్తరవంబు మి న్నద్రువఁ జెలఁగ
దండడి దొరుగువేర్చిందులతోడన
కన్నీరు తొరలఁ గడలుకొనఁగ

నిరుగడఁ బొదివిచ్చి విరియు వేసలితోన
మోహాంధతమసంబు ముంచుకొనఁగ
వెడ బీటవారి నెవ్వడవడు మోవితో
ముడిఁగివాడినయెల్గు వడఁకుచూప
తే. తలము లెడ మోఁదఁ బెరిఁగినతారహార
భాతితో మోము వెన్నెల పలకఁబాఱ
బిట్టు వెసఁదాఁకుచిచ్చుఱపిడుగువోలె
నడలు రతిఁ దాఁకు మెయి ముచ్చుముడిఁగిపడఁగ. 70

వ. ఇట్లు చలచలం బగునడలడిం బడి కదలి పతివలను గనుంగొని.

చ. సలలితసాంద్రకుంకుమము చన్నులపై మెయిఁ బ్రీతి నాకు నీ
వలఁదినచందనంబు తడియాఱదు నేనియు నంగజన్మ నీ
విలసితచారురూపతనువిభ్రమసంపద లీక్షణంబులోఁ
బొలుపఱఁ గాలి యాఱె నహిభూషణుకోపదవానలాహతిన్.

గీ. గిరిజ నోడఁగూర్చి వరదుచే వరము వడయ
నోపుఁ బొమ్మని నమ్మి యే నున్నచోట
నెట్టవిడుమర వచ్చె నీ కెట్టి చావు
సంభవించెనె మనసిజచక్రవర్తి. 73

సీ. ప్రీతి నీవినుకలిబేటంబు గొనియున్న
వెలఁదులబేటంబు వృథయ కాఁగఁ
గర మర్థి నినుఁ జూచి కనుకలిఁ గలిచిన
పడఁతుల కల్పు నిష్ఫలము కాఁగఁ
దిపుటతో నిను డాసి కవయంగఁ గోరెడు
వనితలకోరికి వమ్ము గాఁగ

ననురక్తి నినుఁ గూడి మనఁగంటి మంటి నే
ననురతిమనువు మాయంబు గాఁగ

తే. జగములందు నీప్రాపు చే నెగడి నెరయఁ
బ్రబలుఁ డైనవసంతకుప్రాపు చెడఁగఁ
దగునె వలరాజ నీ కింత తెగఁ దలంచి
పరమకోపాగ్నిలోఁ బడి యెరిసిపోవ. 74

ఉ. తప్పనరాదు లేసి పెఱతాపసులన్ వెఱపించునట్లు నీ
వప్పరమేశు నేయు టనయంబు భరం బని చెప్పఁ జెప్ప నా
చెప్పుట యాఁడుకర్జ మని చేకొన కొయ్యన వచ్చి తీశు పెం
పిప్పు డెఱింగితే కడవనేచిన నీ కిది యింత పెద్దయే. 75

మత్త. ఇందిరాప్రియపుత్ర సద్వినుతేక్షుకార్ముకహస్త గో
విందనందన రూపసద్గుణవిశ్రుతా వలరాజ నీ
సుందరాకృతి నాకు నిప్పుడు సూప నొల్లక డాఁగి నీ
వెందుఁ బోయితి చెప్పవే రతి కేదిదిక్కు మనోభవా! 76

ఉ. నీపరిరంభణంబు ధరణీపరిరంభణ మయ్యె సమ్మదా
రోపితశుష్కరోదనము రోదన మయ్యె రతిక్రియారసా
లాపము లాత్మ చేష్టితవిలాపము లయ్యె మనోజ నేనియుం
జూపు నిన్ను నన్నొరసిచూచుడొ గా కిదిదప్పఁ జూచుడో.

గీ. తగిలి నాజీవమునకు నాధారమైన
నీవు ననుఁ బెట్టి పోఁజన్నె భావజన్మ
కట్ట యవియుడు నీరులు కట్టువాసి
బయలువడ డించి పోయినభంగివోలె. 78

ఉత్సా. పోరి చూచి సత్తకన్నుఁ బొత్తకన్ను నింగితా
కారములనెఱుంగు దీవు గావలుండవై యహం

కారవృత్తి నీశుడల్కి కన్నెఱింగి తప్పఁ బో
నేరనైతి కాల మైన నేర్పు సెప్పఁ జేయు నే. 79

ఉ. అక్కట వేల్పులార కుసుమాయుధునాఁడిచావు చూచిమీ
రెక్కడ మాయ మైతి రసమేక్షణ మన్మథు నీఱుసేసి నీ
వెక్కడ పోయి తయ్య పొడ వెవ్వరుఁ జూడక కానతోన నే
నెక్కడ సొత్తు నాకు దెస యెయ్యది యో వలరాజ చెప్పవే.

వ. అని యనాథవృత్తి దీనానన యగుచు భీతిం గాంతారాంత
రంబు గనుంగొను నప్పుడు. 81

సీ. మేలిల్లు నీలతమాలముల్ ధూమసం
హతు లనఁ దనరు నత్యసితభాతి
శోభిల్లుపుష్పితాశోకంబు లెసఁగు తీ
వ్రానల మనఁ దగు నమలరుచులఁ
బొలుపారఁ బూచినపొన్నలు సను గాలి
యాఱిన నీఱున నతులదీప్తి
శివుకోపశిఖిశిఖల్ చిత్తజు నేర్చి త
త్పరివార మగుశుకపరభృతాలి

ఆ. సమితి కూర్చికొని వసంతుండు వనములోఁ
జొచ్చియున్న గాంచి చుట్టు ముట్టి
యొలసి కాల్పఁ గాలుచున్నట్టి వయ్యె నా
రములు శోకదృష్టి రతికిఁ జూడ. 82

చ. అనిశముఁ గ్రమ్ముపుష్పమధు వశ్రుజలంబుగఁ గొమ్మ లెక్కిభో
రనఁ జెలరేఁగుషట్పదరవ మార్తరవంబుగ మీఁద నోలిమూఁ
గినయలిమాలికల్ నిభృతకేశభరంబుగఁ జుట్టు నుండి పే
ర్చునరతితోడిసంబెరము చూపువిధంబునఁబొల్చెభూజముల్.

వ. ఇట్లు నిస్సహాయయైన రతి మతి నిరంతానంతశోకరసం
బుత్కంబై వెలివిరియం దొడంగిన. 84

తే. తలఁకి కనుఁగవఁ గన్నీరుధార లొలుక
మేనఁ జేర్చిందు లురులంగ మెలఁత వాలెఁ
గీలు బ్రిదిలినజలధారలోలి గలయ
గ్రమ్మి చెదరెడుధారాగృహమ్ము వోలె. 85

తే. మెఱసి క్రొవ్వేణి వెంటిపై నెఱసి పొలయ
నడలు దరికొని వావిరి నఱచుచుండెఁ
గాన నెల్లఁ జెలంగఁ గ్రక్కదల మదము
దగిలి కేకించుపురినమ్మిపగిదివోలె. 86

వ. ఇట్లపారఘోరకాంతారాంతరాపూరితంబై చెలంగురతి
రోదనధ్వని వసంతకు చెవులం జిలికిన నులికిపడి యద్దెస
యాలించి విని. 87

తే. రతియెలుం గగు నదివలరాజు పేరు
సెప్పి పనవెడు నది యేమి చిత్ర ముగ్రు
నెయిదఁ దడ వెద్ది మరుఁడు దండెత్తిపోవఁ
బోవ నడుమను బిండంబుపుట్టె నొక్కొ. 88

వ. అనుచు నతిసంభ్రమంబునం బఱతెంచిన వసంతకుం గనుం
గొని రతి మతి నడల నూఱడించినం దావ గొనక. 89

తే. అలిగి పూవైన నలఁపలే దబల దాను
శోకబలమునఁ జోఁకినచోటఁ దోలు
తెరలి జర్జరమై పోవఁ గరతలములు
మీఁది కందంద రతి యెత్తి మోఁదికొనియె. 90

వ. అంత వసంతుం డనంతశోకాకులితహృదయుండై మూర్ఛిల్లి పడి క్రమ్మఱ నచేతనుండై తన్నుం దాన సవరించుకొని తన యడుగులం బడి విలాపించుచున్నరతి ననేకోపాయంబుల సంతరించి యూఱడంబలికిన నడలు డిందువడి నిజాధీశ్వరు నెచ్చెలి యైనవసంతకుం గనుఁగొని 91

ఆ. ప్రాణవల్లభుండు భస్మపుంజముగ నా
యెదురఁ జూడఁజూడ నెరసిపోక
గనియు నొడలఁ బాసి చనదయ్యె నగ్గడి
జీవ మింక నేమి సేయుదాన. 92

తే. అంత నొచ్చెంబులేనినెయ్యమునఁ గూడి
యున్నపతిఁ బాసి తెగువలే కున్నదాన
నేను మొదలుగ నింక నొండెవ్వ రాఁడు
వారు సిక్కనిడెందంబువారు జగతి. 93

వ. అని తన్నుఁ దాను నిరాకరించుచుం బతిసహావృత్తిలేమినిం గులపాలికాధమవృత్తి నైనం బురుషుతోడం బరలోకంబున కరుగవలయు నవశ్యం బగ్నిప్రవేశంబు సేయుదు నని రతి మరణనిశ్చయంబుసేసిన. 94

క. ఆకాశవాణి మృదురుతు
లాకాశమునందుఁ జెలఁగ నంగజు దయతో
నీ కిచ్చు నిక్కువముగఁ ద్రి
లోకహితార్థముగాఁ ద్రిలోచనుఁ డనినన్. 95

వ. సంభ్రమించి వియత్తలంబు గనుంగొని యాలించి మఱుమాట లేమికిం దురుపిల్లుచు నుగ్రకోపానలాహతుం డయ్యును

గ్రహ్మమనే యను చున్నదానికి గగనసరస్వతి నిశ్చయం
బుగా వెండియు నిట్లనియె. 96

ఉ. అట్టిమహోగ్రకోపదహనాంబకుఁ డట్టె దయాగుణంబు దాఁ
బుట్టి మనోజు నిచ్చునటె పోలదు నాఁ జన దభ్రపఙ్క్తిలోఁ
బుట్టె నిరమ్మదాగ్నియును భూరితరామృతవృష్టి దీనిచోఁ
ప్పిట్టిది నాఁగ నెవ్వరికి నీశ్వరతత్త్వ మెఱుంగఁబోలునే. 97

వ. అనిన నట్టిదివ్యవచనంబులు విని నమ్మి రతి మరణపరిచ్ఛేదంబు
విచ్ఛేదంబుచేసి పతిం దలంచి కమలించి. 98

క. కరువునఁ బూరితమై లో
హరసము లోఁ గాలునట్టు లంగజశోకో
ద్ధురశిఖ రతితను విమ్ముగఁ
గరఁగియుఁ బొడవఱక లోనఁ గాలుచు నుండెన్. 99

వ. ఇక్లెడ యుడుగనియడలడిం బడి. 100

సీ. అలమట నెడియెుండె నిలువదు చిత్తంబు
మూర్ఛల్లి వెడఁబాసి పోవ దొండె
నూఱటఁ గొనియొుండె నాఱదు శోకాగ్ని
వారిమాలఁ గొని కాలి పోవ దొండె
ఘర్మాశ్రుజలము లొక్కటకట్టుకొన వొండెఁ
బొడవంతయుఁ గరంగిపోవదొండెఁ
బర్వునిట్టూర్పులు పట్టునఁ బడ దొండెఁ
బొందివిమ్ముగాఁ బాసి పోవ వొండె

తే. నిట్టికడలేనిదుఃఖాబ్ధిఁ బెట్టి ముంపఁ
దలఁచియో కాక పోనీక బలిమి నాదు

ప్రాణ మొదలిలో నాకాశవాణి దెచ్చి
మగుడఁజెఱఁబెట్టె నని రతి మఱఁగుచుండె. 101

వ. అంత వసంతకుం డక్కుసుమకోమలి నూరార్చి కుసుమాయుధుపునరవతారంబునకు నుద్యోగింపు మని మైవడి నూలు కొలిపి. 102

చ. అమితసురాసురేంద్రవరు లాపెగ నెవ్వనిఁ గొల్చి తత్ప్రసా
దమున నభీష్టముల్ వడసి తద్దయుఁ బేర్మి వెలుంగు చున్న వా
రమరఁగ నీవు నాతని దయాపరు నీశ్వరు భక్తియుక్తి సం
యమమతిఁ గొల్చుచుండు కమలానన నీకు నభీష్టసిద్ధిగాన్.

వ. అని హితోపదేశంబు సేసినం గైకొని రతి నిరతిశయభక్తిం బరమేశ్వరారాధనంబు సేయుచుండె నట గిరిజ శిశిరోపచారంబుగా నెచ్చెలికె కన్యాంతఃపురావర్తి యగుచు నంత కాంతకు నిజాంతరంగంబునం జింతించుచుండు నంత నంత కంత కగ్గలించుచు. 104

చ. తలఁపులతిట్ట భావములతానక మాసలపుట్టినిల్లు గో
ర్కునెలవీడు వల్వగలకూట మవస్థలజన్మదేశ ము
మ్మలికలపెంట వేదనలమందు మనోభవువేఁటపట్టు మూ
ర్ఛలసహవాస మన్విరహసంతతతాపము వొందెఁ బార్వతిన్.

వ. ఇట్లుల్లసంబున నడరునాయల్లకభరంబునం దురుపిల్లుచు. 106

చ. అలులకు నుల్కు మందమలయానిలుఁ డన్న భయంబు
నొందుఁ గోయిలలకు బెగ్గలించుఁ గడునేచినమావిడి సూడ
నోడు రాచిలుకల కుల్కుఁ గాముఁ డని చెప్పినఁ దల్లడ
మందు నిండు వెన్నెలఁ గని సొమ్మఁబోవు ధరణీధరనందన
గామవేదనన్. 107

క. పగచినచిత్తము నలఁదురి
మొగిచినకనుఁగవయు నుదుట మోపినకేలున్
వెగిచినకంఠము నుడుగక
నెగపిననిశ్వాసతతియు నీరజముఖికిన్. 108

తరువోజ. వెలడునిట్టూర్పుల వెసనుచ్చలించు
వెలుపునగలుగు నెస్వేఁగుచందోయి
యెలరార నెఱకల నెగయ నుంకించు
నెలమి జక్కవ బోదలివి నాఁగఁ జాలు
బలువిడిగొనిజాలు బాష్పోదకముల
బాలకన్గవ వేఁడి వరవాళు లొప్పు
దలఁపించెఁ గెంగేలుఁ దమ్మిపైఁదోడి
తమ్మినాఁదగి మోముఁదమ్మి వాల్పారె. 109

సీ. ఎలమి ముఖాంభోజ మలరు నొక్కొకమాటు
వలవంత నప్పుడ వందికందు
నెలరారు కనుఁగవ వాలయు నొక్కొకమాటు
కన్నీరు లప్పుడ గలయఁ గప్పుఁ
బులకలు మైమీఁదఁ బొలయు నొక్కొకమాటు
ముచ్చిరి యప్పుడ ముచ్చముడుఁగుఁ
బేర్చిందు లొడలిపైఁ బేర్చు నొక్కొక్క మా
టప్పుడ మీఁదఁ గామాగ్ని నెగయు

తే. మనసులోఁ గూడి యొక్కొకమాటు సూచుఁ
జూచి పొడగాన కప్పుడ సొమ్మసిల్లు
నొనర భావజహరులసంయోగవృత్తి
తగి యెఱుంగక యుండు నానగతనూజ. 110

క. భావజశరహతజీవము
లేవఁగ వచ్చుటయు నగజ పురహరు నెదలోఁ
భావించి తెలిసి మగుడు శు
భావహు శివుఁ దలఁప మృత్యుహర మగుటరుదే. 111

వ. ఇట్లసాధారణంబైన రణరణకవ్యథ కబ్బగింపక సొలయుచు.

మ. ఇదిగా కేమి వియోగతాప మనఁగా నిట్లేర్చుఁ గా కేమి కౌ
ముది యోషిత్తతి కింత బెట్టిదుఁడె కాముం డంగనారాజికిన్
హృదయాధీశులఁ బాసియున్న విరహం బింతేచుడే యింతతు
మ్మెదకుం జిల్కకు గండుఁగోయిలకు మేల్మేలంచు విభ్రాంతయై.

వ. కళవళించి పరమేశ్వరుం దలఁచి మనంబున నువ్విళ్లూరుచు. 114

సీ. సురనదినురువులు జూటాంతరంబునఁ
 గ్రొవ్విరిజాదులకోమరు గాఁగఁ
బావకాంబకరుచి ఫాలతటంబునఁ
 గాశ్మీరమయతిలకంబు గాఁగఁ
గరళాసితప్రభ గళమున వ్రాసిన
 కస్తూరిపత్రభంగంబు గాఁగ
భాసురం బగునిజపాండురాంగద్యుతి
 సదమలచందనచర్చ గాఁగఁ

తే. జారుతరమైనసహజశృంగారరూప
విభవసౌభాగ్యసంపద విస్తరిల్లు
నామహాదేవుతోఁ జిత్తమార వెలసి
కలసి రమియింప నెన్నఁడు గాంతు నొక్కొ. 115

వ. అని గద్దించి కాలుకొనక లీలోద్యానంబున కేకాంతంబునఁ
జని విరహదహనదాహంబు సహింపనోపక. 116

గీ. రుచిరశశికాంతరచితసరోవరంబు
నెలఁతసొచ్చిన మెయివేఁకి నీరులెల్ల
నింక వదనేందురుచిశిలలెల్ల గరఁగి
నిండెఁ దోడ్తోనకొల నతనుండు విసువ. 117

వ. అంతం దనుసంతాపంబు వాపనోపక పరమేశ్వరురూపు
చిత్రించి చూచిననైన నూఱట యగునో యని చిత్రసాధ
నంబులు గొని పలకఘట్టించి మెఱుంగిడి త్రివటించి తిట్టంబు
కొలఁదికిం దెచ్చి రుజ్వాగతంబున రేఖ నూల్కొలిపి పత్రక
బిందుకనిమ్నోన్నతాపాంగమానోన్మానంబు లలవఱచి సలక్ష
ణంబుగాఁ జిత్రించి వన్నువగొలిపి కండెఱ దెఱచిన. 118

చ. కలకల నవ్వునట్లు దమకంబునఁ గన్గవ విచ్చి భ్రూలతల్
వాలయఁగఁజూచునట్లు దనివోవఁగఁ దెల్వియుఁగౌఁగిలింపఁ జే
తులు పచరించున ట్లదటుతో రతికేలికి నప్పలించున
ట్లెలమి నటించుచుండె సతి కీశ్వరురూ పెదురం బ్రసన్నమై.

వ. అంత నంతయు నిక్కువంబకాఁ దలఁచి లజ్జించి మేయోసరిం
చుచు నపాంగావలోకనంబు సుకరంగంబై పొలయందదాసక్తి
యగుచుండునంత నక్కడం జతురిక యనుప్రియవయస్య
కన్యాంతఃపురంబునం దగసుతం గానక లీలోద్యానంబునం
దన్వేషించుచు వచ్చివచ్చి. 120

సీ. జలజాతముల కింతచన వెవ్వ రిచ్చిరి
దరహాసరుచిఁ బొల్చుతావిఁ బెనఁగ
హిమరుచి కీమెయి యెందుండి వచ్చె ని
తాంతసుధాపూర్ణకాంతిఁ దనర

మలయానిలుం డింతచలిమిరితోఁ గ్రాలి
నడపాడునోజ యెన్నండొ పడసె
రాజకీరము లింతరసవంత మగుమాట
చొప్పు లేరీతి నెచ్చోటఁ బడసెఁ
తే. దగు నెఱింగితిఁ బ్రాలేయనగతనూజ
మదనవేదన తన్నుఁ దామఱచి యున్న
యవసరంబుల నాబాలయవయవముల
చెలువు గిల్కాడుకొనిరి గావలయు నేఁడు. 121

వ. అనుచు గిరిజ హరునం దాసక్తయగు డెఱింగినదై చంచలిం
చుచు నరుగుదెంచి శశికాంతసరోవరతీరకర్పూరలతామంది
రంబున నిందుశేఖరసుందరాకారంబు చిత్రించుచున్న గిరి
నందనం గని డాయం జనుదెంచి చతురికసముచితాలాపం
బుల దన్నుం గలసికొని యమ్మెలంతం గనుంగొని. 122

సీ. ఎలమి నీమైమెఁదిఁగె నెలకొన్న సుకుమార
వాసంతలక్ష్మి పొం దొసరించి
మరిగి నీజిహ్వాసుమంజరి విహరించు
భాషాశుకంబులఁ బాఱఁజోపి
సంధిల్లు నీముఖచంద్రుతో రమియించు
దరహాసచంద్రికఁ బొరపుచేసి
నెఱిలేక నీతోడినీడయై గెడఁగూడి
పరఁగిన న న్నింతయెరవు సేసి
తే. వచ్చి యౌవనలక్ష్మితో నిచ్చ మెచ్చి
చెలిమిగొనియుండుటయుఁగాక చిత్తమునకుఁ

గన్నుఁగవ కూఁతగా నహికటకురూపు
చిత్ర మని చూచె దిదియేమిచిత్ర మబల. 123

వ. ఇదియంతయు హరువలనివిరహవ్యంజకం బగుచున్నయది యనిన నగజ నెచ్చెలిం గనుంగొని. 124

ఉ. ఆదరహాసవాసలలితాస్యరుచుల్ దలుకొత్త నప్పుడా
హ్లాదముతోడఁ జూచి చన దప్పటిసమ్మదలీలరాఁగ నాఁ
డాడిగఁ బాయ కీశుఁ డెద నప్పటికప్పటి కొక్కభంగి న
న్నాదటఁ గూడియుండ విరహవ్యథ నాదెసఁ బొందనేర్చునే.

వ. అని కప్పి బల్కఁబోయి బయల్పడఁ బల్కి వెలవెలఁబాఱుచుఁ దనబహిఃప్రాణమైనప్రియవయస్యపై నల్లన వ్రాలుఁడు.

ఆ. ఉవిదమానసమునయూర్పాఁగి వలరసం
బొక్క పెట్ట తఱమి కుక్కిదంబు
గాఁగ నిండి తాల్మి కట్టవిసెనొ యన
వెడలె నశ్రువారి వెల్లిగొనుచు. 127

వ. అంతం జతురికచతురోక్తుల నగజ ననునయించుచు. 128

మ. తగదే పోలదె చాలదే యమరదే త్రైలోక్యపూజ్యంబు నీ
తగులం బీశ్వరుమీఁద నట్టియిది యేతన్మాత్ర మే కన్యకా
సుగుణం బెమ్మెయి దూషితం బగునె సంశుద్ధాత్ము సర్వాత్ము స
ర్వగతుం జిత్తమునందుఁ గోరు డిఁగి సద్వద్యం బనింద్యం బిలన్. 129

వ. అని సంబోధించుచు నంత నాచెలువకు విరహం బతిక్రాంతం బగుదెంచు డెఱింగి నగజం గనుంగొని చతురిక నిపుణికాది సఖీజనంబులఁ దోడ్తెంచి శిశిరోపచారంబులు సేయించి విరహపరితాపంబు పుచ్చివై చెదనోడకుండు మని పోవ నిశ్చయించి.

ఉ. ఆడెడునమ్మిఁ గన్గొనకు మమ్మ బయల్పడ నాడుచిల్కతో
నాడకుమమ్మ తేఁటిగెడ నాలతి సేయకుమమ్మ వెన్నెలం
జూడకుమమ్మ తెమ్మెరలఁ జోఁకకుమమ్మ తలిర్పుమావి క్రీ
నీడకుఁ బోకుమమ్మ యని నెచ్చెలికత్తెకుఁ జెప్పె సమ్మతిన్. 131

వ. చని నిపుణికాదిసఖీజనంబులకుం దద్వృత్తాంతం బెఱింగించిన నుదరిపడి యందఱుం జనుదెంచి మదనవేదనం బరవశయై యున్నయగ్గిరినందనం గని లగ్గ బెగ్గిలి. 132

చ. అలకలఁ జిన్నపూ వలికినంతన మోము సెమర్పఁ జన్నుఁ గ్రే
వల మృదుపత్రభంగములు వ్రాయుడుఁ గౌ నసియాడు లగ్గన
మ్మెలఁతకు మాధవీకుసుమమేఖల గట్టుటయుఁ వడంకునూ
రులు నిజ మింతగోమలి మరుప్రసవాస్త్రహతిం జలింపదే. 133

వ. అని మెత్తమెత్తన తడుముచు. 134

సీ. మృదురీతినూర్పుఁ దెమ్మెరలు నూల్కొలుపవే
తెఱవ నీలేఁతమైఁదీఁగె యొలయ
నధరారుణద్యుతి నభ్యుదయింపవే
పొలఁతి నీయాననాంభోజ మలర
దరహాసచంద్రికాస్ఫురణ పూరింపవే
రమణి నీనయనోత్పలములు వాలయ
భాషామృతముఁ గర్ణపథములఁ జొనుపవే
చెలువ నీ జీవంబు చేతరింప

ఆ. వెలఁది నీవ నీకు వెజ్జవై వలవంత
యవయవములఁ దీర నవయవముల
వలను మెఱయ కేల వలరాజుచలము
సాధ్యమ్ము సేసెదమ్మ తలిరుఁబోఁడి. 135

వ. అనుచు నందఱు నొండొరులం గనుంగొని. 136

చ. తలిరులు మొగ్గలుం వికసితప్రసవంబులు దెండు మీఱు శీ
తలికలుఁ బిక్కమూలములు తామరతూఁడులు దెండు మీఱు
చెంగలువలుఁ దోవకామలునుఁ గంజదళంబులు దెండుమీఱ
లీ, చెలువకు శీతలక్రియలుసేయుద మిం కెడసేయ నేటికిన్.

వ. అని యందఱు నొండొరులకు మీఱిన ట్లనేకశిశిరోపకరణ
ద్రవ్యంబులు తత్క్షణంబ కొనివచ్చి తమలోన. 138

సీ. పువ్వులతొడిమలు పుచ్చునయంబునఁ
జివుళులకామలు సిదుము లేఁత
తూఁడులగంటలు తుదలకు మురువు చెం
గలువలపై రేకు లొలువు మఱఁటి
మోసుల వీజనంబులు సేయుఁ గొలఁదివే
ళ్ళిరవుగాఁ గూర్చి చామరలు సేయు
తోవపువ్వగామలతో లిమ్ముగాఁ బుచ్చు
పిక్కమూలంబులపెనఁగు వాపు

ఆ. చందనంబు రాచి సన్నియఁ బెట్టు చెం
గావిమన్ను నీరఁ గలపి తేర్పు
కప్పురంబు దూలిగాఁ జేసి వడివెట్టు
మనుదుఁ గడఁగి ప్రియవయస్యలెల్ల. 139

వ. అవి యన్నియు నవయవంబులుగా నమర్చి శిశిరవీర్యమంత్రం
బుల నభిమంత్రించి. 140

ఉ. చందనకర్దమంబు ఘనసారరజఃప్రసరంబు శీతలుల్
గెందలిరుల్ ప్రసూనములు గేసరము లెక్కముదోత్పలాబ్జత

త్కందమృణాళపత్రఘనధాతుతుషారఘనోపలాంబువుల్
నాం దగుశీతలోపకరణంబుల నేర్చితలిర్చి సిద్ధికిన్. 141

వ. విరహాగ్నిదాహంబునం దల్లడిల్లుచున్న గౌరిం గనుంగొని. 142

తే. అలిగి మరునేర్చుహరుఁడు దానట్టిసాహ
సాత్మునోడఁగూర్చి యాయంబుజాక్షి నింత
విరహవేదనఁ బెట్టెడు విధి కడంగి
మొసలితాదండగుండము ముంచునట్లు. 143

వ. అని విధి నుల్లాపించుచు నక్కుసుమకోమలి నల్లనల్లన తడమి
కొనివచ్చి. 144

సీ. హిమధామధాతుమిశ్రము లగుశశికాంత
జలములు వాసించి జలకమార్చి
శీతాద్రికంధరధాతురంజిత మగు
గైరికాంబరములు గట్ట నిచ్చి
ఘనసారపాంసుసంగత మగునామోద
మలయజపంకంబు గలయ నలఁది
కోమలబిసతంతుగుణరోపితములగు
నమలకర్పూరహారములు వెట్టి

తే. సహజశైత్యాభినవపుష్పసమితిఁ దుఱిమి
తరుణపల్లవకర్ణావతంసకంబు
లిడి విదాహంబువాపి మేయలమి నవక
మెసఁగఁజేసిరి తనుపారుపసదనముల. 145

వ. తదనంతరంబ. 146

చ. మరుఁ బ్రణుతించి మందపవమానుఁ దలంచి వసంతుఁ గొల్చిచం
దురునకు మ్రొక్కి చూతనవతోయజసంహతిఁ దేల్చి శారికా

పరభృతచంచరీకశుకబర్హిణపఙ్క్తికిఁ దృప్తిచేసి సు
స్థిరవిరహాధిదేవతలఁ జిత్తమునం గొనియాడి భక్తితోన్. 147

సీ. ఎలమావిజొంపముల్ బలసినచెత్తమ్మి
కొలనిలోపలిదూబ నెలమిఁ బొదలి
పెనఁ గప్పి యొప్పినయనఁటులలోపలి
చందనకర్పూరసహితవారి
భోరనఁ దొరఁగెడుధారాగృహంబులో
విలసిల్లుశశికాంతవేదిమీఁదఁ
దనుపారుపువ్వులఁ దలిరుల నెడఁగొల్పి
పాటించి తేర్చినపాన్పుమీఁదఁ

ఆ. శైలతనయ నునిచి సఖులోలిఁ దేలిన
ధాతుజలము లొడలఁ దడిపి తడిపి
కమలనవదళములకదలీదళమ్ముల
వీజనములుచేసి వీచి వీచి. 148

క. కొలవేళులు నెలఁదూఁడులుఁ
దలిరులు నీహారవారిఁ దడిపి నయమునన్
గులిరుగొన మేననొత్తిరి
లలనలు పార్వతికి శీతలక్రియ వెలయన్. 149

వ. అంత నొక్కించుక యుల్లంబు సల్లనై గిరిజకన్నులు మూసి
నం గని సతులొండొరువులం బదరికొని కోసరించి రయ్యవ
సరంబున. 150

చ. ఉదరెడుమోవిముత్పులక లొత్తెడునూరులుఁగేలుఁజన్నులుం
గదలెడు మేనఁ బెంజెమటగ్రమ్మెడు నూర్పులుఁనీల్గెదుర్కామదం

బోదవఁ బ్రియుం గలం గవయుచున్నది యిత్తఱి నేలనిద్ర దె
ల్పెద వని యంతరంగగతి ఖేదము దెల్పె విదగ్ధ ముగ్ధలన్.

వ. అంత నగజ గల నిక్కువంబకాఁ భావించి బెదరి లేచి పతిం
గానక. 152

ఉ. ఉమ్మలికమ్మునన్ సొలసి యుస్సని మెల్లన వ్రాలుఁ బాన్పుపై
గ్రమ్మన లేచి నిల్చి పతిఁ గానక విభ్రమ మంది చిత్తతా
పమ్మున నేలమీఁదఁ బడి ప్రాణము నిల్పక తల్లడంబునన్
సొమ్మలువోవుఁ దన్ సఖులు చూచి భయంపడఁగామవేదనన్.

వ. తదవసరంబున సఖీజనంబులు తల్లడిల్లి. 154

సీ. పరితాపవేదనాపరవశంబునఁ దూలి
నెరసినచిత్తంబు నెరపుకొనఁగ
నుమ్మలికమ్మున వెమ్మునంగజవహ్ని
దుమపిల్లునుల్లంబు మరులుకొనఁగ
వలవంతవరువట్టు వట్టిననాలుక
తల ముద్దుమాటలు మెలఁగియాడ
నలరమ్ము నెఱనూర నాడినవెస సొమ్మ
సిల్లినజీవి సంజీవి గాఁగఁ

ఆ. గోర్కి కోర్కి వీనిఁ గొలగొనఁ దనుఁ గూడ
వగచు వగలు రిత్తవగలఁగూడఁ
బరముఁ డెన్నఁడొకొ ప్రత్యక్షమై తన
రూపు శైలసుతకుఁ జూపు నెలమి. 155

వ. అనుచు నత్తరుణి నెత్తి మెత్తన శిశిరతల్పంబునం బెట్టిన. 156

క. ఎలఁదూఁడులుఁ గోలలు విరు
లలుగులు నవధాతుబలము లరుణాంబువులై

పొలిచె సతి మారునలర
మ్ములపాన్పున నున్న కరణి మూర్ఛాగతయై. 157

వ. అంత. 158

క. రేతల డెందముతల సం
ప్రీతిగ హిమవారిధార వెట్టుచు మలయో
ద్ధూతరజం బర కాళులఁ
జేతుల నొరయుదురు సొమ్మసిల్లినచోటన్. 159

వ. ఇట్లుండఁ బు నక్కొత్తికొనక చేయుశిశిరోపచారం బగజ కుష్ణో
పచారంబులై నం దనసఖులం బదరుచుఁ దను వాసపడి దిశలు
గలయం గనుంగొని యెందు నుపాశ్రయంబు గానక కలవ
లించుచు. 160

క. మలయానిలునకుఁ గదలీ
దళముల వీచిరొకొ వేఁకి దనుకఁగ నామై
నలఁదెడుమలయజకర్దమ
మలఁదిరొకో యుడుకులేవ నమృతాంశుపయిన్. 161

సీ. చివురెల్లఁ గసినొత్తి తొవరాకు గుత్తుక
డెక్కొని కోయిల వెక్కుచుండఁ
బూవెల్ల విడిగొల్చి పుప్పొడి ముక్కున
కగ్గలమై యలుల్ డగ్గుచుండఁ
దనిపండ్లరసమెల్లఁ ద్రావి రసాధిక
మైచిల్కలెల్లఁగ ట్టఱిమికొనఁగ
మలయానిలం బేచి మ్రానెలనుగ్గుగా
వించి తా వటి వీఁపు విఱిగికూల

తే. వలవదే దైవమా యిట్లు వనముఁ దారుఁ
బోరి తమలోన సరివోక పోయెనేని
బలము సాధనములుఁ జెడి చలము సెడక
కాముఁ డెక్కటి వచ్చి న న్నేమి సేయు. 162

ఉ. కంతుఁ డనంగుఁ డమ్ము లనఁగా విరు లిందుఁడు దా సుధాంగుఁ డ,త్యంతహిమంబు చంద్రిక నయం బినుఁ డాలయ మూర్తి కల్కమై, నింతబలంబు క్రొవ్విరుల కింతప్రచండత యుక్ సుధాత్మునం, దింతబలంబు శైత్యమున కింతవిదాహకరంబు గల్గునే. 163

వ. అని లగ్గ బెగ్గలించి భయాకులహృదయ యగు చున్న గిరిరాజనందనం బ్రియసఖు లెల్ల సంతరించుచు. 164

సీ. బాల నీవేనలి కాలోరగం బని
మలయానిలంబు నీవలన రాదు
కమలాస్య నీకనుఁగవ చకోరము లని
వెన్నెల సొరదు నీయున్నయెడకు
నబల నీరొలుఁగు పికారావ మని నీకుఁ
జూతమ్ము గొమ్ములుసూప వెఱచుఁ
జపలాక్షి నీముక్కు చంపక మనుభీతి
నలులు నీపొడగని యలయఁ బాఱు

ఆ. వనిత నీకుఁ బ్రాణవల్లభుండై మది
నొలసె శివుఁడు వాయకుండుననియ
పేదమరుశరములు నీదెస రానోడు
వీని కేల నీవు వెఱచెదమ్మ. 165

వ. అని యనేకప్రకారంబుల బుజ్జగించుచున్నంత నక్కోమలికి విరహతాప మతిక్రాంత మగుట గని భయస్థలై యిది మన చేతం దెగ దింతయు హిమవంతున కెఱింగింపవలయు నని గని పర్వతాధీశ్వరుం గని తద్వృత్తాంతంబు విన్నపంబు సేసి వెండియు నిట్లనిరి. 16ు

చ. మనసిజుఁ డావిలాసవతిమానధనం బెడసూఱఁగొన్నక్రం
దునఁ గుటిలాలకద్యుతులుఁ దుమ్మెద లంగవిభాతిఁ దీఁగ లా
ననకిరణాళి రాజు సిఱునవ్వు వెలుంగు సితాబ్జముల్ విలో
చనరుచులుత్పలల్ మగుడఁ గైకొనియెందమయచ్చువాఱినన్.

చ. తనకు మృణాళముల్ ముదిరి తామరకాములు గర్కశంబులై
యనయము లైనభంగి మృదులాంగమునం బులకాళి పేర్చిమా
రునిదొనయమ్ము లొక్కమొగిరోమము రోమనుదప్పకుండనాఁ
టినక్రియనుండు నింతి మెయి డెక్కొని చిత్తవికారచేష్టలన్.

క. ధారాగృహమున నుండిన
నీ రెంతయు నింకెఁ గొలనినీరులలో నం
భోరుహకదళీదళసహ
కారంబులు గలయఁ గోడు గమరులు వోయెన్. 169

క. విరహానలమున డెందము
దరికొని మది నున్న విభునిఁ దాఁకునొ యని చె
చ్చెర దాని నార్చుక్రియ నెదఁ
దరుణి విగళితాశ్రుధారఁ దడుపుచు నుండెన్. 170

క. రేలుం బగలును మొగమున
వ్రేలుచుఁ బతి వాయకున్న వ్రేఁగుననో లోఁ

డాలివలవంతనో య
బ్బాలిక మొగ మెత్త దలసభ్భావన నుండున్. 171

సీ. పరితాపశిఖిశిఖల్ దరికొని వనములోఁ
గార్చిచ్చులై కొని కాలుచుండు
నుడుగక వెడలునిట్టూర్పులు జగములఁ
ప్రళయానిలంబులై పర్వి నెగయు
ఘోరన దొరగుకన్నీరు వారాశికి
నేఱులై వెసఁగూడి పాఱుచుండు
వగఁ గూడి కడుఁగంది వందినమైఁదీఁగ
కప్పున దెసలఁ జీఁకటులు గవియుఁ
తే. బ్రాణవల్లభుఁ డెడ నున్కి బ్రాణ మెడలఁ
బాయ దింతియ చెప్పంగ వేయునేల
యాసరోజాస్యపై విరహానలంబు
దలఁప వినఁ జూడఁ గడునద్భుతంబు దేవ. 172

వ. అనిన విని హిమవంతుం డదరిపడి మేనకాసహితం బతిసంభ్ర
మంబునం జను దెంచునంత నిట పార్వతియును. 173

మ. జగదారాధ్యునసాధ్యసాధ్యవిమలాచారుఁ మహోదారుస
ర్వగు సర్వేశు ననీశు నీశు సుగుణావాసుం జగత్త్రాసుఁ దత్
త్రిగుణాతీతు నజాతు జాతు వృషనద్ధిష్ణుం గ్రియాజిష్ణు లో
కగురుఁ దృశ్యునవశ్యవశ్యువివిధాకల్పుఁ సుజల్పుఁ మహిన్.

క. సుజ్ఞానామలతత్త్వవి
ధిజ్ఞుఁ గళాభిజ్ఞు భారతీరమణుఁ త్రిలో
కజ్ఞు నయజ్ఞు సుధీనిధి
నజ్ఞానవిముక్తు సుచరితాభరణాంకున్. 175

మ. కరుణామిత్రు నమిత్రుమిత్రు నుతలోకజ్ఞుం గళాభిజ్ఞు సా
గరగంభీరు నుదారు దూరగతజాఘఘ్నుఁ జగన్మాన్యు భూ
సురవంశాద్యు నభేద్యుభేద్యు సుమనఃశుద్ధుఁ మనఃశుద్ధు వి
స్తరితశ్లోకు నలోకు లోకు శివసంసక్తుఁ విముక్తుఁ మహిన్.

క. లోకాలోకనకీర్తి
శ్రీకాంతాకాంతు విబుధశేఖరు దురితా
నోకహకుఠారు సకలక
ళాకల్పాకల్పు మల్లికార్జునదేవున్. 177

మాలిని. అమలపరమయోగాయత్తు సంశుద్ధచిత్తుం
గమలవిశిఖరమ్యాకారు దుస్సంగదూరుఁ
శమితవిషయుఁ దత్త్వాసక్తు సంసారముక్తుఁ
శమదమనియతాత్ముఁ శాంతువాక్ఛ్రీసుకాంతున్. 178

గద్యము. ఇది శ్రీమజ్జంగమమల్లికార్జునదేవ దివ్యశ్రీపాదపంకజ భ్రమరాయమాణ కవిరాజశిఖామణి నన్నెచోడదేవ ప్రణీతం బైనకుమారసంభవం బనుకథయందుఁ బంచమాశ్వాసము.

శ్రీరస్తు

కుమారసంభవము

షష్ఠాశ్వాసము

శ్రీవాణీవరు నఖిలక
ళావిదు నఘరహితు నిహాలలాటేక్షుఁ ద్రిత
త్త్వావిష్కృతమతినఖిలశు
భావహు నణిమాదిగుణగణాలంకారున్. 1

వ. పరమేశ్వరుం దపోమహిమ నర్చించి మెచ్చించి నిజా
ధీశ్వరుండుగాఁ బడయుదు నని తపోవనంబునకుం బోవ నిశ్చ
యించి కన్యాంతఃపురంబునకుం జనుదెంచె నంత హిమవం
తుం డరుగుదెంచివిరహానలార్తిం దీవ్రకరాహతేందురేఖయుం
బోలె వివర్ణయై యున్నహైమవతిం గని నెమ్మనంబునం దల్ల
డిల్లుచు. 2

తే. పుడికి వైచినమవ్వంపుఁబొఱయపోలె
వాడి సొమరుచు మేఁదీఁగ వందికంది
వెలఁది నీ వింతవగఁ గూరి విన్నఁబాఱి
యునికి దుఃఖాబ్ధి మమ్మడి యునికి గాదె. 3

వ. అని యనేకప్రకారంబులఁ దన్ను సంతరించుచున్నం బార్వతి

నిజాభిప్రాయం బచలాధీశ్వరున కెఱింగింపు మని చతురిక
కెఱింగించిన. 4

క. కడలేనివిరహవేదన
నిడుగడ వడుచుండుకంటె నీభర మెల్లన్
మృదు నెఱుఁ దపోవ ర్తన
నొడలేర్చెద నరిగి దారుణోగ్రాటవులన్. 5

వ. అని విన్నపంబుసేసి వీడ్కొని చన నిశ్చయించినది యని
చతురిక పలికిన విని తీవ్రానలాహతిని నవనీతపిండంబునుంబోలె
శోకానలాహతిం గరంగుచు హిమవంతుం డనేకప్రకారం
బుల ననునయించుచుఁ బ్రియనందన నెత్తి కౌఁగిటికిం
దిగిచికొని. 6

చ. వలవదు తల్లి నీకుఁ దగువాని వయోగుణరూపవంతు నీ
వలచినవానిఁ జేసెద నవశ్యము నీవు దపంబు సేయఁ బోఁ
దలఁపకుమమ్మ చిత్తపరితాపము సేయకు మమ్మ మాకుఁ గో
మలి వనదుర్గవాసము ప్రమాద మగుం దగ దాఁడువారికిన్.

వ. అదియునుం గాక. 8

క. వొర యెఱిఁగి కోరవలదే
స్మరహరునకు నీకు హస్తిమశకాంతర మా
పరమునకు నీకుఁ బర్వత
పరమాణ్వంతరము దలఁపఁ బతి యెట్టులగున్. 9

ఆ. చిఱుత వెదిరి నిన్ను నెఱుఁగవు గాన నీ
యర్థి గారణముగ ననియె దబల
వాసవాదు లతని దాసులుఁ గాఁ గాన
రేను మామ గాఁగ నేల కూడు. 10

వ. అనుచుండె మఱియు మేనక బాష్పాకులితలోచన యగుచు-

క. పూవోపూవోయని చే
రేవిన గందు నని యోసరిల్లెడు నామై
జీవంబు నిలుచునే నినుఁ
బో విడిచి మహోగ్ర దుర్గములఁ బొల్పడఁగాన్. 12

సీ. తలిరాకుకంటెను మెలపారునడుగులు
ధరమీఁద మోపుడుఁ దెరలిపోవుఁ
గ్రొవ్విరితోవకంటెఁ గోమలం బగుమోము
రేయెండ ముట్టిన నోయుఁ దద్ద
దవనంపుఁబోరకంటె నవకంపు మెయిదీఁగె
వడగాలిసోఁకుడు వాఁడు లగ్గ
నాదిగర్భేశ్వరి వంటినఁ గందెడు
నెలకన్నె ఱుంగవు నేని ముంద
తే. రున్న యునికినె వెలువడ నుత్సహింపఁ
దలఁచితేనియు నిది దుది దాఁక నెట్లు
నెయిద నేరదు గాన నీ వింపయుండి
కోర్కె నేకుఱ సర్వేశుఁ గొలువు మబల. 13

వ. అని మేనక కూఁతు ననునయంబునం బట్టుకొలుపుచుండె నంత నంతిపురంబునం గలవృద్ధకంచుకి ప్రౌఢాంగనలుఁ దమ బలిమియుం గలిమియు మెఱయుచు నగజ భంగించుచు నగ్గించుచు. 14

క. ఆలవు బాలవు గడుఁ గోమ
రాలవు గోమలివి ముద్దరాలవు దగ మం

చాలవు వేలవుగా కిది
కాలమె తపమున కపారకాంతారములన్. 15

ఆ. ఇడ్డబొట్టువోలె నింటిలో నుండక
యాఁడదాన వంత యడలి బాస
నడవిలోనఁ దపము వడఁ బోదు నను నింత
జలభితనము లెందుఁ గలచి తీవు. 16

సీ. హరిఁ దెత్తుమే నీకు నమ్ముడువడి యుండఁ
బరమేష్ఠిఁ దెత్తుమే బంటుచేసి
దేవేంద్రుఁ దెత్తుమే నీవేలగొని యుండ
సురగేంద్రుఁ దెత్తుమే యురలుగొలిపి
శశిఁ దెత్తుమే నీకు సంబవు లిడియుండ
ధననాథుఁ దెత్తుమే దాసుఁజేసి
రవిఁ దెత్తుమే నీకు రమణుండుగా నల
కూబరుఁ దెత్తుమే గోలికొలిపి

తే. మదనసంహరుఁ డొక్కఁడు మాకు నెలసి
వచ్చు కాఁడవుఁగా కెట్టివారినైన
నొరుల నొకవ్రేలిమీఁడ దిరుల్ మరులుగొలిపి
దివియమేదేవి నీయట్టిదీము గలుగ. 17

వ. అని యనేకప్రకారంబులఁ దన్ను సిబ్బద్ధివడం బలుకుచున్న వారి నందఱం గటాక్షించి చూచి కోపరసాభరితాంకుచిత భ్రూకుటిలతారక్తనయనాస్ఫురితాధర యగుచు గిరినందన పరిచ్ఛేదించి. 18

చ. చెవుడుపడంగ నల్గడలఁ జీరుచు నన్నొకవెందు చేసి మీ
రివియవి యంచు బుజ్జవము లిన్నియు నెన్నఁగ నేల నాకు నీ

భవమున నీశ్వరుండ పతి ప్రాణము దేహముఁ జిత్తవృత్తులున్
శివపదపంకజార్పణము సేసితిఁ భాసితి మీకు నింతతోన్. 19

వ. అని తెగం బలికిన మాఱువలుక నోడి గిరినందన తపోవనం
బునకుం బోవుట కందఱు సమ్మతించి. 20

తరు. బాలవు నీకు నిప్పటిఁగోలె నీతపం
బిది గైకొని పారమేదింపఁ
బోలదు వల దని బుద్ధులు చెప్పఁ
బోయిన మామాట బోపకుమమ్ము
నేలిదముగఁ జేసి యెస్సని వోయె
దేని నిక్కడ నీవ యెఱుఁగుదు నిన్ను
వాలాయముగ నాఁగవచ్చునె యింత
వలవంత తన మాఁడువారికిఁ దగునె. 21

వ. అను చుండి రంత హిమవంతుండు నారదాదేశమ్ము దలంచి.

క. హరిణాక్షి తపోబలమునఁ
బరమేశ్వరుఁ గూడఁ బడయుఁ బరమార్థంబ
త్యురుతరతపమునకు సవి
స్తరశివయోగంబ కాదె తగుఫల మెందున్. 23

వ. అని నిశ్చయించి నిజతనయ తపోవనంబునకుం జనుట కొడం
బడియె నంతఁ బార్వతి జననీజనకాదివృద్ధజనంబుల వీడుకొని
మహాహర్మ్యంబున నిజనివాసంబులకుం జనుదెంచి గమనో
ద్యోగంబు సేయుచు. 24

మ. హరిణీవచ్చెదె కానకుం దపముసేయంబోద మంచున్ మృగిం
బురుడున్ మామిడి నీవు గ్రమ్మఱెదె నన్ బోఁజోపి యంచు

న్నవా, జిరచూతంబులఁ గౌఁగిలించుకొను నాచే వాయుడుం
గాక, మద్గురువృత్తస్తనసంగతిం దొఱఁగితే ఘోషావతీ నీ
వనుఁ. 25

వ. మఱియును. 26

తే. చెలువ దనచెలిమికత్తెలఁ బిలిచి నాకుఁ
గూర్చుగుమ్మ లెవ్వరీకొమ్మలందు
వారు నేకొని రక్షింపవలయు వీని
బాఁతిగా నని యందఱఁ బట్టుపఱచి. 27

ఉ. ఈకలహంసిఁ బెంపు మది నేమఱ కీవు మయూరపోతముం
జేకొని పెంపు మీవు గవచిల్కలఁ బెంపుము నీవు పెంపుమీ
కోకిల నీవు పెంపు మలగోరఁట నీ వెద మెచ్చుఁగొల్పి యే
నాకఱకంఠుఁ దోడ్కొని రయమ్మునఁ గ్రమ్మఱి వచ్చునంతకున్.

వ. అని నియమించు చున్నతఱిం బ్రియవయస్యలైన రాజనంద
నలు తమయందఱికి వగకల్గినకన్నెఱింగి. 29

సీ. పాలయించి నీచూచునలఁతికి మెడయెడ
కొని చూచురా లేటికొదమ లివియుఁ
గడు మృదురీతి నీనడపాడుగతికి రా
నని క్రాలి నడచు రాయంచ లివియు
భావించు నీముద్దుఁబలుకుల మెయివడి
బలవడఁ గఱచు రాచిలుక లివియుఁ
బాటించి నీకేశపాశంబు మీఁదికిఁ
బొదివెంచు రానెమ్మిపదువ లివియుఁ

ఆ. దరుణి వీని నింత మరపించి నునుపారఁ
బెనిచి నీవు ననఁగి పెనఁగి పెరిఁగి

నెయ్య మెఱుఁగ నెట్లు నిర్మోహివై తెగ
విడిచెదమ్మ మమ్ము విడిచెదేని. 30

వ. అని యందఱకు వగపు పుట్టించి మనసు గుదియం బలుకు
చున్న చెలికత్తెలం గనుంగొని నగజ నగుచు వారినందఱిం
బౌరజనంబుతోన వీడుకొలిపి చతురికాద్యాప్త సఖీజనపరి
వృతయై చని తపోవనప్రవేశంబు సేసి. 31

క. గిరినందన గిరినందన
తరుగుల్మలతానదీనదప్రాకటని
ర్జరసరసీపులినలతాం
తరముని విహరించుచును ముదం బొదవ మదిన్. 32

సీ. అరుణాంఘ్రితలదీప్తి నవనీతలం బెల్లఁ
బద్మరాగస్థలభాతి నొనర
వదనేందుకాంతిదిగ్వదనకైరవము ల
కాలచంద్రాతపలీల నెఱయ
నధరారుణద్యుతి నారణ్యతరులతా
సమితి పల్లవితవిభ్రమముఁ బడయఁ
దనులత సుడియునెత్తావి గైకొని సమీ
రుఁడు గంధవహుఁడనురూఢిఁ దనర

తే. వఱలు నయనరుచులు వనమయూరములు వి
ద్యుల్లతావలోకనోత్సవంబు
బొరయఁ నరుగుదెంచెఁ దరువనస్థలి సువి
రాజితముగ శైలరాజతనయ. 33

వ. తదవసరంబున. 34

ఉ. పాయక వేరువెల్లఁకియుఁ బందులు నొండులుఁ గూర
గాయలుం, గోఁగుచు నుక్కునం బులులగోళులుఁ దోళులుఁ
గొంచుఁ బేర్చునం, గూయిఱఁ జంపి యేనుఁగులకొమ్ములు
నెమ్ములుఁ గొంచుఁ గానలో, నేయెడఁ దారయై పొలుచు
నెర్కులుమొర్కులు నేకపాదులున్. 35

వ. అనునాటవికజనంబులయపూర్వస్త్రీరూపంబులు చూచి తదవ
లోకనకుతూహలపరులై కూడం జనుదెంచి రంత. 36

సీ. పఱిచుమ్మఁదలలును బఱుడులు దబ్బర
మిడిసినగ్రుడ్లులు బడఁకిచెవులుఁ
గందుఁబండ్లుఁ బఱికిగడ్డంబులును నఱ
పొఱఁడులనంటురూపులునుఁ గుఱుచ
కోఁజేతులు నిఱికిగోళ్ళను నొక్కుఁబ్ర
క్కలు బొక్కి రొమ్ములు కఱకుఁద్రొండి
కడుపులు మురివిమ్రోకాళులుఁ బొర లెత్తి
నెఱసినయడుగులుఁ గుఱుపుగట్టి

ఆ. పరళు లెత్తియున్నపరుసంపుటొడళులు
నడవిలోనఁ గలయ మొడుచు రేఁగి
గదరువలచుకంపుగాళిమచ్ఛాయయుఁ
గలుగునెఱుకుమునిఁడి గనిరి సతులు. 37

వ. అట్టివికృతాకారంబులు గని విస్మితు లగు చుండి రంత. 38

మ. చమరీవాలములున్ మయూరవరపింఛవ్రాతముల్ గండశృం
గములున్ సూకరవేణునాగఘనముక్తాజాలముల్ ఋక్షచ
ర్మములున్ సింహనఖంబులున్ మధువులున్ మాంసంబులున్

దాల్చి రౌద్రముతో వచ్చుపులిందులం గనిరి కాంతారాంత
రాళంబులన్. 39

వ. అం దాటవికబలాధీశ్వరుం డచలాధీశనందన యగుటెఱింగి
యతిసంభ్రమమున. 40

తే. దర్పితేభారినఖరక్షతప్రకోష్ఠుఁ
డిభవిషాణాహతోరస్కుఁ డభయుఁ డుగ్ర
కోలదంతాగ్రభిన్నజంఘుండుశబర
నాథుఁ డేతెంచి శైలకన్యకకు మ్రొక్కె. 41

వ. తదనంతరంబ. 42

సీ. హరినీలమణులకు నాయువు వచ్చె నాఁ
గమనీయ మగుతనుకాంతు లెసఁగ
మెఱుఁగుఁదీగలు గండుమీలపై నెలసె నా
దృగ్భాసురద్యుతుల్ దేజరిల్లఁ
జమరీసుకేశపాశములఁ దుమ్మెదపిండు
దగిలె నాఁ గుటిలకుంతలము లమరఁ
గాంచనకుంభముల్ కరికుంభకర్కశ
మెనసె నాఁ బాలిండ్లు వొనరి తనరఁ

తే. బాపవశమున శాపంబు పడి విహీన
జనులసంగతి కష్టమైపోనరఁ గన్న
యమరసతులలో దర్శనీయాంగ లైన
యెఱుకులేమలఁ గాంచె శైలేంద్రతనయ. 43

చ. వరతరుకోటరాహిఫణివర్గము దేనులు సావి తద్వనే
చరులొగి రాఁపఁబోవుచు భుజంగఫణావలిగా నెఱింగి చె

చ్చెరఁ బెడఁబాసి పోవునెడఁ జెల్వుగఁ బూచినకాఁదపూవుల
య్యెరగమి డాయనోడుదు రహివ్రజశంక విభీతచిత్తులై. 44

ఉ. జీఱికకల్లుఁ ద్రావి మదసింధురగామిను లన్ని కేఱియల్ [చుక
వాఱుచు గౌఁడుగీతములువాడుచుఁ బొల్పుగఁ గ్రాలియాడు
గోఱడ మాడుచుం బతులకుఁ వశవర్తులు గాక మేరకుఁ
మీఱుచు వన్నెకాంతలు రమింతురు తద్విపినాంతరంబునన్.

వ. మఱియు నొక్కయెడ. 46

చ. పటికపుఁగోలముల్ వెదురుఁబ్రాలొగిఁబోయుచుగౌరకొమ్మురోఁ
కటఁగొనిదంచుచుఁ శబరకామినివెక్కులు రాగముల్ మదో
త్కటముగఁ బాడెఁజుట్టినమృగంబులుపోమమనుష్యరూపధూ
ర్జటిమునిముఖ్యలోకగురు జంగమలింగముమల్లికార్జునున్. 47

క. వేణుజమౌక్తికములు దోడి
గాణల కింపెసఁగ నెఱుకుఁగన్నెలు ప్రీతిఁ
వాణీధరుఁ బాడిరి గీ
ర్వాణాధిపభోగిభువనవంద్యు ననింద్యున్. 48

వ. ఇట్లతివిచిత్రంబు లగుశబరాలయంబులు గడచి చనిచని. 49

చ. ఎలమిన పూరిమేసి సెలయేఱుల నీరులు ద్రాగి మేలివెం
చల నెలమావిజొంపములఁ జల్లనినీడల నిల్చి పొల్చి మం
దలుగొలి నందిపోతులనుఁ దారునుఁ బేయలు సమ్మదంబునఁ
గలసి రమించు ధేనువులఁ గాంచిరి తద్విపినాంతరంబునన్. 50

వ. తదనంతరంబ పత్రఫలపుష్పమూలనీవారాకారవల్కలేక్ష్మకు
శాహరణార్థంబు విహరించు చున్నమునికుమారులం జూచు
చు వచ్చి వచ్చి ముందటం బుష్పవాటి కాంబుపరిషేచనై

కలాలసలై విహరించు చున్న ఋషికుమారీసమూహంబుం
గని వారిసహజసౌందర్యరూపాతిశయంబునకు మెచ్చి శిరః
కంపంబు సేయుచు. 51

సీ. అనులేపనములు మండనములు లేకయు
భాసురాంగము లింత చేసి యగునె
లలితాంబరములు మేఖలలు లేకయు హారి
జఘనంబు లింతమాసరము లగునె
వరహారములుఁ బత్త్రవల్లికల్ లేకయు
వలిసన్నుఁగవ లింతచెలువ మగునె
భూరిలతానటనంబు పొలపంబు లేకయు
విచలేక్షణము లింతరుచిరమగునె

తే. కమ్మనూనియ మెఱుఁగెక్కఁ గలయదువ్వి
కురులుదీర్పక యునుఁగచభరములింత
పొలుచునే యని చూచె నాభూసురాధి
రాజకన్యలఁ బర్వతరాజకన్య. 52

వ. తదనంతరంబ. 53

మ. వృతయూపాటవియాగపావకశిఖావిర్భూతధూమోద్ధరూ
షితసంప్రాప్తమహీరుహప్రకర ముత్క్షిప్తప్రవర్గాగ్నిరం
జిత మభ్యర్చితదేవతానికర మాశ్లిష్టాగమాచార మూ
ర్జితపుణ్యంబుమునీశ్వరాశ్రమముఁగాంచెఁ గౌరిసంప్రీతితోన్.

వ. కని తదీయతత్త్వంబులకు మెచ్చి వర్తించుచు. 55

సీ. భారతినడపాడుపదగతు లన మెల్పు
దలకొని క్రాలుపదక్రమములు

వాణిచేపడిమ్రోయు వీణారవంబునా
　　గమనీయ మగుసామగానములును
భాషాకటాక్షవిభ్రమముశా మెఱుఁగారు
　　సదమలశబ్దార్థశాస్త్రములును
వాగ్దేవిమంజులవాక్యంబు లనఁగ నిం
　　పొదవిన సాహిత్యపదవిపాలుపు
ఆ. రాజితంబుగా సరస్వతీపీఠక
సదన మనఁగ దనరు సకలకళలు
సంతతంబు మూర్తి మంతంబులై విహ
రించుచుండు దివ్యఋషులపల్లి. 56

క. ఎలుకలుఁ బిల్లులు లేళ్ళుం
బులులు మదేభములు సింహములుఁ గప్పలుఁ బా
ములు గువ్వలుఁ డేగలుఁ బిక
ములుఁ గాకులుఁ గూడియాడు మునిపల్లి వడిన్. 57

వ. ఇట్టి మునిపల్లి సొత్తెంచునవసరంబున. 58

క. దూషితకుతర్కవాదులు
భూషితషట్తర్కు లఖిలబుధవినుతులు వి
ద్వేషితదోషులు సతతా
న్వేషితసన్మార్గు లఖిలవిద్యానిపుణుల్. 59

క. శిష్టాచారులు బోధా
శ్లిష్టాత్మకు లనఘు లఖిలసేవ్యులు సకలా
భీష్టవిరక్తులు మానులు
ప్రస్పష్టన్యాయకరులు సద్విచారులు ధీరుల్. 60

క. నిష్ఠాపరు లురువేదా
నుష్ఠానసమాచరులు మనోహరులు మహా
శ్రేష్ఠాత్మకు లమలులు పర
మేష్ఠి సములు సర్వసత్త్వమిత్రులు పాత్రుల్. 61

క. దుష్కర్మచరణకుజనబ
హిష్కారపరుల్ సదామహేశ్వరతత్త్వా
విష్కృతబుద్ధులు సిద్ధులు
నిష్కళచారిత్రపరు లనింద్యులు వంద్యుల్. 62

క. కృష్ణాజినోత్తరీయులు
గృష్ణాచారాపహరులు కృతకృత్యులు సం
కృష్ణోదితార్చకులు గత
తృష్ణాంతఃకరణపరులు దివ్యులు భవ్యుల్. 63

వ. అనం బరఁగుదివ్యర్షిగణంబులందు. 64

సీ. వడిమోక్షమార్గంబు విడువక నడతు న
న్నతఁ డేల లోకులగతిఁ జరించు
ననిశంబుఁ బరమాత్మ నాత్మఁ గూరెడునాతఁ
డొరులసంతతి నేల బొరసియుండు
ననుపమము క్త్యంగనాధీశుఁడుగఁ గోరు
నతఁ డేల కుజనులసతుల కొఱగుఁ
బరమయోగామృతవరరసనేవనఁ
దవిలినవాఁ డేలసవుల కెఱగుఁ

ఆ. నోటువడు శరీర మొల్ల నఁట వాఁడు దే
హేంద్రియంబులిచ్చ లేల చలుపుఁ

గర్మవిహితయోగనిర్మలచరితుండు
పురుషుఁ డేల క్రియలఁ బొందు నెందు. 65

చ. అనయము రక్తపూరములు నస్థులు మేదము మూత్రవిష్ఠలుం
దనరుజరారుజాలియునుఁ దామసవృత్తి భయాతురాదులుం
బెనఁగినదుఃఖపుంజ మగుప్రేతము నొచ్చి మునింగి మర్త్యుఁ డీ
తనువునఁ బొంద రోయఁ డటె తా నరకస్థితి కేమిరోసెడిన్.

క. విని చెవుల ముట్టి త్రోలం
గని కన్నుల నమలి నాలుకను మూర్కొని ము
క్కునఁ బురుషుఁ డెఱుఁగు మన మా
రను శబ్దస్పర్శరూపరసగంధంబుల్. 67

క. చక్షుమద నేంద్రియములు ము
ముక్షులుమది గెలుతు రెఱిఁగి మును శ్రోత్రత్వ
క్చక్షుర్జిహ్వాఘ్రాణస
పక్షగవాక్పాణిపాదపాయూపస్థల్. 68

గీ. అనుభవించి తనిసి యట మఱి విషయముల్
విడుతు నని తలంచు వెడఁగుఁదలఁపు
లఖిలశిఖిశిఖాళియం దింధనాజ్యముల్
గమియ వైచి యార్పఁ గడఁగునట్లు. 69

చ. తలఁకఱ నిల్పి శాంత మెనఁదాల్చి మమత్వమువాల్చి ధైర్యమి
ట్టలముగఁ బెంచి మోహము లడంచి యఘావళిద్రుంచి కోర్కియ
గ్గలముగమాల్చి యీషణలఁగ్రాఁచి సదాశివుఁగొల్చియాత్మలో
పల ననురక్తి నిశ్చలత భక్తిఁ దలఁచిన ముక్తి చేకుఱున్. 70

తరువద. హృదయాంబుజములోన నెప్పుడుఁ బాయ
కేర్పడి వెలుఁగుమాహేశ్వరరూప

మది పరంజ్యోతి సదాభ్యాసవృత్తి
యందు చిత్తంబు లయంబు గావించు
నది భావభావ్యంబు లడఁగిన మఱి ని
రాకారుఁ డగు పరమాత్ముఁడు దాన
పదిల మైనిలుచు నిర్బంధమై నిష్ప్ర
పంచమై నిర్వాణపదవి దా నదియు. 71

సీ. భావించి మెచ్చింపఁగా వచ్చు నందమే
వగవ భావంబు భావ్యంబు దాన
ప్రణుతించి మెచ్చింపఁబడయుద మందమే
తనర శబ్దంబు నర్థంబు దాన
పూజించి మెచ్చింపఁ బోలుఁ బొమ్మందమే
తగినకర్మంబుఁ గర్తయునుఁ దాన
కాన మనస్సువాక్కాయకర్మంబులు
శివునియందు నిలిపి చిత్తవృత్తిఁ

ఆ. దన్ను శివునికంటె నన్యంబు గాకుండ
నెఱిఁగి తలరకుండు డిదియె ముక్తిఁ
గాన మోక్ష మెందు గర్మమార్గంబునఁ
బడయఁగడఁగు టెల్ల భ్రాంతి గాదె. 72

క. తాన సమస్తములోఁ దన
లోనన సకలంబు గనుట లోనును వెలియుం
దానయయి తనకు వేఱనఁ
గా నేమియు లేక తాన కలిగి వెలుంగున్. 73

క. కలిగియుఁ జెప్పనుఁ జూపను
దలఁపను రా దెల్లచోటఁ దానై యెందున్

గలయఁడు సర్వగుఁడై ని
శ్చలుఁ డగు నేకాంతుఁ డయ్యు సర్వాత్ముఁ డగున్.] 74

క. తలఁప నని తలఁచి యుంచుకఁ
దలఁచుఁడుఁ దలఁపంగ లేక తానును లేక
ప్పలుకులును లేక యెప్పుడుఁ
గలిమియు పొడ వైనవాఁడు గదిరి వెలుంగున్. 75

క. తలఁపఁబడుదానితోడన
తలఁపులు మును సెఱచి మఱచి తాఁ బరమాత్మం
దలఁచుట మఱవక నిజ మని
నిలిచినపురుషుండు దాన నిర్వాణి యగున్. 76

చ. దొరకొనునింద్రజాలమునఁ దోఁచినరూపము లింద్రజాలమం
చరయఁగ లేక చూపఱకు నన్నియు నిక్కమువోలె నైనయ
ట్లిరవుగఁ బారమార్థికుల కెప్పుడు ద్రవ్యము లెల్ల మిథ్యలై
నిరతముచూడ లోకులకు నిక్కములై చనుభ్రాంతి పెంపునన్.

వ. అని యనేకప్రకారంబుల వేదశాస్త్రపురాణాగమసారవృత్తా
ధ్యాత్మశాస్త్రవిధిహేయోపాదేయపదార్థంబులు నిజశిష్య
గణంబులకు విస్పష్టంబుగా వ్యాఖ్యానంబు సేయు చున్న
మునిముఖ్యుల దర్శింపుచుం జనిచని ముందట. 78

ఉ. వాసనగా శివాగమము వర్ణన కెక్కఁ ద్రయీసదర్థముల్
దేసిగ నాత్మశిష్యులకుఁ దెల్పుచు సద్విధి నున్ననిష్కళా
భ్యాసము నందు లీన మగుభావము నిల్పి వెలుంగు చున్నస
ద్భాసురముఖ్యు విప్రమునిపుంగవు జంగమమల్లికార్జునున్.

మత్త. వృక్షమూలనివాసు నాతత వేద వేది ననూనరు
ద్రాక్షధారి నఘారి నత్యమరాంగు నున్నతమోక్షసా

పేక్షితుఁ నిరపేక్షితుఁ బుధవృద్ధవంద్యు ననింద్యు ను
గ్రాక్షపాద సహోరుహోర్చకు నాత్మవిత్తము సత్తమున్. 80

వ. కని భూరిప్రీతిం బ్రణమిల్లి గురుస్థానంబుగా స్వీకరించి పార్వతి పరమభక్తియుక్తి నారాధించి తత్ప్రసాదంబున పడయునిజాభిమతం బెఱింగించి శైవాగమవిధి దీక్షగొని పరమేశ్వరుండు రయంబునం బ్రసన్నుం డగునట్టి మంత్రధ్యానవ్రతాచారంబు లుపదేశంబు గొని తన్నియోగంబున. 81

సీ. పవడంపులతమీఁదఁ బ్రాలేయపటలంబు
పర్వె నా మెయినిండ భస్మ మలఁది
లాలితం బగుకల్పలతపల్లవించె నాఁ
గమనీయధాతువస్త్రములు గట్టి
మాధవీలత కలిమాలికల్ ముసరె నా
రమణ రుద్రాక్షహారములు వెట్టి
వరహేమలతికపైఁ బురి నమ్మియూఁగె నా
సన్నుతం బగునెఱిజడలు పూని

తే. హరుఁడు మాహేశ్వరీరూప మైనచెలువ
మభినయించెనో యని మును లర్థిఁ జూడ
గురుతపశ్శక్తిమూర్తి నేకొనినకరణి
దగిలి యుమ దపోవేషంబు దాల్చి పొల్చె. 82

వ. తదనంతరంబ. 83

గీ. మేనికుంకుమరాగంబు మెలతతొప్ప
మోవితాంబూలరాగంబు మొగిన వాసి
చాపశర మయ్యెఁ జూడ నాశైలతనయ
వీతరాగంబు ప్రకటించువిధమువోలె. 84

గీ. కురులతోఁ గూడ విలసిల్లు గిరిజమొగము
జడలు దాల్చినఁ గడుబెడం గడరి పొల్చె
భృంగములు మూఁగి చెలువొందబిసరుహంబు
పాఁతుదాల్చియుఁ గరమొప్పుభంగివోలె. 85

వ. ఇట్లు పార్వతి తపోలక్ష్మీముఖవిశేషంబునుం బోని తపోవిశే
షంబు దాల్చి మహోత్సాహంబున నిజగురువరానుజ్ఞాతయై
యాక్షణంబ. 86

క. ఆనగపతిసుత మదిఁ బర
మానందముతో మహేశు నారాధింపం
గా వెర వరయుచుఁ జని గం
గానదితీరమునఁ గాంచె గౌరీవనమున్. 87

వ. కని దానిపత్రపుష్పఫలసమృద్ధికి మెచ్చుచు. 88

సీ. స్థలపద్మమృదురత్నదలపాదతలకాంతి
గమనీయమత్తేభగమనలీల
సన్నుతరంభోరుసంపద నిర్ఝర
పులిననితంబవిస్ఫురణపేర్మి
మానితమృగరాజమధ్యదేశస్థితి
వరపయోధరభాతివహనశక్తి
జకితకురంగశాబకలోచనద్యుతిఁ
జమరీసుకేశపాశప్రభాతిఁ

ఆ. జేరి యందకాదు చారుతరావయ
వంబులందుఁ దన్ను వరుసఁ బోలి
యునికిఁ దద్ద మరిగియు న్నట్లయుండె నా
గౌరివనమునందు గౌరిదేవి. 89

వ. అట్లు గౌరి నగంబునందుఁ బరమేశ్వరుం గోరి ఘోరతపంబు సేయందొడంగి విదితస్నానార్చనాహోమాది నిత్యకర్మంబుల శాకాహార ఫలాహార పర్ణాహార జలాహార మారుతాహార నిరాహారాదిమహాతపోవ్రతంబుల నంద వాసాభ్రకవాసైక పాదాంగుష్ఠోర్ధ్వ బాహూర్ధ్వముఖాధోముఖాగ్నిముఖ బంచాగ్నిమధ్యాద్యనేకోగ్రతపంబులం బ్రాణాయామ ప్రత్యాహారధ్యానధారణజపసమాధులను షడంగయోగంబుల మనోవాక్కాయకర్మంబుల నతినిష్ఠానుష్ఠానంబులం బరమేశ్వరారాధనతాత్పర్యయై నిరంతరానంతతపోవృత్తిం బ్రవర్తించుచుండె నంత. 90

చ. అలకలపొల్పు తేఁటిగములందు మదాలసయానలీల హం
సలకడ వక్త్రభాతి జలజంబులపైఁ దనుకోమలంబుఁ దీఁ
గలదెస దృగ్విలాసము మృగంబులచే నగజాత యిల్లడల్
గలయఁగఁ బెట్టె నాఁ దనువికాసము లేఁదెఁ దపఃప్రసంగతిన్.

గీ. ఉగ్రతపమునఁ దోడ్తోన విగ్రహంబు
చాల శోషించెఁ బ్రాలేయశైలతనయ
యర్ధనారిగాఁ దనదేహ మభవుమేన
నల్పమల్పము నంటించునట్లవోలె. 92

వ. అంత. 93

వర్షకాలవర్ణనము

మ. గతసంతాపము శీతలీకృతమహీకాంతాంగ మత్యుద్గత
స్మితకుందోత్కరకేతకీకుటజరాజిభ్రాజితామోద మూ
ర్జితవల్లీప్రకరంబు వర్ధితశిఖిశ్రేణిప్రమోదంబు ర
మ్యతరం బై కుతలం బనంబరఁగ వర్షారంభ మత్యున్నతిన్.

ఆ. దిశలఁబొలయు మెఱుఁగుదృష్టులు ఘుర్ఘుర
గర్జనంబు లులియ గజపగతుల
ఘనపయోధరములు దనరంగ జవ్వని
వోలె వచ్చె వానకాల మర్థి. 95

మ. పరమస్నేహము హృత్సరోరుహమునం బాత్రంబుగా నించి
సుస్థిరతం బుణ్యదశం దపోగ్ని మది నుద్దీపించి బ్రహ్మాండక
ర్పరఖండంబున మంత్రకజ్జల మొగిఁ బాలాక్షుఁ గూర్పింప న
గ్గిరిరాజాత్మజ వట్టె నా నమరి నింగిం బర్వె నీలాభ్రముల్. 96

గీ. ధర నిదాఘవాతాహతి నెరియకుండ
విధి దమాలమంటపము గావించె ననఁగ
నొప్పె నీలాభ్రపటల మచ్చుప్పరమున
కాళు లన నెల్ల దెస వానకాళు లమరె. 97

క. పుడమిఁ దనయాజ్ఞ సేకొని
నడపిన దంపతులమీఁద నలి మరుఁ డింపే
ర్పడఁ బుష్పవృష్టిఁ గురిసిన
వడువునఁ దొలువాన గురిసె వడగండులతోన్. 98

చ. ఉదుటఁ దెమల్చి మ్రింగుసరసోదకబిందులమౌక్తికంబు లం
గదఁ గబళించుఁ బిల్లు వడగండులకుం దను వోసరించుఁ దో
యదము లదర్చిదూరు నచిరాంశులతాగ్రము లెక్కమెల్పు
నం, జదలకునుప్పరంబెగయుఁజాతకపోతకముల్ సెలర్చుచున్.

క. చలిగాడ్పులముసరుల మెయి
వలిగొని ధాత్రీపురంధ్రి వలిఁ బచ్చనికం
బళిఁ గవిచికొన్న విధమునఁ
బొలుపుగఁ జప్పరువు గవిసె భూతలమెల్లన్. 100

క. కారనువీరుఁడు మెఱుఁగను
దోరసిఁ బాంథు లనురిపులఁ దునిమినఁ దద్దే
హారుణబిందులు దొరిగెనొ
ధారుణి నన నింద్రగోపతతి విలసిల్లెన్. 101

ఆ. సురపగోపచాపశోభితంబై యుండు
నవపయోదవేళ దివియు భువియు
దెసలు దీటుకొనఁగఁ దృణఘననివహంబు
ఛన్న మయ్యె మఱియు మన్ను మిన్ను. 102

శా. ఆక్రొక్కా రనురాజుమ్రోల నిజరావానంతగేయాభ్రనా
దైకాతోద్యముఁ గూర్చి మ్రోయ సురగోపాంభోదరాగత్వి
షా, నీకోద్యద్ధరిదశ్మకస్థలలసన్నృత్యోరురంగస్థలిఁ
గేకీపాత్రము లాడె భావముగ నుత్క్షిప్తాగ్రపింఛంబులై. 103

గీ. డిండమై పూచి పర్వినకుందలతల
తోన కడమలుఁ బూచెఁ దొల్వానకాల
మెసఁగె విరహులు విరహాగ్ని నెరిసి నీఱు
పొరపు గొని యున్న నిప్పులప్రోవు లనఁగ. 104

క. సురనదిఝషములు డిగ్గఁగ
శరనిధి కాశరధిలోనిఝషకము లెక్కన్
సురనది కిల్లడపడకయ
కురిసె మహావృష్టి గుండ్లుగూర్చిన భంగిన్. 105

చ. దరములు ముంపుచుం దరులతాతతి వేళ్లతోన కూలఁగా
నురువడిఁ ద్రోచుచుం మడువు లోలిఁ గలంచుచు నంబుజాలి
సంహరణము సేయుచు న్మదజలౌఘము గ్రమ్మ మదాంధగం

ధసిం,ధురమునుబోలెఁ బెల్లున నదుల్ సనుదెంచె భయంకరా
కృతిన్. 106

వ. అట్టివర్షాసమయంబునం దంభోవాసినియై గౌరి ఘోర
తపంబు సేయునవసరంబున. 107

క. అమరె నెఱిజడలపై ను
త్తమరుచి నవజలకణములు దగిలి బెడంగై
యుమతపమున కెద మెచ్చి త
దమరులు ముత్యముల సేస లలికినభంగిన్. 108

వ. మఱియును. 109

చ. అడరునవాంబుధారలు జటాటవిలోఁ బడి విభ్రమించి వె
ల్వడి చనుదెంచి ఫాలుగొని పక్ష్ముల న్వ్రాడ నిల్చి మోవిపైఁ
బడి కుచఘట్టనం జెదరి పాఱి రయంబున ముత్తరంగలన్
మడుఁగులు వాఱెనాభికెడమానక చొచ్చె ననుక్రమంబునన్.

వ. తదనంతరంబ. 111

శరత్కాలవర్ణనము

మ. దళితాంభోరుహసప్తపత్రసుమహత్కాశాసనౌఘంబు ని
ర్దళితాంబుప్రదకేతకీకుటజకుందవ్రాత ముద్భాసితేం
దులసన్మత్తమరాళకంబు దతవిద్యుత్కేకి సల్లాస్య మ
గ్గలమై పర్వె జగంబులం దురుశరత్కాలంబు రమ్యాకృతిన్.

క. జలవాసులైన హరిల
క్షులు వర్షనిశావసానమున మేల్కని క
న్నులు విచ్చి చూచినట్టులు
జలజోత్పలరుచులు వెలసె శారదవేళన్. 113

క. తేటెం గొలఁకులు వే తడి
యాఱె మహీతలము విరిసె నబ్జము లెలమిన్
బాఱె మరాళము లోలిం
దీఱెన్ బులినములు వెలిఁగె దిక్కులు గలయన్. 114

సీ. కాంతలహార ప్రకాశంబుతోడన
కాశ ప్రకాశవికాస మెసఁగె
మఁడఁతులతిన్నని నడపులతోడన
నయమున రాయంచనడపు లడరెఁ
బొలఁతులకనుఁగవ పొలపంబుతోడన
నలిఁ జకోరంబులపొలప మెలసె
వెలఁదులముఖకాంతి వెలుఁగుటతోడన
విమలమై శశికాంతి వెలుఁగు డమరెఁ

ఆ. దెఱవ లెదలకలఁక దేఱుటతోడన
యేఱులందుఁ గలఁక దేఱెఁ దొడఁగె
మదనవతులమదసముదయంబుతోడన
పంబి శారదోదయంబు దనరె. 115

ఉ. చారునిశీథినీవిమలసాంద్రసుధాకరభాతి రోదసీ
పూరితమై దినంబుల నభోమణిదీప్తి దఱంక కిమ్ముగాఁ
బేరి ఘనీభవించె ననఁ బెల్లెసఁగెన్ సితమేఘహంసపం
కేరుహకాశసంహతులు గ్రిక్కిఱిసెన్ శరదాగమంబునన్.

శా. శ్వేతద్వీపము చంద్రబింబము మహాక్షీరాబ్ధిఁ దత్ జ్యోత్స్న దద్భాతిం గృష్ణుఁడు దన్మృగాంకము లసత్పద్మాలయాకీదృశ్యతుల్, ప్రీతిం జారుచకోరదంపతులు నాఁ బృథ్వీధరుం బోలి వి,ఖ్యాతింబొల్పగుశారదాభినుతరాకారాత్రులత్యున్నతిన్.

క. నారీసంగమసుఖములఁ
జేరని గాంభీర్యవృత్తిఁ జెలఁగొనక సరి
త్తీరజలంబుల మధ్యమ
వారి న్నగునట్లు గాశవనరుచి వెలిఁగెన్. 118

క. శరదాగమమున శోభా
కరముగఁ గైవ్రాలఁబండి కలమవనంబుల్
గరుసున నెలమిగ తామర
విరిపువ్వులతావి కెఱఁగువిధమునఁ బొలిచెన్. 119

ఉత్సా. అరుణశాలి కణిశములు శుకాలి గఱచుకొనుచు నం
బరతలమునఁ బోలి నెగసి పాఱు దిగ్వధూచయం
బరయఁ జెలువ మెసఁగు శారదాగమమున నుత్సవో
త్కరవిభాతిఁ దోరణములు గట్టినట్టు లందమై. 120

వ. ఇట్లఖిలమనోరంజకంబై యతిరమణీయం బైనశరత్సమయం
బునం బార్వతి తత్కాలోచితంబు లనుష్ఠించుచుండు నంత

హేమంతవర్ణనము

ఉ. శాంతధనాధిపప్రకరచండతరత్వము మందితాబ్జవి
క్రాంతము పీతసప్తదలగర్వము ధూతమరాళికాళి వి
భ్రాంతము నిర్గతేందుకరభాసము దేశములందుఁ బర్వె హే
మంతము సంతతోపచితమారవికార మనం గ్రమంబునన్. 122

క. శరదాగమంబు దనసుత
కురుపరితాపంబు సేయు చుండుట హిమభూ
ధరపతి గని వానిపయిం
బరిగొనియెనొ నాఁగఁ దుహినపటలము పర్వెన్. 123

శిశిరవర్ణనము

శా. శీతాత్యంతనిపీడనం బడి జగజ్జీవాదు లత్యార్తులై
పాతాళంబులు సొచ్చున ట్లిరవు లొప్పన్ భూగృహావాసులై
భీతిన్ వెల్వడకుండ వహ్ని మెయిఁ గంపింపం బ్రచండార్చికిం
జేతుల్ గ్రొవ్వెరవొప్పుచుండ శిశిరోచ్ఛేదంబు వర్వెన్ మహిన్. 125

వ. తదనంతరంబ.

తే. తనరి హేమంత మగుడుఁ బద్మంబు లడఁగి
పోయెఁ బోయినఁ గొల నొక్కపువ్వు తనకు
విత్తుగా దాఁచికొనియున్నవిధముపోలె
శైలసుతముఖ ముదకవాసమున నొప్పె. 126

వ. మఱియును. 127

చ. వనజము లెల్ల మంచుగొని వాడినచో నొకపువ్వు నిల్చినన్
గని యలు లన్నియు న్నెలవు గైకొని దీనికిముచ్చువచ్చునో
యనువగ మీఁదఁబిండుకొని యడ్డము నిల్చెనొ నాఁగనంబుజా
ననముపయిం జటావలి పెనంగి నగాత్మజ కొప్పు నత్తఱిన్.

వ. ఇట్లతిదుస్సహనీయశీతోపేతంబులగు హేమశిశిరంబులందు
నిరంతరోదకవాసనిరాహారాదిఘోరతపోవృత్తిం బ్రవర్తించు
చుండునంత. 129

వసంతవర్ణనము

చ. జలజల డుల్లుపణ్ణములచప్పుడు లక్కడఁ జూడఁజూడఁ బై
నెల మెదువల్దమోసులును నేర్పడు కెందలిరాకుజొంపముం
బొలు పగు మొగ్గలున్ విరియుపూవులుఁ బూఁపలుమ్రానిమ్రాని
కగ్గలముగఁ దాల్చెఁ బేర్చెవినఁగా నదియొట్టె వసంతవేగమో.

వ. అన నిఖిలభువనమనోరంజకం బగుచు. 131

చ. పొలుపుగ నేచి చెల్వడరఁ బూచి బెడంగుగఁ గాచి పండఁ బ్రాఁ
కులు మరుఁ డేయఁ గోయిలలు గూయ మదాలులు మ్రోయ రా
గులకు, వలరసమందఁ బ్రోషితులు వందఁ గవల్ ముద మంద
వచ్చె న్నత్యలఘువసంత మూర్వర ననంత విభూతి నిరంత
రంబుగాన్. 132

వ. అంతం బార్వతి వసంతానంతలతాంతసంతతి నంతకాంతకా
క్రాంతపూజాత్యంతహోమాదిక్రియలం బ్రవర్తించుచుండు
నంత. 133

గ్రీష్మవర్ణనము

చ. స్ఫురదురుదావపావకము శోషితసింధుచయోదకంబు సం
హారితపతంగసంఘ మసమర్థితమార్గిగణంబు దగ్ధభూ
మిరుహకులంబు వర్ధితసమీరవిదాహ మశేషదగ్ధభూ
ధరనికరంబు నాఁ బటునిదాఘము వర్వె భయంకరాకృతిన్.

క. తలఁచిన డెందము గందును
బలికిన నోరెల్లఁ బొక్కుఁ బ్రభ సూచిన రె
ప్పలు గమరు ననఁగఁ బటుతర
విలయానలభాతి నెండ వేసవిఁ గాఁచెన్. 135

మ. స్ఫురదారణ్యమహీధరాపరసముద్భూతోగ్రజీవానలో
త్కరవిస్ఫారశిఖాలిఁ గూడి రవికాంతవ్రాతసంజాతదు
స్తరతీవ్రాగ్నిఁ బెనంగి వీచె వడ యాసంక్రుద్ధకాలాగ్ని రు[గన్.
ద్రరయోచ్ఛ్వాససమేతమో యనుచు లోకుల్ భీతి గంపింపఁ

చ. అవియనిగండశైల మన నంఘ్రిలతోడన యెండకున్న భూ
భవ మన నింకి బిండగిలఁ బాఱనియే అన మస్తకం బొగిం

బవులనిమార్గి సంఘ మనఁ బట్టుచు లోకములోన నిట్టివే
సవి గలదయ్యె నా నఖిలసాధ్వస మయ్యె నిదాఘ ముగ్రమై.

తే. ఉరునిదాఘవాతాహతిఁ గరులతలలు
వ్రస్సి లోపలిముత్యముల్ వరుసవిరిసి
మంగలములోని ప్రేలలభంగిఁ దూలి
ప్రేలిపడఁగాచెఁ గట్టెండ విడువరించి. 138

క. హరి శరధి గ్రుంకె నభవుఁడు
సురనది దలఁదాల్చె నబ్జజుఁడు గ్రమ్మఱ నం
బురుహంబు సొచ్చె నతిదు
స్తరదుస్సహతీవ్రతరనిదాఘభయమునన్. 139

వ. ఇట్లతిదారుణం బైనఘర్మదివసంబునం బార్వతి పంచాగ్ని
మధ్యాగ్ని ముఖాధోముఖోర్ధ్వముఖాది ఘోరతపంబులు
సేయుచు. 140

ఉ. ఆతపభీతి నీడలు రయంబునమ్రాఁకులక్రిందు దూఱెనో
యాతరులుం దృషాభిహతులై తమనీడలు దార త్రాగెనో
భాతి ననంగ నీడ లురుపాదపమూలములం దడంగె గ్రీ
ష్మాతతమధ్యవాసరములందుఁ జలింపకయుండు నెండలన్.

మ. పరితాపోగ్రనిదాఘవేళ శిలపైఁ బంచాగ్నిమధ్యంబునన్
బరమధ్యానసమేతయై నిలిచి విభ్రాజిల్లె నుద్యత్తప
శ్చరణాలంకృత శైలనందన గనత్సంధ్యారుణాంభోధరో
త్కరమధ్యస్థిరకాంతకాంతియుతశీతద్యోతి లేఖాకృతిన్. 142

క. ఛటఛటఁ బేలుచు నలుగడఁ
బటుతరశిఖిశిఖలు నెగయఁ బదిలముగా నుం

గుటము ధరనూది సుస్థితిఁ
గుటిలాలక వదన మెత్తికొని రవిఁ జూచున్. 143

క. ఖరకరకరహతి ముఖసర
సిరుహాము కడు వంది కాంతిసెడ నయనేందీ
వరము లలరె గిరిజతప
స్థిరశక్తినిఁ బగలు రేయి చేసెనొ యనఁగాన్. 144

వ. అట్టితపంబునందునుం బరమేశ్వరుండు ప్రసన్నుండు గామికి నగజ తపఃక్లేశంబు పరమేశున పొంద నేరమికి నుద్వేగించుచు.

చ. ఇనుము రసంబులో నుడుగ కెప్పుడు నూనినఁగాని కాదె కాం
చన మమరాద్రి వాయసము సంతతముక్ వసియించికాని యే
కనకముచాయ గాదు చిరకాలసుసేవనఁగాని కాదె స
న్మనమున నిక్ దలంచు డొకమాత్రయ చాలదె ముక్తికేశ్వరా!

చ. కరము విచారి తద్దయు వికారి మనం బది సారివోలెనే
దిరిగెడుఁగాని నిల్వ రుట దీనిచలత్వము మాని నీ పదాం
బురుహాములందు సంస్మరణఁ బొందదయక్ సురబృందవంద్యసు
స్థిరముగ నిల్పు తత్త్వవిధిఁ దెల్పు సమస్థితి సల్పు శంకరా!

వ. అనుచుం బరమేశ్వరధ్యానలీయమానమానసయై దేహంబు నిరంతరతపఃక్లేశంబునం జర్మాస్థిమయం బై కాష్ఠావస్థ నెయిది యుం దపోనిష్ఠ విడువ కనుష్ఠించుచు. 148

క. అరగొనక శైలకన్యక
హరు మనమునఁ గోరి చేయునత్తపమున క
చ్చెరువంది భువనముల నిది
యరు దని ముత్తెంపునేస లలికిరి విబుధుల్. 149

వ. తదవసరంబున. 150

మ. చిరసద్బ్రహ్మతపోధనావలితపస్తేజంబులుం జేర్మితోఁ
దిరమై పొల్పగు దేవతాపసతపస్తేజంబులుం గౌరిసు
స్థిరభావోగ్రతపోగ్రతేజమున నిస్తేజంబులై యుండె వ
త్యురుచండాంశుకరప్రభాప్రతిహతద్యోతిఃప్రభాభాసమై.

వ. మఱియును. 152

క. ధర గంపించె నిశాకర
ఖరకరగతు లెడలెఁ దారకంబులు డుల్లెన్
గిరు లురిలె శరధు లింకెం
బరమేష్ఠి చలించె నమరపతి మది నులికెన్. 153

క. ఉరగపతి విషము గ్రక్కెను
హరి చిత్తమునందు వందె నగతనయ తపో
భరమున ధారుణి దాల్పఁగ
భరమై కమఠంబు డిందువడి కడు నడఁగెన్. 154

క. వనరాసు లేడు నుప్పరి
పెనమున నీరులునుబోలెఁ బెల్లున నుడిగెన్
గనకాద్రి క్రోవిలోపలి
కనకంబునుబోలె నీరుగాఁ గరఁగె వడిన్. 155

క. తారకము లెల్ల రుచిరాం
గారంబులకరణి వెలిఁగెఁ గమలారితమో
హారులు గ్రాఁగిన రజతమ
హారజతాదర్శనంబు లనఁ దనరి రెడన్. 156

క. పోండిగ నగజతపశ్శిఖి
మూండుజగంబులను దీవ్రముగఁ బర్విన బ్ర

హ్యాండము గాఁచినకాంచన
భాండముక్రియఁ దాల్చెఁ దత్ప్రభాభాసితమై. 157

క. గిరిసుతతపఃప్రభాతికిఁ
దరతరమ చలించి రజతధరణీధర మ
చ్చెరువుగఁ జిట్టనఁ దిరిగెం
బురహారుతోఁ గూడ వెండిబొమ్మరము క్రియన్. 158

వ. అంత నట చని కృతాంతాంతకుండు కంతులతాంతాస్త్రహ
తాంతరంగుండై కాంతావియోగంబునం దురపిల్లుచు. 159

సీ. హిమవంతుఁ డింతి నా కీఁ దెచ్చు డెఱిఁగియు
నామాట లే నేల యాడనైతి
నతఁ డొండు నా నోడి యతివ నాకడ నుంచి
యేఁగినక న్నేల యెఱుఁగనైతి
నాబాల ననుఁ గూడ నాసించుచున్నచో
మిన్నక తప మేల పన్నికొంటి
నెలనాఁగ నామీఁద నెలయింప వచ్చిన
భావజుతో నేల పగయుఁగొంటిఁ
ఆ. దరుణివలరసంబు దఱిమి పైఁబడి నున్న
నెఱి నెఱింగి కూడనేర కేల
చేలనైతి ననుచు బాలేందుధరుఁ డాత్మ
చింత విడిచి విరహచింతఁ దగిలె. 160

మ. బొమ లల్లార్చుచు లోచనద్యుతులఁ బైఁ బూఁబించుచున్
మందహాసమరీచుల్ దళుకొత్తఁ బల్కునోలుపుల్ సంధించు
చున్ లోలభావము సూచించుచు నీశుమ్రోల నెలమిన్

వర్తింపఁజొచ్చెఁ మనోరమణం బార్వతిరూపవిభ్రమ
మహోరాత్రంబు సాన్నిధ్యమై. 161

చ. హరునకుఁ జూడఁగా మహిఁ జరాచరరూపము లెల్లసమ్మతిన్
గిరిసుతరూపమై విరహఖేదముఁ జెప్పఁ దొడంగు నట్లకా
కరయఁగ నాదిశక్తి సచరాచరరూపమ కావునన్ మహా
పురుషులకన్న కాన్కయనపోహమకావు డిదేమిచోద్యమో.

వ. తదవసరంబున. 163

సీ. ఉరుకపర్దారుణతరదీప్తు లను మృదు
నవసహకారపల్లవవిభాతి
నీలకంఠ ప్రభాజాలంబు లను సమ
దాలోలరోలంబమాలికలును
బాండురాంగాదులబహుళదీధితు లను
పూర్ణచంద్రాతపాకీర్ణరుచులు
గంగాంబుశీకరోత్కలితాహినిశ్వాస
ములమందపవనంబుఁ బొందుచేసి
తే. కాముఁ జంపినపగఁ దీర్పఁ గడఁగి సూక్ష్మ
భావమునఁ జొచ్చిచిత్తతాపావహంబు
లయ్యెనో కా నాఁగ శివుఁ డంగజాపహారి
యయ్యు విరహాగ్నిఁ బడి వేఁగు నలసిపొలసి. 164

మ. అలిధమ్మిల్ల మృణాళహస్తఁ గమనీయావర్తనాభిన్ మహో
త్పలగంధిం గలహంసయాన విలసద్బంధూకరక్తోష్ఠ ను
త్పలనేత్రిం గమలాస్య నంగజరసాంభఃపూరఁ దత్పార్వతీ
జలజావాసముఁ జొచ్చి యాడక మనోజాతానలం బాఱునే.

ఉ. అత్తనుమధ్యరూపు గడునందముగాఁ గుసుమాయుధుండు
నా, చిత్తమునందు రేఖగొని చిత్రము వ్రాసెను పోలుపొంద
న, చ్చొత్తెనొ నేర్పునం గలయనూన్చెనొ గాకిది తన్మనో
భవోన్మత్తవికారమో మదనుమాయయొ నిక్కువమో
తలంపఁగాన్. 166

వ. అని యనేకప్రకారంబులం ద్రిలోచనుండు రణరణకవ్యథా
కులితహృదయుం డగుచు నుండె నంత నగజతపఃప్రభావం
బీశాను బలాత్కారంబున నాకర్షింపం దొడంగిన. 167

చ. గుణగణరత్నభూషణుఁ డకుత్సితచిత్తుఁడు పూర్ణచంద్రభూ
షణపదపంకజాతమదషట్పదుఁ డాశ్రితసజ్జనార్యపో
షణుఁ డమితాభవాగమవిశారదుఁ డీడితసన్మునీశ్వరా
గ్రణి శుభమూర్తి సజ్జనశిఖామణి ధీమణి విశ్వసంస్తుతిన్. 168

క. సంయమసుచరిత్రుఁడు వా
క్సంయమసువ్రతరతుండు చౌషష్టికళా
సంయుతుఁ డనఘుఁడు గాంతా
సంయోగవియోగభోగసంత్యక్తుఁ డిలన్. 169

చ. గతమదమత్సరుండు జితకామలతాంతశిలీముఖవ్రజా
హతపరితాపచేతనుఁ డఘామితకంటకబంధుభూరుహా
యతనిబిడాజవంజవమహావిపినానలుఁ డింద్రియేభసం
హతిమదవర్ధనోగ్రనఖరాయుధుఁ డాత్మవిదుండు సద్విధిన్.

క. సూరిజనస్తుతకీర్తి
శ్రీరమణీరమణుఁ డమలచేతస్కుఁడు వా
ణీరుచిరాననతిలకుఁ డ
పారగుణార్ణవుఁడు సుజనబాంధవుఁ డెలమిన్. 171

లలితగతి. కమలదళనేత్రుఁ డవికారుఁడు సుధీరుం
డమితశివతత్త్వవిదుఁ డార్యుఁ ధృతివర్యుం
డమలినచరిత్రుఁ డమలాత్ముఁడు మహాత్ముం
డమరగురుభాతిమతి యార్యనుతుఁ డెందున్. 172

గద్యము. ఇది శ్రీమజ్జంగమమల్లికార్జునదేవదివ్య శ్రీపాదపంకజ
భ్రమరాయమాణకవిరాజశిఖామణి నన్నెచోడదేవప్రణీతం
బైనకుమారసంభవం బనుకథయందు షష్ఠాశ్వాసము.

శ్రీరస్తు

కుమారసంభవము

సప్తమాశ్వాసము

శ్రీ శ్రితవత్సుఁడు ముక్తి
శ్రీ శ్రితసహజావదాతచిత్తుఁడు వాణీ
శ్రీ శ్రితసుముఖుఁడు గీర్తి
శ్రీ శ్రితదిఙ్ముఖుఁడు శేముషీనిధి పేర్మిన్. 1

వ. పరమేశ్వరుండు నిజమనోరథంబు సిద్ధిఁబొందం బార్వతికిం
బ్రత్యక్షంబు గాఁ దలంచి తదీయాంతర్గతం బారయ వేఁడి
నిజరూపంబు చూపనొల్లక యాక్షణంబ. 2

సీ. మెఱుఁగుఁదీఁగెలతోడి మేఘంబు నా జన్ని
దములతోఁ గృష్ణాజినము ధరించి
మకరధ్వజముతోడి మరుపచ్చవిల్లు నా
గోచితో మోదుగుఁగోల వట్టి
చంద్రికతోడి తుషారపుంజంబు నాఁ
దనుకాంతితో భూతిధామ మెసఁగ
వీణారవముతోడ వేదనాదంబు నా
రాగమ్ముతోడ శివాగమములు

తే. సదువుచును బ్రహ్మవర్చసపదవితోడి
(దివ్యతేజంబు మొగమునఁ దేజరిల్ల)
సుందరాకార మమర బాలేందుధరుఁడు
దాల్చి చనుదెంచె గిరిరాజతనయకడకు. 3

వ. ఇట్లినబింబంబు మహీతలంబున కవతరించినభంగిం దేజో
మూర్తియై చనుదెంచు నభినవమునికుమారుం గని నగజ
ససంభ్రమంబున నతిథి మహేశ్వరస్వరూపంబ యని తాత్ప
ర్యభక్తియుక్తినభ్యుత్థానాభిగమనపూర్వకంబుగా. 4

స్వా. ఆగిరీంద్రసుత హర్షముతో శై
వాగమోదితవిధాయతితో సు
స్వాగతాభినుతవాక్యములం ద
ర్భ్యాగతోచితసపర్యలఁ దన్పెన్. 5

వ. ఇట్లు కృతకమునికుమారుండు సద్విధి నభ్యర్చితుండై గిరిజ
రూపసౌందర్యవిభ్రమవిలాసంబులు గనుంగొని మెచ్చి నిజాం
తర్గతంబున. 6

సీ. భూతి పూసిననింత వాడమేడుఁ దనుకాంతి
పొడువ నెంతటిమెఱుం గడరియునొ
వంది కందిన నింత వఱలెడు ముఖరోచు
లెలమిన యెంత సల్లలిత మగునొ
పాలయింపకయు నింత పెలిఁగెడుఁ జూడ్కుల
ల్లార్చిన నెంతరమ్యంబు లగునొ
జడలుగట్టియు నింత సక్కనైనది వేణి
దీర్చిన నెఱు లెంతద్రేణి యగునొ

తే. యీడ విడిచినమేఁదీఁగె యింతనయము
గలిగియున్నది వాలిక గతిగెనేని
నెంతనవకమై యుండునో యింతి కనుచు
శివుఁడు గిరిరాజసుత విశేషించె నర్థి. 7

వనమ. ఈరమణి బాల గడునేచినమహాకాం
తారములలోన నతిదారుణముగా నీ
ఘోరతపమిప్పటనుగోలెవిరచింపఁ
గారణమదేమియొకో కౌతుకముసూడఁగ. 8

మాని. ఆననలీల సుధాకరబింబము నంబురుహంబులచె ల్వగుటఁ
వేనలిఁ గృష్ణభుజంగకలాపిసవిస్తరభాసురమై చనుటం
దా నతిబాలకియయ్యుఁ దపం బునితస్థితిఁ జేయుచునుండుటనీ
మానినిరూపచరిత్ర లుదారసమం బగుచున్నవి చిత్రగతిన్.

వ. ఈసుందరాంగి యెవ్వరినందనయో యనుచు సంశయాకులిత
హృదయుం డగుచున్న మునికుమారుం జతురికఁ గనుంగొని.

గీ. హిమనగాధీశ్వరునకు నుత్తమచరిత్ర
మేనకకుఁ బుత్రి పార్వతి మెలఁత పేరు
వెలయ మైనాకభూధరుచెలియ లమల
కమలదళనేత్ర వరకన్యకాలలామ. 11

వ. అనిన నాశ్చర్యహృదయుఁడగుచు నగజ కభిముఖుండై. 12

చ. పరముకపర్దసంగమునఁ పావన మైనసురాపగాంబువుల్
శిరమున దాల్చి ముందఱు ప్రసిద్ధియు సిద్ధియుఁ గన్నకంటె నీ
పరమతపఃప్రభావమునఁ బర్వతవల్లభుఁ డిప్డు డెంతయుఁ
నిరుపమకీర్తిమైఁ దనరి నిర్మలుఁ డయ్యె జగంబులోపలన్. 13

వ. అని వెండియు ని ట్లనియె. 14

సీ. స్వర్గార్థియందమే స్వర్గంబు దమహిమ
గిరిచరులం దొకకెలన నుండు
నర్థార్థి యందమే నర్థేశుకం బెనుc
దనపుట్టినింటనె ధనము గలదు
పురుషార్థి యందమే పురుషులు దనుc గోరి
తప మర్థిc జేయంగc దగినరూపు
మోక్షార్థి యందమే ముగ్ధ దా మోక్షంబు
దలపంగనేనియుc దలియుc గాదు

తే. ముఖవికాసంబు చూడ నీముదితవలనc
గామభోగాభిలాషయ కలిగినదియు
దీని తగిలించి తగులక తాన ధైర్య
వంతుcడై యున్నసొబగుc డెవ్వండొ జగతి. 15

వ. అనిన మునికుమారుప రేంగితజ్ఞతకు మెచ్చి వీcడు సామాన్య
పురుషుండు గాcడు నిజప్రకారం బెఱింగింపవలయు నని
చతురిక గృతకబ్రహ్మచారిం గనుంగొని. 16

మ. హరినేత్రాంబుజ మంఘ్రిపీఠ మజుమస్త్రాబ్జంబు సత్కేళిపం
కరుహం బాసితరోచి జూటలతికాకల్పంబు విశ్వంభరా
ధరవం శేశులు కర్ణకుండలము లుద్యద్దేవతానీకముల్
పరివారంబుగ నున్నశంభుc దనకుం బ్రాణేశుగాc బ్రీతితోన్.

వ. సన్నమంబునం గోరి ఘోరతపంబు సేయుచు. 18

సీ. ఈనీరజానన దాన కుదురుచేసి
వలయుబీజము లెల్ల మొలవcబెట్టి

నిచ్చలు నిషతో నీరులు వోయంగ
నెలమితో నన్నియుఁ గలయ మొలచి
పెరిఁగి నానావిధతరులతొగుల్మాదు
లేచె నయంబునఁ బూచి కాచి
ఫల మందె నేనియు మొలకయు మొలవ దీ
చెలువతపఃఫలసిద్ధివలన

తే. నింక నెన్నండు దయఁ బరమేశ్వరుండు
గన్ను దెఱచునో యని తన కున్నరూపు
నెఱయఁ జెప్పిన విని కేలు చఱచికొనుచు
నఱమపాఱుండు ప్రక్కలు విఱుగ నగుచు. 19

శా. ఎట్టెట్టూ? శివుఁ గల్చె నంటి వికమాయీతన్వి దగ్ గల్వఁగా
నట్టుల్ మెచ్చకయున్న వే తపము సేయం జొచ్చె నున్నాతఁడే
ముట్టుం బోలినవానిగాఁ దలఁచియే మోహించి దేశంబులోఁ
బుట్టుం బుట్టులు మాలెనే నగజయాభూతేశ్వరుం గల్వఁగాన్.

చ. వగవఁగ నద్రిరాజు హిమవంతుఁడు దండ్రి సురాంగనాలికిన్
మిగిలినపేర్మి మైఁ దనరు మేనక దల్లి సురూప సంపదన్
జగములలోన మే లనఁగఁ జాలినపార్వతి నీవు భిక్షుకుం
దగిలి తపంబు సేసెదఁటె దైన్యము సేసెదె మేనునింతకున్. 21

సీ. వారిరుహానన నీరూపు గనుగొన్నఁ
నలకూబరుండైన గలిచి వచ్చుఁ
బొలఁతి నీభోగోపభోగముల్ చూచి జం
భారాతియైనను గోరి వచ్చుఁ
గోమలి నీకళాకుశలత విని శత
దలసంభవుండైనఁ దగిలి వచ్చు

లలితాంగి నీశుభలక్షణోన్నతి చూచి
పురుషోత్తముండైన మరిగివచ్చు
తే. నిన్నుఁ గోరి తపంబులు నిష్ఠ నొరులు
సేయఁ గోరుచోఁ దప మీవు సేసె దబల!
రత్నములఁ గోరి విని జనుల్ రాక జనుల
రత్నములు గోరి పైపడిరాకఁబోలు. 22

చ. జనులు విరుద్ధవేషి యగుశంకరు నేలకొ యందురొండెఁ బా
వనతరుఁ డంచుఁ జిత్తముల వందఁగ దానిపయిం ద్రిలోకశో
భన వగునీవు నాతపసిపాల్పడి మిక్కిలి వంతచేసెదో, యని
యనిశంబుఁ దద్దయు భయంపడుచున్నది లోక మింతయున్.

సీ. పుడమియై కదలక పడియుండు నెల్లచో
నెఱిలేక నీరయై నెఱసియుండు
ననలుఁడై డాసినఁ గొనికాలుచుండు వా
తూలుఁడై కనుకనిఁ దూలుచుండు
నాకాశమై చూడలేకుండు బ్రాలేయ
ధాముఁడై పెరుఁగుచుఁ దఱుగుచుండు
భానుఁడై మిన్నులపైఁ బాఱుచుండు మ
హాత్ముఁ డయ్యును బొడవడఁగియుండు
తే. నిన్నిరూపులందు నేరూపు నిజముగా
నెఱుఁగవచ్చు వీనికెల్ల నొక్క
రూపు సేయ నెవ్వరోపుదు రట్టిమా
యావి నీకుఁ దగుల నగునె బేల. 24

చ. సకలకళాధరుండు జలజప్రభవుండు విరించి యుండఁ బా
యక సిరిఁ జక్క నేలినమురాంతకుఁ డుండ సమస్తదేవతా

ప్రకరముఁ గొల్వ నున్నసురపాలకుఁ డుండఁ నిట్టిమూర్ఖ భి
క్షుకు నపదార్థు నేమిగతిఁ గొంతి శంకరుఁ బంకజాననా! 25

వ. అని యనేకప్రకారంబులం బరమేశ్వరు నిరాకరించుచు నితర
సురవరుల విశేషించు చున్నకృతకవిప్ర నగజకటాక్షించుచు.

సీ. బ్రహ్మాండనికరంబు పరమేశుజలమూర్తి
సుదయించు నల్పబుద్బుదము లనఁగ
భాసురస్థూలరూపమునందుఁ బరమాణు
సమితి నా రోమకూపముల నుండుఁ
గాలాగ్నితనుమహాజ్వాలాభిహతిఁ దూలుఁ
గలఁగొనివిస్ఫులింగమ్ము లనఁగ
నట్టిబ్రహ్మాండంబులం దొక్క బ్రహ్మాండ
కుహరైకవాసులై కుత్సితాత్మ

తే. లనఁగ వర్తించుహరికమలాసనామ
రేశ్వరాదులఁ దెచ్చి సర్వేశుతోడ
నెన్నిసాటులు పెట్టఁ గానెన్నెదీవు
జడుఁడవై తెట్లు బ్రాహ్మణజాతిఁ బుట్టి. 27

ఉ. గంధగజాసురారిఁ బురకాయజకాలబలప్రహారి ను
గ్రాంధకహారిఁ దీవ్రగరళాయతవహ్నివిహారి దేవతా
సింధుజలౌఘధారి సురసిద్ధమునీంద్రగణోపకారి ను
ద్బంధవిదారి నోఁబలుక బ్రాహ్మడ! నీ వధికారివే మహిన్.28

చ. హరుఁ జెడనాడి ముందఱు కృతాంతకుకన్నది యేమి నీలకం
ధరు నుఱు కెగ్గులాడి మఱి దక్షునికన్నది యేమి విశ్వసం
హారుపయి నెత్తిపోయి విషమాయుధుకన్నది యేమి పూర్వభీ
కరగతి సూచి చూచి పురఘస్మరుఁ బల్కుట నీకు బుద్ధియే.

వ. అదియునుం గాక. 30

చ. నిటలతరప్రచండతరనేత్రసముద్గతతీవ్రపావకో
త్కటశిఖలం బురాంగభవకాలహరం బగు టేమి పెద్ద ధూ
ర్జటి నెప మల్గి చూచిన నజప్రకరాండసహస్రకోటు లొ
క్కట కమరున్ మహానలము గప్పినఁ దూలకణాళిపోలెనై.

వ. నీవెంతవాఁడ వఖిలభువనాధీశ్వరుండై నపరమేశ్వరుదూషింప ననుచున్న గిరిజపలుకులు విని కృతకమునికుమారుం డుపహసించుచు. 32

చ. తగరము వాఁడిచేసి పెడతాపసి నాకడ బీరగాఁడుగాఁ
బొగడెదు నీవు మా కలుగఁబోయెదులోకమువారుభిక్షుకున్
నగసుత గల్చిపోయె నని నవ్వుదు రాతఁడు నీకుఁ గల్వఁగాఁ
దగఁడని బుద్ధిసెప్పు డిది దప్పె వరానన నీకుఁ జూడఁగాన్. 33

ఉ. నేరక కల్చి భిక్షుకుని నీ వొకపెద్దగఁ జేసె దింత జం
భారియె భోగసంపదఁ గృతాంతకుఁడే పటువిక్రమంబునన్
వారిధివల్లభుండె విభవంబున నాధనదుండె భూరివి
త్తోరుసమృద్ధి నీచెనఁటి యూఁపర లేఁటికి నాడె దెన్నియున్.

వ. మఱి యట్లుంగాక. 35

సీ. మగ లాఁడువారికి మరిగి మ్రుచ్చిలి బంది
వట్టి కన్నంబులు వెట్టి తెరువు
ద్రెక్కొని చని పరదేశంబు లుడుగక
ద్రిమ్మరి ప్రేళ్ళను రొమ్ముఁ బోయి
యాచకులై వేఁడి నీచుల సేవించి
కలమెక్కి చని నలిఁ గయ్యమాడి

యేనుంగునకుఁ బాడి యిల్లెన్ని యేనియుఁ
గష్టముల్ వడి థాకగలదు రాక
ఆ. మగలఁ గోరి తొల్లి మగువలు తపములు
చేసి నవసి రనిన చెట్ట లెందుఁ
గలవె దీని కచ్చు నిలిపితి నీవని
వలనసతులఁ బురులు వొలిసెఁగాక. 36
క. వసుధాధరేంద్రసుత నీ
వసదృశముగ శివునిఁగూడి యాడుట యాడుం
బసిమియ సమానశీల
వ్యసనేషు సుసఖ్య మనినవచనము వినవే. 37
సీ. ఎమ్ములు దొడవు లన్నింతియ కాదందుఁ
బెనుబాము లెడ నెడఁ బెనఁగియుండు
వాదేమి మెయిపూఁత బూది యన్నింత య
కా దది యెముకలబూది నెఱయ
నశనంబు భిక్షాన్న మనుటయ కా దందుఁ
గూడఁబోసిన పులికూడు మఱియు
నేకాకియై యుండు నింతియ కాదు ప్రే
తావాసముల నుండు ననుదినంబు
తే. చూడ విరసమై నగ్నంబుతోడ నుండు
నదియుఁగా కిరుసంజల నాడుమరులు
గొఱగఁ గలుచుగా కాతనిఁ గోరి తపము
చేసె దట గౌరి నీవెంతచెట్లపురులొ. 38
క. తొడవులు చివికినయెమ్ములు
గుడిముట్టు గపాల మిల్లు గుడిముడి యెద్దే

క్కఁడు గట్టువలువు దోలగు
బడరునకై నవయ నేమిప్రళయము వచ్చెన్. 39

సీ. మణిభూషణ ప్రభామంజరు లెలమించి
తనువల్లికకు వసంతంబుసేయు
సముదాంచితాంగవిభ్రమములు వెలయించి
శృంగారలక్ష్మికిఁ జెన్నుసేయు
గాముకజనులు వీక్షణమాత్ర నెఱేఁగించి
సౌభాగ్యవామ కుత్సవము సేయుఁ
గోరిక రతికళాకుశలత ప్రకటించి
దర్పకు రాజ్యపదస్థుఁ జేయు

తే. సారసంసార మెల్ల నిస్సార మేల
చేయ నెత్తెదు వలదె నాచెప్పు సేయు
తరుణి నిను వేఁడికొని కాంతఁ దపముసేయ
నర్థి సేయకు మొండేమియైనఁ జేయు. 40

చ. ఎలఁబొఱవోనిమేన నవయించియు రాగరసంబునిండుఁగుం
డలొ యనువీఁగుఁజన్నులబెడం గెడలించియు మారుపువ్వుఁ
దూపులనగులోలదృగ్రుచులపోహముపుచ్చియుభోగవృద్ధిని
ష్ఫలముగఁ జేసియుం దుదిఁ దపంబున నయ్యెడిదేమిసెప్పుమా.

వ. అని యనేకప్రకారంబుల భేదించుచున్నతన్నుఁ దృణీకరించి
యదత్తప్రతివచనయైయున్న గౌరి నాక్షేపించుచు. 42

క. పులిగూడు దిండి గొఱగం
గలిచియు నోచెల్ల యింతఁ గల్పించెదు శ్రీ
గలవానిఁ దగినపురుషుం
గలిచిన నీకన్నుదోయిఁ గను డరు దనుమా. 43

వ. అని వాయోడక నెఱ నంటం బలికి పెక్కుదెఱంగుల నీశు
దూషించుచుం దన్ను వికారదృష్టిం గనుంగొని సాభిలా
షోక్తులు ప్రకటించుచున్న కృతకవిప్రు నగజ కటాక్షించి. 44

క. ఏలాగుచేసి మెచ్చక
తూలముగాఁ బలికి కడవ దూషించెదు నీ
ప్రేలరితన మంగజహరు
భాలాంబకవహ్ని పాలుపడ కుడుగ దెడన్. 45

వ. అని కోపించి నెఱయం దలంచి తపోభంగభీతిం దన్నుఁడాన
సంతరించుకొను చున్న నగజం గని సఖులు కపటవటుకృతా
నేకవిఘ్నపరంపరకు గౌరినిశ్చలతపోభారంబునకు విస్మితు
లగుచు. 46

చ. అలఁచి విపత్ప్రయోగత మహాత్ముల ధైర్య మడంపఁజూతు నీ
యలవియె ధాత్రి బేలవిధి యాఁడికాఁడియ దక్కు మమ్మహా
ప్రళయము వచ్చినం దలరి పాడరి క్రాఁగఁగరాని ధైర్యమీ
కులగిరులే పయోనిధులె కుంభినియే నభమే యజాండమే.

వ. అనుచుం గృతకవిప్రు నందఱు నాక్షేపించి. 48

క. తఱుచంటి దన్ను నెదిరిని
నెఱుఁగఁడు దనకొలఁదిపుడుక లెఱుఁగఁడు మొండీ
డఱజాతి మ్రుక్కు మన్నం
గొఱఁ డెక్కడ నిట్టి ప్రేలు గొండులుఁ గలరే. 49

వ. అనుచు గిరినందన కెడసొచ్చి ముని నందనుం గనుంగొని. 50

సీ. సురవిరోధుల నోర్చి సురసేననెల్లఁ జే
కొని కావ నోపెడుకొడుకుఁ బడయ

సురరాజు మొదలుగా సురలెల్లఁ గొలువఁ జే
రోలగంబునఁ గొలు వుండఁ జేర్మి
శ్రీవాక్శచీసురసిద్ధవిద్యాధర
దనుజాంగనల వర్యుఁబనులు గొనఁగఁ
బద్మసంభవుశిరఃపద్మంబు సత్కేలి
పద్మంబుగాఁ గేలఁ బట్టియాడఁ

తే. బుండరీకాక్షులోచనపుండరీక
మంఘ్రిపీఠంబుగా మీఁద నడుగు సాఁప
నభవుదేహార్థ మురువడి నాక్రమించి
కొనఁగఁ జువ్వె యీ తప మెత్తికొనియె నగజ. 51

శా. నీయజ్ఞానత నీశు విశ్వజనకుం నిందించె దీ విస్మహా
మాయం జండిక నాఁడమూర్తిఁ ద్రిజగన్నాథ మదాంధుండవై
డాయం జూచెదు పాపకర్మ! నినుఁ జూడంగూడునే కేవల
స్త్రీయే పార్వతి నన్యథామతిగఁ దాఁ జింతింప నీప్రాప్తియే.

సీ. జ్ఞానస్వరూపమై సర్వాత్ముఁ డున్నఁ దాఁ
జ్ఞేయస్వరూపమై నెఱసియుండుఁ
బురుషస్వరూపమై పరమేశుఁ డున్నఁ దాఁ
ప్రకృతిస్వరూపమై పరఁగుచుండు
సూక్ష్మస్వరూపమై శుద్ధాత్ముఁ డున్నఁ దా
స్థూలస్వరూపమై తోఁచియుండు
నర్థస్వరూపమై యమలాత్ముఁ డున్నఁ దా
శబ్దస్వరూపమై జరుగుచుండు

ఆ. హరుఁడు రుద్రరూపమై యున్నఁ దా నుమా
మూర్తి దాల్చి లోకములకు హితము

సేయుచుండుఁ గాన శివశక్తిభేదంబు
తెలియఁగ నీకు జడున కెంతలావు. 53

వ. అను చున్నసఖులం గని గిరిజ మది నాక్షేపించుచు. 54

చ. జలజభవాచ్యుతాదిసురసంఘము లెల్లను భక్తియుక్తులై
కొలుచుమహేశు నీచపలకుత్సితవిప్రుఁడు వచ్చి నోరఁ గ్రొ
వ్వులు వలుకంగ మీరును జెవుల్ సొర వించు సహించి
మాఱుమాటలు నోడికట్టి పల్కదరోడంబడినట్టులు బ్రహ్మ
బంధుతోన్. 55

వ. వీనిం బలికి పరమేశ్వరుం బలికించి విను టేమి యని కోపా
వేశంబునం బరాఙ్ముఖయై చనసున్నకన్నె ఱింగి వరదుండు గౌరి
నిశ్చలభక్తియుక్తికి ననురక్తుండై యాక్షణంబ ప్రత్యక్షంబై
నిజస్వరూపంబు చూపిన. 56

సీ. శిరమున సురసింధుశీకరావళికంటె
నటమున్న యెగసె శీతాంశురుచులు
ఫాలతటాంబకోద్భాసంబునకు మున్న
ముడివడి తనరెఁ గెంజడలచాయ
గళమున విలసిల్లుగరళంబునకు మున్న
కాలాహిభూషణకాంతి మిగిలెఁ
బాండురాంగోన్నతప్రభకంటె ముందఱ
పర్వె లిప్తామలభస్మదీప్తి

తే. కటివృతవ్యాఘ్రచర్మంబుకంటె మున్న
మేఖలోరగఫణములు మిగిలి వెలిఁగెఁ
బాదపీఠోరువజ్రప్రభాలికంటె
మున్న పదనఖసంకాశ మున్నతిల్లె. 57

వ. తదవసరంబున. 58

క. తరుణతరతరణికిరణ
స్ఫురణ విడంబించు నభవుజూటాటవిలో
సురనది వొలిచె లతాంత
స్థిరకింశుకవనమునడిమిసింహికవోలెన్. 59

క. స్ఫురితప్రవాళలతికా
త్యరుణద్యుతిఁ దెగడుమృదుజటాటవిలోనం
గర మొప్పెఁ జంద్రఖండం
బరుణాంబుజవనమునడిమి హంసియపోలెన్. 60

తే. పాండురాంగవిశుద్ధాంగభాతినడుమ
నురుకపర్దారుణద్యుతు లొప్పెఁ జూడ
నమృతమథనార్థ మద్రిదుగ్ధాబ్ధినడుమ
సురలు నిలిపిన కనకభూధరముపోలె. 61

చ. పరముశరీర మాదిరుచిఁ బర్వినఁ దద్వనసర్వజీవదు
ర్భరతరచిత్త తామసము వాసిన శుద్ధమయాత్మవేదులై
యరిగిరి ముక్తి కర్థిమదినైనఁ దలంచినఁ గల్గు మోక్ష మీ
శ్వరుఁ గనుఁగంటిఁ జూచి రట వా రమృతాత్ములు గావు
డొప్పదే. 62

వ. ఇట్లు మునికుమారుం డాక్షణంబ పరమేశ్వరుం డైనం
బార్వతి బిట్టులికి యెదురుకొని త న్నోసరించుచు. 63

క. తనమనమున సంభ్రమమును
దనువున ఘర్మోదకములుఁ దనరఁగ శంభుం
గని సతి నివ్వెఱగైని
ల్చెను వడఁకుచు నీరమునిఁగి లేచిన భంగిన్. 64

సీ. పగలింటికట్టెండ నోగిలినకుముదిని
సితరోచిఁ గని వికసిల్లునట్లు
వేసవి వడగాలి నోసినలేఁదీఁగ
క్రొక్కారుఁ గని మవ్వ మెక్కునట్లు
ఫణివిషవహ్నిఁ జేడ్పడియున్నశశిరేఖ
నెఱవిడుపునఁ గాంతి వఱలునట్లు
శాపాగ్నిఁ బడి దివ్యసతి వంది శాపమో
క్షము గని నిజకాంతి నమరునట్లు
తే. విరహతాపతపస్తాపవిశిఖచయము
దఱికి కందినమేఁదీఁగ తత్క్షణంబ
గౌరి కాశ్మీరుఁ డగునీశుఁ గనుడుఁ బ్రీతి
నెలమిఁ దొల్లింటికంటెనుఁ జెలువ మెసఁగె. 65

వ. తత్ప్రస్తవంబున. 66

మ. అనుశీతాచ్ఛజలంబులోఁ బొలయుమత్స్యాశంకఁ బుట్టింప
లోచనయుగ్మంబు సుధారసప్రచలితాబ్జభ్రాంతి సంధిల్ల నా
ననపద్మం బగజాత నిల్చె గలితానందాశ్రుముక్తాక్షతల్
దనరారం బతిఁ బ్రీతిఁ జూచె మెఱుఁగుల్ దల్కొత్తఁ గ్రేఁ
గన్నులన్. 67

వ. మఱియును. 68

చ. పతిఁ గని లజ్జ నాననము పాయఁగ నల్లన వాంచి సమ్మదా
మృతరసపూరితార్ధనిమీలితలోలకటాక్షవీక్షణా
యతసితదీధితుల్ గలయ నద్రిజ నిచ్చె మహేశుమీఁద రా
జతగిరిమీఁద నున్నతి నిశాకరదీప్తులు గప్పునొప్పునన్. 69

వ. అంత నంతకాంతకుం డచలసుతచంచలాపాంగావలోకనసుధారసప్రవాహ నిర్మగ్నుం డై సొగియుచు. 70

సీ. మెలరారుక్రీఁగంటి మెఱుఁగుఁదీఁగల డుల్లు
కాఱాకులొక్కొ క్రొంక్కాఱు మెఱుఁగు
లాననకాంతి సుధాంభోధికల్లడి
డిండీరమో చంద్రమండలంబు
లసితోచితాలాపరసపూరమునఁ గ్రమ్మఁ
జాలుఁ గాకేమి రసాయనంబు
నీలధమ్మిల్లతమాలపత్త్రాళిని
చివుళులో నర్తించు శిఖికలాప

తే. మనుచు రమణీయ మగునపాంగావలోక
నాతిభాతియు వదనాంబుజాతరుచియు
వచనమాధుర్యతయు నురుకచభరంబు
దేవదేవుండు దగిలి కీర్తింపఁదొడఁగె. 71

వ. ఇట్లు హరిగిరిజ లధికప్రణయరసాపూర్ణసాగరంబులను నభిమానశీలంబులను నతిక్రమింప నున్నక న్నెఱింగి పరమేశ్వరునకుం జతురిక కృతాంజలియై. 72

క. గిరిసుతకన్యాగుణ మా
దరమున మును సుప్రతిష్ఠితము సేసి లస
త్పరిణయపూర్వకమున నీ
శ్వర! సుదతిఁ బరిగ్రహింపు సన్మార్గమునన్. 73

వ. హిమవంతు నఖిలజగద్వినుతుం జేసి కృతార్థుం జేయవలయు ననిన వరదుండు దానికోరిక వరంబు దయసేసి. 74

క. తమకంబున నరుగుమరా
శము లంబుదరవము విని చలాచలమతి సం
గము వాసినట్లు నవ సం
గమ మిరువురు వదలి చతురికావచనగతిన్. 75

వ. హరిగిరిజ లొండొరుల చిత్తంబులు విడుజట్లుగొని తారనీ
హారాచలంబుల కరిగి రంత నంతవృత్తాంతంబును హిమవం
తుం డెఱింగి నిజరాజమందిరోత్సవంబు సేయించి సమస్త
రాజ్యవిభవాన్వితుండై. 76

క. చను దెంచి పేర్మితో నిజ
తనయం దోడ్కొని ముదమునఁ దనపురమునకుం
జని సతులఁ దపోవేషం
బునునయమున సుతకుఁ బాపుఁ డని నియమించెన్. 77

వ. అంత నంతఃపుర్యాభ్యంతరప్రౌఢకాంత లత్యంతసంతోషంబున
సుగంధతైలాభ్యంగనామలకోద్వర్తనపూర్వం బపరిమితపరి
మిళితహంసోదకంబుల. 78

తే. ఒడలి భస్మరజంబు వోఁ గడిగిపుచ్చి
జడలు విచ్చినఁ గరమొప్పె శైలతనయ
జలద పరిగత నిర్ముక్తగళితవర్ణ
మధుకరాకీర్ణతరులతామహిమ వోలె. 79

తే. కసటువోవఁ దోడసి కడిగినకనకంపుఁ
బ్రతిమవోలె నొప్పె నతివ మేను
కచభరంబు వొల్చె గవిసెన వుచ్చిన
కుసుమబాణునీలకుంచివోలె. 80

వ. అంత నట గిరిశుండు రజతగిరి కరిగి పరిణయోద్యుక్తుండై సప్తర్షులం దలంచుడుఁ దదీయస్మరణప్రేరితంబై మునిగణం బాక్షణంబ చనుదెంచి. 81

క. కనుమూడ్కిం గోలెను దం
డనమస్కారములు సేసి డాయం జని స
న్మునితతి గరముకుళితులై
వినుతించుచు నిలిచి రఖిలవేదస్తుతులన్. 82

వ. అమ్మహర్షులు పరమేశ్వరానుమతంబున నిజార్హస్థానాసీనులై కరకమలంబులు మొగుపు డించి. 83

క. త్రినయన ! నీ వెవ్వని మన
మునఁ దగ వర్తించి తతఁడు ముక్తుండగు నీ
మనమున వర్తించితి మఱి
ధనదసఖా! యేమె కామె ధన్యుల మెందున్. 84

వ. మమ్ము రావించినకార్యం బానతి యిమ్మనిన నమ్మునీశ్వరులకు నీశ్వరుండు గరుణావలోకనసముచితాలాపసుధాప్రవాహం బునం దేల్చుచు. 85

చ. గిరిజతపఃప్రభూతికి నకృత్రిమభక్తికి మెచ్చి దానికిఁ
వర మనురక్తి నిచ్చితి వివాహమునం దదభీష్టసిద్ధి చె
చ్చెరఁ బొనరింపఁ గావలయు శీతగిరీశ్వరుపాలి కేఁగి మ[ఱన్.
త్వరిణయకార్య మోజగొనఁ బల్కి రయంబున రండు గ్రమ్మ

వ. అని తమ్ము నాప్తులంజేసి నిజాప్తకార్యం బెఱిఁగించి నియమించుటకు నమ్మునులు ప్రముదితహృదయులై మహాప్రసాదం బని వీడుకొని శుభవచనంబులు వినుచు శుభద్రవ్యం

బులు సూచుచు శుభశకునంబులు గైకొనుచుం దుహినా
చలంబునకుం జనిచని ముందట. 87

చ. పరముకపద్మరాగరుచి పర్వెనొ కాంచనశైలభాతి మైఁ
బొరసెనొ కల్పవృక్షఫలభూరిరసం బొడఁగూడెనో నదీ
శ్వరవరసంగమాగమనసమ్మదరాగము నాఁగ హేమపం
కరుహరజఃపిశంగరుచి గ్రాలుసురాపగఁ గాంచి సన్మునుల్. 88

మ. కరమొప్పన్ వియదంగనాతరలముక్తాహారమో శంభున
త్యురుజూటాశ్రితపర్వకంచుకమొ హేమోర్వీధరగ్లౌసుధా
కరకాంతంబొ హిమాచలోపరిశరత్కందంబొ భూస్త్రీసితాం
బరమో వారిధిదృష్ణ ద్రాగెడుసుధాపానంబొ నాఁగామునుల్.

వ. అని వర్ణించుచుం దదీయామలజలస్నానపవిత్రీకృతగాత్రులై
తుహినాచలంబునకుం జని తదుపకంఠంబున. 90

సీ. వేదాదు లగుమహావిద్యల కెల్లను
వనజాసనుఁడుఁ దాను నునికిపట్లు
శృంగారవతు లగునంగనావలి కెల్ల
నమరావతియుఁ దాను నాలయంబు
లనుపమానర్ఘ్యరత్నానీకముల కెల్ల
నంభోనిధియుఁ దాను నాకరంబు
లక్షయం బగునసంఖ్యార్థరాసుల కెల్ల
నలకయుఁ దానును నిలయము లన

తే. వఱలుపేర్మితో భారతవర్షమునకు
భూషణం బన నధికవిభూతిఁ దనరి
పరఁగు హిమనగాధీశ్వరుపురవరంబు
ప్రస్తుతం బగునోషధీప్రస్థపురము. 91

వ. తత్పురవరంబునందు. 92

క. జల మిక్షుఫలరసంబులు
గలు పంబురుహోత్పలములు గరుసులు ముత్యం
బులు మీలు మణులు శంఖులు
నలి సస్యము చెఱకు రాజనపుఁ బొలమెల్లన్. 93

చ. హాలికనితంబినీతతి ప్రయత్నమునం దమకాచియున్నయ
క్కలమవనాళిఁ జక్రవిహగంబులు సొచ్చినఁ జోఁపిపుచ్చఁ జే
తులు చఱువంగ నెత్తుటయుఁ దుంగకుచంబులువాని నాఁగున
ప్పులుగులయొప్పిదమ్ము లెడఁ బోలినపక్షముసేయునట్టివై. 94

చ. నలిఁగమలాననల్ మృదునినాదములన్ వెడదొక్కుఁబల్కులన్
పొలవక చిల్కలన్ వెడలఁజోఁపునెలుంగులుఁదమ్ముడాయరాఁ
బిలుచుటగాఁగ నాచిలుకపిండనిశంబును జేలలోన మం
దలుగొని పాయకుండు మదిఁ దద్వచనశ్రవణాభిలాషులై. 95

సీ. నిమ్మలు మాదీఫలమ్ములు నతిరమ్య
ముగఁ బండి నేలపై మోచియుండుఁ
బనసలు నీడలుఁ బండి గుత్తులుగట్టి
వారక వానిపై వ్రాలియుండుఁ
దేరుమామిండ్లును నేరేళ్ళుఁ గడుఁజెల్వ
మై పండి వానిపై నదికియుండుఁ
గ్రముకంబులును వరఖర్జూరనికరంబు
నొగిఁ బండి వానిపై నొఱఁగియుండు

ఆ. నాలికేరములును దాలసమూహంబుఁ
బండి వానిఁ గప్పియుండు నొప్పి

వరుసఁ దరతరంబ వనములు సత్ఫల
రాసులై నభమ్ము రాయుచుండు. 96

మ. రసముల్ గ్రమ్ముచు వృక్షపక్వఫలముల్ రమ్యేక్షుసంఘంబుపై
వెసఁ బండ న్వడి వ్రస్సి వానిరసముర్వి న్వెల్లిగొంచున్ వనం
బొసఁగం దత్తరురాజిపైఁ బఱచుఁ దారొండొంటి కాత్మీయస
ద్రసమాధుర్యత సూపునట్లురుతరారామంబు లందందమై.

తే. ఓలిఁ దాంబూలవల్లి తమాలనీల
భాతి దఱఁకంగఁ బరిపక్వపనసపూగ
భాసురారుణద్యుతులుపైఁ బర్వ పొగడ
జాలువనలక్ష్మి ప్రత్యూషవేళవోలె. 98

మ. తమవక్త్రాధరకేశయాననయనోద్దామప్రభావంబులన్
రమణం బోలుదు మన్నఁ దత్పురసతుల్ రాజీవబంధూకభృం
గమరాళోత్పలరాజి నూరివెలి నల్కన్నీరఁ ద్రోపించిన
ట్లమరెం దోయజషండముల్ పురవరోద్యానంబులందందమై.

మ. వరకార్తస్వరవస్తునిర్మితములై వస్త్రాంగరాగస్రగా
భరణానోకహనందనాన్వితములై పానాశనాద్యంబులై
స్మరకేళీనిరతాంగనాస్పదములై సంగీతరంగంబులై
పురబాహ్యంబులఁ గృత్రిమాచలము లొప్పుం జూడ రమ్యంబులై.

మహాస్రగ్ధర.—
ఫలభారానమ్రచూతప్రకరవిహరదుత్పన్నకీరాళిపుంస్కో
కిలరావంబుల్ సెలంగన్ గృతకనగతటాకీర్ణకేకీరవంబున్
గలయం దద్ఘోష మోలిం గమలవనసురక్ష్మాపరానంతకాంతా
కులమంజుధ్వానమున్ సంకులముగ వరుసం గూడి చెల్వొంది
మ్రోయున్. 101

తే. దానసంపదఁ గడసన్న తమకు నోరులఁ
గడవ సర్వస్వదానులఁ గని పురమున
నుండ లజ్జించి వెడలిన ట్లుండుఁ దనరి
బాహ్యతద్దేశముల మదభద్రకరులు. 102

చ. వరవనితాననేందురుచివర్గములన్ మణిహేమహర్మ్యవి
స్ఫురదురుదీప్తులన్ వెడలఁజోఁపినఁ జీఁకటి వాసి నిల్చెనో
పురకమలానితంబతటభూషితమై విలసిల్లు మేచకాం [ల్.
బరమొకొ నాఁగ నొప్పుఁ బురబాహ్యవృతాసితనందనావళు

క. మరకతమయవజ్రమహః
స్ఫురణ మెయిం దొంగలించి పొదలినభంగిన్
దరుగుల్మలతాహరిద
త్యురుచిఁ గరమొప్పు బాహ్యకోద్యానంబుల్. 104

క. సరసిరుహరాగహృష్టో
త్కరరుచి వెలిఁ బర్వునట్లు క్రముకామ్రఫలా
త్యరుణాబ్జశాలివనవి
స్ఫురణం గరమొప్పుఁ జూడఁ బురబాహ్యంబుల్. 105

చ. శరధిసమస్తవస్తువులు శౌర్యమునం బురి సూఱగొన్నయ
ట్లురుతరరత్నబద్ధనికరోన్నతి నప్పురికోట యొప్పునా
శరధి నిజార్థలోభమున సాహసుఁడై పురిమీఁద నెత్తి భీ
కరముగఁ జుట్టుముట్టె ననఁగాఁ బరిఖాజలవృద్ధిపొల్పగున్.

క. పరిఖామలజలములలో
నురగఫణామణులదీప్తు లొగి నెగసియుఁ బై
నరసి సితాసితరక్తాం
బురుహంబులపోలె నిలిచి పొలిచి వెలుంగున్. 107

చ. కొలఁదికి మీఱఁ బెద్ద యగుకోటతనర్పున వస్తుసంతతో
జ్జ్వలతరసత్ప్రభాతి రవిచంద్రరుచుల్ సొరనేరకున్న సం
ధ్యలు దివసత్రియామలునుఁ దత్పురిపౌరజనం బెఱుంగుఁ ద
మ్ములనుచవిఁ విహంగగతిఁ బుష్పలతావి రతిప్రసంగతిన్.

క. పరువడిఁ గుల గిరు లిడి వా
రిరుహాసనుఁ డొనరి గండరించె నొకో నాఁ
గర మమరి తత్పురంబున
సురుతరమణిహర్మ్యనికర మోలి వెలుంగున్. 109

*క. కులగిరులు బలసి కొలువఁగఁ
బొలుపగుహేమాద్రిఁబోలె పురవరహర్మ్యా
వలినడుమఁ గనకమయమై
యలఘుతరోన్నతిగ రాజహర్మ్యము వెలయున్.

చ. తనవెలుఁగొక్కప్రొద్దనిజధామము లెన్నఁగ వేయుమూవెలుం
గనిశముఁ బర్వధామము లనంతముమూకని హర్మ్యసంచయం
బున మణు లప్పురంబున నభోమణి ధామము దాల్చి పోవనీ
మని రవిఁ జూఁద నెత్తెనన నంబర మంది వెలుంగు సద్రుచిన్.

క. ఆమూడుటెండ్లతుదిఁ గల
శామలమణు లభ్రమార్గ మడరి లసత్తే
జోమహిమఁ దనరి తారు న
భోమణు లనఁజాలి కాంతిఁ బొదలి వెలుంగున్. 111

క. కనకమయహర్మ్యపంక్తులు
ఘనమార్గం బడరియున్నఁ గల్పకుజంబుల్

---

* ఈ గుర్తుగలపద్యము మూలము వ్రాఁతప్రతిలో నున్నది. ముద్రితములో లేదు.

గని యాడలు దిగ్గనో యనఁ
దనరుచుఁ దత్కేతుదండతతి విలసిల్లున్. 112

మ. కమనీయాత్మకసర్వలోహమణిసత్కాష్ఠేష్టికానిర్మితో
త్తమహర్మ్యంబుల గండరించినకపోతవ్రాతపఙ్క్తుల్ బిడా
లము లోలిం గని వానిమీఁది కలుకన్ లంఘించెఁ గాకున్నఁ ద
ద్భ్రమఁ బైనూఁగినఁ బల్క వాండెడ గడీపారావతా
నీకముల్. 113

చ. గగనము దాఁకి చిత్రగతకానన సంహతిఁ బొల్చు హర్మ్యశ్రీ
ముల్, నగములు సాఁచి యూఁగినమనంబులఁ బూర్ణసరో
వరంబుల, న్వగ జలకేళి సల్ప నని వచ్చి యెఱింగి వియచ్చ
రాంగనల్, మగుడుట సూచి నవ్వుదురు మాడువులందు
రమించుదంపతుల్. 114

తే. పరమమాహేశ్వరవ్రజవిరచితోరు
కనకమణిగణమయములాకాశ మడరి
మానితంబులై స్వర్ణసోపానపఙ్క్తు
లనఁగ నప్పురినొప్పె దేవాలయములు. 115

క. పురివీథులు గనుఁగొన సుం
దరమగుఘుటయోని సమయఁ ద్రాగినరత్నా
కరము లొకొ వివిధరత్నా
కరములు నా వరమణిప్రకరభరితములై. 116

క. వేదాచారులు సంతత
వేదాధ్యయనులు సమస్తవిద్యానిపుణుల్
వేదాఖిలార్థవిదులు మ
హాదేవధ్యాననిరతు లప్పురివిప్రుల్. 117

చ. అవిరళనిత్యకర్మవివిధాధ్వరవహ్నిముఖంబులన్ సదా
దివిజగణాళి నాహ్వతులఁ దృప్తులఁ జేయుచు హోమధూమ
సం, భవఘనవృష్టి భూజనులఁ బాయక తృప్తులఁ జేయుచున్
మహో,త్సవకరులై రమింతు రనిశంబు ధరామరు లప్పురం
బునన్. 118

క. ధనదుధనసంఖ్య నవనిధు
లన విని యాదేశనామ మతనికి నీమే
యొనర నసంఖ్యార్థేశుల
మని ధనపతి నుఱరు పేర్మి నప్పురివైశ్యుల్. 119

క. నలిఁ గోటికోటిపడగలు
గలగొనఁ గట్టినను వానిఁ గా వని మదిలోఁ
దలఁప రసంఖ్యార్థధ్వజ
ములు గట్టినవారు వైశ్యముఖ్యు లనేకుల్. 120

చ. అనిశము గోసహస్రవిధి నందులకోమటు లిచ్చుధేనువుల్
గొని చనుభూసురోత్తముల గోవులపాదహతిన్ మహీతలం
బనయముఁ గ్రుంగి మట్టువిసి యప్పురిచుట్టును నూట రేఁగి బో
రన నట జాలువాఱె నదులై చను నంబుధిఁగూడఁ బెల్లునన్.

క. ఎత్తినపువ్వులు ముడుచుచుఁ
బొత్తిచ్చినపన్నిదములు వొడుచుచు నత్యు
ద్వృత్తగతి వీధిలో సుభ
టోత్తము లంగళ్ళ మెఱయుచుండుదు రెలమిన్. 122

చ. సురసతు లర్థిఁ దత్పురము సూడఁ మనంబునఁ గోరి కోటపై
వరుస విమానముల్ నిలిపి వచ్చిరొ నా మణిహేమభాతి న

ట్టిరవులు వొల్చు నింద్రుపురి కిప్పురి మే లని యాసురాంగ
నల్,మరిగి రమించు చున్నటులు మానిను లొప్పుదు రప్ప
రంబునన్. 123

సీ. తా నింతియై యుండఁగా నొరు సర్థించి
హరి వేఁడె లక్ష్మిమాహాత్మ్య మెంత
తా నారియై యుండఁగా నజుం డాత్మజఁ
గవసె భారతి నేర్పు కలిమి యెంత
తాఁ బత్నియై యుండఁగాఁ బరాంగన వజ్రి
కామించె శచిసుభగత్వ మెంత
తాఁ గాంతయై యుండఁగాఁ గాముఁ డీల్గె మఱి
రతిశుభలక్షణోన్నతి య దెంత

తే. తమ్ముఁ వంచించి ముసు లుగ్రతపము చేసి
రప్సరస్త్రీలసోయగ మనఁగ నెంత
యంచు నెన్మెయిఁ ద్రిజగంబులందు నొరులఁ
గామినుల మెచ్చ రప్సరాంగనలు పేర్మి. 124

చ. కనుఁగొన సుందరాకృతులు గన్నులపండువు మంజుభాషణల్
విన నమృతాంబుపూరములు వీనులకుం దలఁపఁ విలాసముల్
మనసునకుఁ సుఖాస్పదము మారుపు లందిన మేని కందుర
జ్జనులకుఁ గామభోగములు జన్మఫలం బనఁ బొల్తురంగనల్.

చ. అనుపమకాంతియై సుచిర మైనమెఱుంగులొ సోలిపిఁగకొ
య్యన నడపాడు లేఁబొఱలొ యాయువు వచ్చినచిత్రరూపు
లో, ఘనపదమూర్తి సేకొనినకామసుఖంబులొ యంచు భా
వకుల్, గనుఁగొన లగ్గనోటువడఁగాఁ గర మొప్పుదు రప్స
రాంగనల్. 126

క. పాయక సర్వర్తుకపు
ష్పాయతగంధములు గొంచు నప్పురిఁ బగలున్
రేయును నింటింటికి మృదు
వాయువు సనుచుండుఁ గట్టివాలునుఁ బోలెన్. 127

మ. సమదానేకపబృంహితంబు హయహేషాఘోషమున్ గీత
వా, ద్యమృదుధ్వానము వేదరావము భటోద్దండోక్తులుం
భూరిపం,చమహాశబ్దరవంబుఁ గూడి సుమహత్సంక్షోభితాం
భోధి న్యా,దమె నా దిగ్బధిరీకృతం బగుచు నిత్యంబుం
జెలంగుం బురిన్. 128

సీ. రాజకదంబవిరాజితం బగుఁ గాని
కంటకపార్థివోత్కరము గాదు
పద్మాలయాతిశోభన మనం జనుఁ గాని
కుముదోదయాదిసంకులము గాదు
శుద్ధసువర్ణప్రసిద్ధాత్మ మగుఁ గాని
వరచిత్రవర్ణసంకరము గాదు
పరిమళౌషధిప్రభాభాసురం బగుఁ గాని
దుస్తృణద్యోతివిద్యుతము గాదు
తే. వనకులంబునుఁ దత్సరోవరకులంబుఁ
జెలువ మగుహర్మ్యకులము సత్క్షేత్రకులముఁ
బోలయ నిన్నింటిలోఁ దాను బోలియున్న
ప్రస్తుతం బగు నోషధీప్రస్థపురము. 129

క. ఉరుతరమణిగణరుచివి
స్ఫురితంబై వివిధవిపులభోగాన్వితమై

పరమశ్రీసహితంబై
యురగాధిపుఁ బోలె తత్పురోన్నతి వొలుచున్. 130

సీ. మును మహీధేనువు చనువత్సమై కుడ్చి
వస్తుసంపూర్ణమై వఱలువాఁడు
కమఠోరగేంద్రదిగ్గజరాజి దాల్చు భూ
భార మెక్కటిఁ దాల్చి పరఁగువాఁడు
త్రైలోక్యజననియై తనరు శర్వాణికి
జనకుండు నా సడి సన్నవాఁడు
విశ్వైకగురుఁ డగు నీశ్వరునకు నర్ఘి
మామగా నెగడినమహిమవాఁడు

తే. తుహినకరతీవ్రకరమహాంతవహులు వరుసఁ
బాచుతమమో షధీప్రభాభాతిఁ దాన
పాచివిలసిల్లు పాండుదిగ్భరితకీర్తి
మంతుఁ డచలుండు పతి హిమవంతుఁ డతఁడు. 131

వ. అని యనేకప్రకారంబుల వర్ణింపందగిన వర్ణనలకెక్కి మహి మోజ్జ్వలకామంబునుం బోలె నతిరమణీయం బై నయోషధీ ప్రస్థపురవరప్రభావంబు గనుంగొని మెచ్చి పిచ్చలించుచు వచ్చుమునీంద్రుల కచలేంద్రుం డెదురువచ్చి వినయవినమి తోత్తమాంగుం డై నిజరాజమందిరంబునకుం దోడ్కొని చని సముచితాసనపాద్యార్ఘ్యాద్యశేషార్చనాభ్యర్చితులఁ జేసి కర్పూరపాళీవిరాజితంబు లగువిడియంబు లిచ్చి ముకుళిత కరకమలుం డై భవదీయాగమనప్రయోజనం బెఱింగించి దయసేయుం డనిన గిరిపతి నమ్మునిపతులు యథోచితవచనం బులం గలపికొని. 132

మ. రజతాద్రిస్థుఁ డనాదిదేవుఁ డఖిలారాధ్యుం డసాధ్యుండు త
త్త్రిజగన్నాథుఁడు మమ్ము నీకడకుఁ బుత్తేరంగ నాస్వామి క
ద్రిజ నిన్నేమడుగంగ వచ్చితి ముమాదేవిన్ లసత్కన్యకా
వ్రజచూడామణి నిమ్ము శంభునకు భాస్వత్పర్వతాధీశ్వరా!

వ. అనిన నమ్మునిపతులదివ్యవచనంబులు ప్రియంబున నాదరించి.

క. విని ముత్పులకితదేహము
వినుతానందాశ్రుగళితవిమలాక్షములుం
దనరఁగఁ మహాప్రసాదం
బని పరమేశ్వరుని కెఱఁగి యగపతి భక్తిన్. 135

చ. పరమున కేనుదాసుఁడని పల్కఁగఁ బ్రాప్తుఁడఁ గానుమత్పురా
హరునకు నిత్తు నా వెఱవనయ్యె సపుత్రకళత్ర మేను మీ
వరువుఁడ మిమ్ముఁ గొల్వఁగలవాఁడ నవశ్యము దీని మీరుచె
చ్చెరనొడఁగూర్చి నాకుదయ నేసి కృతార్థునిఁజేయుఁడి త్తఱిన్.

చ. కులములరాజు గోత్రమునకుం బతి వేల్పుల వేల్పు సంపదల్
కలిమి కధీశుఁ డీవి కధికారి త్రిమూర్తుల కాదిమూర్తి దా
నెలమి సమస్తలోకముల కీశ్వరుఁ డిమ్మెయి నన్ను నేలఁగాఁ
దలఁచినదీన నేనుకడుధన్యుఁడఁ బుణ్యుఁడ లోకమాన్యుఁడన్.

క. ఇది నాకు నుంకు విచ్చుట
యిది మొదలుగ నన్ను నరణ మిచ్చితిఁ ద్రిజగ
ద్విదితముగ నీశ్వరున కని
ముద మొదవ శిలోచ్చయోత్తముఁడు నిశ్చితుఁడై. 138

వ. ఈమునివరులకుం జూడ గౌరిం దోడ్కొని రండని విదగ్ధాం
గనల నియమించినఁ దద్గణికాని యోగంబున మఱిలోకంబుల

వెలడు మదను ఖడ్గలతికయుంబోలె నగజన్నైపథ్యాగారంబుఁ
వెడలి లజ్జావనతానన యగుచు. 139

చ. తనతనుకాంతి దల్కును సుధారసపూరముగాఁగ దానిలోఁ
గనుఁగవదీధితుల్ ఝషనికాయములై పొలయంగ భ్రూలతల్
సనులహరీప్రవాహముగ శైలజ వచ్చె సభానికేతనం
బునుమహిఁ గప్పురాగభరితాంబుధి నా మదలీలఁ గ్రాలుచున్.

వ. ఇట్లు సనుదెంచి నిజజనకునూరుపీఠం బలంకరించు చున్న గౌరి నమ్మునివరులు గని తదుత్తమస్త్రీలక్షణలక్షితం బగుసర్వాంగోపాంగప్రత్యేకసముదాయశోభ లుపలక్షించి చూచి ప్రముదితహృదయు లగుచు నిప్పరమేశ్వరి పరమేశ్వరు నగ్రమహిషి యగు దేమి యపూర్వం బని నిశ్చయించి పార్వతి ముద్రారోహణంబుసేసి నగపతిచేత సత్కృతులై వీడ్కొని చనుదెంచి రంత నంతకుమున్న తద్వృత్తాంతం బెల్ల నెఱింగి హరిపరమేష్ఠిపురందరప్రముఖ సురాసురోరగ సిద్ధవిద్యాధరాద్యఖిలభువనభవనాధీశ్వరు లీశ్వరాచలంబున కరిగి తదున్నతిఁ గని విస్మితు లగుచు. 141

క. రాజాలంకృత మర్కవి
రాజితమురుకటకసింహరమ్యము ఘనవి
భ్రాజిత మనుపురుడున నో
రాజతగిరి మింటితోడ రాయుచు సుండున్. 142

వ. అనుచుం దదారోహణోద్యుక్తు లగు చుండి రంత. 143

చ. హరి గరుడుండు బ్రహ్మ గలహంసము నాఖచరేంద్రులుం గరం
బురవడి నద్రిపై కెగర నోపక తత్పృథుపాదపఙ్క్తిపై

నిరవుగ నిచ్చి నిల్చి తుది కెద్దిరి ప్రోన్నతులైనవారి వి
స్తరవరపాదసేవ దగుసద్గతి కూఁతయ కాదె యెమ్మెయిన్. 144

వ. ఇట్లెట్టకేనియుం జని తదుపరితలంబున. 145

సీ. రసరసాయనసుధారసనిర్ఝరంబులై
క్రమ్మంగ నెలదారు కల్పతరులఁ
బరుసవేదులఁ బొంది హరికాంత శిఖిఁ గ్రాఁగి
కనకంబు లగునయస్కాంతశిలల
సురుచిరౌషధితృణజ్యోతిప్రభాలీల
మాయించి వెలిఁగెడు మణిగణముల
బహులచింతామణిప్రాసాదవృతభూష
ణాంబరస్నానపానాంగరాగ
తే. మాలికాంగలతానందమందిరముల
మ్రానఁ బండులు సతులకు మరిగియాడు
సిద్ధవిద్యాధరామరస్త్రీవిలాస
భాసితం బగుకైలాసపర్వతంబు. 146

వ. కని దాని రమణీయవిభూతివిశేషంబునకు మెచ్చి. 147

క. శిరమున సర్వోత్తముం డగు
పరమేశ్వరుఁ దాల్చి నిల్చి పాదములఁ జరా
చరధాత్రి దాల్చి పరఁగిన
హరగిరి పెంపేరికైన నలవియె పొగడన్. 148

వ. అని మెచ్చిమెచ్చి పిచ్చలించుచు. 149

సీ. కనకహర్మ్యములతోఁ బెనఁగిన పవడంపు
భద్రంబు లది వీరభద్రపురము

ముల్లోకముల సోదుముట్టిడినవపుష్ప
దామంబు లది పుష్పదంతపురము
చారుముక్తాఫలహారోపశోభిత
కూటంబు లది భృంగిరీటిపురము
పద్మరాగోన్నతప్రాసాదదీధితు
లెసఁగిన యదియ చండేశపురము
తే. వలులు జాంబూనదాధికవస్తుఖచిత
సురభివనముల యది గణేశ్వరుపురంబు
విమలరుచిఁ బొల్చుగోమేధికములఁ దనరుఁ
గోపురంబుల యది నందగోపురంబు. 150

వ. అనుచు నెడనెడ ననేకగణాధీశపురవరాతివిభూతివిశేషరమ
ణీయంబులఁ గని విస్మితు లగుచు. 151

మందాక్రాంత. ఘాలాభీలాంబకునురుజటాబంధనాపీడ్యమాన
వ్యాళాధీశాననవిగళితోచ్ఛ్వాసనిర్ధూతగంగా
స్థూలోర్మిశీకరసమితిపైఁ దూలిశోభిల్లుఁ జూడం
గైలాసోర్వీధరపతికి ముక్తాఫలచ్ఛత్రలీలన్. 152

వ. అని వర్ణించుచుం జనిచని ముందట ననతిదూరంబున. 153

సీ. మెఱుఁగులఁ గన్నులు మిఱుమిట్లు వోయెడు
నమలచింతామణిహర్మ్యములను
దలతల వెలిఁగెడు తరళప్రభాస్పర్శ
వేదికుట్టిమతలవీధికలను
దేదీప్యమానమై తేజరిల్లెడు సిద్ధ
ఘుటికాదినవవప్రగోపురముల

భాభాసితానూనపరమౌషధీలతా
చారుతరానేకతోరణములఁ
తే. జిత్రవర్ణాతిశయరత్నచిత్రితాంగ
రంగవల్లిబహుసురంగాంగణములఁ
గలిగి విశ్వంబునకుఁ దనవెలుఁగు వెలుఁగు
నేయు తేజోమయం బగుశివపురంబు. 154

క. కని వనజాసనహరిసుర
పనిలింపాసురనరాహిపతు లపుడు ముదం
బున వచ్చి చొచ్చి తత్పురి
వినుతించుచుఁ జనిరి పురమువీథిం దఱియన్. 155

వ. ఇట్లు రమణీయం బగురాజమార్గంబు గడచి సదాశివద్వారంబు దూఱి మహాద్వారంబునకుం జని తద్వారపాలకనివారితులై నిలిచి తదనంతరంబ పరమేశ్వరునవసరంబు వడసి నందిమహాకాళానుజ్ఞాతులై సభామందిరంబున కరిగి తన్మధ్యమణివేదికాతలంబున ధర్మాద్యష్టదళాంబుజైశ్వర్యపరిశోభితోత్తుంగసింహాసనాసీనుండై నిఖిలగణపరివృతుండై తమకుం బ్రత్యక్షం బైయున్న త్రిలోచనుం గని సర్వాంగీణప్రణామజయజీవస్తుతిశతంబులం గరకమలకుట్మలపుటఘటితనిటలతటవిలసితు లగుచున్నం దత్సురవరులం గని వరదుండు కరుణారసార్ద్రహృదయుండై. 156

సీ. దశనసౌదామనుల్ దనర మోము మలరించి
నీరజోదరుఁ దన్నుఁ జేరఁ బిలిచె
వచనామృతౌఘప్రవాహాభిషిక్తుఁగాఁ
జేయుచుఁ బరమేష్ఠి దాయఁబిలిచెఁ

గరతలారుణదీప్తికరరుహద్యుతులలోఁ
సంధిల్ల నింద్రుఁ జేసన్న నునిచె
దృక్ఛరీచులు వర్వ దిగధీశ్వరుల నోలి
మన్నించి కన్నులసన్న నునిచె

తే. నంత నంది మహాకాళు లఖిలసిద్ధ
సాధ్య దేవాసురేంద్రాదిజనుల నెల్ల
వరుస నునిచిరి శివుఁడు దేవతల కెల్లఁ
గరుణఁ గొలువిచ్చి పేరోలగమున నుండె. 157

మ. అరిషడ్వర్గజయుండు తత్త్వవిదుఁ డాత్మారాముఁ డజ్ఞానసిం
ధురకుంభాగ్రవిదారణోగ్రనఖవద్దోర్దర్పవిఖ్యాతకే
సరి దుర్వారగభీరఘోరతరసంసారోర్వకూపారసం
తరణాత్యున్నతసేతుకల్పుఁ డఖిలాధారుండు ధీరుం డెదన్.

క. సకలజనవినుతగుణగణ
నికరమణిప్రచురరుచిరనిర్మలభూషా
ప్రకరాకల్పుఁ డనల్పుఁడు
సుకవిజనప్రణుతశివయశోనిధి పేర్మిన్. 159

మ. పరమానందుఁడనిందితాచరణుఁడభ్రాంతుండు శాంతుండుదు
ర్ధరసంసారసుఖోరుభూరితరకాంతారాంతరోద్భూతసం
కరకర్మేంద్రియదుష్టసత్త్వభవసంగత్యక్తసువ్యక్తభా
సురబోధాత్మకుఁ డాత్మతత్త్వగతిసంశుద్ధుండు సిద్ధుం డిలన్.

క. అబ్ధిగభీరుఁడు సద్గుణ
లుబ్ధుఁడు భూలోకభాలలోచనుఁ డఖిలా
రబ్ధవిముక్తుఁడు బోధా
లబ్ధుఁడు మునిముఖ్యముఖలలాముఁడు ధాత్రిన్. 161

వసంతతిలకము. భూసురకులాగ్రణి ప్రబుద్ధుఁడు ప్రసిద్ధుం
డాసకలలోకవినుతాత్ముఁడు మహాత్ముం
డాసురభవోత్తరణుఁ డాద్యుఁ డవిభేద్యుం
డాసురగురుండు మతియందు నుతుఁ డెందున్. 162

గద్యము. ఇది శ్రీమజ్జంగమమల్లికార్జునదేవదివ్య శ్రీపాదపంకజ
భ్రమరాయమాణకవిరాజశిఖామణి నన్నెచోడదేవప్రణీతం
బైనకుమారసంభవం బనుకథయందు సప్తమాశ్వాసము.

శ్రీ ర స్తు

కుమారసంభవము

అష్టమాశ్వాసము

శ్రీమహిళామహనీయో
ద్దామోరస్స్థలుఁడు గీర్తితశ్లోకుఁడు దే
జోమయుఁడు పుణ్యధనుఁడు మ
హామునిముఖ్యుండు మల్లికార్జునుఁ డెలమిన్. 1

వ. ఇట్లు పరమేశ్వరుండు మహావర్ష్మనం బుండె నంత హిమవంతునకుఁ గూఁతుం గంతులు సనిన మునిగణంబు మగిడి వచ్చి తదాస్థానరంగంబుఁ జొచ్చి. 2

మహాస్రగ్ధర.
హరివాణీంద్రామరేంద్రాద్యమరగణఫణీంద్రాసురేంద్రోరుజూటో
త్కరసద్రత్నాతిధామాగ్లపితపదనఖౌఘప్రపూర్ణేందురశ్మి
స్ఫురితాంగోద్యత్సభాబ్ధిక్షుభితవరనిభస్తోత్రసంగీతరావా
వరితాశాద్యంతశోభావహుఁ గనియె మునివ్రాతమా దేవదేవున్.

వ. కనిముహుర్ముహుర్మహీతలాలింగితసర్వాంగులై మస్తకన్యస్తహస్తకమలముకుళితోద్భాసితులై సమస్తవేదస్తుతులం బ్రస్తుతించుచున్న మునిస్తోమంబుం గరుణావలోకనామృతాభిషిక్తులం

జేసి పరమేశ్వరుండు డాయం బిలిచిన మహాప్రసాదం బనుచుం గరతలాహితాననుం డగుచుం దమపోయివచ్చిన కార్యసిద్ధిక్రమంబును సవిస్తరంబుగా విన్నపంబు సేసిన నయనకర్ణకుండలుం డపర్ణారూపవర్ణనాకర్ణనదత్తకర్ణుం డైనం గన్నెఱింగి హరిపరమేష్ఠిమునిపురందరాధీశ్వరుం డైన పరమేశ్వరునకు నగజసమస్త ప్రశస్తలక్షణలక్షితాంగోపాంగవిశేషంబులు వర్ణించి వెండియు. 4

మ. హరినీలోపమమధ్యకేశి శశిబింబాస్యోష్ఠి రాజీవకే
సరనేత్రామలగంధి విద్రుమలతాసద్వర్ణతన్వంగి సిం
ధురకుంభాలసయానపూర్ణకుచ సంస్తుత్యారుణాబ్జాంఘ్రి కం
ధరశైలాత్మజఁ జెప్ప నొప్పదె సుధాధామార్ధచూడామణీ.

సీ. మానటే పగ లెల్ల మాయు దీ వని పండు
వెన్నెల నగునట్లు వెలఁది నవ్వు
నచిరాంశురుచు లేమి యని వాని దెసఁ దప్పఁ
జూచుభావనఁ గ్రేళ్లు సూచు నతివ
ఖగముల కీమందగతి యేఁటి కని రాజ
హంసలఁ బైకొనునట్లు నడచుఁ
బలువలై చిలుకలపలువడు డుడిగింతు
నని పల్కునట్లు యింపారఁ బల్కు

తే. నానగాత్మజ లలితరూపాతిశయవి
లాసగుణశుభసౌందర్యలక్షణముల
నగణితైశ్వర్యనిరుపమానాత్మ! నీక
తగు మహాదేవి గా దేవతాలలామ. 6

క. నెఱి గలుగు నాఁడునాఁటికి
గుఱి గడవఁగఁ బెరుఁగుజఘనకుచకచభరముల్
సిఱుఁదొడలు నడుము నట్టును
విఱిగెడి నోయనుచు గిరిజ వెఱచుచు నడచున్. 7

చ. జలజముసావి కోకములు షట్పదముల్ వఱలెంచి తద్దయున్
నలివినుతాస్యమండలము నాసికయున్ శశిబింబచంపకం
బులు సవి డాయనొల్ల కతిమోహమునం బెడఁబాయనోప కా
కులమతి నున్నభంగిఁ గుచకుంతలవక్త్రము లొప్పు గౌరికిన్.

సీ. క్రొవ్విరు లెసఁగి పూఁగొలలమో పోపక
నవకంపు లేఁదీగె నెవులునట్లు
పీఁగారుచనుఁగవ ప్రేఁగునఁ గౌఁదీఁగ
వడువసివాళులు వాడుచుండు
విలసిల్లు నిండారువెన్నెలలోఁ గారు
విగ్గోరుదీఁగెలు వెలుఁగునట్లు
తెలిమోముపైఁ బర్వి తొలఁకాడుచాయలో
మెలరారుకనుఁగవ మెఱుఁగు లడరుఁ

తే. దావి పొంపిరివోవు నెత్తమ్మివలన
వెలయుకంపారి తెమ్మెరల్ వీచునట్లు
కమ్మవాతెఱవాసన గలసి కలయ
పోడుముట్టుచు నూర్పులు సుడియుచుండు. 9

శా. ఆలీలాస్యసదృఙ్మరీచిదివిజాహారప్రవాహోరుక
ల్లోలానీకమహోలెఁ బొల్పెసఁగ నాలోలాతిరమ్యాసిత
భ్రూలీలాస్యాంచిత మైనపార్వతిముఖాంభోజంబు నేణాంకిత
ప్రాలేయద్యుతిమండలంబు నుపమింపం బోయి శంకించెదన్.

మ. మెలు పిచ్చుం దనువల్లి వల్లికకు నామీనాక్షిలోలాక్షముల్
పోలపం బిచ్చు మెఱుంగుఁదీఁగలకు నాపూర్ణామలద్యోతికిన్
దెలు పిచ్చున్ ముఖమండలంబు దనకుం దియ్యంబు లోఁ
దాల్ప న,గ్గల్మె యుండెమువాని నొందుఁ బాగడంగా
నేర మాసుందరిన్. 11

సీ. సల్లలితాశోకపల్లవంబులుఁ బాద
పల్లవంబులు నొక్కతల్లి ప్రజలొ
ప్రణయాతిశయమునఁ బాయనిజక్కవ
కవయు నెవ్వలిసన్నుఁగవయుఁ గవయొ
వలకోటఁ బెరిఁగినవలరాజుహస్తిహ
స్తంబునుఁ గేశపాశంబు నెనయొ
పరిమళాకీర్ణతోయరుహంబు నానన
తోయరుహంబును దొరయొ తలఁప

ఆ. లీలఁ బులినకేళిసాలంబుతోఁ గ్రాలి
నడచునంచనడలు నడలు గెడలొ
యనఁగఁ బాదతలముఁ జనుకట్టుఁ గచము నా
ననము నడపు నద్రితనయ కమరు. 12

క. మెలుపునఁ జాయనుఁ దమలోఁ
గలసి యుమాదేవియడుగుఁగవఁ బోలంగాఁ
దలఁచియు దూదియు లక్కయు
లలితంబుగఁ గలసి పొలుచు లత్తుకరేకుల్. 13

క. త్ర్యంబక! నగసుతనిబిడకు
చంబులపొలు పెన్న మాకు శక్యమె నీడెం

దంబునకు వచ్చునట్టి ధ్రు
వంబుగ వేటొండు దగినవర్ణన గలదే. 14

క. పరమానందుని నిను సుఖ
పరవశుఁ గావించ నోపుఁ బరమార్థమునన్
ధరణీధరవరనందన
గురుజఘనవిశేష మొరులకొలఁదియె పొగడన్. 15

చ. నడు మస దింతిచన్నులతనర్పున ముందఱు గానరాదు మా
కడుగిడుచోటఁ గాల్దెమలినంతన కౌనుకు బింద మయ్యెడుం
దొడిఁబడఁ జేయు మావలనదోసము లే దని చెప్పఁడాసె నాఁ
గడు బెడఁగొందు గౌరితెలికన్నులు వీనుల డాసి దేసిరై.

క. తనుమధ్య యోప దీగురు
ఘనకుచభారంబు దాల్పఁగా నని యజుఁ డి
మ్మున నీలమణికణిక దీ
ర్చినక్రియ నూఁగారుదీఁగ చెలువకు నమరున్. 17

సీ. అలికేశిలక్తకాదలపాదతలములు
నమృతాంశుముఖశుక్తికాంఘ్రియుగముఁ
గంబుకంధరప్రీహిగర్భాభజంఘలు
బిసహస్తరంభోరులసితరుచియుఁ
బూర్ణకుంభస్తనపులిననితంబంబు
హరిమధ్యవేదిమధ్యాభినుతియుఁ
గుంభికుంభనితంబకోకస్తనంబులు
కరభోరుమృదులతాకరయుగంబుఁ

ఆ. గామశరధిజానుక్రముకకంఠంబును
గమఠపాదవికచకమలముఖముఁ

బల్లవాంఘ్రితలసుబర్హిణాలకములు
నజునకైనఁ బొగడ నరిది గాదె. 18

వ. అని యనేకప్రకారంబుల నగజరూపవిభ్రమసౌందర్యవిలా
సంబును నారోహిణ్యవరోహిణుల వర్ణించుచున్న సప్తమహ
ర్షులవచనంబు లతను పంచబాణంబులైన ట్లిందుధరుడెం
దంబు భేదించిన రాగోత్కటంబునం దావగొనక పరమేశ్వ
రుం డప్పుడ హిమవంతంబున కరుగ నుద్యుక్తుండై ప్రయాణ
భేరి సఱవం బంచిన నాక్షణంబ. 19

క. భేరీరవంబు చెలఁగెఁ
భోరన బ్రహ్మాండభాండ పూరితమై త
త్తారాద్రిగుహాల నిర్ఝర
తీరంబులఁ బెల్లుతోఁ బ్రతిధ్వను లెసఁగెన్. 20

వ. తదవసరంబున. 21

సీ. ధ్రువమండలము సముత్తుంగశృంగంబుల
సంధిల్లి రత్నభూషణము గాఁగ
నక్షత్రలోకంబు నయ మొందువరలలా
టమున మాణిక్యపట్టంబు గాఁగఁ
గనకాచలేంద్రంబు గళమునఁ గట్టిన
కమనీయ మగుపైఁడిగంట గాఁగఁ
గులపర్వతంబులు బలసి తద్దయు రమ్య
మగుసురగజ్జెల పగిది గాఁగ
ఆ. ముదముతోఁ జతుస్సముద్రముల్ గాళుల
ఘుర్ఘురములపగిదిఁ గలసి మ్రోయఁ

జెలువ మెసఁగి వచ్చి నిలిచె సురాసురా
ధీశునెదుర నాగవేశ్వరుండు. 22

వ. అంతం బరమేశ్వరుండు వివాహప్రయాణప్రసాధనాలంకృ
తుండై. 23

చ. ప్రకటితమేఘనాదములు పర్వఁగ ముందట గీతవాద్యవ
ల్లకులరవంబు లోలిన కెలంకుల మ్రోయఁగఁ జండకీర్తిపా
ఠకపఠనోరురావములు డగ్గఱి వెన్కన శంఖకాహళా
ధికనినదంబు లెల్లఁ గడుదిగ్బధిరీకృతమై చెలంగఁగాన్. 24

వ. మణికనకనేత్రపట్టికామయం బగునాయగంబువం బనియున్న
నంది నిందుశేఖరుం డెక్కెడు. 25

చ. హరునకు రెండు రెం డొకొ గజాజినముక్ దహనాంబకంబు
నా,సురవృషభేంద్రు నెక్కుటయు నొందెఁ గటి న్విపులా
భ్రపఙ్క్తి భాస్కరుఁడు లలాటపట్టమున గంగయుఁ
జంద్రుఁడు రెండు రెండొ నా, శిరమునఁ బొంది రబ్దపథసిం
ధుసుధాకరు లద్భుతంబుగన్. 26

వ. మఱియును. 27

క. జంగమహిమవంతము నురు
జంగమరజతాద్రి యెక్కి చనువిధమున నో
జం గమనీయగవేశు భు
జంగమరాట్కటకుఁ డెక్కి చనునెడ నొప్పెన్. 28

క. సురచాపవృతాసితజల
ధర మంబరతలమునందుఁ దనరె నొకో నా
గరుడివిచిత్రాంగముపై
హరి యెక్క వెలింగె మేన హరినీలరుచుల్. 29

క. శరదమ లాభ్రముపై లస
దరుణద్యుతిబింబ ముదయ మయ్యెనొకో నా
వరరాజహంసపై నం
బురుహాసనుఁ డొప్పె రాగపూర్ణాంగముతోన్. 30

గీ. వితతరుచిఁ బొల్పురజతపర్వతముమీఁద
నెలమిఁ బూచిననెత్తమ్మికొలనువోలె
నమరె నైరావతముమీఁద నమరనాథుఁ
డలరు నయనాబ్జములు వేయుఁ బొలయుచుండ. 31

క. మారుతగతిఁ జనుమణికన
కోరువిమానములమీఁద నొప్పిరి వరబృం
దారకసతు లుడువృతసం
ధ్యారుణితాంబుదతటిల్ల తావలివోలెన్. 32

వ. మఱియు ననేకాశ్వరథకరికరేణుశిబికాందోలమృగఖగ విమానారోహకులై చతుర్దశభువనంబులజనంబులు భూనభోంతరాపూరితంబులై పరమసుఖలీల నిజేచ్ఛావిహారు లగుచుం జనునవసరంబున. 33

చ. ఉరగులు కేతుదండములయోలములం దనురక్తిఁ నొంది ఖే
చరు లఖితాతపత్రములచాటున దుస్సహలోలభావులై
గరుళులు కేతనాంతములక్రందునఁ బొందులు గాంచి లీలతో
సురతసుఖంబు లంది రతిపూర్వకవైరిరసాతిరేకులై. 34

వ. మఱియుం గులశిఖరిశిఖరాగ్రతలఘనాఘనపటలాంతర సురతరంగిణీపులినప్రదేశంబుల ననేకు లనేకప్రకారంబుల విహరించుచు. 35

సీ. ముదితలకుచకుంభముల ప్రతిబింబంబు
లనఁ గుంభికుంభంబు లొనరి తనరి
కాంతలసితదంతకాంతిపైఁ బర్వ నా
మణిహేమదండచామరలు వొలియ
సుదతుల వాలారుఁజూడ్కుల మెఱుఁగులు
నెరసె నా నిశితాస్త్రనికర మెసఁగ
సతులనీలాలకద్యుతి దొంగలించెనాఁ
గప్పారి జల్లి తొంగళ్లు గ్రాల
తే. నమరరమణీసమేతులై యమరముఖ్యు
లమరి తమతమ రాజ్యచిహ్నములతోడ
నెలసి కర మర్థితోఁ దన్ను బలసి కొలిచి
నడవ శీతాద్రికభవుండు నడచెఁ బేర్మి. 36

వ. అయ్యవసరంబున. 37

క. సురవనితాకరచామీ
కరచామరపవనచలితగంగాజలశీ
కరనికర మడరి విద్యా
ధరఖేచరదివిజగణపథశ్రమ మార్చెన్. 38

వ. మఱియును. 39

మహాస్రగ్ధర.—
సితతుంగాంగప్రభాభాసితసురగరుడశ్రేణి సంధిల్లఁ బూర్ణా
మృతవారాశిప్రలీనామితజలబడబామేయవిభ్రాంతివిస్ఫ
ష్టతరారాజజ్జటాజూటసురుచులనజాండంబుసంధ్యాభ్రసంఛా
దితలీలం గ్రాలఁ దేజోధికగతి నడచెన్ దేవదేవుండు పేర్మిన్.

వ. ఇట్లు త్రిణయనుండు దినశుభప్రయాణంబుల హిమవంతం
బునకుం జనుదెంచె నంత్తం దుహినాచలాధీశ్వరుం డీశ్వరు
రాక యెఱింగి యాక్షణంబ మహోత్సవంబు సేయించిన. 41

సీ. మణిహేమరచితతోరణములుఁ బల్లవ
తోరణములు వస్త్రతోరణములు
మకరతోరణములు ముకురతోరణములు
వీథుల వీథుల వెలసి తనరె
వాతపూరణములుఁ గేతనానీకంబుఁ
గలువడగలు నెల్లకడలఁ బొలసెఁ
గస్తూరిస్రేకపైఁ గర్పూరమౌక్తిక
రంగవల్లులు నొప్పె నంగణములఁ
ఆ. గనకవస్తుపూర్ణకలశాలిపై మణి
దర్పణములు విచ్చి తద్ద వొల్చె
జగములందుఁ బేర్మి నెగడుపురంబుల
చెలువ మిప్పురమున వెలసె ననఁగ. 42

క. కలధౌతహర్మ్యములపై
గలివడగలు గలయ నెగసి క్రాలెఁ దదుత్సం
కలనకుఁ బురసతి దనమన
మలరి మొగిం జేతు లెత్తి యాడినభంగిన్. 43

గీ. అప్పురమున వణిగ్జను లాపణములఁ
గలయఁ బచరించి యున్న నిర్మలినరత్న
రాసు లొప్పె నుమావరురాక కర్థి
వెలయ నెత్తినరాగదీవియలువోలె. 44

వ. అంత హిమవంతుం డనంతసామ్రాజ్యవిభవాన్వితుండై పర
మేశ్వరునకు నెదురు సని సమ్మదరసపూరితుం డగుచు. 45

మహాస్రగ్ధర.—
ఫణభృన్నాథోత్తమాంగప్రకరమణినిభాభాసితోత్తుంగజూటా
రుణసద్ద్యోతప్రసంగారుణితబహుపదారూఢదేవాహిదిక్పా
రణసిద్ధాదిత్యయక్షోరగదనుజమునీంద్రప్రకాశాంగు ఘాలే
క్షణు వాణీంద్రామరేంద్రాగణితతను యశుం గాంచె
నద్రీశుఁ డీశున్. 46

వ. కని గిరిపతి నిరతిశయభక్తిపూర్వకంబున సర్వాంగీణప్రణా
ముండై వరదకరుణాభిషిక్తుం డగుచు నిజపురంబునకుం
దోడ్కొని చనుదేరం బరమేశ్వరుండు దత్పురప్రవేశంబు
సేయునవసరంబునం బౌరు లతిసంభ్రమంబునం బఱతెంచి. 47

మ. అమృతాంభోనిధిలో సితాసితసురక్తాంభోజముల్ పూచె
సమదాలాపవిలాసవాసదరహాసద్యోతితాత్మీయదం [నా
తమరీచిప్రసరంబులో వదనసందామేక్షణస్రగ్గరో
త్తమదీప్తుల్ దనరంగ నిల్చి రతివల్ తద్రాజమార్గంబులన్.

వ. ఇట్లు పురనారీనికరంబు రథ్యాపరివ్యాకీర్ణం బై నిలిచి. 49

క. దరహాసామృతమున నా
స్మరహారు మును స్నపన మార్చి మతి నయ నేందీ
వరములఁ బూరణ సేసిరి
పురసతు లుల్లమున నింపు వొంపిరి వోవన్. 50

వ. మఱియును. 51

చ. దళితసరోరుహాస్యలు సుధామయహర్మ్యము లెక్కి ప్రీతితోఁ
జెలు వగువల్లముత్యముల సేసలు సల్లిరి పాండురాంగుపై

నలిస తటిత్సితాంబుదగణంబు ఘనోపలవృష్టి రాజతా
చలముపయి న్మొగిం గురియుచాడ్పున సద్రుచు లుల్లసిల్లఁగాన్.

క. చెలువలు సూచిరి శివు నిరు
వలఁకుల హార్మ్యంబు లెక్కి వడి చూడ్కులు సూ
డ్కులతోడఁ బెనఁగి పొలుపుగఁ
గలువలఁ దోరణము లోలిఁ గట్టినభంగిన్. 53

క. లోలమతిఁ రెండుకన్నులు
జాలవు శివుఁ జూడ నని విచారించియొ తా
జాలకముకన్ను లన్నిట
నోలిన చనఁ జూచుచుండె నొక్కతె ప్రీతిన్. 54

గీ. అడ్డగోడలపై వ్రాలి యభవుఁ జూచు
సతులకుచములపై ముఖసరసిజములు
భాసురం బయ్యెఁ బూర్ణకుంభములమీఁదఁ
బసిఁడియద్దముల్ నిలిపినభంగివోలె. 55

చ. నుతనవయౌవనద్యుతి దనుద్యుతికిన్ మెఱుఁగిడఁ ద త్త
న్నుద్యుతి మణిభూషణద్యుతుల కొప్పముతో మెఱుఁగీఁగఁ
దన్మణి, ద్యుతులు నభోమణిద్యుతులతో నెనయై జనవక్త్ర
పంకజ, ద్యుతులకు నీ మెఱుంగు లొకయుగ్మలి వచ్చెఁ
బురారిఁ జూడఁగన్. 56

వ. మఱియును. 57

శా. ఆలోలాలసకుంచితాకులితముగ్ధాకీర్ణవిస్తీర్ణ లీ
లాలాస్యస్ఫురితాయతోన్మదవిశాలస్మేరవిస్ఫారదృ
గ్జాలంబుల్ గలయంగ విచ్చి విటమత్స్యవ్రాతముం దివ్య

చున్, రోలంబాలకి వచ్చి చూచె జితమారున్ జంద్రచూ
డామణిన్. 58

చ. నునుపుగఁ జందనం బలఁది నూతనమౌక్తికహారముల్ ఘన
స్తనయుగళంబుపైఁ బొలయ జాదులు వేణిఁ బెనంగఁ దెల్పు
తోఁ, గనుగవఁ గ్రాల దువ్వలువు గట్టి తదుజ్జ్వలకీర్తి మూర్తిసే
కొని సను దెంచులీల నొకకోమలి వచ్చె గిరీశుఁ గన్గొనన్.

చ. గురుకుచలిప్తసాంద్రతరకుంకుమచందనఘర్మబిందువుల్
దొరఁగ రతిశ్రమాకులిత ధూర్జటి నొక్కతె సూచుచుండెఁ
సరినఖరాగ్రనిర్దళితసక్షతజాతవిమిశ్రమౌక్తికో [గే
త్కరగళదుచ్చకుంభమదదంతియపోలె నచేతనస్థితిన్. 60

చ. కమలదళాక్షి సాలఁ దమకంబునఁ గూర్చు నిజేశుతోడఁ జి
త్తము దనివోవఁగా బహువిధంబులఁ గూడిన హృద్గతాను
రాగము వెలిఁ బేర్చునో యన నఖక్షతచుంబనరంజితాంగవి
భ్రమగతి వచ్చి చూచె నొకభామిని జంగమమల్లికార్జునున్.

గీ. మగువ జంగమమల్లయఁ దగిలి చూచి
యంద కన్నులు మనమును నంటియున్న
నచలభావన నిల్చెఁ దా నట్ల పరము
నభవుఁ గని జను లచలాత్ము లగుట యరుదె. 62

గీ. ముడువ నెత్తినపూవులు ముడిచికొనఁగ
మఱచి చేఁ బట్టికొనుచుఁ దన్నెఱుఁగ కర్థిఁ
బోలి చను దెంచెఁ ద్రైలోక్యపూజ్యు నచల
భక్తిఁ బూజింపఁ జను దెంచుభంగివోలె. 63

ఆ. కౌపు విచ్చి విచ్చి కప్పంగ మఱచి చేఁ
బొదివి పట్టికొనుచుఁ బొలఁతి వచ్చె

నెల్లసమయములకు నీశుండు వేల్పని
ముడియకట్టవచ్చు వడువువోలె. 64

గీ. చెలువ యొక్క_ర్తు గట్టినచీర వీడి
పడఁగఁ జనుదెంచెఁ దద్దసంభ్రమముతోడ
వరుఁడుఁ జూచుచు నుండునిర్వాణ భీతి
నట్ల శివుఁ గాంచి నిర్వాణ మగుట యరుదె. 65

సీ. వెలిమిడి నలికంబు చెలువంగఁ బోవుచ
తెలుపార మై నిండ నలఁదికొనుచుఁ
బూవులు దుఱుమంగఁ బోవుచవలగోట
దోఁపంగ ముందల దుఱిమికొనుచు
మోవి లత్తుక వూయఁ బోవుచ లాలాట
పట్టికఁ దిలకంబుఁ బెట్టుకొనుచుఁ
గాటుక మొదుచుచ కన్నుల నిడఁబోయి
పొల్తుక గళమునఁ బూసికొనుచు

ఆ. సితరుచీందుఖండశిఖినేత్రగరళంబు
లోడల జడల నుదుట మెడను దాల్చి
పొల్చు శంభునోర్తు పోలి చూపఱు దన
కెఱఁగుచుండ వచ్చె నీశుఁ జూడ. 66

తరువద. కడుఁ దోరమై పొల్చుకచకుచభరము
గటిచక్రభరము నగ్గల మైనవేగ
నడవంగ నేరక నయమున నంచ
నడలకు నందమై నడ తెంచుచున్న
మడఁదిఁ జూచినవిటమండలి యెల్ల
మారారిఁ గనుఁగొన మఱచెఁ దా నట్ల

వడి నింద్రియంబుల వశగతు లైన
వారికి శివుఁ గాన వచ్చునే జగతి. 67

క. హరుఁ జూచు మగుడఁ బ్రాణే
శ్వరుఁ జూచు మహేశుఁ జూచు వల్లభుఁ జూచుం
బోరిఁబోరిఁ జిత్తము నిల్వక
తరుణియ యొక్కర్తు వికటతాపసివోలెన్. 68

గీ. ప్రియునఖాంకముల్ గురుకుచద్వయముమీఁదఁ
గాంచి పేద నిధానము గాంచినట్లు
విచ్చి చూచుచుఁ గప్పుచు విచ్చి చూచె
దేవతాధిపు నమ్మహాదేవు నోర్తు. 69

క. వనజంబులుఁ గలువలుఁ బూ
చినకొలఁకులమాడ్కిఁ బెనఁగి చెలు వడరెఁ బురిం
జనపతులు సతులు నీశ్వరు
గనుఁగొనుచో వీథివీథిఁ గనుఁగవరుచులన్. 70

చ. స్ఫురదరుణాధరోరురుచిఁ బొంది కరం బనురక్తుఁడై సితే
తరనయనాతిభాతి నసితద్యుతిఁ జెల్వుగ నొంది నిర్మలో
త్కరదరహాసదీధితి సితప్రభఁ దాల్చి మహేశ్వరుండు త్రి
పురుషులు దాన యైనగతిఁ బొల్చెఁ బురాంగన లోలిఁజూచు
చోన్. 71

వ. మఱియునుం గొందఱు విదగ్ధాంగనలు సురవరులకుం బ్రతి
కరంబుఁ జూపుచు. 72

గీ. వెలిఁగి సూరెలఁ గాన దీవియలఁబోలు
నిధులు భూరుహములపయి నీడ గాఁగఁ

పుష్పకముమీఁదఁ గిన్నరుల్ వొగడు వచ్చు
ధనదు మననలకూబరుతండ్రిఁ గంటె. 73

గీ. తనసహస్రాక్షదీధితుల్ దనరి యాత
పత్రతతు లెల్ల బిల్వాతపత్రభాతిఁ
బడగ లెల్లను నేత్రంపుఁబడగలట్లు
యొసఁగఁ జనుదెంచువాఁడు దేవేంద్రుఁ గంటె. 74

ఉ. వేదము లాదిగా నఖిలవిద్యలు మూర్తులు దాల్చి కొల్వ ద
క్షాదినవప్రజాపతులు నాంగిరసాదిమునివ్రజంబు నా
హ్లాదముతోనుతింపఁగలహంసగతుల్ పొలుపొంద వచ్చువాఁ
డాదిజుఁ డాదికర్త చతురాననుఁ డాతఁడ వారిజాననా! 75

క. అరిశంఖకౌస్తుభంబులు
కరముల నురమునను దాల్చి కమలాహస్తసుధా
కరకుజసంభృతనవజల
ధరమో నా వచ్చుధరణిధరు హరిఁ గంటే. 76

చ. తనరజతాద్రితోన విదితంబుగ నీశుఁడు వచ్చెఁ బోల దెం
దును గిరు లేఁగనేర విది ధూర్జటినందియ కాదు నందికిం
గనుఁగొన నిట్టి దీర్ఘతమగాత్రము తెల్పును గల్గునే యనక్
ఘనవిధ మంది క్రాలువిషకంఠుమహోక్షము పెంపు చూచితే.

చ. వరవృషభేంద్రచిత్రితరవం బెసఁగన్ దొలఁకాడుగంగక్రొ
న్నురువులు మౌళిపైఁ జెదరి నూత్నలతాంతవిభాతిగాసుధా
కరకరజాలముల్ దిశలఁ గ్రాలెడుచామరపఙ్క్తిగా సురే
శ్వరహరిపద్మజుల్ పొగడ వచ్చునుమావరు శంభుఁ జూచితే.

వ. అనుచు మనోనురాగంబునం జూచుచుండి రంత కొందఱు
ప్రౌఢాంగన లీశ్వరు ననేకప్రకారంబుల నుపలక్షించుచు. 79

చ. ఉరురజతాద్రిపైఁ బొగడనుగ్రకరోన్నతుఁ బొందురాంగున
త్వరుణజటాచయావృతసితాహిఫణామణు లొప్పు శీతభూ
ధరవరహేమశృంగసువృతం బగునాకనదీజలంబు బం
ధురబహువర్ణవిస్ఫురితతోయజకోరకరాజి పెంపునన్. 80

చ. స్ఫురదురుఫాలనేత్రశిఖిఁ బూర్ణతరామలబింబ మొక్కఁ పా
ల్గరఁగె ననంగ నొప్పుశశిఖండము ముందఱఁ గాఁగి క్రమ్మును
త్కరవరతత్సుధారసముకల్లడి నాఁ దగి జూటపూరితా
మరనది వొల్చె నర్ధశశిమండలనిర్జరసింధుమాళికిన్. 81

వ. అని యి ట్లనేకవిధంబుల వితర్కించుచు వర్ణించుచుం జూచు
చున్న యవసరంబునం బరమేశ్వరుండు పౌరజనంబులనయనేందీ
వరంబుల నిజాననేందుచంద్రికాజాలంబుల నలంకరించుచుఁ
దదీయావలోకనామృతనయనకలశంబు లాత్మీయదయావలో
కనామృతానందరసాపూర్ణంబులు సేయుచు విపణిమార్గంబు
గడచి ప్రాలేయాచలచక్రవర్తి రాజమందిరంబుఁ బ్రవేశించి
తదంతఃపురాంగనాదత్తపంచమణిశేషాక్షతాకలితోత్తమాం
గుం డగుచుం జనుదెంచి కనకమయరమ్యహర్మ్యమణి
భద్రంబున రుద్రుండు వృషభేంద్రుం జేర్చి డిగ్గి నగపతిదత్త
సముత్తుంగమణిసింహాసనాసీనుండయ్యె నంత హిమవంతుండు
మృదునడుగులు గడిగి తదీయామలజలపవిత్రీకృతాత్మీయ
మందిరాభ్యంతరుం డై పరమానందంబున. 82

క. పరమేశ్వరుపాదోదక
పరివృతమై నేఁడు లగ్గఁ బావనమై సు
స్థిరమై మద్గృహమును మ
త్పురము శుభోన్నతిఁ ద్రిలోకపూజ్యం బయ్యెన్. 83

వ. అను చుండె నంతం దత్పురజనంబులు పరమానందరసప్రవా
హంబునం దేలుచు. 84

క. గిరిసుతకారణమున నీ
శ్వరు నింటికిఁ దెచ్చుకొనియె శైలేంద్రుఁడు సుం
దరవరతనయలఁ బడసిన
పురుషులు దా రెందు రాజపూజ్యులు కారే. 85

వ. అనుచు ననేకప్రధానసురపురుషులం దమతమరమ్యహర్మ్యం
బుల హరిపరమేష్ఠిపురందరాద్యమరనరుల విడియించి రంత
నటఁ బురాభ్యంతరబాహ్యోద్యానవనంబులం దఖిలజనంబు
లుం గ్రిక్కిఱిసి విడిసి తత్పురజనాభ్యర్చితు లగుచుం బరమ
సుఖలీలం బ్రవర్తించుచుండి రంత. 86

క. మృదుబలము లుర్విఁ గ్రిక్కిన
విడిసిన దశశతకరుండు విడియఁగఁ దనకె
య్యెడ నెడ స్థలక యరిగిన
వడువున నపరాద్రినందవనమున కరిగెన్. 87

వ. తదనంతరంబ. 88

క. పోంక నళినీరజస్వల
సోంకిన దోషంబు వాయ సూర్యుఁడు గలితా
శంక నపరాంబునిధిలోఁ
గ్రుంకెనొకో యనఁగఁ బ్రొద్దు గ్రుంకుడునంతన్. 89

చ. ఇనుఁ డోడఁగూడి రాక కుదధీశుదిగంగన రాగ మొందెనో
యన నెఱపంజ పర్వె నమరాధిపదిక్సతి దానిఁ జూచి వం
దినఁ దనుకాంతి మాసె ననఁ దెల్పుఱఁ జీఁకటి గప్పె నంబుజా
సనహరివిశ్వరూపయుగసంగమలీల నభంబు వొల్పుగాన్.

ఆ. కువలయారి షనియోఁ గువలయహితుఁ డగు
రాజు వచ్చె నని కరంబు నమ్మి
రమణలోక మెల్ల రాగిల్లున ట్లెటి
సంజ గలయఁ బర్వె సకలదిశల. 91

తే. చాలఁ బ్రియుఁ డగుశశినిశాసంగతాను
రాగరసమున సంధ్యానురాగ మడరి
కవయ నాచంద్రరజనీముఖముల నడరు
ఘర్మబిందు లనంగఁ జుక్కలు వెలిఁగె. 92

మణిగణనికరము. సరసిజహితుఁ డట చనఁ దరతర మ
త్యరుణరుచిఁ మెఱుఁ గడరుడు వడి నం
బరమున నుడుతతి ప్రవిమల మయ్యెఁ
నిరుపమమణిగణనికరవిభాతిన్. 93

క. కోకనదంబులు మొగుడం
గోకంబులు విరిసి దిశలకుం జన మెఱుఁగై
ప్రోకలు గొని మౌక్తికనిక
రాకర మనఁ దార లెసఁగె నంబరవీథిన్. 94

క. తఱిఁ దఱి నినుతో నడవకఁ
పిఱుఁ దెక్కినరుచులు దమము బిట్టడరుడు ని
వ్వెఱ నిండ్లలోన డాఁగిన
తెఱఁగున నుద్దీపదీపదీప్తులు వెలిఁగెన్. 95

వ. అయ్యవసరంబున. 96

సీ. హరి గడుఁ బ్రీతిఁ గస్తురి పూసెనో కాలుఁ
దర్థిఁగాలాగరు వలఁదెనొక్కొ

మహిషాసురుఁడు 'గర్దమం బాడెనో మహా
కాళి నీలపటంబు గప్పెనొక్కొ
మదహస్తిపై నలిమండలి ముసరెనో
బలి నీలభూషాళిఁ బొలిచెనొక్కొ

... ...

ఆ. భైరవుండు గృష్ణఫణిమయాకల్పముల్
దాల్చెనో యనంగఁ దరతరంబ
దలిచి తూరరానితఱచుతో నభమున
భూరితరమహాంధకార మడరె. 97

క. నుతవర్ణాంతరనిమ్నో
న్నతతలనిఖిలోచ్చనీచనానావస్తు
స్థితి సమము సేసె గతగా
రతఁ జీఁకటి దుర్వివేకి రాజ్యము పోలెన్. 98

తే. చీరి నేతితోఁ గాటుక చిక్క మెదిచి
నెఱయ బ్రహ్మాండకుహరంబు లెఱపిఁ గవియ
వరుసతో ముద్ద వరువడి వైచి కలయ
నీలి గుడిపినక్రియఁ జీకువాలు గవిసె. 99

వ. అంతం దెఱపి గని జారచోరాదిగూఢాచారు లత్యుత్సవం
బునం బ్రచరింప నుద్యుక్తులై. 100

ఉ. సన్నలువాఱఁ బల్కుచుఁ గుచంబులు సూపుచుఁ గెల్లగించి
క్రేఁ, గన్నులఁ దూరఁజూచుచు మొగంబునకుఁ మురిపంబు
దెచ్చుచుం, బిన్నట నవ్వును న్విడుచుఁ బెన్నెఱివేణులు
నప్పరించుచుం, జె న్నొదవించుచుం జఱభిచెయ్యెలుదాల్చిరి
జారకామినుల్. 101

క. జారపతిరాగరుతి గని
భోరన రాగంబుతోడఁ బొల్తుక సనియెన్
వారక ప్రియుపుత్తెంచిన
వారలతోఁ జనుటఁ గూర్చువారికిఁ జనదే. 102

క. ఆలోలదృష్టిసంజ్ఞల
బాలకి దగిలించి జారపతి రావించెన్
లీలానికేతనమునకు
నాలోకనవిద్య వడసినదియును బోలెన్. 103

వ. ఇట్లనేకు లనేకప్రకారంబులం గామకేళీలాలసు లగుచుండి
రంత నక్కడ. 104

చ. తమ మనునీలవర్ణపరిధానము వీడఁగఁ బూర్వశైలశృం
గము లనునున్నతస్తనయుగంబు దనర్పఁ జకోరబంధువ
ర్గము ముద మొందఁగా నిజముఖద్యుతి వెల్పుగ నిందుగర్భచి
హ్నము లభిరామ మయ్యె నమరాధిపదిక్సతికిం గ్రమంబునన్.

వ. తదనంతరంబ. 106

శా. పూర్వాంభోధిజలంబు లన్నియు వడిం బొల్పేదఁగాఁ ద్రాగి త
ద్గీర్వాణోరునదీజలౌఘముల కాక్షేపించి విన్వీథి న [తుల్
యౌర్వోర్వగ్ని రయంబున న్నెగసె నా నత్యంతరాగద్యు
పర్వం దూర్పునఁ దోఁచె జంద్రుఁ డెదలోఁ బాంథుల్ భయం
బందఁగన్. 107

సీ. సంధిల్లుపూర్వదిక్సతికటిమణికాంచి
రంజిల్లునాయకరత్న మొకొ
విలసిల్లునద్దేవివృత్తస్తనాంతరా
పూరితకాశ్మీరపుంజ మొకొ

తనరారునాహారి త్తరళాక్షీపరిపక్వ
బింబారుణాధరబింబ మొక్కొ
మేలిల్లునబ్బాలఫాలతటంబున
విలసిల్లురోచన తిలక మొక్కొ
ఆ. నవ్వ మొప్పఁ దనసమాగమంబునకు నా
రమణివలనఁ బర్వురాగ మొక్కొ
యనఁగఁ దరతరంబ తనరె నత్యరుణాంగ
భాతిఁ గువలయైకబాంధవుండు. 108

క. తనరాగంబునఁ ద్రిజగము
ననురాగిల్లెనొ జగంబు ననురాగముతో
ననురాగిల్లెనొ తా మఱి
యన జగములతోన చంద్రుఁ డనురాగిల్లెన్. 109

ఆ. పద్మరాగరాగభాతితో నాకాశ
జలధిజలములందు సంక్రమించి
చంద్రబింబకము నిశాముఖమున నొప్పె
విరహవిధురకోకవిహగలీల. 110

తే. తరుణతరశశిమండలాత్యరుణరుచుల
గొడగు లెదఁ గ్రుచ్చి వడినెత్తికొనిన సాంద్ర
తిమిరపటలంబు పొలుపారు దీపదీప్తి
పరివృతం బైనకజ్జలపాత్రవోలె. 111

తే. ఈశునుద్వాహమున కమరేంద్ర దిగ్వి
లాసవతి పైఁడిపాళియఁ బోసి తెచ్చు
పాదములొ నాఁగ రాగపూర్ణోదయేందు
బింబమునఁ బొందుకిరణాంకురంబు లెసఁగె. 112

తే. కరము రాగిల్లె రజనీముఖంబుఁ గాంచి
తమముఁ దత్కేశభర మని తాల్మి లేక
కముపఁ గరములు పైఁజాఁచి కామి యొఱఁగి
వెల్ల నైనట్లు శశి కడు విమలమయ్యె. 113

తే. ఉదయశైలంబుపై రాగ మొంది సకల
దిగ్వధూదేహములయందుఁ దెలుపు మిగిలి
వేదనాచ్యుతిఁ గువలయామోదవృత్తిఁ
జందనముఁ బోలి చంద్రికాజాల మొప్పె. 114

క. మేలుగ నెలకొన్నతమో
జాలముఁ బోఁదోలి యొసగెఁ జంద్రాతప మ
క్కాళిందీపూరం బఱి
నోలిన గంగాప్రవాహ మొత్తినభంగిన్. 115

క. తనసుతుఁ డగుశశిమెయి కఱఁ
గని చెచ్చెరఁ గడిగి పుచ్చెఁగా నని దుగ్ధాం
బునిధి నభంబున కెగసెనో
యనఁ జంద్రిక వర్వె సాంద్రమై విమలంబై. 116

తే. అష్టతనువృత్తి కెంతయు నలసి పరముఁ
డమృతకర మని సుఖతర మని సుధాంశు
తనువ దాల్చె నా వెన్నెల తరతరంబ
నిండి కడుఁ బిక్కటిల్లె బ్రహ్మాండ మెల్ల. 117

సీ. దుగ్ధాంబునిధి నిట్టఁ దోఁచెనో యని శేషుఁ
బాన్పుగా హరి నీటఁ బవ్వళింప
నోదవి సుధారస ముప్పొంగెనో యని
దేవతల్ దనివోవఁ ద్రావఁ దలఁప

దోలఁకాడుమిన్నేఱు వెలివిరిసెనో యని
లీల సురాంగన ల్తోల లాడఁ
బాదరసం బుర్విఁ బరఁగెనో యని సిద్ధ
నికరంబు కలశముల్ నించికొనఁగఁ

తే. పాండురాంగుండు విశ్వరూపంబు దాల్చి
యెలసెనో యని సద్భక్తు లెలమిఁ గొలువ
నఖిలజీవుల కానంద మతిశయిల్ల
నచ్చవెన్నెల విమలమై యలరి కాసె. 118

వ. తదవసరంబున. 119

క. వలరాజు రతియుఁ దమతమ
బలముల రతికలహములకుఁ బన్నించిరొ నాఁ
గలయఁ గయిసేసి విటవిటి
యలు నిలిచిరి పురమువీథియల నభినవమై. 120

వ. మఱియును. 121

తే. వీథివీథులఁ బుష్పలావికలు గలయ
నెత్తిపట్టినక్రొవ్విరియెత్తు లొప్పె
సతులపై నెలయునవ్విటసమితి సేయ
మదనుఁ డేర్చినయలరంపపొదులవోలె. 122

వ. అంత. 123

చ. అనుపమదివ్యమూర్తి దరహాస విలాసవిభాసి నిండుజ
వ్వని సుకుమారి తన్ను విటవర్గము నల్గడ వచ్చి ప్రీతితోఁ
గనుగొని మూరిఁజూడ నెడగానకసూరెలువాఱుచుండెమో
హినియునుబోలె నొక్కశరదిందునిభానన నిల్చి ముంగిటన్.

ఉ. అంగజరాగసంగతనిజాంగవిలిప్తనవాంగరాగదీ
ప్తిం గొరలంగ హారమణిదీధితులత్యరుణప్రభాతి లో
నం గలయంగఁ దారకగణస్ఫురితద్యుతి దాల్చి పొల్చుసం
ధ్యాంగనవోలె నొక్కవనజానన భోరన వచ్చె రచ్చకున్.

ఉ. కోమలసన్నుతాంగి మదకోకిలసుస్వన భూషణోరుహా
రామలపుష్పజాల సవిటాలిమదప్రవికిత్స కేసరీ
యామితచారుగంధి తరుణారుణపల్లవహస్త రాజకీ
రామృతవాణి పుష్పితలతాకృతి నొక్కత నిల్చె ముంగిటన్.

తే. సర్వలక్షణసంపూర్ణచంద్రవదన
నిండువెన్నెలలో నోర్తు నిలిచి పొలిచె
నమృతమథనావసరమున నమరకాంత
పాలకడలిలో నిల్చినభంగివోలె. 127

వ. మఱియు. 128

క. జారపతికడకు వెన్నెల
నారఁగ సితపుష్ప లేపనాంబరయుతయై
మారుఁ డమృతాంశురుచిఁ బోయి
గారంబునఁ బోసి నడపుగతి నోర్తరిగెన్. 129

చ. తగులము చేసి చేసి యెడద వ్వయి పోయిన డాసి క్రమ్మఱం
దిగిచి నయంబునం బెనఁగి తియ్యముఁ బెంచి విటేంద్ర
సంఘముం,మిగిలి చనంగనీక యొకమేల్తుక ఘూసయచూపి
చూపి ప్రీతిగ నెలయించుచుండె మరుదీమముపోలె ననేక
మాయలన్. 130

క. లీలాలోలాలసదృ
గ్జాలంబులు దగిలి మిగిలి చన కుడిగె విటేం

ద్రాలి వెలయాలి మ్రోలికి
జాలరి వలఁ దగిలి వచ్చు ఝషములపోలెన్. 131

వ. అయ్యవసరంబున. 132

ఉ. రోయిడఁ బంచువారు దగ రోసి లతాంగులఁ జూచి మెచ్చుచున్, రోయిడువారు నగ్గలపురోయిడ లంజల నప్పురంబులో, రోయుచు వచ్చువారుఁ గనిరో యుచితంబుగ నిచ్చి క్రమ్మఱం, బోయెడువారు రోయిడఁగఁ బొల్తులఁ గానఁగ రోయువారలున్. 133

వ. అగుచుండునంత. 134

సీ. నేలయు నింగియుఁ దాలముల్ వాయింప
నెండమావులఁ బట్ట బండతలయు
మ్రోఁకాలు ముడివెట్ట రోఁకటఁ జిగుళ్ళులు
గోయఁ జట్రాతిపైఁ గ్రుంగ నిడుపు
లేక చిత్రము వ్రాయ నాకాశమునఁ దాఁప
రము లిడ మంచుఁ గుంచములఁ గొలువ
నేనుంగుపురు డోమ రా నారఁగొన గాలి
గం టిడ నినుమునఁ గట్టు దాల్పఁ

ఆ. నీరి నడుము దెంప నేలఁ దెన్నుండిచే
వెల్పఁగలియుఁ దచ్చి వెన్న గొనఁగఁ
గడవ నేర్పు గలిగి కందువమానేఁడై
కత్తిగొంటులయినయత్తగంతు. 135

వ. ఎడకొర కెడసొచ్చి చిల్లతర్కంబు లాడుచు లోవెల లాడ వెడం బలికి తగ లోవెలలు గొన బాడతికార బుజ్జగించుచు.

ఉ. వంచన లేదు బిడ్డగలవా రౌరు లేవురు దార నేఁటిరే
యించుకసేపు వోపుటయు నెల్లియు పిల్తుము వారు మమ్ము ర
క్షించుటగాదె యర్థ మొరుచేఁ గొన నిచ్చుట దమ్ము బల్మిఁద
క్కించిన దీని కేమియునుఁ గింకపడం జన దల్లు రిత్తఱేన్. 137

వ. మఱియుం దక్కోపక పైనడచు బోజుంగులం గనువలి లేక
తూల నోదరుచు. 138

మ. భయమే పెట్టనివారిఁ బిల్వ మనఁగాఁ బైవచ్చి మీ రిన్ని బూ
మియ లాడం బనిలేదు పాఱు మవుఁబో మేలయ్యె నొడ్డించి
లం, జియతో నుండఁగవచ్చె నెట్టిబొజుఁగో చీకష్ట మీకున్న
రాజయినం బిల్తుమె యెల్లప్రొద్దుఁ జనునే యాలంబులం
దొట్టులన్. 139

క. పురులు గలఁ డిచ్చు నని తన
పురు లెఱుఁగక పిల్తు మేముఁ బుడుకక తానుం
బురులపాడికట్టి మెఱయుచుఁ
బురు లీకయ తక్కిపోయెఁ బురినమ్మి క్రియన్. 140

వ. అని తలవీండ్లన పాయంబలికి నిజనందనల బుజ్జగించి వెలి
యాలికేనంబు లలవడ నోజగొల్పుచు. 141

చ. కలువక కల్పినట్లు దమకం బెదలేకయుఁ గల్గినట్లు చేఁ
గలవిటునర్థ మంతయును గైకొనునంతకుఁ బొచ్చవోక చేఁ
గలపురు లేఁదుదుర్ విడిచి గ్రక్కున నెక్కడిదేనివానిఁగాఁ
దలఁచు ధనేతరుర్ మదనుఁ డా నొరుఁ గల్పమి నేర్పు
వేశ్యకున్. 142

చ. పలుచనిపూఁతలుర్ మెఱుఁగుఁబండులు నున్నని కోరకొప్పు
లుర్, బలుకులతీపుఁ జెన్నుఁ బొరపచ్చెముఁ బొచ్చము

కాఁగ మాయలఁ, లలనలఁ దేర్పఁ జూచుమగలంజియలం
గని వారిపొంతఁ బోవలవదు రొక్క మీఁగలుగువాఁడె
మనోజుఁడు గూలియాలికిన్. 143

వ. అని లంజకానిరీతి నూల్కొలుపుచు నుండి రంత నందుల
నాయకస్త్రీలమరకటకు సమూహంబులందుం దమ వయో
రూపగుణంబుల కనురూపంబు లైనబోజంగుల రోసి రోలు
గొనం దొడంగి రంత. 144

సీ. కమియనిలేని శృంగారాతిచేష్టలఁ
బచరించుచుండు నాభద్రు నొల్ల
మృదురేఖ ననురక్తిఁ బొదలించి రసమెల్ల
గాలించికొనునో పాంచాలు నొల్ల
ధన మెక్క నీగియ తగులుగా రతిబెట్టి
దము సేయునట్టి దత్తకుని నొల్ల
మన సీక మందుల మాయల మరిగించి
కారించు నాకూచిమారు నొల్లఁ

ఆ. గలిచి తాల్మి గల్గఁ గలిపించి బేటంబు
సలుపు నెదురుఁ దన్ను గలిచెనేనిఁ
దానుఁ గలిచెనేని దగ నిచ్చు నయవిదుఁ
డనిమనోజ్ఞు నొక్కవనిత గలిచె. 145

వ. అనుచుఁ గొంద ఱమరస్త్రీలు వంచనలేక పల్కుచు మనః
ప్రియులు వొలయక కట్టలుక చేసిపోయిన విరహపరితాపం
బునం దురటిల్లి నిజాంతర్గతభేదంబులు ప్రియవయస్యలచే
నెఱింగించుచు. 146

క. తనహృదయమునం దెన్నఁడు
నను నించుక వొంద నీఁడు నాయెదలోఁ దా
ననిశము నుండు నిదేమిటఁ
జనునని మది నున్నవిభుని సతి నెగ్గించెన్. 147

క. కని కోఁతదవ్వ వెండ్రుక
గొన నేయం దాన నేర్చుఁ గుసుమాస్త్రుఁడు నా
మనమునఁ బాయనిమతి నురి
యును దాఁకక నన్ను తాఁక నుఱియుచునునికిన్. 148

చ. స్ఫురదురుకాంతి నీమొగముఁ బోలఁగ నోపక వందుచున్న
చం,దురుఁ డెవఁ బోలఁ గంటి నని త్రుళ్ళెడు నిప్పుడు నీదు
వక్త్రపం, కరుహ మవారితాశ్రుజలకజ్జలసంగత మైనఁజూచి
సుం,దరి వల దేల యేడ్చె దని తత్సతి నొక్కతి వల్కెఁ
బెల్కుఱన్. 149

వ. మఱియు నంద కొందఱు దమవలచుచెలికత్తెల వలచు
బోజుంగులం దెలిసి తెలియనివారి ననునయరీతి నాక్షేపిం
చుచు. 150

చ. కలుచుట దోసమే మగలఁ గల్వక యాందురుఁ దొల్లి యాం
డురం, గలుతురె తక్కు లేక నినుఁ గల్చుడు నేరమి గాఁ
దలంచియే, యలుగుదు మ్రొక్కినం దెలవ దాఁటది గీడ్పడ
మ్రొక్కుఁగాక నిం,గొలుచునె కల్చునారియెడఁ గోఱడ
మెప్పుడుఁ జేయు డొప్పునే. 151

క. ధృతి దక్కి మ్రొక్కి పైపడి
మతి గీడ్పడి తెలప నలుక మానక సౌభా

గ్యత మెఱయుచునికి నీ వా
సతికిం బ్రాణేశుం డగుట సార్థక మయ్యెన్. 152

చ. కనుకనిం దోలి దాని దెసం గన్నులం జూచినవాని నేయు నా
మనసిజుం డంచుం గోయిలలు మట్టు నలుల్ నవయించుం దెమ్మె
రల్, గనుకని నిన్ను నిప్పు డిది గన్నులం జూచినదాని నేసె
నా, మనసిజుం డంచెం గోయిలలు మట్టె నలుల్ నవయించెం
దెమ్మెరల్. 153

చ. అమరంగ నీ వనంతవిరహానలపూరిత మైనదానిచి
త్తమున రమించు ప్రీతి నవదాహకరం బగునీమనంబులో
నిమిషముం బొంగె దట్టె యిది నీ కలుగంజను నైనం జాలనే
రమి యొకచో సహించియును రమ్ము దయన్ సుభగైక
భూషణా. 154

తే. నీవు దక్కిన దక్కదు జీవ మీవు
దక్కకున్నను దక్కు నిత్యంబు బురుడు
వారి కెడయైన మట్టి జీవంబుతోడ
నునికి సతితప్పు నీ వల్గియుంట దప్పె. 155

వ. అని యనేకప్రకారంబుల ఋజువక్రోక్తిభేదంబుల నేసున
యించి విటవిటీజనంబులం గూర్చుచుండి రంత నటవిటగోష్ఠి
యందు విటవిదూషకనాగరకపీఠమర్దకులు చతురోక్తి పరి
హాసోక్తి వక్రోక్తి గ్రామ్యోక్తులం దగిలి సంభాషించుచుం
దమతమ మనోవ్యాపారంబు లెఱింగించుచు నొండొరుల
సంతరించుచు. 156

క. వెలయంగ సుజనులమనమును
వెలయాండురజవ్వనంబు వెన్నెల తెలుపున్

జలిగాలితనువు నిర్ఝర
జలముల తెలివెల్ల సర్వసామాన్యంబుల్. 157

ఉ. భావజుకేళి నచ్చుపడి పైపడి తద్విటు నిచ్చఁ గూడి రాఁ
గా వివిధోపచారములఁ గామసుఖంబులు సల్పి పుచ్చి తా
రోవెల నీగి వేఱొకని రోయుఁ దగక్ వెలయాలికూటముం
బూవుల మేలికంపుఁ దమపొందునకా కటమీఁద నిల్చునే.

క. చెఱకునఁ బుచ్చక రిమ్ములఁ
దఱిచిన రసమాననిగతిఁ దరుణుల నెటు చే
వెఱ వాపక సంగతి కే
డ్తెఱనేసి మనోరథములు దీరునిఁ బడయుఁక్. 159

క. వరసతి సురతకళాగమ
పరిణతుఁ డగువిటునిఁ గూడి పాయదు మఱి డె
ప్పరమునఁ బాసియు నెన్నఁడు
నొరుఁగవయదు జున్ను దిన్నయొట్టియవోలెక్. 160

క. తనమతి సతిరతి పతిమతి
కనుకూలముగా నిరీక్షణాలాపాలిం
గనచుంబన వరకరుణా
సనవిద్యలు గూడునేని సమరతి వడయున్. 161

ఆ. మరణకాల మైన మఱిజన్మదేశంబుఁ
దలఁచు నుష్ట్రి మట్టితలఁపు దలఁపె
యధిపుఁ బాసినపుడ యలఁదురవలవదె
మెలుత మెట్టఁబడినమీనువోలె. 162

క. ఈగికిఁ గలుచుహారిద్రా
రాగం బది నిల్వ దెయిది రతి మేడ్పడి సం

భోగగతిఁ గలుచువిటునివి
రాగం బడి నిల్పు భావరసజననంబై. 163

క. విరహమునకంటె దుఃఖముఁ
గరమిష్టము గవయఁ గాన్పుకంటె సుఖంబుల్
బరికింప నొండు లే దిది
పరమార్థ మమర్త్యమర్త్యఫణిలోకములన్. 164

క. ఇలఁ బుట్టదు పుట్టియుఁ దా
నిలువదు నిలిచియును నొక్కనిజమునఁ దిరమై
కలదాఁక నెయిద నేరదు
వెలయాండురకలుపు మగలవిడుపును సతులన్. 165

తే. వలను గలదేని రూ పేల వలను గలిగి
రూపు గలదేని వల నేల రూపు వలనుఁ
గలకళావతిఁ గలిపించి కలిచి యుండె
నేని గామసుఖం బెల్ల వానియదియ. 166

చ. కర మభిలాషులై బహుముఖంబులఁ గూర్చినఁ బెద్దగాదు దా
రరగొన కిచ్చినం దఱిగ దన్యభవార్జితవిత్తసంఖ్య సా
గరము నదీప్రవాహములఁ గప్పిన నెక్కుడు మేర కాపయో
ధరబడబానలార్కతతిఁ ద్రావినఁ దక్కున గానిమాడ్కియై.

క. ప్రాలు గలవాఁడు ధాన్యము
పోలె సుసేవ్యుఁ డగు నరుఁడు పొలుపుగ మేనం
బ్రాలు దొలంగుడు నుముకయ
పోలె నసేవ్యుఁ డగు నెట్టిపురుషుండైనన్. 168

ఉ. వాలిక లంబుజాక్షులు వంకలు భ్రూలత లంద డెందముల్
సోలఁగ నున్పులంద వలిసన్నులు సిక్కనితాలు సూడఁగా

బాలస మంద చిత్తరతిఁ బ్రౌఢలు గావున నొక్కభంగిఁ బాం
చాలునకైనఁ గాంతలనిజం బిదియట్టిది నాఁగఁ జాలునే. 169

వ. అని యిట్లనేకప్రకారంబులం గామతత్త్వమతభేదంబుల
గోష్ఠీవాదంబులు సేయుచుం దమతమ వలఁకు లెన్నుచుండి
రంత విటవిటీజనంబులు రతికేళీరతికలహానునయాద్యనేక
విధనిధువనక్రియలం బ్రవర్తింపఁదొడంగిన. 170

క. రాగరసాంబుధి గామర
సాగణితామృతము వడయ నన మథియింపం
గా గజ్జిల్లురవం బనఁ
గా గళరుతు లెసఁగె లంజికావాటికలన్. 171

మ. గళనాదంబులు శుష్కరోదనముఁ జీత్కారంబు హుంకా
రసం, కలితాహాసముఁ దాడనప్రహరణోగ్రధ్వానముగ్
సంత్రుట, ద్వలయారావము దూషణస్వనము నావారాంగ
నామందిరా, వలి నొక్కుమ్మడి మ్రోసెఁ గామ కలహోద్వా
ద్యారవాభంబులై. 172

తే. నెగడు పేర్చిందు లనువిడినీరఁ బ్రియుఁడు
గరజహాలముల పైపూఁత గలయఁ గలచి
కామబీజము లలుక వేగమున మొలచు
మొలక లన మేన నిండ ముత్పులక లెసఁగె. 173

క. తరుణిపదాహతిఁ బతిమై
నురుతరపులకాంకురంబు లొగి నెగసెం ద
చ్చరణస్పర్శనసుఖవి
స్ఫురణ నశోకాత్ముఁ డగుట సూచించు క్రియన్. 174

తే. ఒక్కనెపమును లేక నన్నున్నయట్టి
పాసిపోయెదు పోయినబాస చూడ
నలుక తెలఁగు గా దిది యేమి యనుచు నధిపు
చేయు విడుచుచుఁ గోమలి జీవి విడిచె. 175

శా. భ్రూలాస్యం బధరోష్ఠకంపము ముఖాంభోజాతసౌరభ్యమా
లోలాలోకనవక్త్ర మొక్కొకఁడచాలుర్ నొంప నీయల్కవోఁ
గా లీలావతి దీనిపై మగుడ నీకన్నీరు లింకేల న
న్నేలా యెుల్లక పుష్పబాణునకుఁ బట్టీఁ జూచితే నిర్దయన్.

మ. ఒకయన్యాయము లేదె యెవ్వరికి నే నోటంబుతో
మ్రొక్కనో, డక లె మ్మిప్పటి కింత సైఁపు మిట గష్టంబె మనం
బింక నా: లికిఁ గట్టాయము సేయుచుండు డిది మేలే నీ
కనుం బుష్పసాయకతాపంబు సహింపకోర్తు సురత్తైకాసక్తి
దీనాస్యయై. 177

తే. విరహకాలంబు మరుబాణవితతిఁ గొన్న
గంటు లన్నియుఁ బ్రియుఁ గూడి కైపు మిగిలి
పెనఁగునెడ నెట్టవిరిసె నా వనితమేనఁ
గలయ నవనఖదంతవిక్షతము లడరె. 178

సీ. అలక లళితరుణుల దార్చుచుఁ దారాడి
చూపున ర్తకు లన నుడిసె బొమలు
గళనాదమున గీతి గాయనసింహంబు
లనఁ గ్రమ్మునూర్పు లందంద చెలఁగె
వలిసన్ను లనుకోకముల నూఁచి యాడులేఁ
దరఁగలు నాఁగ ము త్తరఁగ లెసఁగె

వరలంబనము లనువాద్యంబులకు నెత్తు
వెట్టుతాళము లనఁ బేరు లడరె

తే. మొనసి మొలనూలిమువ్వల మొరప మమరె
మసఁగువిపరీతరతి యనుమలయపవను
వేగమున సోలియాడు లేఁదీఁగ యనఁగ
నమరి కౌఁదీఁగ వెస ననియాడుచుండ. 179

మ. గళనాదంబులు మంజుగానములు గాఁ గాంచీలసత్కింకిణీ
కలనాదంబులు హృద్యవాద్యములుగా గాంతోరుపీఠోన్నత
స్థలరంగమ్ములఁ గాముఁ డన్నటకుఁ డొజ్జం గూడ నాడింపఁగా
లలనాపాత్రము లాడి రొప్ప రతిలీలాలాస్యలోలాస్యలై.

వ. ఇట్లు కాముకకామినీజనంబు లనవరతసుఖసుధారసప్లవప్లా
వితు లగు చుండి రంత. 181

చ. అరుణకరోత్కరాభిహతి నన్నను కయ్యేడు సాంద్రచంద్రికాం
తరమునఁ దూరి తూఱి నవతామరసేద్ధసుగంధసద్రజః
పరివృత మై నయంబునఁ బ్రభాతసమీరణ మంత వీచె ద
త్పురిసురతశ్రమాకులవధూతనుఘర్మకణాపనోదియై. 182

క. ఈహరుఁ డగసుత నేఁడు వి
వాహంబై పడయు మాకు వల్లభుఁ డని యు
త్సాహమునఁ జెలఁగుగతిఁ బురి
గేహంబులఁ జెలఁగెఁ గలయఁ గృకవాకంబుల్. 183

క. తొలుకొని కుక్కుటరవములు
చెలఁగుడుఁ దదనంతరంబ చెలువుల నదులం
గొలఁకుల వనముల నత్యవి
రలమై బహువిహగనివహరవములు సెలఁగెన్. 184

క. మెలుఁతుక కుముదంబునరే
కులపైఁ బడియుండి మ్రాపు కుముదంబునరే
పలరెడు నలితామరలను
నలుగడఁ బఱతెంచి మూఁగు నలి తామరలన్. 185

తే. ఇనుఁడు దనదీప్తిఁ దనచేత నిచ్చిపోయి
మఱవ కేతెంచి నిజరుచి మగుడఁ గొనినఁ
దెలివి చెడి తెల్లనై రనుపలుకు జగతి
నిలుపుగతి దీపకళికలు వెలరువాఱె. 186

తే. రవిపదాహతిఁ జెడి యుండురాజువోలె
నని సరోజము లొందఁ జక్రాహ్వయముల
జెట్ట లాడుట కవి వికసిల్లుటకును
వెల్లనైనట్లు చుక్కలు వెలరువాఱె. 187

తే. రాజురుచి వాయఁ గువలయరమణిఁ దఱఁకి
కలయఁ దమ్ములమొగముల నెలమి మిగిలె
శీతకరుఁ డైనరాజు వాసినధరిత్రి
వండుఁగా కెందు దాయలు వగతు రెట్లు. 188

చ. కుముదముతో నలందురఁ జకోరము లబ్జినితోన పొంగఁగో
కములుహిమంబుతోన చనఁ గౌముదిగానముతోఁ జెలంగవా
ద్యములమృతాంశుతోనడఁగఁదారకముల్ నిశితోనపాయఁగా
దమ ముదయాద్రి యెక్కెఁ బటుధాముఁడు రాగముతో
వెలుంగుచున్. 189

తే. అస్తగిరిఁ బొందె రా జుదయాద్రి నెక్కె
నినుఁడు దేజస్వు లగువారి కెల్లప్రొద్దు

మానితం బగునిల నొక్కమాటపొందు
హానివృద్ధులు సూచించునట్లవోలె. 190

ఆ. హరువివాహమునకుఁ గర మనురక్తుఁడై
వరుస జగములెల్ల వసుమయంబు
సేసెనో రయమునఁ జిత్రభానుఁ డనంగ
వసుసమూహిఁ గప్పె వసుధయెల్ల. 191

క. మునిజనదత్తార్ఘ్యకుచం
దనవశముల జగములెల్లఁ దడిసెనొ లోకం
బినుఁ డుదయింపఁగ రాగము
దనరెనొ నా నరుణకిరణధామము పర్వెన్. 192

క. సరసిజరాగావహమై
సరసిజరాగాత్మకప్రచరశోభితమై
యరుణద్యుతి భాసురమై
యరుణద్యుతిభాతిఁ బ్రకటమై భువిఁ బర్వెన్. 193

వ. తదవసరంబున. 194

మ. భవరౌద్రాశనిపాతభీతసుమహద్బద్ధాచలేంద్రాశ్రయా
ర్ణవగంభీరు నుదారు ధీరుఁ బరమానందాత్ము సంకల్పసం
భవబాణేంధనదావపావకు జగత్ప్రఖ్యాతకీర్త్యంగనా
ధవు నజ్ఞాతతమఃపతంగు శివతత్త్వజ్ఞానసన్మానసున్. 195

క. జనవినుతు సితయశోనిధి
ననుపమశుభమూర్తి మల్లికార్జునమునినా
థు నపారఘోరభవదుః
ఖనివృత్తుఁ గళానిధానుఁ గైవల్యరతున్. 196

మ. పరవాదీంద్ర ఘనాఘనానిలు జగద్భ్రాజిష్ణు నర్ధేందుశే
ఖరు ధర్మజ్ఞు మహీసురేంద్రు బుధలోకస్తోత్రపాత్రుఁ మనో
హరు సద్బ్రహ్మతపోధనాదినిధి నార్యశ్రేణివర్యుఁ మహా
పురుషుఁ జంగమమల్లికార్జును జగత్పూజ్యప్రభాభాసితున్.

క. సజ్జననిధాను విబుధా
పజ్జలనిధికుంభజప్రభావు శిశిరభూ
భృజ్జాతాధిపసన్నిభు
హృజ్జన్మాస్త్రానభిజ్ఞు నీప్సితఫలదున్. 198

వసంతతిలకము.—

కారుణ్యమూర్తి నవికారు నగేంద్రధీరుఁ
మారారి సర్వజనమాన్యు వదాన్యమాన్యుఁ
నీరేజపత్రనిభనేత్రు జగత్పవిత్రుఁ
బ్రారబ్ధపుణ్యు మితభాషు గుణాభిలాషున్. 199

గద్యము. ఇది శ్రీమజ్జంగమమల్లికార్జునదేవదివ్యశ్రీపాదపంకజ భ్రమరాయమాణ కవిరాజశిఖామణి నన్నెచోడదేవప్రణీతంబైన కుమారసంభవం బనుకథయం దష్టమాశ్వాసము.

శ్రీ ర స్తు

కు మా ర సం భ వ ము

న వ మా శ్వా స ము

శ్రీరామాసంచితవిపు
లోరస్స్థలు నిర్మలాత్మ యోగసుధా కూ
పారసుధాకరుఁ గవినీ
రేరుహరవి దివ్యమునివరేణ్యు నగణ్యున్. 1

వ. హరిపరమేష్ఠిపురందరాద్యమరవరసహితుం డైన యీశ్వరునకు హిమవంతుండు సుప్రభాతార్చనాదివిధి నభ్యర్చితుం జేసి వివాహమండపంబు నిర్మింప నుద్యుక్తుం డగుచు నాక్షణంబ. 2

సీ. కనకాచలము నెలకట్టయ్యె నవరత్న
వర్గంబు నవరంగవల్లు లయ్యెఁ
గల్పకుజంబులుఁ గంబంబులుగ మీఁదఁ
గల్పలతాతతిఁ గలయఁ బర్వ
సుందరం బగుపచ్చపందిరియును దోర
ణంబులు నయ్యె దివ్యాంబరములు

గంబకట్టులు మేలుకట్లును నయ్యెఁ దా
రకములు మణివిలంబకము లయ్యె

ఆ. నమృతరసరసాయనాబ్ధులు పూర్ణకుం
భంబు లయ్యె నిందుభానుమండ
లాలి దర్పణంబు లయ్యె సర్వేశును
ద్వాహమండపమునఁ దమకుఁ దార. 3

తే. విస్తరం బయ్యెను బరుసవేది వేది
యయ్యెఁ జింతామణులు వెలయంగ మీఁదఁ
నౌషధులు నిధులుదీపము లయ్యె ననలుఁ
బొలసి వరహోమకుండమై వెలుఁగుచుండె. 4

వ. తదనంతరంబున హిమవంతుండు దైవజ్ఞనియుక్తుండై హైమ
వతిం గైసేయుం డని విదగ్ధాంగనల నియమించిన నక్షణంబ
నవరత్నరంగాతిసుందరం బగు చంద్రకాంతమణిమయ మజ్జన
వేదికాతల్పంబున నగజ నునిచి హంసోదకంబు లగు తీర్థ
సుగంధోదకంబు లగు మజ్జనం బొనర్చి నైపథ్యనికేతనంబు
నకుం దెచ్చి దివ్యాంబరాలంకృతం జేసి. 5

తే. మజ్జనం బొప్ప నాడి నిర్మలిన మగుదు
కూలములు గట్టి పొల్చెఁ గుత్కీలతనయ
వర్షసమయము పన శరద్వ్యాప్తి వెలుఁగు
కాశసంకాశ మగుమహీకాంతవోలె. 6

వ. మఱియును. 7

తే. అలికులాన్విత మగువికచాంబుజంబు
జలధరంబులో వెలువడుచంద్రమండ

లంబో నా నొప్పెఁ గుటిలాలకంబు లోలి
దీర్చి సఖు లర్థిఁ జూడ నద్రిజమొగంబు. 8

వ. అయ్యవసరంబునం దత్సఖు లగజసర్వాంగకానూనప్రభాప్రభావప్రసరంబు దమచూడ్కుల కక్కజంబై వెక్కసం బందుచు. 9

సీ. మణిభూషణప్రభ మాయించుఁ దనుకాంతు
లనులీల మేనఁ జందన మలంది
కచలీలభాతి చీఁకటి గొల్పు దెస లను
కరణి వేనలి జాదివిరు లమర్చి
యాననద్యుతిఁ గప్పు నమలాక్షదీప్తు ల
న్గతి నంజనము గన్నుఁగవ నమర్చి
దరహాసరుచి వరాధరకాంతి మాన్చు న
వ్వడువునఁ గెమ్మోవి వన్ను పూన్చి

తే. పోలఁకు లన్నింటికినిఁ బోలుపొందు గాఁగ
నెఱయఁ గైసేయునెపమున మిఱువుసేసి
మేర కగ్గలమై పర్వు మెఱుఁగు లెల్ల
వరుస నలఁతికిఁ దెచ్చిరి వెరవు మెఱసి. 10

చ. అలకలకాంతిఁ గప్పె లలితాక్షవిభూతి నిజాలకాక్షసం
చలతరదీప్తిఁ గప్పె విలసస్మితదీధితి పర్వి లీలతో
నలికుటిలాలకాక్షదరహాసగభస్తి నుతాధరారుణో [న్.
జ్జ్వలరుచిఁ గప్పె నన్నిటికి వన్నువు వెట్టినమాడ్కిఁ బోల్పుగా

వ. అయ్యవసరంబున. 12

సీ. శృంగారరాజ్యలక్ష్మికి ముడిఁ గలపిన
గతి హంసతిలకంబుఁ గబరిఁ బూన్చి

మరురాజధానికి మణివప్ర మిడుగతిఁ
గటి నూత్నరత్నమేఖల యొనర్చి
యెలదూఁడు చక్రకములకు మేపించిన
గతి హారలత సన్నుఁగవ నమర్చి
సౌభాగ్యలావణ్యసతులఁ దూన్చియ చూచు
గతిఁ గర్ణముల వస్తుఖచితకర్ణ
తే. పూరములు వెట్టి తూఁగాడఁ బొలుఁతు లొండ్లు
లవయవంబుల కన్నింటి కవయ మైన
పసదనంబులు నూల్కొల్పి భావ మెసఁగఁ
జేసి రుమకు శృంగారంబు చెలువు మిగుల. 13

క. తొడవులు తదవయవములకుఁ
దొడవులొ సతియవయవములు దొడవుల కమరం
దొడవులొ యని తర్కించుచుఁ
బడఁతులు గైసేసి రచలపతిసుత కెలమిన్. 14

క. మలయజపంకము నునుపుగ
నలఁదినమైదీఁగ వెలిఁగె నంగజరాగా
మలమణిశిలాకపయి వె
న్నెల పర్విన కరణి ధారుణీధర సుతకున్. 15

క. లలితాంగంబుల నన్నిటఁ
గలయఁగ మణిభూషణములు గదిసి బెడంగై
వెలిఁగె నగరాజనందన
పొలుపుగ నవకల్పలతిక పూచినభంగిన్. 16

వ. ఇట్లు గైసేసి సతు లగజకు నిలువుటద్దంబు సూపిన. 17

క. ఆరమణిసుందరాకృతి
గారవమునఁ దగులు మిగిలి కన్గొన నాశ్రం
గారాధిదేవతాకృతి
నారయఁ బ్రతిబింబ మెసఁగె నద్దములోనన్. 18

వ. అంత హిమవంతుఁడు గౌరీదేవి నుద్వాహమండపంబునకు రావించిన ననేకమణిభూషణప్రభాభాసిత యగుచు. 19

చ. ననిచినకల్పవల్లి మదనాగగతిన్ నడపాడఁ జొచ్చెనో
యనఁ జనుదెంచెఁ గండవడ మల్లన వెల్వడి బాలికాలితో
ఘనపటలంబు వెల్వడు వికాసితతారకసంభృతేందులే
ఖ నయముఁ గ్రేణిసేయుచు నగప్రియనందన చెన్ను వింతగాన్. 20

సీ. శ్రీభారతీసతుల్ చేరి కెలంకుల
మణిదండహేమచామరలు వెట్ట
శచి యాదిగా సురసతు లెల్ల దర్పణాం
బరభూషణాదులు వట్టి రాఁగ.
ధర్మచారిణి యరుంధతి యాదిగాఁ బేరఁ
టాండు రై మునిపత్ను లడరి నడవ
సురనరకిన్నరగరుడాసురోరగ
స్త్రీ లర్థితోఁ గొల్చి మ్రోలరాఁగ
ఆ. శారదేందురుచుల సౌదామనులు మృదు
లతలు మణిగణములు సతులరూపు
దాల్చి వచ్చి రనఁగఁ ద్రైలోక్యలావణ్య
రసముఁ గామరసము రాగరసము. 21

ఆ. పొంగి మేర దప్పి శృంగారవార్ధియై
కువలయమున వెల్లిగొనియె ననఁగ
వచ్చె నర్థితో వివాహమండపమున
వలయ నచలచక్రవర్తితనయ. 22

వ. ఇట్లు చనుదెంచి వివాహమందిరానూనమణికనకాంబరోద్గతానేకవర్ణంబుల కాత్మీయాంగప్రభ వన్నె వెక్కించుచును సుచితాస్థానం బగునిజజనకుమారుపీఠంబున నుండెనంత నిటలతటాంబకునభ్యంగనోద్వర్తనస్నానానంతరంబున. 23

సీ. స్ఫటికాద్రిమీఁద విభ్రాజిల్లు వస్తుశృం
గంబు నా రత్నజూటంబు పూన్చి
శారదాభ్రంబుపైఁ జంద్రిక పర్వినా
నునుపార మేనఁ జందన మలంది
హైమాద్రితటమున నౌషధీలతికలు
ననిచె నామణిభూషణములు దొడిపి
రజతాద్రికెలఁకుల రాజార్కబింబంబు
వెలసె నా వజ్రకుండలయుగంబు
తే. చెవుల నిడి శీతనగమున శిశిరపటల
మావహిల్లె నా విమలదివ్యాంబరములు
భావముగఁ గట్టి పెండిలిపసదనంబు
సేసె నమరేంద్రుఁ డాచంద్రశేఖరునకు. 24

వ. మఱియు ననేకసరత్రిసరసంపదకరాంగులీయకోదరబంధకకటిసూత్రశింజినికాద్యనేకాలంకారాలంకృతుఁ జేసి పసిండియాయగంబున సురియ సురంగంబుగాఁ దొంగలిపట్టియం గట్టి చెన్ను మిగులం గైసేసిన. 25

క. మేరకు నగ్గల మగుశ్శృం
గారానూనానురాగ కామరసంబుల్
చారుతరలీలఁ బురుషా
కారముఁ దాల్చె నన నీలకంఠుం డొప్పెన్. 26

వ. అంత బృహస్పతి ముకుళితకరకమలుం డగుచు దేవా లగ్నం బాసన్నం బయ్యె విజయంచేయు మనిన సురగురుం గారుణ్య దృష్టి నవలోకించుచు. 27

సీ. మానితం బైనహోమద్రవ్యములు గొని
వేలిమియొజ్జయై వేధ రాఁగ
హరిసురవల్లభు లిరుగెలంకుల డాసి
మణిహేమదండచామరలు వెట్ట
దిగధీశు లున్నతస్థిరభక్తియుక్తి నా
తతమౌక్తికాతపత్రంబు లూఁద
వాతపూరణములుఁ గేతనంబులుఁ బట్టి
సురనరకిన్నరుల్ వరుస రాఁగ

ఆ. గణపుఁ డాది గాఁగ గణముఖ్యు లందఱుఁ
గలసి బలసి వరుసఁ గొలిచి రాఁగ
మహిమతో వివాహమంటపమునకు స
ర్వేశ్వరుండు వచ్చె నిచ్చ మెచ్చి. 28

వ. ఇట్లు చనుదెంచి తదీయవివాహవేదికాతలోపరిదుకూలాంబరాలంకృతమణిపీఠాసనాసీనుండై యున్నంత హైమవతి దేవార్థంబు గైకొన నజ్జలు వెట్టునట్లు తత్పీఠార్ధంబు నలంకరించుచు మరునారాధనరత్నపాంచాలికయుంబోలె వెలుంగుచు.

ఉ. లలితముఖాబ్జసౌరభవిలంపటషట్పదలీలఁ గ్రాలఁ గుం
తలములు వానిఁ జోప ననిఁ దండడి నేలిననీలభాసురో
త్పలదలదామకం బనఁగ భాస్వదపాంగవిలోలదృగ్రుచుల్
పొలయఁగఁ జూచెఁ బార్వతి విభుం బ్రణయాతిరసావహం
బుగన్. 30

వ. అంత బృహస్పతి దత్తసుముహూర్తంబునం బరమేష్ఠి హోమ
పురస్సరంబుగా విధిహితవిధానంబున గిరిశుండు గిరిజం బరి
ణయం బయ్యె నయ్యవసరంబున. 31

సీ. సప్తమునీంద్రప్రజాపతిమునివిప్ర
గణములవేదఘోషణము లెసఁగ
భోరనఁ దుంబురునారదకిన్నర
గంధర్వమంగళగాన మెసఁగ
సురవాద్యనందికేశ్వరవాద్యములు సమ
స్తంబులై పొలుపారి తద్ద యడరె
జయఘంటకాహళశంఖకాంస్యకవేణు
వీణానినాదముల్ విస్తరిల్లె
ఆ.సంతతమును భక్తజనజయజయశబ్ద
ములు దిగంత మడరి చెలఁగుచుండె
జలధు లేడుఁ గూడి చంద్రోదయంబున
ముదముతోడఁ బెరిఁగి మ్రోయునట్లు. 32

చ. వరదువివాహవేళ నభివాంఛితవస్తువు లెల్లవారికిన్
సురభులు భోరనం గురిసె సూరెలఁ బర్వె రసప్రవాహముల్
సురతరు లిచ్చెఁ గోరికలు సూచినచోటనె తోఁచెఁ బెన్నిధుల్
విరిసె మణుల్ మొగిం బరుసవేదులు నిండె జగత్త్రయంబునన్.

వ. తదనంతరంబ. 34

క. సురనది దలఁకాడ సుధా
కరరేఖ సలింప నమరకాంతలకరచా
మరపవన మభవుజూటాం
తరమున విహరింపఁ దొడఁగెఁ దగుసుఖలీలన్. 35

క. తేనియముసురో యమృతపు
వానయొ పుండ్రేక్షురసము వఱ్ఱోడినపె
ల్లో నాఁ దుంబురునారద
గానరసం బభవునోలగంబునఁ బర్వెన్. 36

వ. అంతం దతవితతఘనసుషిరాత్మకంబు లై మృదుస్ఫుటాదిల
క్షణలక్షితంబు లై భరతనందికేశ్వరాదివాద్యనికరాతోద్యం
బులు హృద్యంబు లై చెలంగ నాస్థానంబు సురంగంబుగా
రంభ నాట్యారంభంబున. 37

చ. అలఁతుల నిల్పు హస్తములు హస్తవిలాసముతోఁ బెనంగఁ
జూడ్కులు దెలి చూడ్కులం దెలమి గూడి రమింప
మనంబు తన్మనో, బలమున నుల్లసిల్ల నిజభావము భావవిశేష
సంపదల్, వెలయ రసంబులం దభినవించె రసంబులు సాంగ
కంబుగాన్. 38

వ. అయ్యవసరంబున సర్వేశ్వరుండు పార్వతీసమేతుండై పరమ
సుఖలీలం దగిలి ప్రసన్నుం డై యున్న కన్నెఱింగి సురవ
రులు గామోత్పత్తి కిదియ యవసరం బని త్రిణయనుకరుణ
వడసి మనసిజుం బడయ నుద్యుక్తులై భక్తిపూర్వకంబున.

క. తనువుల మెఱుప్పులకావలి
దనరఁగ శివుపాదయుగము దల నిడికొని యా

వనజభవాచ్యుతు లొప్పిరి
కనుఁగొనఁ జెందమ్మివిరులకామలపోలెన్. 40

వ. అంత సురగురుండు కరకమలంబులు మొగిడ్చి సంస్తుతిపూర్వకంబుగ నభవు నభిముఖుం జేసికొని. 41

తే. దేవకార్యంబుగా మహాదేవితోడ
మీకు సంగతి గావించి మెచ్చు వడయ
వచ్చెఁగా కంగభవుఁడు నీయచ్చు నెఱిఁగి
యెఱిఁగి పై నెత్తిరా నెన్నియెదలు గలవు. 42

వ. అదియునుంగాక. 43

క. కడుకొనక తప్పఁజూచినఁ
జెడు లోకము లనుట యిది ప్రసిద్ధము జగతిన్
మృడ నీవు చక్కఁ జూచినఁ
జెడియె మనోభవుఁ డిదియు విచిత్రము గాదే. 44

వ. అని వెండియు నిరతిశయతపఃక్లేశం బెఱింగించి మదను దయ సేయవలయు నని మ్రొక్కియున్న సురగురుప్రముఖాఖిల సురవరులకు వరదుండు గరుణించి యంగజుండు జగంబుల కనంగుఁడై రతికిఁ బ్రాక్తనస్వరూపుండై ప్రవర్తించు నని వరం బిచ్చి యతని పూర్వనియోగంబును దయసేసిన నక్షణంబ. 45

సీ. మలయుచుఁ బొలుపారుమకరకేతనముతో
నెలరారు గెందలిరెల్లి గ్రాలఁ
దలుకొత్తు నెత్తావియలరంపపొదులతో
మేలిల్లునించువి ల్లేల నమరఁ

జలరేఁగునలిపికకులనినాదములతో
　　రాజకీరాలాపరవము లులియ
వేచి సమ్మదలీల వీచు తెమ్మెరలతో
　　నలివసంతుఁడు గూడి నడవ నొండ
తే. కామసుఖములతోఁ బూర్వకామకేళి
కామచిహ్నాలు మెయి సురంగంబు గాఁగ
నెఱయఁ గైసేసి జవనిక దెఱచి వచ్చు
చెలువుతో వచ్చి రతిమ్రోల నిలిచె మరుఁడు. 46

వ. అంత. 47

మ. తలుకొత్తెం దరహాసమాననమునన్ దట్టార్చి పో మేనము
త్పులకల్ గ్రక్కునఁ బర్వె లోలనయనాంభోజాతపత్త్రంబు
లన్, వెలరెన్ భోరన సమ్మదాశ్రుజల ముద్వేగంబు
రాగంబు గా, నెలమిం జిత్తము తత్క్షణంబ రతి కాత్మేశావ
తారంబునన్. 48

సీ. ఎలమిఁ బ్రాణేశున కెదు రేఁగ నుగ్మలి
　　ప్రాణంబు లన మేను మ్రానువడియెఁ
దనరు శోకాబ్ధిలో మునిఁగి లేచినభంగి
　　నొడలఁ బేర్చిందు లొండొండ పర్వెఁ
బ్రియుఁ బాసి కంటకశయనవ్రతము దన
　　సలుపుటఁ దెలిపె నాఁ బులక లమరెఁ
బతి గాంచి కన్నులపాప లుత్సవమున
　　నాడెనో నలి నాఁగ హర్షవారి
తే. గ్రమ్మెఁ గనుఁగవ నంత నక్కొమ్మ దేవ
దేవును గ్రాఁకుశిఖ నిజజీవితేశుఁ

డతనుఁ డైనవిధమ్మును నాత్మవిరహ
భరము గలగన్నకరణి విస్మరణఁ బొందె. 49

వ. తదవసరంబున నుమామహేశ్వరవివాహోత్సవంబుతోడ మనసిజపునరవతరణోత్సవంబగుట నఖిలజనంబులు నానందంబున నగరమ్మృగమదకాశ్మీరఘనసారహరిద్రాచందన కర్దమ జలకలశానేకపుష్పపల్లవాదులు తత్పురిరథ్యాకురథ్యాపూర్ణంబులు సేసినం దదుత్సవాలోకనపరులై హారగిరిజ లఖిలామరపరివృత్తులై చనుదెంచి రంత. 50

సీ. కనకంపుఁగ్రోవులు గొని ముంచి కాశ్మీర
జనము లొండొరులపైఁ జల్లువారుఁ
గరయంత్ర మాదిగాఁ గలజలయంత్రాలి
నోలి నొండొరులపై నొత్తువారు
మెలుపారుతలిరులఁ గలకంపుఁబువ్వుల
వలగొని యొండొరు వైచువారుఁ
గర్పూరచందనకస్తూరిమృగపంక
ములు గొని యొండొరుఁ బూయువారుఁ

ఆ. బట్టి పెనఁగువారు బట్టీక రయమునఁ
బాఱువారు నెగిచి పట్టువారుఁ
బ్రణయభావ మెసఁగఁ బౌరు లుత్సవమునఁ
గూడి నీరుపోఁత లాడి రొప్ప. 51

చ. విరినెఱివేనలుల్ వడిసి వ్రేలఁ గచాంతరపుష్పమాలికల్
దొరఁగఁగ వల్వ లంగములతోఁ గదియ న్మనుఁబూత
లిమ్ముగాఁ, దెరల విభూషణౌఘమణిదీప్తులు గ్రాల మహో

త్సవంబునం, బురజను లర్థిమైఁ జెలఁగి భోరన ముత్యాల
లాడి రెల్లెడన్. 52

వ. అయ్యవసరంబున బాలసఖు లగజతోఁ గూడియాడం దలంచి
నెమ్మనంబుల నుసురుకొనుచు. 53

శా. దేవేశుండు పరిగ్రహించుట సుమాదేవిగా సఖుల్ దగ్గఱం
బోవం జూడఁగ నోడి రోట దగదే పొల్పొందఁగాఁ బుత్రికల్
దేవార్థంబుగఁ జేసియున్నఁ గని బుద్ధిం దేక నావేల్పు నం
దావాహించిన మీఁద నెవ్వరికి డాయ న్శక్యమే గా వచ్చునే.

వ. అంత నట సలిలక్రీడనంగవిగొనక నీరుపోఁత లాడుచున్న
యవసరంబున. 55

క. హరగిరిజలమనమున న
త్యురు రాగరసంబు నిండి యుత్కటమై త
త్పరిమీఁద వెల్లిసూపిన
పరుసునఁ గాశ్మీరవారి పొరులఁ గప్పెన్. 56

వ. తదవసరంబున. 57

ఆ. రాజితముగ విటవిటీజనవదనాంబు
జంబు లలరు ఘుసృణజలము లాడి
తరుణతరణకిరణతతి రాగభాతి పై
నొనరి పొల్చువనజవనముపోలె. 58

తే. ఓలి తనరారుక్రొల్లను నొత్తుకుంకు
మారుణాకీర్ణజలధార లమరెఁ జూడ
పీఁక నతనుండు విటవిటీవితతి నేయు
విపులతపనీయనారాచవృష్టిపోలె. 59

క. వరచందనపంకంబునఁ
దిరముగ ముత్తాట లాడి తెలు పెసఁగిరి త
త్పురజను లీశ్వరుతో సహ
చరులై విమలాత్ము లైనచాడ్పునఁ బోలెన్. 60

క. మడఁదిముఖమండలముఁ బ్రియుఁ
డడరఁగఁ గస్తూరిపంక మలఁదిన శశిపై
వెడసీర మొయిలు గప్పిన
విధువక లో వెలుఁగుచున్న విధమున నొప్పెన్. 61

తే. ప్రియుఁడు రాగోత్కటంబునఁ బెరిఁగి పూయ
మెలుఁతముఖమండలమునఁ గాశ్మీరరాగ
మెలసి కర మొప్పె వినుతోదయేందుబింబ
మరుణదీధితులం బొలుపారునట్లు. 62

ఆ. మృగమదంబుఁ దరుణిమొగమునఁ బ్రియుఁ డర్థిఁ
బూయఁ బూయఁ ద్రోచి పోవనేర
కొక్కవలన యైన నుపిదమో మర్థోప
రాగచంద్రబింబరమణ నొప్పె. 63

ఆ. చందనంబు గలయ సఖి బల్మిఁ బూసిన
పొలఁతి వదనలీల పొలిచెఁ దెరలు
వుచ్చి బరియఁగల్లు పూసినయద్దంబు
భంగివోలె నిజవిభాతిఁ దఱఁకి. 64

క. నీరేరుహసోదరుఁడు గా
శ్మీరోదకకరకరుచివిమిశ్రితుఁ డై పొ
ల్పారె నసితాంబుదము సం
ధ్యారాగము గలయఁ గప్పినట్టులపోలెన్. 65

క. అన్నలువపితామహుఁ డని
మన్నింపక ప్రట్టి పూయ మలయజమున సు
చ్ఛన్నుఁడయి కనకగిరిపై
వెన్నెలతెలు పడరినట్లు వేధ వెలింగెన్. 66

తే. హరుఁడు గనుగీట సురసతు లావనీరు
లప్పు డింద్రుపైఁ జల్లిన తెప్ప లెల్ల
వ్రాల విడిచి సురేంద్రుఁడు వానఁ బురులు
వోదియఁబడియున్న పురినమ్మిఁబోలియుండె. 67

తే. కీలు బ్రిదిలినఁ బడిమొలనూలు గాలఁ
దగిలి రావచ్చె నోర్తు సుందరులకెల్ల
రూపసౌభాగ్యసంపద రూఢిఁ దాన
మిగిలి నిగళంబు వెట్టినపగిదివోలె. 68

క. నుతవిటఘనకరయంత్ర
చ్యుతధారాపాతసిక్తసుందరతనుని
ర్గతనవముత్పుల కాంకుర
తతి దాల్చి వరాంగనాకదంబము లొప్పెన్. 69

ఉ. నీరదముల్ కచాతిరుచి నెమ్మెయిఁగుల్ నవకంపుమేను లా
సారము లోలిఁ జల్లుజలసంకుల మై తగ నద్రిశేంద్ర కే
దారములందుఁ జాలుకొన దర్పకబీజము లంకురింపఁ గ్రొ
క్కారునుబోలె గ్రమ్మ వరకాంతలు ముట్టట లాడి రిమ్ములన్.

వ. ఇట్లు పెద్దయుంబ్రొద్దు నీరుపోఁత లాడి విటవిటీజనంబు లలసిన
ఘనసమయాసారధారాపాతంబున కలసి మానససరోవరకేళి
లాలసు లై చనుమరాళంబులుంబోలు హరగిరిజ లమ్మపరి

వృతు లై యనేకవర్ణాకీర్ణకమలాకరంబున కరుగుదెంచు నవ
సరంబున. 71

సీ. చెదరి తోఁ బఱతెంచుచెందమ్మిరేకులు
గెడగొని మొగుపుఁ గెంగేలు గాఁగ
నెలమి లేఁదరఁగల నెలయుతుంతుర్వని
సదమలమౌక్తికాక్షతలు గాఁగ
నులియునానావిధజలపక్షికులకల
రవ మించుసంస్తుతిరవము గాఁగ
జలజాతకైరవోత్పలకలహారాది
గంధంబు లోలిసద్గంధములుగ

తే. నర్థి తనయాదిమూర్తికి ననిలుఁ డర్ఘ్య
లీ ముదంబున వచ్చున ట్లీశ్వరునకు
నెదురు వచ్చి పథశ్రమ మెల్లఁ బాచెఁ
గారవమున సరోవరమారుతంబు. 72

వ. తదనంతరంబ వారిజాకరతీరంబు చేరం జనుదెంచిన. 73

మ. మతి నీశుండు తలంచి వచ్చెనట చూ మమ్మంచు నాహ్లాదసం
యుత మై తజ్జలదేవతల్ శివున కభ్యుత్థాన లైనట్టు లా
శతపత్రాకర కేళిలాలసవధూసంభూషితాంగోల్లస
త్ప్రతిబింబంబులు దోఁచె రత్నమయసోపానంబులం దందమై.

వ. మఱియును. 75

క. కొలనిదరిఁ దన్ని చెలువలు
నిలిచిన నాదారివారినీడలు దోఁచెఁ
బొలుపెసఁగఁ గ్రొవ్వి సుదతులు
తలకెడ వైనట్లు మదనదర్పోన్నతులై. 76

వ. అయ్యవసరంబున హరగిరిజలు తత్సరోజాకరతీరపారిజాత లతామంటపాంతరమణివేదికాసీను లై జలక్రీడావలోకన తత్పరు లగుచుండి రంత విటవిటీజనంబు లొండొరుఁ గడవ ననురాగిల్లుచు. 77

తే. లీల నొక్కటఁ జని జలకేళి సలుపఁ
గొలనిఁ జొచ్చుడు వీరిపైఁ గలయ నెగసెఁ
దరఁగ లోలిన జలదేవతలును నెదిరి
చల్లుఁ బోరాడఁ జేతులు సాచినట్లు. 78

వ. తదవసరంబున. 79

సీ. కర మొప్పఁ గాముకకామినీతతి ప్రీతిఁ
గూడి జలక్రీడలాడఁ దొడఁగి
పంకజాకరములోఁ గ్రుంకి యాడెడువారు
వేడుకఁ జల్లుఁ బోరాడువారు
ననురాగమున నీఁది యాడెడువారు నా
హ్లాదంబుతో నోలలాడువారుఁ
బెనఁగి యొండొరుఁ బట్టుకొని ముంచువారు నొం
డొరులపై జలధార లొత్తువారుఁ
ఆ. గమలమృదుబిసములు కల్హారకుముదోత్ప
లములుఁ బెఱికికొని నయమునఁ బ్రణయ
మొదవ సంకులముగ నొండొరుతో వాటు
లాడువారుఁ దన్ను లాడువారు. 80

క. వరసతులుఁ బతులుఁ గడలడి
పురుడునఁ దమలోనఁ జల్లుఁ బోరాడ సరో

వరజలము లోఁడి దివి కు
ప్పర మెగసినకరణిఁ గొలను బయలుగ నెగసెన్. 81

చ. గురుకుచవక్త్ర నేత్రగతి కుంతలబాహులతాధరంబులన్
బరువడిఁ బోలియున్కిఁ గని బాలిక లల్గి యడంచిరొక్కొ
సురుతరచక్రవాకజలజోత్పలమత్తమరాళికాళిభా [నా
సురబిసబంధుజీవతతి చూడ నదృశ్యము లయ్యె నయ్యెడన్.

చ. నెలఁతలు కొంద అక్కొలనినీరులలోపలఁ గ్రుంకి పోయి మై
బలసినభూషణద్యుతులు పర్వఁగ నొక్కట లేచి రక్కడన్
వెలుఁగుచు నాగకన్యకలు వేడుకతో జలకేళి సల్పఁగా
నొలసి రయంబునన్నెగసిరో యనిచూపఱు మెచ్చిచూడఁగన్.

క. స్తనములు సకుంతలాస్యము
వనములపై దోప వికచవనజంబులు...
............చే
కొనుక్రియ వెల్గఁత యీఁదెఁ గోమలి కొలనన్. 84

క. అలిరణితాబ్జము గని చెలి
పిలిచెనొ యని దాసి యొత్తఁగి పిఱు సని చెలి దన్
బిలిచిన నెఱుఁగుదు నప్పటి
జలజమ యని యీఁది ముగ్ధ చని దరి యెక్కెన్. 85

క. జలజంబులలో నీలో
త్పలములు పూచె నని ముగ్ధభావన దృగ్వి
ప్తులు గలయొండొరుల మొగం
బులు గౌతుకలీలఁ బుడుకఁ బోదురు దమలోన్. 86

తే. తమముఖంబులు దలితాంబుజములుసావి
మూవుతేఁటుల గని నవ్వ నావిలాస

వతులదరహాసరుచి మధువ్రజము లెత్తేఁగి
వెల్లనై పద్మషండంబు వెలరి చనియె. 87

చ. తనముఖ మంబుజాత మని తందడి మూఁపునలివ్రజంబుతోఁ
బెనఁగువిదగ్ధమ్రోల నొకచేలుసతిం గని యోలఁబెట్టి పి
ల్చిన నది దన్నుఁ బట్ట నని చేరినఁ దేఁటుల దాని మూఁవికొం
డనుచును గ్రుంకి పోయి చదురాలయి నవ్వుచు లేచె
నొక్కెడన్. 88

చ. అలికలితాంబుజంబు ప్రియునానన మన్వగ హస్తయంత్రధా
రలు మొగిఁ బేర్చుముగ్ధ గని రాగమునం బతి నవ్వఁడుం
దదు,జ్జ్వలతరదంతదీధితులు వచ్చుటఁ గాంచి నిజేశుపేర్చుని
ర్మలజలధారలొక్కొయనిమానినిత్రిప్పెముఖాబ్జమక్కడన్.

వ. ఇట్లనేకు లనేకప్రకారంబులం గ్రీడాసక్తులై విహారించు
చుండి రంత. 90

సీ. సంధిల్లి మేనులబంధూకదలములు
పద్మరాగాకల్పభాతి గాఁగ
మెఱుఁగారుతనువులఁ దఱిఁకిన జలబిందు
లమలముక్తాభూషణములు గాఁగఁ
బొలయు లేఁదఱఁగల జలజపరాగంబు
గురుకుచాగ్రములకుంకుమము గాఁగ
సహజాంగపరిమళసక్తాళిమాలిక
లమరేంద్రనీలహారములు గాఁగఁ

తే. బడతు లేపునఁ బద్మినియొడమియెల్లఁ
జూఱఁగొని పేర్చి మనమునఁ జొక్కి మిగిలి

విటజనంబులపైఁ బరివేడలునట్లు
కొలను వెలలిరి జలకేళివలనఁ దనిసి. 91

వ. తదవసరంబున. 92

ఉ. అంబరనామధేయ ముచితార్థముగా జలసిక్తమై దుకూ
లంబు లదృశ్యమయ్యెఁ గడులజ్జఁ జలింప సతుల్ విటాలిమో
హంబునఁ జూడఁ గాలిఁ దడియాఱె తదంబరముల్ కటిప్రదే
శంబులఁ బొల్చెఁ దత్సతులు సంతస మంద విటాలి వందఁగన్.

వ. అంతం బరమేశ్వరావలోకనాజ్ఞాప్రేరితుండై ధనేశ్వరుండు
తదఖిలజనాభిమతాంతరానులేపనాభరణాదు లొసఁగె
నయ్యవసరంబున సుమామహేశ్వరు లారామక్రీడావలోక
నాసక్తులై లీలోద్యానంబున కరుగుదెంచి రంతకు మున్న
వసంతసమయంబున. 94

క. మలయానిలంబుసోఁకినఁ
జలిమిరి సొగయించి భూమిజంబులయొడళుల్
పులకించినట్లు విడిగుము
రులు గొని యీరికలు గడుమురువుగా నెగసెన్. 95

క. వలరాజున కెత్తిన కెం
దలిరుఁగొడుగు లనఁ దనర్చెఁ దరు లతఁడు వియో
గుల నేయ నమర్చిన శర
ములపొదు లన ముకులగుచ్ఛములు పొలు పెసఁగెన్. 96

ఉ. ఆవనిమధ్యసంస్థితకుజావలిలో నొకపిన్నపొన్నతో
ల్పూవులు పుట్టె యక్షణమ భూరుహసంహతిమీఁద నెల్ల నె
త్తావి రయంబునన్ నెగసి తందడిఁ గప్పిన మ్రానుమ్రానికిం
బూవులు లేకయున్ సుడిసెఁ బుష్పలిహాలి సుగంధలుబ్ధులై.

వ. అంత ననంతతరుగుల్మలతానీకంబు లొండొంటికి మిాఱిన
ట్లనూనప్రసూనవికాసప్రసవాభిరామంబు లైన. 98

ఉ. ఆయవనీరుహోద్గతలతాంతవినిర్గతసౌరభప్రవా
హాయతిసాంద్ర మై వలిత మై మొగిఁ బర్విన డాయఁ
బోవనుం, బాయను రాక చుట్టి మధుపవ్రజమాలిక లుండె
నొప్పి పుష్పాయుధశాలఁ జుట్టు మరుఁ డాయసవప్రము
వెట్టినట్టి దై. 99

వ. మఱియు. 100

సీ. అగరులలాటకాలాగరుతిలకంబు
గోమలమల్లికారోమరాజి
మాధవీహారినీలమణిహారయష్టిక
పాటలీమృగమదపత్రరేఖ
పున్నాగవల్లరిభ్రూలతానటనంబు
నవమాలికాలోలనయనభాతి
సహకారమంజరీచామరాటోపంబు
కేసరవల్లీసుకేశపాశ

తే. మనఁ గుజము లెన్ని యన్నింట ననలు నెలసి
పొలిచె నటకొన్ని పైఁ దూలునలికులములు
నొప్పె వనదేవతలు వసంతోత్సవమునఁ
దనర నెత్తినమేచకధ్వజము లనఁగ. 101

ఉ. ఆడుచుఁ మిాఁదఁ బిండుగొని యాదటఁ గ్రొవ్విరు లెక్కి
చిట్టుముట్టాడుచు వంత వోవఁ గుసుమాసవ మానుచుఁ
గ్రమ్ముతావి నో, లాడుచుఁ బుప్పొడిం బొదలియాడుచు

గుత్తుల మూవి మట్టి మ్మల్లాడుచు నన్నియాఁడె సమదాలి
కులం బెలమావిమోఁకలన్. 102

క. మదనోత్సవ మధుశ్రీవ మని
సదమలమతి బంధుజీవసంఘుం బచిరా
స్పద మని యన్నిటి నొకయలి
వదలి జపాసక్తి నిలిచె వరమునివోలెన్. 103

క. నెఱి నలి గోరక మదిలోఁ
గొఱియగు రస మానలేమిఁ గోరక మదిలోఁ
గఱచుచు వావిరి యైనను
వఱలఁగఁ దమకించు రసము వావిరియైనన్. 104

వ. తదవసరంబున. 105

క. వనమాలాలంకృతి నురు
మనసిజభవహేతు వగుట మనమునఁ గమలా
త్యనురక్తి సుపర్ణాసన
మున హరినీలరుచి నలులు మురహరుఁ బోలెన్. 106

వ. ఇట్లనూనప్రసూనాభిరామంబులై మధుకరనికరక్రీడాకరం
బగునారామంబునం దారామాసమూహం బభిరామకేళీలాల
సలై విహరింపం దొడంగి. 107

చ. మెలు పొసవించి తీవలకు మేనులఁ గెం పొదవించి మోవు
లం, దలిరుల కోలి మొగ్గలకు దంతరుచి న్నెఱుఁ గూర్చి
నవ్వులన్, మలరుల కిచ్చి హాస్యరసమున్నులు సె న్నమరంగఁ
బెక్కు రే,ఖలఁ దమతోడ నాడు గెడకత్తియ కాఁ గయిసేసి
రామనిన్. 108

వ. తదనంతరంబ. 109

చ. అలరులతోడ నవ్వుచు నయంబున మొగ్గలతోడ నాడుచున్
దలిరులతోడ సోలుచు మదభ్రమరంబులతోడఁ బాడుచున్
నెలమిఁ బికాలితోడ నెలుగించుచుఁ జిల్కలతోడఁ బల్కుచున్
నలి వనకేళి సల్పి రెలనాఁగలు దీఁగలతోఁ బెనంగుచున్. 110

వ. తదవసరంబున. 111

ఉ. భావజుపంచసాయకవిభాతిమనోహరలీలఁ గ్రాలుతొ
ల్పూవులపొల్పు గాంచి తనివోవక కోసిరి కొందఱంగనల్
క్రొవ్వులు బొండుమల్లియలు గోఁగులుఁ బొన్నలుఁ జంపకంబు
లుం, దావియుఁ దెల్పు వన్నువుఁ దన్పు మెఱుంగు
సముల్లసిల్లఁగాన్. 112

క. నెవ్వాలిసన్నులవ్రేఁగునఁ
జివ్వంకలు వంగఁ గౌను సే సాపను లే
మవ్వంపుఁబోఁఱల మామిడి
క్రొవ్విరు లం దొక్కకుసుమకోమలి కోసెన్. 113

క. నలికపుమేనులు దిగిచిన
యొలఁదీఁగలు నమరఁ బెనఁగి రింతులు తుదిపు
వ్వులకును మృదులతతోఁ దమ
బలములు దలపోయఁ బెనఁగుపగిది నయమునన్. 114

క. కరశాఖలఁ దరుశాఖలు
పరువడి నూదికొని నిలిచి పడఁతులు శోభా
కర మైరి తత్కుజంబుల
భరితం బై యున్న మ్రానఁ బండులపోలెన్. 115

క. ఎనసి నిజాసితదృగ్రుచిఁ
గనుఁగొనఁ గ పై వనమల్లికాప్రసవంబుల్

దనరారు నల్లమల్లియ
లని కోసిరి కొంద అుత్పలాక్షులు ప్రీతిన్. 116

చ. చెలువలు మఱ్ఱిమ్రానిపయిఁ జిల్కలు మూవి రమింప వాని
ముక్కులు గని మఱ్ఱిపండు లని కోయఁగఁ బోయిన వాని
హస్తముల్, దలిరులుసావి కీరములు దండడి ముట్టిన ముగ్ధ
లందఱుఁ, గలఁకొనఁ బాఱిరో యిదియ గాటులమ్రానను
చుఁ భయంబునన్. 117

చ. తమకు వియోగవేళఁ బరితాపముగా మరుఁ డల్క నేయు
బాణము లని ముట్టిపట్టి మృదునారులు పువ్వులు గోయుచో
మద, భ్రమరను లంగజాధిపతి పంచినదండులపోలె వచ్చి సం
భ్రమమున మూవెఁ దద్వనము పంకరుహాసనగంధ లుబ్ధలై.

తే. వాసితాననరుచిరనిశ్వాసములకు
ముసరి వారించు నెలఁదేటిముసురఁ జోపి
చొపి పోఁజోప నోపక సుదతిపదువ
లలసి వెలిపుచ్చ నోడి యూర్పాఁగుచుండె. 119

క. ఆవనితలు చంపకపు
ష్పావలి చేఁ బట్టుకొనుచు నతిరయమునఁ గై
దీవియలు పట్టికొని చను
భావనఁ జని రుద్ధ తాలిపటలములోనన్. 120

వ. మఱియుం గొన్నిమహీరుహంబుల నాత్మీయక్రియావిశేషం
బులం బుష్పోద్గమంబు లొనరించుచు. 121

ఉ. తన్నినఁ బూచె నెందుఁ గడుదైన్యమశోకము బాహుపీడ
నం, గ్రన్ననఁ బూచె నీకురువకంబును నెంగిలికల్లు సల్లినఁ

మన్నన దప్పి పూచె దోర మాయఁగఁ గేసర మేము సూచు
డుం, గన్నులసన్నఁ బూచెఁ దిలకంబని దానికి మెచ్చి రంగనల్.

వ. మఱియుం గొందఱు చతురసతులు చూతపోతకవ్రాతకంబు
గని హర్షించి రోమాంచకంచుకితశరీరులై మెచ్చి శిరఃకం
పంబు సేయుచు. 123

తే. అలిగి విరహుల నలరమ్ము లాడ నేసి
కాక కనుమాడ్కిఁ దనపొడగన్న చెప్ప
వెట్ట కుండంగ ముందఱ బిట్టు నొంప
మదను ద్రోపున తలిరాకుమావిఁబోలె. 124

వ. అని యనేకప్రకారంబుల వర్ణించుచుం గామరసావేశంబునం
గాముకకామినీజనంబులు తగిలి హిందోళాందోళితలతాం
దోళంబులం బరిమళాక్రాంతానందలతాంతమందిరాంతరం
బుల జలవిహంగారవాఘూర్ణితసరోవరంబులఁ జంద్రకాంత
మణిసోపానదీర్ఘికాతటంబులంకనకవాలుకాభిరామనిర్ఝరపులి
నతటంబులఁ గాంచనమణిగణాలంకృత విచిత్రకృత్రిమాచల
గుహాగహ్వరంబుల నాదిగా ననేకవిధవినోదస్థానంబుల నభి
రామక్రీడానిరతులై విహరించి తదనంతరంబ. 125

సీ. అలికలభములు పైఁ దులతెంచు తనిరేకు
లలకలఁ జిన్నిపువ్వై వెలుంగ
నలిఁగోయిలలు రాల్చు నెలమావితలిరులు
వీనుల కవతంసవిభవ మొసఁగ
మలయానిలాహతి వెలరినపుప్పొడి
వొదివి మేనుల వింతపూఁతఁ గాఁగఁ

దోడిరారఁ జిలుకలత్రొక్కున డుల్లుకా
రాకులు విరియువేళలులఁ దగిలి

తే. పుష్పమాలావిభూతిగాఁ బుష్పహరణ
కేలిఁ దొంటిశృంగారముల్ దూలియుండ
మగువలకు వనదేవత మగుడ నొప్పు
చేసెనో యన వేఱొండుచెన్ను మిగిలె. 126

వ. అంత వనకేళి సాలించి హరగిరిజల నపరిమితవాసంతికానంత లతాంతాలంకారాలంకృతులం జేయుచుండి రంత నంద కొందఱు మధుపానగోష్ఠికిం జొచ్చి మండలార్చన దీర్చి మూలజవృక్షజగరుడమధువిష్ఠకుసుమవికారంబు లగు సుగంధాసవంబులు గనకమణిమయానేకకరకచషకాదుల న్నించి హర్షించి. 127

మ. శివు గౌరీసహితంబు సన్నముల౦ జింతించి మైతేంచి భైరవు యోగీంద్రులఁ గొల్చి యోగినుల వీరవ్రాతముం దన్పి యా, నవనాథాదు లనాదిసిద్ధులకు నానందించి విం దిచ్చి యా సవపాత్రల్ సతు లర్థి నెత్తికొని యాస్వాదించి మోదించుచున్. 128

క. ముంచినఁ జప్పుడు విని కం
పించు శరీరములు దీనిఁ బ్రీతిగఁ బైఁ జి
ల్కించినఁ జొక్కగు నటు సే
వించిన సంభ్రమము గాదె వేల్పులకైనన్. 129

అమరులు ద్రావుచో నమృత మందురు దీని నహివ్రజం బజస్రము గొని యానుచో నిది రసాయన మందురు భూసురౌఘు మా,గమవిధి సోమపాన మని గైకొని యానుదు

రెందుజక్క్రియాగము నెడ వస్తువందు రిది కౌళికు లీసుర
పేర్మి వింతయే. 130

క. సురలకు దీనన యజరా
మర మయ్యెంగాక యమృతమథనమునకు ము
న్నెరియరె తెరలరె మృతిఁ బొం
దరె యని సుర వొగడి పొగడి తరుణులు ప్రీతిన్. 131

వ. అని యనేకవిధమాంసోపదంశకంబు లాస్వాదించుచు మనో
హృద్యంబు లగు మద్యరసంబులు సద్యంబ సిద్ధరసంబునుం
బోలె శరీరంబులం గలయ నూల్కొని. 132

సీ. అసితోత్పలములపై నరుణేందుదీధితు
లెలసె నాఁ గనుఁగవ లెఱ్ఱ నయ్యె
దొవలపైఁ బ్రాలేయలవములు దనరె నా
మొగములఁ జెమ్మట లెగయుఁ దెంచె
గలహంసపదువులు గాళ్ళందుఁ దొడరె నా
మట్టంపునడపులు మందటిల్లెఁ
దరుణపల్లవులపైఁ బురినమ్ము లూఁగె నా
వెన్నులఁ గ్రొవ్వెదల్ విరిసి వ్రేలెఁ
తే. బర్వతావలిఁ దొలుమొల్ల పండ్లరసము
ద్రావె నన ముద్దుఁబలుకులు దడుమనయ్యె
మధుమదాసక్తి నిజరూపమహిమ లెడసి
యభినవాంగప్రభాసిత లైరి సతులు. 133

క. ముదితలు దొల్లియ యౌవన
మదమున మే మెఱుఁగ రింత మఱి దాని పయిన్

మదిరోన్మాదితలై రంట
యెదురన దారనఁగ నేమి యెఱుఁగుదు రింకన్. 134

తరువోజ.—
అనసక్కజంబుగా నన్ని మే యెఱుఁగ
కాడుచు శంకరునంకమాలికలు
పనిగొన సావేరిఁ బలమంజరమునఁ
బౌరాళి నాందోళి భైరవి నాట
నునుపార నాలతుల్ మూల్కొనఁజేసి
నునురీతితోడ మనోరాగలీల
విన నింపుగాఁ బెక్కువిధములఁ బాడి
వినుతించి రింతు లావిశ్వేశు నీశు. 135

వ. అంతం బరమేశ్వరుండు తద్వినోదప్రవర్తకాద్యఖిలజనంబుల
కనేకవిధాంబరాభరణాది విశేషవస్తువు లొసఁగి మహానురా
గంబున. 136

మ. కమలాధీశ్వరభారతీశ్వరులు దిక్పాలాదిగీర్వాణవ
ర్గములుగా సూరెలఁ గొల్చిరాఁగ మునిసంఘుం బర్థిఁ గీర్తిం
పఁ బం,చమహాశబ్దములుం జెలంగ ధవళచ్ఛత్రాదిసామ్రాజ్య
చి,హ్నములుగా వచ్చి రుమామహేశులు మహోక్షారూఢు
లై వేర్మితోన్. 137

వ. ఇట్లఖిలజగచ్చక్రవర్తి నగరికిం జనుదెంచి పారమైశ్వర్యాది
భూతిం దనరుచు గౌరీసమన్వితుం డై పరమ సుఖలీలఁ బ్రవ
ర్తిల్లుచుండె నంత. 138

క. కతిపయదినముల కానగ
పతి సకలక్షాప్తమిత్రబాంధవరాజ్యో

న్నతనుతవిభవైశ్వర్యా
న్వితముగఁ దన్నరణ మిచ్చె.విశ్వేశునకున్. 139

వ. ఇట్లు గిరిశుండు గిరిపతి నరణంబు గొని హరిపరమేష్ఠిపురం
దరాద్యఖిలసురనరోరగాధీశ్వరపరివృతుండై. 140

సీ. పింఛాతపత్రముల్ పెనఁగి మరుద్వీథిఁ
గార్కొను నీలమేఘములు గాఁగ
వివిధభూషారత్నవివిధాంశుజాలముల్
సదమలాఖండలచాపములుగ
ఘనవీథిఁ బొలసాడుఖచరాంగనాపాంగ
తరళాక్షరుచులు సౌదామనులుగ
సింధురోన్నతకరశీకరాసారముల్
ధారుణిఁ గురియు నాసారములుగ

ఆ. సంచితంబులైనపంచమహాశబ్ద
రవము లులియ మేఘరవము లెసఁగ
హరుఁడు వచ్చె రజతగిరి కుమాన్వితము గ్రొ
క్కారులీలఁ గరము గారవమున. 141

వ. ఇట్లనంతవిభవైశ్వ*[ర్యాబ్ధిఁ దనరుచు గౌరీసమన్వితుండై
చనుదెంచి హరిపరమేష్ఠిపురందరాద్యఖిలభువనభవనాధీశ్వర
మునీశ్వరాదుల కభిమతంబు లొసంగి హిమవంతున కజరా
మరత్వాఖిలనగచక్రవర్తిత్వానంతవిభవైశ్వ] ర్యంబులతోవ
దయనేసి వీడుకొలిపె నట మేనకయు నుమాదేవియును.142

తే. ఉరుకుచాగ్రంబు లొండొంటి నొత్తుదేర
నెదురు కౌఁగిలింపఁగ నను వెట్లుఁ గాక

*[ ] ఈగుర్తుగలది మూలప్రతిలో లేవు.

కెలని కొఱఁగుచుఁ గుచతటుల్ బలిమి నొత్త
నందికే స్లైటకేనియు నందికొనిరి. 143

వ. ఇట్లు పుష్పస్తబకభరానమ్రకల్పలతిక లొండొంటిఁ బెనంగున
ట్లున్నవక్షోదీఁగలు సోఁపు లాడ నొండొరుల నందంద కౌఁగ
లించుకొని మేనక మనోరాగంబున నిజతనయ వీడుకొని
చనియె నంత నక్కడ. 144

క. లీలోద్యానవనంబులఁ
గేలిసదనములఁ బుష్పగేహముల లతాం
దోలముల సరోవరతీ
రాలి నిజేచ్ఛావిహారు లై హరగిరిజల్. 145

చ. నయమున భీతి వాపి మది నన్పునఁ దేఁకువ వాపి మాటలం
బ్రియ మొనరించి పొంతనల బేటము వెంచుచు సమ్మదంబునం
బయిపడి గుహ్యముల్ బయలు పర్వుచుఁ జెయ్వుల లజ్జవాపు
చుం, మెయివడి గౌరి నీశ్వరుఁడు మేకొలిపెం రతికిం
గ్రమంబునన్. 146

సీ. నిడువాలుఁజూడ్కులు నిగిడించు మగిడించుఁ
బతికన్నుఁగవపొలపంబు తెలిపిఁ
బొరిఁబొరి మైఁదీఁగ వొందించు నెడలించుఁ
జోఁకాసఁ బ్రియుమేను సుడియునెడల
నెడఁదొక్కుబలుకుల వినుపించుఁ గొదలించుఁ
గలయ వల్లభుపల్కు పలుకుపొంత
దరహాసరుచి మోవి దలకించుఁ దలకించు
విభుపరిహాసోక్తి వెరవుఁ బొరవు

ఆ. సెరవు సేయ కధిపు చెయ్యూల మెయివడి
నడరుఁ దాన గానియదియపోలెఁ
దరుణి నెమ్మనమునఁ దమకంబు లజ్జయు
నలఁతి కగ్గలింప నాఁకగొనక. 147

క. తరతర మంజలు దఱకఁగఁ
బరువడి మృదుతరరతములఁ బరిణతు లై యా
హరగిరితనయలు సురతా
తుర లగుచుం గాయ్యు మిగిలి తోడ్తోన మదిన్. 148

సీ. కరలత లందంద కామపాశంబుల
నదిమి బంధించుచున్నట్లు బిగియ
నొదవఁ జేర్చిందుల: బదనైనపూఁత లం
గమునకు వజ్రలేపములు గాఁగఁ
బులక లొండొరులమేనుల నుచ్చిపోయి డ
గ్గఱ మొల లిచ్చినకరణి గాఁగ
గనకంపుఁబ్రతిమలు గాఁచి యంటించిన
ట్లొడఁగూడి తనువు లొండొంటిఁ గదియఁ

ఆ. దగఁగ నొక్కతలకు మొగములు రెం డైన
పగిది దలలు మాఱుమొగము వడఁగ
గీఱి మేను మేను దూఱ గాఢాలింగ
నంబు సేసి రంగనయుఁ బ్రియుండు. 149

క. అనవరతము నవకరణా
సనచుంబనభూషణాదిసంగమగతు లో
లిన నూల్కొనఁ బెనఁగిరి కా
య్యున బహుతరగతుల నింపు వొంపిరివోవన్. 150

వ. తదవసరంబున. 151

సీ. రతిలోలులై బాహ్యరతియు నాభ్యంతర
రతియు నుత్తమసమరతియు నీచ
రతియు సలలితోచ్చరతియుఁ బొల్పగుచిత్ర
రతియు సన్నుతములరతియు నుపరి
రతియు నింపగుమృదురతియుఁ బ్రచండోరు
రతియు నెంతయు గూఢరతియుఁ బ్రకట
రతియును నాఁ బెక్కురతములు వరువడి
రతిపతిశాస్త్రచోదితము గాఁగ

ఆ. సతికిఁ దెలియఁజూపెఁ బతి వాని నన్నియు
మగువ వరుసఁ బతికి మగుడఁ జూపె
సతియుఁ బతియు నేర్పురతి భక్తి దలపోయ
రతులు నవము లయ్యెఁ బ్రతిదినంబు. 152

ఉ. కోరికపాం దెఱింగి రతిగూఢపునిక్క మెఱింగి చెయ్వులక్
వారణ లేక చిత్తముల వంచన లేక రమించె నీశుఁ డిం
పార ననేకకాలముల నప్పటి కప్పటికొక్కభంగి నా
గౌరియుఁ దాను నొండొరులకంటె మనోభవకేళిలోలులై.

వ. ఇట్లయ్యుమామహేశ్వరులు మదనసుఖపరవశు లగుచు
ననవరతనిరతులై రమియించు నవసరంబున. 154

చ. అమితసువీర్యవార్ధు లిల నప్పటి కప్పటి కుద్భవించుచుం [మే
గ్రమమున నుర్విలోఁ గులనగంబులు దుంపలువోలె నుండె
ఘము లనయంబు దెట్టువులు కట్టి కెలంకులఁ జేరెఁ బై విమా
నములు వహిత్రసంఘ మన నల్గడ నోలిన తేలి పాఱఁగన్.

వ. ఇట్లఖిలభువనభవనాధీశ్వరుం డగుపరమేశ్వరుం డనవరతరత
నిరతుం డై జగద్వ్యాపారం బౌరయమికి నింద్రాదిదేవత
లుద్వేగించి విరించిపాలికిం జని. 156

ఉ. క్రొవ్విరి తమ్మితావి గొని క్రోలి మదంబునఁ దేలి తేఁటి కొం
డెవ్విరిపువ్వుకంపు సొగయింపనిభంగి మహేశ్వరుండు మా
యవ్వనవారిపూర్ణసురతాభి వివర్ధితుఁడై మధించి మై
దివ్వఁడు లోకవర్తనకు దేవత లెంతవిహీనభాగ్యులో. 157

వ. అని నిర్వేదించి విన్నవించుసురవరులకు విరించి గరుణించి
తదుపాయంబు విచారించి యనలాంబకుపాలికి ననలుం బంచి
నంతన భవదీయకార్యసిద్ధి యగుం బనుపుం డని హితోప
దేశంబు సేసినం గైకొని చనుదెంచి సురపతి పరమాత్మ
మాహాత్మ్యంబు దలంచి చంచలించుచు. 158

ఆ. రతి యొనర్పఁబోయి రతిపతి వడ్డపా
టెఱిఁగి యెఱిఁగి వారి కింక విరతి
సేయఁ బూని విలయశిఖనేత్రుకడ కగ్ని
యేల పోవుఁ బంపు టేమితగవు. 159

వ. అనిన సురపతిని బృహస్పతి గనుంగొని. 160

సీ. హేమాబ్జినీకేళి కెలసి మరాళంబు
మానససరసి నెమ్మనమునందు
మఱచి క్రొంకాఁకరుఁబట్టఁ బగనిచుడిమఱి
దెలిసివచ్చినతావు దలఁచు పగిదిఁ
బార్వతీరతికేళిపరవశుఁడై జగ
ద్వ్యాపార మంతయు వదలియున్న

ధూర్జటి నిజమూ ర్తి ధూమధ్వజుం గని
తనకాచులోకవ ర్తనయ తలఁచుఁ

ఆ. గాన వహ్ని కలుగఁగా నేరఁ డనలాక్షుఁ
డలిగనేని ననలుఁ డనలుఁ గలసి
వెలసి వెలుఁగుఁ గాని మలుగఁ డీశ్వరుపాలి
కనలుఁ బంచు డుచిత మగు సురేంద్ర. 161

వ. అనిన నొడంబడి కార్యనిశ్చయంబు సేసి దేవేంద్రుండు పావకు రావించి తద్వృత్తాంతం బెఱింగించి నియమించినం గైకొని మహాప్రసాదం బని వీడుకొని నిజాంతర్గతంబున. 162

చ. పురహరమూ ర్తిఁ గీ ర్తిపరుఁ బుణ్యు నగణ్యు ననేవ్యు భవ్యుఁ
బం,కరుహాజగోత్రుఁ బాత్రు నవికారు గభీరు ముముక్షుదక్షు
నీ,శ్వరపదభ క్తు ము క్తు గుణవంతు ననంతు వదాన్యు మాన్యు
వా,గ్వరకృతకృత్యు నిత్యు మునివంద్యు ననింద్యు విచార
పారగున్. 163

క. పరమపరుఁ బరమదురితే
తరు గురుఁ గరుణామృతాంబుధారావర్షో
త్కరతర్పితభక్తాంతః
కరణోర్వరు దివ్యమునిశిఖామణి ననఘున్. 164

చ. అనఘు చరిత్రుఁ బాత్రు నియతాత్ము మహాత్ము ననింద్యు వంద్యు
స్వజనహితకాంతుఁ గాంతు మితజల్పు ననల్పుఁ గవీంద్రు రుంద్రు
భూ,వినుతు నపారధీరుఁ గృతవేది ననాది ననంతుఁ గంతుబా
ణనికరము క్తు ను క్తు మునినాథు ననాథు వరేణ్యుఁ బుణ్యునిన్.

క. మానమహార్ణవు సంతత
దాని శివజ్ఞాని రాజధరమూ ర్తి సుధీ

దీనజనాభీష్టదక
ల్పానోకహాసదృశు మల్లికార్జునదేవున్. 166

లలితగతి.

పరమపరు లోకగురుఁ బాత్రు! సుచరిత్రుక్
దురితహరు దుర్జనవిదూరు సువిచారుక్
వరదు శుభమూర్తి మునివర్యు జగదార్యుక్
ధరణిధరధీరు గుణధాముజితధామున్. 167

గద్యము. ఇది శ్రీమజ్జంగమమల్లికార్జునదేవదివ్యశ్రీపాదపంకజ భ్రమరాయమాణ కవిరాజశిఖామణినన్నెచోడదేవప్రణీతం బైన కుమారసంభవం బనుకథయందు నవమాశ్వాసము సమాప్తము.

శ్రీ ర స్తు

కు మా ర సం భ వ ము

ద శ మా శ్వా స ము

శ్రీరమణీరమణీయత
గోరస్థ్సలు ననఁగు దినుదినోదయవిద్యా
పొరగు మునిముఖముకురుద
యాంపసంపూర్ణ మల్లికార్జునదేవున్. 1

వ. దహనాంబకుం దలంచి దహనుండు సంచలించుచు కైలాస పర్వతంబునకుం జనుదెంచి. 2

క. ఉరునేత్రవహ్ని దనికిన
నెరియుచు మార్కొనఁగఁ బోలునేనియు మీఁదన్
సురనదిజలములు సల్లును
హరుఁ డని పావకుఁడు మది భయాతురుఁ డగుచున్. 3

వ. పరమేశ్వరరతిక్రీడాప్రదేశంబునకుం జనుదెంచి నిజరూపంబు జూపిన నయ్యుమామహేశ్వరులు గని లజ్జాకలితసంచలితహృదయులై పరిధానంబులు సవరించుచు రతివిఘ్నం బగుటకు విరూపాక్షుండు గోపించి చూచుడు. 4

ఆ. నుదుటికంటిమంట సవ లంటి పర్వుచుఁ

గలసి తరతరంబ కప్పికొనఁగ
బెదరి కెదిరి నిల్చి పేర్చి రవిప్రభ
మాన కగ్ని మాఱుమండు చుండె. 5

వ. అంత నీశ్వరుండు వైశ్వానరుం డగుట యెఱింగి కోపావేశం
బున ననివార్యం బగునిజవీర్యం బెత్తికొని పైఁ జల్లిన. 6

చ. కలుషముతోడ లోకములు గాల్చుమహాప్రళయానలంబుపై
గలగొని సప్తవారిధులు గప్పినభంగి మహేశువీర్య మ
గ్గలముగ నమ్మహోదయునిఁ గ్రక్కునముంచిన నా తెనాఱుచోఁ
గొలఁదికి మీఱి నేయి పయిఁ గూర్చిన నాఱెనదీపికాకృతిన్.

వ. మఱియును. 8

క. శివవీర్యము పెలుకుఱఁ బైఁ
గవిసిన నిజశిఖ లడంగి గ్రక్కున నాహ
వ్యవహుఁడు హోమానలమున
నవతారం బైనపురుషునాకృతి నొందెన్. 9

వ. ఇట్లనలుం డీశ్వరవీర్యాపహృతతేజస్కుండై తత్ప్రతిహత
జీవుండై మూర్ఛిల్లి పడి పెద్దయుంబ్రొద్దున కెట్టకేనియుం దెప్పిఱి
తదీయాతిభరంబు దాల్పనోపక పితామహుపాలికిం జని తద్వృ
త్తాంతం బెఱింగించిన వరదుండు గుమారోత్పత్తికిం బ్రసా
దించె నని విధి ముదితహృదయుం డగుచు. 10

క. పురహరునమోఘవీర్యము
సురనది గొని తాల్చు నాశుశుక్షణి వడి నీ
భర మందుఁ బెట్టుమనఁ జని
హరవీర్యం బనలుఁ డాసురాపగఁ గలపెన్. 11

వ. అంత. 12

క. హరువీర్యము దాల్పఁగ గడు
భర మైవడి నడుమ డిగ్గఁబడి కడప ళ్ళం
బరము దెస నిల్చి పొల్చెను
సురవాహినిబాలుఁ డున్న జోలెలువోలెన్. 13

వ. ఇట్లీశ్వరవీర్యం బనిమిషాపగయోని డిగ్గంబడిన నగ్గంగ లగ్గ
బెగ్గలించి నిజభరంబు దన పైఁ బెట్టిపోవుననలున కడ్డంబు
వచ్చి యిది యేమి మాయ వన్ని తని తత్ప్రపంచం బనలు
వలన నెఱింగి. 14

ఉ. నీ వఖిలామరేంద్రమహనీయుఁడ వోపనిదానిఁ దాల్పఁగా
నావస మయ్యె భూరిభువనత్రయదుర్వహభార మమ్మహా
దేవునవార్యవీర్య మని దివ్యతరంగిణి దెచ్చి క్రమ్మఱం
బావకుమ్రోల నిల్పెఁ గని ప్రాణము ఝుల్లని తల్లడిల్లఁగాన్. 16

వ. అంత నద్దివ్య వీర్యంబు.

క. పఱతెంచి మగుడఁ బెట్టిన
నఱిమిఱి వలిగ్రాము వట్టిన ట్లనలుఁడు మై
మఱచి పడి యున్న సఖుఁ డె
ప్పుఱ నొయ్యన వీచె నపుడు పవనుఁడు నెమ్మిన్. 17

వ. ఇ ట్లెట్టకేనియు సచేతనుం డై మగుడం బరమేష్ఠిపాలికిం
జనుదెంచి తద్వృత్తాంతం బెఱింగించి వీర్యభరంబున నిశ్చేష్టి
తుం డై యున్నదహనుం గని విరించి కరుణించి తన్నుం
జొచ్చినసకలపదార్థంబుల నశ్రమంబున ధరియించునట్టిశక్తి
వరంబునం బడసె శరవణం బందుల కరుగు మనిన మహాప్ర
సాదం బని ధూమధ్వజుండు శరవణసరసి కరుదెంచె నది
యనిమిషాస్పదం బగుట నమృతాన్వితం బగుచు ఖరదండ

సహితం. బగుటం గుముదాన్వితం బగుచు సద్విజావాసం బగుటం గుశాన్వితం బగుచు హంసాశ్రయం బగుటం గూర్మాసనాన్వితం బగుచు. 18

క. కమలాభిశోభితము హరి
రమణీయము విద్రుమాభిరామము శుకర
మ్యము నై గగనాబ్ధులతో
సమ మై నవమధ్యజలజషండం బొప్పెన్. 19

క. వారక కలహంసావలి
భోరన నక్కొలని కెఱఁగి పొలు పమరె మహాం
భోరాశి నెలమి కెఱఁగెడు
శారదనీరదసమూహి చాడ్పునఁ బోలెన్. 20

క. బిట్టగసి మీఁదఁ గెలఁకులఁ
జుట్టి సితచ్ఛదసమూహి సుడియుట గడుఁ గ
న్పట్టె సరోవరలక్ష్మికిఁ
గట్టిన వెంబట్టు మేలు కట్టుం బోలెన్. 21

తరువోజ. జలనిధి దమవల్లఁ జాలదు త్రావఁ
జాలిన నది యేల చవి గానిలవణ
జలమని మెచ్చక సంవర్తకాది
జలదముల్ ప్రీతి నజ్జలజాకరంబు
జలము లతియములు సవి సుధారసము
చవి యని మెచ్చి నిచ్చలు నీరి కేఁగు
పొలుపున నెప్పుడుఁ బురమదహస్తి
ఫులు నొచ్చుచుండు నాపోవక కొలని. 22

క. భంగిగఁ దనపైఁ జేరుమ
తంగజకరశీకరముల దానజలముల౯
గంగాయమునాతతజల
సంగమదేశంబువోలె శరవణ మొప్పెన్. 23

సీ. ఖచరాంగనలకుచకాశ్మీరపంకంబు
వనజపరాగంబు నొనరి తనర
సురకన్యకలకుచసురదారుకుసుమముల్
రమణీయ హేమాంబుజములుఁ బెనఁగ
నరకామినులముఖపరిమళశ్వాసంబు
మెలుపారుకొలనితెమ్మెరలు నెనయ
నహిసుందరులకంఠహారముల్ కరయంత్ర
గళితాంబుధారలుఁ గలసి వెలుఁగఁ
తే. దమవిలాసముల్ జలదేవతా విలాస
భాతితోఁ గూడి పరభాగపదవిఁ గ్రాల
నర్థి జలకేళి సలుపుదు రఖిలభువన
వరనితంబిను లాసరోవరమునందు. 24

స్రగ్ధర.—
అరుణాంభోజాతవర్గం బతిలసితవిభాసాబ్జరాగాలి నీలాం
బురుహవ్రాతంబు నీలంబులు విమలనవాంభోజముల్ శంఖ
ముల్ శ్రీకరముల్ ముక్తాఫలానీకములుగఁ దగ విఖ్యాత
మై భూరిరత్నాకరమో నా నొప్పు నబ్జాకర మధికజలౌ
ఘస్ప్రపూర్ణాభివృద్ధిన్. 25

క. ఎలమెడు జలజాతంబులు
మెలరారెడు జలచరములు మేలిల్లెడుని

కొక్కెల నుండ నెందుఁ బోయెనో
జల మను నాశంకఁ జేయుజల మమలరుచిన్. 26

చ. జలనిధు లేదు నీకొలనిఁ జాలవుఁ గావది యేఁటిమాట యీ
జల మగునేని మఱ్ఱి జవియుఁ జాయయువానికి నేల వేఁడుగా
వలసె నెఱుంగరే నెలవు వన్నువనీ రని వాదు నేయుపే
రులి వనఁ బెల్లునం జెలఁగుచుండు మదాళివిహంగసంగముల్. 27

వ. అని వర్ణింపం దగినవర్ణనలకుం జాలి మేలిల్లుచు. 28

సీ. లోలాంబుజాలముల్ నీలాలకములుగా
బాలమృణాలముల్ కేలు గాఁగ
దళితాంబుజాతంబు దెలిమోముగా నుత్ప
లములు విశాలనేత్రములు గాఁగ
జక్కవకవ నిండుచనుఁగవగాఁ బులి
నస్థల మురుజఘనంబు గాఁగ
మొలచు లేఁదరఁగలు ముత్తరంగలు గాఁగ
శోభిల్లుసుడి నిమ్ననాభి గాఁగ
తే. నబ్జవనలక్ష్మి శంభువీర్యమునఁ గొడుకుఁ
బడసి దివిజుల కీఁ బూని పావకునకు
నొలసి తనరూపుచూపున ట్లొప్పు దోఁచె
శ్రీకరం బగునాకమలాకరంబు. 29

క్రౌంచపదము.—
చంచుల నాస్వాదించుచు లేఁదూం
డ్ల కరువుప్రియలకు నలఁదుచు మైరో
మాంచము లోలిం గంచుకితం బై
పాడమఁగ నడరుచుఁ బులినములం గ్రీ

డించుచు సంభాషించుచుఁ బ్రీతిం
బొలుచుచుఁ జెలఁగుచుఁ బొలయుసముద్య
త్క్రౌంచగతుల్ వీక్షించుచు భాస్వ
జ్జ్వలనుఁడు శరవణసరసికి వచ్చెన్. 30

వ. తదవసరంబున సప్తర్షులధర్మపత్ను లరుంధతీసహితంబు నిరం
బరలై జలక్రీడ లాడుచున్నవారి నక్కడం గని. 31

మ. తనభండారువు చూఱ వుచ్చెనొకొ కందర్పుండు నేఁ డంచుఁ
గన్గొనియెం బావకుఁ డర్థి నూరుయుగముల్ గుహ్యప్రదే
శమ్ములుం, దనుమధ్యంబులు ముత్తరంగలు సముద్యత్పూర్ణ
వృత్తోన్నత, స్తనకుంభంబులు వక్త్రపంకజములుం ధమ్మిల్ల
భారంబులున్. 32

వ. ఇట్లు కనుంగొని కనుబేటంబేటం బైన ననలుండు దనడెందం
బునం దనరుమనసిజానలంబు వెలి వేర్చి వెలుంగునట్లు తత్ప్రదే
శంబునం బొలయుచున్న నరుంధతి గని వహ్నిఁ బరపురుషుం
డని రయంబున నిజవస్త్రావకుంఠితయై తొలంగి నిలిచెం దక్కిన
యార్వురు నెఱుంగక నింకఁ దన్ను వహ్ని కాఁ దలఁచి శీతా
తురలై చను దెంచి ముగ్ధభావంబున వివృతజఘన లై యున్న
భంగిన తన్ను బలసినం గని యనలుం డనురాగంబున. 33

క. కరలతలఁ బెనఁగి పైవడి
గురుకుచములమీఁద వ్రాలి కోర్కులు ముట్టన్
వరజఘనంబులఁ బొందుచు
సురతసుఖం బందె నాశుశుక్షణి ప్రీతిన్. 34

వ. తదనంతరంబున వహ్నియం దంతర్హితంబైనహరువీర్యంబు

మానవతులయోనిముఖంబు ప్రవేశించిన నెఱనుముట్టిన
సరసభావంబున మే యలరుచు, 35

ఉ. అక్కలి మాయఁ గన్నుఁగవ లాననము ల్విలసిల్లఁ బెంజెమర్
గ్రిక్కని పర్వమానములు గీడ్పడఁ జెయ్యుల కుచ్చలించి క
ర్కొక్కఁ దనూలతల్ ధృతికి నొడ్డెఱ లల్క శిఖిప్రసంగతిం
జొక్కి మహీసురాంగనలు సోలి రపూర్వరతిప్రమత్తలై. 36

వ. అంత ననలుం డీశ్వరవీర్యంబుతోన నిజభరంబునుం బాసి రతి
పరితోషితుండై స్వేచ్ఛావిహారి యయ్యె నిట మునిపత్ను
లల్లన పరిధానావృతలై రంతకుమున్న. 37

సీ. పరమేశువీర్యంబు ధరియింప వ్రేఁ గైన
విధమునఁ దనులతల్ వ్రేఁక నయ్యె
నన్య లెఱుఁగఁ గష్ట మని వెల్లఁబాఱిన
పగిది మేఁదీఁగలు పలఁకఁబాఱెఁ
దనుమధ్య లోప రీ స్తనభార మని విధి
దల మిచ్చె నాఁ గృశోదరము లెసఁగె
వరపుత్రలాభోత్సవంబు వర్ధనభంగి
మనములఁ దనరె సమ్మదరసంబు

తే. గురుకుచంబులపైఁ బచ్చసరలు వాఱె
తుదలఁ గప్పిరి వోలుపారఁ గదిసి వలిసెఁ
దనరె నాభులు విరిసె ముత్తరఁగ లారు
లొనరి గర్భంబు లడరె నక్షణములోన. 33

వ. ఇ ట్లీశ్వరవీర్యంబున సద్యోగర్భంబు లైనం గని వెలవెలఁ
బాఱుచు నొండొరులమొగంబులు సూచుచు నందఱు
నరుంధతిం గనుంగొని నీ వెఱుంగుదు మాచేసినదోషంబు

లేదు నిర్ణిమిత్తంబ గర్భంబు లయ్యె నిది యేమిమాయ యనిన మీరు యౌవనమదంబున నతిక్రమించి యగ్నిఁ బర పురుషుం డనక నగ్నంబుతోడం జేరితి రిది తన్నిమిత్తం బని వారలఁ బదరుచు. 39

క. దోషులసంగతి నగుదురు
దోషాత్మకు లిదియ సంగదోషము మీతో
భాషింపఁగ నగునే యని
రోషించుచుఁ గింకతో నరుంధతి యరిగెన్. 40

వ. అంత మునికాంత లనంతచింతాక్రాంతలై యరుంధతిఁ బాసి యలసి కౌముదిం బాసిన కుముదవనంబునుంబోలె లగ్గ డిగ్గం దావి. 41

మ. గళితోచ్ఛ్వాసము శోకపావకశిఖాక్రాంతాంతరంగంబు ని
ర్గళితాశ్రుప్రచయోదకాంకితలసద్గండప్రదేశంబు సం
చలితాంగప్రకరం బరాలవదనాబ్జం బామునీంద్రాంగనా
కుల మత్యాకులవృత్తి నుండె వనటంగుండిల్లి చింతించుచున్.

వ. ఇట్లు దలం బగునడలడిం బడి కదలుచు నింకం దడయు డుచి తంబుగాదు మునివరు లెఱుంగకుండ నిజగర్భపిండంబులం బుచ్చి నివాసంబుల కరుగవలయు నని విచారించి యక్షణంబ.

క. సాహసులై మునిపత్నులు
మోహం బఱి గర్భపిండములు వుచ్చి గతో
త్సాహమునఁ బద్మపత్రస
మూహంబునఁ బొదిగి సేమమునఁ బెట్టి రొగిన్. 44

వ. ఇట్లు నిజగర్భంబులు వుచ్చి సరోవరలక్ష్మీగర్భంబునం బెట్టిన

మనసుపట్టక నిర్దోషలుంబోలె నిజేశ్వరులకుం బరిచర్యసేయ నుపక్రమింపుడు. 45

క. ఆరమణులదోషయుతా
కారవికారములు గాంచి కలుషించి మునుల్
వారి విసర్జించిరి దో
షారంభులు వర్జనీయు లగు డది యరుదే. 46

వ. ఇట్లు ధర్మచారిణులు నిజాధీశ్వరులచేతం బరివర్జితలై మాఱు వలుక నోడి పరమేష్ఠిపాలికిం జని యకామకృతదోషంబులం బతులచేతం బరిభవింపఁబడితి మని విజ్ఞాపించినం జతురానను౦డు తద్వృత్తాంతం బెఱింగి పతివ్రతావృత్తియందు వ్రతభ్రష్టలైనను నీశ్వరువీర్యంబు ధరియించినపుణ్యఫలంబున జ్యోతిర్లోకంబునం గృత్తిక లనం బ్రవర్తింపుం డని వరంబుగా విరించి గరుణించి నియమించిన మహాప్రసాదం బని పుణ్యగతికి నరిగి రటఁ గమలలక్ష్మీగర్భంబునం దున్న పిండంబు లన్నియు నొక్కఁడైన యతఁడంబ పక్వంబునకు వచ్చి. 47

సీ. ఎలుఁగెత్త నోడి మున్నెందేని డాఁగిన
వేదనాదంబులు విస్తరిల్ల
వా యెత్త నోడి పర్వతములు సొచ్చిన
కిన్నరగంధర్వ గీతు లెసఁగఁ
దల లెత్త నోడి భూతలమునం దడఁగిన
నిధు లడుగడుగున నెఱయఁ దెఱవ
మొగ మెత్త నోడి దిఙ్మూఢంబులై యున్న
యాశానదాబ్జంబు లలరి పోలయ

ఆ. బలిమి మిన్నుముట్టి వెలిఁగెడితారక
ప్రభ యడంగఁ బొందువాసి నవయు
దివిజచక్ర మెల్లఁ గవగూడి చొచ్చిన
పదవితోఁ గుమారుఁ డుదయ మయ్యె. 48

వ. ఇట్లీశ్వరునురులింగాకారంబు పురుషాకారంబు దాల్చినట్లు నిజజనకుం డగుపంచవక్త్రు నగ్గలింప షడ్వక్త్రుం డై ద్వాదశ రవిప్రకరంబున నవయవంబులు నేకొని నిజావయవంబు దాల్చినట్లు ద్వాదశకరపంకజశోభితుండై కమలగర్భు నొత్తరించి కమలాసనంబుగైకొనినయట్లు గమలనిలయుఁ డై వెలుంగుచుండె నంత. 49

ఉత్సాహ. ఆహరాద్రి మరల కతులహర్ష మెసఁగ దేవసం
దోహమునకు వీరలక్ష్మితోడఁ గొండెఁ బు(?)
ణ్యాహఘోష మెసఁగె మునిజనాశయమ్ముల న్సహో
త్సాహ మయ్యె నక్కుమారసంభవంబునం దొగిన్.

ఉత్సాహ. సురమహీరుహాలి వండె సురభులోలిఁ జేఁపె నా
సురగజంబు మదము నేసె సురసమూహి కెద భయా
తురత వాసెఁ బెరిఁగె దేవదుందుభుల్ సెలంగె నీ
ధరణి సస్యవృద్ధిఁ బొందె ధర్మచరిత మిగులఁగాన్.

వ. తదవసరంబునం గలహభోజనుం డైననారదమహాముని కలహావలోకనార్థంబు లోకంబులఁ బరిభ్రమించువాఁడు తత్కాసారాంతరంబునం జని చని. 52

తే. అరుణకిరణసహస్రోదయంబుకంటె
మిగిలి గుహుతేజ మడర సమీప మెల్ల

సలలితద్యుతిఁ గాంచనాచలమపోలె
సురుచిరం బగునాసరోవరము గనియె. 53

వ. కని యిది యేమి తేజోవిశేషం బని కొలను గలయం బరి
కించి చూచునప్పుడు. 54

క. నలినాకరంబులోఁ దను
విలసితరుచు లలర గుహుండు వెలుఁగుచు నుండెన్
జలరాశిలోన నెలకొని
వెలిఁగెడునౌర్వాగ్రజాతవేదుఁడపోలెన్. 55

సీ. వినువీథి నెడయాడి విసివి కాలిచ్చలో
నిలఁ దావగొని యున్న వెలుఁగు తేఁడొ
లవణాబ్ధి వెలడుమైచవుడు వోఁ దియ్యనీ
రాడంగఁ జొచ్చినయమృతకరుఁడొ
ముదిమి వో నిందులయుదకంబు సేవించి
యెలఁబ్రాయ మైయున్న నలువయొకొ
తా నీలగిరిమీఁద మే నొత్తు నని తమ్మి
విరులపై నెనపినగిరిశుఁ డొకొ

ఆ. యబ్జనిలయ యైనయమ్మతో నరిమిలిఁ
దగిలి యున్నతమ్మిదాల్పు డొకొ
యనుచు నుత్తరోత్తరైశ్వర్యుఁ డగుబాలు
గారవించి చూచె నారదుండు. 56

వ. మఱియునుం గమలబంధుండు బంధుభావంబునం గమలలక్ష్మి
యింటికి విందు వచ్చినట్లు తేజోవిరాజితుండై సరోవరంబు
నలంకరించుచున్న బాలకుం గని విస్మితుండై వీఁడు ప్రకృతి
పురుషుం డన్యులకజేయుం డమరేంద్రుం దెచ్చి పోరించి

నేఁటియాహారంబు గాననగునేనిం జూతునని యక్షుణంబ సురపతిపాలికిం జని తద్వృత్తాంతం బద్భుతంబుగా విశేష షించి యెఱింగించి వెండియు. 57

క. దనుజారికంటె వీరుఁడు
దినవల్లభుకంటె నధికతేజుఁడు పద్మా
సనుకంటె మహాత్ముఁడు ద్రిన
యనుకంటె విశేషుఁ డురుతరైశ్వర్యమునన్. 58

వ. మఱియును. 59

చ. హరునకు నెద్ది పేర్మి దనుజారికి నెద్ది రమావిభూతి భా
స్కరునకు నెద్ది తేజము దిశాపతిసంహతి కెద్ది నిల్పు చం
దురునకు నెద్ది కాంతియుఁ జతుర్దశలోకవిభుత్వ మెద్ది నీ
కిరవుగ నాకుమారుఁ డిలఁ నింకొకయించుకసేపు నిల్చినన్.

వ. అని యమ్మునిపతి సురపతికి నేలఁ దల గాలు నిలువకుండు నట్టిభయంపువార్త సెప్పిన విని యదరిపడి యక్షుణంబ వజ్రి వజ్రాయుధాద్యనేకదివ్యాయుధంబులు గొని యైరావత గజేంద్రారూఢుఁ డై యతిరయంబునఁ దత్సరోవరంబునకుఁ జనుదెంచి యబ్బాలకుం గనుంగొని మేను గరుకెక్కి వెక్క సంపడి శిరఃకంపంబు సేయుచు. 61

చ. వెలుఁగుకుమారుతేజమున వేఁడిమి దాఁకినయంత వేయుఁగ
న్నులు మిఱుమిట్లువోయినఁ గనుంగొననేరక మూసికొన్న తె
ప్పలు గమరంగ విచ్చె నురుభాస్కరతీవ్రకరప్రభాతిఁ గ
న్నులికి రయంబున న్మొగిడియున్నకుముద్వతివోలె భీతితోన్.

వ. ఇట్లనిమిషేశ్వరుండు వెక్కసంపడి యుక్కడించి తనవచ్చిన తప్పునకు దూరభీతుండై పోవనేరక కుమారుమీఁద నభ్రగ

జంబుం గొలిపినఁ దెరలం బఱతెంచు వెల్లేనుఁగుం గని హరుపట్టి వట్టియాడ నగు నని పట్టికొనం బఱతెంచుట గని పర్జన్యుండు ప్రళయకాలపర్జన్యుండునుంబోలె నబ్బాలకుపై ననేకాస్త్రవర్షంబులు గురిసిన. 63

తే. అలిఁగి దేవేంద్రుఁ డేయునుగ్రాస్త్రములుఁ గు
మారు భేదింపనోపక మగిడె వీత
రాగియై యున్న నిర్వాణయోగిఁ దూర
గొనక క్రమ్మఱుసతులచూడ్కులునుబోలె. 64

వ. ఇట్లు నిజాస్త్రహతి నక్షతదేహుండును ననివార్యశౌర్యుండును నై పఱతెంచుబాలకుం గని హరి గరి నలిగించి కొలిపిన. 65

సీ. బలభేదికరి దొడ్కి పట్టఁ జేసాచుడు
శివుసూతి వెనచి చేనేతఁ బట్టి
కుదిసి రాఁ దిగుచుడు మదమతి కాల్కొన
కొఱలుచు నేలఁ గొమ్మూఁది మ్రొగ్గ
నంత దృఢాసీనుఁ డై వజ్రి నిజకరిఁ
దడయ కంకుశమునఁ బొడిచియెత్తి
కోపించి గుహుమీఁదఁ గొలిపినఁ బైఁబెట్ట
కది మొగతిరుగుడు నమరనాథుఁ

ఆ. డంకుశమున మడమ నార నుంగుటమున
నాఁకఁ గొనుచుఁ గొలుఁ నరుగునెదుర
నలవి గాక కరి రయంబునఁ జిట్టిన
సారివోలె నొక్కగోరఁ దిరిగె. 66

వ. తదవసరంబున. 67

క. సురపతి గోపించి భయం
కరముగ వజ్రమున వైచెఁ గని గుహుఁడు బిసాం
కురమునఁ దట్టుడు నది గత
సరభసగతిఁ దూలిపాఱి శరనిధిఁ బడియెన్. 68

క. సుతబిందుబిసము లీశ్వర
సుతుచేతిని నిల్చి బలిమి సురవల్లభునా
శతధార నోర్చె నల్పులు
నతిసత్త్వులఁ గూడి బలియు లగు డది యరుదే. 69

వ. ఇట్లు వజ్రి దివ్యాయుధం బైన యవ్వజ్రాయుధంబు దప్పిన
నివ్వెఱఁగువడి యున్నంతఁ గుమారుచేతి బిసప్రహతి కబ్బ
గింపక. 70

క. ఆనాకపతిగజంబు ష
డాననుఁ గని వెఱచి పఱచె నది చోద్యమె పం
చాననున కోడుకరులు ష
డాననవిపరీతగతి భయంపడ కున్నే. 71

చ. హరి కరి యోడిపాఱెడురయంబున ఘంటలు రెండు ప్రక్కలం
దరమునఁ జాగఁ గట్టినవిధంబున వాఁకక మ్రోయుకుండెఁ ద
త్పురవరపార్శ్వదృష్టహరపుత్రకతీవ్రతరప్రభాతిభీ
కరశిఖిఁ గ్రాఁగి పేఁబడుఘంటలోకో యనఁ దద్దపాల్పుగాన్.

క. త్రినయనపుత్రకుఁ డట వెను
కొన సురపతి వఱచె మఱవుకొన నజుని హరిం
గని యెందు శరణు గానక
చనియె మహాదేవ నీవ శర ణనుభాతిన్. 73

వ. ఇట్లనిమిషపతి నిమిషార్ధంబునకుం జతుర్దశభువనంబులకుం
గుమారుం డెయిది వెనుకొన మనోవేగంబునం బఱచి
యెందును శరణు గానక శరణాగతవజ్రప్రాకారుండైన పర
మేశ్వరుమఱువు సొరం బఱతెంచునప్పుడు. 74

గీ. బలసి తేజంబు దిక్కులఁ బ్రజ్వరిల్ల
దిగ్గజేంద్రంబు వెనుదెంచుఁ దెరల గుహుఁడు
శరధి చొరఁబాఱుధారుణీధరముపిఱుఁద
నంటఁ దగులుమహాశని యట్లువోలె. 75

వ. ఇట్లు శరణు వేఁడుచు నైరావతగజారూఢుం డై పఱతెంచు
సురేంద్రు వెనుదెంచు కుమారుం జితమారుండు గని గిరి
సుతకు నీసుతుం డని తద్వృత్తాంతం బెఱింగించునంతన
వచ్చి తనమఱువు సొచ్చినసురేశ్వరున కభయహస్తం బిచ్చి
కుమారుం గనుంగొని కరతలాస్ఫాలనంబు సేసి చేతులు వచ
రించుచున్న జననీజనకులం గని. 76

క. ఆహరి విడిచి నిసర్గ
స్నేహంబునఁ బాఱుదెంచెఁ జెచ్చెర సుమనో
దోహలమున వరపుత్రో
త్సాహంబున గుహుఁడు దల్లిదండ్రులకడకున్. 77

వ. ఇట్లు పఱతెంచుకొడుకు నెత్తికొని త్రినయనుం డందంద
డెందంబున నదిమికొని మూర్ధాఘ్రాణంబు సేయుడు. 78

చ. పులకలు పొడ్మె నంగమున భోరన సమ్మదవారి గన్నుల
న్నలిఁ దలఁకొడె శంభునకునాఁటెముదంబుమనంబునందుమో
మలరెఁ దదుత్సవంబు గని యంబిక కర్మిలిఁ బాలు సేఁపెఁ జ
న్నులు సిఱునవ్వమోవినిఁదనూలతికంజెమరుంగడల్కొనన్.

వ. అంత గిరిసుత పతిచేత నున్నసుతు నందికొని ముఖావలోక నంబు సేయుచు మెత్తమెత్తనఁ గౌఁగిలించుచు మెయ్యలరి వృద్ధాంగనాప్రబోధితక్రమంబునం జన్నిచ్చుడు. 80

చ. తరమునఁ గన్గవల్ పొలయఁ దల్లిముఖాబ్జము సూచు నెమ్మనం బరలఁ గుచాగ్ర మొయ్యన ముఖాబ్జమునం గబళించిపీల్చుమై గురువులు వాఱఁగేలఁబుడుకుం బెఱమోవులనవ్వునింపు వోం పిరిగొనఁ గార్తికేయుఁడు శుభృత్స్నుత కల్లము పల్లవింపఁగన్.

గీ. అగ్నిగర్భుఁడై కృత్తికలందుఁ బుట్టి
కొలన విడువఁబడి మగిడి గుహుఁడు వచ్చి
పార్వతీదేవి చన్నులపాలు గుడిచెఁ
బాలుగలవారి నెమ్మెయిఁ బాప నగునె. 82

వ. అంత నంతవృత్తాంతంబునుం గని సురేశ్వరుండు పరమేశ్వరు నకు దండప్రణామంబు సేసి. 83

చ. శరణు మహేశ భూరితరచారుసుఖప్రదకామకాలసం
హార భవరోగదారణ సురాసురవంద్య శరీరదుఃఖ దు
స్తరకమలాంపహారహిమధామ సమస్తగ సోమదేవ వి
స్తరతరమాదయారసయుతా యురులబ్ధ విభావనామయా.

నాగమురజబంధములు:—

క. స్థిరమతి శుభ సితమూర్తీ
వరసురనరదనుజదురితవనధిసుకీర్తీ
హారదతి శుభయుతమూర్తీ
స్మరపురహారతనుభిదురితజవశసుకీర్తీ. 85

వ. అని నాగాభరణు నాగబంధమురజబంధంబులం బ్రస్తుతించి యక్కుమారుండు నన్నేలినవాఁ డని యెఱుంగక యజ్ఞాన

భావంబున నాచేసినయపరాధంబు సహింపవలయు నని భయ స్థుండై వడవడ వడఁకుచున్నసురపతికి నుమాపతి గరుణించి యభయహస్తంబిచ్చె నంత నంతవృత్తాంతంబును నెఱింగి. 86

మ. గరుడం డస్ఫుటితేంద్రచాపమతి చక్రద్యోతవిద్యుద్గణం
బురుశంఖారవగర్జనం బులియ వాయుప్రేరితం బొప్పఁగా
హరినీలాభ్రము వచ్చి నిల్చె రజతోద్యత్పర్వతోత్తుంగకం
ధరభాగంబునఁ దత్తటస్థమదవేదండంబొ నా నందమై. 87

మ. శతపత్త్రోద్భవవిమానవేగకలహంసవ్రాతవాగ్వల్లకీ
శ్రుతిగేయాదిసమస్తవేదవిధిసంస్తోత్రాదిరాగంబుతో
నతిరాగాత్మతనుప్రభాసమున బ్రహ్మాండోదరం బెల్లఁబూ
రితమై మ్రోసి వెలుంగ వచ్చె నుతనీరేజాసనుం డర్థితోన్. 88

వ. ఇట్లంబుజనాభాంబుజాసనప్రముఖాఖిలభువనభవనాధీశ్వరులు పరమేశ్వరాచలంబునకుం జనుదెంచి మహోత్సాహంబునఁ బుత్త్రోత్సవంబు నేసి రంతం బరమేశ్వరుం డనురాగంబునం దనకుఁ బ్రత్యక్షం బైయున్నఁ గన్గొని హరిపరమేష్ఠి పురందర ప్రబోధితుండై సురగురుం డఖిలజగద్గురునకుం గృతాంజలియై. 89

శా. శ్రీరామేశకవీశ్వరాదు లెద నీశ్రీపాదముల్ భక్తితో
నారాధించి సమస్తలోకసముదాయాధీశు లైరన్న సం
సారుల్ దుఃఖనివారణార్థ మభవుఁ సర్వేశు లోకత్రయా
ధారుఁ నీకమదిఁ గొల్వఁకున్కి యుఱవేదారిద్ర్యవిద్రావణా.

మ. మలినుం డై కడుఁడస్సి క్రుస్సి మది నున్మత్తాకృతిం దేజముం
దలయుం జీరయుఁ దోడిపీడ జడుఁ డై దైన్యంబునం బొందిదు

ర్బలుఁడై మెచ్చనివారి వేఁడఁ జనుదుర్భాగ్యాత్ముఁడున్ నిన్నెదం
దలఁపం గాంచి సురేంద్రుఁడై వెలయఁడే దారిద్ర్యవిద్రావణా.

మ. భయరోగార్తి మహాతురౌఘచయమున్ బాయన్ ముదంబొం
ద నిర్భయకల్యాణసుశాంతిసంపద సుఖప్రాప్తం దగున్ దుఃఖ
సంక్షయమై కర్మనిబంధనాపహరమై సౌఖ్యాత్ముఁడై ముక్తుఁ
డౌ, దయ నీవెవ్వనిఁ జూతువాఁడు భువిలో దారిద్ర్యవిద్రావణా.

మ. వరదుం డీశుఁడు భక్తవత్సలుఁడు దేవవ్రాతసేవ్యుండు శం
కరుఁ డానందుఁ డనాథనాథుఁ డని లోకం బెల్ల సద్భక్తిత
త్పరులై సార్థకనామధేయమహిమోద్దామస్థితు న్నిన్ను దు
స్తరదుఃఖాపనయార్థ మర్థిఁ గొలుతుర్ దారిద్ర్యవిద్రావణా.

మ. మన మారంగ నొకక్షణంబయిన నిన్ మర్త్యుండు భావించిదు
ర్జనుఁడున్ సజ్జనుఁ డౌ సదుఃఖపరుఁడున్ సౌఖ్యాత్ముఁ డౌ
నల్పుఁడున్ ఘనుఁడౌ మూర్ఖునుఁ బండితుండగు మహాకష్టుండు
శిష్టుండగున్, ధనహీనుండు ధనేశుఁడౌ జగమునం దారిద్ర్య
విద్రావణా. 94

మ. నిధిసంఘంబు నిధానముల్ మణిగణానీకంబు మంత్రంబు లౌ
షధముల్ భూరిరసాయనంబు రస మాస్పర్శ్యాదివేధుల్ సకా
మధుగౌఘంబులు కల్పవృక్షములు తన్మాహాత్మ్య మూహింపఁ
జంద్రధరా మీకరుణాబ్ధిఫేనలవముల్ దారిద్ర్యవిద్రావణా.

మ. నలి నాత్మవ్యవసాయవాదులునుఁ గస్యావాదులున్ మంత్రవా
దులు దివ్యౌషధవశ్యధాతురసవాదుల్ మోహులై తద్దయా
కులముం బొందుదు రాశఁ జెట్టవియ కొలిచ్చుందమిన్ భక్తవ
త్సల సర్వేశ్వర నిన్నుఁ గొల్వ కెదలో దారిద్ర్యవిద్రావణా.

శా. కారుణ్యాత్మకు నిన్ను మానవుఁ డెడం గామించి సేవించి దు
ర్వారాపారసుఖంబు నుత్తమగుణవ్రాతంబు సత్కీర్తియుం
బారావారపరీతభూతలము నిర్బాధంబుగా నేలు వి
స్తారైశ్వర్యముఁ బొందు నీదయమహిన్ దారిద్ర్యవిద్రావణా.

శా. సారాచార విచారదక్షు లమలజ్ఞానక్షణోద్వీక్షణ
ప్రారంభాత్మకు లాత్మ నిన్ను నెనయన్ భావించి దుర్వారసం
సారాంభోనిధి నీఁదిమెద్దు సుమహాత్మాఖ్యాత్ము లై మర్త్యులా
ధారాధేయవిముక్తియుక్తు లగుదుర్ దారిద్ర్యవిద్రావణా.

మ. భువి నీరాజ్యవిభూతు లున్నతులు సద్భోగోపభోగావళుల్
శివలోకాదివిశేషలోకసుఖముల్ సేవ్యంబుగాఁ బార్వతీ
ధవ కారుణ్యముసేయు భక్తిపరు లై దారిద్ర్యవిద్రావణ
స్తవ మర్థిం బఠియించుమానవులకున్ దారిద్ర్యవిద్రావణా. 99

వ. అని స్తుతియించిన నమరేంద్రునకుం గరుణించి వరదుండు నీకోరినవరంబ యిచ్చెద వేఁడికొ మ్మనిన మహాప్రసాదం బని.

క. కలహమున సురలు దారకు
ప్రళయానలరూపు ముదరిపడి యొక్కొకమా
ర్దలఁచిన మీసలు గడ్డము
నులివాడులు వాడుచుండు నొందినభీతిన్. 101

వ. అని యనేకప్రకారంబులం దారకాపరాధంబు విజ్ఞాపించి తన్నిమిత్తంబు మాచేసినయత్నంబుగా నిక్కుమారుం డుద యించె నింక మీ రిక్కుమారు నమరసేనాధీశ్వరుం జేసి నిర్జింపం బంపవలయు నని పరమేష్ఠిపురందరసహితంబుగా సాష్టాంగం బెఱఁగియున్నం గని కరుణించి గిరిజానుమతంబు

నం బరమేశ్వరుండు వారికోరినవరంబు దయసేసిన మహా
ప్రసాదం బని. 102

తే. కామధుక్కల్పవృక్షచింతామణులును
వగవఁగా నిచ్చుఁ దముఁ బొందువారి కెల్ల
నొనరఁ దన్నాశ్రయించినజనుల కెల్ల
వగవఁగా నిచ్చునే భక్తవత్సలుండు. 103

తే. అనుచు రాగిల్లి జయజయధ్వనులు సెలఁగఁ
బొంగి ముఱ్ఱాటలాడిరి పుష్పవృష్టి
గురిసె సురపురములనెల్లఁ గుళ్లగట్టి
యొనర వాయించి రమరు లత్యుత్సవమున. 104

వ. తదవసరంబున విష్ణుప్రముఖాఖిలసురు లీశ్వరానుమతంబున.

సీ. మణికుట్టిమప్రభామంజరు లెలరారు
పల్లవతోరణప్రతతిఁ జెనయ
శశికాంతవేదికాసద్రుచు లవదాత
వప్రవితానకావలిఁ బెనంగ
వరశాలికోపితాంకురపాలికలు వాత
పూరణనికరవిస్ఫురణఁ దనరఁ
గర్పూరపాళీప్రకరరంగవల్లీవి
లాసముల్ మౌక్తికలంబనములఁ

ఆ. బోలఁ దనరి భూనభోభాగములు పర
భాగలీల నొలసి బలసి వెలుఁగ
రత్నదీపికాదిరమణీయ మగుచున్న
మానితాభిహేమమంటపంబు. 106

వ. మఱియుం జిత్రితానేకవర్ణసువర్ణకుంభమణిప్రకరముకుర కస్తూరిమలయజాగరుసుగంధద్రవ్యగంధతైలామలకోద్వర్తన కషాయాది సముచితద్రవ్యహంసోదక తీర్థోదక పుణ్యోదకాది సమస్తపరిశోభితం బగు నభిషేకమంటపంబునకుం దోడ్కొని చనుదెంచి కార్తికేయు విధిచోదితన్యాయంబునం గనకద్రోణజలావగాహనానంతరంబునం జంద్రకాంతమణిపీఠాసనాసీనుం జేసి. 107

క. జలదములం బాసి మెఱుఁగులు
జలధారలు గురియునట్లు శైలాగ్రములన్
నలి నమరసతులు నిర్మల
జలధారలు గురిసి రోలి షణ్ముఖుమీఁదన్. 108

మ. స్తనకుంభంబులు పూర్ణకుంభములు ముక్తాహారవిస్తారలం
బనహారమ్ములు వారిధారలు రుచిప్రౌఢంబుగాఁ బేర్మిఁ బూ
నినభూషామణిదీప్తులన్ వెలుఁగ దన్నీరాజనద్యోతు లం
గన లోలిం గవగూడి సేసి రభిషేకం బంబికానందనున్. 109

వ. తదవసరంబున సముచితాసనతాంబూలానులేపనాంబరమాల్యాలంకృతుం జేసి కుమారు మణిమయవేదికాసీనుం జేసి మంగళపాఠకపఠనగీతాతోద్యంబులు దిగ్బధిరీకృతం బై చెలంగ హరిపురాణమునిపురందర ప్రముఖాఖిలసురవరులాగమప్రచోదితక్రమంబున సేనాధిపాభిషేకంబు నేసి యువరాజపట్టంబు గట్టిన. 110

మహాస్రగ్ధర.—
అభిషేకానంతరం బాహరసుతుఁ
డురుసింహాసనాసీనుఁ డై య

త్యభిరామం బయ్యె నారాయణకమల
భవేంద్రాదిదేవార్చితుం డై
ప్రభతోఁ బూర్వాబ్ధిలో వెల్వడి
రవిమణిరుగ్భాసమానోదయాద్రి
ప్రభుశృంగం బెక్కున ట్లప్రతిహత
విభవాపారతేజోమయుం డై. 111

వ. ఇట్లతిరమణీయమణిమయోత్తుంగసింహాసనాసీనుం డై నిజ
జననీజనకు లగు నుమామహేశ్వరులపురోభాగంబుం బర
భాగిల్లుచు నఖిలామరపరివృతుం డై పేరోలగంబుండి మహాను
రాగంబున. 112

మ. జయఘంటారవ రాజవక్త్ర లసితాబ్జగ్రీవఁ దూణీరక [ర్ణ
ద్వయజంఘం గరికుంభపూర్ణకుచఁ గోదండోచ్ఛల ద్భ్రూవిల
హాయవర్మాంబర వజ్రదంత గుహుఁ డీశాజ్ఞ శితాస్త్రోల్లస
న్నయనం బ్రీతిఁ బరిగ్రహించె సురసేనాకన్య నత్యున్నతిన్.

వ. ఇట్లవయవంబునం దారకు నిర్జించి తమ్ము నిఖిలభువనసామ్రా
జ్యపదవియందు సుప్రతిష్ఠులం జేయం బూని మహేశ్వ
రానుమతంబున మహాసేనుండు సేనాధిపత్యంబు నేకొనుడు
నత్యుత్సవంబున. 114

సీ. కులజుఁ డై విక్రమబలవంతుఁ డగురాజుఁ
బడసినదేశంబు ప్రజయుఁబోలె
నదమలసంపూర్ణచంద్రోదయంబున
రమణీయ మగుచున్నరాత్రివోలె
నురుసత్త్వుఁ డగుమహాయూథాధిపతిఁ గూడి
తనరువన్యేభబృందంబు వోలె

నాయకద్యుతి గ్రాలునాయకమణితోడ
నోడఁగూడి పొలుపారితోడవపోలె

తే. నామహేశ్వరనందను ననుపమాన
శక్తిసంపన్ను ననివార్యశౌర్యుఁ దనకుఁ
దగిలి సేనానిఁ గని పేర్మి మిగిలి వెలిఁగె
నమరవల్లభుఁ డాదిగా నమరగణము. 115

వ. తదవసరంబునం బరమేశ్వరుండు శక్త్యాద్యనేకరాజచిహ్నం బులు దయసేసి దివ్యశస్త్రాస్త్రంబులు హస్త్యశ్వరథపదాతి చతుర్బలంబులు దయసేసి మఱియుం బార్వతి వజ్రమయ వర్మభస్మమయమయూరవాహకుక్కుటధ్వజధవళాతపత్రపంచ మహాశబ్దాద్యనేకరాజచిహ్నంబులు దయసేసె నంతం బర మేశ్వరుఁడు లక్ష్మీశ్వరగణేశ్వరుల సహాయులుగా నియ మించి తారకు నిర్జించి సురల రక్షించునది యని యనేక ప్రకారంబులం గుమారు వీడుకొలిపిన మహాప్రసాదం బని హరగిరిజల వీడ్కొని సురసేనలం గైకొని. 116

చ. హరిసురవల్లభాదిదివిజావలి సూరెలఁ గొల్చిరా వియ
చ్చరవరకామినుల్ గనకచామర లోలిన పట్టుచుండఁ గి
న్నరతతి పాడఁ బాఠకులు నల్గడఁ బేర్కొనఁ దద్దపేర్మితో
సురపురి కేఁగుదెంచె శివసూతి మహావిభవాభియుక్తుఁడై.

వ. ఇట్లు చనుదెంచి చతుర్దశభువనాధీశ్వరుండు భువనంబులవా రికిం బడిసేసి కూర్చుకొనుచుం గతిపయదినంబులుసుఖసంకథా వినోదంబులం బ్రవర్తించుచుండె నంత నొక్కనాఁడు క్రౌం చాసురుమాహాత్మ్యంబు సురగురుండు గుమారునకు విశే షించి విజ్ఞాపించి. 118

క. గిరులనటె గెల్చు ననినా
సురమునఁ బవిధార గెల్పు సూతం బని తా
గిరి దైవై వజ్రము నోర్చిన
బిరుదీతఁడు క్రౌంచుఁ డన నభేద్యుఁడు పోరన్. 119

వ. అని హంసగతినిరోధం బై రోదసీకుహరాంతరాపూరితం బై తనరు క్రౌంచపర్వతంబు సూపి వీని జయించినం దారకు నశ్రమంబున జయింప నగు నని సిద్ధాదేశంబునుం గల దనినం గుమారుండు గోపించి తనదివ్యశక్తి యెత్తికొని. 120

చ. ఉరుతరశౌర్యముంబ్రభుబలోన్నతియుం దగఁబట్టివైచుదుర్ణ
హరసుతుశక్తి ఘోరదహనార్చులు వర్వఁగఁ బోరి తాఁకి బె
ట్టిరుమెయి నుచ్చి క్రౌంచు నొకయించుక పెంపున గెల్చె
వేల్పు లచ్చెరువడి పిచ్చలింప భుజశక్తియు షణ్ముఖు నుగ్ర
శక్తియున్. 121

వ. ఇట్లభేద్యం బైనక్రౌంచపర్వతంబు గుమారుం డశ్రమంబున నిజభుజశక్తిచేతం జెఱిచి సురవరుల మెచ్చించి యక్షణంబ తారకాసురుపై నెత్తి నిశ్చయించినం జక్రపాణి వాని నెఱింగించి పంపక పైఁ జను టనుచితం బనిన దాని కొడం బడి. 122

క. పతిహితుఁ గులవిప్రోత్తముఁ
జతురుపథాశుద్ధుఁ గార్యసంవేదిఁ బరేం
గితవిదు ధైర్యాన్వితు ని
ర్గతమతియుతు రాయబారిగాఁ బంపనగున్. 123

వ. అని విచారించి బృహస్పతిపౌత్త్రు సుమతి యగువాని రావించి

తత్కార్యప్రయోజనం బెఱింగించి ప్రార్థించి తన్నియోగం
బునకు నియోగించి. 124

క. తొల్లిటిదోషము లైనవి
యెల్లను సైరించితిమి మాకు నింకిటఁ దానే
వల్లె యని నడచి మదిఁ దన
వాల్లభ్యముఁ దక్కఁ జూడవచ్చినఁ జాలున్. 125

క. అఱకొనక కొన్నవృత్తులుఁ
జెఱలు గలర్థములు నశ్వసింధురములుఁ గ్ర
మ్మఱ నిచ్చి మాకుఁ దనయం
దోఱుసెఱలును నిచ్చి మనుట దోఱ వను తనకున్. 126

క. దాని కొడఁబడక మనమున
దానవుఁడే మేనిఁ బెట్టిదము లాడిన సే
నానిభుజశక్తిహతుఁడవు
గా నని కేతెమ్ము చెప్పు కల నను మతనిన్. 127

వ. అని యనేకప్రకారంబుల సంధివిగ్రహోక్తు లతివ్యక్తంబుగా
శిక్షించి పంచిన మహాప్రసాదం బని వీడుకొని తారకాసుర
పురంబునకుం జని నిజగమనం బెఱింగించి పంచి తత్ప్రతిహారి
పురస్కృతుం డై దానవాధీశ్వరాస్థానరంగంబు దఱియం
జొత్తెంచి. 128

మ. స్ఫురితాంగాసితదీప్తు లోలిన తమఃపుంజంబు నాఁ బర్వ న
త్యురుదంష్ట్రామలరోచు లంబుధరవిద్యుల్లేఖలో నాఁ దగన్
సరసాకల్పమణు ల్మహారజనినక్షత్రౌఘమో నాఁ జనం
గర మొప్పం గొలు వున్నధన్యుఁ గని యెం గాలోపముం
దారకున్. 129

వ. కని తదీయవిభవంబున కాశ్చర్యహృదయుం డగుచుఁ బ్రతి
హారి నియమితస్థానంబునం దున్నట్టిదేవదూతం గనుంగొని
తారకానుమతంబున దనుజకుల వరిష్ఠుం డగుధిష్ఠుండు నీ
వెవ్వరివని కెందుండి వచ్చితి నిజాగమనప్రయోజనంబేమి
యని యడిగిన నమరదూత భార్గవున కభిముఖుం డై. 130

క. ఏ నమరదూత హరిసే
నానులు సురపతియు దనుజనాయకుతో సం
ధానమునకుఁ బుత్తెంచిన
దానికిఁ జనుదెంచితిం బ్రధానుఁడ నెందున్. 131

వ. అనిన విని హరిసురేశ్వరులతోడం గూడి నీయెన్నుచున్న
సేనాని యనువాఁ డెవ్వండు మి మ్మెవ్విధంబునం గూడె ననిన
సుమామహేశ్వరులవీర్యంబున నగ్నిగంగాకృత్తికాశరవ
ణంబులయందు షడాననద్వాదశభుజంబులతో నుదయించెం
గుమారుం డక్కుమారకు నమరవరప్రార్థితుం డై. 132

ఉ. ఆపరమేశ్వరుండు దివిజావలికిం గరుణించి పంచె సే
నాపతిఁ గాఁగఁ బూన్చి నిజనందను నాతనితోడఁ గూడ ల
క్ష్మీపతిఁ బంచె వా రసుపమేయ పరాక్రమశక్తియుక్తు లై
మాపగఁ దీర్పఁ బూని రహిమండనుపంపునఁ దద్ద పెంపునన్.

క. అన విని కావ్యుఁడు దనమన
మునఁ గడుభయ మంది కలహమున నీశ్వరనం
దనుచేత నిలుగుఁ దారకుఁ
డనునా దేశంబు నిక్క మగునొకో యనుచున్. 134

వ. అని చింతించుచుండె నంత హరిసేనాసహితులై సురవరు

లుద్ధవడి నెత్తుదెంచుటయు నెఱింగించుచున్న దేవదూతం
గని తారకుండు కోపోద్దీపితాంతరంగుండై. 135

మ. పని యేమేనియుఁ గల్గెనేని సుమనఃపాలుండు దా వచ్చి యొ
య్యన నాముందట నిల్చి విన్నపము సేయంబోయి కంపించుని
న్న నిలింపాధిపుఁ డింతవేళక సమానస్కంధుఁడుం బోలె నై
తనకార్యస్థితి సెప్పి నాకడకు దూతం బూన్పి పుత్తెంచెనే.

వ. అని కోపరసాపూరితాంతఃస్మేరవదనారవిందుం డగుచును.

శా. ఏ మేమీ మది నోటికండ సెడి దేవేంద్రాదు లుద్వృత్తులై
నామీఁదం జనుదెంచిరే నీక మెయి న్నాకీశబృందారక
స్తోమం బెన్నఁడుఁ దొల్లి మార్బలసి రెచ్చోఁ దొల్లి పో
టొగ్గి సంగ్రామోద్యోగము నేసి రిప్పు డెదురంగాఁ
గారణం బేమియో. 138

చ. దురమున నోడి దానవులతోడి విరోధము వీడి భక్తితో
సురపతి వచ్చి నాశరణు సొచ్చితగం జెఱ లిచ్చియున్న నేఁ
గరుణయ పుట్టి తమ్ముఁ బొడఁగట్టి శమించినయట్టి నాకుఁ దా
నిరవుగఁ బూని మార్కొనియెనేని సహింతునె వాని
నెల్లెడన్. 139

వ. అనిన విని దేవతాదూత దారకాసురుం గనుంగొని. 140

మ. త్రిదశేంద్రాదులు స్రుక్క కాజి కెదు రేతే నెంత నీ కోడరే
యది లేదంటిమె తొంటివేల్పు లని నీ కాదర్పముల్ వల్కఁ
బట్టదు సు మ్మింకఁ బురారినందనుఁడు షడ్వక్త్రుండు
దోతెంచి బల్లిదుఁడై నిన్నని నోర్చి దేవతల నేలించుఁగా
త్రిలోకంబులున్. 141

తే. భక్తి గిడ్పడి సేనానిపనుపుసేసి
తడవు లేదేనిఁ గలిగి రే నడువు మొండె
సెఱవు సేయక దివిజులచెఱలు లేక
విడువు మొండేని మన్నాస విడువు మొండె. 142

వ. అనిన విని తారకాసురుండు కోపించి. 143

క. చెఱలు విడు మనినపలుకెడఁ
గొఱవిం గొని చూఁడినట్లు గొని కాలఁగ బి
ట్టఱిఁ గోపవహ్నిఁ జూచెం
జుఱచుఱ మదకరికి సింహ్యుచూపినభంగిన్. 144

ఉ. నన్నుఱ కేపునం జెఱల నాకిపకాంతలఁ దేరఁబంచె నే
పన్నగయక్షసిద్ధసురపాలకు లాదిగ వేల్పులెల్ల నే
నన్నభయంబుఁ బొంది కలహంబున కెక్కరు నిన్నఁ బుట్టి తా
నెన్నఁడు భ్రాంతి యయ్యె మఱి యెన్నఁడు నేర్చెను వెక్కి
రింపఁగాన్. 145

ఆ. చెనసి కలహభీతి చేతులతీఁట వోఁ
బొడువఁజాలునేని మృడుఁడ గాక
నిరత మిగురు గుట్టి నెత్తురు ద్రాగిన
భంగి గాక నాకు బాలుఁ డెదురె. 146

క. బహుముఖ మఱె తనరాజ్యము
బహుదోషాఢ్యుఁ డఱె తాను బాలుం డఱె వాఁ
డు హరుం డైనను నీతివి
రహితం బది యిట్టిపతికి రణజయ మగునే. 147

చ. విడు మని వేఁడ నావలని వేల్పులు ముందఱ వీరిఁ దెచ్చి యి
ల్లడ యిడివోయిరే భుజబలంబున నెమ్మెయి నాచికొంటినే

యడరఁగఁ దాగు నెమ్మెయి రయంబునఁ గ్రమ్మఱఁ గొంట
యొప్పుఁ గా, కడుగుట యొప్పునే యడిగినంతన యిచ్చుట
నాకు నొప్పునే. 148

ఉ. బాలకుఁ బట్టియే సురలు బల్విడినాపయి నెత్తి రింత యే
నేలిద మైతినే తమకు నెన్నఁడు మద్భుజవిక్రమక్రమా
భీలకరాళఖడ్గవరభీషణవేషము చూచి నేలపైఁ
గా లిడి నిల్తురే యనికిఁ గ్రమ్మఱ వత్తురె వృత్తి సొత్తురే.

వ. అనిన సుమతి కుమతి యగుతారకాసురుదురాలాపంబులు
విని కోపించి. 150

చ. వడిఁ ద్రిదశాలి నోర్చు డొకవావిరిబీరము గాఁగ రజ్జుచె
ప్పుడు నది నీవు చేసిన తపోవిభవంబున నబ్జగర్భుచేఁ
బడసినవిద్య గాక నిజబాహుబలం బని చూతె పుట్టి న
ప్పాడ భుజశక్తి మాగుహుఁడు వోలె సురాధిపుఁ బోర
నేర్చితే. 151

క. ఇనుఁ డుదయింపక ముందఱ
ఘనముగ వర్తించుఁ దారకప్రభ మా క
య్యినుఁ డుదయించినపిమ్మటఁ
గనుఁగొన లోకమునఁ దారకప్రభ గలదే. 152

క. తారకవిరచితకృతియుం
దారకవిరచితసుకృతియుఁ దా నడఁగు సదా
చారకవిబుధాళికి సువి
చారకవిబుధాధినాథు షణ్ముఖుఁ గనినన్. 153

వ. అని యనేకప్రకారంబులం గుమారకు విశేషించి తారకు
నిరాకరించి పలుకుచున్న దేవదూతం గని కోపించి వీని వధి

యింపుఁ డనుడు దనుజనాయకు లొండొరులం గడవ సంక్షో
భించిన శుక్రుండు వక్రంబై యందఱ కెడసొచ్చి. 154

క. వీం డేమి సేయుఁ బంచిన
వాం డుండఁగ నిక్కమునకు వధ్యుఁడు గా నా
ఖండలుఁడు గాక యేలిన
వాం డుండఁగ నేమి సేయుఁ బరికర మనిలోన్. 155

వ. అనిన దనుజగురువచనంబుల దనుజవరులు మన్నించి వానిం బరిభవింపక వెలువడ ద్రోపించి రంతఁ దారకాసురుండు నిజాస్త్రచరు నస్మదీయభుజావష్టంభావక్రవిక్రమంబులు శక్రచక్రధరకుమారాద్యమరచక్రంబునకు విశేషించి వర్ణించి హిమవంతంబు నుత్తరదిగ్భాగంబునం గలను సెప్పి ర మ్మనిన వాఁడును మహాప్రసాదం బని వీడుకొని చనియె నంత నక్కడ. 156

క. సురదూత మగుడఁ జని సుర
వరపరివృతుఁ డగుమయూర వాహనునకుఁ దా
నరిగిన దెసకార్యము వి
స్తరముగ నెఱిఁగించుచున్న తదవసరమునన్. 157

వ. పణిహారి చనుదెంచి దానవదూత శివద్వారంబున నున్నవాఁ డని విన్నపంబు సేసి కుమారానుమతంబునం దోడ్కొని చనుదెంచి హరిపురందరప్రముఖాఖిలసురనరదిగధీశ్వరపరిశోభితం బై నవరత్ననికరమేఖలాకలాపంబు సేసిన ట్లనేక పురుషరత్నాకీర్ణం బై వెలుంగుచున్న. 158

మ. సభలో దానవదూతఁ గాంచె విలసజ్జాజ్వల్యమానంబు లై
యభిరామాంగరుచుల్ సురప్రకరవక్త్రాబ్జాలి కుజ్జృంభసా

రభముల్ దిక్కులఁ గ్రిక్కిఱియంగ నెలమిఁ రంజించు బాలా
ర్కసన్నిభుఁ గాంతాకరచామరానిలచలన్నీలాలకుఁ బాల
కున్. 159

వ. ఇట్లఖిలసురావళి విభూతియుం గుమారునైశ్వర్యావష్టంభ
తేజోవృద్ధియుం గని విస్మితుం డగుచుం గుమారు నాస్థాన
రంగంబు దఱియం జొత్తెంచి త్రినయనతనయు సభావిభ
వంబు దృణంబ కాఁ గైకొని సురవరులం గనుంగొని. 160

సీ. కాలంబు గూడ జగంబు లేర్చుట యెంత
యల వని హరులోచనాగ్ని నుఱుదు
వనరాశిఁ దగు మెత్తఁదన మెఱిఁగి యేచు లే
బల మని బాడబానలముఁ దెగడు
మార్పెట్టనోపని మ్రాకు లేర్చుట యెంత
వా లగు నని వనవహ్ని నవ్వుఁ
గలితనం బెఱుఁగని కులగిరు లేర్చు లే
వాఁడిమి యని పవివలనిఁ బలుకు
తే. నెలమిఁ గోమల మగుత్రోవ లేర్చు టెంత
తనదుతీవ్రత్వ మని తీవ్రధాము నొత్తుఁ
దనకుఁ బ్రతి లేక దిక్కులు దాఁకి వెలుఁగుఁ
దారకాసురు ఘోరప్రతాపవహ్ని. 161

వ. అట్టిదనుజాధీశ్వరు నెఱింగి యెఱింగియుక్కు డింపక పై నెత్తి
వత్తుమనునింతసాహసం బున్నయునికివ మీఁ కెందుండి వచ్చె.

ఉ. దండుగు లిచ్చి వేల గొని దానిపయిం జెఱ లిచ్చి కన్న నిం
దుండంగ నిచ్చెఁగాక దనుజోత్తముఁ డల్గినఁ జంపఁ బెద్దయే

యుండితిరే సహింపఁ గని యున్న విధంబున నుండ కిప్పు డీ
కొండికవాని నమ్మి పగఁగోలిడి కార్యమె మీకు శౌర్యమే.

చ. మఱుఁ బరిమార్చి శంభుచభిమాన మడంచి గృహస్థుఁ జేసి యా, తరుణుల యీలువుల్ చెఱిచి తాపసులం బెడఁబాచి యింతదుర్భరమున నీతనిం బడసెఁ బాలుఁడు పందలప్రోఁగ నాఁగ నీ, సురగురుఁ డింత చేసె నది చూచినఁ గ్రాఁగఁడె తారకుండనిన్. 164

క. తా నెత్తికొంటి రక్కల
నేనియుఁ దలమాసువాని నెత్తురుకుడుముల్
సేనానిఁ జేసి రజ్జున
దానవపతిమీఁద నడవఁ దగునే నీకున్. 165

ఆ. పాలపాప వోయి బంటుగా సేనానిఁ
జేసి యతని మీరు నేతఁ బట్టి
యసురనాథుఁ జెనయు డామనుగోలఁ బట్టి
గాఁగ గజముఁ జెనయుకరణి గాదె. 166

వ. అని యనేకప్రకారంబుల సురల నురలం బలికి దనుజదూత
త్రినయనతనయుం గనుంగొని. 167

క. ఈయింద్రుఁ డీకృశానుం
డీయముఁ డీదనుజనాథుఁ డీవరుణేశుం
డీయనిలుఁ డీకుబేరుం
డీయీశానుండు నీవు నెదిరెడివారే. 168

చ. తమతమవృత్తు లొత్తికొని దైత్యుల నిల్పినఁ దూలియాడు నే
మములఁ బయోధికిం జనియె మాధవుఁ డద్రికిఁ జేరె నీశుఁ డ

బ్జములకుఁ బోయె వాక్పతి దిశాపతు లేఁగిరి భీతులై దిగం
తములకు నీవ గెల్చె దనిఁ దారకు వైరిబలప్రహారకున్. 169

సీ. కమలజుపాశంబు గాలాఁపుఁద్రాడుగాఁ
గాలోగ్రదండంబు గడయుఁగాఁగ
దనుజారిచక్రంబు గొని వచ్చి గాలంబు
గాఁ బవమానుమృగంబు కొమ్ము
బలువిడిఁ గొని ధాత్రి పాతాళమునఁ బడఁ
గ్రొచ్చి నాగేంద్రునిఁ దెచ్చి తలలు
సిదిమి యం దెఱ గ్రుచ్చి యుదధిలోపలవైచి
మహాదాదిమత్స్యకూర్మములఁ దిగిచి
తే. హరులలాటాగ్నిలోపల నెరియఁబెట్టి
నమలు నిజభుజభూరివిక్రమము మెఱయ
వానిబలువిడి యెఱుఁగవయేని నీవు
తారకాసురు నెఱుఁగరె వీరు తొల్లి. 170

క. దనుజేంద్రుఁ జెఱలు విడు మని
పెనఁగెదు పులిగొన్నమృగము పెట్టునఁ బడునే
చనుబాలుం...డది వెనుక
యని వెలువిడిజక్కుఁద్రోవ నలవియె నీకున్. (?) 171

సీ. భూరితరోగ్రగంభీరాబ్ధు లడఁగించు
నౌర్వాగ్ని కెంత నీహారకణము
ఘోరకాంతారసంహారకారణ మగు
కార్చిచ్చునకు నెంత గడ్డిపఱక
గురుతరోన్నతధరాధరభేది యగుశత
ధార కేఁటిది సికతాకణంబు

సురనరగరుడ కిన్నర వరదర్పాప
హారకుం డనఁజనుతారకునకు

ఆ. నమలి మ్రింగఁ గేలఁ జమరి మొగంబునఁ
బూసికొనఁగ రాచి బొట్టువెట్టఁ
బట్టి పిసుక నేని పసుఁబాప వతనికి
నలిగి చూడనైనఁ దలమె తలఁప. 172

మ. ఘనసంఘంబు ప్రభంజనుర్ శశికళాగంధంబు రాహుం
బయోజిని హస్తిం దిమిరంబు భానుఁ గని నాక్షేపించి నిర్జింప
నోయ్యన పై నెత్తినభంగి నర్భకుఁడ వీవల్పుండ వీరూపునం
జనుదెంతే చెనయంగఁ బోరఁ ద్రిజగత్సంహారకుం దారకున్.

వ. అని యనేకప్రకారంబులం దన్నుఁ దృణీకరించి నిజాధీశ్వరుండును దనుజేశ్వరుండు నగుతారకు వర్ణించుచున్న విని కోపించి. 174

క. అనలసుతుఁ డనలక్షణములు
పెనఁగొన నమరారిదూత ప్రేలిపడం7ా
గనుఁగొని పొగడెద వాదై
త్యుని మమ్ము నెఱుంగనగు మహోగ్రాజి మొనన్. 175

వ. మా యెత్తివచ్చునంతకుం జిక్కనై నిలు మను మంతియ చాలు నని వారిం బరిభవింప నెత్తినగణముఖ్యుల నచ్యుతప్రార్థితుం డై వారించి సత్కృతుం జేసి వీడుకొలిపిన దనుజదూతయు హిమవంతంబునుత్తరంబునం గలను సెప్పి చని దనుజాధీశ్వరుం గని వినయావనతాననుం డై మహాదేవుని యోగంబున మహాసేనుండు సేనాని యై సురవరులం

గైకొని తెరల నెత్తుదెంచుచున్నవాఁ డనిన విని కోపాగ్ర
హావేశంబునం దావగొనక. 176

క. రయమున దానవపతి దు
ర్నయమున వినయములు లంఘనము సేయుమదో
దయమున కెత్తుగతిని సుర
చయముపయిం దెరల నెత్త సమకట్టుటయున్. 177

క. కరి మదగర్వంబునఁ గే
సరిపై నురు కురవడింప సమకట్టుటయుం
బోరిఁ బోరి నంకుశఘట్టన
నరుదుగఁ గుదియించునమ్మహామాత్రు క్రియన్. 178

వ. శుక్రుండు వక్రంబై తత్కాలోచితనయాలాపంబు లనున
యించి మెల్లన కార్యధార నూలుకొలిపి. 179

క. తా నేలవచ్చుభూపతి
మానవపతిచరిత నీతిమార్గం బైనన్

... ...

... ... 180

క. ఆయతమతి నుతసప్తో
పాయంబులు నెఱుఁగవలయుఁ బతి సామము భే
దాయతి దానము దండము
మాయోపేక్షేంద్రజాలమార్గము లోలిన్. 181

క. చన వెఱిఁగి నడవవలయును
వినయోచితవృత్తి సంధివిగ్రహయానా
సనసంశ్రయణద్వైధులు
ననుషాడ్గుణ్యములు నిజామాత్యులతోన్. 182

క. స్త్రీపానాక్షమృగవ్యథ
నాపహాపరదండనిష్ఠు రాలాపములన్
పాపగస ప్తవ్యసన
వ్యాపారము లుడుగవలయు వసుధేశునకున్. 183

క. స ప్తవ్యసనేతరుఁ డై
సప్తోపాయజ్ఞుఁ డై నజనపతి పేర్మిన్
సప్తాంగరాజ్యవృద్ధిగ
సప్తాబ్ధిపరీతధాత్రిసకలము నేలున్. 184

క. అరిషడ్వర్గజయిత నన
వరతశమావా ప్తి లోకవందిత విషయో
త్కరరక్ష సక్షమాగమ
పరిపాలన సదృశు లవనిపతులును వ్రతులున్. 185

క. తగుఁ దగ దని మనమున మును
వగవఁగ నోడఁబడఁగ వగవ వగవఁగఁ బడయున్
దగుఁ దగ దని వగవనివగ
వగవఁగఁ బనిగలదె తనకు వగ మఱి జగతిన్. 186

క. తన కధికుల కతిభ క్తియు
మనమున నెయ్యంబుఁ దనసమానులకును హీ
నునియందుఁ గృపయుఁ జేకొని
మనుజునకు వగయుఁ గలదె మదిఁ బరికింపన్. 187

చ. మునుకొని దేశకాలబలముం దగుదైవబలంబు గల్గఁగా
మొనసి విశేషమూలబలము న్నిజబాహుబలంబు నచ్చి పైఁ
జని రిపులన్ జయింతు రన శత్రుల కిన్నయుఁ గల్గియున్న చోఁ
జెనయక సామదానములఁ జేసి జయింతురు నీతివి త్తముల్.

ఉ. దారుణకార్యవృత్తిఁ దుది దాఁకినవారును దొల్లి దుర్దశల్
సేరినచో నొకొం డొకనిచేఁ జెడ రైరె కుమారుతో నహం
కారము దక్క కూడి మనఁగా దెదురాగ్రహ మేటి కెల్లచో
బీరము సన్నె పెద్దలకుఁ బెద్దలు లేరె ధరాతలంబునన్. 189

సీ. శివుఁ డాత్మసుతు నభిషేకంబు సేయుడు
దిగధీశు లంతన ధిక్కరించి
పసు లద్దరాఁడ జంభారి బానసమున
కనలుండు రాఁడ కృతాంతకుండు
నరమాంసములు దేఁడ నైఋతి దలియకు
జలధీశ్వరుఁడు రాఁడ జలకమార్ప
మలయానిలుండు పువ్వులు దేఁడ ధనదుండు
తొడవులు గొనిరాఁడ మృడుఁడు రక్ష

తే. వెట్టిరాఁడయ్యె వీరెల్లఁ బట్టు నీకు
మరలి రిది మున్ను సాధ్యమె పరిభవములు
వడి భయార్తులై కూడినపగఱఁ దమకుఁ
దోడుగని పగ సాధింపఁ దొడరు టరుదె. 190

క. బలహీను లయ్యు నే మగుఁ
బలువురు దమలోనఁ గూడి బలియునినైనన్
గెలుతురు సూడఁగ నీహా
రలవంబులు గూడి తీవ్రరశ్మిఁ గప్పున్. 191

క. ఇ మ్మెడపున నిజసర్వ
స్వమ్ముఁ గళత్రంబు నైనఁ జను నీఁగఁ బర
స్వమ్ముఁ గళత్రముఁ బరులకుఁ
గ్రమ్మఱ నొప్పించి మనుట కార్యము గాదే. 192

వ. అని యనేకప్రకారంబుల రాజనీతిరహస్యంబు లుపదేశించి పరులచెఱలు వృత్తులు నర్థంబులు మగుడ నిచ్చి నిజవృత్తి యంద వర్తింపు పరమేశ్వరునందనుం గని విధేయుండవై నిర్వహించు టుచితం బది యె ట్లనిన నీశ్వరవీర్యసంభవుం డైనకుమారుచేతం దారకుండు పరాజితుం డగు నని పురాణ మునియాదేశంబు గల దని యెఱింగించి వీక్షించుచున్న దనుజగురుం గనుంగొని దనుజవరుం డి ట్లనియె. 193

క. కరదండాహతపరనృప
ధరణీతలవిషయభోగి దగుఁ నధిపతి గాఁ
బరదండాహతనిజభుజ
పరిపాలితవిషయభోగపరుఁ డధిపతియే. 194

వ. అదియునుం గాక. 195

క. పురుషుఁడు పురుషున కని న
స్థిరజీవితలోభయుతమతిని వినమితుఁ డై
స్మరకలహాకుపితఁ బ్రాణే
శ్వరి నాయుధసమితిఁ దెలచువాఁ డటమీఁదన్. 196

ఉ. మంచిగఁ బ్రీతిఁ బాయక సమస్తజనంబులుఁ దన్నుఁ గొల్వఁ జీ
వించినధన్యుఁ డామహిమ వీడినజీవము మేన నిల్ప నా
సించి విభుండు దా నొకట సేవకుఁడై మనుకంటె ముందఱా
ర్జించినకీర్తి నిల్వ గతి సేకుఱఁగా ననిచావు సేగియే. 197

వ. అని మంత్రనిశ్చయంబు సేసి సమరోద్యుక్తుం డయ్యె నంత నక్కడ మృగవైరిఁ జొచ్చు మగ్యవ్యుండునుంబోలె దారకుపైఁ బెట్ట నబ్బగింపక చలించుచున్న సురేశ్వరు పరమేశ్వరనందనుండు గనుంగొని. 198

చ. సుజనజనైకభూషణము శూరత దుర్జనభూషణంబు స
ద్ద్విజవిబుధాశ్రితప్రతతి వేడుకఁ బ్రోపును రాజ్యచిహ్నగా
క జలమహాభిషేకమునఁ గట్టినపట్టము వీజనంబు భూ
భుజులక కాక యన్నియును బుట్టికినైనను లేవె చూడఁగాన్.

వ. కావున నఖిలకంటకుం డైన తారకు నిర్జింపక మనచేయు
రాజ్యం బేమి యొప్పు నదియునుం గాక. 200

మ. పరమానందుఁ డమందుఁ డక్షజయుఁ డభ్రాంతుండు శాంతుం
డు సద్గురుఁ డాత్మజ్ఞుఁడు ప్రజ్ఞుఁ డస్ఖలితుఁ డక్రూరుం డుదా
రుండు వి,స్తరితశ్లోకుఁ డశోకుఁ డాగమచయాచార్యుం
డవార్యుండుసా,గరగంభీరుఁ డభీరుఁ డక్షయశుభాకారుండు
ధీరుం డెడన్. 201

క. మదనమదనాస్త్రనిభశుభ
మదనవతీలోలదృష్టిమార్గణనికరా
భిదురితహృదయాంభోజుఁడు
మదనారిపదాబ్జమత్తమధుకరుఁ డెలమిన్. 202

మ. సకలాధారుఁడు ధీరుఁ డుత్తమగుణాసక్తుండు ముక్తుండు రా
జకళాకల్పుఁ డనల్పుఁ డర్థిసురభూజాతుం డజాతుండు బ్ర
హ్మకులాధీశుఁ డుమేశుఁ డూర్జితుఁడు ధీమంతుం డనంతుండు
సూ,రికవిస్తుత్యుఁడు నిత్యుఁ డాదిమునిచారిత్రుండు
పాత్రుం డిలన్. 203

క. తరుణతరతరణికిరణో
త్కరసంస్పర్శిప్రభాసికరవికసితవా

రిరుహదళకలితశోభా
హారదవదాతాత్ముఁ దూర్జితైశ్వర్యుఁ దొగిన్. 204

భుజంగ. మహాయోగిముఖ్యుండు మాన్యుండు ధన్యుం
డహార్నాథతేజుం డనంతుండు శాంతుం
డహింసారతుం డంబుజాక్షుండు దక్షుం
డిహాముత్రభోగాద్యనిష్టుండు సృష్టిన్. 205

గద్యము. ఇది శ్రీమజ్జంగమమల్లికార్జునదేవదివ్య శ్రీపాదపంకజ
భ్రమరాయమాణ కవిరాజశిఖామణి నన్నెచోడదేవప్రణీతం
బైనకుమారసంభవం బనుకథయందు దశమాశ్వాసము.

సమాప్తము.

శ్రీరస్తు

కుమారసంభవము

ఏకాదశాశ్వాసము

శ్రీరమణుఁ డఖిలసుజనా
ధారుఁడు కవిగమకిబుధనిధానుఁడు భవకాం
తారదవానలుఁ డఘసం
హారుఁ డుదారుండు మల్లికార్జునుఁ డెలమిన్. 1

వ. సర్వేశ్వరుండు శర్వాణీసహితుం డై నన్ను వీరాభిషేకంబు
సేసి సేనానిపట్టంబు గట్టి తారకాద్యఖిలకంటకలుంటాకనిక
రంబు నిర్జించి సురవరుల నిఖిలభువనసామ్రాజ్యపదవియందు
సుప్రతిష్ఠులం జేయు మని నియమించినం గైకొని వచ్చి
వచ్చినముష్టి నాపూనికి నెఱపకుండు డేమిపురుషార్థం బని
విజృంభించి కోపావేశంబునం దావగొనక ప్రస్థానభేరి సఱవం
బంచిన. 2

సీ. అమృతాబ్ధి సొచ్చి యాదము నిద్రవోయిన
పీతాంబరుఁడు బిట్టు బెదరి లేవఁ
దలకొన్న ధారుణీస్థలి మెడవంపులఁ
బడ నుల్కిపడి మ్రొగ్గిపడ నహీంద్రుఁ

డహిమాంశుకథ మిక్కడక్కడ వడ మావు
లుప్పర మెగసి క్రేళ్లుఱికి పాఱఁ
జీఁదఱ రేఁగి గర్జించి గోపతి మేను
వెంచి చుట్టు నుఱుమకించి చూడ

తే. దిగ్గజేంద్రంబు లుక్కఱి మ్రొగ్గఁ దార
కములు డుల్లంగ బ్రహ్మాండఖండ మద్రువ
భీషణధ్వని బ్రస్థానభేరి సెలఁగె
మాన కందంద దిక్కులు మాఱు సెలఁగ. 3

వ. అమ్మహాధ్వని విని నవఘనాఘనధ్వని విజృంభించుమయూరసం
ఘంబునుం బోలెఁ జెలంగి కలఁగొనం బాఱునమరకటకంబు
చంద్రోదయంబునం దనరి మ్రోయుమహాసముద్రంబునుం
బోలెఁ బెరిఁగి ఘూర్ణిల్లుచు. 4

ఉ. ధారలు వట్టఁ బంపు తలతంత్రముఁ దా వడి పంపు రత్నభం
డారముతోడ గుఱ్ఱపుదడంబులు ముంగలి వంపు సందడిం
జేరఁగ నీకు మేనుఁగులఁ జిందముల న్నొరయింపు మొక్కఁడే
వారువ మందు పంపు సహవాసుల నంతిపురంబు కాపుగాన్.

ఉ. ఏనుఁగుపంపు వారువము లీఁదగు నిందు వేపటం(?)
గాన రె సోవటంబునకుఁ గందల మెత్తు రథంబు పూన్పు పం
చాననుఁ డిప్పు డె త్తికొనుఁ డందల మందపుముట్టువారికిన్
రా నవు లిచ్చినన్ సడగరం బవు లె మ్మొగి...వీథు లె త్తఁగాన్.

వ. ఇట్టిసంక్షోభంబునం బ్రయాణోన్ముఖుం డై. 7

మ. చెలఁగన్ నిర్జరదుందుభుల్ మునిగణాశీర్వాదనాదంబుతోఁ
జెలు వొందన్ సురపుష్పవృష్టి గురియన్ శేషాక్షతౌఘం
బుతో,నలి నీశాత్మజుఁ డెక్కె బృంహితతరవానందాశ్రుదా

నంబు స్ఫల్లలితేభంబు దినేశ్వరుం డుదయశైలం బెక్కిన
ట్లున్నతిన్. 8

వ. తదవసరంబున. 9

క. గరుడేభాజమహిషనర
వరఝషమృగతురగవృషభవాహనులై శ్రీ
ధరసురపాగ్నియమాసుర
వరుణానిలధనదహరులు వచ్చిరి నెమ్మిన్. 10

వ. మఱియును. 11

సీ. అశ్వాశ్వతరశిబికాందోళకరికరి
ణీకరభారదానీకవాహ
నంబులు నిజవిభవంబులు వెలయంగఁ
గర మర్థి నెక్కి భూచరులు నడవ
మానితానేకవిమానసహస్రముల్
పరువడి నెక్కి ఖేచరులు నడవ
నాతపత్రధ్వజవాతపూరణములుఁ
దనరి బ్రహ్మాండంబు దాఁకి తూల

ఆ. భూనభోంతరప్రపూరితంబై దశ
దిశలనడుమ నెఱయఁదీటుకట్టి
జగములెల్ల నిమ్ము సాలక మల్లడి
గొనియె గుహుబలంబు కొలఁది మిగిలి. 12

చ. నలుగడ నింత యంత యని నాలుకఁజెప్పఁగఁ బెద్ద యమ్మెయిం
గలనిజ మింత యంత యని కన్నులఁ జూడఁగఁ బెద్ద దద్దయుం
జెలువుగ నింత యంత యని చిత్తమునం దలపోయఁ బెద్దనాఁ
బొలిచెమహేశుపెర్మియునుబోలెఁ గుమారుబలం బనంతమై.

క. ధరణీధరశోభిత మై
నిరుపమ మై యమరవాహినీసంయుత మై
హరిభూషిత మై పరమే
శ్వరు నంబుధిఁబోలి గుహునివాహిని నడచెన్. 13

క. భూరితరవారివారిరు
హారావానంతనాగహరిభూధరల
క్ష్మీరమణిశోభితుండై
నీరధిపతిఁ బోలె వాహినీవిభుఁ డగుటన్. 14

వ. తత్ప్రస్తవంబున. 15

చ. ఎలమిఁ గుమారుముంగలి సురేంద్రుఁడు రా నుదధీశ్వరుండు పిం,గలి నడవం గుబేరుఁడును గాలుఁడు నేర్పడఁ బన్ని ప్రీతితోఁ, గెలఁకుల రాఁగ మీఁదఁ దగుఖేచరనాథులు రా నహీంద్రు ల,ర్గలగతిఁ గ్రింద రాఁగఁ ద్రిజగద్భరితం బయి త్రోచె వాహినుల్. 16

సీ. గంధసింధురములు గంధంబులుగ మహా
వ్యాళసమూహముల్ మూలములుగ
నస్త్రశస్త్రానీక మంకురోద్గమముగా
వరకేతుతతి పల్లవములు గాఁగ
జవ లంది గ్రాలెడు చామరచ్ఛత్రదం
డమ్ములు శాఖాచయమ్ముగాఁగ
మణిభూషసమితి కుట్మలగుచ్ఛములు గాఁగ
వివిధాతపత్రముల్ విరులుగాఁగ

ఆ. మానితాప్సరోవిమానమాలిక లోలిఁ
బొలియుచ్రమ్రానఁ బండుగొలలు గాఁగ

బలసి త్రిభువనములుఁ బందిరిగా దేవ
దేవతనయువాఁగుఁదీవ వఱచె. 17

మ. ఉరుహేతిప్రకరోల్లసద్ద్యుతులు విద్యుల్లేఖ లుత్తుంగ సిం
ధురముల్ నీలఘనాఘనంబులు మహాతూర్యధ్వనుల్ గర్జన
స్వరముల్ భూషణరత్నదీప్తులు మరుచ్చాపంబు లై క్రాల భీ
కరమై నిర్జరవాహినుల్ నడచెఁ గ్రొక్కారో యనం
బేర్మితోన్. 18

మ. తరుగుల్మాదులు పిండివించుగ మహాధాత్రీధరిత్రీధరో
త్కరముల్ పెంపఱి నుగ్గునూఁచముగ నుదన్వద్వాహినీ
వాహినీశ్వరవర్గంబులు ద్రుమ్ముదూళిగఁ దదాశానాగనా
గాళిజర్జరితం బై పడ దేవసేన నడచెన్ సర్వంసహా
సహ్యమై. 19

చ. బలపదఘట్టనం దెరలి పాంసుమయం బయి భూమి యవ్వియ
త్తలమున కోడి పాఱినవిధంబున ధూళి దివంబు నిండె దో
ర్బలమునఁ దత్పతాకిని నభంబునఁ బాఱెడుధాత్రిఁ బట్టి తేఁ
గలయఁగఁ జేతు లెత్తెననఁ గప్పె మరుద్గతిఁ గేతనావలుల్.

క. ఉరుబలపదహతి నెగసిన
ధరణీతలభవరజోవితానముపైసు
స్థిరగతి నడచుచుఁ దత్ఖే
చరులును భూచరులతోడి సరి యై రచ్చోన్. 21

తే. పుడమి నిజసేన కొక్కట నడవ నిమ్ము
సాల దని గుహుఁ డబ్ధులు సమతలముగఁ
గప్పఁ బంచె నా బలపదఘట్టనముల
నెగయు కెంధూళి వారాసు లేదుఁ గప్పె. 22

క. కరిమదహయలాలాజల
పరిపూర్ణం బగుపదాతిపదహతి నొగిఁ జె
చ్చెర ధూళి నెగయుభువిఁ బొరిఁ
బొరిఁ బ్రోవిడుఘర్మయుగము వోరాడు క్రియన్. 23

చ. పుడమి పదాతివాజిగజపూరిత మై తనరంగ వానిపైఁ
గొడుగులుఁ బీలితొంగళులుఁ గుంచెలుఁ గ్రిక్కిఱియంగ
వానిపైఁ, బడగలు నోజ రాజిలఁగఁ బర్మభవాండము నిండి
క్రాలఁగా, నడచెఁ గుమారువాఁగు భువనంబు సమస్తము
నొక్కపాయఁగాన్. 24

క. అన్నులతిన్ననివవ్వులఁ
బ్రన్ననముఖచంద్రరుచులు పర్వఁగఁ దమపై
వెన్నెలఁ బయనము నడచిన
చెన్నున సుఖలీల నమరసేనలు నడచెన్. 25

సీ. భాషామృతంబులఁ బతులచేతోభూమి
నను రాగబీజంబు లంకురింప
వదనేందుదీప్తుల వరులమనోగత
స్నేహరసాబ్ధులు నిట్ట గ్రమ్మ
శుచిరారుణాధరరుచుల నాత్మేశుల
హృత్ప్రిణయాబ్జంబు లెలమి నమర
నిశ్వాసదక్షిణానిలములఁ బ్రియచిత్త
గతమోహలతదిలకితముగాఁగ

ఆ. ఘనపథశ్రమాంబుకణతతి రెట్టించె
ననఁగ బానసురతజనితఘర్మ

జలము వల్లభాంగముల నొప్పు నమరీస
మేత మమరసేన ప్రీతి నడచె. 26

క. ఈవిధమున నుత్సాహము
తో వచ్చి సురారిదూత తొలిచెప్పినయు
ద్ధావని గైకొని విడిసెను
దేవపతాకిని మహానదీతీరమునన్. 27

వ. తదవసరంబున. 28

సీ. వాహనంబులు డిగ్గువారును బన్నులు
విడుచువారును దమవీళు లెఱుఁగఁ
దమతమచిహ్నముల్ దనరఁగఁ బట్టించు
వారు నొండొరుఁ బిల్చువారుఁ జెలఁగి
గుళ్లు మండియలును గూడారములునుఁ బం
దిళ్లును గలయ నెత్తించువారు
మడుగులపొందుల మ్రాఁకులనీడల
వెరవులఁ గని కని విడియువారుఁ
తే. బిఱుఁదఁ జిక్కినవారలఁ బిలువఁబోవు
వారు నెడఁగని తోడ్కొని వచ్చువారు
వీళు లెఱుఁగక దెస దప్పి వెదకువారు
నెఱిఁగి తమతమవీళ్ళకు నేఁగువారు. 29

వ. అగుచు నవనీతలంబున నాకంబు గట్టినట్లు నెరసి గ్రిక్కిఱిసి
విడిసి నిజేచ్ఛావిహారు లగుచుండి రట్టియవసరంబున. 30

క. శివుతనయుబలపదాహతి
గవిసినమెయిధూళి వోవఁ గడిగికొనంగా

డివిరి చనుకరణి నిజమతి
రవి రయమున బశ్చిమాంబురాశికిఁ జనియెన్. 31

వ. అంత ననంతశయనసురాధీశ్వరదిగధీశ్వరాదిభువనభవనాధీశ్వరులు దారకప్రభ నగ్గలించి వెలుంగుచంద్రప్రభాపటలంబులుంబోలె గరదీపికాసహస్రంబుల నగ్గలించి మణిగణభూషణభూషితాంగప్రభాపటలంబులు వెలుంగ ననంతమండలికమహాసామంతదండనాయకామాత్య భృత్యాద్యఖిలజనపరివృతులై రత్నాభరణంబుల మధ్యస్థితనాయకరత్నంబునుంబోలె నిజైశ్వర్యప్రభావంబులం దేజరిల్లి తమవేలంబులం బేరోలగం బుండి రట్టియవసరంబున సుభటకకటకంబు లందంత వీరపురుషులు నిజాధీశ్వరులకు నుత్సాహంబుగా మహోత్సాహంబులు వలుక నభిముఖులై సభాక్షోభంబు వారించి. 32

శా. భర్గుం డంతకవాహినుల్ శరహతిం భంజించునల్లొమ్మెయిన్
దర్గంగా రథపత్రముల్ విఱిగి వేసండాంకురానీకముల్
నుగ్గాడన్ భటకోరకంబు లలరన్ నూత్నాశ్వపుష్పౌఘముల్
ప్రగ్గింతున్ బరసైన్యపద్మవనముం మద్బాణవర్షంబునన్. 33

మ. మదనాగంబులు చేతు లెత్తి పఱవన్ మార్పెట్టఁ గాపన్నులై
యెదురం గాల్కొని నిల్వ కుక్కడఁగి వెన్నీఁ గాల్వు
రుగ్రాశ్వికుల్, బెదరంగా రథికుల్ విభిన్నమతి నుద్భీతాత్ము
లై క్రమ్మఱన్, గుఱియింతుం బరసేన నొక్కమెయి మత్కాం
తాహతిం బోరిలోన్. 34

క. పల లెన్ని యరయుచుం బ్రతి
బలమంతయు మర్గి బయలువడఁ బోలికల న

గ్గలముగ జీరము నుఱిపిన
కల నున్నట్లుండఁ బొడుతుఁ గఱికండలుగాన్. 35

తే. పోర బాఁకుఁ దాల్చి నీరు గొన్నటు ప్రతి
బలమునెల్లఁ బాయవడఁగఁ దోలి
గొడుగు క్రిందిరూపుఁ బొడిచిజయంబు నీ
కిత్తు నధిప నన్ను నింత నమ్ము. 36

చ. అలఘువిరోధిసైన్యవిపులాబ్ధి మహాత్పరిఘోగ్రమందరా
చలవృతమద్భుజాహిపతి సంతతనిర్మథనప్రభూతస
ల్లలితవిభాతి నాజి జయలక్ష్మి నిజంబుగ నీకు నిత్తు దో
ర్బలమున నింత నమ్ముమని పల్కె భటుండొకరుండు దండిర్యై.

క. మాటలయట్టిది యగునే
పోటనులోకంబు పలుకు బొంకించెద నే
మాటలకంటెను నని నా
పోటగ్గల మింత నమ్ము భూభుజ నన్నున్. 38

సీ. కనుచూడ్కిఁ దునియలుగా నేయువిలుకానిఁ
గవిదలఁ బడవైచుసవడికానిఁ
గొని మిట్టిపడవైచుకొంతంపుకాని బి
ట్టెడలుచ్చి పోవైచునీఁటెకానిఁ
గడిఖండముగఁ జేయుకడితలవాని జ
ర్జరితంబుగాఁ బొడ్చుచురియవాని
నెంప నుర్వుడుసేయునేనికకాని
ముక్కయ్యలు వడ వ్రయ్యగుంటుకాని.

ఆ. మిగుల నిన్ను నన్ను మిగులుదు ననువారి
మిగిలి మాఱుపీట మిగిలి వచ్చు

మగలనెల్ల నేను మగిడింతు నెక్కటి
వీరుఁ డనఁగ రెండువీళ్లయందు. 39

వ. అని యనేక ప్రకారంబులం బలుకుచుండి రంత నందుఁ గొం
దఱు వీరభటోత్తముఁ లాత్మీయాంతరంగాపూరితాహారవీర
రసంబు వెల్లిగొలుపునట్లు వీరఘోషంబున దమతమ నిశ్చ
యించిన వీరవృత్తి ప్రకటించుచు. 40

చ. మును మిడి వైరివాహినుల ముట్టి పడ ల్వడ వ్రేసిగట్టికై
పునఁ బయి కెత్తువాహకులపాంక మఱిం దల కొంత నోసి ము
న్గొని వడి వాటు పందలను గోవుల సూరెలఁదోలి మార్చుపే
ర్చునఁ బతి కెత్తి కేల్గలన జొన్నలు గొన్న ఋణంబునీఁగుసదున్.

క. ఒడ లోమి పెద్దకాలం
బడవులఁబడి కాయగూర లాహారముగా
నడపినతపఃఫలం బొకొ
గడియం గొందు ర దె యెదిరి కదనములోనన్. 42

చ. పుడమిపుఁడుర్ ధనాఢ్యుఁడును భూరిబలుండును శౌర్య
వంతుఁడుర్, గడుదృఢపాణిపద్ముఁడును గాక యుండంబడ
దశ్వమేధ మిం, దడరఁగఁ జేయుఁ దన్మఖమునందుఁలపుణ్య
ఫలంబు లందఁగా, నడుగడు గశ్వమేధ మనునాజిమొనం
జని చావు నేగియే. 43

క. ఈవలయు నర్థ మిచ్చియు
సేవకు మన్నింపపలయు జితమతి విభుఁ డా
యీవికి మన్ననకుం దగఁ
జావలయు భటుండు పతికి జయముగఁ బోరన్. 44

ఆ. పొడవు చూడ మగలపొల్లలు నాళుల
పొల్లలును నిజంబపోలె నుండుఁ
కలనఁ దూఱి నెత్తఁగాఁ బోర నిప్పుడ
కాని చూచి యెఱుఁగఁ గాదు మున్ను. 45

చ. తన కని దాఁప కర్థికి సుధామయపక్వఫలంబు లిచ్చు నో
లిన కొను గాలి వహ్నికిఁ జలింపక మార్కొని నిల్చి కాలు నీ
మనుజులు కొంద ఱాయడవి మ్రాఁకులకంటెను గష్ట మర్థి వెం.
... ... 46

క. చాననియె తలఁచుఁ జాగియు
నీననియ తలంచు లోభి యెప్పుడు ననికిన్
జా ననియ తలఁచు వీరుఁడు
జా ననియ తలంచుఁ బంద సరి నెట్లగునో. 47

చ. అరిబల మంటఁదాఁకినరయంబున నాత్మబలంబు వీఁగుచోఁ
దెరలఁగనీక వీచి పయిఁ దేకువ వచ్చువిరోధిసేనలన్
మరలఁగఁ దోలుచో నిలిచి మార్కొనువీరులఁ దాఁకి వీఁక జ
ర్జరితముగాఁ బడం బొడిచి చంపక చిత్తము కైపు వోవునే.

వ. అని యనేకప్రకారంబుల శౌర్యాటోపంబులు సేసి వితర్కిం
చుచుండి రట్టియవసరంబున. 49

సీ. సన్నుతత్యాగధ్వజంబులతోడన
సంధిల్లి వీరధ్వజములు గ్రాలెఁ
బటుగతిఁ జనుగాలిపటగలతోడన
కడువేగమునఁ బెందగడియ లెగసెఁ
జిఱుతమెఱుంగులకొఱవివాటులతోన
నీరాజనద్యోతినికర మడరె

వఱడియల్ వెలువడు వరభటానలితోన
వీరసన్న్యాసులుఁ వెడలి రుగ్ర

తే. భటులమంగళపాఠకపఠనరవము
తోన వీణాంకమాలికాగానరవము
నమర సంగీతవివిధవాద్యములతోన
కలయ విడిదిలో వీరమద్దెలలు నులిసె. 50

వ. ఇట్లు ధరాంగనానర్తకినర్తనస్థానంబునుం బోలె నతి మనో
హరం బైనస్కందుస్కంధావారంబునందు. 51

ఉ. ఆయము లిచ్చు డాజిమొన కాయము వెంచుట పెక్కుమన్న
నల్, సేయుట పోరికి న్మొనసి చేయుట గా మది నిశ్చయించు
చున్, నాయకుకోర్కెఁ దీర్ప నని నాయెద నూఱడినట్లు
ఱొమ్మునం, జేయిడి నిద్రవోయిరి నిశీథి భటుల్ సమరంబ
కోరుచున్. 52

తే. పాలు నేయునుఁ గూడినభంగివోలె
నొనరి లెయ్యంబుతోఁ గూడియున్న భటుఁడు
వీరసన్న్యాసవిధిఁ దన్ను విడుచు టెఱిఁగి
వనిత నిట్టూర్పుతోన జీవంబు విడుచు. 53

ఉ. ఓలము లేదు గూర్చు నని యూఱడియుండితి గూర్మియెల్ల నేఁ
డాలము సేసి నన్నుఁ బెడయాకులఁ బెట్టి మనఃప్రియుండు ద
న్నాలములోనఁ బెట్టి దివిజాంగనలం గలయంగ నెత్తె నే
నాలనె బేలఁ గాక చెలియా యని యల్లన వ్రాలె సోలుచున్.

చ. అనిమొన నీల్గి వీరగతి యందుఫలం బిదియెల్ల దేవతాం
గనల ముదంబునన్ గవయఁగాన్పు నిజం బిది నన్ను దేవకా
మిని ననురక్తిఁ గైకొని రమించుచు నుండియు నింక నాజి నే

మనియొకో త్రెవ్వఁజూచెఁ బ్రియుఁ డంచుఁ జలించె లతాంగి
నెమ్మదిన్. 55

ఉ. వాడినవక్త్రపంకజము వందినహృద్ధళితాంబుజాతముం
గాడినకన్నునీరుఁ దనుకంపమునం బ్రభవించి మైవడిం
వీడినవేణియుం దగఁగ వీరసతిం బతి గూడియున్నఁ దా
మాడినజీవితాశ నొకమానిని యుండె నచేతనస్థితిన్. 56

మ. అనయంబై కొని వీచు తెమ్మెరలచే నల్లాడు లేఁదీఁగ క్రొ
న్నన లల్లల్లన డుల్లుభంగిఁ గడగానం రానిదుఃఖాబ్ధి నం
గన డిందంబడి వంది నెవ్వగపుతోఁ గంపించు మేఁదీఁగ నో
లిన పేర్బిందులు రాలఁ జూచె రణకేళీలోలు నాత్మేశ్వరున్.

వ. ఇట్లు పుణ్యాసతులు రణమరణపరిచ్ఛేదులైనపతులతోడన
మరణపరిచ్ఛేద లగుచుండి రంత విరోధాన్వితులైనసుభ
టోత్తములు కః కేనార్థీ కో దరిద్రః యని గోసనంబులు
వుచ్చి సర్వస్వదాను లగుచుండి రట్టియవసరంబున. 58

చ. బలువిడి దాఁకి వైరిజనపాలురకండలు గోసి పేర్పుతోఁ
దలరక భూతకోటికిని దన్పుదు మెచ్చెయి నాజి నంచు దో
హాలమతు లిచ్చి రుత్తమభటావలిఁ గుంకుమకింకిరాతకో
జ్జ్వలశిఖిబంధుజీవసమవర్ణసువర్ణము లర్థికోటికిన్. 59

వ. ఇట్లనేకు లనేకప్రకారంబుల దీనానాథవిద్వజ్జనంబుల నపార
వసుధారాసారంబులం దేల్చుచుండి రంతఁ గుమారహరి
పురందరాదిప్రముఖనిఖలసురవరోత్తములు సమస్తభువన
భవనాధీశ్వరులు నిజవాహనాయుధాదులకు నీరాజనాదిక్రి
యావిధు లొనర్చుచుం బరమేశ్వరారాధనతత్పరు లగు
చుండి రట్టియవసరంబున. 60

క. తారకతేజం బడఁపఁ గు
మారక నీ వేల పంపు మఱిఁ దారకసం
హారకు నన్ననుగతిఁ దిమి
రారాతి ప్రతాపయుక్తుఁడై యుదయించెన్. 61

వ. తదవసరంబునం గుమారుండు సుప్రభాతోచితక్రియలు నిర్వర్తించి సమరోద్యుక్తుండై సన్నాహభేరి సజీవం బంచిన.

స్రగ్ధర.—
భువనీచక్రాచలేంద్రాంబుధి కుహరదిశాపూర్ణమై దేవసేనోత్సవమై బ్రహ్మాండ భాండోదరఘనపదపాతాళముల్ వెల్లగిల్లఁగ, దివిజావాసంబు లోలిం దిరుగ దినకరాదిత్యు లుల్కన్మహాభైరవమై సన్నాహభేరీరవ మహితకులత్రాసకం బై చెలంగెన్. 63

వ. అంతం గుమారప్రేరితు లై యక్షణంబ. 64

ఉ. బలముల వేగమై కదలఁ బంపుఁడు పన్నుఁడు పన్నుడంచునల్వలఁకులఁ బాఱి పాఱి పడవాళులు సిద్ధుల లోనఁ జాటుపేరులి వొగిఁ బఱ్వఁదత్పృథుతరోరుతరాహతి సేన మారుతాకులచలదంబురాశిపటుఘోషమువోలెఁ జెలంగెఁ బెల్లుతోన్.

వ. తదవసరంబున. 66

చ. కమలజునీవిఁ బక్షములు గ్రమ్మఱ నంఘ్రులు గాంచి వజ్రితో సమరము సేయ నెత్తుగతి సంభృతహేమకుథావిభాసితాంగముల వరాస్పదం బడర గంధగజంబులు వన్ని వచ్చె వేగమునఁ గడంగుచుం బ్రళయకాలసముద్ధఘనాఘనాకృతిన్.

చ. అని వివిధాస్త్రశస్త్రనికరాన్వితు లై తనరంగ సారథుల్ పవనజవంబునం బోలయుభద్రహయంబులఁ బన్ని తేర నా

హావజయకాంక్షతో రథికులంగతలత్రసమేతులై మహో
త్సవగతి నెక్కి రానమితజైత్రరథంబులు వచ్చెఁ బెల్లుతోన్.

చ. కరువలి రూపు చేకొనియె గంధతరంగులు మూర్తిఁదాల్చె నా
వరుస జవాతిరేకముల వల్గనధావనలంఘనంబులన్
దరణిరథాశ్వసంహతికిఁ దా నధికం బనఁ జాలి జాలభీ
కరగతిఁ బన్ని వచ్చె......నల్లెట వేయు మెట్టుచున్. 69

క. పలకలు నొడ్డనములుఁ గ
త్తలములు నసిశక్తికుంతతతియుం గొని భూ
తల మెల్లఁ గప్పికొని కా
ల్బలములు సనుదెంచెఁ గాలుబలములపోలెన్. 70

వ. ఇట్లమరశిబిరంబులంగలచతురంగబలంబులు రణరంగజయో
ద్యుక్తులై పన్ని నడచి రంతం గుమారుం డుమామహే
శ్వరచరణస్మరణపరిణతాంతఃకరణుం డై యుద్ధసన్నద్ధుం డగు
టయు మున్ను సన్నాహంబు చేసి మహామాత్రపుత్త్రు
లతిశుభలక్షణలక్షితులై రణజయాభీష్టచేష్టలం దనరు భద్ర
గజంబుఁ దెచ్చి నిలిపిన. 71

క. వికసితపుష్కరయుతమై
ప్రకటితవంశాఢ్యమై విభాసితశృంగా
ధికమై విలసితమునఁ దఱఁ
గక షణ్ముఖుమ్రోల నిలిచెఁ గరి గిరివోలెన్. 72

వ. తదవసరంబునం గుమారుం డనేకమునిగణాశీర్వాదవేదనాద
జయజయధ్వనులతో రణజయాతోద్యంబులు చెలంగ జయ
విజయాదిసురాంగనాదత్తపంచమణిశేషాక్షతాకలిత లలితో
త్తమాంగుం డగుచుం జనుదెంచి. 73

చ. గళితమదప్రవాహములు గ్రమ్మెదునిర్ఝరవాఃప్రవాహసం
కులముగ భూషణోరుమణికోటి నిజాంగమణిప్రభాతిగా
నలి గజరూపకామగమనంబులు ద్రెక్కొని క్రాలురోహణా
చలగతిఁ బొల్చుభద్రకరి షణ్ముఖుఁడెక్కెమహోత్సవంబునన్.

వ. తదవసరంబున హరిపురందరదిగధీశ్వరాదిసురవరులు నఖిల
భువనభవనాధీశ్వరులు సమరసన్నద్ధులై తమతమవాహనంబు
లెక్కి కుమారుముందఱ గడచి జయచూళిం జేకొని యొడ్డ
ణంబులం దీర్చుచుండి రంత నంతకమున్న తద్వృత్తాంతం
బంతయు నెఱింగి యుగాంతకృతాంతకుండునుంబోలెం
గోపానలోద్దీపితాంతరంగుం డై తారకాసురుం డనంతదా
నవసామంతాన్వితాహవసన్నద్ధుం డై సురవరులపైఁ దెరల
నెత్త నుద్యుక్తుం డగుడు నక్షణంబ. 75

సీ. కరులపై మేఘడంబరములో సంధ్యాను
రాగమేఘాడంబరమ్ము లొక్కొ
కరులపైఁ గేతనోత్కరములో సాద్భుతో
ద్భూతోగ్రకేతుసంఘాత మొక్కొ
కరులపై వరధరాధరధరముకుటాగ్ర
మణిగణములో యుడుగణము లొక్కొ
కరికరముక్తశీకరములో ఘనవీథి
వాహినీవిమలప్రవాహ మొక్కొ

ఆ. యనఁగఁ గరులు నభము నరదాశ్వభటతతి
ధరణితలముఁ గప్పి సురవిరోధి
బలము లిట్లు పన్ని వచ్చెనో పటురజ
స్తమయుతప్రదోషతావిభాతి. 76

క. నయమున నల వలపులతో
రయమునఁ దెగ రాసి క్రింద రాఁబోడి రాలం
బయిన దరు లెగయఁ ద్రిజగ
ద్భయదము లై దానవేంద్రు బలములు నడచెన్. 77

వ. ఇట్లు తారకాసురుం డపారచతురంగబలసమన్వితుం డై యాసురభావంబునం దెరల నెత్తివచ్చి సంగరరంగంబునం బ్రతిఘటించి యొద్దణంబులు దీర్చినం దత్క్షణంబ. 78

సీ. భువనంబు లన్నియుఁ బొలియింప హరుచేతఁ
బనివడి గర్జిల్లు ప్రమథగణమొ
జగమెల్ల నొక్కట సమయింప నెత్తెడు
సంవర్తి సమవర్తిసంకులంబొ
నిఖిలవిష్టపములు నిమిషార్ధమున మ్రింగఁ
గవియు సంహారభైరవచయంబొ
యఖిలలోకముల నేకాహుతి గొన నెత్తు
కాలాగ్నిరుద్రసంఘాత మొకొ

ఆ. యనఁగ నతిభయంకరాకార మై కనుఁ
గొనఁగ దృష్టి కధికగోచరంబు
గాఁగఁ బన్ని నిలిచెఁ గాయ్వుతో దానవ
కులబలంబు నేల కొడివడంగ. 79

వ. తదవసరంబున. 80

స్రగ్ధర.—
కరు లాగోత్రాచలేంద్రౌఘములుగ
హయసంఘాతముల్ భూరినీరా

కరసందోహంబుగా భీకర
రథతతి వృక్షప్రకీర్ణాటవుల్ గా
వరుసన్ వీరాగ్రగణ్యావలి దనరు
మహావాహినుల్ గాఁగ విశ్వం
భరయెల్లం దానయై తద్బల
మిరుగడలన్ బన్ని ఘూర్ణిల్లుచుండెన్. 81

వ. మఱియును. 82

శా. ఆతుంగద్విరదారదాశ్వభటదేహత్రాణభూషామణీ
శాతాస్త్రప్రకరాతిభీషణరుచుల్ జాజ్వల్యమానంబుగా
జ్యోతిర్లోకముగాఁ బువచ్చి నొకొ నా శోభిల్లుఁ గా దేని వి
ఖ్యాతిందద్బలభాతివొల్చెనసుహృత్కాలాగ్నిపుంజంబొనాన్.

వ. ఇట్లఖిలభువనసామ్రాజ్యవిభవైశ్వర్యశౌర్యాదిదేవతాకేళి రత్నకుక్షిలంబులుం బోలెఁ దేజరిల్లుచు నుభయబలంబులుం బన్ని ఘూర్ణిల్లుచుండె నట్టి యవసరంబునం దారకాసురుండుసురనరోరగగరుడగంధర్వసిద్ధవిద్యాధరాద్యఖిలభువన భవనాధీశ్వరులు పూర్వపరిచితంబులైనం దదీయానంతైశ్వర్యప్రభావిభాతిశయంబుల భేదింపనేరక విభ్రాంతాంతరంగుం డగుచు బన్ని నిలిపినగీర్వాణానంతసామంతు లెవ్వ రెవ్వ రిందుధరనందనుం డగుకుమారుం డెవ్వం డని దనుజగురు నడిగినం గని వారి భావించి చూచి. 84

శా. వీ రేకాదశరుద్రు లష్టవసువు ల్వీరాదిశౌర్యోన్నతుల్
వీ రయ్యిద్దఱు నశ్వినుల్ దినకరుల్ వీ రెన్నఁ బన్నిద్దఱున్
ధీరుల్ సన్మఖహవ్యముఖ్యులు త్రయస్త్రింశాదిదేవాలి నా
వీరుల్ సుమ్మ మహేంద్రవైరి సుమహద్విఖ్యాతకీర్తీశ్వరా. 85

క. ఉద్యోగనిరతు లాయుధ
విద్యాగమకోవిదులు సవిస్తరకీర్తుల్
ప్రద్యోతనోరుతేజులు
విద్యాధరు లతులబలులు వీరులు ధీరుల్. 86

క. ఈతఁడు నైఋతి దహనుం
డాతఁడు వనధీశుఁ డీతఁ డాతఁడు పవనుం
డీతండు కిన్నరేశ్వరుఁ
డాతం డురగాధినాథుఁ డమరవిరోధీ. 87

క. అంతకు మును నినుఁ దలఁపఁడు
నంతకుఁ గ్రూరోగ్రదండ మంకించుచుఁ జీ
మంతకుఁ గైకొనఁ డసురభ
టాంతకవిశ్రాంతి దేవతాంతక కంటే. 88

క. గోపతి కారుణ్యంబున గో
పతి సారూప్యవృత్తి గొని సురతతిలో
గోపతిపైఁ బోలు పమరిన
గోపతి నీశానుఁ గంటె గోపతివైరీ. 89

సీ. జంగమనగములభంగి నత్యున్నతి
నింగితో రాయుమాతంగఘటలు
ధరణీతలం బొక్కపరువడి నెగసె నా
రమణఁ గ్రిక్కిఱిసినరథచయంబుఁ
దనరారువారాశితరఁగలఘటన నాఁ
గరమొప్పఁ బొలయునత్తురగదళముఁ
బొలుపొందఁగా వెల్లువూచినవిధమున
మునుకొని కొంతంపు మొగ్గరంబుఁ

తే. దవర ముప్పొంగుగతిఁ గరితలలపిండు
బొలయుదుప్పలకదుపులవిలుబలంబుఁ
గలిగి సురలకై తొల్లి పెక్కులు రణముల
నీకు మార్కొన్నవీరుఁ డిక్ష్వాకుఁ డితఁడు. ౯౦

ఉ. వాలినదాయవారి దొరవారి ననేకులఁ గూర్చుకొన్నఁ గా
కేల జయింపవచ్చు నని యేర్పడ నీ కని మాఱు వన్నెనో
నా లలితామితోరునయనవ్రజతారకసంయుతాంగుఁడై
వ్రాలు సహస్రలోచనుఁడు కౌశికుఁ డీతఁడు తారకాహ్వయా.

మ. హరభాలాంబకజాతకోపశిఖిధూమానీకసంభూతభీ
కరశూలాసివిలగ్నహస్తసుమహాత్కాంకాళివాఙ్కారని
ష్ఠురదంష్ట్రాగ్రవిభాసితాస్యనిలయాటోపోగ్రపూర్వామరే
శ్వరరక్తాసవపానమత్త యిది తచ్చాముండి దైత్యేశ్వరా. ౯౨

శా. భాలాభీలవిలోచనానలరుచిభ్రాజిష్ణు లుగ్రాహికా
పాలాకల్పు లనల్పు లుజ్జ్వలజటాభస్మాజినేందూద్వహుల్
శూలాసిప్రముఖాఖిలాయుధధరుల్ శూరుల్ మహావిగ్రహుల్
నీలగ్రీవులు వీరరుద్రు లనిలో నిర్భేద్యు లాద్యుల్ మహిన్.

సీ. హరుఁడు లోకములు సంహారంబు సేయంగఁ
దలఁచుటకంటె ముందఱఁ గడంగి
బ్రహ్మాండములు మ్రోల వ్రాలు మ్రక్కెడుభంగి
మ్రోఁగించి చెరలాడి మ్రుక్కువారు
విన్ననువులు చూపువేడుక నట కొంద
ఱణిమాదిగుణముల నలవరించి
బహ్మాండములు కొన్ని పట్టి గ్రక్కున మ్రింగి
కొనియుండు బ్రహ్మాండకుహరములకు

ఆ. ననువు చేసి యవియు నవియును నలియ కుం
డంగ దొంతి వెట్టి మ్రింగునట్టి
గణములోన నగ్రగణ్యుండు కాలాగ్ని
రుద్రమూర్తి వీరభద్రుఁ డితఁడ. 94

చ. బలిఁ జెఱఁబెట్టి రాహుతలపందల యెత్తి సుధారసంబు వే
ల్పుల కశనంబుగా నొసఁగి పూర్వసురావళి నొంపకుండఁగా
గలహములోన నేర్చి త్రిజగంబు సుఖస్థితిఁ గాచుచుండు న
త్యలఘుపరాక్రముండు దనుజాంతకుఁడాతఁడు దేవతాంతకా.

సీ. నీలాద్రిపై నీలనీరదం బొఱఁగిన
కరణి మహామూషకంబు నెక్కి
తనమదగంధంబు తాఁకిన వెలుకుతే
మనవీటిగజములు మదము డింప
తనకర్ణచలనాభిజనితానిలాహతి
నోలి రాక్షసనేన దూలుచుండ
తనరౌద్రవేషంబు గని భీతి నసురలు
వడి నిల్చి నిల్వ జీవములు వోవఁ

ఆ. గింకఁ బరశుఖండ మంకించి రిపువంశ
ఖండనంబు సేయఁ గడఁగుచున్న
షణ్ముఖాగ్రజన్ము సామజముఖు గణ
నాథు నఖిలదనుజనాథ కంటె. 96

మ. ఉదయోత్తుంగనగంబుపై వెలుఁగునత్యుగ్రాంశుఁడుం బోలె
నై, మదనాగేంద్రముపై వెలింగి తనుధామ స్ఫూర్తిఁ
బొల్పొందుచున్, ద్రిదశాచార్యుఁడు చూప నిన్నుఁ గలు

షోద్రేకంబుతోఁ జూచు షడ్వదనుం గంటె కుమారు వీరు
నతదేవప్రాణరక్షామణిన్. 97

క. రయమునఁ జని షణ్ముఖునకుఁ
ప్రియమునఁ జామరలు డాసి పెట్టుచు నిన్నుం
గయికొనక పాసిపోయిన
జయవిజయులఁ జూచితే నిశాచరనాథా. 98

వ. అని యనేకామరవరులం బ్రత్యేకంబ చూపుచుండె నిట
కుమారుండు నమరగురుం గనుంగొని యీపన్ని నిల్చినదనుజ
సామంతవరు లెవ్వ రెవ్వ రిందుం దారకాసురుం డెవ్వం
డెఱిఁగింపు మనిన మహాప్రసాదం బని. 99

సీ. దేవాసురోగ్రాజిఁ ద్రిదశులఁ బలుమాఱు
నిర్జించె ననుఁ కాలనేమి యితఁడు
దనుజారి నెక్కటిఁ దలపడి దిక్కులు
దురములఁ జేకొనుమరులఁ డితఁడు
వరుణు చేఁగల మేలివస్తువు లెల్లను
బలువిడిఁ గొనుమహాబాహుఁ డితఁడు
ఉగ్రుఁడై జమునికి నోరిగట్టి తన కెందు
మాఱు లే దను కేతుమాలి యితఁడు

ఆ. కులధనంబు లెల్లఁ గొని ధననాథు ని
ర్ధనునిఁ జేయు నుగ్రదంష్ట్రుఁ డితఁడు
తారకునకుఁ దానె ఘోరాజిలో వజ్ర
కవచుఁ డగుసహస్రకవచుఁ డితఁడు. 100

ఉ. వారణదానవాహినులవఱ్ఱోడిఁ దేలుచు నున్నవాఁడు మం
దారుఁడు వానిదాపలిరథంబుల ధారుణిఁ గప్పుచున్నవా

డారణి వానితూర్పున హయప్రకరాయుతకోటివాఁడు దు
ర్వారుఁ డపారపాదచరవర్గుఁడు వాఁడు చిరుండు షణ్ముఖా.

సీ. అంధకాసురవైరి యని తన కల్గునో
యని రుద్రుఁ డోడి మహాద్రి యెక్కె
దనుజారి యన విని తనమీఁదఁ బరిగొను
నో యని హరి భీతి నుదధిఁ జొచ్చెఁ
బాడనే ర్తని తన్నుఁ బట్టి తేఁ బనుచునో
యని వేధ బ్రహ్మాండమునకుఁ జనియె
నమరులు తత్ప్రితాపానలహతికోడి
పోయిరి తమపుట్టుఁ బోడవు లేక

ఆ. కాన పోవ నెదుర్చ గానక చేతుల
తీఁట నిలుపరాక త్రిభువనముల
రేవు చున్నవాఁడు సూవె వీఁ డురుశౌర్య
భాసురుండు తారకాసురుండు. 102

వ. అని చూపినం దారకకుమారు లొండొరులం గని కోపరసా
పూరితాంతరంగులై విజృంభించి. 103

క. జలధులపై వీచులయా
నిలములగతి షణ్ముఖుఁడు ననిమిషారియుఁ జే
తులు వీచిరి దమతమబల
జలధుల కొండొండ పెరిఁగి సంక్షోభింపన్. 104

క. కరి కరి భటభటు లరదం
బరదంబు హయంబు హయము నని మొత్తములై
గిరి గిరి జముఁ జముడిల నిల
శరనిధి శరనిధియుఁ దాఁకుచాడ్పునఁ దాఁకెన్. 105

మ. రణతూర్యంబులు భోరనం దివిరెఁ దద్రావంబుతోడం ధను
ర్గుణఘోషంబులు పెల్లునం జెలఁగెఁ దద్ఘోషంబుతో సద్ఘటా
గ్రణిహుంకారనినాదముల్ దనరెఁ దద్గంభీరనాదంబుతోఁ
బ్రణుతాస్త్రాహతిభీషణధ్వను లనిం బర్వెన్ దిశాఘూటమై.

మ. నలి ఘూర్ణిల్లె గుణధ్వనిస్తనితముల్ నానాప్రకారంబులన్
వెలిఁగెన్ సన్మణిబద్ధకార్ముకలసద్విద్యుత్ప్రభాసకృద్బాణముల్
జలజాప్తద్యుతిరోధమై మహిఁ దమిస్రంబొందెఁ గోదండభృ
జ్జలదంబుల్ గురిసెన్ నిశాతవిశిఖాసారంబు తోరంబుగాన్.

వ. మఱియును. 108

చ. సవళులు భిండివాలములు శక్తులు శంఖులుఁ దోమరంబులున్
బవినివహంబుఁ జక్రములు బాణసమూహముతోన పెల్లునం
గవిసి రణాంధకార మిలఁ గ్రక్కున గ్రిక్కొనఁ బర్వె రోదసీ
వివరము నిండి దీఁటుకొని విశ్వలయానలధూమధూమ్రమై.

వ. ఇట్లు దృష్టిరోధం బగుసమరతిమిరంబున నొండొరులరూపులు
గానరాకయుం గోపోద్రేకంబునం దావగొనక. 110

క. కరిబృంహితరథభీత్కృత
హరిహేషితవీరహుంకృతారవముల నా
సురవృత్తి ముట్టి పొడిచిరి
హరకోపులు శబ్దభేదు లై సుభటు లనిన్. 111

వ. అట్టియెడ. 112

తే. ఉగ్రశస్త్రాస్త్రనికర మొండొంటిఁ దాఁకి
పాటి సెదర నట్లొండొండ పర్వుజలద
వమితవిలయాగ్ని విస్ఫులింగములువోలె
రజనిఁ గప్పుమహాంధకారంబుఁ బాచు. 113

వ. అంత నొండొంటిం గని సూరుండు సూర్యకాంతాచలంబు లుం బోలె సురాసురవీరు లొండొరులం గని కేఁపు మిగిలి మహాఘోరయుద్ధంబు సేయందొడంగిన. 114

క. ముంచిరి శరవర్షంబులఁ
జించిరి దృఢకవచసమితిఁ జేద్వ్రడి రిపులం
ద్రుంచిరి నిజతరవారుల
నించిరి తమకీర్తి దిశల నెఱయఁగ సుభటుల్. 115

క. అడిచిరి ముద్గరముల వడిఁ
బొడిచిరి గొంతములఁ దూఁటి భోరనఁ గాఁడన్
విడిచిరి వాహకు లాజిన్
మడిసిరి రిపుబలములకును మార్కొని వీరుల్. 116

క. త్రోచిరి కరిఘట లాజిని
వీచిరి వివిధాయుధములు వెలుఁగఁగ రథికుల్
గాచిరి నిజసారథులనుఁ
బాచిరి నోఁబోట్లు వడి సుభటవారికరులన్. 117

సీ. శరహతిఁ దెగి నేలఁ దొరుగ శిరంబులు
శక్తిపాతముల వక్షములు వ్రయ్యఁ
జక్రఘట్టనఁ గటిచక్రముల్ మురియఁ దో
మరబర్హణంబున బరులు విఱుగ
బాణాసిఘాతన బాహులు ద్రెవ్వ ము
ద్గరతాడనముల మొగమ్ము లవియఁ
గుంతభేదన నెఱుకులు దూఱఁ బరశుప్ర
హరణ నంగములు జర్జరితములుగ

తే. మఱియు నిఖిలాస్త్రశస్త్రాభిమారణముల
నవయవములెల్లఁ గడికండ లగుచు నుండ
నుభయబలములుఁ గడిమి నొండొంటఁ దాఁకి
పెరిఁగిపోరాడె నతిభయంకరముగాఁగ. 118

వ. తదవసరంబున. 119

క. తలలు దెగిపడిన నట్టలు
సలమున మును నడచుచున్నచక్కటిఁ జని మా
ర్బల మడరఁగఁ బడినతలల
సలరేవం బొడిచె నుగ్రసమరాగ్రమునన్. 120

క. తమచేతులయాయుధములు
సమసిన మై నాటియున్నశస్త్రాస్త్రసమూ
హముఁ బెఱికి పట్టుకొని యు
ద్ధము సేసిరి భటులు శౌర్యదర్పోన్నతికిన్. 121

సీ. గఱి గాన నొడళుల విఱిగెడు నస్త్రముల్
దొలఁగుసంధుల కిచ్చు మొలలు గాఁగ
బలువిడిమైఁ గట్టుపాశముల్ దెగి పాయు
నంగములకుఁ గట్టు లై పెనంగ
నెసకంబుతోఁ దాఁకునీఁటెలు గుమిసిన
పలువోటులకుఁ జల్లుపలలు గాఁగఁ
బెడఁలుగంటుల దూఱు భిండివాలంబులు
క్రమమున నిడునౌషధములు గాఁగ
ఆ. నలవు లెన్నిఁ గొనిన నప్పటి కప్పటి
కలవు బలముఁ జలము నగ్గలింప

సుభయబలములందు సుభటోత్తములు వారి
రాహవమున విజయదోహలమున. 122

వ. ఇట్లతిభీమం బగుసంగ్రామంబున. 123

క. సురబలము నసురబలముం
బోరిబోరి వడిఁ దఱిమి పెనఁగి పొడువ రయమునన్
నెరసి యొడతొట్టుకొని కె
డ్పెర సై పీనుఁగులు పడువుఁ బ్రేఁకయుఁ బడియెన్. 124

క. స్రుక్కిరి వరములు ద్రెస్సినఁ
గ్రక్కిరి రుధిరములు గలయఁ గదనములోనన్
నెక్కిరి శవసంకులమున
వెక్కిరి గొఱప్రాణు లైనవీరులు గలనన్. 125

క. వ్రేలిరి గడగొంతంబులఁ
గూలిరి గడితలలు దాఁకి కుంభినిమీఁదన్
దేలి రసృగ్జలరాశిన్
వాలిరి శరఘట్టనముల వడి నిరువాగున్. 126

క. ముక్తాముక్తాయుధములు
ముక్తాముక్తాయుధౌఘములుఁ దగు సుభటు
ల్ముక్తాముక్తాసులుఁ బర
ముక్తాముక్తాసుబంధములు నగుచు ననిన్. 127

చ. మురిసెడిరూపులున్ మురిసి మ్రొగ్గెడిరూపులు మ్రొగ్గి జిఱ్ఱనం
దిరిగెడిరూపులుం దిరిగి త్రెళ్లెడురూపులుఁ ద్రెళ్ళి నేలపైఁ
బొరలెడురూపులుం బొరలి పోయెడిరూపులుఁ బోయి క్రమ్మ
ఱన్, మరలెడురూపులున్ మరలి మ్రగ్గెడురూపులు నయ్యె
నయ్యనిన్. 128

ఉ. వెక్కుడిరూపులున్ విఱిగి వెండికవెండిక వ్రాలురూపులున్
నిక్కెడిరూపులున్ మురిసి నీల్గెడురూపులు రోలి నెత్తురుల్
గ్రక్కెడిరూపులుం దలరి కాళులు గొట్టెడురూపులుం
గదున్, స్రుక్కెడిరూపులుం గలనఁ జూడభయంకర మయ్యె
నయ్యెడన్. 129

చ. విఱిగెడురూపులున్ విఱిగివ్రేలెడురూపులుఁ దల్లడిల్లి వా
చఱచెడురూపులుం గలయఁ జాల్పడురూపులు నొచ్చి
నేలపైఁ, నొఱఁగెడురూపులుం జెలఁగ నూర్చెడురూపులు
నస్త్రఘట్టనన్, నఱు మగురూపులుం బృథురణంబున నగ్గల
మయ్యె నయ్యెడన్. 130

వ. ఇట్లతిదారణం బగునపారఘోరయుద్ధంబున. 131

సీ. కడుఁ జెక్కుపోటులఁ బడి రక్త మిమ్ముగా
వడిసి సొమ్మలు వోయి వ్రాలుచోట
బరులపైఁ గ్రమ్మెడునరుణధారలు దమ
మేనిక్రొంగంటులలోనఁ జొచ్చి
తెప్పఱి లా వెక్కి యప్పటికింటెను
గాయ్యునఁ బోరాడఁ గడఁగి యాడఁ
బోవక నెత్తురుపాత్రెంతఁ గలిగిన
వా రెంతఁ బ్రాణోపకారులైనఁ

ఆ. బతులప్రస్తవంబ బంట్లకు దీర్పంగ
వలయు ననుట దెలుపువారపోలె
నిరుబలంబులందుఁ బెరిఁగి పోరాడిరి
విజయదోహలమున వీరభటులు. 132

మ. ఇరువా గున్నతి నార్చి యార్చి వడిఁ బై నెత్తుండు గొండంచు
నొండొరుకం బెక్క బలముం జలంబుమదదర్పోత్సాహముల్
శౌర్యభీ,కరభావంబులు నగ్గలం బగుచు వీఁకం దాఁకి పోరాడి
రా,సురలీలక్ ధర వెల్లగిల్ల దిగధీశుల్ భీతిఁ గంపింపఁగన్.

వ. తదనంతరంబున సంయాదిపంచవిధాంతర్మదంబుల సంజాతతిల
కాదిసప్తవిధబాహ్యమదంబులఁ ద్రిగండగళితంబు లైన
మదాంధగంధసింధురంబుల నారోహణవిధిజ్ఞు లైనయారో
హకు లెక్కి మృగమందభద్రసంకీర్ణజాతుల నప్రకృష్టోత్కృష్ట
మధ్యమస్వేచ్ఛాసనంబులం జొచ్చి యెక్కి తలభ్రమణాది
చతుర్విధచారణల నంకుశంబులు వొలయించుచు వాగాది
త్రివిధప్రణిధులం బ్రబోధించుచుం గార్మకాది బ్రతిసాయు
ధంబులం బ్రవీణు లైనయోధవీరు లెక్కి యుద్ధసన్నద్ధు లై
గజంబుల మొగవడంబు లెత్తించి ప్రతిబలంబునకుం జూపి
యిచ్చి మహారభసంబున. 134

మ. మణికోదండము లింద్రచాపములుగా మత్తిల్లి గర్జిల్లువా
రణముల్ లీల ఘనాఘనంబులుగ వీరవ్రాతముల్ గార్చుమా
ర్గణవర్షం బతివర్ష మై కురియ నాకాశాంతరాళంబు ధా
రుణియుం గప్పుచుఁ ద్రోచిరోలిఁ దొలుకారుంబోలె నాఘోర
ణుల్. 135

వ. అంత. 136

సీ. కరిఘట లొండొంటిఁ గని కొండ కొండతోఁ
దాఁకినగతి మిన్నుఁ దాఁకి పోర
రవిబింబములు గప్పు రాహుమండలములో
యన హేమరథసమూహములు గప్ప

జలధిలేఁదరఁగలు జలములఁ గబళించు
కరణి నశ్వంబుల గమిచి చమరి
వనలులాయము లిక్షువనము నుగ్గాడిన
పగిదిఁ గాల్వుర నేలపాలు చేసి
ఆ. మాఱు లేక మదము మీఱి మదాంధసిం
ధురము లొక్క మొగిఁ జతుర్బలముల
బారిసమర రుధిరవారిధి నోలాడు
చుండె ఘాతునగము లొక్కొ యనఁగ. 137

వ. మఱియు భ్రమ్యాదినవవిధదంతవధలను బ్రహ్మాతాద్యష్ట
విధహస్తవధలను బోత్రిక్తాదిపంచవిధగాత్రవధలను బృహదాది
చతుర్విధరాతాదివధలను సంయోగవధాద్యేకాశీతివధలను
వైహాయసాద్యనేకవిధగాత్రవధలను జతుర్బలంబు నిట్లు
వ్రచ్చి వధావధ నేయుచుండె నట్టియవసరంబునం బ్రళయా
నలంబులం గప్పునట్లు రథసమూహంబు లొండొంటిం గప్పు
కొనుచు. 138

చ. పృథుభుజశక్తి సారథులఁ బెట్టి శరాహతిఁ దార సారథుల్
రథికులు నై పెనంగి మఱి రథ్యములం బడనేసి కాయ్వతో
రథములు డించి వాలుల దురంబు రయంబునఁ జేసి వాలులుɤ
వృథ యగుడుɤ భటాగ్రణులుపీసర చేసిరిముష్టియుద్ధముల్.

క. త్రిభువనములపైఁ బెల్లున
గభీరవిలయాబ్ధి లోలిఁ గప్పినగతి న
య్యిభరథపదాతితతిపై
రభసంబునఁ గప్పె బహుతురంగదళంబుల్. 140

వ. ఇట్లపారతౌరంగికవీరు లొండొరులం దాఁకి మహాఘోర యుద్ధంబు సేయుచు. 141

చ. కరులు కరంబులుం రదనగాత్రములుం దెగిత్రొళ్లి దూఁగా
నరదము లశ్వసూతరథికాన్వితముక్కుటి సుగ్గునూఁచగాఁ
దురగరథంబు లాశ్వికులతోడన నశ్మలు ద్రెవ్వి ధారుణిం
దొరుగఁ బదాతివర్మములతోఁ గడిఖండము లై పడల్వడన్.

క. ఆసురముగ నాశ్వికులన
రాసుల మునిమిడి భయంకరాకారముతో
వ్రేసి రని నాకు లురిపము
సేసినక్రియ నొడ్డణముల శిరములు డొల్లెన్. 143

వ. అంత ననంతపదాతిబలంబులు పరమసంరంభంబునం బేర్చి యుగాంతాంతకసంతానంబునుంబోలెఁ గోపోద్రేకంబునం గోలు మసంగి. 144

చ. తురగదళంబు లొం డవిసి తూల రథంబులు వెల్లగిల్ల సిం
ధురఘట లోడఁ గాల్బలము దోఁచి చలింపక మార్బలంబు ల
త్తురగదళంబు లొం డవిసి తాల రథంబులు వెల్లగిల్ల సిం
ధురఘట లోడిపాఱననిఁ దోలుచుఁ గాల్వురు దాఁకి రత్తలన్.

మత్తకోకిల.—
ఒండొరుం గడవంగ నాప్పులు నుగ్రబాణసమూహ మొ
క్కొండుఁ దప్పక గెల్వ నెమ్మెయిఁ గోలగోలకుఁ జొచ్చి కో
దండకౌశల మేర్పడం నథదంతివాజిభటావళిం
బుండుమాఁగుడు గాఁగ నేసిరి భూరివీరధనుర్ధరుల్. 146

ఉ. బిట్టుఱి నెమ్మెయిం గెలువఁ బెల్కుఱి లేచియు మెట్టిలేచినం
బట్టియు నడ్డనంబుల నపారభుజాబలగర్వ మేర్పడం

గిట్టిన బల్విడిఁ బొడిచి కీటడఁగించియుఁ బేర్చి యార్చుచుఁ
జెట్టిగవీరులై దురము సేసిరి కైపున దీఁడికా రనిన్. 147

క. కడగొంతంబులఁ గొని వడిఁ
బొడిచిరి కుంతధరు లుగ్రభూరిబలం బే
ర్పడ హయగజభటతతి సా
ల్వడి వడి మ్రొగ్గఁ బడి మిట్టిపడ రభసమునన్. 148

క. కడితల యుద్ధంబులు నెర
విడి నొండొరు నంటఁ దాఁకి వ్రేసిరి వెలుచన్
గడిఖండము లడగొని చ
క్కడిచిన క్రియ నుర్గునూఁచమై పడఁ బోరన్. 149

వ. ఇట్లతిభయంకర మైనదేవాసురయుద్ధంబున. 150

చ. అనయముఁ జక్కుచక్కనఁగ నాడెడురూపులు నోలి ఝుమ్మురు
మ్మని కలయంగఁ బొఱువివిధారుణధారలు వాఱు గుప్పు గు
ప్పునఁ బడుమస్తకంబులును నక్కడ నిక్కడ మ్రోసి డిబ్బడి
బ్బనఁబడునట్టలుఁ గడుభయావహమయ్యె మహాహవంబునన్.

వ. అట్టి తుములయుద్ధంబున. 152

చ. శరహతి బాహుమూలములు చక్కనఁ ద్రెవ్విన మాన కాది
సూ,కరములపోలెఁ గొల్మసఁగి కైపున గొన్ని మదాంధగం
ధసిం,ధురములఁ దీవ్రదంతములు దూఱ రయంబున నొత్తి
యొత్తి జ,ర్జరితముగా వడిం బొడిచి చంపె మహాజి భయంక
రాకృతిన్. 153

క. వడి నెయిది యిభము ప్రతిముఖ
మడరఁగ నొకఁ డాడ నేయ నది మొనఁ విఱుగం

బడుటయుఁ బెదరకమును వెలు
వడి శర మొగి నేసి యార్చు వానిన తాఁకెన్. 154

క. కోలగతి నడిచి యెత్తినఁ
గే లొాగిఁ దెగి యలుగుతోన కే ల్లిగసి వడిఁ
దూలె జలవాయసం బా
వాలువు గఱచుకొని దివికి వడి నెగయు క్రియన్. 155

క. కరములు ద్రెవ్విన బండులఁ
గరాసి గఱచుగొని రౌద్రగతి ననిమేషో
త్కరముఁ దెగఁ బఱచె నొక్కఁడు
సురవాహిని దఱియఁ గొమ్ముచోఱయుఁబోలెన్. 156

ఆ. అమ్ము దిగిచి యేసి యది ప్రతివీర్యమై
తాఁకకుండ మున్న వీఁకఁ జురియ
వెఱికికొని రయమునఁ బఱచి రిపుఁ బొడిచె
నలవుకంటె మున్న యమ్ము దాఁక. 157

తే. కడగిఁ గోదండధరుఁ డేయఁ గదనభూమిఁ
గరిహయానీకభటకోటి దరతరంబ
నెఱయ సాయకములు దాఁకి గఱులు దోఁచె
మద్దికాయలు మాఁటిడ్డమాడ్కి వోలె. 158

క. కరిఘటలమీఁద నలుగడ
వరుసన వడిఁ దాఁకి భిండివాలము లొప్పెఁ
గిరివరతటముల నోలిన
పురినమళులు గలయ నెఱఁగుపొలుపును బోలెన్. 159

గీ. కుంతములు బిట్టు నెఱఁకులు గొన్నఁ గొంద
ఱొదరి బిట్టెగసి రుడుగణపదవి దాఁక

సెలవులే కని నలిమి చచ్చిన ఫలమున
బొందితోడన దివి కేఁగుపొలుపువోలె. 160

క. తాలగతిఁ బోడిచి యిరువురు
నోలము లే కలవు లుచ్చి యురమున గదియం
గిలించి యున్నభంగిన
వ్రాలిరి మును పెక్కు వెంచి వచ్చినవీరుల్. 161

తే. గ్రుయిలతోడన పొదినట్లు గూడినట్లు
పొడిచి గడగొంతములతోన పడిరి భటులు
పక్షములతోన గిరు లుర్విఁ బడినకరణిఁ
గరులు ఘోరాజిఁ బడియె బక్కెరలతోన. 162

క. భో రనఁగ నెగయునిభకుం
భారుణధారాలి మౌక్తికావలితోడన్
దారకగణయుతసంధ్యా
ధారాధరభాతి గగనతలమునఁ బర్వెన్. 163

క. దురమునఁ బటుచక్రాహతి
గరసహితము శిరము ద్రెవ్వి గ్రక్కున నెగసెన్
కరము లనురాహువు దివా
కరుఁ బట్టఁగ నభము కెగయుగతిఁ బోలు పెసఁగెన్. 164

క. శరహతి శిరములు దెగి తెగి
పొరిఁబోరి దివి కెగసి యొగసి భువిఁ దొరిగ భయం
కరలీల డాకినులు నృ
త్యరతిం దలసూడ నట్ట లాడినభంగిన్. 165

క. శరహతిఁ దల తెగి పడి యం
బరమున కెగయుటయుఁ దక్కబంధము నెగసెన్

శిరము దెగి పోక కోపక
పరవసమునఁ బట్టికొనఁగ బాఱినభంగిన్. 166

క. ఎగయుశిరంబులు నభమున
కొగిఁ గ్రమ్మెడురక్తజలము లోలుకుచు భువిపై
మగుడఁ బడుఁ జూడఁ గదురం
గుగ నోలిన రాటనమున గుండ్రలపోలెన్. 167

క. విఱిగినయలువులతునియలు
మెఱచుచు దివి కెగయఁదొడఁగె మింటికి వడిఁ బోం
కెఱఁగెడు వీరులవెనుచని
యొఱకలు గొని క్రమ్మఱింప నెగయువిధమునన్. 168

ఆ. బరులు రెండు దెట్టి పార్శ్వంబులకుఁ దీరెఁ
బాఱి చూడ నొప్పె భటుఁడు దివికి
నింద్రసతులఁ గూడ నెఱకలతోడన
యొఱఁగి పోవనున్న తెఱఁగవోలె. 169

ఉ. తోలును నెత్తురు న్నెరచితోన శరాహతిఁ బోయి మేను గం
కాలమ త్రిక్కి చేత నసిఖండము గత్తిగఁ బట్టి నల్గడన్
వ్రేలెడుప్రేవు లెత్తి పయి ప్రేలుట దా నటు వ్రాల వైచి వే
తాలుఁడవోలె నిల్చె నొకదండి మహాజి భయంకరాకృతిన్.

క. తఱిమి పెనచిన నిడుదకొంతములమీఁద
శరవిఖండితయోధమాంసములు నిండి
యొప్పెఁ బందిరిపైఁ బ్రచ్చియుప్పుగండ
లెండఁ బెట్టినవిధమున భండనమున. 171

తే. నెగసియాడు కబంధము ల్నింగిఁ గప్పె
పడినకుణపంబు లోలిన పుడమి గప్పె

నెగయ నిరువాఁగు బోరిఁబోరి నఱిమి వోడువ
దివియు భువియును శవములతిట్ట లయ్యె. 172

క. క్రిక్కిఱిసినశవములలో
నొక్కెడ నడియఁబడియుండ నోపక వడిఁ బ
ల్దిక్కులకు నెగసెనో యన
నక్కజమున నెగసి యట్ట లాడుచు నుండెన్. 173

ఆ. సిరము ద్రెస్సివడినసురియ మార్చినముష్టి
విడువ కాడె నొక్కవీరభటుఁడు
యీాలగ్రద్ద నోర నోల గాలువిఱిగి
యంబరమున కెఱఁగి యాడినట్లు. 174

క. ఉరుతరతనుఁ డగుసద్భట
వరు నట్ట నిభంబు శిరము వడి నదికి బలో
త్కరమునఁ బ్రతివీరభయం
కరుఁ డై యుద్ధంబు చేసె గణపతివోలెన్. 175

క. తురగంబునట్టపై నురు
శిరమున నరునట్టఁ దురగశిర నుదికె వడిఁ గా
బురుషమృగంబులతోఁ గి
న్నరు లొగిఁ బోరాడుక్రియ రణంబున నొప్పెన్. 176

క. ముక్తకబంధము లగుభూ
ముక్తకబంధములవలన మొగిఁ గ్రమ్ముమహా
రక్తార్ద్రాంబరతలమున
రక్తార్ద్రాంబరత నుండు రణరతుఁ డాడెన్. 177

వ. తత్ప్రస్తవంబున. 178

సీ. ఉరుపాశములు మృదుకరపాశములు గాఁగ
జక్రముల్ పృథుకటిచక్రములుగ
బాణముల్ సుతదృష్టి బాణంబులుగఁ గార్ము
కమ్ములు భ్రూకార్ముకములు గాఁగ
మండలాగ్రము లాస్యమండలమ్ముగఁ గుంభి
కుంభముల్ గురుకుచకుంభములుగ
వజ్రముల్ సితదంతవజ్రములుగఁ దత్ప్రి
ఘట్టనఁ బటురతిఘట్టనముగ
ఆ. విక్షతములు బహునఖక్షతములు గాఁగ
రక్తరసము వౌడమురాగరసము
గాఁగ సుభటవరులఁ గవిసి రణాంగన
ప్రౌఢి మెఱసి చేసెఁ బరవశులుగ. 179

క. మృతులైనవీరు లందఱు
నతివీరులు వీరికెల్ల నడు గిడ నమరా
వతి పట్టు లేదు వరసుర
సతులందఱుఁ జిదిమి పెట్టఁ జాలరు వరుసన్. 180

వ. అట్టికదనంబున. 181

మ. అది నావల్లభునుత్తమాంగ మిది నాయాత్మేశువక్షస్స్థలం
బది నానాథుపదద్వయం బది మదీయాధీశుబాహుద్వయం
బది నాతేనికటిప్రదేశ మని తా రంతంత నొక్కొక్కఁడర్క
గదనాగ్రంబున నేఱితెచ్చిపాడవుల్ గాఁజూతురోలిఁ సతుల్.

వ. మఱియుం గొందఱు డెందంబులం దరలేనితియ్యంబుల
పెక్కువ నిక్కువంబు సేయుచు. 183

క. దురమున నిశితాస్త్రహతిం
బురుషులు హతులైన మదనపుష్పాస్త్రహతిం
దరుణులు మృతలై తమతమ
పురుషులతో నరిగి రమరపురి కనురక్తిన్. 184

వ. తదవసరంబున. 185

చ. అరగొన కాజి నీల్గి సుభటాలి విమానము లెక్కి దేవతా
వరపురి కేఁగుచో నిజకబంధము లభ్రపథంబు ముట్టి భీ
కరగతి నాడులీలఁ దమకంబునఁ గన్గొనుచుం సురాంగనా
స్ఫురదురునిత్యవిభ్రమము చూడరు వీరరసప్రమత్తులై. 186

వ. ఇట్టి సాంపరాయరభసంబున. 187

ఉ. ఆడెడిరూపులుఁ గలయనాడెడి గ్రద్దలు జప్పలించి పో
రాడుపిశాచముల్ నెగసియాడెడునట్టులు వానిఁ జిత్తుము
త్తాడెడు భూతసంకులము నంగద నిల్పక చుట్టుచుట్టుగా
నాడెడుజంబుకాలిఁ గలహావని భీకర మయ్యెఁ జూడఁగాన్.

చ. కడితలవారు వ్రేయఁ గడిఖండములై పడి పండు దర్గి న
ట్లొడగొని యుండె ముత్తునియలై పడ నల్గడలందు గాలి కా
ల్మొడిచినయట్లయుండె నడుముల్ దెగిపోయినఁ బన్నిదంబొగిం
బొడిచినయట్లయుండె రణభూమి కృతాంతకుబానసంబొనాన్.

క. దురమున మెడ దొడ దల మొల
బరి శిర మురమక్కు వ్రక్క బడుమములుం గ
డ్బొరసై యేర్పడ కతిభీ
కర మయ్యెఁ జముండు కుడిచి క్రక్కినభంగిన్. 1 0

సీ. గర్జిల్లి తోతెంచుకరిఘటాభ్రావలి
వెలిఁగెడుశాతాసివిద్యుదాలిఁ

దివిరెడురణతూర్యరవగర్జనంబునఁ
బైఁ గ్రమ్మి కురిసెడుబాణవృష్టి
నిండి ఘోరన బాలునెత్తురుటేఱులఁ
గరఁగి పేరినమాంసకర్దమమున
వడిఁ దాఁకునానాస్త్రవజ్రసంఘట్టనఁ
బైఁ దూలుకేతనబకసమూహి

ఆ. బలసియాడునురుకబంధబర్హిణములఁ
బ్రీతిఁ బొలయుభూతచాతకముల
నులియు జంబుకోత్కరోరుభేకములఁ బ్రా
క్కారుఁ బోలి తనరెఁ బోరుభూమి. 191

చ. ఉరుతరవారిపత్రకుముదోత్పలభూరిశిలీముఖౌఘభీ
కరఖరదండరక్తరుచికంజదళోత్కరపుండరీకవి
స్తరితహరీశ్వరప్రకరసద్గుణకేతనభాతితో సరో
వరమునుబోలె నొప్పె శిఖివాహనుసంగరరంగ మున్నతిన్.

స్రగ్ధర.—
క్షతజాతాపాతతోయోత్కరముఁ గరికులక్ష్మాధరాకీర్ణమశ్వో
ద్గతకల్లోలాకులం బస్ఖలితవరభటగ్రాహసందోహ మస్త్రౌ
యతపాఠీనాతిభీమం బరదకమఠ మీశాత్తజేందూదయక్షో
భితమై సంగ్రామరంగోత్పృథుజలధిమహాభీకరం బయ్యెఁ
జూడన్. 193

తే. మండనానీకవిగళితమణిగణములఁ
గలసు సంఛన్నమై నిండి వెలుఁగుచుండఁ
గలయ జగములు ప్రళయాగ్నిఁ గాలి మండి
యుడిఁగి యంగారశేష మైయున్న భంగి! 194

వ. అది యనేకప్రకారంబులం దగినవర్ణనలకు నెక్కి సురంగం
బగుసంగరరంగంబు సొత్తెంచి భూతవేతాళయాతుధాన
దానవశాకినీడాకినీపిశాచనిశాచరాద్యనేకవివిధాపార గణం
బులు రోదసీకుహరాంతరాపూరితం బగుచు నానావిధపిశి
తాద్యనేకపుంజంబులు నిశ్శేషంబుగా భక్షించి విలయార్ణవ
పూరితంబునుంబోలె నిఖిలబలంబుల నేకోదకం బై పర్వు
కీలాలజలంబులు దనియం ద్రావి పరమానందంబునం గార్తి
కేయుం గీర్తించుచు మహోత్సాహంబున. 195

చ. సరసకరోటితామ్రకలశంబుల వారణలూనహస్త భీ
కరజలయంత్రపంక్తి మదకస్తురిలోహితకుంకుమాంబువుల్
పోరిఁబోరి ముంచుకొంచు నలిభోరన ముట్టిటలాడె నాహవా
జిరమున భూతకోటి సురసింధుతనూజు జయోత్సవంబునన్.

వ. మఱియు రుధిరజలపూర్ణసరోవరంబుల జలక్రీడయుం గరి
వరకళేబరాగ్రంబులఁ గృత్రిమాచలక్రీడయుఁ బ్రఖండచండ
ధ్వజపతాకానేకదండంబుల వనక్రీడయుం జలుపుచు నను
రాగరసాపూరిత హృదయులై మదనరసోద్రేకంబున. 197

చ. అరుణజలంబు లాడి తురగాజినవస్త్రము లర్థిఁ గట్టి భీ
కరకరిదానకర్దమము కస్తురిగాఁగ నలంది వీరహృ
త్సరసిరుహంబు లోలి నవతంసవిభూతిగఁ దాల్చి చాల న
చ్చరువుఁ బిశాచకాంతలు పిశాచములం దవిలించి రొప్పులన్.

వ. తదవసరంబున నఖిల భూతగణపరివృత యైనమహాకాళి
పేరోలగంబున. 199

సీ. భటవాజిరుండముల్ పటహముల్ గాఁ దీర్చి
రమణ వేతాళవాద్యములు సెలఁగ

దలితకపాలముల్ దాలముల్ గా జంబు
కములసంకీర్ణరాగములు మొరయ
సరసాజినంబులు సల్లడంబులు గట్టి
నెనకులకంచెల లోనరఁ బెట్టి
హాస్యబీభత్సభయానకరసము లా
యత్తంబుగా నోలి నభినయించి
ఆ. సంగరాంగణంబు రంగంబుగా భూత
గణము విచ్చలింపఁగాఁ బిశాచ
నర్తకీచయంబు నర్తించెఁ గంకాలి
చిత్ర మలరి యంగచిత్ర మెసఁగ. 200
వ. తత్ప్రస్తవంబున. 201
క. తనరునరుణాంబుధారల
ననవరతము దొప్పఁదోఁగి యరుణాంగుం డై
తనమేను గడిగికొన నని
చనుగతి దిననాథుఁ డపరజలధికిఁ జనియెన్. 202
వ. అంత నుభయబలంబులుం గైవీఁగి నిజశిబిరంబుల కరుగునవసరంబునఁ దమతమ నెమ్మనంబుల భృత్యబంధువర్గంబులం దడవునతిసంభ్రమంబు. 203
చ. పొలికలనెల్ల రోసి కొనిపోయెడు వారునుఁ బోయిపోటులన్ సల లిడువారు మందులు భృశంబుగఁ బెట్టెడువారుఁగొందఱి ట్టలముగ మంత్రతంత్రము లెడన్ సవరింపుచునుండువారునై కలయఁగ వీరు వారనిటుగై కొనియుత్సవమందుచుండఁగాన్.
వ. ఇట్లు భయబలంబులందు ననేకు లనేకప్రకారంబుల దివ్యౌషధప్రకారంబుల నారాత్రి యందవిక్షతవేదనావిముక్తు

లగుచుండి రంత సమరసన్నాహంబు సేయింపం జనుదెంచు నట్లు కమలవనంబుతోన సురాసురచిత్తకమలనయన ప్రబోధకుం డగుచు నినుం డుదయ శిఖరిశిఖరారూఢుండగుడునుం గుమారుండు తత్కాలోచితక్రియాప్రవర్తకుం డగుచు.

చ. సరసిరుహాక్షు మోక్షు మితజల్పు నన్పల్పు వరుల్ వరేణ్యు స
ద్గురుఁ గృతకృత్యు నిత్యు గతదోషు నరోషు ననంతు
శాంతు వాఙ్గ్వరజనసేవ్యు భవ్యు మునివంద్యు ననింద్యు
వదాన్యు మాన్యు శంకరపదభక్తియుక్తు నవికారి నఘారి
విచారపారగున్. 206

క. ప్రణుతామలసద్గుణగణ
మణిభూషణభూషితాంగు మారామితమా
ర్గణతాపరహితహృదయాం
గణు సజ్జనకల్పవృక్షకల్పు ననల్పున్. 207

చ. కలిమలదూరు ధీరు నవికారు నుదారు నముహ్యసహ్యు ని
శ్చలమతిదివ్యు భవ్యు నభిజాతు నజాతు నమూఢు గూఢు ని
ష్కలు నభిమాని దాని మునిశక్రు నవక్రు నభేద్యు నాద్యు ని
ర్మలసుచరిత్రుఁ బాత్రు జితమారు నభీరు సుమేరుసారునిన్.

క. పరిపరివాదపరాఙ్ముఖుఁ
బరహితరతుఁ బరమముని నపరిమితవిద్యా
పరిణతుఁ బరిజనసజ్జన
పరిపాలనపరు విచారపరుఁ బరమపరున్. 209

కవిరాజవిరాజితము.—

మనునిభచారుచరిత్రు బవిత్రు
నమానుషపౌరుషవర్తి జగ

జ్జనసుతనిర్మలకీర్తిరమావిభు
శాశ్వతయోగపదస్థిరు సస
మునిజనముఖ్యు శివాగమవేది
నమోఘవచోనిధి ధీనిధిఁ బా
వనతరమూర్తి సమస్తజగద్గురు
వంద్యు ననింద్యు సదాత్మవిదున్. 210

గద్యము. ఇది శ్రీమజ్జంగమమల్లికార్జునదేవదివ్య శ్రీపాదపంకజ భ్రమరాయమాణ కవిరాజశిఖామణి నన్నెచోడదేవ ప్రణీతం బైనకుమారసంభవం బనుకథయందు నేకాదశాశ్వాసము సమాప్తము.

శ్రీరస్తు

కుమారసంభవము

ద్వాదశాశ్వాసము

శ్రీరామాకేళీసీ
రేరుహపరిగళితలలితరేణుప్రకరా
సారాపూరితభూరిత
రోరస్స్థలమందరాచలోరుప్రస్థున్. 1

వ. పరమేశ్వరు నతులభక్తియుక్తి నారాధించి క్రౌంచారి సమరోద్యుక్తుండై సన్నాహభేరి సఱువం బంచె నంత సురాసురబలజలధు లొండొండ పెరిఁగి సంక్షోభించుచు. 2

సీ. పసిఁడియాయగములు పన్ని యాయితముగా
గజవాజితతికిఁ బక్కరలు నెరయఁ
బెట్టి రథంబులు మెట్టి కందియనలు
పూసి గుఱ్ఱంబులు పూన్చి మీఁద
నాయుధంబులు నించి నాధోరణాశ్వికుల్
రథికులు నెక్కి సారథులతోడ
గవదొనల్ విండ్లును గత్తలంబులుఁ గుంత
ములు గరవాలముల్ పలక లీఁటె

ఆ. లడ్డనములుఁ గొని రయంబునఁ గాల్వురు
వన్ని నిలిచి రుభయబలములంతుఁ
బర్వె నొక్క పెట్టఁ బంచమహాశబ్ద
రవము ప్రళయజలధిరవము పోలె. 3

వ. అంతకు మున్న యుద్ధసన్నద్ధులై పట్టవర్ధనగజంబుల నెక్కి చనుదెంచి కుమారతారకులు తమతమబలంబులకుం జేయు వీచినం బ్రళయానిలంబు వీచినం దనరి చుడివడు కాలానలశిఖాకలాపంబులుం బోలెం గోపానలోద్దీపితాంతరంగు లై సురాసుర వీరు లొండొరులఁ దాఁకి మహాఘోరయుద్ధంబు సేయునవసరంబున. 4

చ. పరశులు గొంతముల్ గదలు భల్లము లమ్ములు విండ్లుఁ గంకటుల్, సురియలు వజ్రముష్టులుఁద్రిశూలము లీఁదలుమండలాగ్రముల్, పరిఘలు సక్రముల్ పవులు పాశము లంకుశము ల్బబళ్లు ముద్గరములుఁ దోమరంబు లెడగత్తులు శంఖులు భిండివాలముల్. 5

వ. అనుననేకాయుధవర్షంబు ప్రళయకాలఘనాఘనవర్షంబునుం బోలె నొక్కపెట్ట భోరనఁ గురియం దొడంగినం దత్ప్రతిహతి నుభయబలంబులును మదకరిభగ్నసల్లకీవనంబునుం బోలె విక్షతమయం బై మహాభయంకరం బయ్యె నయ్యవసరంబున. 6

చ. ఉదుట రణోత్సవం బొదవ నూఁటట నార్వఁగ నొక్కనోరుసాలదు తమ కంచు సద్భటకులంబు రహంబున దేహమంతయున్
వదనము లోలిఁ దెచ్చికొని వారక భోరన నార్వఁ జొచ్చెనా
వదలక యొమ్ము పొట్టులురవం బనయంబుఁ జెలంగెఁ బెల్లుతోన్.

వ. తదవసరంబున నమరవీరకరయంత్రముక్తముక్తాద్యాయుధ ప్రహతి కసురబలంబు లబ్బిగింపక. 8

క. విఱిగె నరదంబు లలుగులు
విఱిగె మదేభంబు లొఱఁగె వెస నాశ్వికులుం
దొఱఁగిరి శూరాన్వాసనములఁ
బఱచెఁ దురంగమము లోడి పఱచిరి దనుజుల్. 9

వ. ఇట్లు మహాసముద్రంబులు కట్టవిసిన ట్లొక్కపెట్ట సురవరులకు వెన్నిచ్చి తురలం బఱతెంచునసురవాహినీప్రవాహంబునకు వజ్రసేతుబంధనంబుగ నాఁకఁగొని కుంజరాక్షుండు గుంజరారిభీతామరకుంజరపోతయూథంబులం గైకొని సవరించుమహాయూథాధిపతియునుంబోలె నిజబలంబుం గనుంగొని. 10

క. ప్రళయాభ్రసము నసురల
బలముల నన్నింటి నుగ్రబాణాసారం
బుల ముంచికొంచు వచ్చెం
దలర సురాధీశుఁ డార్వఁ దారకుఁ డెలమిన్. 11

వ. తదవసరంబున నీశానుండు విలయకాలస్వరూపుం డగు నీశానుండునుంబోలెఁ గోపానలోద్దీపితాంతరంగుం డై విజృంభించి. 12

క. రాక్షసబలములకెల్ల మ
హాక్షోభము గా భయంకరాకారుం డై
యాక్షేపముతోడ విరూ
పాక్షుఁడు గోపించి కుంజరాక్షునిఁ దాఁకెన్. 13

వ. ఇట్లతిభయంకరాకారంబునం బఱతెంచుకులాచలంబునకు మార్కొనుదంభోళియుంబోలెఁ గుంజరాక్షునకు ననలాక్షుండు మార్కొని. 14

ఉ. ఏసినబాణముల్ విఱుగ నేసియు వైచినశక్తు లన్నియుం బాసి చనంగఁ దప్పియును బాహుబలోన్నతి నచ్చి బల్విడిక్ డ్రేసియు మండలాగ్రములు వీకున నాఁగియుఁ బోరి రాజి దేవాసురవీరు లార్వసమమైవిషమాక్షుఁడుఁగుంజరాక్షుఁడున్.

వ. ఇట్లు సమబలపరాక్రమాయుధవిద్యాపరిణతులై పెద్దప్రొద్దు మహాయుద్ధంబు నేసి కోపావేశంబునం గుంజరాక్షుండు దావగొనక విరూపాక్షుం బట్టికొనఁ దలంచి పయికి లంఘించినం గని యీశానుం డీశానదత్తమహాత్రిశూలాయుధం బెత్తి మీఁదికి మీఁదఁ గుంజరాక్షుబంధురకంధరం బఱిమై నుచ్చిపోవం బొడిచి యెత్తిన. 16

క. వినుతారుణజలవిగళిత
ఘన మనఁ గ్రొన్నెత్తు రొలుకఁగా శూలాగ్రం
బునఁ దగిలి తూలుచుండెను
దనుజుం డీశానుజయపతాకయుఁబోలెన్. 17

చ. అని మొనఁ గుంజరాక్షుఁ డసమాక్షునమక్షరసాంబురాశిలో మునుఁగుట సూచి దైత్యబలముల్ దమకెందునుబొందు లేకక న్గొనిఁ జన నున్నచో నమరఘస్మరుఁ డోడకు మంచు వచ్చి కైకొనియె మహోగ్రదంష్ట్రుఁ డతికోపనుఁ డాహవదోహలంబునన్. 18

వ. ఇట్లసురబలంబులం గైకొని సురబలంబులఁ బడల్పడ నెగుచుచు నీశానుపై నురులం బఱతెంచు నుగ్రదంష్ట్రుంగని పగ

సొప్పడియె ననుచు నెడసొచ్చి ధననాథుండు దనుజనాథు
నకుం బ్రతిఘటించి నిలిచినం గుబేరారి గోపహాసవిలసితా
ననుం డగుచు. 19

క. కనువడి నీవును బోటరి
వనియే దానవులఁ జెనసెదా నౌనీ ప్రో
టును జూతము రమ్మా యని
ధననాథు నదల్చి యుగ్రదంష్ట్రుఁడు దాఁకెన్. 20

వ. ఇట్లు ముట్టి మూదలించి దాఁకినముష్టిన నిలింపబలజలధి నిజా
యుధానేకజలచరాకీర్ణంబు సేయుచుఁ దన్నుఁ గైకొనక
బాహుబలగర్వంబున నురవడించి. 21

తే. బలిమిఁ దోలెంచుదానవబలముతోన
రాజరాజు జొక్కముష్టిన రథము దిరుగ
నేసి రయమున వెండియు నేసె వాని
వింటితోడన తారకువెన్ను విఱుగ. 22

క. ధనదుండు విల్లు దెగ నే
సినగదగొని వ్రేయ నసుర చెచ్చెర వచ్చెం
జనునెడ ధర్మవిహీనుఁడు
ధనపతి దండహతుఁ జేయఁ దలఁపకయున్నే. 23

వ. ఇట్లు కాండ బ్రహ్మాండఖండలయదండంబునుంబోలె రోదసీ
కుహరాంతరాపూరితోన్నతశరీరుండై ప్రళయనిర్ఘాతంబునుం
బోలె దిగంతరాళంబు సెలంగ నదల్చుచు. 24

క. గద గొని పోరికి మది నం
గదగొని చనుదెంచువానిఁ గని ధనపతి బి

ట్టదరిపడ నేసె దానవుఁ
డుదరిపడఁ ధాత్రిదనుజు లుల్లల నుడుకన్. 25

వ. ఇట్లత్యుగ్రదంష్ట్రినంగవల్లి సంగరరంగాంగణంబునకు రంగవల్లి యైన నక్షణంబ. 26

సీ. తారక సుతుఁడు మందారకుండనుమహా
వీరుఁడు గసివేసవేయుగోటు
లుత్తుంగమాతంగయూథాలితో సుర
వాహినిలో నవగాహ మనుపఁ
జనుదెంచుగతి నిజసామజవ్రజపాద
తలహతి ధారుణీతలము గోడి
వడ నెత్తివచ్చి మార్బలముల నురువడి
ముప్పిరివడఁ దోలి కప్పికొనుచు

ఆ. గాత్రవాలదంతచిత్రాదివధలసం
యోగవధలఁ జంపుచుండె నుగ్ర
యోధవరులు గురిసి రురువడి శస్త్రాస్త్ర
వృష్టి నమరవరులు వీకు దఱక. 27

వ. ఇట్లు దేవబలంబు హల్లకల్లోలంబుగాఁ జంపుచు వచ్చుచున్నం గని కోపించి. 28

క. అతివేగంబున నరి కరి
తతినెక్కటిఁ దాఁకె భూరిదారుణబలద
ర్పితుఁ డై పవనుఁడు లయమా
రుతము గులాచలములం దిరుగవీచు క్రియన్. 29

క. వీచియు నొత్తియు నెత్తియుఁ
ద్రోచియుఁ బఱచియునుఁ ద్రిప్పి తూలిపడంగా

వైచియు గజయూథంబులఁ
బాచియుఁ బవనుండు సంహెఁ బ్రతిగజబలమున్. 30

వ. ఇట్లనేకప్రకారంబుల భంజించుచు మహాప్రభంజనహతికిఁ
గుంజరఘటంబు లబ్బగింపక. 31

తే. ధార కులికెడుమదజలధార లుడిఁగి
గర్జ సెడి పుట్టుపొడ వెందుఁ గానకుండ
మారుతాహతి నిలువక పోర నభ్ర
పటలిగతిఁ దూలి మదకరిఘటలు వాతె. 32

వ. అంత మందారుండు కోమలమందారమహీరుహంబునుం
బోలెం బ్రచండానిలాహతి నిహతుం డైనం గని కోపించి.

ఉ. ఆహవదోహలుండు సుభటాగ్రణి దానవసేన కెల్ల ను
త్సాహము గాఁగఁ బేర్చి నిజసామజవాజివరూథపంక్తిసం
దోహముతో నవార్యరణతూర్యము లొక్కట మ్రోయఁగా
మహా, బాహుఁడు వచ్చి తాఁకె సురపాలవరూథిని పల్ల
టిల్లఁగాన్. 34

వ. ఇట్లమరపతాకినీకాంతారాంతరంబునం బర్వుమహాబాహు
చతురంగబలదావానలంబుఁ గని వరుణుం డపారవరుణాస్త్ర
సారంబున నశ్రమంబున నుపశాంతిం బొందించి విజృంభించి
మహాబాహుం దాఁకిన. 35

క. ఆహవభూమి సురాసుర
వాహిను లొగిఁ దగిలి పొగడి వరుణుండు మహా
బాహుఁడుఁ దాఁకిరి పటుసమ
బాహుపరాక్రములు విశ్వభయజనకముగాన్. 36

వ. తదనంతరంబ. 37

ఆ. అలిగి వరుణుపై మహాబాహుఁడేసిన
యమ్ములెల్లఁ దప్పి వమ్ములయ్యె
నట్ల పసిఁడియమ్ము లని నెఱనేసిన
వారితప్పు గాక నారితప్పె. 38

వ. ఇట్లు మహాబాహువుమహాబాహుండు దారకాసురబలంబు
విలయంబైనట్ల గలహాలయనిలయుం డయ్యెనంత. 39

క. ఆరణిదుర్వారులు దు
ర్వారపరాక్రములు దివిజవరవారణకం
ఠీరవులు వచ్చి తాఁకి ర
పారబలుల్ చాతురంగబలసంయుతులై. 40

క. ఆయిరువురు బహురాక్షస
మాయావిదు లగు డెఱంగి మార్కొను మని నా
రాయణుఁడు పంచె నిరుతి ను
పాయజ్ఞు ననేకసమరపరిణతు నజితున్. 41

చ. నిరుఋతి వారిమాయల కనిం బ్రతిమాయ లొనర్చి పేర్చుసం
గర మొనరింపఁ బూని కడుఁగ్రైపున మార్కొని తాఁకి వీఁకనా
యిరువురమీఁద నొక్కట ననేకశిలీముఖవృష్టి ఘోరనం
గురిసెను రారివాహినులకుర్ లయకాలఘనాఘనాభమై. 42

వ. అంత నారణిదుర్వారులు నిరుతితో ననేకాయుధయుద్ధంబు
చేసి జయింప నోపక రాక్షసవిద్యాబలంబున నితరజన
సాధారణుండు కాఁదలచి మాయాయుద్ధంబు సేయ
నుపక్రమించి. 43

క. గిరులైన వజ్రమై జల
ధరపటలము లైన మారుతం బై వడిఁ గే
సరు లైనను శరభ మ్మై
యురగము లగుటయు విహంగమోత్తముఁ డగుచున్. 44

వ. ఇట్లు దమమాయోపాయంబుల కగ్గలించుచున్న నిరుతి నద్దనుజులు జయింపనోపక నిజస్వరూపంబులు గైకొని ఖడ్గచర్మధరులై యొక్కటఁ బైకి లంఘించి సమకట్టివచ్చిన. 45

క. అరుదుగఁ గాండమ్ములు దొడి
యిరువురవక్షములు వ్రయ్య నేసిన నార్చెన్
సురబలము లసురపుత్రులు
నిరుతికి వెన్నిచ్చి రెదిరి నిల్వక భీతిన్. 46

వ. ఇట్లారణిదుర్వారు లొక్కట నిరుతికోపాగ్నికిం బూర్ణాహుతు లగుటం గని కోపించి కేతుమాలి విలయకేతుమాలావతియుంబోలెఁ దనుజబలంబుతో సురల నెత్తి ప్రళయజలధరపటలంబు జలధి కప్పిన ట్లమరజలధిఁ గప్పిన నంతకుండు గని యుగాంత్యకాలాంతకుండునుంబోలెఁ గోపానలోద్దీపితాంతరంగుం డై విజృంభించి. 47

చ. దనుజబలంబు దాఁకి నిజదారుణభూరితరాస్త్రఘట్టనం
దునియలువాఱ నేసి పటుదోర్బలగర్వవిగుర్వణంబులం
దనరి చెలంగుచుండె సురధామబలంబుల లోకమెల్లఁగ
ప్పిన తిమిరంబుఁ బట్టడఁచిపేర్చి వెలుంగు నినుండుపోలె నై.

వ. ఇట్లు కేతుమాలిబలంబు మహేంద్రజాలమాయాబలంబునుంబోలెఁ జూడజూడ నదృశ్యం బైనఁ గని నిజబాహుబలసహాయుం డై. 49

క. అయుతాశ్వవాహ్యము మనో
రయరవినిభరుచిరరమణరథ మెక్కి జగ
ద్భయతాకారుం డై యుగ
లయభైరవ సదృశవిలయలాలసబుద్ధిన్. 50

వ. తెరల నెత్తి వచ్చి దండధరునిం దాఁకినముష్టిన కణయకంప
నముసుంఠిభిండివాల తోమర శూల చక్ర శక్తిప్రముఖాఖిలా
యుధవర్షంబుగురియుచున్న కేతుమాలింగని మహిష కేతుండు
రౌద్రవృషభ కేతుండునుంబోలె నా దర్పించి. 51

తే. వానికురియు ననేకాస్త్రవర్ష మెల్ల
నశ్రమమున విఖండించి యరదసూత
రథ్యకోదండ కేతనరాజితోన
వరకిరీటంబు దెగి నేల నురల నేసె. 52

వ. ఇట్లు మనోరథారూఢుం డై కేతుమాలి విరథుం డయ్యును
విజయమనోరథారూఢుండై ఖడ్గవర్మంబులు గైకొని మహా
రభసంబున. 53

క. ఎ య్యని దనపై కుఱికిన
వ్రయ్యఁగ గద వ్రేసి ధనుజు వధియించె జముం
డెయ్యెడ దోషాచరుఁ డిల
నయ్యమదండాభినిహతుఁ డగు డది యరుదే. 54

వ. ఇట్లు కేతుమాలి సమరకేతనాలంకృతకేతనం బైన నమరులకు
వెన్నిచ్చి తెరలం బాఱుచున్న పూర్వామరబలంబులం
గనుంగొని. 55

క. ఆయతభుజవిక్రముఁడు గ
జాయుతబలసులభుఁ దూర్జితైశ్వర్యుఁడు నా

నాయుధకోవిదుఁడు మహా
కాయుఁడు చనుదెంచి స్మరనికాయముఁ దాఁకెన్. 56

వ. ఇట్లు దాఁకి సురబలంబును విహతకోలాహలంబుగాఁ జేయు చున్నమహాకాయుం గని యగ్నిదేవుండు కాలాగ్నిరుద్రుం డునుంబోలె సమర్షానలోద్దీపితాంతరంగుం డై తెరల నెత్తి వచ్చి మహాకాయుం దాఁకి మహాయుద్ధంబుచేసి వానిరథ సారథులతోన కేతుదండకోదండంబు లొక్కట విఱుగ నేసి నం గోపించి. 57

చ. దురమున నాసురారి విరథుండయి వేగమ పాఱుదెంచి దు
ర్భరమున వహ్నిపై కుఠికి పట్టుడు వహ్ని నిజస్వరూప మ
చ్చెరువుగఁ దాల్చి యద్దనుజుఁ జెచ్చెర భస్మమునేసె నెంతభీ
కరబలు లయ్యు వహ్నిఁ జెడి కాలక మైమెయిఁ బోవనేర్తురే.

వ. ఇట్లు మహాకాయుండు మహానలంబున కెఱఁగినశలభంబునుం బోలె ననలుకోపానలాహుతి భస్మసాత్కృతుం డైనం గోపించి తనముందటం బన్ని నిలిచి సురవరుల కేమేమ చాలుదు మనుచున్న దంభకుంభోదరాది రాక్షసాధీశ్వరశుకచరాది దైత్యవరోత్కరభీకరదుష్కరముష్కరాపనిశాచలాధినాయ కానంత సామంతవరుల నమరవరులపై నొక్కట నెత్తుం డని చేయు వీచుచు జంభాసురేంద్రుండు సురేంద్రుపై నురవడించి నడచుటఁ గని సురేంద్రున కయ్యసురేంద్రునకుం బ్రతిఘటించి నిలిచి మహాఘోరయుద్ధంబు నేయందొడంగి రట్టియవసరంబున. 59

సీ. అసదృశు లై యష్టవసువులు దంభకుం
భోదరప్రముఖుల నోర్చి రాజి

నత్యుగ్రులై ద్వాదశాదిత్యు లురుశుక
చరముఖ్యరిపులమ స్తములు గొనిరి
కైపునఁ దాఁకి యేకాదశరుద్రు లు
త్కలభీకరాఖ్యుల గెలిచి రెదిరి
విశ్వైకహితమూర్తు లశ్వీను లిరువురు
ముష్కరదుష్కరు ల్మొదలు గాఁగ

తే. బహువిధాసురనాథుల బలిమి మెఱసి
వారిబలములు లోనుగ వాసవునకు
నడ్డమై పోరి నిర్జించి రాసురమున
సురలు ముప్పదిమువ్వురు తెరల నెత్తి. 60

వ. ఇట్లు నిజానంతసామంతసంతానం బంతయు నొక్కటఁ గృతాంతనికేతనాంతర్గతులగుటం గని కోపించి జంభాసురుండపారచతురంగబలసమన్వితుం డై సురవీరులపై నురుల నెత్తి లయకాలనీలఘనాఘనంబునుంబోలె ననేకాస్త్రవర్షంబులు గురిసినఁ దదీయాతిహేతిప్రహతి కబ్బగింపక వెన్నిచ్చి.

ఉ. ఆకుల మంది నిర్జరచయంబు భయంబునఁ దల్లడిల్ల నీ
రాకరమెల్లఁ గట్టవిసిన ట్లురులం బఱతెంచుచున్న చోఁ
జేకొని నిల్చె సూర్యకులశేఖరుఁ డాదినరేంద్రవర్యుఁ డి
క్ష్వాకుఁడు వీఁకఁదాఁకె సురవైరిబలంబుల లీలఁ దోలుచున్.

క. వరభోజను లిట్లోటఱి
నరునకు వెన్నిచ్చి తూలినం గని కోపా
తురు లగుచు ధూమ్రధుర్ధరు
లరగొన కిక్ష్వాకుఁ దాఁకి రతిరభసమునన్. 63

క. ఆయిరువుర రెం డమ్ముల
నాయతభుజుఁ డేసి పేర్చి యార్చినఁ గని కో
పాయత్త చిత్తుఁడై నర
నాయకుఁ ద్రిశిరుఁ డసురవనుజనాథుఁడు దాఁకెన్. 64

వ. ఇట్లు దాఁకి మహాఘోరయుద్ధంబు సేయుచున్న త్రిశిరో సురేంద్రు నిక్ష్వాకునరేంద్రుఁడు గని కోపించి వానికరచరణ శిరంబు లొక్కపెట్టఁ దెగ నేసి మేలువాఁడి జంభాసురేంద్రుం గిట్టి ముట్టి మూదలించిన నతని కవిదల కబ్బగింపక గుండ్రించి జంభాసురేంద్రుం డమరేంద్రుపైఁ దెరల నెత్తి తన కెదురెత్తు సిద్ధుల నప్రసిద్ధులం జేసి సాధ్యుల హేలాసాధ్యులం జేసి విద్యాధరులఁ దృణధరులం జేసి వియచ్చరుల వియచ్చరులం జేయుచుఁ జనుదెంచి నానావిధ ప్రహరణప్రహతిం గప్పుచున్న తన్నుఁ దృణీకరించి ప్రతి ఘటించి నిల్చిన సురేంద్రు నసురేంద్రుండు గని కోపహాస విలసనాననుం డగుచు. 65

ఉ. ఈసురరాజు నేఁడు దన కెక్కుడిబీరము వచ్చెఁ బేర్చుతోఁ
నీసున నాకుఁ జక్క నెదురెత్తి నిజంబున నున్నవాఁ డనిం
జా సమకట్టి నింకఁ జను షణ్ముఖు కాచుట సూత మంచు జ
భాసురుఁ డింద్రుఁ దాఁకెఁ ద్రిదశాలి గరంబు భయంబు
వొందఁగాన్. 66

ఉ. చండతరప్రతాపబలసంయుతు లూర్జితశక్తియుక్తు లా
ఖండలజంభు లొండొరులకంటె బలంబుఁ జలంబుగాయువ్వొం
డొండ మనంబులోఁ దనర నూఱడ కేసిరి బాణసంహతిం
రెండుబలంబులం బొరిఁ బొరిం గడికండలు గా దురంబునన్.

వ. ఇట్లు ధనుర్విద్యానేకాయుధకౌశలంబులు మెఱసి గజారో
హణపరిణతి మెఱయ నుద్యుక్తులై నిజగజంబుల మొగవ
డంబు లెత్తి యొండొంటిం జూపిన. 68

క. ఆంకగొన నుభయబలములుఁ
బొంకం బఱి తలరి పెలర భువి గ్రక్కదలన్
వీంక మదకరులు రెండుం
దాంకె వడిం గొండ గొండ దాఁకినభంగిన్. 69

వ. అట్లు కోపావేశంబునం దలపడి. 70

చ. ఘనతరదీర్ఘదంతములు గ్రైఁపున నూఱియుఁ గేలు గేలుతోఁ
బెనఁచియుఁ బట్టి రాఁ దిగిచి బెల్కుఱఁ ద్రోచియు నెత్తి
త్రోచినం, వెనుకన నిల్చియుం గదియ వీఁకున జంగమపర్వతం
బులో, యన దివిజేంద్రదంతిదివిజాహితదంతులు వోలెఁ
బోరిలోన్. 71

వ. ఇట్లనేకప్రకారంబులం బెద్దప్రొద్దు మహాఘోరయుద్ధంబునేసి
జంభాసురేంద్రుం డయ్యమరేంద్రుపై లంఘించి పట్టికొన
ననువు సేయుట గని వజ్రి వజ్రాయుధం బెత్తికొని మొట్టి
వైచిన. 72

చ. బలువిడిఁ దాఁకి వీఁకఁ గులపర్వతసంహతిపక్షమూలముల్
గలుషముతోఁ దెగం దునుముగాయమునం బటుజృంభణం
బుతో, బలుతల ద్రెవ్వఁబొఱియు నుపాయమునన్ సురశత్రు
వృత్రు వ్ర, య్యలువడఁ దాఁకుకైపున మహాశని జంభుసు
రంబు దాఁకినన్. 73

క. కరిమీఁద నుండి జంభా
సురుఁ డుక్కఱి నేలఁ గూలె సురవల్లభు ను

దురవజ్రాహతగతిసురు
చిర మగునీలాచలోరుశిఖరముపోలెన్. 74

వ. ఇట్లు జంభాసురేంద్రు వధియించి సురేంద్రుండు సంగరరంగ
జయాంగనాసంగతుం డయ్యె నంత. 75

గీ. తెరలి పరచక్రములు పొది విరిసి పఱవ
దనుజవాహినిలోఁ గుముదములు వెరుగఁ
దారకప్రభ కధిక మై తనరి వెలిఁగె
నాజినభమందు సురరాజుతేజ మడరి. 76

వ. ఇట్లు జంభాసురుండు దారకాసురేంద్రు నఖిలభువనరాజ్య
మూల స్తంభంబు విఱిగిపడినట్లు పడినం దారకుండు వెన్ను
విఱిగిపడి నిశ్చేష్టితుండై యున్న నిజేశ్వరునకు నుత్సాహం
బుగాఁ బలికి నరకాసురుం డాసురభావంబున. 77

క. ధరణీచక్రము దిర్దిరఁ
దిరుగఁ బయోనిధులు గలఁగ దెస దప్పి భయా
తురులై సురకిన్నరఫణి
నరవరు లనిఁ దూలిపాఱ నరకుఁడు దాఁకెన్. 78

వ. ఇట్లు విలయకాలరుద్రోద్రేకంబున నఖిలజగజ్జనభయజననంబు
గా నరకాసురుఁ డదల్చి తాఁకినం బుణ్యపరు లగు సాధు
జనంబులుంబోలె. 79

క. నరకోగ్రభయాతురులై
సుర లనిఁ దనశరణు వచ్చి చొచ్చినవారిం
గరుణించి కాచె నాహరి
హరి నరకభయాపహారి యగు డది యరుదే. 80

వ. ఇట్లయ్యమరవరులం గైకొని తన్నుం గైకొనక ప్రతిఘటించి
నిలిచిన శార్ఙ్గధరునిం గైకొని గని నరకాసురుం డుగ్రభా
వంబున నిలిచి నీలాచలంబుపైఁ గురియులయకాలనీలమేఘం
బునుంబోలె నపారబాణాసారంబునం దేల్చుచున్న దనుజా
దెసఁ గని దనుజారి గోపహాసవిలాసితాననుం డగుచు. 81

క. వడి నరకుఁ డేయునమ్ములు
నడుమనె తెగ నేసి మార్గణములొం డ్లొగి నిం
డొడకుండ ముందఱ
.........గ్రక్కింతు నంచు............... 82

క. ....
.........................నచ్యుతు నంచుర్
బృందారకతతి బెదర ము
కుందునిఁ దలపడియె నొదరికొని మురుఁ డలుకన్. 83

వ. ఇట్లు దను ముట్టి మూఁదలించుచు సురలం బఱతెంచు
మురుం గని చక్రపాణి గోపించి చక్రంబున వైచుడు. 84

క. మురువక్షము నో వ్రచ్చుచు
హరిచక్రము పిఱుఁద వెడలె నరుణద్యుతితోఁ
దరుణార్కబింబ మసితా
విరలాబ్దమునందు వెడలి వెలుఁగువిధమునన్. 85

వ. ఇట్లు మురాసురుండు కోమలమృణాలంబునుంబోలె రథాంగ
పాణి రథాంగంబునకుం గబళం బైనం గోపించి సహస్రకవ
చుండు సహస్రముఖుండునుంబోలె మరుత్సమూహంబుం
ద్రోవ నప్పలించుచు హరిపై సురలం బఱతెంచుటఁ గని

నరుండు నారాయణునకు నెడసొచ్చి మార్కొని నిలిచినం
గని దనుజుండు విస్మితుండై మందస్మితాననుం డగుచు. 86

ఆ. నరుఁడ వీవు నేను నరభోజనుండ న
న్నెఱిఁగి యెఱిఁగి యిట్టు లీవు రాక
వేఁటకానియిల్లు వెఱవక కుందేలు
సొచ్చినట్టు లెదిరి వచ్చి తీవు. 87

వ. చక్కనై నిలువు మనుచు నసారశరాసారంబు గురియుచున్నం
గని కోపించి నరుం డన్నరభోజను శరనికరంబులతోన
సహస్రకవచంబులు నొక్కట తెగ నేసిన. 88

చ. నరునినిశాతసాయకగణప్రతతిం దెగి చూడఁ జూడ జ
ర్జరితములై సహస్రకవచంబులుఁ బోయిన నిల్చె దానవుం
డురుతరభాతితోఁ బృథుపయోదసమూహములొక్క పెట్ట దు
ర్భరతరచండవాతహతిఁ బాసిననీలనగంబుపోలె నై. 89

వ. ఇట్లు సహస్రకవచుండు విగతకవచుం డై నరశరప్రహతి
కబ్బగింపక పలాయనపరాయణుం డై చండాశుగప్రహతిం
దూలుజలధరంబునుంబోలె వియత్తలంబున నదృశ్యుం
డయ్యె నంత. 90

ఆ. హరి నదల్చి తాఁకె ధరణీతలమ్ము గ్ర
క్కదల గిరులు వ్రాఁతఁ గదలి తూలఁ
ద్రిదశు లుదిలగొనఁగ దేవేంద్రుఁ డల్లాడఁ
గాలఁ గరువపోలెఁ గాలనేమి. 91

వ. ఇట్లు శతముఖదశశతకరపరిఘశోభితుం డై యనేకవిధాయుధ
వర్షంబులు గురియుచుం దెరల నెత్తివచ్చుటఁ గని శార్ఙ్గ
పాణియు వానికిం బ్రతిఘటించి నిలిచిన. 92

ఉ. ఆహరి కాలనేములు శరాసనకౌశల మొప్ప నేసి రు
గ్రాహవభూమి బాణనికరాగ్రవిఖండితవారణాశ్వదే
వాహితదేవ సద్భటమయంబుగ భిన్నతరాస్త్రశస్త్రసం
దోహముగానవారుణనదుల్ గుణపాద్రులుముంచిపాఱఁగాన్.

వ. ఇట్లిరువురుం బెద్దప్రొద్దు మహాశరాసనకౌశలంబు మెఱయు
నసమసమరంబునం గాలనేమి లయకాలమహాకాలుండునుం
బోలెం గోపించి రథాంగపాణిరథరథ్యసారథుల నొక్కట
విఖండించి పేర్చి యార్చినం గని విహగేంద్రుం డక్షణంబ
విహగేంద్రారూఢుండై పాంచజన్యధ్వనితోన శార్ఙ్గగుణధ్వని
సెలంగుచుండం దెరల నెత్తి. 94

చ. ఉరుభుజసత్ప్రతాపమున నొంది వెలుంగునిశాచరేంద్రుపై
హరి శరవృష్టి గ్రచ్చుఱ రయంబునఁ గప్పె రణాంతరంబునన్
దరగొని పర్వి కాలునతిదావహుతాశనుపై మహాపయో
ధరగళితోరుభూరిజలధారలు గప్పినభంగి బెల్కుఱన్. 95

వ. ఇట్లు దృష్టిశీఘ్రశరసంధానదూరాపాతలక్ష్యభేదాద్యనేకధ
నుర్విద్యారహస్యంబులు మెఱయం బ్రయోగించుమహారభ
సంబున. 96

గీ. ఒక్కవింటన శార్ఙ్గిపై నొత్తియేయు
నమ్ము లీనేడువిండ్లను నాఁక గొనమి
నలసి యూథంబు బలవంత మను జగంబు
పలుకుఁ బొంకయ్యె నని దైత్యపతి చలించె. 97

క. హర్షము నెడి శతముఖములు
తర్షితరుచి నొంది వందఁ దద్బాణ మహా

వర్షమున నుడిగె నురుతర
వర్షాహతి నుడుగువనజవనముసుబోలెన్. 98

వ. ఇట్లు నిజశరఘట్టనం దలరి నిశ్చేష్టితుం డై యున్నకన్నెఱింగి నారాయణుండు నారాయణాస్త్రంబు దొడిగి రాక్షసేశ్వరు వక్షస్థలంబు వ్రయ్య నేసిన. 99

గీ. కాలుఁ డాదిగ దేవసంఘంబు నెల్లఁ
గాలుకొనకుండ నెగుచు విక్రమధనుండుఁ
గాలవశమున నిజబాహుగర్వ ముడిగి
కాలగోచరుఁ డయ్యె నక్కాలనేమి. 100

వ. ఇట్లు కాలనేమి దుర్వారాక్షీణప్రాణసమీరణంబు దుర్వార నారాయణాస్త్రాపార ఘోరమహోరగంబున కాహారంబైనం దారకబలంబుచంద్రమండలంబు రాహుగ్రస్తంబైనం జలించు తారకబలంబునుంబోలెం జలాచలహృదయు లగుచుండె నిట్లసురసామంతవర్గం బంతయు నిజబలపరివారసహితం బయ్యమరజలనిధినిర్మగ్నం బైనం గని దాని కించుకయుఁ జలింపక తారకాసురేంద్రుండు నిజమూలబలంబునకుం జేయు వీచి సురవరులపై నురవడిం దెరల నెత్తుదెంచె నట్టిసమయంబున.

క. తారకుకింకరు లుగ్రా
కారులు శతకోటు లొక్కకవిఁ గవిసిరి దు
ర్వారబలోపేతులు నర
నారాయణదివిజదివిజనాథులు వెఱవన్. 102

వ. ఇట్లాదిత్యమండలంబుపై నవయవంబునం గవియురాహు మండలంబునుంబోలె నాదిత్యమండలంబుపై నురవడిం గవియు నసురకింకరగణంబు గని గణనాథుం డమరగణంబుం గనుం

గొని వీరభద్రాదిరుద్రగణంబులకుం జేయు వీచినం గని హరిణ పోతవ్రాతంబుపై లంఘించుకిశోరకేసరియుంబోలెఁ బ్రమథ గణం బాయసురకింకరగణంబులం జుట్టుముట్టుకొని మహా రభసంబున. 103

సీ. వీరొరుచేఁ దాఁకనీ రని పోటుడ్డి
సురనరకిన్నరవరులు సూడ
నజిముజి సంపెడు కఱకంఠుగణ మని
యాతుధానావలి భీతి వొందఁ
దనివోవ శవములఁ దినఁగంటి మని భూత
గణపిశాచాదులు రణము సేర
వేడుకతోఁ బోరు సూడంగఁ గంటి నే
నని నారదుఁడు వొంగి కునిసియాడ

ఆ. గగనవీథినుండి జగతిపైఁ జుక్కలు
డుల్లఁ గులనగములు వెల్లగిల్లఁ
బ్రళయకాలభాతి నలిరేఁగి చంపెఁ ద
త్సమరభూమి నలిగి ప్రమథగణము. 104

తోటకము.—

నలి నార్చుచు రుద్రగణంబు లొగిం
గలహంబున వాహిని గల్లవడం
అలుకం బొరి వుచ్చక యొంచరుగాఁ
దల వుచ్చక మ్రింగిరి దానవులన్. 105

సీ. గజయూథముల నోలిఁ గబళించి నయగతి
నంగదమునుమిడి మ్రింగుహారు

రథ్యసారథిహేతిరథికాలితో నశ్ర
మమున రథంబుల నమలువారుఁ
దురగదళంబులఁ గరతలంబుల నొత్తి
పిడిచి క్రొన్నెత్తురు పీల్చువారు
దనుజులఁ బృథుపాదతలహతి వడిఁ జంపి
సొరుగా నేలపైఁ జమరువారు

తే. నగుచు గణనాథు లసురల కాసురముగ
భూనభోవివరాంతరాపూరితోరు
భీషణాకారములు దాల్చి పెచ్చు పెరిగి
చంపి సుసియాడి రొకనిమిషమున సమయ. 106

వ. తదవసరంబున. 107

క. అతివేగంబునఁ బడి ప
ర్వతములు వ్రచ్చు గతి నొక్కవడి భీకరుఁ డై
శతకోటికింకరాసుర
పతుల మహోగ్రాజి వీరభద్రుఁడు సంపెన్. 108

వ. ఇట్లమరభయంకరాసురకింకరగణంబులు శంకరకింకరగణం బులకుం గంకాలాస్థికపాలాద్యలంకారారం బైనం గోపించి తారకాసురేంద్రసేనాపతి రక్తబీజుం డుద్దవడిందెరల నెత్తి కమలవనంబు గప్పునీహారపటలంబునుంబోలెం బ్రమథ గణంబు వెగడుకొన నిశితాస్త్రవర్షంబునం దేల్చుచున్నం గని మహాకాలాగ్నిరుద్రోద్రేకంబునం బెరిఁగి తదీయాస్త్ర జాలంబులతోడ వానిసర్వాంగంబులు జర్జరితంబులు గా నేసినం దదంగసంగతానేకవిక్షతక్షతజాతబిందుసందోహం బవనిపైఁ దొరిగి తత్ప్రాపబలపరాక్రమానేకరక్తబీజసమూ

హంబులై నెగసినం గని మహామాయ దదీయరూక్షరాక్షస మాయాక్షోభంబు నిరీక్షించి మందస్మితాననారవింద యగుచు నాక్షేపంబున నక్షణంబ. 109

మ. అలుకం జండిక వేర్చి యేయునిశితోగ్రాస్త్రాభిహతిం రక్తబీ
జులదేహశాఘము లోలి ప్రస్సి మహి నెచ్చో నింకెం గ్రొన్నె
త్తుర, గ్గలమై యచ్చటం బుట్టి భూతలము నాకాశాంతరా
ళంబుది,క్కులు బ్రహ్మాండము నిండి రొక్కమొగి రక్షో
నాథు లుగ్రాకృతిన్. 110

వ. ఇట్లు చండిక వెఱిగి మసంగినట్లు గడిమి నయ్యసురవరుల నెంతెంత వధించె నంతంత కగ్గలం బైనం గని మహామాయ తదీయమాయకుం బ్రతికారంబు విచారించి యక్షణంబ. 111

గీ. కలయ భూమిలో నాలుక గలయం బఱపి
తావికొని త్రిప్పి చాముండిదేవి గరము
గడంకం బోలివోవకుండ రాక్షసులనెల్ల
మ్రింగె వడి నెల్వ సీమలు మ్రింగినట్లు. 112

వ. ఇట్లు తిగ్మకరకరప్రహతి దిఙ్ముఖంబునం దడంగుతమఃపటలంబునుంబోలెం జండికమండలాగ్రాభిహతిరక్తబీజసమూహంబు మహాకాళిముఖగహ్వరంబునం దడంగినం గోపానలోద్దీపితహృదయులై యశితదుర్మదమంజీరకుంభోదరవికటాక్షవిద్యుజ్జిహ్వ ఖిప్రముఖు లొక్కపెట్ట విజృంభించి. 113

క. తారకుననుజులు ఘోరా
కారులు వడివేవు రొక్కకవిం గవిసిరి జం
భారిమురారాతులుం గ్రొం
చారియుం బడలువడం గవిసి రతిరభసమునన్. 114

వ. ఇట్లు సుతాయుతంబయుతానుజదనుజవరులొండొండ తెరల నెత్తినం గని దంతిముఖుం డంతకు నభిముఖుం డై యుగాంత కృతాంతుండునుంబోలెం గోలుమసంగి కరాసిధార నసురుల సిరంబు లురుల సేయుచు. 115

చ. కరిముఖుఁ డల్గి పట్టుకొని కైఁ ఫునఁ జిట్టనఁ ద్రిప్పివ్రేయఁగా హరికులిశాతిభీతిఁ జనున ద్రులపోలెఁ బయోధిఁ గూలె స త్వరగతిఁ గొన్ని కొన్ని లయవాతవిధూతఘనాలివోలె నం బరమునఁ దూలుచుండెఁ బృథుబంధురదైత్యకబంధసంఘ ముల్. 116

వ. ఇట్లు ముదగజంబు కొరలి మదంబున నంగదగొని పెఱికి పెట్టి నట్లు గజవదనుండు దనుజవరుల హల్లకల్లోలంబుగాఁ దాఁకి చిత్రవధ సేయుచు. 117

మ. పదసంఘట్టనఁ బెట్టి మట్టె నశితుర్ బాహాసి నుగ్గాడె దు ర్మదు నత్యుగ్రుఁ గుఠారధారఁ దునిమెన్ మండీరుఁ గుంభో దరుర్, గద వ్రేసెన్ వికటోగ్రశక్తినిహతుం గావించె విద్యున్ముఖుర్, రదనాగ్రంబునఁ జీరె దట్టముగ హేరంబుండు సంరంభణన్. 118

వ. ఇట్లు దనుజేంద్రుండు తనుజయుతానుజవరు లొక్కట భూ రజఃపటలంబునుంబోలె గజవదనుమదజలాసారంబున మర్దినం గని మహామనస్వి గావున వానికి గహనం బని మనోబలం మున భుజబలంబ నిజబలంబుగాఁ గైకొని యక్షణంబ. 119

మ. అది కాలాగ్నిశిఖాకలాప మది గల్పాంతాంతకాస్ఫోటకం బది లోకత్రయభక్షణక్షమన ముద్యద్భైరవాడంబరం

బడి సంహారహారోగ్రనేత్రశిఖి శౌర్యాటోపవీరగ్రహం
బడి నాఁ దారకుఁ డెత్తుదెంచె నతిరౌద్రాకారుఁ డై పోరికిన్.

వ. ఇట్లు జగద్భయంకరాకారుం డై తెరల నెత్తి యెత్తినముష్టిన మహారభసంబున. 121

తే. కరులు గాఁచినమద్దులుఁగా హయంబు
లొాదరు నేదులకదుపుగా నుగ్రభటులు
నిట్టవెదుళ్ళులకదుపుగా నిట్టమేసె
నమరబలము నమోఘబాణములు నాటి. 122

ఉ. తారకుఁ డల్క నేయునతిదారుణఘోరశరాలి బల్విడిం
బోరునమర్త్యమర్త్యబలముం గొని వెల్వడి పోయి యెక్కడం
ధారుణిఁ గాడిపోవుఁ గలదాయలఁ జంపి రసాతలంబునం
దారసి నాగసంఘము రయంబునఁ జంపఁగఁ జొచ్చినట్టిదై. 123

వ. ఇట్టి విలయకాలనీలఘనాఘనంబునుంబోలె నిరతిశయాతి నిశితశరవర్షంబు గురియం దొడంగిన. 124

క. అమరారిశిలీముఖహతి
సుమనోగణదర్ప మడఁగె సొలవక కడువే
గమున శిలీముఖహతిచే
సుమనోదర్పంబు సెడుట సోద్యమె యెందున్. 125

వ. ఇట్లతిదారుణం బగుతారకాసురేంద్రునంపఱ కబ్బగింపక.

క. అని నఱమి చచ్చి రేనియు
ననిమిషపురి కరుగఁ గాంతు రంతియ జను లో
డినమాకు దివిక పో నగు
ననుగతిఁ జెడ నోడిపాఱి రమరగణంబుల్. 127

చ. సుర లని నోడి దిక్పతులఁ జొచ్చిరి దిక్పతులుం సురాలియున్
సురపతిఁ జొచ్చి రింద్రుఁడును జుట్టినదిక్పతులున్ సురౌఘమున్
సరసిజనాభుఁ జొచ్చి రట చక్రియు నాసురరాజు దిక్పతుల్
సురలుఁ గుమారకున్ శరణుసొచ్చిరి తారకుఁ డంటఁదాఁకినన్.

వ. ఇట్లు బృందారకబృందంబు గాందిశీకులం జేసి సంక్రందను నాక్రందనుం జేసి నారాయణుం బలాయనపరాయణుం జేసి కరిముఖు సమరవిముఖుం జేసి విజృంభించి. 129

మ. అతులోత్సాహముతోడ దానవబలం బార్వంగ దోర్వీర్యద
ర్పితుఁ డై భోరన వచ్చి తాఁకె నమరుల్ భేదిల్లి భీతిన్ హతా
హతి మార్వెట్టక పాఱఁ దారకుఁడు గోపాసక్తి వీరాసురా
న్వితుఁడై యెక్కఁడ నంచు రోయుచు మహావీరుం గుమారున్
వడిన్. 130

వ. అంత నంతకాంతకసుతుం డంతకుమున్న యుగాంతకృతాంతుండునుంబోలె నత్యంతకోపరసాపూరితాంతరంగుం డై ద్వాదశకరసంభృతకరప్రహరణం బసురవరులకు విలయకాలోదిత ద్వాదశకరోగ్రప్రకరంబునుంబోలె జాజ్వల్యమానంబై వెలుంగ నంగాంగుళీతలత్రాణబాణపూర్ణతూణీరపరిశోభితుం డై మణికనకఖచితవిచిత్రరథారూఢుం డై నిలిచి విజయకోదండం బెత్తికొని గుణాస్ఫాలనంబు సేసిన. 131

మ. ధరగంపింపఁ బయోనిధుల్ గలఁగ దిగ్దంతుల్ భయంబందభూ
ధరముల్ డొల్ల వియత్తలం బద్రువ దైత్యశ్రేణి భీతిల్ల భా
స్కరరథ్యంబులు మ్రొగ్గిమగ్గఁబడ నాశాచక్రముల్ మ్రోయ భీ
కరమై దారుణమై గుణధ్వని మహోగ్రంబై చెలంగెన్ వడిన్.

వ. ఇట్లఖిలజగద్భయంకరం బై చెలంగ నొక్కట విజృంభించి.

క. కాలాగ్నిరుద్రుఁడును లయ
కాలుఁడు నొండొరులఁ దాఁకుగతిఁ బేర్చి మహా
కాళసుతదితిసుతాగ్రణు
లోలము లే కొదరి తాఁకి రొండొరుఁ గడిమిన్. 134

ఉ. తారకుమీఁద షణ్ముఖుఁడు దాఁకినముష్టిన ఘోరసాయకా
సారము పెల్లునం గురిసె సైఁపక దానికి మున్న బల్విడిం
దారకుఁడున్ భుజాబలమదంబున షణ్ముఖుమీఁద నేసె నా
నారుచిరాస్త్రసంహతి రణంబునఁ గ్రిక్కొఱని క్రుక్కిఱిదంబుగాన్.

చ. పరువడి పైపయిన్ వివిధబాణచయంబులు గప్పినం దినే
శ్వరకరభాతి దూఱ కెడ సంగరభూమి మహాంధకార మై
యురుతరవృత్తిఁ బర్వుటయు నుగ్రశిలీముఖఘట్టనోద్ధభీ
కరవరవిస్ఫులింగరుచి గ్రక్కునఁ బాచెఁ దదంధకారమున్.

క. ఆతతముగ శుక్రుఁడు ద
త్స్వాతిగతుం డయినఁ గురియుసంతతధారా
పాతమునుబోలెఁ దనుజ
వ్రాతముపై గుహుఁడు బాణవర్షము గురిసెన్. 137

క. హరతనయుఁ డల్గి చూచిన
నరిబలములు రక్తమయము లై వడిఁ దోఁచెం
బొరిబొరిఁ దత్కోపారుణ
భరితేక్షణరుచులు గలనఁ బట్టినభంగిన్. 138

క. బాహుబలంబున నాహవ
దోహలుఁ డీయధిపుచేయుదుర్ధరశరసం
దోహాతివర్షమునఁ బర
వాహినిరక్తోదకప్రవాహము నెగడెన్. 139

గీ. గుహునిపై నట్లు యత్యుగ్రకోపభాతిఁ
దారకాసురుఁ డేసినఁ దత్క్షణంబ
నెఱయ బ్రహ్మాండకుహరంబు దెఱపి యెల్లఁ
దోనవిధంబున నమ్ములతూఁటుకట్టె. 140

క. ఒండొరు నేయుశరంబు ల
ఖండితభుజశక్తి మెఱసి ఖండింప ద
త్కాండంబులు నడు మన గడి
ఖండము లగుచుఁ సహస్రఖండము లయ్యెన్. 141

చ. హరతనయాసురేంద్రులశరాహతిఁ గూలెను దానవామరో
త్కరశవరాసు లంబరము దాఁకి వనర్చుచు మాటి మాటి క
క్షురగతిఁ బర్వలోహితరసప్రకరంబునఁ దేలి పాఱె సా
గరములుసొచ్చి మెట్టుకొనఁగా నెడద్రెవ్వ కహర్నిశంబులున్.

క. ఇరుగడలఁ గలసి క్రమ్మెడు
నరుణాంబుధిమీఁదఁ దేలుహయనృగజకళే
బరతలముమీఁద నెలకొని
చెరలాడిరి గడిమి నుభయశేషబలంబుల్. 143

వ. అంతం దారకకుమారు లొండొరు నగ్గలించుచు. 144

ఉ. ఆయతబాహువీర్యము సురాసురముఖ్యులు విచ్చలింప నా
నాయుధకౌశలంబు వెలయం బటువిక్రమ మొప్ప భౌమవై
హాయసచిత్రయుద్ధవిషయజ్ఞతదజ్ఞులు చూచి మెచ్చ గాం
గేయుఁడుఁ దారకాసురుఁడుఁ గేనము లేకని సేసి రీసునన్.

వ. అట్టివిషమసమరంబు సమయంబు గనుంగొని తనివి సనక కల
హభోజనుండు మహోత్సాహంబున. 146

సీ. గుణతాడనధ్వని ఘూర్ణిల్లి తనవీణె
వాయింపకయుఁ బ్రతిధ్వనులు మ్రోయఁ
దూఱిగోలలు నాఁడి తుఱిగొని తనకుంచి
పొది నమర్చినకోలపురులు గాఁగ
నస్త్రసంఘట్టన నదర మెఱుంగులు
దనమణిజపమాల నెనసి వెలుఁగఁ
దనరుక్రొన్నెత్తురుధారల జొత్తిల్లి
తనగుఱిజడలు గెం పినుమడింప

ఆ. సంగరాంగణంబు రంగంబు గాఁ దన్ను
బలసియాడునురుకబంధములకుఁ
దాన మొదలిసూత్రధారుఁ డై నాట్యాభి
నయము లెసఁగ నాడె నారదుండు. 147

వ. తత్ప్రస్తవంబున. 148

క. ఉరగాభ్రానలతామస
గిరిశరములు దనుజుఁ డేసెఁ గినిసి రయమునన్
గరుడానిలాంబురవిపవి
శరములు గుహుఁ డేసె నుగ్రసమరాగ్రమునన్. 149

ఆ. అసుర యేయునమ్ము లాఁక సేయున కాని
యతని మగుడ నేయ నవసరంబు
గానఁ రాక గుహుఁడు దానవుబలిమియు
విల్లునేర్పుఁ జూచి వీనిచేత. 150

క. సురవరులు పెక్కుమారులు
పరిభవపడి రనిన నేల పడకుండుదు రీ

శరవరఘట్టన కెదురఁగ
హరిహరులకుఁ బోల దనినె నమరులవశమే. 151

వ. అని దనుజేంద్రు ధనుర్విద్యావిశేషంబు విశేషించుచుం దదీయ
దివ్యశరంబులకుం బ్రతిశరంబులు ప్రయోగించుచున్న కుమా
రుం గని తాపగొనక. 152

క. దానవపతి మది నతికో
పానలశిఖ లెగయ నంతకాంతకసుతుపై
మానక పుంఖాపుంఖము
గా నేసె నపారఘోరఖరవరశరముల్. 153

క. దనుజులశరవర్షము గవి
సినయెడఁ దనుఁ గానరాక చేడ్పడి గుహుఁ డొ
ప్పె నవాభ్రచ్ఛాదితుఁడై
తనప్రభ చెడియున్నతీవ్రధాముఁడువోలెన్. 154

వ. ఇట్లుత్యాసురం బగుతారకాసురాడంబరంబు గని దనుజ
బలంబు లొక్క పెట్ట వచ్చి చెలంగి యార్చిన. 155

చ. ఉరగులు స్రుక్కి మ్రక్కఁబడి రుర్వి యడంగెఁ బయోధు లింకె
భూధరములు డొల్లె వెక్కరులు తల్లడమై మద మెత్తి
కట్టు భాస్కరరుచి మాసె దిక్పతులు సంచలులై రమరేం
ద్రుఁ డుల్కెఁ బంకరుహజుఁ డిచ్చ నొచ్చె హరి కంపముఁ
బొందె మహాభయంబునన్. 156

వ. ఇట్లు తదీయాస్త్రజాలం బశ్రమంబున విఖండించి దృష్టిముష్టి
శీఘ్రసంధానదూరాపాతలక్ష్యవేధాద్యనేకవిధధనుర్విద్యా
కౌశలంబు మెఱయం దొడంగిన. 157

క. దొనఁ గోలగోల వేగం
బున నరిగోల్పుటయుఁ దిరుపుఁ బోరిఁబోరి విడుపుం
జనుటయుఁ దనుజులఁ గొనుటయు
ననిమిషులకు నైనఁ గాంచు డరుదయ్యె ననిన్. 158

క. దొనపై గొనయముపై నో
లిన వడి నెడ తెగక యంగులీయకఖచితో
ర్వనుపమనవరత్నోజ్జ్వల
వినుతద్యుతు లెసఁగెఁ గోర విలిచినభంగిన్. 159

వ. ఇట్లనంతశరసంధానవేగంబునం దారకాసురుశరనికరరథరథ్య సారథుల నొక్కటఁ దెగ నేసి రయంబున నర్ధచంద్రాస్త్రంబు దొడిగి యేసిన. 160

క. పురహరసుతశరహతి న
చ్చెరువునఁ దారకునివింటిశింజిని దెగియెఁ
దురమున నట్టిద దోషా
చరుపట్టినధర్మగుణము సనఁ దెగు డరుదే. 161

గీ. సురలు గొని యార్వఁ దారకాసురునివిల్లు
విఱిగె దానవసేనలు విఱిగినంత
మగిడి దాఁకిన కడిఁదిసామంతులెల్ల
నస్తమించిరి రవియును నస్తమించె. 162

వ. అంత మహాసేనుండు సంగ్రామవిరామంబు సేసి నిఖిలామర పరివృతుం డై నిజశిబిరంబున కరిగి బృందారకబృందనయనేం దిరానందకరుం డగుచుండె నటఁ దారకాసురుండు నిజస్వజన సామంతాద్యనంతచతురంగబలంబు సమరజలధినిమగ్నులం జేసి పరిమితపరివారపరివృతుం డై. 163

సీ. తరలముక్తాహారతతి వీడి కుచములఁ
గన్నీరుధారలు గడలుకొనఁగఁ
దాంబూలరాగంబు దఱఁకి కెమ్మోవుల
నురువులు గొని లాల లురులు దేర
బుష్పావతంసముల్ పొలుపఱి కరతలా
బ్జములు శిరోవతంసములు గాఁగఁ
బత్త్రభంగంబులఁ బాసి కపోలస్థ
లములపై నీలాలకములు సెదర
తే. మంజులం బగుతూర్యసమ్మర్ద ముడిఁగి
తమ మొగంబుల నార్తరావములు సెలఁగ
శోకమగ్నలై సతు లుద్ధఁ జూచుచుండఁ
బురముసొత్తెంచెఁ దారకాసురుఁడు మగిడి. 164

వ. ఇట్లు నిర్గతైశ్వర్యప్రభావుండై పురాంగనాంతస్సంతాపానల
వివర్ధనానిలుం డగుచు. 165

మ. ఉపరాగాకులచంద్రమండలము నా నొప్పెద వక్త్రాంబుజం
బపమానానలధూమధూసరిత మై యంగంబు దావాగ్నిధూ
మపరీతాసితభూధరాభముగ నిశ్చింత్రస్థితిం దారకుం
డపనీతాఖిలలోకరాజ్యవిభవుం డై యుండెఁ జింతించుచున్.

గీ. తారకప్రభ తోడ్తోన తఱుగుచుండఁ
జేర్మి నాదైత్యు తేజంబు పెరిఁగి వెలిఁగె
వేగ దైత్యుల కింతన వేవె ననువి
ధమునఁ గ్రౌంచారికుక్కుటధ్వజము వెలిఁగె. 167

వ. అంత నాదితోద్యదయం బైనం దారకకుమారులు సమరసన్నా

హంబు పట్టవర్ధనగజేంద్రంబుల నెక్కి సంగరంబులకుం దెరల
నెత్తి వచ్చి నిజబలంబులకుం జేయు వీచిన. 168

క. ఏసియు వైచియుఁ బొడిచియు
వేసఱి కొండొరులఁ బట్టి విడువక కేశా
కేశిఁ బెనంగుచుఁ బోర మ
హాసురముగఁ బోరి రాసురాసురవీరుల్. 169

చ. దనుజున కొక్కయమ్ము మదదంతికి నెన్మిది వాజి కేను గా
ననిఁ బరసేన యెంత గల దంతయు నొక్కట మ్రొగ్గనేసి పే
ర్చునఁ బ్రతిలేక గర్జు నతిశూరుఁ గుమారు నదల్చి తాఁకెన
త్యనుపమశక్తియుక్తి నసురాగ్రణి దారకుఁ డాసురంబునన్.

లయగ్రాహి.—
ఆహరతనూజుఁడు సురాహితుఁడు నొండొరుల
బాహుబలముం జలముసాహసము దర్పో
త్సాహమును నొప్ప నిజవాహనములన్ దనుజ
వాహినులు నిర్జరసమూహములు పెక్కుల్
వ్యూహాలు బయల్పడి హతాహతి జనం బరవ
రాహవములోనఁ బటుకాహళతతుల్ గో
లాహలముగాఁ జెలఁగఁగా హరియుభార్గవుఁడు
మోహరముఁ జేరి కడుమోహమునఁ జూడన్. 171

చ. కరులు దెమల్చి పట్టికొని కైపునఁ జిఱ్ఱనఁ ద్రిప్పి నుర్వుగా
నరదసమూహి వైచి తగ నశ్వచళంబులు పట్టి వీచి భీ
కరభటకోటి వైచి తలకంగ సురారిచతుర్బలంబులన్
వరుసన మ్రుట్టిచంపెఁ బురవైరితనూజగజంబు పోరిలోన్. 172

లయగ్రాహి.—

మొట్టి గజయూథములఁ బట్టి రదనాగ్రములఁ
గుట్టి తెగఁ జీరి పలు తట్టములు వెట్టుం
గట్టెదురఁ దాఁకి పడఁ బెట్ట మొగవెట్టుఁ బెద
ముట్టు సని వాలములఁ బట్టికొని వీడుఁగా
బిట్టడరి కేల మెడ సుట్టి తెగ నెత్తువడు
నట్టలు శిరంబులును మెట్టులు గొనం బ్రో
వెట్టు జనఁ దట్టుఁ జెడ మెట్టు నలి గొట్టుఁ గని
కట్టలుకఁ దారకసురారికరి వారన్. 173

క. హరి యగుఁ గరులం జంపెడు
హరి కెందును నిట్టిదీర్ఘహస్తము గలదే
కరి యగుఁ గరిచేఁ జచ్చునె
కరు లిట్లనఁ జంపె గుహునికరి గరిఘటలన్. 174

వ. ఇట్లు దనుజానంతదంతిసంతానంబుం జిత్రవధ సేయునవస
రంబున. 175

చ. కరములు ద్రెవ్వి పాదములు గాఁడి శిరంబులు వ్రస్సి చర్మముల్
సిరిగి కటంబు లుచ్చి చని చేతు లిరుస్నెయి గెల్చి దంతముల్
మురిసి వడిం గుమారకునమోఘశరాహతి మేనులెల్ల జ
ర్జరితము లై మహిం దొరిగె సామజముల్ గడికండ లై వడిన్.

వ. ఇట్లు ప్రతిహతప్రతాపోన్నతుం డై దనుజబలంబు నిశ్శే
షంబుగాఁ జిత్రవధ సేయుచున్న కుమారుం గని కోపా
వేశంబునం దాపగొనక. 177

మ. కర ముద్రేకముతోడఁ దారకుఁడు నిర్ఘాతంబు లై పేర్చిభూ
ధర ముగ్రాకృతిఁ బొలునట్లు సుమహద్దర్పోరుబాహాబలో

ద్ధురుఁ డై షణ్ముఖుమీఁద లీలఁ గురిసెన్ దుర్వారశస్త్రాస్త్రభీ
కరవర్షంబు గులాద్రిపైఁ గురియువిక్రాంతాసితాబ్దప్రభన్.

వ. ఇట్లు తారకాసురుండు దనసర్వశక్తియు నెరపి సమస్తాయుధ పరిణతి మెఱసి తన్నుం గిట్టి మహాయుద్ధంబు సేయుచున్నం గని వానిగుం పెఱింగి నగుచుం దదీయాయుధజాలం బశ్రమంబున ఖండించి కోపించి. 179

క. హరసుతుఁ డతులద్వాదశ
కరములఁ జక్రములు దనుజాకరిపై బఱపెన్
దరుణరవిమండలోత్కర
పరివేష్టితధాతునగము పరుసున నొప్పెన్. 180

గీ. రెండురెం డుగ్రశరముల రెండురెండు
గొమ్ములును ద్రెవ్వ నేసినగుహునిచేతఁ
దారకునకుఁ గోదండంబు దండ మయ్యె
నద్భుతంబుగ ద్విరదంబు నరద మయ్యె. 181

చ. కరిశిరమీఁద షణ్ముఖుఁడు గైకొనవ్రేయుడుఁ గుంభమౌక్తికో
త్కరమసిధారఁ బొల్పెసఁగెఁ దారకుభంగముసూచి నవ్వసం
గరజయకాంతకాంతరదకాంతియొ కా దని నాఁటు దీఱె వి
స్ఫురదవదాతఖడ్గలత పూచెనొ నా జయచైత్రసంపదన్. 182

వ. ఇట్లఖిలామరవరమదవారణుం డగుతారకాసురమదవారణుండై తదీయమదవారణ వారణుం డై వెలుంగుకుమారుం గని దనుజేంద్రుండు నిజభుజబలాయుధాఖిలవిద్యాబలంబుల నిర్జింప నేరక తనయాపద్ధనం బగురాక్షసరాక్షస మాయాబలంబుల నిర్జింప నుద్యుక్తుం డై యక్షణంబ. 183

క. పిడుగు లయి తాఁకు నలుగడ
జడనిధు లై ముంచు గోత్రశైలము లై పైఁ
బడుఁ జదియఁ గారుమొగుళుల
గడనము లై కప్పుఁ బన్నగము లై చుట్టున్. 184

వ. ఇట్లు మాయావి నానావిధోపాయమాయాప్రయోగంబులు ప్రయోగించుచు నలక్ష్యభావంబున దుర్నిరీక్షితుం డై యనివారితోపద్రవకరుం డగుచున్నం గని కుమారుండు హరచరణస్మరణపరిణతాంతఃకరణుం డై దానికిఁ బ్రతీకారంబు గని పరమేశ్వర ప్రదత్తం బైన దివ్యశక్తి యభిమంత్రించి యెత్తికొనుడు నక్షణంబ. 185

క. దనుజేంద్రు మాయ లన్నియుఁ
ద్రినయనసుతుశక్తి గని యదృశ్యం బయ్యెన్
వినుతాత్మజ్ఞానంబునఁ
దనరుమహామాయ చెడు విధంబునఁ బోలెన్. 186

వ. ఇట్లు తారకాసురేంద్రుండు నిజమాయాప్రభావంబు ప్రద్యోతనప్రభావప్రతిహతం బైన ఖద్యోతంబునుంబోలెఁ దనయందలీనం బైన నవసానావసరోద్దీపితప్రదీపంబునుం బోలెం గోపానలోద్రేకంబునం ఖెరఁగి రోదసీకుహరాంతరాపూరితోన్నతశరీరుం డై ఖడ్గచర్మంబులు గొని ప్రళయనిర్ఘాతంబునుంబోలె నఖిలదిగ్వివరంబులం బ్రతిధ్వను లెసంగం బ్రేలిపడ నదల్చి తాఁకిన. 187

చ. కని త్రిపురారినందనుఁడు గ్రక్కున మార్కొని నిల్చి
శక్తి వైచిన వడిఁ బాఱి వజ్రధరుచేతిమహాశని శైలపక్ష
ముల్, దునియఁగ బాఱునట్లు హరుదోర్గతశూలము వార

ణాసురేంద్రుని దెగఁ బాఱున ట్లఖిలదుస్సహతేజముతో
వెలుంగుచున్. 188

క. హరతనయుశక్తి దోషా
చరహృదయము వ్రచ్చిమగుడఁజనియె రయమునన్
గురుభక్తి లేనిఖలుమెయిఁ
బొరయక వరశక్తి మగుడఁ బోవువిధమునన్. 189

స్రగ్ధర.—
జితదేవాధీశదర్పోర్జితబలుఁడు మహాసేనుశక్త్యాహతుం డై
దితిజానీకంబు భీతిన్ ధృతి సెడి పఱవన్ దేవతల్ పొంగి
యార్వన్, గుతలం బల్లాడఁగా దిక్కులు సెలఁగ వడిం గూలె
నుగ్రాజిలోనన్, శతధారాపాతపక్షక్షతవిపులకులక్ష్మాధరా
పాతభాతిన్. 190

వ. ఇ ట్లప్రతిహతశౌర్యుండును ననివార్యవీర్యుండును నఖిల
భువనభవనాధీశ్వరుండును సకలజగద్భయదానియు నామర
కాంతాపరిత్యక్తాభిమానియు నగుతారకాసురునామాక్షరం
బులు సకలదిక్తటశిలాపట్టంబుల శక్తిధరుముఖవిజయప్రశస్త
శాసనలిఖితాక్షరంబు లయ్యె నంత. 191

సీ. సిద్ధాంగనలు చల్లు శేషాక్షతలతోన
మెలుపారుకమ్మఁదెమ్మెరలు వీచె
సకలజగజ్జనజయశబ్దములతోన
తోడరా దేవదుందుభులు దివిరె
భూదేవమునిగణవేదరావములతోఁ
గిన్నరగంధర్వగీతు లులిసెఁ

ద్రేతాగ్ను లొక్కట తేజరిల్లుటతోన
విమల మై దిఙ్ముఖాబ్జములు వెలిఁగెఁ

తే. కల్పకుజములు పండె దిగ్గజము లోలి
మదము సేసెఁ బయోనిధుల్ నదులు నిండె
నఖిలలోకైకకంటకుఁ డై రమించు
తారకాసురుఁ డీల్గుడుఁ దత్క్షణంబ. 192

చ. అరుణపరాగ మంబరము నందుఁ గడల్గొనఁ బుష్పవృష్టిపైఁ
గురిసెఁ బురారిసూతికి నగుర్వ్వగఁ దారకు నోర్చి మాకుఁదా
నిరతముఁదారకాహ్వయము నిల్చినవాఁడని రాగభాతి వి
స్తరముగఁబెల్లుతోనెఱఁగుతారకపఙ్క్తియొనావెలుంగుచున్.

వ. తదవసరంబున. 194

సీ. బాహుబలోన్నతి పాటించి రాక్షసా
ధీశుపట్టినచెఱలెల్ల విడిచి
షణ్ముఖు నురుభుజాస్తంభాగ్రమున జయ
శ్రీఁ బొందె సాలభంజికవిధమున
సురరాజు వెట్టించె సురభూరుహములు గెం
పెలరారుచెందమ్మితలిరు లనఁగ
నవనిధానములుఁ గిన్నరనాథుసూరెల
వెలుఁగొందెఁ దార దీవియలకరణి

తే. నమరరమణీవిమానధామములు సదలఁ
గ్రాలె సౌదామనీలత లోలి వెలిఁగె
బద్ధవనములు దివిరె దిక్పతిపురముల
శక్తిధరునాజివిజయఘోషణముతోన. 195

తే. అమరధేనువుల్ సురపురి కరిగి తమకుఁ
దార యరిమిలితోఁ జేపి తనువు మిగుల
నభిమతార్థముల్ గురిసె దేవాలిమీఁద
నెలమి నొదకలి యాడెడు చెలువువోలె. 196

వ. అట్టి మహోత్సాహంబున. 197

చ. మురహరపద్మజాదులకు ముక్కనబంటిగఁ గేరులోకభీ
కరు నజితప్రతాపు సురకంటకు నేఁ డొకబాలుఁ డట్టి సం
గరమున నోర్చె నంచుఁ ద్రిజగజ్జనులుం జను మెత్తిచూచిరా
దరమున మెచ్చిపేర్కొనుచుఁదారకమారకునాకుమారకున్.

గీ. ఇంత బాహుబలోత్సాహవంతుఁ డగుటఁ
గొడుకుఁ దనడెంద మారనూఅడినవాఁడు
గాన దనుజుల కోర్చి లోకములఁ గావ
రాజధరుఁ డర్భకుని యువరాజుఁ జేసె. 199

వ. అని యనేకప్రకారంబుల మెచ్చి పిచ్చలించుచుండి రంత.

శా. ముక్తాముక్తఘనానురాగమద సమ్మోదైకసంసేవ్య సం
త్యక్తాకర్మపదప్రభేదమతివిద్యాదేహశోషైకహా
భక్తాలంబకమంత్రతంత్రమయసద్భావస్థితైక స్పృశా
శాక్తేయా మునిచింత్యమానభరతా సంతాపహా సద్యశా.
(చక్రబంధము)

వ. అనిచక్రిచక్రాద్యమరచక్రంబు చక్రవిద్యాద్యనేకస్తుతిశతం
బులం బ్రస్తుతించుచుండి రిట్లఖిలభువనకంటకుఁ డైనతారకా
సురు నశ్రమంబున నిర్జించి సకలామరవరుల సామ్రాజ్యపదవి
నిష్కంటకంబు నేసి మహాసేనుండు రాకాసుధాకరుండునుం
బోలె నిఖిలజనానందకరుఁ డై వెలుంగుచు. 202

సీ. అందంబు లై వేల్పుఁజిందముల్ మొరయ న
ప్సరసలవిమలచామరము లొలయఁ
జక్రిచక్రామరచక్రముల్ గొలిచిరా
మునిగణాశీర్వాదములు సెలంగఁ
గిన్నరగంధర్వగేయంబు లింపార
సిద్ధవిద్యాధరస్త్రీలు లీల
నర్తింపఁగాఁ జండి గీర్తులు గీర్తింప
మణిభూషణద్యుతుల్ మలసి వెలుఁగ
ఆ. సకలభువనభవనసామ్రాజ్యలక్ష్మి ని
వాస మై గడఁగువిలాస మెసఁగ
హారతనూజుఁ డురుతరైశ్వర్యలీలతో
నరుగుదెంచె రజతగిరికిఁ బేర్మి. 203

చ. నిజపదనామితాసితమణీకచనీలవిభాతివాహన
ద్విజవరబర్హిబర్హవితతిం దోడరాడి సముల్లసిల్ల న
త్యజితవిలాసలీల విజయధ్వజ మంబరవీథిఁ గుక్కుట [న్.
ధ్వజముఁ బెనంగఁబొల్పెసఁగివచ్చెమహేశ్వర సూతిప్రీతితో

వ. శివపురంబు ప్రవేశంబు సేయునవసరంబున. 205

సీ. దరహాసదీధితుల్ దళుకొత్తి హర్మ్యమా
లికలు సుధాధవళితలు గాఁగ
నధరారుణద్యుతు లడరి నవాశోక
పల్లవతోరణప్రతతి గాఁగ
సితలోచనద్యుతుల్ సెదరి దిక్కులయందుఁ
బొలయుకల్వడగలవాలుపు గాఁగ

బసనిమొగంబులు పసిఁడియద్దములు గా
    గురుకుచమ్ములు పూర్ణకుంభములుగ
తే. మెఱుఁగుఁదీఁగలు నడపాడఁ గఱచినట్టి
చెన్ను వర్ణన కెక్కంగ శివపురం బ
లంకరించుచు వచ్చి విలాసవతులు
దగిలి చూచిరి తారకాంతకుఁ గుమారు. 206

వ. అంత. 207

క. మనసు లొడఁగూడి కడసనఁ
దనువులు నెఱయంగ వేడ్క దంపతులకు వా
రనిసంయోగము గలిగిన
ననిశము నది యర్ధవిరహ మనఁదగు జగతిన్. 208

వ. అని నిశ్చయించి శివశక్తు లత్యంతానురక్తచిత్తులై నిరంతర
సుఖంబునం దనివి సనక. 209

సీ. పృథుజటాబంధంబు బెన్నెఱివేణియుఁ
    గపిలాంబకముఁ గల్కిక్రాలుఁగన్ను
ఫణికుండలంబును మణికర్ణపూరంబు
    గడ్డంబు జిగి దొలఁకాడు చెక్కు
గురుభుజాదండంబుఁ గోమలహస్తంబు
    దనరారు నురమును ఘనకుచంబుఁ
బులితోలు మేలిదువ్వలువు నంచితపుష్ప
    చయపరాగంబు లాతూరసంబు
తే. మానితముగ నిరంతరమదనసుఖము
వాడవు దాల్చెనో యనఁ బొలుపొందు గాఁగ

నర్ధనారి యైయున్న సర్వాత్ముఁ గనిరి
తారకారియు నఖిలబృందారకులును. 210

వ. కని పరమానందంబున. 211

క. హరిపరమేష్ఠిపురందర
సురనరఫణిసహిత మగజసుతుఁ డపు డత్యా
దరమున నీశ్వరపదపం
కరుహంబుల కెఱఁగియున్నఁ గని హర్షముతోన్. 212

వ. అర్ధనారీశ్వరుం డై యున్న యీశ్వరుం డమరులం గని కరుణా
మృతరసంబున నోలలార్చుచు మహాసేనుం గ్రుచ్చి యెత్తుకొని.

చ. ననిచినకల్పవల్లికలు నల్గడఁ గల్పకుజంబుఁ జుట్టి న
ట్లనుపమరత్నభూషణచయాంచితబాహువలతాలి షణ్ముఖుం
బెనఁచి కవుంగిలించుకొని పేర్చురణశ్రమ మెల్లఁ బాయ నా
త్రినయనుఁడుల్లమిట్లొనరఁ దేల్చెవడిన్ హరుషాశ్రుధారలన్.

గీ. ద్వాదశార్ధార్ధనయను నాద్వాదశార్ధ
వదనుఁ డోగిఁ జుట్టి నిజభుజద్వాదశమున
నుదయదశశతకిరణుఁ డయ్యుదయనగముఁ
గిట్టి దశశతకరములఁ జుట్టినట్లు. 215

వ. ఇట్లఖిలభువనస్వామి కుమారు లనోన్యదివ్యాంగంబు
లాలింగనసుధామృతాంబుధి నుడుపంబుగాఁ బట్టి విహరించి
తదనంతరంబ హరిపరమేష్ఠి పురందరాద్యఖిలసురనరఫణి
మునిగణంబులకు వరదుం డనేకవరంబు లొసంగి నిష్కంట
కం బైనసకలభువన భువనసామ్రాజ్యపదవులందు సుప్రతిష్ఠు
లం జేసి యుమామహేశ్వరులు గుమారు ననేకవేదశాస్త్రా
గమపురాణేతిహాసకథాబృహత్కథా ద్యఖిలవిద్యావేదికల

యందుఁ బారంగతుం జేసి పరమాత్మజ్ఞానధ్యానవిధానంబు
లుపదేశించుచు. 216

చతుర్విధకందము.—

సుజ్ఞానయోగతత్త్వవి
ధిజ్ఞుల్ భవబంధనములఁ ద్రెంచుచు భువిలో
నజ్ఞానపదముఁ బొందక
ప్రాజ్ఞుల్ శివుఁ గొల్తు రచలభావన దవులన్. 247

క. సారమతిఁ బొందు రాంగు న
వారితశుభమూర్తిఁ దలఁచువారిశరీరా
ధారమున నుండుఁ గరువునఁ
బూరితమై యుండురజతపుత్రికపోలెన్. 218

కందగర్భవృత్తము.—

హరు మనమారఁ గొల్చు డరు
దాతనిఁ గొల్చియు నాదిబోడ దాఁ(?)
బారయునె భూరిభోగపుర
భూతివిభుత్త్వముఁ బొంది పేర్మితోఁ
బరజనదారుణోగ్రశర
పాతనియుక్తపదంబునందుఁ దాఁ
బారయఁడు పోరనోర్చి పొరి
భూతగణేశ్వరుఁ బొందు నాత్మలోన్. 219

మ. సరసాహారము రాగహేతు వను టజ్ఞానంబు పారావతో
త్కరముల్ సిక్కనిరాలు మ్రింగియు సదాకామార్తులై
యుండుఁ గేసరి సాంద్రామిషభుక్తి యైనను సకృత్సంభోగ

మందుర్గ మనో, హారవిజ్ఞానమ కాక రాగరసమం దాహార
నిర్వృత్తియే. 220

సీ. బుద్ధీంద్రియంబులపాలుఁతులునాఁ జాలు
కర్మేంద్రియంబులగర్వ ముఱిచి
విషయాలి నడుపాడువీధిక లనఁ జాలు
బుద్ధీంద్రియంబులపొంక మడఁచి
యంతఃకరణతతి కాటప ట్టనఁ జాలు
విషయసమూహంబువీకు దఱిచి
యాజవంజవమున కనుచారి యై పర్వు
నంతఃకరణతతి నలవు మడఁచి

తే. సురుచిరస్థూలముల్ బాహ్యకరణసమితి
సూక్ష్మ మంతఃకరణతతిఁ జొచ్చికూడు
నాత్మ నాత్మైకదృష్టి సర్వాత్ముఁ బరమ
పరుని శివుఁ గాంచుట పరమపదవి సుమ్ము. 221

వ. అని యనేకప్రకారంబులఁ బరమేశ్వరతత్త్వరహస్యంబు లుప
దేశించి శివలోకానుకారి యైనకుమారావలోకనంబునం
గుమారుఁ గుమారపదవీసుప్రతిష్ఠుం జేసి పరమేశ్వరుం
డాశ్రిత జనాధారధారుణియు నణిమాదిగుణరత్నరత్నా
కరుండును భక్తజన వృజినేంధనపావకుండును విపశ్చిజ్జన
విపద్ఘనానిలుండును మునిజనమనోవిహంగమవిహారణవైహా
యసుండును సంయమిజనహృత్కమల కమలబాంధవుండు
నుపాసకజననయనేందీవరసుధాకిరణుండును బరమయోగి
జనాంతర్లీనాభేదవేదస్వరూపపరమాత్ముండును సకలనిష్కల

స్వరూపసదాశివుండును స్వయంప్రకాశప్రభావుండును నై
తేజరిల్లుచుం బరమసుఖలీలం బ్రవర్తిల్లుచుండె. 222

మ. క్షితి సర్వేశ్వరపాదభక్తులమహాకీర్తిప్రభానూనసం
హతి సూర్యద్యుతి కగ్గలం బగుచు లోకాలోకశైలావలీ
ప్రతిలోకాఖ్యమహీధరస్ఫురితకుంభస్తంభదీపోజ్జ్వలా
యతితేజఃస్థితిం బర్వనొక్కమొగి బ్రహ్మాండంబు లోనన్ వెలిన్.

మానిని.—

ధీరత భూమి గభీరత వారిధి తేజము వహ్ని బలం బనిలం
బారయఁ బెంపు నభంబు ప్రతాప మహర్పతిఁ గాంతి విధుండు
మహా, దారత నయ్యజమానులుఁ బేర్మి సదాశివునెన్మిది
మూర్తులుఁ జెల్వారఁగ నిచ్చుచు నుండెడు మర్థి నహర్నిశ
ముం శివభక్తులకున్. 224

మ. ధ్రువమై జంగమమల్లికార్జునమునీంద్రుం బేర్మిఁ బేర్కొన్నస
త్కవిరాజోక్తకుమారసంభవమహాకావ్యంబు భూభూధరా
ర్ణవవేదానిలతారకాంబరసదానంతాంతదిక్కాలముల్
సవిలాసస్థితి నుండు నంత కిల నాచంద్రార్కమై యుండెడున్.

సీ. జ్ఞానదీపంబు హృత్సదనంబులోఁ దాన
దీవియగా నేర్చుఁ దివురువారు
వలచేత వసుమతీవలయంబు నవరత్న
వలయంబుగా నిడ వలచువారు
భారతిఁ దమమోముఁబసిఁడిమాడువులోన
నిలువేల్పుగా నిల్పఁ దలఁచువారు
నణిమాదిగుణమణిహారమ్ము లురమున
హారంబుగా నిడఁ గోరువారు

తే. వెలయ మత్కృతి సదువుఁడు వినుఁడు వ్రాయుఁ
డీశ్వరాంబికాగుహులిత్తురీప్సితములు
వారి మేమెయిఁ గొనియాడ వారికోర్కు
లొనర జంగమమల్లికార్జునుఁడు నొసఁగు. 226

మ. త్రిజగద్వంద్యుఁ డనింద్యుఁ డిష్టజనవర్ధిష్ణుండు విష్ణుండు వా
రిజపత్రాక్షుఁడు దక్షుఁ డాదిమునిచారిత్రుండు పాత్రుండు గుం
భజతత్త్వజ్ఞుఁడు ప్రాజ్ఞుఁ డీశ్వరపదాసక్తుండు ముక్తుండు జ
న్మజరాదూరుఁడు ధీరుఁ డాత్మవిదుఁ డానందుండ మందుం డెదన్.

క. అమితసుగుణమణిరచితా
ద్యమలవిభూషణవిభూషితావయవుఁడు జం
గమమల్లికార్జునుఁడు వా
గ్రమణీరమణుండు మునిశిఖామణి పేర్మిన్. 228

మ. సుకవిస్తుత్యుఁడు నిత్యుఁ డూర్జితుఁడు సుశ్లోకుండ శోకుండు స
ర్వకళాధారుఁడు ధీరుఁ డార్యజనతావర్యుండ వార్యుండు ధ
ర్మకథాసంగుఁ డసంగుఁ డాద్యుఁడు జగన్మాన్యుండు ధన్యుం
డు బ్రహ్మకులోత్తంసుడు హంసుఁ డుత్తమగణాయత్తుం
డమత్తుం డెదన్. 229

క. ముక్తుఁడు కృత్యాకృత్యవి
రక్తుఁడు యోగీశ్వరానురక్తుఁడు తత్త్వా
సక్తుండు నియమపదసం
యుక్తుఁడు సంసారపదవియుక్తుండు మదిన్. 230

మంగళమహాశ్రీవృత్తము.—

భూవినుతుఁ డార్యజనపూజితుఁడు సద్గుణవిభూషితుఁడు సర్వాశావివరపూరితవిశాలశరనిర్మలయశఃప్రసరశోభితుఁడు సద్భావ, దేవకులశేఖరుఁడు దేవమునిముఖ్యుఁడు సుధీజన వరేణ్యుఁడు ప్రియుండై, యీవసుధ శిష్టతతి కిష్టఫలయుక్తముగ, నిచ్చు దయ మంగళమహాశ్రీ. 231

గద్యము. ఇది శ్రీమజ్జంగమమల్లికార్జునదేవదివ్యశ్రీపాదపంకజ భ్రమరాయమాణ కవిరాజశిఖామణి నన్నెచోడదేవప్రణీతంబైన కుమారసంభవం బనుకథయందు ద్వాదశాశ్వాసము సంపూర్ణము.

పద్యసూచిక

అ

	ఆ - పద్య.
అంగజరాగసంగ	8-125
అంతకుమును నిను	11- 89
అంతకుమున్ననసమ్మతి	3- 96
అంత నొచ్చెంబులేని	5- 93
అందంబులై వేల్పు	12-203
అంధకాసురవైరి	11-103
అంబరనామధేయ	9- 93
అక్కజమైమహార్థ	1- 38
అక్కట వేల్పులార	5- 80
అక్కిలిమాయఁగన్నుఁగవ	10- 36
అక్షయనిఖిలకళా	1-133
అక్షయమూర్తికి సాశ్రిత	1- 62
అగరులలాటకాలాగరు	9- 01
అగ్నిగర్భుఁడై కృత్తి	10- 82
అట్టిమహోగ్రకోప	5- 97
అడరునవాంబు	6-110
అడిచిరిముద్గరముల	11-117
అడ్డగోడలపై	8- 55
అతనిశరాసనంబుగనకా	4. 72
అతనుండోపనిశివు	3- 47

	ఆ - పద్య.
అతినిష్ఠాపరుఁడై	4- 41
అతినీలాభ్రవిలంబి	2- 2
అతివేగంబునఁబడి	12-108
అతివేగంబున నరి	12- 29
అతిసంభ్రమంబునఁ ద్రిజగ	5- 22
అతులోత్సాహముతోడ	12-130
అత్తనుమధ్యరూపు	6-166
అదికాలాగ్నిశిఖాకలాప	12-120
అదినావల్లభునుత్త	11-183
అదిమిపట్టిన	4- 79
అధిపుఁజెట్టలాడె	2- 44
అధిపుఁబలుకఁబలుక	2- 42
అనఘచరిత్రుఁబాత్రు	9-165
అననేకజంబుగా	9-135
అనయంబైకొనివీచు	11- 58
అనయముఁ జక్కు	11-152
అనయము రక్తపూర	6- 66
అనల శిఖాలి గాంచి	5- 53
అనలసుతుఁడనలకణ	10-175
అనవరత దాసరతు	3-110
అనవరతము నవ	9-150

	ఆ - పద్య.		ఆ - పద్య.
అన విని కావ్యుఁడు	10-134	అమరఁగ నింద్రియాది	5- 2
అనిసఱమి చచ్చి	12-127	అమరఁగ నీవనంత	8-154
అనిమిషపతిపుర	4- 28	అమరధేనువుల్సుర	12-196
అనిమిషపురముల	4- 13	అమరాలిశిలీముఖ	12-125
అని మొనఁగుంజరాక్షు	12- 18	అమరులు ద్రావుచో	9-130
అని మొనసీలి	11- 56	అమరెనెఱిజడలపై	6-108
అనివివిధాస్త్రశస్త్ర	11- 69	అమలజ్ఞానసుదీప	1- 15
అనిశముఁగ్రమ్ము	5- 83	అమలపరమయోగా	5-178
అనిశము గోసహస్ర	7-122	అమితరజోగుణ	1- 5
అనుచు రాగిల్లిజయ	10-104	అమితసుగుణమణి	12:228
అనుపమ కాంతియై	7-127	అమితసురాసురేంద్ర	5-103
అనుపమదివ్యమూర్తి	1- 6	అమితసువీర్యవార్ధు	9-155
అనుపమదివ్యమూర్తి	8-124	అమృతాంభోధిమథింప	2- 37
అనుభవింపతనికి	6- 69	అమృతాంభోనిధిలో	8- 48
అనురక్తిఁగడిఁకొమ్ము	1- 81	అమృతాబ్ధిపొచ్చి	11- 3
అనురూపయౌవనమహా	4- 43	అమృతోద్భవులకు	3- 61
అనులేపనములు	6- 52	అమ్ముదిగి చియేసి	11-158
అనుశీతాచ్ఛజలంబు	7- 67	అయుఁ తాశ్వవాహ్యము	12- 50
అన్నలువపితామహు	9- 66	అరగొనకశైలకన్యక	6-149
అన్నినయట్లుయిమ్మని	2- 28	అరగొనకాజిసీల్గి	11-137
అన్నులతిన్నని నవ్వుల	11- 26	అరినరపాలమాళి	1- 53
అన్యతారకవితతుల	1- 34	అరిబలమంటఁదాఁకిన	11- 49
అన్యదైవవితతి	1- 12	అరిశంఖకౌస్తుభంబులు	8- 76
అప్పురమున వణిగ్జను	8- 44	అరిషడ్వర్గజయుత	10-185
అప్పొలఁతికురుల	3- 70	అరిషడ్వర్గజయుండు	7- 59
అబలఁగడునెడ	5- 65	అరుణకరోత్తరాభి	8-182
అబ్ధిగభీరుఁడు	7-162	అరుణకిరణసహస్రో	10- 53
అభిషేకానంతరంబా	10-111	అరుణజలంబులాడి	11-199

	ఆ.-పద్య.		ఆ-పద్య.
అరుణపరాగమంబర	12-193	అలిగిమరునేర్చు	5-143
అరుణశాలికణములు	6-120	అలిగి వరుణుపై	12- 38
అరుణాంఘ్రితలదీప్తి	6- 33	అలిగి విరహుల	9-124
అరుణాంబుజదళ	3- 44	అలిఝుంకారము	5- 5
అరుణాంభోజాత	10- 25	అలిధమ్మిల్లమృణాళ	6-165
అరుదుగఁగాండమ్ములు	12- 46	అలిరణితాబ్జము	9- 85
అరుదుగఁ జంద్ర	3- 15	అలుకం జండిక	13-110
అర్మిలితో నగస్త్య	1-124	అలులకుసుల్కు	5-107
అఱకొనకకొన్న	10-126	అలులాడఁగూడు	4-105
అఱిముఱిరుద్రు నెంత	2- 36	అవియనిగండశైల	6-137
అలఁచివిపత్ప్రియోగ	7- 47	అవిరళనిత్యకర్మ	7-119
అలఁతులనిల్పహస్త	9- 38	అశ్వాశ్వతరశిబికా	11- 12
అలకలఁ జిన్నభ్రూ	5-133	అష్టకనువృత్తి	8-117
అలకలకాంతిఁగప్పి	9- 11	అసదృశులైన యష్ట	12- 60
అలకలన్ తరుణుల	8-179	అసితోత్పలములపై	9-133
అలకలపొల్పుతేట	6- 91	అసురయోయుఁనమ్ము	12-150
అలకేళిలక్తకా	3- 18	అస్తగిరిఁ బొందె	8-190
అలఘువిరోధి	11- 38		
అలమటసెడి	5-101	ఆ	
అలరులతోడనవ్వుచు	9-110	ఆంకగొనకుభయ	12- 69
అలరులమందహాస	4-102	ఆర్ద్రీస్తనాపహాసులు	?- 54
అలికలభములు	9-126	ఆఁడదాన నబలనైన	4- 74
అలికలితాంబుజాబు	9- 89	ఆకాశవాణిమృదు	5- 95
అలికాగ్రంబున	5- 30	ఆకులమంది నిర్జర	12- 62
అలికులాన్విత	9- 8	ఆక్రోశ్కారసురాజు	6-103
అలిగానము మద	4- 56	ఆక్షితిధరపతిశివు	3-104
అలిగి దేవేంద్రుఁడేమి	10- 64	ఆగిరీంద్రసుత	7- 5
అలిగిపూవైన	5- 90	ఆడుచుమీఁద	9-102

	ఆ - పద్య.
ఆడెడిరూపులుక్	11-189
ఆడెదునమ్మిగన్గొనకు	5-131
ఆతతమణిరుచి	2- 14
ఆతతముగశుక్రుఁడు	12-137
ఆతపభీతినీడలు	6-141
ఆతుంగద్విరదా	11- 84
ఆదరహాసవాస	5-125
ఆదిమూర్తులశివ	1-104
ఆధవళాయతాక్షి	3- 25
ఆధ్యాత్మమూర్తి	3- 94
ఆనగపతిసుత	6- 87
ఆననలీలసుధా	7- 9
ఆనాకంబునఁగలయ	4- 63
ఆనాకపతిగజంబు	10- 71
ఆనెపమునద్రోహ	2- 94
ఆపరమేశ్వరుండు	10-133
ఆమనికిచెలిమి	4-114
ఆమాడుటెండ్లతుది	7-112
ఆముఖలక్ష్మికి	3- 68
ఆయతబాహువీర్య	12-145
ఆయతభుజ	12- 56
ఆయతమతినుత	10-181
ఆయములిచ్చుడాజి	11- 53
ఆయవనీరుహోద్గత	9- 99
ఆయవనీసురాసుర	2- 66
ఆయిరువురరెండమ్ముల	12- 64
ఆయిరువురుబహు	12- 41
ఆరగ్వధారజంబీర	4-109

	ఆ - పద్య.
ఆరణిదుర్వారులు	12- 40
ఆరమణిసుందరాకృతి	9- 18
ఆరమణులదోష	10- 46
ఆరయఁగాస్త్రీపురుషా	4- 81
ఆరుచిరాననాబ్జ	5- 43
ఆలమునననుర	4- 17
ఆలలితస్మితాస్య	5- 34
ఆలలితాంగిభూషిత	5- 24
ఆలవుబాలవు	6- 15
ఆలీలాస్యసదృక్షు	8- 10
ఆలోలదృష్టిసంజ్ఞ	8-103
ఆలోలాలస	8- 58
ఆవనజాన్యహస్త	5- 26
ఆవనితలుచంపక	9-120
ఆవనిమధ్యసంస్థిత	9- 97
ఆసురముగసాశ్వికు	11-144
ఆహారతనూజుఁడు	12-171
ఆహారాద్రిమరల	10- 50
ఆహరి కాలనేములు	12- 93
ఆహరి విడిచి నిసర్గ	10- 77
ఆహవదోహలుండు	12- 34
ఆహవభూమిసురా	12- 36
ఇ	
ఇంతద్రోహ	2- 95
ఇంతబాహు	12-199
ఇందిరాప్రియ	5- 76
ఇక్కుముట్టిచక్కి	2- 71

	ఆ - పద్య.
ఇడపకపంచె	4- 62
ఇడ్డబొట్టువాశె	6- 10
ఇదిగాకేమివియో	5-113
ఇదినాకునుంకువ	7-139
ఇనశశితేజంబు	4- 24
ఇనుఁడుదనదీప్తి	8-186
ఇనుఁడుదయింపక	10-152
ఇనుఁడోడఁగూడి	88- 90
ఇనుమురసంబులో	6- 146
ఇప్పుడు నీకేమిన్ని	4- 19
ఇమ్మెడపునిజ	10-192
ఇరుగడలఁగలసి	12-143
ఇరువాగున్నతి	11-134
ఇలఁజిత్రము	4- 14
ఇలఁబుట్టదుపుట్టియుం	8-165
ఇష్టానిష్టవిముక్తుఁడ	2-105
ఈ	
ఈకులహంసి	6- 28
ఈగికిఁగలుచుహరి	8-163
ఈతఁడునైఋతి	11- 58
ఈదేవిలోకజనని	3- 84
ఈనీరజానన	7- 19
ఈబాల దన్నుఁదా	3-102
ఈయింద్రుఁ డీకృశాను	10-168
ఈరమణిబాల	7- 8
ఈలక్ష్మీశ్వరుఁ డీ	2- 21
ఈవలయునర్థ	11- 45
ఈవిధమున నుత్సా	11- 28
ఈవిధమున శివ	1- 79
ఈశుఁడలఁచుమహా	4- 73
ఈశునుద్వాహము	8-112
ఈసురరాజునేఁడు	12- 66
ఈహరుఁడగసుత	8-183
ఉ	
ఉగ్రతపమునఁదోడ్తో	6- 92
ఉగ్రభానుకరాహతి	1- 84
ఉగ్రశస్త్రాస్త్రనికర	11-114
ఉడుని నీరిలోన	1-119
ఉదట రణోత్సవం	12- 7
ఉదయశైలంబుపై	8-114
ఉదయోత్తుంగ	11- 98
ఉదరమునుచందనం	3- 52
ఉదరెదుమోవి	5-151
ఉదుటఁదెమల్చి	6- 99
ఉద్యోగనిరతు	11- 87
ఉపరాగాకులచంద్ర	12-166
ఉమ్మలికమ్మునన్	5-153
ఉరగపతివిషము	6-154
ఉరగాభ్రానల	12-149
ఉరగులుకేతుదండ	8- 34
ఉరగులుస్రుక్కి	12-156
ఉరుకపర్దారుణ	6-164
ఉరుకుచాగ్రంబు	9-143
ఉరుతమపటలంబు	3- 18

	ఆ - పద్య.
ఉరుతరతనుఁడగు	11-176
ఉరుతరమణిగణ	7-131
ఉరుతరవారిపత్ర	11-193
ఉరుతరశౌర్యముం	10-121
ఉరుతరాబ్ధిశు	2- 72
ఉరునిదాఘవాతా	6-138
ఉరునేత్రవహ్ని	10- 3
ఉరుపాశములు	11-180
ఉరుబలపదవాతి	11- 22
ఉరుభుజసత్ప్రతాప	12- 95
ఉరురజతాద్రిపై	8- 80
ఉరుశోకరసవార్ధి	2- 86
ఉరుహేతిప్రకర	11- 19
ఉర్వరసలింప	2- 98
ఉవిదమానసము	5-127
ఎ	
ఎగయుం శిరంబులు	11-168
ఎట్టెట్టాళివ్రుఁగల్చె	7- 20
ఎడఁబడిబోడగానక	5- 68
ఎత్తినపువ్వులు	7-123
ఎనసినిజాసిత	9-116
ఎన్నఁడుగోల్లిచర్మ	2- 34
ఎమ్ములుదోడవుల	7- 38
ఎయ్యనిదనపైకుతి	12- 54
ఎలఁదూడులుఁగోల	5-157
ఎలఁబోఁటివోనిమేన	7- 41
ఎలమావిజొంపముల్	5-148
ఎలమిఁగుమారు	11- 17
ఎలమిఁబ్రాణేశున	9- 49
ఎలమినపూరిమేసి	6- 50
ఎలమినీమైఁదీఁగె	5-123
ఎలమిముఖాంభోజ	5-110
ఎలమెదుజలజాత	10- 26
ఎలరారు కనుఁగవ	5- 41
ఎలుఁగెత్తనోడిన	10- 48
ఎలుకమీఁదికోప	2- 57
ఎలుకలుఁబిల్లులు	6- 57
ఏ	
ఏనమరదూత	10-131
ఏనుఁగుపంపువారువ	11- 6
ఏమాదిమూర్తిదక్షిణ	2- 40
ఏమేమీమదినోట	11-133
ఏలనరమ్మంలోడ్డ	4- 69
ఏఁగుచేసిమెచ్చక	7- 45
ఏసినబాణముల్	12- 15
ఏసియుంవైచియుం	12-169
ఒ	
ఒండొరుంగడవంగ	11-147
ఒండొరునేయుశరంబు	12-141
ఒకయన్యాయము	8-177
ఒక్కనెపమునులేక	8-175
ఒక్కవాటన	12- 97
ఒడలిభస్మరజంబు	7- 79
ఒడలోమీపెద్ద	11- 43

	ఆ-పద్య.
ఓ	
ఓలము లేదుగూర్చునని	11- 55
ఓలిఁదాంబూలవల్లి	7- 98
ఓలితనరారు	9- 59
ఓలినకడచిన	1- 42
క	
కంతుఁడనంగు	5-163
కడఁగికోదండధరు	11-159
కడగొంతంబుల	11-149
కడలేనివిరహవేదన	6- 5
కడితలయుద్ధంబులు	11-150
కడితలవారుత్రేయ	11-190
కడితోపనొడళులు	1- 98
కడుఁదోరమైపొల్చు	8- 67
కడుఁబెక్కుపోటుల	11-133
కడుకొనకతప్పు	9- 44
కతిపయదినముల	9-139
కనకంపుఁగ్రోళులు	9- 51
కనకమయహర్మ్య	7-113
కనకహర్మ్యములతో	7-151
కనకాచలము నెల	9- 3
కనకోపించెనోగానక	5- 51
కనదపాంగావలోక	2- 17
కనికోఁతదవ్వ	8-148
కనితదీయతత్త్వంబు	6- 55
కనిత్రిపురారినందనుఁడు	12-188
కనిదానిపత్త్రపుష్ప	6- 38

	ఆ-పద్య.
కనిభూరిప్రీతిం	6-81
కనివనజాసన	7-156
కనుఁగొనసుందరా	7-126
కనుఁగొనియీశ్వరు	3- 50
కనుకనిఁదోలి	8-153
కనుకిట్టినవిట్టిక	4- 67
కనుగిట్టచూపువారు	2- 80
కనుచూడ్కింగోలెను	7- 82
కనుచూడ్కిఁదునియలు	11- 40
కనువడినీవునుబోటరి	12- 20
కమనీయాత్మక	7-114
కమలజునీవి	11- 68
కమలజుపాశంబు	10-170
కమలదళనేత్రు	6-172
కమలదళాక్షిసాల	8- 61
కమలాధీశ్వర	9-137
కమలాశోభితము	10- 19
కమియునిలేని	8-145
కరతాలుస్తన	1- 90
కరదండాహతపర	10-194
కరణాకరమురువిటప	2-101
కరమభిలాషులై	8-167
కరముద్రేకముతోడ	12-178
కరమురాగియై	8-113
కరములంద్రెవ్విన	11-157
కరములుదునుముడు	1- 22
కరములుద్రెవ్విపాదము	12-176
కరమువిచారితహృదయుం	6-147

	ఆ - పద్య.		ఆ - పద్య.
కరమొప్పఁగాముక	9- 80	కలకలనవ్వెనట్టు	5-119
కరమొప్పఁగ వియదంగ	7- 89	కలధౌతహర్మ్యశ్రీ	8- 43
కరలతలబెనఁగి	10-34	కలయంగిన్నర	3- 17
కరలతలందంద	9-149	కలహంసకలరవా	1- 78
కరపీఠరచిత	5- 20	కలహభూమిలో	12-112
కరశాఖలఁదరు	9-115	కలహమునసురలు	11-101
కరికరభటఘటు	11-106	కలిగియుండఁజెప్పను	6- 74
కరిఘటలమీఁద	11-160	కలిమలదూరుధీరు	11-209
కరిఘటలొండొంట	11-138	కలుచుటదోసమే	8-151
కరిణీబృందము	1- 89	కలుపొన్నవిరుల	1- 54
కరిబృంహితరథ	11-112	కలువకకల్చినట్లు	8-142
కరిమదగంధ	1- 88	కలుషముతోడలోక	10- 7
కరిమదగర్వంబున	10-178	కవితామృతో	1- 17
కరిమదహయలాలా	11- 24	కసటువోవఁదోడిసి	7- 80
కరిమీఁదనుండి	12- 74	కాంతలహారప్రకాశంబు	6-115
కరిముఖుఁడగ్గిపట్టుకొని	12-116	కామధుక్కల్పవృక్ష	10-103
కరియిచ్చెనరమేసి	4-133	కామినులులేకలోకుల	5- 18
కరిశిరమాడ	12-182	కాయజుఁడాయగ్ని	5- 61
కరుణామిత్రునమిత్రు	5-176	కారకునీరుఁడు	6-101
కరులకరంబులన్	11-143	కారుణ్యమూర్తి	8-199
కరులదానంబులకు	1- 96	కారుణ్యాత్మకునిన్ను	10- 97
కరులపైమేఘడంబర	11- 77	కాలంబుగూడజగంబు	10-161
కరులాగోత్రాచలేంద్రా	11- 82	కాలవశమున	4- 20
కరులుగాచినమద్దులు	12-122	కాలాగ్నిరుద్రుఁడు	12-134
కరులుదెమల్చిపట్టుకొని	12-172	కాలుఁడాదిగదేవ	12-100
కరువలిరూపు	11- 70	కీలుబ్రదిలితల్లడిల్ల	5- 57
కరువునఁబూరితమై	5- 99	కీలుబ్రదిలిన	9- 68
కఱగళముఘనఘనము	2-100	కుంతములుబిట్టు	11-161

	ఆ- పద్య.		ఆ - పద్య.
కుందదరహాస	1- 63	క్రొవ్విరితమ్మితావి	9-157
కుతలంబునఁదుఁగొన	1- 52	క్రొవ్విరులెసఁగి పూ	8- 9
కుముదముతోఁ వలందు	8-189	క్షతజాతాపాత	11-194
కురులతోఁ గూడ	6- 85	క్షితిసర్వేశ్వరపాద	12-223
కులగిరులుబలసి	7-110	క్షీరవారాశికెఱఁగిన	3- 92
కులజుఁడైవిక్రమ	10- 15	**ఖ**	
కులములరాజు	7-133	ఖచరాంగనలకు	10- 24
కులిశద్యుతికెన	3- 63	ఖరకరకరహతి	6-144
కువలయబాంధవుండు	1-126	ఖలుఁడనివజ్రిచేయి	2- 77
కువలయారిసనిరొ	8- 91	ఖురపదఘట్టనం	2- 51
కృష్ణాజినోత్తరీయంబులు	6- 63	**గ**	
కేళివర్తములనరతి	3- 55	గండారక మదసారథం	1- 86
కొనిబాలుఁడైనను	4- 76	గంధగజాసురారి	7- 28
కొఱనెలసుధారసంబున	3- 69	గంధసింధురములు	11- 18
కొలఁదికిమీఱి	7-108	గగనముదాఁకిచిత్ర	7-115
కొలనిదరిఁదన్ని	9- 76	గజయూథముల	12-106
కొలనువన్యేభములు	1- 91	గతమదమత్సరుండు	6-170
కొలవేళలుకెల	5-149	గతమదమత్సరేంద్రియ	1-132
కోకనదంబులు	8- 94	గతసంతాపము	6- 94
కోపించిసురలు	4- 25	గదఁగొనిపోరికి	12- 25
కోపోద్రేకంబున	2- 78	గరుడాండస్ఫుటి	10- 87
కోమలసన్నుతాంగి	8-126	గరుడినడుమ	2- 69
కోరికపొందెలింగి	9-153	గరుడేభాజమహిష	11- 10
కోలగతినడిచి	11-156	గర్జిల్లితోఁతెంచుకరి	11-192
కౌపువిచ్చివిచ్చి	8- 64	గతిగానననొడలిల	11-123
క్రతురక్షకులఁదాఁకి	2- 65	గళనాదంబులమంజు	8-180
క్రమమునసుద్ధటుఁడు	1- 21	గళనాదంబులశుష్క	8-172
క్రిక్కిఱిసినశవములతో	11-174		

	ఆ-పద్య.
గళితమదప్రవాహ	11-75
గళితోచ్ఛ్వాసము	10-42
గిరిజతపఃప్రభూతికి	7-86
గిరిజనోడఁగూర్చి	5-73
గిరిజలలితాంగములు	5-37
గిరినందనగిరినందన	6-32
గిరిసుతకన్యాగుణ	7-73
గిరిసుత కారణమున	8-85
గిరిసుతతపఃప్రభాతికి	6-158
గిరిసుతదోలుపలుకుల	3-34
గిరిసుతమైఁగామాగ్ని	5-52
గిరులనటెగెల్చునని	10-119
గిరులైనవజ్రమైజల	12-44
గుణగణరత్నభూష	6-168
గుణతాడనధ్వని	12-147
గుములుగట్టి	4-107
గురుకుచలిప్త	8-60
గురుకుచవక్త్ర	9-82
గురుకుచవహన	3-41
గురువునకిష్టదైవము	1-50
గుఱితెఱఁగివస్తు	1-26
గుహునిమైనిట్ల	12-140
గొనకొనిసామగాన	3-82
గోపతికారుణ్యంబున	11-90
గోపాలకవినుమిప్పుడు	4-21
గ్రుయిలతోడన	11-163
ఘ	
ఘనతరదీర్ఘ	12-71
ఘనబృందానేక	1-115
ఘనసంఘంబు	10-173
చ	
చంచులనాస్వాదించు	10-30
చండతరప్రతాప	11-67
చందనంబుగలయ	9-64
చందనకర్దమంబు	5-41
చక్షుఃకదనేంద్రియ	6-68
చతురోక్తులనుత	1-39
చననుస్వాదన	4-100
చనవెఱఁగినడవ	10-182
చనుదెంచిపేర్మితో	7-77
చమరీజబర్హామార్జ	3-106
చమరీతతియగలం	3-71
చమరీవాలములఁ	6-39
చలిగాడ్పులమునసుల	7-100
చాననియెతలఁచు	11-48
చారు తరావధాన	3-109
చారునిశితనీవిరుల	6-116
చాలఁబ్రియుఁడగు	8-92
చిరముగనోల్వ	4-77
చిరపద్మప్రిమ్మాతపో	6-151
చిఱుతవెదిరినిన్ను	6-10
చివురెల్లఁగసిమెత్తి	5-162
చీరినేతితో	8-99
చెదరితోఁబఱతెంచు	9-72
చెనసికలహాభీతి	10-146
చెనసిగుణమైన	1-29

	ఆ - పద్య.
చెఱకునఁ బుచ్చ	8-159
చెఱలువిడుమనిన	10-144
చెలఁగుచుఁ బొఱి	4-106
చెలఁగన్ నిర్జర	11- 8
చెలువదనచెలికత్తె	6- 27
చెలువయొక్కర్తు	8- 65
చెలువలుమఱ్ఱిమ్రాని	9-117
చెలువలుసూచిరి	8- 53
చెవుడుపడంగనల్గడల	6- 19
ఛ	
ఛటఛటఁ బేలుచు	6-143
జ	
జంగమకుత్కీలంబుల	1- 83
జంగమనగములభింగి	11- 91
జంగమమల్లికా	1- 48
జంగమహిమవంతము	8- 28
జగదారాధ్యున	5-174
జగ్గముకెల్లనునాయాజ్ఞ	4- 70
జనవినుతసిత	8-196
జనులునిరుద్ధవేషి	7- 23
జయఘంటారవ	10-113
జలజంబులలో	9- 86
జలజభవాంత	2- 55
జలజభవాచ్యుతా	7- 55
జలజముసావి	8- 8
జలజలదుల్లు	6-130
జలజాతములకింత	5-121

	ఆ - పద్య.
జలజార్యంశక	1-111
జలదములఁ బాసి	10-108
జలధులపైవీచు	11-105
జలనిధిదమపల్ల	10- 22
జలనిధులేదు	10- 27
జలమిక్షుఫల	7- 93
జలవాయంపైనహరి	6-113
జలశాయిననుఁగన్న	4- 45
జానఱిపశుపతి	2- 15
జారపతికడకు	8-129
జారపతిరాగరుతి	8-102
జితదేవాధీశ	12-190
జీఱికకల్లుద్రావి	6- 45
జ్ఞానదీపంబు	12-226
జ్ఞానస్వరూపమై	7- 53
డ	
డిందమైఘూచిపర్విన	6-104
త	
తగదేపోలదెచాలదే	5-129
తగదుమువాఁడిచేసి	7- 33
తగిలి నాజీవమునకు	5- 78
తగుఁదగదని మనమున	10-186
తగులముచేసిచేసి	8-130
తజ్ఞానందెఱుఁగ	1- 32
తనకగసుతపై	5- 55
తనకధికులకతిభక్తి	10-187
తనకనిదాఁపకర్థికి	11- 47

	ఆ - పద్య.		ఆ - పద్య.
తనకుఁబరమొండు	3- 95	తన్నుఁగని యనిమిష	4- 39
తనకుమృణాళము	5-168	తప్పునరాదువేసి	5- 75
తనజనకుఁడురు	1- 8	తమకంబున నరుగు	7- 75
తనతనుకాంతి	7-141	తమఃప్రవాహుత్రిభువ	4- 32
తనతేజంబహిమాంశు	4- 12	తమకువియోగవేళ	9-113
తననీచయోనిపడుటే	3- 45	తమచేతులయాయుధ	11-122
తననీడనీరిలోపల	1- 95	తమతమవృత్తు	10-169.
తనపలిఁజెట్టలు	2- 43	తమమనునీలవర్ణ	8-105
తనభండారువు	10- 32	తమముఖంబులు	9- 87
తనమతిసతిరతి	8-161	తమవక్త్రాధరకేశ	7- 99
తనమనమున సంభ్రమ	7- 64	తరతరమంజులు	9-148
తనముఖమంబుజాత	9- 88	తరమునఁ గన్గవల్	10- 81
తనయొక్కనమానిసి	2- 73	తరలముక్తాహార	12-164
తనరఁగ్రియాదక్షు	2- 90	తరుగుల్మాదుల	5- 14
తనరజతాద్రిలోన	8- 77	తరుగుల్మాదులు	11- 20
తనరాగంబున	8-109	తరుణతరతరణి	7- 59
తనరిహేమంత	6-126	తరుణతరతరణి	10-204
తనరు నరుణాంబు	11-203	తరుణతరళశిఖండ	8-111
తనవిభవముఁదక్షుఁడు	2- 12	తరుణవిధూదయ	3- 27
తనవెలుఁగొక్కప్రొద్దు	7-111	తరుణిపదావలి	8-174
తనసహస్రాక్షు	8- 74	తరుణులుచిల్కబొమ్మ	3- 37
తనసుతుఁడగుశశి	8-116	తఱమిపెనచిననిడుద	11- 72
తనసూడగుధనద	4- 86	తటిదటినినుతో	8- 95
తనహృదయమున	8-147	తఱుచంటిదన్ను	7- 49
తనుమధ్యయోప	8- 17	తలఁకకనిల్చికాంత	6- 70
తనువసితాంబుదంబు	1- 7	తలఁకి కనుఁగవ	5- 85
తనువులముత్పులకా	9- 40	తలఁచిన డెందము	6-135
తన్నినఁబూచెనెందు	9-122	తలఁపఁబడుదాని	6- 76

	ఆ-పద్య.
తలఁపననితలఁచి	6- 75
తలఁపులతిట్ట	5-105
తలతలఁ బ్రజ్వరిల్లు	3- 76
తలలుదెగిపడినట్టులు	11-121
తలిరాకుకంటెను	6- 13
తలిరులమొగ్గలున్	5- 13
తలిరెల్లిపూవుటమ్ముల	4-103
తలుకొత్తెందరవాస	9- 48
తల్లిదండ్రులఁబూజించి	2- 4
తళుకొత్తిమిన్నేటి	3- 26
తానసమస్తముగో	6- 73
తానింతియైయుండ	7-125
తానెత్తికొంటరక్కల	10-165
తానేలవచ్చుభూపతి	10-180
తారకతేజంబడప	11- 62
తారకప్రభతోడ్తోన	12-167
తారకములెల్లరుచి	6-156
తారకపరచుటకృతి	10-153
తారకసుతుఁడు	12- 27
తారకుఁడల్కనేయు	12-123
తారకు కింకరులుగ్ర	12-102
తారకు దనుజులు	12-114
తారకునోర్వఁగ	4- 51
తారకుమీఁద	12-135
తాలగతిఁబొడిచి	11-162
తాళరుతిగీతిరుతి	2- 99
తురగంబునట్టపై	11-177
తురగదళంబులొండవిసి	11-146
తెరలిపరచక్రములు	12- 75
తెలిమొగమునందు	3- 65
తేనియముసురో	9- 36
తేజొంగోలఁకులు	6-114
తొడవులుచివికిన	7- 39
తొడవులు తడవ	9- 14
తొలుకొనికుక్కుట	8-184
తొల్లిటిదోషముతైనవి	10-125
తోరములయ్యెఁజన్ను	3- 24
తోలునువెత్తురున్	11-171
త్రిజగద్వంద్యుఁడు	12- 22
త్రిజగన్నాథుఁ బవిత్ర	2- 23
త్రిదశులు విచ్చిపంపు	4- 65
త్రిదశేంద్రాదులు	10-141
త్రినయననీవెవ్వని	7- 84
త్రినయనపుత్త్రకు	10- 73
త్రిభువనములపై	11-141
త్రోచిరికరిఘట	11-118
త్ర్యంబకనగసుతుని	8- 14
ద	
దండుగలిచ్చివేలగొని	10-163
దక్షుండుసత్క్రియా	1- 74
దనుజబలంబుదాఁకి	12- 18
దనుజారికంటెపేరుఁడు	10- 58
దనుజునకొక్కయమ్మ	12-170
దనుజులశరవర్షము	12-154
దనుజేంద్రుఁజెలులు	10-171

	ఆ - పద్య.
దనుజేంద్రుమాయ	12-186
దరములుముంపుచుం	6-106
దరహాసదీధితుల్	12-206
దరహాసామృతమున	8- 50
దర్వీతేభారినఖ	6- 41
దలితాంభోజదళా	4-117
దళితరసోరుహాస్య	8- 52
దళితాంభోరుహాసక్త	6-112
దళనసౌదామనుల్	7-158
దానవపతిమతి	12-153
దానవసంపదఁగడ	7-102
దానికోడఁబడక	10-127
దారుణకార్యవృత్తి	10-189
దిశలఁబోలయ	6- 95
దీక్షితవిమలజ్ఞాన	4-120
దుగ్ధాంబునిధి	8-118
దురమునఁబటుచక్ర	11-165
దురమున నాసురారి	12- 58
దురమునవిశితాస్త్ర	11-185
దురముననోడి	10-139
దురమునమెడదొడ	11-191
ద రితఘనాఘన	4-122
దుష్కర్మచరణకుఁ	6- 62
దూషితకుతర్కవాదులు	6- 59
దేవకార్యంబుగా	9- 42
దేవాధీశసమస్తముం	1- 72
దేవాసురోగ్రాజి	11-101
దేవేశుండుపరిగ్రహించు	9- 54
దొనఁగోలగోల	12-158
ద్రోనపైఁగొనయముపై	!2-159
దోర్దాను నింద్రజాల	6- 77
దోరయొఱిఁగిశోర	6- 9
దోషులసంగతివగుదురు	10- 4
ద్వాదశార్ధార్ధనయను	12-215
ధ	
ధతదుండువిల్లు తెగ	12- 23
ధనదుధనసంఖ్య	7-120
ధరగంపించె	6-153
ధరగంపింపఁబడెూ	12-132
ధరణితలంబెల్ల	2- 25
ధరణీచక్రముదిర్దిర	12- 78
ధరణీధరశోభిత	11- 14
ధరణీధరుపార్థివ	1-128
ధరసత్యోక్తములైన	4- 48
ధరనిదాఘవాతా	6- 97
ధర్మచరిత్రాకలిత	2-104
ధారకులికెడుమదజల	12- 82
ధారలువట్టఁబంపు	11- 5
ధారాగృహామునసుండిన	5-169
ధీమణిసాశ్రితజన	3-112
ధీరతభూమిగభీరత	12-224
ధృతిదక్కిమ్రొక్కి	8-152
ధ్రువమండలము	8- 22
ధ్రువమైజంగమ	12-225
న	
నగరాజతనయ	5- 36

	ఆ - పద్య.		ఆ - పద్య.
నడుమసమితి	8- 16	నిమ్మలుమాదీఫల	7- 96
ననిచినకల్పవల్లి	9- 20	నిరుబులివారిమాయల	12- 42.
ననిచినకల్పవల్లికలు	12-214	నీకంటెహరిబుద్ధి	2- 29
నన్ను నొరయంగ వేఁడి	5- 63	నీపరిరంభణంబున	5- 77
నన్ను అకేపునం	10- 45	నీయజ్ఞానత	7- 52
నయమునననలవల	11- 78	నీరదముల్కచాతి	9- 70
నయమునభీతివాపి	9-146	నీకేరువహోదరుఁడు	9- 65
నరకోగ్రభయాతురులై	12- 80	నీలాద్రిపైనీలనీరద	10- 97
నరభోజనులిట్లోట	12- 63	నీవఖిలామరేంద్ర	10- 15
నరుఁడనీవు నేను	12- 87	నీవుదక్కిన	8-155
నరునినిశాతసాయక	12- 89	నుతనవయౌవన	8- 56
నలిఁగమలాననల్	7- 95	నుతబిందుబిసము	10- 69
నలిఁగోటికోటి	7-121	నుతవర్ణాంతర	8- 98
నలికపు మేనులుదిగిచిన	9-114	నుతవిఘటనకర	9- 69
నలిఘూర్ణిల్లె	11-108	నుదుటికంటిమంట	10- 5
నలి వాకరంబులో	10- 55	నునుపగునలిగానము	4- 96
నలిసాత్మ వ్యవసాయి	10- 96	నునుపుగఁ జందనం	8- 59
నలినార్చుచురుద్ర	12-105	నెగడు పేర్చిందు	8-173
నలి మొగ్గలు	4- 93	నెగసియాడు	11-173
నలుగడలింతయంత	11-13	నెగడ్డి సుడిసి	3- 12
నవతమాలలతా	5- 47	నెఱయఁగనీకిది	2- 26
నారీసంగమసుఖములు	6-118	నెఱయరసవంత	1- 30
నిజపదనామితా	12-204	నెఱిగలుగునాఁడు	8- 7
నిటలతరప్రచండ	7- 31	నెఱినలిగోరక	9-104
నిటలాక్షువహ్నిగడు	5- 50	నెలఁతలపరిమళ	4-111
నిడువాలుఁజూడ్కులు	9-147	నెలఁతులుకొందఱు	9- 83
నిధిసంఘంబు	10- 95	నెవ్వలసన్నులప్రేఁగున	9-113
నినుఁజూచినకన్నుల	4- 64	నేరకకల్చి భిక్షుకుని	7- 34

	ఆ - పద్య.		ఆ - పద్య.
నేలయుంనింగియుం	8-135	పరముశరీరమాది	7- 62
ప		పరమేశుమనముద్ద	3- 32
పంకజనాభా	2- 56	పరమేశువీర్యంబు	10- 38
పంకరుహంబులు	4- 83	పరమేశ్వరుపాదోదక	8- 83
పగలిటికట్టెండ	7- 65	పరవశయైపడి	5- 59
పటికపుగోలముల్	6- 47	పరవాదీంద్రఘనా	8-197
పడఁతులెల్లఁగాను	4- 36	పరశులుఁగొంతముల్	12- 5
పతిఁగనిలజ్జ	7- 69	పరిఖామలజలములో	7-107
పతిఁజూచిరతిని	4- 57	పరితాపవేదనా	5-155
పతిహితులగు	10-123	పరితాపశిఖిశిఖల్	5-172
పదబంధంబుల	1- 40	పరితాపోగ్రనిదాఘ	6-142
పదసంఘట్టన	12-118	పరివారపదపరా	11-210
పద్మరాగరుగ	8-110	పరువడిఁగుల	7-109
పద్మాసనస్థుఁడై	3- 93	పరువడివైపయిన్	12-136
పనియేమేనియుం	10-136	పఱతెంచినుగుడ	10- 17
పరఁగ సువర్ణ	1- 37	పఱచుమ్మఁదలలును	6- 37
పరమపతివ్రత	4- 42	పలఁకెదుకొరాకు	4-101
పరమపరుఁ	9-164	పలకలునొడ్డనములు	11- 71
పరమపరులోక	9-167	పలలెన్నియరయుంచుం	11- 36
పరమమాహేశ్వర	7-116	పలుచనిపూఁతలున్	8-143
పరమానందుఁడ	7-161	పలుపఱుతారకుండు	4- 15
పరమానందుఁడమందు	10-201	పవడంపుతలమీఁద	6- 82
పరమానందుని	8- 15	పసిఁడియాయగములు	12- 3
పరముకపర్దరాగరుచి	7- 88	పాండురంగ	7- 61
పరముకపర్దసంగ	7- 13	పాత్రుఁడనసదృశ	1- 55
పరముతపంబడంచి	4- 50	పాయకగిరితట	3- 13
పరమునకేనుదాసు	7-137	పాయకవేఱువెల్లఁకియుం	6- 35
		పాయకసర్వర్తు	7-128

	ఆ-పద్య.		ఆ-పద్య.
పాలపాపవోయి	10-166	పేదనిధానముగన్న	3- 80
పాలునేయఁను	11- 54	పొంగి మేరదప్పి	9- 22
పింఛాతపత్రముల్	9-141	పొగయకరాఁజ	5- 49
పిడుగులయితాఁకు	12-184	పొడవుచూడమగం	11- 46
పుడమిఁదనయాజ్ఞ	6- 98	పొన్నలుపూచెఁ	4- 91
పుడమినిజసేన	11- 23	పొరిఁగొనుదలజవ్వన	3- 53
పుడమిపదాతి	11- 25	పొలయనిట్టూర్పుల	5- 70
పుడమిపుఁడుర్	11- 44	పొలయించినీచూచు	6- 30
పుడమియైకదలక	7- 24	పొలయుంనశోకవల్లి	2- 45
పుడికిపై చినమవ్వంపు	6- 3	పొలికలనెల్లరోసి	11-205
పురహారమూర్తి	9-163	పొలిచెమధువేళ	4- 94
పురహారసుత	12-161	పొలుపుగఁ జంద్రశేఖర	3-107
పురహారున మోఘ	10- 11	పొలుపుగనేచి	6-132
పురివీథులుగనుఁగొన	7-117	పోంకనళినీరజ	8- 89
పురులుగలఁడిచ్చు	8-140	పోండిగనగజ	1-159
పురుషాకారముఁబటు	1-107	పోరఁదనకోడిపాఱు	4- 16
పురుషుఁడు పురుషున	10-196	పోరబాఁకు దాల్చి	11- 37
పులకలుపొడ్మె	10- 79	పోరిచూచిసత్త	5- 79
పులకాంకురంబులు	5- 45	ప్రకటితమేఘనాద	3- 24
పులిగూడుదిండిగొఱక	7- 43	ప్రణుతాంగోద్గత	5- 67
పువ్వులతోడిమలు	5-139	ప్రణుతాపాంగవిలోల	5- 32
పుష్కరషండములో	1- 94	ప్రణుతామలసద్గుణ	11-208
పూనిమహోగ్రవీర	1- 46	ప్రమథగణదక్షు	2- 84
పూర్వాంభోధి	8-107	ప్రళయాభ్రిరసము	12- 11
పూవులతేరుజక్కు	4- 34	ప్రాణవల్లభుండు	5- 92
పూవోపూవోయని	6- 12	ప్రాలుగలవాఁడు	8-168
పృథుజటాబంధంబు	12-210	ప్రియనఖాంకముల్	8- 69
పృథుభుజశక్తి	11-140	ప్రియుఁడురాగోత్కట	9- 62

	ఆ - పద్య.
ప్రీతివితుకలి	5- 74
ఫ	
ఫణభృన్నాథోత్త	8- 46
ఫలభారానమ్ర	7-101
ఫాలతలవిస్ఫురిత	2- 97
ఫాలాభీలాంబ	7-153
బ	
బంధుఁడనిన్న	2- 92
బరులు రెండు రెట్టి	11-170
బలపదఘట్టనక్	11- 21
బలభేదికరిదొడ్కి	10- 66
బలములు వేగమై	11- 66
బలసి తేజంబుదిక్కుల	10- 75
బలహీనులయ్యు	10-191
బలిఁజెఱఁబెట్టి	11- 96
బలిమిఁదోతెంచు	12- 22
బలిమిఁబట్టకలిగి	2- 59
బలువిడిఁదాఁకివీఁక	12- 73
బలువిడిఁదాఁకి వైరి	11- 60
బహుముఖమటె	10-147
బాలకుఁబట్టినే	10-149
బాలనీ వేనలి	5-165
బాలవునీకునిప్పటి	6- 2
బాహుబలంబున	12-139
బాహుబలోన్నతి	12-195
బిట్టుఆసెమ్మెయిం	11-148
బిట్టెగసిమీఁద	10- 21

	ఆ - పద్య.
బుద్ధీంద్రియంబుల	12-221
బృందారకతతిబెదర	12- 83
బెదరుచు నంతరంగ	4- 59
బేటంబేటముగా	1-100
బొమ్మలల్లార్చుచు	6-161
బ్రహ్మరథమెక్కి	2- 10
బ్రహ్మాండనికరంబు	7- 27
భ	
భంగిగఁ దనవై	10- 23
భక్తిగీర్వడిసేనాని	10-142
భటవాజిరుండముల్	11-201
భయమే పెట్టనివారికి	8-139
భయరోగార్తి	10- 92
భర్గుండంతకవాహినుల్	11- 34
భవమరణాంభః	1-131
భవమరణాతురాం	2-106
భవరౌద్రాశని	8-195
భారతినడపాడు	6- 56
భారవియుంవస్తుకవిత	1- 20
భాలాభీలవిలోచనా	11- 94
భావజకేళినచ్చు	8-158
భావజపంచసాయక	9-112
భావజవిభుఁడలి	4- 92
భావజశరహత	5-111
భావించిమెచ్చింప	6- 72
భాషామృతంబుల	11- 27
భాసురమతివాల్మీ	1- 19

	ఆ - పద్య.
భువనంబులన్నియుం	2- 6
భువనంబులన్నియు	11- 80
భువనీచక్రాచలేంద్రా	11- 64
భువినీరాజ్యవిభూతు	10- 99
భూతిపూసినవింత	7- 7
భూరితరోగ్రగంధి	10-172
భూరితరవారి	11- 15
భూవినుతుఁడార్య	12-231
భూసురకులాగ్రణి	7-163
భేరీరవంబుచెలఁగెఁ	3- 20
భోరనఁగనెగయుం	11-164
భోరననంకురపల్లవ	4- 88
భోరననుడుగకచెలఁగు	2- 47
భ్రూలాస్యంబధరోష్ఠమ	8-176
మంచిగఁబ్రీతిఁబాయక	10-197
మండనానీకవిగళిత	11-195
మందారాళ్యాలయములు	4- 27
మగలాడువారికి	7- 36
మగువజంగమ	8- 62
మజ్జనం బొప్పనాడి	9- 6
మడఁదిముఖమండలము	9- 61
మణికుట్టిమప్రభా	10-106
మణికోదండములింద్ర	11-136
మణిభూషణప్రభ	9- 10
మణిభూషణప్రభా	7- 40
మణిహేమరచిత	8- 42

	ఆ - పద్య.
మతినీశుండుతలంచి	9- 74
మదనమదనాస్త్రనిభ	10-202
మదనాగంబులుచేతు	11- 35
మదనుతల్లిరెల్లులోఁ	4- 90
మదనోత్సవమధుశ్రీవ	9-103
మధుసంగమున	4-110
మధుసమాకలిత	3- 74
మనకులదైవమగు	4- 61
మనమారంగనొక	10- 94
మనసిజవారిధి	3- 65
మనసిజుఁడా	5-167
మనసులోడఁగూడి	12-208
మనునిభచారు	11-211
మరకతమయ	7-104
మరణకాలమైనమతి	8-162
మరుఁబరిమార్చి	10-164
మరుఁబ్రణుతించి	5-147
మరుచేతనుండి	3- 58
మరునభివృద్ధి	5- 28
మలపఁగనున్న	3- 40
మలయజపంకము	9- 15
మలయసమీరణాభి	4- 87
మలయసమీరమర్థి	4-104
మలయానిలంబుసోఁకిన	9- 95
మలయానిలునకు	5-161
మలయుచుఁ బొలుపారు	9- 46
మలినుండికడుడస్సి	10- 91
మహాయోగిముఖ్యుండు	10-205

	ఆ - పద్య.		ఆ - పద్య.
మాటలఁజెయ్యుల	1- 76	మునుమార్గకవిత	1- 23
మాటలయట్టిదియగునే	11- 39	మునుమిడివైరి	11- 42
మానమహార్ణవు	9-166	మురహరపద్మజాదులు	12-198
మానలిపగలెల్ల	8- 6	మురిసెడిరూపులు	11-129
మానితంబైన	9- 28	మురువక్షమునొవ్రచ్చుచు	12- 85
మానితమగుగుడ	3- 62	మృగమదంబుఁదరుణి	9- 63
మారమదప్రహారు	1-130	మృదుకొద్దుఁగొనిగాడ్పు	4- 23
మారుజయలక్ష్మి	4- 98	మృదుపైమంగలికని	5- 11
మారుతగతి	8- 32	మృదుబలములుర్వి	8- 87
మారుమఖవేదిమధ్య	3- 51	మృతులైనవీరండఱు	11-181
మార్గకుమార్గముదేశియ	1- 28	మృదురీతినూర్పు	5-135
మీకింతవందికంద	4- 9	మృదురీతిసూక్తు	1- 36
ముంచినఁ జప్పుడు	9-129	మెత్తమెత్తనచందనాద్రి	4-108
ముంచిరిశరవర్షంబుల	11-116	మెఱసిక్రొవ్వేణి	5- 86
ముక్తకబంధములగు	11-178	మెఱుఁగుఁదీగెల	7- 3
ముక్తాముక్తఘనాను	12-201	మెఱుఁగులఁగన్నులు	7-155
ముక్తాముక్తాయంధ	11-128	మెఱుఁగులకచిరత	3- 75
ముక్తుఁడుకృత్యాకృత్య	12-230	మెఱుఁగులగువాడి	5- 39
ముట్టిగజయూథ	12-173	మెలఁగకమృగములు	5- 9
ముడువనెత్తిన	8- 63	మెలపారువెలమావి	5- 23
ముదమునసత్కవి	1- 41	మెలరారుక్రీఁగంటి	7- 71
ముదితలకుచకుంభ	8- 36	మెలుతుకకుముదంబున	8-185
ముదితలుతొల్లియ	9-134	మెలువిచ్చుందనువల్లి	8- 11
మునిజనదత్తార్ఘ్యశ్రీ	8-192	మెలఁపునఁజాయను	8- 13
మునిమనుజాసురాహి	1- 10	మెలుపునుగొంపును	3- 42
మునిమనుజాసురాహి	2- 76	మెలఁపొదవించి	9-108
మునుకొనిదేశకాల	10-188	మేనకకునాహిమాద్రికి	3- 20
మునుమహీధేనువు	7-132	మేనికుంకుమరాగంబు	6- 84

	ఆ - పద్య.
మేరకునగ్గలమగు	9- 26
మేరునగధీరు	3-113
మేలిల్లునీలతమాలముల్	5- 82
మేలుగ నెలకొన్న	8-115
మొగడలువజ్రముల్	4- 99
మొగిఁదముఁబడసిన	4- 7
మొనలావులించి	3-108
ర	
రంభాద్యప్సరసౌఘ	4- 38
రజతాద్రిస్థ	7-134
రణతూర్యంబులు	11-107
రతిమతిఁదల్లడిలి	4- 55
రతియెలుంగగు	5- 80
రతియొనర్ప	9-159
రతిలోలురై బాహ్య	9-152
రతిహితుఁడ	5- 64
రమణీయశృంగార	1- 2
రమణీరమణీయు	2-107
రయమునఁజని	11- 99
రయమునదానవ	10-177
రవికులశేఖరుండు	1- 57
రవిపదాహతిఁజెడి	8-187
రసముల్ గ్రమ్మ	7- 97
రసరసాయనసుధా	7-147
రసరసాయననిర్ఝర	3- 89
రాక్షసబలములకెల్ల	12- 13
రాగరసాంబుధి	8-171

	ఆ - పద్య.
రాజకరంబవిరాజిత	7-130
రాజరుచివాయ	8-188
రాజాలంకృత	7-143
రాజితముగవిట	9- 58
రుచిరశశికాంత	5-117
రుచిరాశోకదల	3- 57
రెండురెండుగ్రశరముల	12-181
రేకలదెందముతల	5-159
రేలుంబగలును	5-171
రోయిడఁబంచువారు	8-133
రోహణాచలమును	3- 3
ల	
లత్తుకరసమునఁ	4-115
లలితముఖాబ్జ	5- 30
లలితాంగముల	9- 16
లీలనొక్కటఁజని	9- 78
లీలాలోలాసదృగ్	8-131
లీలోద్యానవనంబుల	9-145
లోఁగఁదరమైన	5- 13
లోకాలోకనకీర్తి	5-177
లోకాలోకములోఁగల	2- 63
లోలమతిరెండు	3- 54
లోలాంబుజాలముల్	10- 29
వ	
వంచనలేదుబిడ్డగల	8-137
వగచినచిత్తము	5-108
వగవఁగనద్రిరాజు	7- 21
వడిఁద్రిదశాలినోర్చు	10-151

	ఆ - పద్య.		ఆ - పద్య.
వడినరకుఁడేయుం	12- 82	వల్లవదుతల్లి	6- 7
వడిమోక్షమార్గంబు	6- 65	వలవిచ్చినట్లుజగముల	2- 75
వడినెయిదియిభము	11-155	వసుధాధరేంద్రసుత	7- 37
వదనాంబుజమును	3- 64	వాడినవక్త్రపంకజము	11- 57
వనజంబులుఁగలువలు	8- 70	వాదునసీవారివేధ	2- 30
వనజములెల్ల	6-128	వానికురియుంనసేకాస్త్ర	12-152
వనజలకేళీరవి	1- 44	వానిపటుదంతముల	4- 5
వనధిఁగలనగము	1-118	వారకకలహంసావళి	10- 20
వనధినీరెల్ల	1-120	వారణదానవాహినుల	11-102
వనమాలాలంకృతి	9-106	వారిరుహపురుసద్వీథి	3- 22
వనరాసులేడునుప్పరి	6-155	వారిరుహానన	7- 22
వరకార్తస్వర	7-100	వాలికలంబుజాక్షు	8-169
వరచందనపంకంబున	9- 60	వాలినిదాయవారి	11- 92
వరతరుకోటరాహి	6- 44	వాసనగాళివాగము	6- 79
వరదముఁలగుకల్పలతా	3- 59	వాసితాననరుచిర	9-119
వరదుండీశుఁడు	10- 93	వాహనంబునెక్కివచ్చి	2- 68
వరదుముఖదీప్తి	5- 38	వాహనంబులుడిగ్గు	11- 30
వరదువివాహవేళ	9- 33	వికసితపుష్కరయుత	11- 73
వరవనితాననేందు	7-103	విగతసకలారాగ	1-134
వరవృషభేంద్ర	8- 78	విడుమనివేఁడనావలని	10-148
వరసలిసురత	8-160	వితతరుచిఁబోల్చు	8- 31
వరసుతులుఁబతులు	9- 81	విధినియమంబున	1- 70
వలనుగలదేని	8-166	వినికానియెన్నఁడును	3-100
వలయుంజనాళికెల్ల	4- 44	వినిచెవులమిట్టి	6- 67
వలరాజామనిఁబిల్చి	4- 85	వినిముత్పులకిత	7-136
వలరాజునకెత్తిన	9- 96	వినిసంతోషముతోడ	1-113
వలరాజురతియుం	8-120	వినుతబ్రహ్మర్షికి	1- 66

	ఆ - పద్య.
వినుతరుచిఁబోల్చు	3- 60
వినుతారుణజల	12- 17
వినుతించుచున్నగిరి	3- 98
వినుతింపఁగామసుఖ	4- 3
వినువీథినెదయాడి	10- 56
విరళానలమున	5-170
విరహకాలంబు	8-178
విరహమునకంటె	8-164
విరహులహృదయంబు	4- 95
విరిజొత్తివేనలుల్	9- 52
విఱిగినయలువుల	11-169
విఱిగెడిరూపులున్	11-131
విఱిగెనరదంబులలుగులు	12- 9
విలసితోత్తుంగ	3- 10
వివిధానోకవిమిశ్రి	3- 30
వివిధాస్త్రానేకజాతా	2- 50
విశదయశుఁడుముక్తో	2-108
విశ్వంబుకావింప	2- 38
విష్ణురుఁడుహరియుం	4- 22
విస్తరంబయ్యెను	9- 4
వీఁగునపారసత్వ	1- 4
వీండేమిసేయఁబంచిన	10-155
వీఁడెఖలుండు	2- 82
వీచియునొత్తియుం	12- 30
వీథివీథులఁబువ్వ	8-122
వీరికెల్లనుదేవతా	2- 24
వీరేకాదశరుద్రు	11- 86
వీరొరుచేఁదాఁకనీ	12-104
వృక్షమూలనివాసు	6- 80
వృతయూపాటవియోగ	6- 54
వెక్కుడిరూపులున్	11-130
వెరవృనభుజశౌర్యంబున	4- 46
వెలడునిట్టూర్పు	5-109
వెలయఁగసుజనుల	8-157
వెలయుననుమామహేశ్వరు	4- 30
వెలిఁగిసూరెల	8- 73
వెలిమిడినలికంబు	8- 66
వెలుఁగుకుమారుతేజమున	10- 62
వేఁటకాఱుముట్టి	2- 70
వేణుజమౌక్తికములు	6- 48
వేదనవిరహులు	4- 89
వేదములాదిగా	8- 75
వేదాంతభారతపురు	1- 18
వేదాగమరూపము	1- 11
వేదాచారులుసంతత	7-118
వేదాదులగుమహా	7- 91
వేలావనమునందు	3- 29
వేళ్ళతోడుతఁగల్పవృక్ష	4- 11
వ్రేలిరిగడగొంతంబుల	11-127
శ	
శంభుసమాధికివిఘ్నా	5- 7
శతపత్రోద్ధతవిమాన	10- 88
శరణుమహేశ	10- 84
శరదమలాభ్రి	8- 30
శరదాగమంబు	6-123

	ఆ - పద్య.
శరదాగమమున	6-119
శరధినీరులు	1- 49
శరధిసమస్తవస్తు	7-106
శరనిధిరత్నంబులు	1-177
శరహతిఁదలతెగి	11-167
శరహతిఁదెగినేల	11-119
శరహతిబాహుమూల	11-154
శరహతిశిరములు	11-166
శశిబింబమణిహేమ	3- 78
శాంతధనాధిప	6-122
శిరమునసరాత్ముండగు	7-149
శిరమునసురసింధు	7- 57
శివధర్మార్థప్రవీణుల్	4-121
శివుఁడాత్మసుతు	10-190
శివుగౌరీసహితంబు	9-128
శివుతనయుంబలపడా	11- 32
శివునంగయష్టి	3-56
శివువీర్యముపెలుకఱ	10- 9
శిశిరభూమిధరో	3- 8
శిష్టాచారులుబోధా	6- 60
శిష్టాపరులురు	6- 61
శీతగిరిమీఁద	3- 7
శీతాత్యంతనిపీడన	6-124
శుంభద్గుణగణ	1- 65
శూలినేఁగొన్నతప	4- 53
శృంగారరాజ్యలక్ష్మికి	9- 13
శ్రీకంఠమూర్తిఁబుణ్య	2- 1
శ్రీకంఠమూర్తికమల	1- 59
శ్రీకంధరపరతత్త్వా	3- 1
శ్రీపీఠంబుననిడు	1- 14
శ్రీభారతీసతుల్	9- 21
శ్రీభాషాద్రిత	5- 1
శ్రీమదేశమణీ	4- 1
శ్రీమహిళామహనీ	8- 1
శ్రీరమణీరమణీయత	10- 1.
శ్రీరమణుఁడఖిల	11- 1
శ్రీరామాకేళీ	12- 1
శ్రీరామాసంచితవపు	9- 1
శ్రీరామేశకవీశ్వ	10- 90
శ్రీవాణీంద్రా	1- 1
శ్రీవాణీవరు	6- 1
శ్రీశ్రీతవక్షుఁడు	7- 1
శ్వేతద్వీపము	6-117
స	
సంగాసంగవిదూరున	1- 61
సంధిల్లిమేనుల	9- 91
సంధిల్లుపూర్వదిక్సతి	8-108
సంయమమనుచరిత్రుఁడు	6-169
సకలకళాధరుండు	7- 25
సకలజనవినుత	7-160
సకలాధారుఁడు	10-203
సజ్జననిధాను	8-198
సతిగిరిజయగుడు	1-103
సతిజన్మంబుల్	1- 68
సతివియోగాగ్ని	3- 87

	ఆ - పద్య.
సత్యవిలాసు	3-111
సత్త్వాధిగుణవిభూ	1- 64
సద్గురుఁడనఁజన	1- 60
సన్నులువాఱ	8-101
సన్నుతంబుగ	3- 9
సన్నుతత్యాగధ్వజం	11- 51
సప్తమునీంద్ర	9- 32
సప్తవ్యసనేతరుఁడై	10-184
సభలో దానవదూత	10-159
సమదానేకప	7-129
సరసకరోటితామ్ర	11-197
సరసచ్ఛత్రమహీ	3- 16
సరసప్రవాళముపై	3- 43
సరసాహారము	12-220
సరసిజరాగావహ	8-193
సరసిజహితుఁడంట	8- 93
సరసిరుహరాగ	7-105
సరస్సిరుహాక్షు మోక్షు	11-207
సరళముగాఁగ	1- 35
సర్వలక్షణసంపూర్ణ	8-127
సలలితంబగు	3- 11
సలలితసాంద్ర	5- 72
సల్లలితాశోకపల్ల	8- 12
సవళులుభిండివాల	11-110
సవిలాసగతిఁగ్రాలు	3- 14
సారమతిఁబాండు	12-218
సారాచారవిచార	10- 98
సాహసులై మునిపత్నులు	10- 44
సాహిత్యవేదిగుణ	4-123
సిందూరపిండములో	3- 46
సితతుంగాంగ	8- 40
సిద్ధాంగనలుచల్లు	12-192
సిరముద్రెస్సివడిన	11-175
సుకవిస్తుత్యుఁడు	12-229
సుజనజనైక	10-199
సుజ్ఞానయోగతత్త్వ	12-217
సుజ్ఞానామలతత్త్వ	5-175
సురగరుడోరగ	4- 18
సురగిరికర్ణికగా	1-121
సురగోపచాప	6-102
సురచాపవృతాసిత	8- 29
సురదూతమగుడ	10-157
సురనదిఝషములు	6-105
సురనదిదలకాడ	9- 35
సురసదినురువులు	5-115
సురపతిగోపించి	10- 68
సురపానలాంతకా	2-102
సురపురిరమ్యహర్మ్యశ్రీ	3- 6
సురపొన్నలపై	4- 97
సురబలమునసురబల	11-125
సురమహీరుహాలి	10- 51
సురలకుదీననయజరా	9-131
సురలనినోడిదిక్పతులు	12-128
సురలుగొనియార్వ	12-162
సురవనితాకర	8- 38

	అ - పద్య.
సురవరులంగ్రమంబున	1- 24
సురవరులు పెక్కుమాఱులు	12-151
సురవాద్యంబులు	1-109
సురవాహినీధరుఁడు	3- 4
సురవిరోధుల	7- 51
సురసతులర్థి	7-124
సూరిజనస్తుతకీర్తి	6-171
సోలుచుసమ్మద	4-112
స్తనకుంభంబులుపూర్ణ	10-109
స్తనములు సకుంత	9- 84
స్త్రీపాశాత్మమృగవ్యథ	10-183
స్థలపద్మమృదురత్న	6- 89
స్థిరమలిశుభసిత	10- 85
స్థూలసమున్నతాంగులు	2- 61
స్ఫటికాద్రిమీఁద	9- 24
స్ఫురదరుణాధరో	8- 71
స్ఫురదాధారసరోజ	5- 16
స్ఫురదారణ్యమహీధరా	6-136
స్ఫురదాలోకన	3- 33
స్ఫురదురుకాంతి	8-149
స్ఫురదురుదావపావక	6-134
స్ఫురదురుఫాలనేత్ర	8- 81
స్ఫురితప్రవాళలతికా	7- 60
స్ఫురితాంగాసిత	10-129
స్మరకలహంబున	3- 72
స్మరమందిరమ్మశోభా	3- 48
స్రుక్కిరినరములు	11-126
స్వర్గార్థియందు మే	7- 15

హ	అ - పద్య.
హరకమలాసనాదు	2- 88
హరగిరిజలమనమున	9- 56
హరతనయాసురేంద్రు	12-142
హరతనయుఁడల్ల	12-138
హరతనయుశక్తి	12-189
హరభాలాంబకజాత	11- 93
హరసుతుఁడతుల	12-180
హరహాసాకాశ	4-119
హరిఁదనగర్భమున	1-122
హరిఁదెత్తుమేనీకు	6- 17
హరికంకాలము	4- 77
హరికదియోడిపాఱెను	10- 72
హరిగడుఁబ్రీతి	8- 97
హరిగరుడుండు	7-145
హరిణాక్షితపోబల	6- 23
హరిణీవచ్చెదె	6- 25
హరినదల్చితాఁకె	12-91
హరినీలమణులకు	6- 43
హరినీలోపమ	8- 5
హరినేత్రాంబుజ	7- 17
హరిపరమేష్ఠిపురందర	12-212
హరిపితామహ	2- 19
హరిపితామహపురం	2- 8
హరిమర్దింతమొ	2- 53
హరియగుఁగరులం	12-174
హరివాణీంద్రామరేంద్ర	8- 3

	ఆ - పద్య.		ఆ - పద్య.
హరివికచామలాం	1- 3	హరుమనమారఁగొల్చు	12-219
హరిశరధిఁగ్రుంకె	6- 19	హరుమౌళిసద్భక్తి	3- 38
హరిసురవల్లభాది	10-117	హరువివాహమునకు	8-191
హరుఁగనిప్రాణము	5- 3	హరువీర్యముదాల్పఁగ	10- 13
హరుఁజూచుమగుడ	8- 68	హర్షమునెడిశతముఖ	12- 98
హరుఁజెడనాడి	2- 31	హాలికనితంబినీతతి	7- 94
హరుఁజెడనాడిముందఱు	7- 29	హారములాశ్రితభాషా	3- 67
హరుఁడాదిగసకల	1- 9	హిమధామధాతు	5-145
హరుఁడాదైత్యునికోడి	4- 26	హిమనగంబుపై	3- 91
హరుఁడుగనుగీట	9- 67	హిమనగాధీశ్వరునకు	7- 11
హరుఁడునుసతి	1-105	హిమవంతుఁడింతి	6-160
హరుఁడునెపమల్లి	4- 66	హిమవంతుఁడెలమి	3- 85
హరుఁడులోకములు	11- 94	హృదయాంబుజము	6- 71
హరునకుఁజూడఁగా	6-162	హృదయాహ్లాదము	1-101
హరునకునెద్దిపేర్మి	10- 60	హేమాద్రివిస్తార	3- 5
హరునకురెండురెండు	8- 26	హేమాబ్జినీకేళి	9-161
హరునిర్మించిన	2- 32		

కఠినపదములకర్థములు

అ

అంకమాలికలు 3-38, 9-135 = స్తోత్రములు
అంకించి 11 96 = పూని
అంగతలత్రము 11-63 = కవచము
అంగవి 9-55 = తృప్తి
అకరువు 3-108, 4-115 = పుప్పొడి, కింజల్కము
అక్కిలి 10-36 = కలత
అగుర్వు 1-38 = అతిశయము
అచ్చుపడి 8-158 = అనురూప్యము పొంది
అచ్చెరువు 10-121 = అచ్చెరువు
అడలడి 5-61; 5-100; 10-43= దుఃఖము
అత్తగంతు 8-135=లంజతల్లులగుంపు
అనిమిషము 4-28, 39 = చేప
అన్ననుకు 8-182 =మిక్కిలిపలుచన
అన్నిన 6-45; 9-102 = మదించిన
అపదార్థుఁడు 7-25 = వస్తుస్వరూపము లేనివాఁడు
అపమానము 12-166 = అవమానము
అపర్ణ 1-8 = పార్వతి; ఆకులేనిది
అప్పగింపక 2-69, 4-5, అబ్బగింపక 10-70, 10-198, 12-90 = తాళక, ఓర్వక
అమృతము 10-18 = సుధ, నీరు
అరగొసి 12-95 = వేగిరపడి
అరలఁగ 10-81 = వికసింపఁగా
అరి 8-18 = చక్రము, చక్రవాకపక్షి, శత్రువు
అఱుమపాఱుఁడు 7-19 = కృత్రిమ బ్రాహ్మణుఁడు
అఱ్ఱాడు 1-86 = చుట్టుచుట్టు తిరుగు
అలంతి 4-76 = శక్యము
అలఁతి 9-10, 1-28=మితి, కొంచెది
అలికము 3-51 = సూక్ష్మము
అలుకు 2-72 = చలించు
అల్లురు 8-137 = విటులు (వేశ్యమాతకు అల్లుండ్రు)
అవయవము 9-13=ఉచితము, తగినది
అశ్వతరము 11-12 = వేసడము, కంచరగాడిదె
అష్టార్థముఖుఁడు 2-105 = చతుర్ముఖుఁడు, బ్రహ్మ

ఆ

ఆఁటది 4-71, 8-151 = ఆఁడుది

ఆఁడురు 8-151 = స్త్రీలు

అత్మవాదులు 10-96 = కపట యోగులు

ఆతోద్యము 6-103 = వాదిత్రము

ఆయుగము 8-25, 12-3 = చప్పరము, గజాదులపైఁ బఱచెడు చిత్రకంబళము

ఆర 4-27 = అంగారకుఁడు

ఆరము 4-87, 5-82 = ఆరామములు

ఆరు 3-24 = నూగారు

ఆలిసేయు 11-54 = కేలిసేయుఁ

ఆలు 6-15 = స్త్రీ, ఆఁడుది

ఆళులపొల్లులు 11-45 = ధాన్యములోని పొల్లులు

ఆవనీరు 9-67 = ఆవపిండికలిపిననీరు

ఆహవకోహలుఁడు 12-34 = యుద్ధమునందధికోత్సాహము కలవాఁడు

ఇ

ఇక్కుముట్టి 2-71 = నడుము పట్టుకొని

ఇడుగడ 6-5 = ఆపద

ఇఱియు 3-56 = అంటుకొను

ఇల్లడయిడు 6-91, 10-148 = న్యాసముగా నిడు

ఇశర 2-103 = మన్మథబాణములు (ఇ=మన్మథుఁడు)

ఈ

ఈడఁబోవక 11-132 = వెడలనీయక

ఈడవిడిచి 4-19 = సంరక్షణ సేయక విడిచి; ఉపేక్షచేసి

ఈలువులు 10-164 = సద్వర్తనము, పాతివ్రత్యము

ఉ

ఉంకువ 7-138 = ఓలి

ఉంగుటములు 3-43, 6-143 = బొటనవ్రేళ్లు

ఉగ్మలి 4-59, 8-56, 9-49 = స్త్రీ

ఉత్కటంబు 5-84 = అతిశయము

ఉదరెడు 5-151 = అదరెడు

ఉద్దవరి 3-32 = ఉన్నట్టుండి, అతిత్వరగా

ఉపధాశుద్ధుఁడు 10-123 = చతురుపాయముల చే పరీక్షింపఁగా శుద్ధుఁడైనవాఁడు

ఉపరాగము 12-166 = గ్రహణము

ఉపయనము 3-70 = ప్రయాణమునకై ముందుగా చేయుపరస్థానము

ఉప్పరి 6-155 = ఉప్పగాఁడేత

ఉప్పుపెట్టిక 2-71 = రెండువైపుల వ్రేలాడునట్లు జంతువుమీఁద వేసిన యుప్పుమూట

ఉబిపము 11-144 = కోత

ఉఱవు 3-16 = లక్ష్యము సేయుదు

ఉఱికలు 2-100 = వాద్యవిశేషము
ఉఱుచు 4-11, 12-221 = పోఁగొట్టు, నశింపఁజేయు
ఉఱుమకించి 11-3 = ఉఱిమి

ఊ

ఊఁదర 9-28 = పట్టఁగా
ఊఁపరలు 7-34 = పరోక్షమున నిందించుటలు
ఊర్జడించిన 5-89 = అతిశయించిన

ఎ

ఎంపసుర్వుడుసేయు 11-39 = ఎముకలు నుగ్గుసేయు
ఎక్కటిక 11-100 = అసహాయుఁడై
ఎక్కుడు 7-39 = వాహనము
ఎచ్చెఱి 5-104 = తెప్పెఱిల్లి
ఎడయాడి 10-56 = ఎడఁబాసి
ఎడయెఱుఁగని 5-65 = లోకవ్యవహారము తెలియని [దండెత్తు
ఎత్తు 10-135, 12-120, 121 =
ఎత్తె (ఎత్తు+ఎ) 3-3 = ఉద్దియే, సమానమా
ఎనసొని 3-82 = పొంది, కూడుకొని
ఎయిదు 5-14, 6-5, 10-74, 11-154 = సమీపించు, పొందు
ఎరలి 3-108 = ఉష్ణభావమునొంది
ఎరవుసేసి 5-123 = వేఱుగాఁదలఁచి
ఎరియం 10-3, 170 = మండు
ఎఱ 10-170 = వానపాము
ఎఱఁగు 10-102, 1-96 = నమస్కరించు, వ్రాలు
ఎలఁబొఱ 7-41 లేఁబొఱ, చిగురు
ఎలమెడు 6-130 = ప్రకాశించు
,, 10-26 = తేలుచుండు
ఎలసె 3-42, 58 = వ్యాపించెను, చేరెను [చులకనచేసి
ఎల్లిదించి 2-91 తేలికగాఁ జూచి,
ఎల్వు 12-112 = ఎలుఁగు

ఏ

ఏఁచు 12-226 = వెలుఁగు, హెచ్చుచేయు, వృద్ధియగు
ఏటలవి 5-36 = బాణప్రయోగపరిమితి [ఏనుఁగు
ఏనిక 11-39 = ఆయుధవిశేషము;

ఒ

ఒక్కకవిక 12-102, 114 = ఒక్కపెట్టున [మాఱుగా
ఒక్కపెట్టు 12-3, 89 = ఒక్క
ఒట్టియ 8-160 = ఒంటె
ఒడమి 9-91 = సొమ్ము, సంపత్తు
ఒడ్డణంబులు 11-70, 7? = వ్యూహములు [కొని, ఆక్రమించి
ఒత్తికొని 10-169 = వశపఱచు
ఒత్తు 10-161 = పరిహసించు
ఒత్తువెట్టు 8-179 = అనుసరించి మోఁగించు

ఒదకలి 12-196 = సరసము
ఒప్పము 8-56 = ఒప్పు, అందము
ఒరగంటన్ 1-32 = గీటుఱాతిని
ఒరయుంగడ 4-25 = రాపుడు
ఒరిగట్టి 11-100 = అడ్డుగట్టి
ఒఱపు 3-70 = రీతి
ఒఱలుచు 10-66 అఱచుచు [చితి
ఒలికి 7-38 = శ్మశానములోఁ జేర్చిన

ఓ

ఓగులవాఁడు 4-17 = యుద్ధమునుండి పాఱిపోఁగా శిక్షింపఁబడి యితరులకు దృష్టాంతముగఁ జూపఁబడు వాఁడు [నుఁగు
ఓజపిడి 5-17 = మదముపట్టిన ఆఁడే
ఓటకండ 4-65, 61, 10-138 = భయము, పిఱికికండ
ఓటము 8-177 = ఓడిపోవుటవలనఁ గలుగుదీనత
ఓర్చు 2-31 = ఓడించు [జేసికొని
ఓలంబుగొని 5-15 = మఱుఁగుగాఁ
ఓలఁబెట్టి 9-38 = కేకవేసి

క

కండపడము 4-59, 9-20 = తెరచీర
కందియన 12-3 = కందెన
కందు 1-3 = చిహ్నము
కంమవు 8-135 = జాణతనము
కందుఁబండ్లు 6-37 = నల్లనిపండ్లు
కంజెఱ 5-118 = పైతెఱ, గవిసె
కంపార 8-9 = కమ్మనివాసన ప్రసరింపఁజేసి
కంబకట్టులు 9-3 = వివాహవేదికాదులలో స్తంభములకుఁ జుట్టుఁగట్టెడు గుడ్డ
కట్టాయము 8-177 = నిర్బంధము, బలాత్కారము [మైన
కడచన్న 1-52, 7-102 = అపార
కడచి 3 - = అతిక్రమించి
కడలడి 9-81 = అలలయతిశయము
కడిఁకల 11-39, 126, 189 = ఆయుధవిశేషము [నట్లుగా
కడివోవన్ 1-98 = వాసనపోవు
కనకము 4-28 = ఉమ్మెత్త, బంగారము
కనుబేటంబు 10-33 = చూపువలనఁ గల్గినయనురాగాతిశయము
కనుపడి 12-20 = ఎదిర్చి, తాఁకి
కనువలి 8-138 = సంకోచము
కన్గోనలన్ 5-30 = కనుఁగొనలలో
కన్నెఱింగి 1-102, 2-87 = జాడ తెలిసి
కన్యావాదులు 10-96 = కన్యలకు వివాహముచేయించి సొమ్ము సంపాదించి జీవించువారు
కప్పారు 3-24, 70 = నల్లపడు
కప్పిరి 10-38 = నలుపు
కప్పు 9-116 = నలుపు

కముకఁ 8-113 = గ్రహింపఁగా
కరములు 1-22 = కానుకలు, చేతులు
కరయంత్రము 9-51, 10-22 = నీళ్లుచల్లు చేతియంత్రము
కర్కొక్కు 11-36, 61 = పులకరించు
కఱడియలు 2-100 = వాద్యవిశేషము
కలగొనఁ (కలఁగొనఁ?) 2-46, 7-27 = అంతటను
కలగొనంబాఱు 11-4 = వ్యాపించు
కలమ 6-119 = వరిచేను
కలము 7-36 = ఓడ
కలి 8-135 = పులికడుగు, గంజి
కలితనము 10-161 = పౌరుషము
కలిపడగలు 8-43 = పీరధ్వజములు
కలుచు 4-43 = మోహించు, ప్రేమించు
కలుపు 8-165, 7-93 = ప్రేమ, పైరుతో మొలిచినగడ్డి
కలువొన్న 1-54 = ఒకానొకజాతి పొన్న
కలువడగలు 8-42, 12-205 = కలి[వడగలు
కల్లడి 7-71, 8-81 = పొంగు
కవి 2-75, 12-114 = పెట్టు, ఊఁపు
కవిదల 2-67, 11-39 = ఆక్రమణము
కసగోల 2-25 = కొరడా
కాదలి 2-28 = ప్రియురాలు
కాగ్కు = (కానికి) 6-162 = మాపు
కాయ్వ 5-45, 9-148 = అనురాగము, రసాతిరేకము
కార్కొను 9-141 = దట్టముగా వ్యాపించు
కార్తస్వరము 3-53 = బంగారము
కాలుకొనక 10-66 = నిలువలేక, కాలూఁదక
కావడించు 2-84 = కావడివైచు
కాశము 6-112, 115 = రెల్లు
కింకిరాతము 11-9 = ఎఱ్ఱయశోకము
కిఱడియలు 2-100 = వాద్యవిశేషము
కీడుమణులు 3-8 = తక్కువజాతి మణులు
కీలరము 4-11 = పసులమంద
కుడిపినఁ 8-99 = పూసిన
కుడిముట్టు 7-39 = భోజనపాత్రము
కునిసియాడు 12-104 = నాట్యమాడు (కుసిసియాడు?)
కుముదము 12-76 = వ్యసనము, ఉత్పలము
కుఱుచకొంకేతులు 6-37 = కుఱుచయు వంకరయు నైన చేతులు
కులపాలిక 2-9, 5-94 = కులసతి
కులిరుగొనఁ 5-149 = శైత్యము పొందఁగా
కుసురుగొనుచుఁ 4-58, 5-12 = వ్యసనపడుచు, అసంతృప్తిచూపుచు

కూఁకంగతులు 8-2 = కూఁతవేటు దూరమున కేఁగుటలు

కూర్పుఁజక్ 6-96 = ప్రేమఁగొను నట్లు చేయుటకు

కృకవాకంబులు 8-183 = కోళ్లు

కెడగొని 9-72 = ఒకదాని ప్రక్క నొకటిచేరి

కెడ్డెరసు 11-124, 190 = అడ్డదిడ్డముగాఁ గలిసిపోయినవి, ఏకమైనవి

కెలసము 2-25, 4-54, 118 = పని

కేనము 1-48, 12-145, 8-141 = అరమరిక, పైగాంభీర్యము, అడ్డు

కైదీనియలు 9-120 = దివిటీలు

కైపీఁగి 11-203 = చేతులు లాగి, యుద్ధకృత్యము మాని

కొండిక 10-163 = బాలుఁడు

కొంతము 11-90 = కుంతాకారము కలది

కొడివడంగన్ 11-79 = వణఁకఁగా, చలింపఁగా

కొదలించు 9-147 = కొదలఁజేయు, తగ్గించే

కొమ్ముచోఱ 11-156 = ముఖమున ఱంపమువంటి కొమ్ములుగల చోఱ చేప

[illegible] 12-181 = వింటికొనలు,

[illegible] 47 = ఏనుఁగుకొమ్ములు

కొమ్ములుసూపుక్ 5-165 = ఎదిరించుచు, అలక్ష్యముచేయుచు

కొలకొండ 1-52 = కొలతకొండ

కొలగొను = 5-155 = చంపు

కొలవేళులు 5-149 = పట్టిపళ్లు

కోరకొప్పులు 8-143 = ఒకప్రక్కకు ముడిచిన కొప్పులు

కోఱడము 6-46, 8-151 = అపహాస్యము, క్రౌర్యము, క్రోధము

కోలపురులు 12-147 = బాణపు ఱెక్కలు

కోలుమసంగి 11-144, 153, 12-115 = మిక్కిలి విజృంభించి

కౌపు 8-64 = కాసెకోక

కౌశికులు 9-130 = కులాచారులు, శాక్తేయులు

క్రిక్కిఱను 3-26, 8-87, 10-159 = దట్టముగా నుండు, మండలరేఖగా నేర్పడు

క్రిక్కిఱదము 1-38, 5-127 = సంపూర్ణము, నిర్భరముగా నిండినది

క్రేడింతురు 3-16 = తిరస్కరింతురు

క్రేళ్లుఱికి 11-3 = గంతులువేయుచు

క్రొంగంటులు 11-132 = క్రొత్త గాయములు

క్రొవ్వెర 6-124 = కొంకర

క్రోశులు 9-51 = చిమ్మనగ్రోవులు

ఖ

ఖరదండము 11-192 = క్రూరదం
డము, కామ, కమలము, ఆయుధ
విశేషము

గ

గండభేటంబు 4-36=మిక్కిలి యను
రాగము, మోహము
గండరించెను 7-109 = తాతిలో
నాకార మేర్పఱచెను [పడఁతి
గట్టివాలు 7-127 = పువ్వులమ్మెడు
గదరు 6-37 = దుర్వాసన
గరుసులు 7-93 = గులకఱాలు
గర్జు 12-170 = గర్జించు
గఱి 2-25, 11-122 = ఈఁక
గవేశ్వరుఁడు 8-22 = నంది
గాజుబన్నరులు 3-36 = బాలికలాడు
కొను పిడతలు [గ్రాఁడు
గాలాపుఁద్రాఁడు 10-170 = గాలపుఁ
గిట్టపట్టు 1-120=కదలకుండఁ జేయు
గిల్గాడు 5-121 = అపహరించు
గుంటు 11-39=ఒకవిధమైనయూంఱు
ధము
గుండ్రించు 12-65 = తిరుగు
గుసిసియాడు 12-104 = నర్తించు
గుమిసిన 11-122 = గుంపుకట్టిన
గురువులువాఱు 10-81=ఉప్పొం
గఁగా
గోపతి 11-89 = నంది
గోమిని 3-108 = లక్ష్మి
గోళికాలిపి 6-17 = వెఱ్ఱిచేసి
గౌఁడుగీతములు 6-46 = మోటు
సింగారపుపాటలు
గౌరు 3-92; 6-47 = ఏనుఁగు

ఘ

ఘనములు 9-37 = గంటమొదలైనవి
ఘోషావతి 6-25 = పార్వతివీణె

చ

చదురాలు 9-82=చాతుర్యముగలస్త్రీ
చరలు 2-99 = చప్పటులు,చఱపులు
చలిమిరి 9-95 = చల్లఁదనము
చల్లపోరు 9-78 = జలక్రీడ
చిందములు 11-5 = శంఖములు
చిట్టలు 7-36=ఆశ్చర్యము
చిప్పరువు 6-100 = చిప్పగడ్డి
చివ్వంకలు 9-113 = చిఱువంకలు
చీకువాలు 8-99 = చీకటి
చుడుము 9-161 = పారవశ్యము
చెట్టలు 7-36 = చెడ్డమాటలు
చెట్టపురులు 7-38 = ఆత్మగౌరవము
చెడినది
చేతరించు 5-66 = మూర్ఛదేఱు
చేయిపీచు 2-64 = చేయుపీచు
చేయుపీచు 12-4 = యం
యొసఁగు

జ

జయచూళి 11-75 = ఒకానొక వ్యూహము

జలజావాసము 6-165 = సరస్సు

జల్లితొంగళ్లు 8-36 = కుచ్చులుగట్టిన చిన్నగొడుగులు

జాలు 7-121 = నీటిపాఱుదల

జీఱికకల్లు 6-45 = జీలుగుచెట్టుకల్లు

జెట్టిగ 11-147 = మల్లురలో భేదము

త

తండడి 9-97 = తత్క్షణము

తకొత్రపక 8-138 = త్రోసిపుచ్చక

తట్టములు 12-173 = బాధలు

తట్టూర్చిపోవు 9-48 = నిండుకొను, పెల్లగు, అతిశయించు

తతములు 9-37 = కొడుపుతోవాయించువాద్యములు

తని 9-126 = చల్లని

తనికిన 10-3 = తాఁకిన [పండ్లు

తనిపండ్లు 5-162 = చక్రఁగాపండిన

తనిరేకులు 9-126 = చల్లనిరేకులు

తనుపు 12-196 = చల్లఁదనము

తన్ను 4-45 = నన్ను

తప్పఁజూచు 5-77 = దయలేకచూచు

తప్పనదారులు 5-175 = తప్పుత్రోవలు

తరగొని 12-95 = క్రమముగా

తరతరము 5-50, 9-148, 10 5 = క్రమక్రమముగా

తఱుంకు 6-116 = తగ్గు; క్షీణించు

తఱఁకి 9-64 = విడిచి

తఱుకించు 9-147 = తొలఁగించు

తఱఁకంగ 6-73 = వ్యాపింపఁగా

తఱుసంటి 7-49 = చిన్నవాఁడు, మూర్ఖుఁడు [నవాఁడు

తలమాసు 10-165 = అప్పుడు పుట్టి

తలము 2-59 = శక్యము, అవశ్యకము

తలముగొను 3-53 = నాటుకొను

తలముసుక 4-14 = బాధకము, మరణము

తలిరెల్లి 4-90 = చిగురుగొడుగు

తల్కొత్తు 7-67 = కటుక్రను

తానదీవియలు 12-41, 95, 225 = స్థానదీపికలు

తారము 3-25 = వెండి, ముత్యము

తావగొనక 10-176, 11-2 = ఓర్వలేక, స్థైర్యములేక

తిట్టాఖు 5-118 = చిత్రము వ్రాయుంట కేర్పఱచినకుమురు

తిట్టలు 11-172 = ప్రోగులు

తిరులు 4-42, 6-17 = వెత్తి

తుంగ 3-4 = ఎత్తైన
తుంతుర్వని 9-72 = తుంపురులు
తుత్తుఱుగొని 2-36 = ఉక్కిరిబిక్కిరియై
తుఱిగొని 12-146 = గుమికూడి
తూలుచుండెను 12-17 = త్రేలాడుచుండెను
తెంక 4-61 = శంక
తెట్టువలు 9-155 = తెట్టెలు
తొంగలిపట్టియ 9-25 = త్రేలాడు నడుముపట్టె [కలిసి
తొడరాడి 12-204=అతిశయించి,
తొడి 5-20,6-48 = ధరించి
తొప్పదోగు 11-205=అధికముగా మునుఁగు
తొప్పమోవి 6-84,3-62 = ఎఱ్ఱమోవి (రూ) తోపుమోవి
తొలుకారు 11-135 = వర్షర్తువు
త్రపుద్రవము- 2-82=సీసపుద్రవము

ద

దండడి 1-119 = దట్టముగా
దళములు 11-5 = సమూహములు
దలిచి 8-97 = దళముకొని
దాని 12-191 = దాత
దాయవారు 11-91 = శత్రువులు
దాలిమి 3-74 = దాక్ష్మ
దివిజాహారము 8-10 = అమృతము
దివ్యౌషధవాదులు 10-96 = ఔషధములవలన జీవించువారు
దీము 6-17=వేటకాఁడు పక్షిమృగాదులను పట్టుటకుఁగాను పెంచిన జంతువు
దువ్వలువ 8-59 = విలువగల సన్నని వస్త్రము [రూపపటము.
దూసటము 4-15 = దుప్పటి, ధూమ
దేసి 6-79,8-16 = మనోహరము, అందము [రంపర
దొంతులు 4,50,1-120 = వాక్ప
దొర 6-9 = సమానము, సాటి
దొరవారు 11-91=రాజసంబంధులు
దొఱకి 2-29=దిగి, ఊడి
ద్రేణి 7-7 = మిసమిసలాడు

ధ

ధాతువాదము 10-96 = తాళకము మొదలైన రసవాదధాతువులను తెలిసినవారు
ధారలు 11-5 = సైన్యపు ముందటి భాగములు [ర్యుఁడు
ధిష్ణ్యుండు 10-130 = శుక్రాచా
ధూసటము 4-15 = దూసటము

న

నక్కు 5-160 = విసుగు
నచ్చి 12-15 = నమ్మి [చావడులు
నట్టిరవులు 7-123 = నాట్యములాడు

నమ్మి 3,6-7,30 = నెమ్మి
నలి 1-78,9-49 = ఉత్సాహము
నఱుము 11-130 = పొడి
నాయి 1-29 = కుక్క
నింగిముట్టు 1-49 = ఆకసమునంటు, ఉన్నతమగు, మిక్కిలి యధికమగు
నికము 7-20,10-138=నిక్కము
నిజంబు 8-169 = స్థితి
నిజము 8-165 = రీతి, విధము
నిట్టదోఁచు 8.118 = పొంగు
నిట్టగ్రమ్ము 11-26 = ఉప్పొంగు
నిరుతి 12- 41,43=నైర్ఋతుఁడు
నిర్వాణభీతిక 8-65=దిసమొలయగు ననుభయము
నిలుగు 10-134 = నీలుఁగు
నిల్వు 10-60 = నిలఁకడ, స్థైర్యము, స్థాపించు, ఆవాహించు
నివేదించి 3.97 = సమర్పించి
నీరుపోతలు 9-51,55 = జలక్రీడలు
నెట్ట 8-178 = అధికముగా
నెరసి 11-124 = అతిశయించి, వ్యాపించి
నెరిసి 6-104 = మండి
నెఱవిడుపు 7-65 = గ్రహణము యొక్కనిండు విడుపు [ప్రదేశము
నెలకట్టు 9-3 = చంద్రకాంతశిలా
నెలకన్ను 6-13 = చంద్రదర్శనము
నెవ్వలు 8-9 = చలించు, బాధనొందు
నేత్రంపుఁబడగలు 8-74=వస్త్రవిశేషములతో నేర్పఱిచిన టెక్కెములు
నైపథ్యము 7-139; 10-5=అలంకరించుకొను గృహము [నట్లు
నోటికొలఁదులు 1-38 = నోటికివచ్చి

ప

పందల 2-77,11-95 = బోడుదల, పచ్చితల
పక్కర 12-3 = పెక్కర = గుఱ్ఱము మొదలైవానిపై వేయఁబడు అంగీ
పడవాళులు 11-66=సేనాధిపతులు
పడల్వడు 11-142 = రాసులుపడు
పడిసేసి 10-118=జీతమునకేర్పఱిచి
పడిహారి 10-158=ద్వారపాలకుఁడు
పద్దవనములు 12-195=పద్మవనములు
పచ్చు 11-29 = ఏనుఁగు మొదలగు వానిపైఁ గూర్చు కాఁడోలు
పరముఁడు 2 38, 101 - =శివుఁడు
పరవాళులు 5-109 = జలయంత్రధారలు [కాచియున్న
పరళలెత్తియున్న 6-37 = కాయలు
పరివెడలు 9-91 = దండెత్తిపోవు
పరిమొగము 2-67 = సేనాముఖము
పరువిఁడి 2-29 = (పరువు+ఇఁడి)= పరువులేనివాఁడు

పఱిచుమ్మఁదలలు 6-37 = విరుసు పొట్టియునై చుట్టలుచుట్టియున్న వెండ్రుకలతోఁగూడినతలలు

పలఁకెడు 4-101 = తెల్లపాదు

పలికించి 7-56 = నిందపాలుచేసి

పలుకు 7-56 = నిందించు

పసదనంబులు 5-145, 9-24 = అలంకారములు

పసిమి 3-18 = సౌభాగ్యము

పాఁకు 6-85 = సాచు

పాలు 10-82 = భాగ్యము

పిండీకరించుగ 11-19 = పిండిగ [గూడి

పిండుగొని 1-88,9-102 = గుంపు

పిడువరించి 6-133 = శోషిల్లఁజేసి

పిఱుదెక్కిన 8-95 = వెనుకఁజిక్కిన

పీఁతొంగఱులు 11-24 = నెమలి యీఁకలకుచ్చులు

పుంటికి 10-200 = పుండునకు

పుడమిపుడు 11-43 = రాజు

పురుడుగొను 6-25 = బుజ్జగించును

పురుడునన్ 7-140 = సామ్యము చేతన్ [వములు

పురులు 7-36 = బింకములు, గౌర

పులువ్రలు 1-92 = పక్షులు

పూనిక్కాఁడు 4-62 = దీక్షగలవాఁడు

పూన్చు 1-3,2-29 = పూజించు

పృథ్వీధరుఁడు 6-117 = అనంతుఁడు

పెడకము 11-158 = వెనుకభాగము

పెడయాఁకులఁబట్టి 11-54 = విడియాకులిచ్చి, ఆలస్యముచేసి

పెడులు 11-122 = విఱియఁ

పేర్బిందులు 5-38,9-49,11-57 = చెమటబొట్లు

పేళ్లయందుఁ 2-24 = మందిలో (అనామకులగు నపుంసకులలో)

పొంతకన్ను 5-79 = అనురాగము కలచూపు

పొచ్చెవోక 8-142 = న్యూనతచెందక

పొదివెంచు 6-30 = పురివిప్పు

పొయిగారము 8-129 = కరువు

పొరపు 4-59 = భేదము, భిన్నము

పొరపొచ్చెము 4-59 = కపటము

పొరిమాలు 5-101 = రూపుమాయు, నశించు

పొఱలు 9-113 = చిగుళ్లు

పొంక 8-89 = సందెవేళ

పొండిగ 6-157 = ఒప్పుగ

పోటరిమూఁట 4-62 = శూరులలో సమర్థుఁడు (మేటి)

పోటుగొంగ 4-70 = శూరుఁడైన శత్రువు

ప్రభాసము 10-88 = కాంతి

ప్రాలు 8-163 = సౌభాగ్యము

ప్రోపెట్టు 12-173 = కుప్పవెట్టు

బ

బండఁగి 4-23 = దీనము

బడరుఁడు 7-39 = ఈశ్వరుఁడు దరిద్రుఁడు

బరవిడి 2-29 = వాచాటుఁడు

బారిసమరు 11-137 = హింసించు

బిందము 8-16 = భేదము

బీరగాఁడు 7-33 = తేజోవంతుఁడు

బురుజులు 1-98 = చిఱుగజ్జెలు

బేటంబేటము 1-76, 1-106 = అనురాగము హెచ్చుట

భ

భండారువు 10-32 = సొమ్ము

భరపడు 3-49 = పూటపడు

భాలాంబకుఁడు 11-92, 7-150 = శివుఁడు (భాలము-రూ. ఫాలము)

మ

మండియలు 11-29 = చావళ్లు [లు

మండలాగ్రములు 12-5,113 = కత్తు

మందారము 4-27 = బాడిసచెట్టు

మందుఁడు 4-27 = శని

మగలంజియలు 8-143 = లంజెలవలె మాయా యోషన చిహ్నములు ధరించుమగవారు

మడఁది 8-67 = అఁడది [గుర్తులు

మణివిలంబకము 9-3 = వ్రేలాడఁగట్టిన

మద్దికాయలు 11-158 = బాలకుల చెంతమెట్టెల నుంచెడు భూషణ విశేషము

మద్దులు (కాఁచిన) 12-122 = కొంచెము కాలిన మ్రాఁకులు

మన్నాస 10-142 (మను+ఆస) = బ్రతుకుపైనాస

మలపఁగ 3-40 = పుష్పించుటకు

మలరులు 9-108 = పుష్పములు

మవ్వంపుఁబోఁటి 6-3 = లేఁబోఁటి

మహాదర్శనంబుండెను 8-2 = సులభముగ దర్శనము చేయఁదగినవాఁడై యుండెను

మహామాత్రపుత్రులు 10-178, 11-71 = మావటీని కొడుకులు

మహారజము 6-156 = బంగారము

మహోదయుఁడు 10-8 = అగ్ని

మాడుటిండ్లు 7-111 = మిద్దెయిండ్లు

మాత్రుఁడు 11-72 = మావటీఁడు

మా[illegible]సటి 8-6 = మనోజ్ఞత తొలఁగి

మానితము 9-28 = శాస్త్రోక్తము

మాఱుపన్ను 11-91 = ప్రతివ్యూహమేర్పఱుచు [సైన్యము

మార్బలము 11-146, 12-27 = శత్రు

మాసరము 3-36, 4-103, 6-52 = విస్తారము, ఒప్పిదము, అతిశయము

మిగిలి 3-12 = అతిశయించి

ముడి 9-13 = కిరీటము
మునుమిడి 1-94, 11-41, 12-106 = వరుసగా పెట్టి
మురివి 6-37 = మురిసిన
ముఱ్ఱాటలాడిరి 9-52 = చిమ్మనగొట్టములతో జలక్రీడలాడిరి
ముఱ్ఱాటలాడిరి 9-60 = ముఱ్ఱాటలాడిరి
మ్రూఁకజూడ 8-124 = మదికలఁగి చూడఁగా
మెలరారెడు 10-26 = తిరుగుచున్న
మెలుపు 3-31, 42, 9-108 = మెత్తఁదనము
మేఘడంబరములు 3-57, 11-76 = [గొడుగులు
మేలిల్లు 1-36, 10-26 = శ్రేష్ఠముగు, ప్రకాశించు
మేలివెంచలు 6-50 పెద్దమడుగులు
మేలుకట్టు 9-3 = ఉల్లడ, చాందినీ
మొగలిరుగుడు 10-66 = పెదమొగము
మొగవడంబులు 11-134, 12-68 = ముఖమును కప్పెనకవచములు
మొగుపుకెంగేలు 9-72 = నమస్కారమునకై ముడిచిన చేతులు [విచ్చి
మొనలావులించి 3-108 = మొదల్లు
మొసరు 1-12 = పెరుఁగు

య

యాదము 11-3 = నీరు, జలజంతువు

ర

రక్తబీజులు 12-110 = భూమిపైఁబడిన రాక్షసుని రక్తబిందువులనుండి పుట్టినవారు
రజ్జుచెవ్వు 10-151 = ప్రేలు, వదరు
రజ్జునకా 10-165 = ఆత్మస్తుతిపరత్వమున
రేయెండ 3-18 = బాలాతపము = లేఁతయెండ
రోలుఁగొను 8-144 = జగ్గములాడు

ల

లేఁబొఱ 5-9 = చిగురు
లోఁగు 5-13 = చొచ్చు

వ

వగ 9.89 = ఊహ
వగచు 1-28 = ఆలోచించు
వడ 6-13 = వేఁడిగాలి
వడువసివాళులు 8-9 = మిక్కిలి వాడుట
వన్ను 9-10, 11 = రంగు
వరువట్టు 5-156 = మిక్కిలిస్నేహము
వరువు 6-102 = దాస్యము
వఱడియులు 11-50 = బిరుదండెల్లు వాద్యవిశేషములు

వఱ్ఱోడి 3-10, 11-102 = ప్రవాహము
వలకోట 8-12 = ప్రేమదుర్గము
వలరసము 6-132 = వలపు
వలిగొని 6-100 = చల్లఁబడి
వలిగ్రాము 10-17=రాహుగ్రామము
వలువు 7-39,9-52 = వస్త్రము
వశ్యవాదులు 10-96 = వశీకరణము చేయువారు [దాయముచేత
వసుసమూహిక్ 8-191=కిరణసము
వస్తువు 9-130 = బంగారము, సుర
వహిత్రములు 3-50,9-155=ఓడలు
వాండు 10-155 = వాఁడు
వాఁగు 11-24 = సైన్యము
వాతపూరణములు 8-42,11-12 = గాలినింపినబుంగలు=ధ్వజములు
వార్చుచుక్ 4-55,5-17=ఎదురుచూచుచు
వాలిక 8-169=వేటవాలు ప్రదేశము
విగ్గోరుదీఁగెలు 8-9 = విద్యుల్లతలు= జ్యోతిర్లతలు [సీరు
విడిసిరు 8-173=పొలమునకు కట్టిన
విడుమర 5-73 = వియోగము
వితతములు 9-37 = చేతితోఁగొట్టి వాయించు వాద్యములు
వితానమహారంభము 2-15 = వితానమగు యజ్ఞారంభము [లేనిది
విశాఖ 1-3=కుమారస్వామి, కొమ్మలు
వీండు 2-84,10-155 = వీఁడు
వీడు 11-39 = శిబిరము
వీరమద్దెలలు 11-50 = వాద్యవిశేషము
వెంబట్టు 10-21 = తెల్లపట్టు
వెడచీర 9-61 = తెరచీర
వెఱపుఁగేనము 4-59 = భయమగు కారణము
వెలదు 5-109, 7-140 = వెలువడు
వెలదెక్ 9-43=వెలువడెను
వెలిమిడి 8-66 = విభూతి
వెలిలోపు 4-18 = న్యాయాన్యాయములు
వెలువు 10-171 = కంచె
వెల్లిఁత 9-84 = వెల్లికిలఁబరుండియుండుట [కొను
వేలిగొను 4-43= దాస్యముచేయించు
వైరిజరాజి 4-99 = గరుడపచ్చలు
వ్రేలిమిడిక్ 5,6-45,17=త్రుటికాశ
శవాన్వితము 4-28 = నక్కలతోఁ గూడినది [చిన చలి
శిశిరోచ్ఛేదము 6-124 = అతిశయిం
శీతలికలు 5-137 = వట్టివేళ్లు, చల్లఁదనమిచ్చు ఆకులు
శేషాతకలు 11-8 = సీసలు

స

సంతకన్ను 5-79 = అనురాగములేని చూపు
సాఁతరించు 5-91,6-4 = సరిపఱచు
సంబవులు 6-17 = కప్పములు, పాదరక్షలు
సంబెరము 5-83 = సానుభూతి
సడగ్గరము 11-6 = సంభ్రమము
సడి 7-131 = అపకీర్తి
సన్నలువాఱఁగ 8-101 = సంజ్ఞలు గర్భితమగునట్లుగా
సప్తతలము 6- = ఏడాకులయఱఁటి
సమూహి 2-90 = సమూహము
సలలు 11-122, 204 = వత్తులు
ససియాడిరి 12-106 = తెంపాడిరి
సహవాసులు 11-5 = అంతఃపురజనులు
సారివోలెఁ 6-147 = కుమ్మరి చక్రమువలె
సారుగాఁ 12-109 = నాట్యముతో
సావి 9-87 = భ్రమ
సీవరించు 3-7 = కోపముతో ఛీత్కారము చేయుట
సురంగము 3-76; 9-25, 46 = ఒప్పిదము
సురఁగజ్జలు 3-22 = పెద్దగజ్జలు
సురదారువు 10-24 = దేవదారువు
సుషిరములు 9-37 = కన్నములు గలవి, నోటితో నూఁదఁదగినవి
సూడు 4-86 = శత్రువు
సెగ్గించెఁ 8-147 = అసహ్యించుకొనెను
సెరవు 11-60 = సహాయము
సోఁకిన 8-89 = తాఁకిన
స్థాణువు 1-8 = శివుఁడు, మొఱడు

హ

హంసతిలకము 9-13 = రాగిడిబిళ్ల
హంసోదకము 7-78, 9-5 = పగటి యెండలో తప్తములై రాత్రి చల్లఁబడిన నీరు
హిమగోనికరము 1-126 = మంచు (చల్లని) కిరణముల సమూహము

నన్నెచోడుని కుమారసంభవము

పాఠాంతరములు

☞ ఈపాఠాంతరములను సమకూర్చుటయేగాక ఈగ్రంథమున సవరణలుఁ గావించి తప్పొప్పులపట్టిక వ్రాసి యిచ్చిన శ్రీ బండారు తమ్మయ్యగారికి మే మెంతయు కృతజ్ఞులము.

వావిళ్ల.

పుట.	పంక్తి.	
2	5	కంద
9	13	రణాం
18	8	మూరెల
	9	పేరులివు
	12	గావఁ
19	4	విక్కపోత
20	12	వైచెఁ
21	12	గాఱరిత్తె
..	20	నాసక్తమై
25	5	బర్వ
	10	బూచి
26	8	నిజౌషధీ
29	4	లనియెఁ
	5	ద్రియ
		నందిచ్ఛ్వర
31	22	విధాన
32	8	ధూయమాన
33	9	దిక్పాలురిం
33	15	బాత్ర
35	5	బరువిఁడి
36	18	పల్కుదే
	19	హేశు
37	18	నడుఁనడ
	23	లందు
38	16	కైపు
39	10	ద్రేకంబును
	12	నీక
41	9	బిట్ట
46	17	దొడర
49	5	గణ
	6	లూర్వ
54	20	నెడల
55	21	రొప్ప
56	1	గ్రేడింతు
	4	భావించి
	5	నిచ్చుఁగోవిలలు

పుట.	పంక్తి.	
60	20	కూర్ల
62	18	జేయు
63	6	జలాబ్ధిం
	7	యిది
	20	నగజకబ్ధి
64	19	త్కారమొ యన
65	6	తెల
66	6	నిధిలహారీ
70	14	కానోకహా
	17	నియోగంబు
71	1	పఱచి
73	18	నాసక్తి
74	14	లెంగిలింప
76	4	స్వరపేశు
	16	లబ్బృగింపక
79	12	నాసుర
	19	గాలుదురు
84	8	ఫురమును
85	9	బర
87	17	గారణమొ
88	6	నోట
	10	లగ్గ
90	20	నల
94	14	మొగ్గల
95	13	నవ
97	8	నూని
99	7	నన్పు
99	17	ఆమనిని
100	14	నజ్జ
	15	వశ్యా
101	8	ప్రహాతు
	9	నీశాంఘ్రి
	18	సారుక్
103	19	దడఁబడె
		పీథి
104	2	లీఁగుట కోడంగ
	8	శోకానోకహంబు
	11	రిద్ధాంగ
	15	విడి
	7	వార్చుచు
	21	గాముకనికరము
	22	గలిపింప
106	7	గాత్ర
103	12	బొమ్మజలమ్ముల్
	15	విడలఁ బొ
	17	వెలసె
	19	వాఁడి
	21	గాకెటు
109	5	గుదువిల్లు
	7	నెవహూర
	9	దఱుమ
	18	గప్పి
110	3	ముదరంగ
111	19	ద్వేషముల

పుట.	పంక్తి.	
111	23	ప్రిదిలి.
112	15	యడలడి
	18	బాడియు
	19	డాఁగితే
113	3	యూఁట
	4	నతిభీత
	16	ఏయొడ
116	1	నల్కు
	5	జూపర
		లోన
	9	తమాల
	12	నరుణ
	14	నమల
	23	వివృత
	24	తోడ
117	5	ప్రిదిలి
118	10	వొచ్చెంబు
	14	లేనేనిం
	15	ధర్మ
120	17	మంద
121	23	హరుని
122	1	హతి
123	3	సింక
125	2	చిత్రమిడి
	6	చనినప్పటి
	11	నుప్పొంగి
131	23	లావటి

పుట.	పంక్తి.	
139	14	కోలు
	16	రాఁడవు
	23	వెద్ది
140	10	నక్కడ
142	14	నెనయ
143	8	చుంచు
	11	పొఱఁడులు
	13	నిక్కుటోమలు
	15	గుఱులు
145	8	పటికపుటోల
	21	నీవారకార
146	17	ధూమోత్థ
	21	తత్త్వమహాత్త్వంబు
148	7	శుద్ధులు
	10	శ్రీకృ
	21	దవ్వులువాఁడే లొండు
		కెఱఁగుఁ
149	1	రహిత
		చరితుఁడా
150	13	మఃఃప్ర
151	7	వాని
153	4	పాఁకు
	10	గానిర
	20	ప్రభూతి
	21	జేరి
155	2	లులియుం
		గతులు

పుట.	పంక్తి.	
155	12	రాశులన
156	6	భువియుడిఁ బియం
	7	నివహసంఛన్న
	10	భోజరాగత్రిణా
159	7	నెలమిన
160	21	శెప్ప
161	18	ధరోపరి
	21	యనిజనవ్రాతంబు
	23	బీట
162	6	పిడుపరించి
163	8	కెయిద నెరయమికి
	19	నిష్ఠించు
166	19	వేగ
171	9	బింబనవాంబు
173	13	మోహించె
174	4	దనుట, దమల
	7	యుందుఁ డొంద
	10	మంతయుఁగ
	12	నీఁయి
176	2	నిటలతట
177	2	పడిరని
178	13	కాంతు
179	4	ఏలిదము
	14	వారి
	17	తఱుసంటి
	18	వేడ్క
181	21	వ్యాఘ్ర
182	14	భూరిరుచిపర్వ్వష
184	9	ప్రతానిని
185	18	కాలపరిణతి
187	8	ధరోద్యత్సుధా
188	4	సంకులు
189	4	బడ్డ
		గొండుఁగ స్వనం.
	16	సాధ్యంబు
	21	గలము
	21	ఁ తూవగా
190	13	పుష్పోత్కర
191	13	వెల్గఁగఁ జేయం.
	15	దాఁటి
	16	రవిమీఁద
	17	మాడుబిండ్ల
192	6	వొండొడ
	9	సావి
	15	తంబులో
193	7	యర్థేశ
195	19	సుక్షేత్ర
196	2	బోలి
	13	వాఁడు
	16	మహీరమణీ
		ముఖలలామంబు.
197	10	దాసినని
	23	కోశంబున
198	3	దళ్కులు

పుట.	పంక్తి.	
199	18	సింహమిథున
	13	సతులకా
	14	స్త్రీసమూహ
201	21	సౌదామినుల్
204	6	గూఁతంగతులు
	10	ఁవ
	11	శాత్యంత
	4	ద్వైనకన్నె
205	18	బలువతా
	,,	పలువడలు
206	21	లాలన
207	20	దలఁచియు
213	13	నిల్చి
214	14	ప్రసరంబుతో
		ప్రగ్భరో
216	13	చేర్చునో
217	8	వెలిఁగొంత
	13	మెదుచుచ
218	9	పచ్చిమూచె
	15	కరఁబుతు
	18	పురుషగు
	22	వెలుఁగ
	,,	దాన
219	1	వాగడ
	2	నలనల
	4	బింఘాత
220	1	తరోన్నతి

పుట.	పంక్తి.	
222	18	పిఱుసిక్కు
223	15	పరువడి
	21	బిన్నటి
	22	సప్పరించు,
		సప్పటించు
224	19	పర్వున్
		బిట్టుదయించెఁ జెలి
225	23	జాదరలా
228	5	సన్నతాంగి
	6	చికిత్స
229	22	ఎడకాఱు
230	1	లేగుబుతార
	2	తారు
	4	దాని
	14	పొది
	21	గల్వమి
	24	బొలుకువ
		పొచ్చము
231	13	నట్టి
	14	మరగించి
	22	దురపిల్లి
232	5	కొంత
223	3	దొల్లి
	4	దఱ్ఱు
	5	దది
	6	దణ్చె
	10	బొంద, బొందె

పుట.	పంక్తి.	
234	8	గఱచిన
	8	మానరానిగతి
		చీఁదఱ
	9	యొగతినే
	10	ధీరుఁడు వడయఁగ్
	15	మతిఁబతి
		పతిమతి
	17	కరణా
	18	విద్యాలఁ
236	2	ఱఁట్టిది
	8	నని
	13	చంచల
		భూషణ
	17	మైభూఁత
237	5	సంరంభ
	20	మనుఘనగాయని
		సాహ్యేళు
238	2	బేట్లలోఁద
	6	చుండె
	9	డోఁజం
	13	నన్కాను
	14	సోత్థ
239	1	మెలుపునఁ
		గుముదంబుల
	3	పలరుడు
	9	యెఁడు
		వోఁఝు
239	10	లోఁద్ద
		యమఁలు
	11	రమణ దఱఁకెఁ
240	8	రస
	16	ద్భక్తా
	16	ర్జవు
	19	నజ్ఞాన
	20	వినతు
241	10	సదావదాన్యఁగ్
244	15	మఱువు
	20	నలికతలా
247	4	కర్త్రి
248	22	బ్రతినవట్టు
249	2	నల్లిన
250	14	అలఁతులు నిల్వహా-
		స్తమున
	17	సాంగి
251	7	నిన్నిచ్చ
	14	రతినిరతిశయ
254	4	ఁ గుసురు
255	19	బెరయ
256	9	ప్రిదిలి
260	1	వ్రతము
261	24	లుబ్ధమై
262	4	ఫలిత
	7	నట్టులై
263	21	నవ్వల, న్నలరుల.

పుట.	పంక్తి.	
263	21	మన్నులు
264	12	సాపుచు
265	5	గట్టిన
	6	రోడియిది
	13	కారించు
	15	వెలికూర్చ
266	9	డోపున
	22	వెలడిన
267	10	గుడమఘపిష్ట
268	1	జక్ర
	7	చని
	9	వేధించిన
269	2	రనతారెఱుఁగరేమి
	5	సాహుశిఫల
	11	సూపి
	13	పర్చుచు
	22	దలఁకించు
	23	గఱవ
273	17	లోలురై
	5	మూలరతి
	20	వించుడుం
	21	దెప్పలు
274	20	క్రొకార్కరుదిట్ట చుడుమఱ
273	1	గవిసి
280	16	దమకెల్ల
	22	ఖరి

పుట.	పంక్తి.	
280	23	చుండ కొలన
282	6	సంఘముల్
283	16	సిక్కము వనవహ్ని గాయా
285	10	విన్నంబారి
287	12	తోడవెడ్కలొండె
288	9	తావెంచలా
	15	జానేల
292	6	వెనుదెంచె
293	17	విస్తరిత
	21	జవన
294	4	గరుడాండస్ఫురి
	18	గవీశ్వ
	23	దోడుపీడ
295	22	రాశనెట్టిఁయ కోర్కుల్ గూర్చు
297	15	వస్త్ర [ముఁక
300	5	దగిన
301	11	సేఁపున
302	8	జెఱలఁ
	10	దుఱుసెఱ యుఱవను
304	8	నోట
	9	నికమె
	15	చిలినట్టి
305	2	నడుపు మొండేనిఁ

పుట.	పంక్తి.	
305	2	గలనికి
	3	వేగ
	23	వలన
306	16	గాక
	22	వణ్ముఖు
308	10	మెర్గి
	15	జ్వలను
309	5	బుద్ధుల
	8	చానత్తి
	11	మీఱుక
	12	పోటు
	14	ముసుగోలబట్టు
310	17,18	చనుద్రావుబాలుఁ డవునీవని కలవ డిచక్క
311	15	ప్రిదిలి
313	2	సాపహరణ
	10	వంద్యత
	22	దీర్చి
314	6	లుండిరి
	13	వీరెల్లనీట్టు
316	1	దుర్జనదూషణంబు
	4	బుంటికి
319	17	ఏచుఁగుఁబంపు నిండుఁ బూన్పవేస
	18	గానవి [రిక పోరతంబె

పుట.	పంక్తి.	
319	19	పంచాననపుత్త్రుఁ ఉత్తలమందవు
	20	వచ్చినక
323	23	భావ
325	1	గతి
	23	తల
326	17	కొంతంబు
327	7	విడల్వడ నట్టి
	9	నూర్చు
	13	బొక
	18	మగు
328	3	బాఱునప్వడ
	6	దావ
	9	తానసిరొ
	14	త్రోచి
	23	మెర్గులువాఱు
329	15	లియ్యంబు
	17	విడిచె
330	12	విరాగా
331	18	నద్రులు
	21	సముత్థ
332		గంధికరంగలు
	6	వచ్చెఁదురంగంబులు నద్దెసలేఁగి
336	9	అంతకుఁగను
	24	ముసుకొను

పుట.	పంక్తి.	
337	1	గడి
338	7	జగంబులు సుస్థితి
	22	నిజోరు
	23	జెళ్వొందు
339	2	వ్రాత
	17	నొరగట్టి
340	9	హాతిఁగ్రాఁగి
	11	పోర
	21	కరిఁగరి ఛటుఛటుఁ [దరదం
341	22	పేరదరొండొండఁ
	24	రవిని [బర్వ బాచి
342	1	గను సూర్యుండు
	10	వాహాము
	15	వడు
343	8	మడలఁగ
••	16	నీల
347	19	పీఁగక
348	8	రాసులుమునుమిడి
349	2	నీఁటెకాఱ
	15	రవంబసిరే
	23	మొగఁదిరుగం
350	5	బెదకమునన
	4	కేల
	11	వీరుమైఁదాఁక
	14	నమ్మకంటె
350	14	యలువుదాఁక
351	6	లెంచి
	22	దలలూఁచ
352	6	గుండల
353	1	కాఱయ
354	21	జేతు
355	15	తలకాయ వండఁ
	16	గాలఁగో
356	11	చక్ర
	21	చుండె
357	13	నరుణ
	14	గదళీవండ
362	7	ముడి
	12	లీఁటెలు
	22	రయంబు
363	8	తెరలం
364	12	బిరు
365	12	విఱుగ
368	14	నీర
	22	కాఁదుగాఁదలంచి
369	21	తిమిరంబుబిట్టడఁచి
374	12	వొల్చె
375	5	వెఱచి
376	2	గైకొనక
377	19	పాఁతు గదిలి [నుం
378	6	విహగేంద్ర వాహ

పుట.	పంక్తి.	
379	53	చుండిరిట్లు
380	19	బోసి
		యచ్చరు
382	9	వెంగి
	14	బోసి
383	1	ఇట్లయుంతసుతా
	10	గుదిలి
		వేఁటాడు
	18	దనుజేంద్రుండయుంత
385	15	సంభృతఖర [సుతా
	16	ఖరకరోగ్రకరప్రక
388	8	కుఱు [రంబు
389	18	కట్టె
389	22	ఖేదా
390	8	గోఱవిపీచిన
392	15	వ్యూహాలు
393	2	దట్టములు
	8	సురేట్టు
	16	గూల్చి
	17	వడం
398	9	నిల్పిన
	16	వేష్టించె
397	6	బోరు
	8	జనుదెంచి
400	23	బోలుపొందు
402	19	వారకోర్చి

4S9

శుద్ధపత్రిక

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
6	12	మార్గయం	మార్గము
7	4	దెఱుఁగ	దెర్గ
7	6	కెఱుఁగ	కెర్గ
8	16	పడ	పద
9	5	ద్విభదిమై	ద్విభదమై
9	7	నరువది	నఱువది
9	19	పుత్ర	పుత్త్ర
10	11	గ్రమ్మర	గ్రమ్మఱ
10	12	రోహిణా	రోహణా
11	19	కీర్త	కీర్తి
12	18	జంగంబు	జగంబు
13	9	నిస్త్రయిం	నిస్త్రై
16	5	దేశా	దేవా
18	4	గొనమేయుం	గొనిమేయు
20	18	కుంజరమ్ముల	కుంజరమ్ములు
21	13	కాల	కామ
21	14	నొండొండ	నొండొంటి
24	9	భీతార్క్రారు	భీతార్త్తోరు
25	21	బైని	బైన
26	1	గాలములం	గాలములుం
26	3	వినిమిత్తో	ఐనమితో

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
27	16	దగుదురా	దగుఁదురా
29	5	మనకు	మనకుఁ
32	4	రేఖానేక	రేఖావృతానేక
34	8	గరి	గఱి
34	11	లిందర	లిందఱి
38	20	నటె	నట్టె
39	8	కృతాంత	కృతాంతాంత
43	1	కప్పుగింపక	కబ్బుగింపక
43	4	నెక్కి	నెక్క
43	19	పిఱికి	ఁబెఱిక
45	3	కరుగ	కరుగు
45	18	పీఁడె	పిండె
47	10	శత్క్రివు	శత్క్రితు
51	6	అష్టార్థ	అష్టార్ధ
51	6	తేజమువక్	తేజమునర్క్
56	8	తమ	తమః
63	11	బోల్పార	బోల్పారు
64	5	నిరియఁగ	నిఱియఁగ
64	23	బోఁకపోడ	పోఁకబోద
65	4	రద	వద
66	14	సొప్పరి	సొప్పఱి
66	14	చెరువై	చెఱువై
67	19	సంచలించె	సంచలించి
68	22	చతుస్వర	చతుస్స్వర
71	2	మొగళు	మొగులు

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
73	14	అక్షిలి	అక్షిలి
76	3	తత్వా	తత్త్వా
79	18	గాలియుం	గాలియం
81	14	తద్భావవు	తద్భావము
83	20	కనుంగొని	కనుంగొన
84	13	వేలంగొని	వేలగొని
84	22	మహత్మ్యల	మాహాత్మ్యల
85	3	కెఱిఁగింతు	కెఱుఁగింతు
85	5	నెఱిఁగింతు	నెఱుఁగింతు
85	15	దేశంబె	దేశంబు
86	4	దీరు	దీఱు
86	5	నేఁటికి	నేటికి
86	6	దీర	దీఱ
86	17	నెరప	నెఱప
90	9	ఆఁడ	ఆఁట
92	4	నొక	నొగ
92	7	సింధు	సిందు
92	11	మూలఁపు	మూలంపు
94	15	మృత్యు	మత్యు
94	16	లూరక	లూఱక
97	3	మీఱుఁబువ్వ	మీఱుపువ్వ
97	4	ద్రావు	ద్రోవు
97	4	తేఁగు	నేఁగు
97	12	కలిపొంగి	గనిపొంగి
97	14	పద	పడి

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
97	14	రేయుంపవల్	రేయుఁబవల్
97	14	వడికూాయుం	వడిఁగూయయు
97	21	సింధు	సిందు
99	20	వొందర్	వొఁదర్
104	11	తోజ్వల	తోజ్జ్వల
	17	వార్పుచు	వార్చుచు
	23	లేతరా	రేతరా
108	19	వాడి	వాఁడి
109	9	దఱిను	దఱుము
113	8	ఛత్ర	చ్ఛత్ర
	18	మొర	మొఁఱ
	23	వేర్పిందు	పేర్చిందు
114	3	వారి	వాఱి
	16	నెట్ట	నెట్టి
115	6	పరమ	పరము
	7	రాదు	దారు
116	5	తోన	లోన
	9	తమూాల	తమాల
117	19	నడలనూఱ	నడలునూర్చ
118	7	నెరసి	నెరిసి
119	20	దొండె	వొండె
	21	వొండె	దొండె
120	16	గోర్కు	గోర్కుల
123	8	రుజ్వా	ఋజ్వా
129	20	కోసరించి	కెలంకుల కోసరించి

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
139	20	తాఁకుచిత	తాకుంచిత
141	14	యందఱికి	యందఱకు
	23	మరపిం చి	మఱపించి
142	10	తరముని	తరముల
143	19	ముసిఁడి	ముసుఁడి
145	2	చితులై	చిత్తులై
	19	గాలి	గాని
146	18	ముక్షిప్త	ముత్క్షిప్త
147	1	చేపడి	చేఁబడి
149	18	యార్వ	యార్ప
	22	దలఁచిన	దలంచిన
152	2	సహో	సరో
154	6	బంచాగ్ని	పంచాగ్ని
156	12	నుక్షిప్తా	నుత్ క్షిప్తా
158	7	నడవ్రుల	నడపుల
159	15	ధనాధిప	దినాధిప
163	13	కరమువిచా	కరమవిచా
	14	రుట	రెట
		మాని	మాల్పి
	15	వంద్యు	వంద్య
165	17	పైఁబడి	పైఁబడ
166	12	ధీధితు	దీధితు
	14	జతురికఁ	జతురిక
173	1	నిష	నిష్ఠ
	11	వి:కమా	విక్రమా

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
177	2	కలదురాక	కలదుగాక
	6	సతులఁబురులు	సతుల పురులఁ
	21	గాఱగ	గారగ
181	9	యని	పనియడి
184	7	మునఁగ్రమ్మఁ	మును గ్రమ్ము
	13	మాధుర్యతయుం	మాధుర్యమును
188	18	వర్ణ	పర్ణ
191	3	షార	వార
195	16	పరిమా	పరమా
199	1	నిచ్చి	నిల్చి
201	4	వల్లిబహు	వల్లీబహుళ
204	11	శాద్యంత	శాత్యంత
205	4	దైనఁగన్నె	దైనకన్నె
210	9	బనియుఁన్న	బన్నియున్న
	12	సురు	నురు
215	4	వడిచూ	వడిఁజూ
221	8	నరుల	వరుల
228	5	సన్నుతాంగి	సన్నతాంగి
230	3	యర్ధ	యర్థ
	8	పాఱుమవు	పాఱుఁడవు
231	5	కటకు	కటక
	23	భేదంబుల	ఖేదంబుల
232	4	సౌగ్గించెక్	సెగ్గించెక్
232	6	గొన	కొన

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
236	7	మతి	పతి
239	5	దన	దమ
243	9	నిధులు	నిధుల్
	10	బొలసి	డొలసి
244	14	పొలంకు	పొలంతు
	19	సస్మిత	సత్స్మిత
247	7	మూరు	నూరు
251	7	నీయచ్చ	నీయిచ్చ
253	8	వృత్తులై	వృతులై
	10	జనము	జలము
257	11	నర్థితన	నర్థిఁదన
	22	దారి	వారి
261	9	తాంత	తాంబ
	24	నుగంధ	సుగంధ
266	7	కనుమాడ్కి	కనుచూడ్కి
	14	కనక	గనక
267	11	ఛప	చప
271	2	నందికేల్లెట	నందికేలెట
	4	కొఁగ	కొఁగి
272	5	మంజలు	మంజిక
274	6	మథించి	మదించి
276	6	జితధామున్	జితకామున్
277	2	దినుదినోదయు	సనుదినోదయ్యు
280	14	గన్పట్ట	గన్పట్టు
281	7	శుచ	కచ
284	18	సరలు	సెరలు

పుట.	పం_క్తి.	తప్పు.	ఒప్పు.
288	9	కాలిచ్ఛలో	కావిచ్ఛలో
295	22	కుళముం	కులతం
297	2	చిచ్చు	నిచ్చు
301	23	యగువాని	యమువాని
303	3	ధిష్ణుండు	ధిష్ణ్యుండు
304	6	బూన్పి	బూన్చి
	10	చెన్నఁడుఁ	చెన్నఁడు
306	1	నెమ్మెయి	నమ్మెయి
	22	షణ్మఖు	షణ్ముఖు
308	10	మెఱఁగి	మెర్గి
310	1	డబ్బములకు	డబ్బమునకు
311	5	నేని	లేని
	7	గంధంబు	ఖండంబు
313	23	రన	రని
		కిన్నయుఁ	కిన్నియుఁ
315	22	మగ్యవ్యుండు	మృగవ్యుండు
	23	రుపర	రుంబర
319	13	వడిపంపు	వడిఁబంపు
	17	ఏనుఁగు పంపు	ఏనుఁగుఁ బంపుఁ[రిఁ
		{ నిందు వేసటం	నిందుఁ బూన్పవేస
		గానరె	గానవె
325	10	సుభటక	సుభట
	16	సుగ్గాడర్	సుర్గాడర్
	17	మ్రగ్గింతుర్	మర్గింతుర్
326	3	డాల్చి	దల్చి
	5	గొడుగు	గొడగు
328	12	కొట్టు	రొట్లు

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
328	16	చిత్తము	చిత్తము
	21	పటగల	పడగల
329	17	విడుచు	విడిచె
330	4	ప్రభవించి	బ్రభవించి
	17	భటావలిఁ	భటాలికిం
331	1	గ్రమ్మెదు	గ్రమ్మెడు
337	23	బహ్మాండ	బ్రహ్మాండ
340	21	కరికరిభట	కరిఁ గరి
340	21	భటులరదం	భటుభటుః దరదం
343	8	నలవు	నలువు
344	6	తొట్టు	ఁదొట్రు
	8	వరములు	కరములు
345	16	తెప్పటి	తెప్పెటి
346	11	ప్రబోధించు	ప్రచోదించు
348	16	తాల	తూల
349	19	ధురములఁ దీవ్ర	ధురములు తీవ్ర
350	10	దటియఁ గొమ్ము	దటియుఁగొమ్ము
351	1	నటమి	నటిమి
	4	కలవు	కలువు
352	15	స్నెరచి	స్నెఁఱచి
354	15	వతిపట్టు	వతిఁబట్టు
355	22	మయ్యోక	మయ్యో
358	18	సంభ్రమంబు	సంభ్రమంబున
367	21	పొగడి	పొగడ
368	6	ఇట్లు వృషభవాహు	ఇట్లు

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
371	17	నిశాచలాధి	నిశాచరాధి
	20	సురేంద్రున కయ్య	సురేంద్రుం డయ్య
	22	రట్టి	నట్టి
372	20	వర	నర
373	22	హాతిం	హాలిఁ
380	18	వదం	వదఁ
381	17	కారారం	కారం
382	20	విద్యుష్ముఖి	విద్యున్ముఖ
383	10	ముద	మద
	20	వానికి	దానికి
		బలంమున	బలంబున
386	11	నోద్ధ	నోత్థ
388	3	నాఁడి	నాఁటి
392	15	బరవ	బఱపి
393	19	ఇట్లు ప్రతిహత	ఇట్లప్రతిహత
	22	లై పేర్చి	పైఁ బేర్చి
395	20	ప్రతి	బ్రతి
396	15	ప్రశస్త	ప్రశస్తి
397	15	శ్రీఁబ్బాంద	శ్రీవాంద
398	2	తనువు	తనుపు
401	7	కెఱిఁగి	కెఱఁగి
402	16	విభుత్త్వ	విభుత్వ
403	20	విహారణ	విహారణ
404	6	యతి	యత

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1953.

[illegible] BCI

R.C
KLVA102B145

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLVA102B145
పుస్తకం పేరు	కుమారసంభవము
తారీఖు	30 January 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	521
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	[illegible]
లేని పేజీలు	1, 5
తయారు చేసినది	Sharadha
పేజీలు విడదీసినది	Sharadha
స్కాన్ చేసినది	Susmitha
పరీక్ష చేసినది	ROHITH
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good